ఓమ్

శ్రీ ఫిరోజి ఋషి గ్రంథావళి

పరిష్కర్త :

శ్రీ మహావాది వేంకటరత్నము, బి.ఏ.

శ్రీ ఫిరోజి ఋషి గ్రంథావళి – పరిష్కర్త : శ్రీ మహావాది వేంకటరత్నము

ప్రథమ ముద్రణ : 1945, తారణ – మాఘము

ద్వితీయ ముద్రణ : 15/12/1962, శుభకృత్ హేమంతము

తృతీయ ముద్రణ : 2024 ఫిబ్రవరి – 20, 21 తేదీలు
ఫిరోజి ఋషి 135వ ఆరాధనోత్సవములు
శోభకృత్ మాఘ దశమి, ఏకాదశి

అన్నిహక్కులు : **శ్రీ ఫిరోజి ఋషి పీఠము,**
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆం.ప్ర.

కాపీలు : **1000**

వెల : **రూ. 500/-**

ప్రతులకు :

శ్రీ పులహరి భానుప్రసాద్‌గారు
పీఠాధిపతులు, శ్రీ ఫిరోజి ఋషి పీఠము,
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆం.ప్ర.
Cell : 9490009897

ముద్రణ :
మురళీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, గడియార స్థంభం సెంటర్,
మసీదు వీథి, నరసరావుపేట–522 601.
'అక్షరశిల్పి' జమ్ముల రాధాకృష్ణ & బ్రదర్స్, సెల్ : 98491 26744

ఓమ్

విషయ సూచిక

వ.నెం.	శీర్షిక	పుట సంఖ్య
1.	**కృతజ్ఞత** –పులహరి ఫిరోజిబాబు	7
2.	**ముందుమాట** –పులహరి భానుప్రసాద్	12
3.	**సమర్పణము** –సాంబేలు వేంకటదత్తు, విజయదుర్గ	14
4.	**నవకుసుమమాల**	23
5.	**శ్రీ ఫిరోజి ఋషి జీవిత సంగ్రహము**	27
6.	**శ్రీ ఫిరోజి ఋషి మహిమలు**	34
7.	**గ్రంథరచనము – పరిష్కరణము**	39
	గ్రంథావళి	
8.	**శ్రీ గురుపీఠిక**	42
7.	**పన్నగాచల నాయక శతకము**	46
8.	**గజేంద్ర మోక్షము**	62
9.	**పూజా విధానము**	66
10.	**పరమానంద సుధాలహరి**	70
	భక్తి భావము	74
	జ్ఞాన భావము	86
	అచల భావము	122
	పూజావిధానము	129
	శ్రీ భద్రాద్రి మజిలీలు	140
11.	**దశావతార దండకము**	147
	మత్స్యావతారము	147
	కూర్మావతారము	151
	వరాహావతారము	153

వ.సెం.	శీర్షిక	పుట సంఖ్య
	నృసింహావతారము	157
	వామనావతారము	160
	పరశురామావతారము	171
	రామావతారము	174
	కృష్ణావతారము	176
	బుద్ధావతారము	177
	కల్క్యవతారము	178
11.	శ్రీ శేషగురుశతకము	179
12.	నమశ్శివాయ గేయము	197
13.	శ్రీరామ శతకము	210
14.	సాత్రాజితీయము	226
15.	పంచీకరణము	266
16.	స్వప్రకాశము	278
17.	ఆచార్య శతకము	328
18.	తత్వసంగ్రహము	349
19.	ప్రహ్లాద చరిత్ర	375
20.	మఙ్గళమ్	406

ఓమ్

కృతజ్ఞత

సుజనులారా!

శ్రీ ఫిరోజి ఋషీంద్రులవారు మా పితామహులు. శ్రీ రామోపాసకులు. అచల సిద్ధాంత కోవిదులు – అద్వైతతత్త్వ విదులు – అగువీరు పరమాత్మసాక్షాత్కారమును బొంది తాము తరించుటయేగాక తమ సదుపదేశములవలనఁ బెక్కుమందిని దరింపఁజేసిరి. వీరు సిద్ధిఁబొంది యిప్పటి కేఁబదియాఱువత్సరము లైనది. నాఁటినుండి నేఁటివఱకు వీరియారాధనము నిరంతరాయముగఁ గొనసాగు చునే యున్నది.

శ్రీవారు సిద్ధిఁబొందిన తరువాత వారి శిష్యశిఖామణియైన శ్రీ పాటిబండ్ల వీరయ్యగారు గురుమఠనిర్మాణమునకై నడుముగట్టి తమ పలుకుబడివలన వలసిన విత్తము నంతయుఁ గూర్చి యేతత్కార్యమును బూర్తిగావించిరి. శ్రీ వీరయ్యగారి సత్ప్రయత్నమునకుఁ గీర్తిశేషులును, ఏటుకూరు గ్రామ వాస్తవ్యులును, శ్రీ ఫిరోజి మహర్షి ప్రధాన శిష్యులును, అగు శ్రీ వనమా సుబ్బారాయుఁడుగారును, బాపట్ల తాలూకా పెదనందిపాడు వాస్తవ్యులు శ్రీ సంకా ఉపేంద్రరావుగారును, దదితర ప్రముఖ శిష్యులును, బెక్కుగతులఁ దోడ్పడిరి.

మఠ నిర్మాణము పూర్తియైన తరువాత మా తండ్రిగారైన శ్రీ లక్ష్మోజిగారును, వీరయ్యగారును, సుబ్బారాయుఁడుగారును, శ్రీవారి కృతులనన్నింటిని సేకరించి తాళపత్రములనుండి చాలావఱ కెత్తివ్రాసిరి. వీనిని ముంద్రింపించి భక్తలోకమున కందఁజేయవలెనని మా తండ్రిగారును, వీరయ్యగారును, జాలవఱకుఁ బ్రయత్నించిరి కాని వారి కోర్కె కొనసాగలేదు. శ్రీ సుబ్బారాయుఁడుగారు దైవకృపచే "పరమానంద సుధాలహరి" యను గ్రంథమును మాత్రము ప్రకటింపగల్గిరి.

ఈ గ్రంథము ప్రకటింపఁబడినతరువాత సుబ్బారాయుఁడుగారు తమ గ్రామ వాస్తవ్యులైన శ్రీ ఏటుకూరి సీతారామయ్యగారిని బ్రోత్సహించి వారి చేత "శ్రీ ఫిరోజి ఋషి జీవిత చరిత్రము"ను వ్రాయించిరి. దైవానుగ్రహమున నీ గ్రంథమును గూడ వారు ప్రకటింపఁగల్గిరి. ఇంతటితో గ్రంథముద్రణ ప్రయత్న మాగిపోయినది. మా తండ్రిగారును, సుబ్బారాయుఁడుగారును, వీరయ్యగారును పరమపదించిరి. మఱి

వీనిని గూర్చి తలపెట్టినవారే లేకుండిరి.

మా తండ్రిగారి యనంతరము నేను జాలావరకుఁ బ్రయత్నించి తెనాలి తాలూకా, జంగాలపరిమి వాస్తవ్యులైన శ్రీ కొల్లిపర సూరేశ్వరలింగం దేవరగారి సాహాయ్యమున "పన్నగాచలనాయక శతకము" అను గ్రంథమును - సత్తెనపల్లి వాస్తవ్యులైన శ్రీ మద్ది కోటయ్యగారి యభిమానమువలన "గజేంద్ర మోక్షము" అను గ్రంథమును - ప్రకటింపఁగల్గితిని. తదాది నే నెంత ప్రయత్నించినను తదితర గ్రంథముద్రణము కొనసాగలేదు. నా జీవితములోఁగూడ నీ పని నెఱవేఱదని చాల నిరత్సాహపడితిని.

కాలము శరవేగమునఁ బరువెత్తినది. పెక్కువత్సరములు గడిచిపోయినవి. శ్రీవారి యారాధనము మహావైభవముతో నేఁటేఁటఁ గొనసాగుచునేయున్నది. కాని వారి గ్రంథము లన్నియు ముద్రితములగు సూచనలు నా కెందును గన్పడలేదు. ఈ విచార మిట్లుండ మొదటికే మోసమువచ్చె నన్నట్లు వ్రాఁత ప్రతులలోఁ గొన్ని చెదపురుగుల వాతఁబడి చాలావఱకు శిథిలములైనవి. మఱికొన్ని శిథిలావస్థలోఁ బడినవి. "అయ్యో కర్మమా! ఇవిగూడ దక్కవా యేమి?" యని నేను జాలవిచారపడి యున్నంతవఱకు భద్రపరచితిని.

తరువాత నొకప్పుడు నా మిత్రులైన శ్రీ మహావాది వేంకటరత్నము గారితో నీ గ్రంథములను గూర్చి చెప్పి శిథిలభాగములను బూరించి వ్రాఁతప్రతుల నైనఁ దయారు చేయవలసినదని వారిని గోరితిని. వా రిందులకు హృదయపూర్వకముగా నంగీకరించిరి. కాని యీగ్రంథముద్రణమునకు వలయు విత్తమంతయుఁ గూర్పఁ బడినప్పుడే తా మీపనికిఁ బూనుకొనుట జరుగునని వారు ఖండితముగాఁ జెప్పిరి. వా రిట్లు చెప్పుట చాల సమంజసమని నాకును దోఁచినది. లేకున్న వారు పూరించి వ్రాసినఫల మేమి? తిరిగి యే చెదపురుగుల వాతనో పడుటయేకదా? కాని ముద్రణ మునకు వలయు విత్తమంతయుఁ గూర్పఁబడుట యెట్లు? ఈ మహాకార్యము కొనసాగుట యెట్లు? ఇది యొక పెద్ద సమస్య.

కడచిన సంవత్సరము - శ్రీవారియారాధనమునకుఁ బూర్వము - ఈ విషయమునుగుఱించి శ్రీ దూబగుంట్ల లక్ష్మయ్యగారికిని, శ్రీ కూరపాటి రాఘవయ్య గారికిని, జెప్ప వారు చాల హర్షించి శ్రీ వేంకటరత్నముగారితో సంప్రదించి, ముద్రణ మునకు వలసిన విత్తము నంతయుఁ గూర్తుమనియుఁ, బని ప్రారంభింపవలసిన

దనియు, మాట యిచ్చిరి. వీరు మాటయిచ్చిన ముహూర్తబల మెట్టిదోకాని యచిర కాలములోనే వలసిన విత్తమంతయు సేకరింపఁబడినది. ఈ సత్కార్యమున కడిగిన వారెల్లరను లేదనక యథాశక్తి ద్రవ్యసహాయ్య మొనర్చిరి.

“శ్రీ ఫిరోజి ఋషి గ్రంథావళి” ముద్రణమున కితోధికముగాఁ దోడ్పడిన శ్రీ దూపగుంట్ల లక్ష్మయ్యగారికిని, శ్రీ కూరపాటి రాఘవయ్య గారికిని, శ్రీ కూరపాటి లక్ష్మీకోటిగారికిని, శ్రీ పొట్టి వీరేశముగారికిని, శ్రీ వేంపాటి లింగయ్యగారికిని, శ్రీ ఇంటూరి సీతయ్యగారికిని, శ్రీ ఆత్మకూరి బాపయ్యగారికిని, శ్రీ అన్నం వేంకట నారాయణ సోదరులకును, శ్రీ కనుమూరు రామస్వామిగారికిని, శ్రీ వేంపాటి కోటిరెడ్డిగారికిని, శ్రీ జంగా బుచ్చిరెడ్డిగారికిని, తదితర సహాయులకును నే నెంతయుఁ గృతజ్ఞుఁడును.

ఇంట నెన్ని సంభారము లున్నను జక్కగాఁ జేసిపెట్టువా రున్నప్పుడే యవి రాణించును. అట్లే యీ కూర్పఁబడిన విత్తమును భాషాలోకమున శాశ్వతముగా రాణింపఁజేసిన మన్మిత్రులు శ్రీ మహావాది వేంకటరత్నముగా రెంతయుఁ బ్రశంసార్హులు. వీరు బహుకార్యనిమగ్ను లయ్యు నా కోర్కెను గాదనక విత్తసమార్జన మందును మాకుఁ బెక్కుగతులఁ దోడ్పడి యీ గ్రంథము లన్నింటిని నిరంతర దీక్షతో, నిరతాభిమానముతో, నిరపేక్షాభావముతో, నాఁలు నెలలు కష్టించి, పూరించి, పరిష్కరించి, ముద్రణమును బూర్తిగావించి, మా యెల్లర కోర్కెను ఫలింపఁ జేసినందులకు వీరికి సర్వదా కృతజ్ఞుఁడను.

శ్రీ ఫిరోజి ఋషి గ్రంథావళిని దమ కంపెనిపేరఁ బ్రకటించుటకు సమ్మతించి మా ప్రయత్నమునకుఁ దోడ్పడిన గుంటూరు, వేంకటేశ్వర అండ్ కో., వారికిని; తప్పులు లేకుండఁ జక్కగా ముద్రించి సకాలమునకు గ్రంథముల నందిచ్చిన గుంటూరు చంద్రికాముద్రాక్షరశాలాధికారులకును, నే నెంతయుఁ గృతజ్ఞుఁడను!

శ్రీ ఫిరోజి ఋషీంద్రులవారి యనంతకృపాబల మెల్లరకు సమకూఁఱుఁ గాక! శుభములఁ కూర్చుఁగాక!!

విధేయుఁడు,

పులహరి ఫిరోజిబాబు,

శ్రీ ఫిరోజి మఠాధిపతి.

సత్తెనపల్లి,
తారణ – మాఘము,
16–1–1945.



ప్రథమ ముద్రణ నాటి మఠాధిపతులు

శ్రీ.శ్రీ.శ్రీ. పులహరి ఫీరోజిబాబు గారు

శ్రీ ఫిరోజి ఋషి పీఠము, సత్తెనపల్లి – 522 403,

గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

ప్రస్తుత మఠాధిపతులు

శ్రీశ్రీశ్రీ పులహరి భాను ప్రసాద్ గారు

ధర్మపత్ని

శ్రీమతి మమత బాయి గారు

శ్రీ ఫిరోజి ఋషి పీఠము, సత్తెనపల్లి - 522 403,

పల్నాడు జిల్లా, ఆం.ప్ర.

శ్రీ మాత్రే నమః శివాయ గురవే నమః

ముందుమాట

ఆజన్మ సిద్ధులు, ఆదిత్య మంత్ర సంభూతులు, ద్వైత, అద్వైత, విశిష్టాద్వైత, అచల సిద్ధాంత సమన్వయ దేశికోత్తములు, శ్రీ సచ్చిదానందాద్వితీయపరోక్ష స్వయం ప్రకాశకులు, శ్రీరామోపాసకులు, అచల సిద్ధాంత కోవిదులు, అద్వైతతత్త్వ విదులు, అద్భుత సంస్కృతాంధ్ర కవితా కోవిదులు, ఏకసంతగ్రాహులు, పరమనిష్ఠా గరిష్ఠులు, కర్మయోగులు అయినటువంటి శ్రీశ్రీశ్రీ ఫిరోజీ ఋషీంద్రులవారి సాహిత్య సంపదను గ్రంథావళి రూపముగా తారణ నామ సంవత్సరములో (1945) మొదటి ముద్రణ గానూ, తరువాత శుభకృత్ నామ సంవత్సరములో (1962) ద్వితీయ ముద్రణగానూ ముద్రించడంలో మదీయ పితామహులు అయినటువంటి శ్రీశ్రీశ్రీ ఫిరోజీ బాబుగారు సఫలీకృతులైనారు.

అయితే ఏ ప్రయోజనం ఆశించి తాళపత్ర రూపమై జీర్ణమై పోతున్న సాహిత్య సంపదను గ్రంథావళిగా మలచినారో ఆ ప్రయోజనం గడచిన 80 సంవత్స రములలో తిరిగి ముద్రింపబడిన గ్రంథావళి లభించకపోవడంతో శూన్యమైనది. తత్కారణమున మా పితామహులు ఫిరోజీబాబుగారు 1945 నాటికి చెందిన కలతయే మమ్ములను 2023 నాటికి వేధించడం మొదలైనది. చరిత్ర పునరావృతమైనది.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని వెదికే క్రమంలో తిరిగి ఈ గ్రంథరాజాన్ని పుస్తక రూపంలోనూ మరియు డిజిటల్ మాధ్యమంలోనూ పునర్ముద్రణ కావించాలని అనేకానేక భక్తులు సూచన చేయడం జరిగింది.

2023 సంవత్సరంలో ఈ మహత్కార్యాన్ని గౌ॥ శ్రీ సాంబేలు వేంకటదత్తు గారు తమ భుజస్కంధాలపై వేసుకొని దాదాపు సంవత్సర కాలం నిర్విరామ కృషి చేసి ప్రచురణకు అవసరమైన సవరింపులను చేయడం హర్షణీయాంశం. ఈ మహత్కార్యానికి ద్రవ్య సహాయ మొనర్చిన ప్రతి ఒక్క భక్తునికి సర్వదా కృతజ్ఞుడను.

ఈ మహత్ గ్రంథాన్ని అక్షర దోషాలు లేకుండా అచ్చుతప్పులు లేకుండా తయారు చేయుటకు వలసినంత సమయాన్ని, శ్రమను ధారపోయటం జరిగింది. అయినప్పటికి పాఠకలోకం ఏదైనా తప్పును గమనించినట్లయితే దానిని పునర్ముద్రణలో మరియు డిజిటల్ మాధ్యమంలో సవరించే ప్రయత్నం చేస్తానని విన్నవించుకొంటున్నాను.

శ్రీ ఫిరోజీఋషి గ్రంథావళిని మాకు తెలిసినంతవరకు తప్పులు లేకుండా అందముగా ముద్రించుటయే గాక 600 పేజీల పుస్తకాన్ని 400 పేజీలకు కుదించినటువంటి మురళీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ వారు ముఖ్యముగా 'అక్షరశిల్పి' శ్రీ జమ్ముల రాధాకృష్ణగారు అభినందనీయులు.

శ్రీ ఫిరోజీ ఋషీంద్రుల కరుణాకటాక్షములు ఎల్లరిపై ప్రసరించుగాక!

సర్వేజనాః సుఖినో భవంతు!
లోకా స్సమాస్తా స్సుఖినో భవంతు!
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః!!

భవదీయుడు

(పులహరి భానుప్రసాద్)
ప్రస్తుత మఠాధిపతులు

సత్తెనపల్లి,
శోభకృత్ మార్గశిర బహుళ షష్ఠి,
ది. 02-01-2024.

సాంబేలు వేంకటదత్తు & విజయదుర్గ
రిటైర్డ్ మేనజర్, ది న్యూ ఇండియా ఎస్యూరెన్స్ కం.లి.
ప్లాటు 403, శ్రీ సాయి వేంకటేశ్వర టవర్స్,
4/3, అశోక్ నగర్, గుంటూరు.
సెల్ : 9292052742.

ఓం శ్రీ గురుభ్యో నమః

సమర్పణము

మా పూర్వికుల కాలం నుండి శ్రీ ఫిరోజి ఋషీంద్రుల వారి పట్ల మాకు అచంచల మైన గురుభావము, భక్తిభావము కలదు. ఋషీంద్రుల వారి దగ్గరి బంధుత్వంతో మా వివాహం జరగడం కూడా నాకు ఆ కుటుంబంతో మరింత అనుబంధం పెరగడానికి కారణమైంది.

ఈ నేపథ్యంలో దాదాపు సంవత్సర కాలంగా ప్రస్తుత పీఠాధిపతులైన శ్రీ భాను ప్రసాదుగారి ధర్మపత్ని శ్రీమతి మమతగారు ఈ గ్రంథ పునర్ముద్రణ గురించి నాతో సంప్రదిస్తున్నారు. వారు ప్రస్తుతం లభిస్తున్న 1 లేదా 2 ప్రతులు కూడా శిథిలావస్థలో ఉన్నాయనీ, వాటిని పునర్ముద్రించాలని అనడం జరిగింది. ఎలాంటి సంకల్పాలైనా వ్యయ ప్రయాసలతోనే ముడిపడి ఉంటాయి. అయితే ఈ సంకల్పంలో వ్యయం కంటే ప్రయాసే ఎక్కువ అని భావించాను.

'ముందుగా ఒక ఎస్టిమేషన్ వేసుకొని దానికి తగిన విత్తము సిద్ధమైన తరువాత మాత్రమే ముద్రణ పనులు మొదలు పెట్టా'లని శ్రీ భానుప్రసాద్‌గారూ, 'లేదు ముందు ముద్రణప్రయత్నం చేస్తూ తరువాత ధనసేకరణ జరగా'లని మమతగారు భిన్నాభిప్రాయా లను వ్యక్తపరిచారు. చివరకు మమతగారి మాటే చెల్లుబాటు అయ్యింది.

నా సహాధ్యాయి, నరసరావుపేట పట్టణంలో ప్రఖ్యాత ప్రింటరు అయిన 'అక్షరశిల్పి' శ్రీ జమ్ముల రాధాకృష్ణ ఉన్నాడనే నమ్మకంతో నేను కూడా మొండిగా ఒక శివరాత్రి పర్వ దినాన (18-2-2023) ముద్రణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము.

అప్పటి నుండి మొదలయ్యాయి మా కష్టాలు. 1945లో తొలి ముద్రణ జరిగిన తరువాత మలి ముద్రణ జరగలేదని భావిస్తున్న మాకు 1962లో ద్వితీయ ముద్రణ జరిగిందని తెలియవచ్చింది. ఎలా అయితేనేమి రెండు ముద్రణలకు సంబంధించిన ప్రతులు మాకు లభించాయి. దీని వలన మాకు తప్పొప్పుల సవరణ పని రెట్టింపయ్యింది. ఈ ప్రయత్నాలలో మాకు మరో విషయం కూడా తెలిసింది. అది ఇంటర్నెట్ ఆర్చివ్స్‌లో

ఈ గ్రంథావళిని ఎవరో ఒక భక్తుడు సాఫ్ట్ ఫార్మెట్‌లో అప్‌లోడ్ చేశారు. (https://archieve.org/details/in.ernet.dli.2015.386332/page/n1/mode/2up). ఇంకేం దానిని యథాతథంగా తీసుకొని ముద్రించవచ్చు ననుకొన్నాము. కానీ అది అసమగ్రంగా ఉండటం వలన ముందుకు వెళ్లలేకపోయాము.

స్వతహాగా మేము సాహిత్యంపై పట్టు లేనివాళ్లము. నరసరావుపేటలోని కొంత మంది పండితులను సంప్రదించగా పుస్తకమును యథాతథముగా ముద్రించమని, మహావాది వేంకటరత్నంగారు సంస్కరించిన దానిని మనం విశదపర్చటం తగదని సలహా ఇచ్చినారు. కనుక గత పది నెలలుగా ప్రూఫ్ రీడింగ్ చేస్తూ, సరిచేస్తూ, వరుసలో ఉంచుచూ, ఫైలింగ్ చేసుకుంటూ ఉన్నది ఉన్నట్లుగా ఈ ప్రతిని తయారుచేశాము. తత్ఫలితంగా గ్రంథం పుస్తకరూపం ధరిస్తుందో లేదో తెలియదు కాని అంతకంటే ముందు మాకు ఒక ఫలితం రానే వచ్చింది. అదేమిటంటే ప్రూఫ్ రీడింగ్ పుణ్యమా అని గ్రంథం మొత్తాన్ని తప్పనిసరిగా అక్షరం అక్షరం అర్థవంతంగా చదివే అవకాశం లభించడం. తత్త్వసంగ్రహం అనే పేర యోగవిద్య, స్వప్రకాశం అనే పేర అచలసిద్ధాంతం, దశావతార దండకం అనే పేర భాగవత రచన, అదనంగా ప్రహ్లాదచరిత్ర, పంచీకరణం అనే పేర అనాదిసృష్టి, యక్షగాన మిష చేత శ్యమంతకమణ్యుపాఖ్యానం, తదీయ విష్ణూపాసన, నాగ్నాజితీయము, నరకవధ, అనేకానేక గేయములు శతకములు కీర్తనల పేర భక్తిజ్ఞాన వైరాగ్యములు, పూజావిధానములు తెలియచేసిన ప్రణాళిక అంతా విశదమైనది. మాకు ఇంకేం కావాలి?

పరిష్కర్త తన ముందుమాటలో గ్రంథము నందు స్వల్పదోషముల నెంచి నా యందు ఆలోచనలు రేకెత్తించినారు. ఇంతటి అవధూత సంధి, సమాసదోష, లక్షణ గ్రంథ ప్రమాణ దూరములను ఎందుకు అనుమతించినారా? అని చింతించితిని. అపుడు నా స్మృతిపథంలో శ్రీపాద శ్రీవల్లభులు, శ్రీ నృసింహసరస్వతులు మొదలు షిరిడిసాయిబాబా గారి వరకు గల అవధూతల సమన్వయం జరిగినది. వారు కూడా వారి సన్నిధిన జరిగిన కవితాధారల యందు గల వ్యాకరణదోషములను యాథాతథముగనే చదవాలని ఆజ్ఞాపిం చారు కదా! ఏమిటి ఈ సమన్వయం? నా పాటికి ఇది అనిపిస్తున్నది... ఇది లక్షణగ్రంథం కాదు. 194 సంవత్సరాల క్రితం నాటికి పండిత పామర రంజకంగా, సాంప్రదాయ లక్షణ పాండిత్య ప్రమాణముల కతీతంగా వెలువరించిన జ్ఞాన భాండాగారము ఇది.

గుంటూరు, భాగవతదాసుడు

ది. 03-01-2024. **సాంబేలు వేంకట దత్తు**

మహారాజ పోషకులు

శ్రీ కొఠారి విజయసింహుడు,

రిటైర్డ్ సూపరింటెండెంట్, కస్టమ్స్ & సెంట్రల్ ఎక్సైజ్.

శ్రీమతి అనూరాధ గార్లు,

ప్లాటు 403, శ్రీహర్ష ఎన్‌క్లేవ్, మోతీ నగర్,

హైదరాబాద్–500 018, తెలంగాణ.

సెల్ : 9490294143.

మహారాజ పోషకులు

శ్రీ సాంబేలు సాంబశివరావు గారి జ్ఞాపకార్థం సోదరుడు

(సినీ గాయకులు, నటులు.)

శ్రీ సాంబేలు శ్రీనివాసరావు గారు,

సాయి నగర్, 3వ లైను,

నరసరావుపేట - 522 601, పల్నాడు జిల్లా, ఆం.ప్ర.

సెల్ : 9701172504.

రాజపోషకులు

శ్రీ జాదం రామచంద్రరావు గారి జ్ఞాపకార్థం

ధర్మపత్ని శ్రీమతి కృష్ణకుమారి గారు.

నూజివీడు - 521 201, ఏలూరు జిల్లా.

శ్రీ తేనేటి శివకోటి ప్రసాద్ & శ్రీమతి విజయప్రేమ గార్లు

సత్తెనపల్లి - 522 304, పల్నాడు జిల్లా, ఆం.ప్ర.

రాజపోషకులు



శ్రీ సాంబేలు వీరబ్రహ్మం గారి జ్ఞాపకార్థం కుమారుడు

శ్రీ సాంబేలు ఆంజనేయప్రసాద్ గారు

న్యాయవాది, ఉన్నత న్యాయస్థానం, ఆంధ్రప్రదేశ్.
ఫ్లాట్ నెం. ఇ4, అమరావతి త్రిపురనేని హాబిటెట్,
2వ లైను, మురళీ నగర్, విజయవాడ – 500 007, ఎన్.టి.ఆర్. జిల్లా.
సెల్ : 9949533987

శ్రీ జగతాపు వెంకటేశ్వర్లు & శ్రీమతి వీరాబాయి గార్ల జ్ఞాపకార్థం

మనుమరాలు : శ్రీమతి సాంబేలు విజయదుర్గ గారు.

ప్లాటు 403, శ్రీసాయి వేంకటేశ్వర టవర్స్,
413, అశోక్ నగర్, గుంటూరు. సెల్ : 8106923801.

రాజపోషకులు

శ్రీ ఉపాసి సాంబశివరావు గారి జ్ఞాపకార్థం

ధర్మపత్ని శ్రీమతి శాంతి లక్ష్మి గారు

బెంగులూరు, కర్నాటక.

శ్రీ తేనేటి భాస్కరరావు & శ్రీమతి ఝాన్సీ బాయి గార్ల జ్ఞాపకార్థం

మనుమరాలు శ్రీమతి హర్షిణి & శ్రీ శశిధర్ గార్లు.

ఆదిభట్ల, టి.సి.ఎస్. దగ్గర, హైదరాబాద్. సెల్ : 9133921119.

రాజపోషకులు

శ్రీ పులిచర్ల కృష్ణారెడ్డి & శ్రీమతి శివకుమారి గార్లు.

మాజీ సొసైటి ప్రెసిడెంట్.

బ్రాహ్మణ నిడమానూరు గ్రామం, నాగులుప్పలపాడు మండలం,

ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.   సెల్ : 9866716576

శ్రీ ముజ్జే మల్లిఖార్జునరావు & శ్రీమతి సుశీలబాయి గార్ల జ్ఞాపకార్థం

కుమారుడు-కోడలు : శ్రీ ముజ్జే దినకర్ & శ్రీమతి శాంతిబాయి గార్లు.

కొత్తపేట, హైదరాబాద్. సెల్ : 9000610275.

రాజపోషకులు

కుమారి సాంబేలు పూర్ణానంద సుఖి గారు

(ప్రముఖ బుల్లితెర గాయని)

మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, మహేంద్ర హౌసింగ్ కార్పోరేషన్, విశాఖపట్నం.

ప్లాటు 403, శ్రీ సాయి వేంకటేశ్వర టవర్స్,

4/3, అశోక్ నగర్, గుంటూరు. సెల్ : 9573834079

మురళీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

గడియార స్థంభం సెంటర్,

మసీదు వీధి, నరసరావుపేట–522 601, పల్నాడు జిల్లా, ఆం.ప్ర.

'అక్షరశిల్పి' జమ్ముల రాధాకృష్ణ, జమ్ముల శ్రీనివాసరావు,

జమ్ముల వెంకటేశ్వరరావు, జమ్ముల బంగారుబాబు, సుందరశెట్టి కుమారసాయి.

సెల్ : 9849126744, 9849593844, 9885395934

ఓమ్

నవ కుసుమ మాల

రచయిత : **శ్రీ మహావాది వేంకటరత్నము**

మ॥ పరతత్వజ్ఞుఁడవై తపోధనుఁడవై భక్తి ప్రపూర్ణుండవై
స్థిర సంకల్పుఁడవై గురూత్తముఁడవై దీపించి సంసార సా
గరమధ్యం బడి మున్గుచున్న నరులన్ గావంగ జన్మించి నా
వరయన్ నీవు మనుష్యమాత్రుఁడవె? దేవా! వీరమాంబాధవా! 1

* * *

సీ॥ శ్రీ సచ్చిదానంద - చింతనాసక్తులై
ముక్తిఁ గాంచినమహా - భక్తులకును
నిరతతపోయోగ - నియతులై బ్రహ్మసా
యుజ్య మందినమ హా - యోగులకును
అఖిలార్థము లెఱింగి - యద్వైత సూత్రముల్
చదివి చెప్పిన మహా - జ్ఞానులకును
ధర్మ సంస్థాపన - తత్పరులై మించి
పుడమి నేలిన మహా - పురుషులకును

తే॥ పుట్టిని ల్లగు భారత - భూమి యందు
సిరులు నిండిన గుంటూరు - సీమలోని
సత్యభామా పురంబున - జనన మంది
మహిమ గన్నావు ఫీరోజి - మౌనిచంద్ర! 2

సీ॥ తల్లి గర్భంబులో - తనువు దాల్చిన నాఁడె
సకలార్థ సారంబు - చదివినావు
పురుటింట సావిక - బొడ్డు గోసిన నాఁడె
కోర్కెల మొదలంటఁ - గోసినావు

కలినీటి చిలుకుతోఁ - గన్ను విచ్చిన నాఁడె
జగము కల్లఁగ జూచి - చాటినావు
పాలిచ్చి చిచి కొట్టి - జోలపాడిన నాఁడె
నిర్వికల్ప సమాధి - నెగడినావు

తే॥ ముందు వెనుకల సంగతి - మొద లెఱింగి
చిఱుతకూకటినాఁడె భా - షించినావు
నిన్నుఁ గీర్తింప మఱి మాకు - నేర్పు గలదె?
తెనుఁగు యోగీంద్ర! ఫీరోజి - దేశికేంద్ర! 3

సీ॥ ఇల్లు వాకిలి గల్గి - యిల్లాలితో నుండి
యింద్రియంబుల నిగ్ర - హించినావు
లోకు లందఱివలె - లోకంబులో నుండి
యీషణత్రయము జ - యించినావు
కుల పద్ధతుల మధ్య - మెలఁగుచునే యుండి
విషయ సుఖాపేక్ష - విడిచినావు
బహు పురాణాగమ - పఠనంబు లేకుండి
పరమార్థ లాభంబు - వడసినావు

తే॥ శీల సంపద యున్నఁ జం - డాలునైన
శిష్య వాత్సల్య మొప్ప ర - క్షించినావు
నీ సమానులు లేరు మా - నేల మీఁదఁ
దెలుఁగు యోగీంద్ర! ఫీరోజి - దేశికేంద్ర! 4

సీ॥ నిన్ను నక్కునఁ జేర్చి - చన్నిచ్చి పెంచిన
నరసాంబ యేమి పు - ణ్యంబు చేసె
అన్న! రారా! యని - నిన్ను ముద్దాడిన
నర్సోజి యెంత ధ - న్యత్వ మందె

ప్రాణేశుగా నిన్నుఁ - బడయఁ గల్గిన సాధ్వి
వీరమాంబిక యెట్టి - వేల్పు గొలిచె
తత్వజ్ఞుఁ డగు నిన్నుఁ - దన శిష్యుఁ డని చెప్ప
జమిలి శేషార్యుఁ డే - చదువు చదివె

తే॥ నీ సదుపదేశములు విన - నేర్చి నట్టి
శిష్యకోటి యే సుకృతంబు - చేయఁ గలిగె
నీ భవంబున మా తెన్గు - నేల యెల్ల
దీప్తిగనె నయ్య! ఫీరోజి - దేశికేంద్ర! 5

సీ॥ పసుల బందెను బెట్టఁ - బరుగెత్తు నోబయ్య
మరణంబు నీ కెట్టు - లెఱుఁగనయ్యె?
నీలిమందుకొటారు - నిప్పునం బడువార్త
వినిపింప నీ కెట్లు - విశదమయ్యె?
అడవిలో దూరాన - నావుల పైఁ బడ్డ
పులిజాడ నీ కెట్లు - బోధ పడియె?
పరిచయమే లేని - పరుల మర్మము లెల్లఁ
దెలుపంగ నీ కెట్లు - తెల్లమయ్యె?

తే॥ ఆగతానాగతజ్ఞుండ - వైన నీకు
నెఱుఁగ రానిది కనరాని - దేమి గలదు?
నీ ప్రభావంబు గుఱుతింప - నేర్తు రెవరు?
తెనుఁగు మునిచంద్ర? ఫీరోజి - దేశికేంద్ర! 6

సీ॥ మూర్ఖుఁడై నీతోడ - మొండి వాదము సేసి
వెట్టియై కోటప్ప - వినతుఁడయ్యె
క్రూరవర్తను లైన - దారిదోపిడిగాండ్రు
నీ దర్శనంబున - సాధు లైరి

మోహాంధురా లైన - శ్రీహరి మతి మాటి
నీ ప్రసంగమునఁ బు - నీత యయ్యె
మతభేద మనుమాట - మఱచి కుంకలగుంట
లాలు నీ యుపదేశ - లాభ మందె.

తే॥ భక్తి భావంబుతో నీవు - పాటఁ బాడ
నూరిలోని గత్తర బాధ - యుపశ మించె
నీ మహిమ లెట్టివో చెప్ప - లేము తెలిసి
తెనుఁగు మునిచంద్ర! ఫీరోజి - దేశికేంద్ర! 7

శా॥ మాయావర్తనచాతురీ మహిమతో మాయామనుష్యుండవై
కాయంబుం గని దారిఁజూపితివి మోక్ష ప్రాప్తికిన్; నీ యుపా
ధ్యాయత్వంబున శిష్యలోకము పునీతంబయ్యె నాంధ్రావనిన్
నీ యాధ్యాత్మిక చింతన ప్రభలు నిండెన్ దేశికేంద్రప్రభూ! 8

ఉ॥ నాఁటికినాఁటికిం దెనుఁగు నాఁటను నీ ప్రభ నిండిపోయె; నే
టేఁటను నీ సమర్చనము నేమఱ కేఁబది యేండ్ల నుండి యీ
నాఁటికిఁ జేయుచుండిరి ఘనంబుగ శిష్యులు వేలకొద్ది యి
చ్చోటికి వచ్చినారు దయఁ జూడుము వీరి ఫిరోజి సాధుజీ! 9

* * *

ఆ॥వె॥ పొలుపు మివులు తెలుఁగు - పూఁదోఁటలో నేరి
కూర్చినట్టి క్రొత్త - కుసుమమాల
దీని తావి తెనుఁగు - దేశమం దెల్లెడ
నిండుఁగాక! తఱుగ - కుండుఁగాక! 10

ఓమ్

*శ్రీ ఫిరోజి ఋషి జీవిత సంగ్రహము

శ్రీమంతంబగు భరతఖండము మహాపురుషులకు జన్మస్థానము. వేద యుగమునం దేమి, పురాణయుగమునం దేమి, చరిత్ర యుగమునం దేమి, ఆధునిక యుగమునం దేమి, యెంద ఱెందఱో మహాపురుషులు మనదేశమున నవతరించి మానవ లోకమును బెక్కుగతుల నుద్ధరించిరి. ఇట్టి మహాత్ములను బురాణ పురుషులనియు, నవతారమూర్తు లనియుఁ, గారణజన్ము లనియు, నమ్మి వారి కాలయములను, మఠములను, గట్టించి, సదా పూజించునాచారము మన దేశములో సర్వత్ర గలదు. ఈ యాచారము మన మతమునందే, మన దేశమునందే గాక, యన్ని మతములందును, అన్ని దేశములందును, సమానముగాఁ గలదు. మహాపురుష సమారాధనము మానవ లోకమునకు నిత్య శుభదాయకము.

ఆధునిక యుగమునందవతరించిన మహాపురుషులలో శ్రీరామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, స్వామి రామతీర్థ మున్నగువారు ఖండాంతర ప్రసిద్ధిఁ గాంచిరి. నేఁడు వారిపేర మఠములు నిర్మింపబడినవి. వారి సదుపదేశములు గ్రంథరూపమునఁ బ్రకటింపఁబడినవి. వారి యారాధనములు మహా వైభవముతోఁ గొనసాగుచున్నవి. వారు మృతజీవులు.

ఇట్టి మహాపురుషులలోఁ గొందఱు గృహస్థులయ్యు సంసారపంకమునం గూఱుకొనిపోక నిమిత్తమాత్రముగ మెలంగుచు మోక్షాపేక్షతోఁ గేవ లాధ్యాత్మిక చింతాపరులై కాలము గడుపుచుఁ దమ జీవయాత్ర ముగించు చుందురు. సామాన్య మానవులకు వీరిని గుఱించి తెలిసికొను నవకాశములే యుండవు. ఒక వేళ నట్టి యవకాశము లున్నను సామాన్యులు వీరిని గుర్తింపఁ జాలరు. జయదేవుఁడు, రామానందుఁడు, కబీరు, తుకారాం, రామదాసు మున్నగు మహాపురుషు లంద ఱీ తెగలోనివారు. వీరియనంతరము వీరి శిష్య ప్రశిష్యులు వీరి మహిమల గుఱించియు, వీరి యాధ్యాత్మిక జీవితమును గుఱించియు లోకమునకు వెల్లడించినప్పుడు "ఆహా! వీ రింతటి మహాపురుషులా?" యని లోకము వీరినిఁ దెలిసికొనఁగలిగినది. వీరే

---

* శ్రీ ఏటుకూరు సీతారామయ్యగారు రచించిన "శ్రీ ఫిరోజి ఋషి జీవిత చరిత్రము" ననుసరించి యిది వ్రాయబడినది. విశేషములు దెలియఁగోరువారా గ్రంథమును జదువవలెను.

సాధుపుంగవులు. మహాయోగులు. ఋషులు.

ఇట్టి మహాత్ములలో శ్రీ ఫిరోజి ఋషీంద్రుల వారొకరు. వీరి మహత్త్వమును లోక మీనాఁటికిని గుర్తింపఁజాలకుండుట మిగుల శోచనీయము. ఏ కొలదిమందికి మాత్రమో వీరిని గుఱించి తెలియును. అడవిలో వికసించిన దివ్య సుగంధి కుసుమమును లోక మెఱుంగనట్లు వీరి పవిత్ర చరిత్రమును గూడ లోక మెఱుంగఁ జాలకున్నది. ఇందులకుఁ దగినంత శిష్యప్రచారముగాని, గ్రంథ ప్రచారముగాని లేకపోవుటయే ముఖ్యకారణము.

గుంటూరు మండలములోని సత్తెనపల్లి పురము శ్రీ ఫిరోజిగారి జన్మ స్థలము. వీరు మహారాష్ట్ర దేశపు క్షత్రియులు. శ్రీ శివాజీ మహారాజు వంశస్థులు. వీరి పితామహులైన పాపాజీగారును, శివాజీమహారాజు మనుమలైన షాహుజీ గారును, సమకాలికులగుటయేగాక బంధుమిత్రులు గూడ నైయుండిరి. శివాజీ మనుమఁడు షాహుజీకిని, రాజారాం కుమారుడు శివాజీకిని, క్రీ॥శ॥ 1708లో జరిగిన రాజ్య కలహమునందుఁ బాల్గొని పాపాజీగారు షాహుజీ పక్షము వహించి చాలా పని చేసి వారికి సఖ్యముఁ కుదిరించెను. తరువాత షాహుజీ పంపున హైదరాబాదు దేశమునకుఁ బోయి కొంతకాల మక్కడఁ బనిచేసిరి. కాని యంతలోనే మహారాష్ట్ర ప్రభువుల ప్రభలస్తమించుటంజేసి పాపాజీగా రచ్చట నిలువలేక తమ యనుచరులతో బయలదేఱి పశ్చిమాంధ్ర ద్వారమున మన దేశమునకు వచ్చిరి. వీరి యనుచరులలోఁ గొంద అచ్చటచ్చట స్థిరనివాసము లేర్పఱచుకొనిరి. పాపాజీగారు మాత్రము నరసరావుపేట జమీందారు వారియొద్ద గొప్ప సైనికోద్యోగమును బొంది యా తాలూకాలోని నెకరికల్లు గ్రామమునందు నివసించిరి. అచ్చట వీరికి నర్సోజి యను నొక పుత్రరత్న ముదయించెను.

నర్సోజిగారు యుక్తవయస్సు వచ్చిన తరువాత నర్సూబాయి అను సుదతీ తిలకమును బెండ్లియాడి సత్తెనపల్లి జమీందారులగు శ్రీరాజా మానూరు వేంకట గోపాలరాయనింగారి కొలువులో సుబేదారుగాఁ బ్రవేశించి యా పురము నందే స్థిరనివాస మేర్పఱచుకొనిరి. జమీందారుగారి వలన వీరికిఁ దగిన యిల్లు, భూములు, మున్నగు సమస్త సౌకర్యములు లభించెను. వీరి జీవయాత్ర కేలోపమును లేకుండెను. కాని సంతాన భాగ్యము మాత్రము కొఱవడెను. సంతానమును గోరి వీరనేక దానధర్మములు చేసిరి. తీర్థయాత్రలు గావించిరి. ఎన్ని సుకృతము లొనర్చినను

వీరి కోర్కె ఫలింపలేదు.

ఇట్లు చాలాకాలము గడచిన మీఁదట నొకప్పుడు చిదంబర యోగి యను నొక సాధుపుంగవుఁడు సత్తెనపల్లికి వచ్చెను. నర్సోజి గారతనిని దమ యింటికిఁ గొనివచ్చి వినయపూర్వకముగ సత్కరించి తా మనపత్యు లనియు, సంతానప్రాప్తి గలుగునట్లనుగ్రహింప వలయుననియుఁ బ్రార్థించిరి. ఆ యోగి పుంగవుఁడును బుణ్యమూర్తులగు నా దంపతులయెడఁ గరుణగలవాఁడై వారికి ఆదిత్యమంత్రము నుపదేశించి యా మంత్రమును శ్రద్ధాభక్తులతో జపించుచు నాదివారమునాఁ డుపవసించి సూర్యారాధన మొనర్పవలసినదనియు, నిట్లాఱు నెలలు నిండునప్పటకి వారికి సంతానము గల్గుననియు, నందుఁ ప్రథమ సంతానము సుజ్ఞానియై దీపించుననియుఁ జెప్పి వెళ్ళిపోయెను.

చిదంబరయోగి యానతిచ్చిన ప్రకారము నర్సోజి భార్యాసహితుఁడై షణ్మాస ములు సూర్యారాధన మొనర్చెను. అనంతర మీ పుణ్యదంపతులకుఁ ద్రిమూర్తులు జన్మించినట్లు ముప్వురు కుమారులు గల్గిరి. వారిలో జ్యేష్ఠులు శ్రీ ఫిరోజిగారు. మధ్యములు వెంకోజిగారు. కనిష్ఠులు గోవిందరావుగారు. శ్రీ ఫిరోజిగారు సంతతము తారకమంత్రోపాసకులగుటంజేసి శివాంశసంభూతు లనియు, వెంకోజిగారు నిరంతర మౌనవ్రత పరాయణులగుటంజేసి బ్రహ్మాంశ సంభూతు లనియు, గోవిందరావుగారు పుట్టిన తరువాత నింట నెన్నఁడు లేని గో సంపద మిక్కిలి యభివృద్ధియగుటంజేసి విష్ణ్వంశసంభూతు లనియు బ్రసిద్ధిఁ గాంచిరి. ఈ సుతత్రయ పవిత్రోదయమునంజేసి నర్సోజీదంపతులు అత్రి మహర్షి దంపతులన నొప్పిరి.

ఈ కుమారులలోఁ గనిష్ఠులైన గోవిందరావుగారు పదునెనిమిది సంవత్సర ములు పెరిగి అవివాహితులుగనే చనిపోయిరి. రెండవ వారైన వెంకోజిగారు డెబ్బది సంవత్సరములు జీవించి శ్రీ ఫిరోజిగారు సిద్ధిపొందిన తరువాతఁ గొంతకాలము నకుఁ జనిపోయిరి. వీరికి వెంకుబాయియందుఁ బెదగోవిందరావు అను నొక కుమారుఁడును, గోవిందమ్మ యను నొక కొమార్తెయును గల్గిరి. పెదగోవిందరావు గారికి నర్సూబాయి యందు నాగోజి, వెంకోజి, ఫిరోజి, ప్రసాదరావు, లక్ష్మోజి అను నైదుగురు కుమారులను, వెంకుబాయి అనునొక కూఁతురును గలిగిరి.

శ్రీ ఫిరోజిగారు క్రీ॥శ॥ 1829 సంవత్సరమునకు సరియైన విరోధి సంవత్సర ఆషాఢ శుద్ధ ఏకాదశి నాఁడు జన్మించినట్లు నిర్ణయింపఁ బడినది. వీరు

బాల్యమునుండియుఁ బ్రతివస్తువును బరమార్థ దృష్టితోఁ దిలకించుచుండెడివారు. ఐహిక విషయాసక్తి వీరి జీవితమునం దెచ్చటను గానరాదు. బాల్యమునుండి వీరికి బైరాగు లన్నను, గోసాయీ లన్నను, భగవద్భక్తు లన్నను మిక్కిలి యభిమానము. ఇట్టివా రెవ్వరైన గ్రామములోనికి వచ్చిరేని ఆఁకలిదప్పు లెఱుంగక వారిని సేవించు చుండెడివారు. ఒక్కొకప్పుడు పరమార్థ సంభాషణములతో వారి కాశ్చర్యమును గలిగించుచుండెడివారు. భగవంతుని గుఱించి తెలిసికొనుటయే వీరి కాబాల్యసిద్ధమైన కాంక్ష.

ఈ పరమకాంక్ష వీరి విద్యాభ్యాసమునందును వ్యక్తమగుచున్నది. వీరికిఁ బదియేండ్లు నిండునప్పటికే మిక్కిలి భాషా జ్ఞానము గలిగినది. ఆంధ్రమునందేగాక సంస్కృతమునందును దగిన పాండిత్య మేర్పడినది. వీరు పంద్రెండవయేఁటనే చిన్న చిన్న కీర్తనలు, మంగళహారతులు, తత్వగేయములు, రచించినట్లు వీరి చాటువు లంబట్టి రూఢి యగుచున్నది. వీరు స్వయంకృషి చేతనే యుభయభాషా పాండిత్యమును గడించినట్లు చెప్పుదురు. ఒకానొకప్పుడు సంస్కృత పండితుఁ డొకఁడు వీరి పాండిత్య మున కాశ్చర్యపడి "నాయనా! నా యొద్ద సంస్కృతమును బ్రత్యేకముగ నభ్యసింతువా?" యని బాలుఁడైన శ్రీ ఫిరోజినిఁ బ్రశ్నించెనఁట. అందులకు వారు ప్రహ్లాద చరిత్రము లోని "చెప్పఁ డొక చదువు మంచిది" అను పద్యమును జదివి "అయ్యా! ఈ చదువులతోను, శాస్త్రములతోను, నాకు నిమిత్తము లేదు. భగవంతునిఁగూర్చి చెప్పఁగలిగిన చదువు తమయొద్దఁ గలదేని దప్పక యభ్యసించెద" అని పల్కెనఁట! ఈ బాలుని పరమార్థ కాంక్ష కా పండితుఁడు నివ్వెఱ పడి నిరుత్తరుఁ డయ్యెనట.

ఒకనాడు చిదానందుఁ డనునొక యోగి వీరి గ్రామమునకు వచ్చి వీరి యింటికి దగ్గఱనే యున్న యొక చెట్టుక్రిందఁ గృష్ణాజి నాసీనుఁడై సదా ధ్యానయోగ మున నుండెను. బాలుఁడైన ఫిరోజి యీతని యెడ భక్తిశ్రద్ధలు గలవాఁడై పాలు, పండ్లు దెచ్చి సమర్పించి యాతని కెదురుగాఁ జేతులు గట్టుకొనియుండెను. ఆయోగి పుంగవుఁడును దన్ను దర్శింపవచ్చిన తదితరులఁ బల్కరించి యనుగ్రహించి పంపు చుండెనేకాని బాలుఁడైన ఫిరోజిని మాత్రము ప్రశ్నింపలేదు. తుదకు గన్నెత్తియైనను జూడలేదు. అయినప్పటికి ఫిరోజి యతని నెడఁబాయక, ఆఁకలిదప్పులఁగూడఁ బాటింపక, యచ్చటనే స్థిరమతితో నుండెను. అంతలోఁ బ్రొద్దుగ్రుంకు సమయ మయ్యెను. అప్పు డా యోగి ఫిరోజిపైఁ గృపావలోకనములఁ బఱపుచు "నాయనా!

నీ వెవరవు? ప్రొద్దు గ్రుంకుచున్నను నిం దేల యుంటివి? నీ కామిత మేమి?" యని ప్రశ్నింప శ్రీ ఫిరోజి తద్దయు భక్తితో నతని యడుగుఁదమ్ములపై వ్రాలి "మహాత్మా! నా కీ ప్రపంచ మంతయుఁ దమోమయముగాఁ దోఁచుచున్నది. ఏమి చేయుటకును, నెటు పోవుటకును, నాకు దిక్కు దెలియుటలేదు. ఈ చీఁకటిని భేదించు దివ్యప్రకాశము ననుగ్రహింపు" మని ప్రార్థిచెను. ఆ బాలుని పరమార్థకాంక్ష కా పరమయోగి పరమానందభరితుఁడై లేవనెత్తి "వత్సా! నీవు ధన్యుఁడవు. నీ మూలమున నెందఱెందఱో తరింపనున్నారు. సంసార పంకమునం గూఱుకొనక సావధానుఁడవుగ"మ్మని భవతారకమగు తారక మహామంత్రము నతని కుపదేశిం చెను. శ్రీ ఫిరోజియుఁ దన్మంత్రజప పరాయణుఁడై కొంఁదిసేపు బాహ్య ప్రపంచమును మఱచెను. తరువాతఁ గన్నులుదెఱచి చూచునప్పటి కాయోగిపుంగవుఁ డదృశ్యుఁ డయ్యెను. శ్రీరామచంద్రమూర్తియే చిదానందరూపమున సాక్షాత్కరించి తనకుఁ దారకమంత్రోపదేశ మొనర్చెనని శ్రీ ఫిరోజి ఋషీంద్రులవారు తరువాతఁ జెప్పిరి. ఈ పవిత్రాశయము తోడనే వీరు "ఆచార్యశతకము"ను రచించిరి.

శ్రీ ఫిరోజిగారు యుక్తవయస్కులైన తరువాతఁ తమ బంధువులును, నూజి వీడు గ్రామ వాస్తవ్యులును, నగు శ్రీ ఘటకాల వెంకోజిగారి కుమారీమణి వీరాబాయి యను సాధ్వీశిరోమణినిఁ బెండ్లాడిరి. పూజ్యురాలైన వీరమాంబ సంతతపతి సేవా పరాయణ. పతిభక్తిరూప. పరమసుశీల. ఉత్తమసతీచారిత్ర. అన్ని విధములఁ బతికిఁ దగిన పుణ్యసతి. ఈ పుణ్యదంపతులకు లక్ష్మోజి, నర్సోజి, చినగోవిందరావు అను మువ్వురు కుమారులును, లక్ష్మీబాయి, వీరాబాయి, పెదగోవిందమ్మ, చినగోవిందమ్మ యను నల్వురు కొమార్తలును, సప్త సంతానములోయన జన్మించిరి. రెండవ కుమారుఁడైన నర్సోజి బాల్యముననే చనిపోయెను. మూఁడవకుమారుఁ డైన చిన గోవిందరావు లక్ష్మీబాయి యను కులవధూతిలకమును బెండ్లాడి యామెయందు రామాబాయి యను నొక పుత్రికారత్నమును మాత్రము గాంచెను. జ్యేష్ఠ కుమారులైన శ్రీ లక్ష్మోజీగారు వెంకుబాయి యను పతివ్రతా శిరోమణిని బరిణయమాడి శ్రీ ఫిరోజిబాబు అనునొక పుత్రరత్నమును, నర్సూబాయి, జ్ఞానాబాయి అను నిర్వురు పుత్రికామణులను గాంచిరి.

శ్రీ ఫిరోజి ఋషీంద్రులవారింత పెద్దకుటుంబము గలవారయ్యుఁ దాపత్రయ పీడితులు గాక, విషయ సుఖలోలురుగాక, తామరాకుమీఁది నీటిబొట్టువలెఁ గేవ లాధ్యాత్మిక చింతనముతోఁ దమగృహస్థ ధర్మమును నిర్వర్తించిరి. వీరికి వయస్సు

మీఱినకొలఁది నాత్మదర్శనాభిలాష హెచ్చెను. నిరంతర తారకమంత్రోపాసనాపరులై, నిశ్చల ధ్యానసమాధి నిష్ఠాగరిష్ఠులై, జితేంద్రియులై, యెట్టకేలకు నాత్మ సాక్షాత్కార మును బొంది తమ యా బాల్యపరమార్థ తృష్ణ నపనయించుకొనిరి. తరువాత సీతారామాంజనేయము, పంచదశి, జ్ఞానవాసిష్ఠము, రామస్తవరాజము, వాసుదేవమన నము, భగవద్గీత, ఉపనిషత్తులు, అద్వైత సుధాలహరి, భాగవతము, మొదలగు సద్గ్రంథములఁ జదివి విశేషజ్ఞానసంపన్నులై పండితులతోఁ దత్వచర్చలు గావింపుచు వేదాంతప్రతిపాదకములగు ననేక గేయగ్రంథములు, శతకములు, పద్యకావ్యములు, దండకములు, వచనగ్రంథములు, తత్వములు, పెక్కులు రచించిరి. శ్రీ భద్రాచల యాత్ర గావించి తమ యిష్టదైవమగు శ్రీరామచంద్రమూర్తిని దర్శించిరి. “పరమానంద సుధాలహరి”లో భద్రగిరియాత్ర వర్ణింపడినది.

ఆ బాల్యసిద్ధముగ నప్పుడప్పుడు వీరు చూపిన మహిమలంబట్టియు, నిరం తర సాధువర్తనముంబట్టియుఁ, దత్వజ్ఞానముం బట్టియు, వేదాంత ప్రసంగములం బట్టియు, వీరి కప్పుడే పెక్కుమంది శిష్యు లేర్పడిరి. వీరు కేవలాద్వైతు లగుటంజేసి జాతి మత భేదములను బాటింపక, యన్ని మతములవారిని, అన్ని వర్ణములవారిని, గడకుఁ బంచములను గూడ గుణమునే ప్రధానముగఁ గైకొని తమ శిష్యకోటిలోఁ జేర్చుకొనిరి. మతాంతరుఁడైన కుంకలగుంట లాలుసాహెబు వీరి ప్రియశిష్యుఁడు ఎల్లప్పుడు నీడవోలె వెన్నంటి దిరుగువాఁడు. పంచములలో రామదాసు, అప్పలస్వామి, ముఖ్యశిష్యులు.

ఈ విధముగా శిష్యకోటి ప్రబలినకొలంది వీరి ప్రభలు చాలవఱకు వ్యాపిం చెను. దీనితో వీరి శిష్యలోకసంచార మెక్కువయ్యెను. వీరి మహిమలు సర్వత్ర సుప్రకటితము లయ్యెను. సత్తెనపల్లి జమీందారువారును వీరి మహిమలను బ్రత్యక్ష ప్రమాణములతోఁ దెలిసికొని వీరిని సత్కరించిరి. హైదరాబాదు రాజ్యములోని హుమ్నాబాదులో నున్న మాణిక్య ప్రభువులవారును వీరి మహిమను గుర్తించి వీరి వలన సదుపదేశమును బొంది తరించిరి.

ఈ తీరునఁ బ్రసిద్ధిగన్న మహాపురుషులు శ్రీఫిరోజి ఋషీంద్రులవారు తమ యఱువదవ సంవత్సరము నిండిననాఁడు – అనఁగా క్రీ॥శ॥ 1889 సంవత్సరం జులై 9వ తేదికి సరియైన విరోధినామ సంవత్సర ఆషాఢ శుద్ధ ఏకాదశి మంగళ వారము రాత్రి లింగోద్భవ కాలమునందు “హర! హర! హర!” యని ముమ్మారుచ్చ రించి పరబ్రహ్మంబునం దైక్యమునొందిరి. వీరు పరమపదించిన తరువాత వీరి

ప్రియశిష్యులైన వనమా సుబ్బారాయుఁడుగారును, పాటిబండ్ల వీరయ్యగారును, సంకా ఉపేంద్రరావుగారును, వీరిపేర నొక మఠమును గట్టించిరి. వీరి జ్యేష్ఠకుమారు లైన శ్రీ లక్ష్మోజిగారు మఠాధిపతులై ప్రతిసంవత్సరము వీరి యారాధనమహోత్సవ మును మహావైభవముతో జరుపుచు, మఠాభివృద్ధికై నిరంతరము కృషిచేసి పెక్కు ఘనకార్యముల నిర్వహించి యన్నింటను దండ్రికిం దగిన కుమారు లనిపించుకొని కొలఁది యేండ్లక్రిందటనే పరబ్రహ్మసాయుజ్యముం బొందిరి.

వీరియనంతరము వీరి కుమారులైన శ్రీ ఫిరోజిబాబుగారు ప్రస్తుతము మఠాధిపతులైయున్నారు. వీరును దండ్రికిఁ దగినకుమారులు. తాతగారికిఁ దగిన మనుమలు. గుణవర్తనాదికములందుఁ బెద్దలు, పరమ శాంతస్వభావులు. వీరు పుణ్యశీల యగు రామాబాయి యను కాంతాలలామను బెండ్లాడి గృహస్థధర్మమును జక్కగా నిర్వర్తించుచు, లక్ష్మోజిబాబు, గోవిందరావు, వెంకోజి యను ముర్వురు పుత్రరత్నములను - సరోజిని, రాజ్యలక్ష్మీబాయి, వీరాబాయి యను ముర్వురు పుత్రికామణులను గాంచిరి. బహు కుటుంబభారము గలవారయ్యు వీరు ప్రాలు మాలక మఠ కార్యనిర్వహణమునం దత్యంతశ్రద్ధ గలవారై యేతదభివృద్ధికిఁ బెక్కు గతులఁ బాటుపడుచున్నారు. ఉత్తమ గుణవతి యగు శ్రీమతి త్రిపురనేని సాధువమ్మ గారి యనూనాదరాభిమానములంజేసి మఠప్రాకారనిర్మాణమును బూర్తి గావించిరి. శ్రీ దూపగుంట్ల లక్ష్మయ్యగారి ప్రోత్సాహమునను, శ్రీ కూరపాటి రాఘవయ్యగారి యభిమానమునను, దదితరప్రముఖుల యనూనసాహాయ్యమునను, జిరకాలాపేక్షిత మగు "శ్రీ ఫిరోజిఋషి గ్రంథావళి" ముద్రణమును బూర్తిగావింపగల్గిరి. వీరి హయాములో శ్రీ ఫిరోజిమఠ మెల్లగతులనున్నత సంస్థగాఁ బెంపుగను సూచనలు గన్పించుచున్నవి. ఇవి త్వరలోనే ఫలించుఁగాక!

శ్రీ ఫిరోజిమహర్షిశిష్యపరంపరకును, దత్పౌత్రులగు శ్రీ ఫిరోజిబాబుగారికిని, నేతత్కుటుంబమునకును, బరాత్పరుఁడు చిరాయురారోగ్యశుభయశశ్శ్రీల ననుగ్ర హించుఁగాక!

ఓం శాంతిః!

సత్తెనపల్లి, **శ్రీ మహావాది వేంకటరత్నము**

16-1-1945. పరిష్కర్త

ఓమ్

శ్రీ ఫిరోజి ఋషి మహిమలు

1. ఓబయ్య మరణము :

శ్రీ ఫిరోజి ఋషీంద్రులవారు చిన్నతనమునుండియుఁ బ్రతివ్యక్తి యొక్క ముఖలక్షణములఁ బరిశీలించి యతఁ డెట్టివాఁడో, యతనిభూతభవిష్యద్వర్తమాన స్థితు లెట్టివో, చూచినట్లు చెప్పఁగలిగెడివారు. వీరు తొమ్మిదేండ్ల, ప్రాయమప్పు డొక నాఁడు తమయింటి కావలవీథికి సమీపమున నున్న యొక్క ఱోటి యొద్దఁ దల్లియు, నితర స్త్రీలను, గలిసి పిండి గొట్టుచుండఁ జిన్నతన మగుటంజేసి యచ్చటికిఁ బోయి కూర్చుండిరి. అంతలో భవిరిశెట్టి ఓబయ్య యను నొక వైశ్యుడు తనపొలములో మేసిన యావులను బందెఁబెట్టు నిమిత్త మా వీథినే తోలుకొని పోవుచుండెను. ఆల కాపరి యతనిని వెంబడించి విడిచి పెట్టుమని బ్రతిమాలుచుండెను. కాని ఓబయ్య కోపముచే నొడలు దెలియక యతనిని దిట్టుచుఁ, బసుఁల గొట్టుచుఁ, గేకలు వేయుచుఁ జనుచుండెను. ఆ దృశ్యమును ఫిరోజిగారు చూచి "ఆహా! ఇతఁ డెంత మూర్ఖుఁడు? తనకుఁ గలుగఁబోవు నాపదను గుర్తింప లేక పసుల బందెఁబెట్టఁబోవు చుండెనే? ఇతని ముఖ లక్షణములంబట్టి యితఁ డీనాఁడు ప్రొద్దు గ్రుంకు లోపల మరణించునని తోఁచుచున్న" దనెను. ఆ మాటలకుఁ దల్లియు, నచ్చట నున్న స్త్రీలును, జాల నబ్బురపడిరి. వారు చెప్పిన ప్రకార మానాఁటి సాయంకాలమున ఓబయ్య యేదో మాటమీఁద భార్యతోఁ గలహించి, యామెను బయటికి గెంటి, తలుపు బిగించి ప్రొద్దు గ్రుంకునప్పటి కురివేసికొని చచ్చెను. దీనితో ఫిరోజిగారి మహిమ యూరిలో గుప్పుమనెను. ఈ సంగతి విన్నవా రెల్లరు బాలఫిరోజిగారినిఁ బెక్కు తెఱఁగులఁ గొనియాడిరి.

2. మాదల శ్రీహరి :

శ్రీ ఫిరోజిగారు గృహస్థులైన తరువాత నొకనాఁ డేదోపని మీఁద మాదల శ్రీహరి యను వేశ్య యున్న బజారునఁ బోవు చుండిరి. వారు తనయింటిదగ్గఱకు రాఁగానే యావేశ్య యెదురుగాఁబోయి నమస్కరించి లోనికి దయచేయుఁడని ప్రార్థించెను. వేశ్యాగృహమని వా రేమాత్రమును సంకోచింపక యామెవెంట లోనికిఁ జనిరి. శ్రీహరియు వీరినిఁ దగినరీతి సత్కరించి "అయ్యా! తాము రసికులు. కవీశ్వరులు. చక్కని కీర్తనలు వ్రాయగలరఁట. నాకు నాలుగు జావళీలు వ్రాసి పెట్టుఁడు. నేను మీ దానను. నా యీ శరీరము మీ యధీన" మని కామవికారమునకు లోనై

నర్మగర్భంబుగాఁ బల్కెను. ఫిరోజిగా రామెహృదయము నెఱింగినవారై జితేంద్రి యులు గావున నేమాత్రమును జలింపక పుత్రీభావముతో నామెకు జ్ఞానోపదేశము గావించిరి. వారి సదుపదేశ ప్రభావము వలన శ్రీహరి మతిమాఱి పరమయోగినియై తరించెను. ఇది తెలిసిన వా రెల్లరు ఫిరోజిగారి జితేంద్రయత్వమున కబ్బురపడి వారిని వేనోళ్ళఁ గొనియాడిరి.

3. ఆలమందలోఁ బులి :

ఒకప్పుడు ఫిరోజిగారు తమయింటి ముంగిట నిలువఁబడి కొందఱు పెద్ద మనుష్యులతోఁ బ్రసంగించుచుండిరి. వారి చేతిలో నొక చిన్న కఱ్ఱ యుండెను. ప్రసంగ మధ్యమున వారు “ఇశ్” అని దేనినో యదలించినట్లు తమ చేతికఱ్ఱను గిరాటువైచిరి. అచ్చటఁ గుక్కగాని, పిల్లిగాని, మఱి యే జంతువుగాని లేదు. వారు దేని నదిలించినది యా పెద్దలకు బోధపడలేదు. అది వారికిఁ జాల వింతగాఁ దోచినది. కాని ఫిరోజిగారి మహత్వ మెఱింగిన వా రగుటచే నిది యొక నిగూఢమైన మహిమయని భావించి “స్వామీ! ఇచ్చట మేము దప్ప మఱియే జంతువును లేదే? మీరు మమ్మే యదలించితిరా యేమి? మీ చర్య మాకుఁ జాల నగోచరముగా నున్నది. తెలియఁ జెప్పు” డని వేడిరి. ఫిరోజిగారును జిఱునవ్వు మొగముతో “ఆ! ఏమియు లేదు. మన జమీందారు వారి యావు లడవిలో మేయుచున్నవి. పులి యొకటి యాలమందమీఁదికి వచ్చి యొక గోవును బట్ట నది ‘అంబా’ యని యఱచినది. ఆ యఱపు నాకు వినఁబడుటచేఁ బులి నదలించి పాఱఁదోలితిని. ఆవు సురక్షితముగానేయున్న”దని చెప్ప వారెంతో విస్మయమునొంది యా వృత్తాంత మును జమీందారువారి కెఱిఁగించిరి. ఆయనయు నీ విషయమును మఱువక యావులు మంద నుండి తిరిగి రాఁగానే లంబాడీవాని నడిగెను. వాఁడును బులి వచ్చి గోవును బట్టినమాట నిజమే యనియు, దాని కదియే యెవ్వరో యదలించినట్లు పాఱిపోయె ననియు జెప్పె. జమీందారువారికి మిక్కిలి యాశ్చర్యమును గలిగించెను. ఈ మహిమ వలన శ్రీ ఫిరోజిగారియెడ జమీందారు వారి కనుపమభక్తిశ్రద్ధలు గలిగెను. పురజనులయందు భక్తి ప్రపత్తులు మఱింత హెచ్చెను.

4. నీలిమందు కొటారు :

ఒకప్పుడు శ్రీ ఫిరోజిగారు సత్తెనపల్లి సమీపమున గల పాకాలపాడు గ్రామ

మునకు వెళ్ళిరి. వా రచ్చట బసచేసియుండఁగాఁ గోట అచ్చయ్య అను నూతలపాటి వర్తకుఁడు వారిని దర్శించి "స్వామీ! మేమీ సంవత్సరము నీలిమందు నెక్కువగాఁ గొని సత్తెనపల్లిలో నిలువయుంచినాము. మా కేమైన లాభించునది లేనిది చెప్ప వలసిన" దని వేడెను. వెంటనే వారు "లాభము మాట దేవుఁ డెఱుఁగును. ఆయింటికి గొప్ప ముప్పు రానున్నది. ముం దాయిల్లు ఖాళీచేసి మీ నీలిమందును మఱొకయింటఁ జేర్చుఁ" డని చెప్ప నావర్తకుఁడు గుండెలు బాదుకొనుచుఁ బోయి నీలిమం దంతయు మఱొకయింటఁ జేర్చెను. మఱునాఁడే ఆ యిల్లును, మఱికొన్ని యిండ్లును దగులఁ బడెను. ఆ వర్తకుడు ఫిరోజిగారి మహత్త్వమునకుఁ జాల యద్భుతపడి యాసంగతిఁ బురజను లందఱకుఁ జాటి చెప్పెను.

5. కోటప్ప పిచ్చి :

ఒకనాఁ డెఱ్ఱగుంట్లపాడు వాస్తవ్యుఁడైన వంధ్యా కోటప్ప యను తెలగ కొలము వాఁడొకఁడు ఫిరోజిగారిని దర్శింపవచ్చి తానొక మహావిద్వాంసునిఁబోలె "భగవంతుని జూపింపఁ గలరా స్వామీ!" యని ప్రశ్నించెను. "చూపింపఁగల" నని వారు బదలు చెప్పి యతని కీశ్వర సాక్షాత్కారమును గుఱించి చక్కగా బోధించిరి. అది యంతయు విని కోటప్ప కొంత విచారించి, తలయూపి, క్రిందుమీఁదులు చూచి, చాల నిరాదరణ బుద్ధితో "స్వామీ! నాకుఁ దెలిసినదానికంటె మీ రెక్కుడు చెప్పిన దేమి గలదు? ఈమాత్ర మిదివఱకు నే నెఱుంగనా? మీ రేమో గొప్పవారని భ్రమపడితి" నని తిరస్కార సూచకముగఁ బలికెను. అందులకు వా రేమాత్రమును గోపింపక మెల్లని మాటలతో "అయ్యా! నాకింతకంటె మఱేమియుఁ దెలియదు. నీ కీశ్వరునిఁ జూడవలెనని పెద్ద పిచ్చిగానున్నది. నీ పిచ్చి నేఁ గుదుర్పఁజాల" నని పలికిరి. వీరి మాట ప్రకారము కోటప్ప మనస్సు చెడినవాఁడై పిచ్చివాఁ డయ్యెను. తరువాత వీని బంధువులు ప్రార్థింపఁగా ఫిరోజిగారు కరుణించి యతని పిచ్చి భగద్భక్తిగా మాఱునట్లు సెలవిచ్చిరి. తదాది కోటప్ప పిచ్చి కుదిరి నిశ్చలభక్తిపరుఁ డయ్యెను.

6. దారి దోపిడిగాండ్రు :

ఒకప్పుడు ఫిరోజిగారు శిష్యసంచారార్థము చిలకలూరిపేటకు వెళ్ళిరి. వారు వెళ్లినతరువాతఁ బచ్చిబాలెంత యయిన వారి సతీమణికిఁ గలరా తగిలి ప్రాణము

మీఁదికి వచ్చెను. శీఘ్రముగా రావలసినదని బంధువులు వారికిఁ గబురుపంపిరి. ఆ వార్త వారికిఁ జేరునప్పటికిఁ బ్రొద్దుగ్రుంకెను. చీఁకటిరేయి యైనను ఫిరోజిగారు సంకోచింపక వెంటనే బయలుదేరి ప్రయాణము సాగించిరి. వారివెంట రామిశెట్టి సీతారామయ్య యను నొక శిష్యుఁడు మాత్ర ముండెను. వారా కటికి చీఁకటిలో వచ్చుచుండ మధ్యేమార్గమున నలువురు దారిదోపిడిగాండ్రు వారిపైఁ బడిరి. సీతా రామయ్య చాలా భయపడి చెట్టుచాటుకు జారెను. ఫిరోజిగారు మాత్రము నిశ్చల చిత్తులై యా నలువురు దొంగలను శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్నులుగా భావించి యారూపమున సాక్షాత్కరించినట్లుప్పొంగి "*ఎంతో బ్రహ్మానందమాయెనే - మన- చింత లన్నియుఁ దీరిపోయెనే" అను కీర్తనము నాశువుగాఁ బాడిరి. ఆ కీర్తనము నాలించినంతనే యా దొంగలు వారిని గుర్తించి వారియెడ భక్తిభావము గలవారై తెల్లవాఱు వఱకు వారిని వెంబడించి సాగనంపిరి.

7. కలరా వ్యాధి :

అట్లు బయలుదేరి వీరు గ్రామములోనికి రాఁగానే ప్రజలు గుంపులుగట్టి వచ్చి "స్వామి! ఈ గత్తరబాధ నుపశమింప జేయుఁ" డని ప్రార్థించిరి. ఇంట భార్య మరణశయ్య మీఁద నున్నదనియుఁ, బురిటింటి బిడ్డఁడు పాలు లేక యల్లాడుచున్నాఁ డనియు, వారికిఁ దెలియవచ్చెను. వెంటనే గృహమునకైనను బోవక వారు చెఱువులో స్నానమొనర్చి వార్చి మహాలక్ష్మీ వృక్షముకడ నాసీనులై యాతల్లిమీఁద ననేక మంగళ హారతు లాశువుగాఁ జెప్ప మొదలిడిరి. తరువాతఁ దమకుటుంబ క్షేమమును గోరి "బాలు నేలు పసి - బాలుని దల్లిని - రక్షించు మమ్మ - రక్షించు మహాలక్ష్మీ! రక్షించు మమ్మ!" యని దేవిని స్తుతించిరి. ప్రొద్దుగ్రుంకువఱకు వా రచ్చటనే దేవీ పూజారతులై యుండిరి. అంతలో వారి భార్యకు వ్యాధి తిరుగు మొగము పట్టెనని కొందఱు వచ్చి చెప్పిరి. తరువాత నూరిలోని గత్తరబాధ యంతయుఁ జేతులతోఁ దీసివేసి నట్లుపశమించెను.

8. భద్రాచలయాత్ర :

శ్రీ స్వభాను నామ సంవత్సర చైత్రశుద్ధ నవమికి ఫిరోజిగారు కుటుంబ సహితముగాఁ బెక్కుమంది శిష్యులతో భద్రగిరియాత్రకు బయలుదేరి బండ్లమీఁదఁ

* చూడు - పుట 54. పరమానంద సుధాలహరి.

గొన్ని దినములు ప్రయాణము చేసిన పిమ్మట భద్రగిరికి రెండుమకాముల దూరములో నొకనాఁటి రాత్రి యొక చిన్న పల్లెయందు మకాము చేసిరి. అదివఱకే యచ్చట విడిసియున్న యాత్రాపరులు గొందఱు వంటలు చేసికొనుచుండిరి. మఱికొందఱు భుజించుచుండిరి. మన యాత్రికులు వంట చేసికొనుటకై బియ్యపు మూటను వెదకఁగా నది యేబండి లోనను గన్పడలేదు. చాలాసేపు వెదకి యెందును గానక యెచ్చటనో దారిలో జారి పడిపోయి యుండునని భావించిరి. కాని యంతమందికి నన్న మెట్లు? ఆ చీఁకటిలో నెచ్చటికిఁ బోఁగలరు? అందఱకు నాఁకలిబాధ మిక్కుట ముగా నుండెను. పిల్లలు మొదలు పెద్దలవఱకు నన్నమో యన్నమోయని మొర పెట్టసాగిరి. కొంద ఱాఁకలిబాధకుఁ దాళలేక పడిపోయిరి. కొందఱు శోషవచ్చి కన్నులు తేలవైచిరి. ఈ దృశ్యమును గాంచి ఫీరోజిగారు చాల విచారపడి యెంతయు భక్తిభావముతో శరీరము మఱచి యా శ్రీరామచంద్రుని గూర్చి-

> * **ఎంత నిర్దయ మానసుఁడవు - రామ నే -**
> **నెంత వేడినఁ గనులఁ బడవు -**

అని పాడిరి. ఆ పాట ముగియునప్పటికి బండ్లవారిలో నొకఁడు శ్రీ ఫిరోజిగారికడకు బియ్యపు మూటతో వచ్చి "అయ్యా! ఇదిగో బియ్యపుమూట. దారిలోఁ బడియున్న దని యెవ్వఁడో యొకఁడు మోసికొనివచ్చి తమ కిమ్మనినాఁ" డని చెప్పెను. బియ్యమని విన్నంతనే యందఱి ప్రాణములు లేచివచ్చెను. తెచ్చినవానికై వెదకిరిగాని యతఁ డెందును గన్పడలేదు. తరువాత నందఱు సుఖముగా భుజించి శ్రీ ఫిరోజిగారి మహత్త్వమును బెక్కుగతులఁ గీర్తించిరి.

శ్రీ ఫిరోజి ఋషీంద్రులవారిమహిమలఁ దెల్పునిట్టికథ లింకను బెక్కు గలవు. గ్రంథవిస్తర భీతిచే వానినన్నింటి నిందుఁ జేర్పమానితిని. వీరి మహిమలన్నియు రచిర కాలములోనే ప్రత్యేక గ్రంథముగాఁ బ్రకటింపఁ బడఁగల వని మనవి.

ఓం శాంతిః

సత్తెనపల్లి **శ్రీ మహావాది వేంకటరత్నము,**

16-1-1945 పరిష్కర్త.

---

* చూడు - పుట 50. పరమానంద సుధాలహరి.

ఓమ్

గ్రంథరచనము - పరిష్కరణము

శ్రీ ఫిరోజి ఋషీంద్రులవారు బహుళ గ్రంథకర్త లనుటలో సందియము లేదు. సంస్కృతాంధ్రములందు వీరికిఁ దగినపాండిత్యము గలదని వీరికృతులే నిరూపించుచున్నవి. ఆంధ్రము నం దనర్గళముగాఁ గవిత్వము చెప్పు నేర్పు వీరికిఁ గలదు. ఆశువుగను వీరు కవిత్వము చెప్పఁగలరు. “పరమానంద సుధాలహరి”లోఁ గల కీర్తనములలోఁ జాలభాగ మాశువుగాఁ చెప్పఁబడినవే! వీరియాశువు లింకను గ్రంథస్థములు గానివి చాలఁగలవు. వీని నన్నింటినిఁ గూర్చి పరిష్కరించి ప్రత్యేక సంపుటముగాఁ బ్రకటింపవలెనని మా తలంపు.

శ్రీ ఫిరోజిగారు తమ పంద్రెండవయేట నుండియే కవిత్వము చెప్పఁ బ్రారంభించినట్లు వారి చాటువులు నిరూపించుచున్నవి. ఏ గురువు నొద్దను వీరు కవితాభ్యాసము గావింపలేదు. కేవలము శ్రీరామచంద్రుని కృపవలననే తమకుఁ గవితా సామర్థ్యము గలిగినట్లు వారు తమకృతులందుఁ బేర్కొనినారు. దీనినిఁబట్టి బమ్మెర పోతనవలె వీరును సహజ పాండిత్యులని రూఢి యగుచున్నది. వీరి కవితాధార యే రకము వృత్తమునందైనను గుంటుపడక సరళమార్గమున జాలువాఱినది. భాషాపటిమ యెందును గొఱవడలేదు. కాని లక్షణ పరిజ్ఞానము మాత్రము కొంత వఱకుఁ గొఱవడినదని చెప్పకతప్పదు. ఇందుకు వీరు లక్షణగ్రంథములఁ బరిశీలింపక పోవుటయే ముఖ్యకారణమై యుండవచ్చును. ముఖ్యముగా సమాసదోషములు, సంధిదోషములు, చాలచోట్ల గానవచ్చుచున్నవి. వానిలో సాధ్యములైనవానిని మాత్రము సవరించితిని. తక్కినవానినిఁ గూడ సరిచేయుదమన్న మొదటికే మోసము వచ్చి యెత్తివ్రాయవలసిన పరిస్థితి యేర్పడినది. ఇట్టిఘట్టములందు మాత్రము యథాస్థితముగనే యుంచితిని.

వీరికి భాగవతమన్న మిక్కిలి యిష్టము. ఎల్లప్పుడు దానినిఁ బఠించుచుండువారఁట! అందుననేకాబోలు వారి కవిత్వము గూడఁ జాలవఱకు భాగవతకవితారీతి ననుసరించియున్నది. మొత్తముమీఁద వీరు పోతనయడుగుజాడల నడచి రనియే చెప్పవచ్చును. ద్రుతముమీఁద అచ్చుసంధి నిలుపుట, వ్యతిరేకక్త్వార్థకములను ద్రుతాంతములుగా బ్రయోగించుట, క్త్వార్థక క్రియలపై అచ్చుసంధి చేయుట, మున్నగునవి వీరికృతు లందును గానవచ్చు చున్నవి. “రాకన్ – లేకన్ – కాకన్ – పోకన్”

మున్నగు ప్రయోగములకు వీరు భాగవతమునే ప్రమాణముగాఁ గైకొనిరి. ఇట్టి స్వల్ప దోషములను బాటింపకున్న వీరి కవిత్వము చాల రసవంతమని చెప్పకతప్పదు. వారు బుద్ధిపూర్వకముగాఁ బ్రయోగించిన వగుటంజేసి నే నిట్టి ప్రయోగములను సవరింపలేదు.

వీరి గ్రంథములను బరిశీలించునప్పుడు నెఱసులను సేకరించుటయే ప్రధానముగా భావింపక యివి యెందుకొఱకు రచింపఁబడినవో, ఆయాశయమున కివి యెంతవఱకుఁ దగియున్నవో, విచారించుట మంచిది. నిజము విచారింప నివి లక్షణగ్రంథములు గావు. భాషాప్రమాణము కొఱకు రచియింపఁబడినవియుఁ గావు. కేవలము తత్వ ప్రచారము కొఱకే యివి యుద్దేశింపఁబడినవి. ఈ దృష్టితోఁ బరిశీలించిన నివి యన్ని విధములఁ దగియున్నవనియే చెప్పవచ్చును. ఈ తెగకుఁ జెందిన గ్రంథసముదాయము నందు వీనికిఁ బ్రత్యేకస్థాన మీయక తప్పదు. పూర్వ కవి విరచితములైన గేయ గ్రంథములు, స్త్రీ జనోపయుక్తములగు పాటలు, యక్ష గానములు, జంగము కథలు, దేశీయ కథలు, వీర చరిత్రములు, పదములు, తత్వములు మున్నగునవి యన్నియు నొక ప్రత్యేకోపయోగము కొఱకు రచింపఁ బడినవి. వీనికి లక్షణముతో నిమిత్తము లేదు. అంతమాత్రమున నవి విసర్జనీయ ములు గాఁజాలవు. తెనుఁగు సారస్వతములో వానికిఁ దగిన స్థాన మీయక తప్పదు. ఈ భావముతో వీరి గ్రంథములను బరిశీలింపవలెనని మనవి.

ఇంక వీరు రచించిన గ్రంథములలో "శ్రీరామ శతకము" మొట్టమొదటిదేమో యని యేతద్రచనముంబట్టి యూహింప నగుచున్నది.

'పన్నగాచలనాయక శతకము' చాల ప్రౌఢముగా నుండుటచే నిది ప్రౌఢ వయఃపరిపాకమున రచింపఁబడి యుండనోపు. ఇందు భక్తిభావమే ప్రధాన వస్తువు. శ్రీ ఫిరోజి ఋషీంద్రులవారి భాషాపటిమకుఁ, బ్రౌఢకవిత్వమునకు నిదియే నిదర్శ నము. 'పంచీకరణము – తత్వసంగ్రహము – శ్రీ శేషగురు శతకము' ఈ మూడును వీరు వేదాంతతత్వవిదులైన తరువాత వ్రాయఁబడినవి. 'శ్రీ శేషగురు శతకము' వారి గురుపుంగవులైన జమిలిశేషయార్యుని పేర గురుదక్షిణగా రచింపఁబడిన శతకరాజము.

'స్వప్రకాశము' అనునది అచలసిద్ధాంత గ్రంథము. భాగవతుల కృష్ణయ్య గారు రచించిన 'శుద్ధ నిర్గుణతత్వకందార్థములు' అను గ్రంథము ననుసరించి

వ్రాయఁబడినది. ఇది వీరి గ్రంథ రాజము. తమ గురుని గురువులైన చిట్టెంశెట్టి లక్ష్మణార్యునకు దీని నంకిత మొనర్చిరి.

'పరమానందసుధాలహరి' ముముక్షుజనోపయోగార్థము రచింపఁబడిన యుత్తమ గేయగ్రంథము. ఇందలో వీరి చాటువులు చాలఁగలవు. వీరి భద్రగిరియాత్ర యిందుఁ జేర్పఁబడినది.

"నమశ్శివాయ గేయము" పాటగాఁ బాడుకొనునట్లు రచింపఁబడిన తత్త్వ గేయము. ఇది యెక్కువగా స్త్రీల కుపయోగించును. ఇది యెల్లవిధముల 'నారాయణ శతకము'ను బోలియున్నది.

'దశావతారదండకము' నందుఁ బదియవతారముల కథలు చక్కగా వర్ణింపఁ బడినవి. వామనావతారకథ మాత్రము భాగవతకథ ననుసరించి విపులముగా వ్రాయఁబడినది. ఇది దండకమైనను జక్కని శైలిలో నడచినది. నృసింహావతారకథ సంగ్రహింపఁ బడుటకుఁ గారణము ప్రత్యేకముగాఁ బ్రహ్లాదచరిత్ర వ్రాయుటయే!

"గజేంద్రమోక్షము – సాత్రాజితీయము – ప్రహ్లాదచరిత్ర"– ఈ మూఁడును భాగవతకథల ననుసరించి వ్రాయఁబడినవి. గజేంద్రమోక్షము, ప్రహ్లాదచరిత్రము, గేయములు, సాత్రాజితీయము యక్షగానము. ఈ మూఁటియందును భాగవతము సమస్తగతులఁ బ్రతిఫలించినది. వీనినిఁబట్టి వీరికిఁ గలభాగవత గ్రంథపరిచయ మెట్టిదో చక్కగాఁ దెలిసికొనవచ్చును.

"ఆచార్యశతకము" వీరి చరమదశలో రచింపఁబడినట్లు చెప్పఁ బడుచున్నది. తమకుఁ దారకమంత్రోపదేశ మొనర్చినది శ్రీరామచంద్రుఁడే యని వీరు నమ్మి యుండుటంజేసి శ్రీరాముని నాచార్యునిఁగా భావించి యాదేవునిపేర నీ శతకమును రచించిరి. ఇది యెల్లవిధములఁ దత్త్వగ్రంథము.

ఈ గ్రంథములనన్నింటిని ఆఱునెలలు కష్టించి, నానేర్చినకొలంది పరిష్కరించి, భగవంతుని కృపవలన నేఁటికిఁ బాఠకలోకమున కందింపఁ గలిగితిని. నా యొనర్చినకృషి భక్తబృందమున కుపయోగపడునేని నే నెంతయు ధన్యుడను.

విధేయుఁడు

సత్తెనపల్లి,
16-1-1945.

శ్రీ మహావాది వేంకటరత్నము,
పరిష్కర్త.

ఓమ్

శ్రీ గురు పీఠిక

సీ॥ శ్రీధరపాద రా – జీవ చిన్మయ భృంగ భృంగారవాగ్రని – ర్భిన్నపూర్ణ
పూర్ణిమాచంద్రి కాం – భోధిసుధాభాను భానుకోటిప్రభా – భాసమాన
మానసాంతర్వేది – మధ్యతత్పరహంస హంసతూలిక తల్ప – కానయైక
యోకాంతఖేల మో – క్షేంది రైక్యాకార కారణగురుమూర్తి – సూరికల్ప
తే॥ కల్పనాతీత పర నిర్వి – కల్పముక్త
ముక్తసంగ సమస్తాతి – రిక్త సత్య
సత్యపుర మందిరాత్మ ని – శ్చల దశేష
శేషగురు రాజయోగి చి – త్తోషభోగి. 1

సీ॥ ద్విదళ ప్రదేశ ప్ర – దీప్తసహస్రార సారసాంతస్సార – సత్ప్రభావ
భావేతరాత్మ స – ద్భావ సంభావితానంద కందళిత ధ – న్యద్వికాస
కాసారసంగమ – కాంచన సౌధాంత రాంతరారామ త – త్త్వైకరత్న
రత్నసింహాస నా – గ్రాసీన గురుదేవ దేవతా స్తవశార – దీయచంద్ర
గీ॥ చంద్రికా సాంద్రరేఖ వ – చ్ఛాంత సంత
సాంతరంగ నయాపర – సదయ సత్య
సత్యపుర మందిరాత్మ ని – శ్చల దశేష
శేషగురు రాజయోగి చి – త్తోషభోగి. 2

సీ॥ దుర్భవాపార పా – థోధి సముత్తార తారకబ్రహ్మ వే – దార్థసార
సారస సత్ఫుల్ల – సత్పరాత్మాకార కారణకార్య వి – స్తారమూర్తి
మూర్తిత్రయాత్మక – ముక్తికాంతా వర స్థావర జంగ మా – దృఖిలలోక
లోకితసాక్షి ని – ర్లోకా నహంకార కారణతను మహా – కారణాది
గీ॥ ఆది మధ్యాంతలీన ద – యాంతరంగ
రంగ దకలంక దేశిక – రాయ సత్య
సత్యపుర మందిరాత్మ ని – శ్చల దశేష
శేషగురు రాజయోగి చి – త్తోషభోగి! 3

సీ॥ ఏకీభవద్గురు – లోకాంత లోకేశ లోకేశ దృగ్మనో – లోకనిత్య
నిత్య నిర్నిత్య ని – ర్వత్య ప్రత్యగభిన్న భిన్నమాయాగుణ – భేద్యభేద
భేదవిచ్ఛేద స – న్మోద నిరింద్రియ యింద్రియ చక్షుర్ని – రీక్ష్యమాణ
మానసప్రాణ వి – జ్ఞానాధికక్రమ క్రమనిష్క్రమ విహీన – కల్మషహరి

గీ॥ హరిహరాంతఃప్రకాశ స – ర్వాంతరాత్మ
ఆత్మలక్షిత బుధపాల – నైక సత్య
సత్యపుర మందిరాత్మ ని – శ్చల దశేష
శేషగురు రాజయోగి చి – త్తోషభోగి 4

సీ॥ దీక్షాపరోక్ష ప్ర – త్యక్ష దీక్షాధ్యక్ష అక్షియు గాప రూ – పాత్మలింగ
లింగాంగ చిదపాంగ – మంగళేంగిత సంగ సంగభంగానంగ – సాంగయోగ
యోగనిద్రామోఘ – భోగధుర్యనురాగ రాగరోగామ సం – త్యాగమార్గ
మార్గణానర్గళ – భర్గషడ్వర్గ ని సర్గ సద్వర్గాప – వర్గదాత
గీ॥ ధాత సంత్రాత సద్గుణ – వ్రాతచేత
చేతనాతీత నిర్మల – పూతసత్య
సత్యపుర మందిరాత్మ ని – శ్చల దశేష
శేషగురు రాజయోగి చి – త్తోషభోగి! 5

సీ॥ పరమ పావనమైన – గురుసంప్రదాయంబు విరచింపఁగాఁ జాల – వేడుకయ్యె
పరిపూర్ణకేవల – బ్రహ్మైక్య నిష్ఠాగరిష్ఠ స్వభావుఁడై – సృష్టియందు
నఖిలయోగములందు – నతిగుహ్యమగు రాజయోగ మీలా గని – బాగుమీర
నోమి సాంఖ్యముఁ దార – కామనస్కంబులు తత్త్వమస్యాది తా – త్పర్యమెల్ల
తే॥ సాంగముగఁ దెల్పి సత్కృపా – పాంగదృష్టి
తోడ రక్షించి కడతేర్చెఁ – దోర మెసఁగ
నట్టి గురుసంప్రదాయ పూ – జ్యక్రమంబు
తెలిసినంతకు వివరింతుఁ – దేటపడఁగ. 6

సీ॥ శ్రీరాజయోగ వి – చారసంపత్పరి పూర్ణబ్రహ్మ ప్రమో – దార్ణవంబు
స్వాభావి కాంచిత – సచ్చిదానంద తత్వాఖండ కేవ లా – త్మైక్యఘనుఁడు
ఘన సుషుమ్నాగ్ర ప్ర – కాశస్వయంజ్యోతి కాంతికలాప వి – శ్రాంతిగురుఁడు
చిన్మయాజ్ఞాత మ – నోన్మన్యతీత జీవన్ముక్తి నేత సం – విస్మయుండు
తే॥ సగుణ నిర్గుణములు గాని – సత్యధనుఁడు
ఆదిమధ్యాంతములు లేని – యాదిపురుషుఁ
డార్యవంశాబ్ధి చంద్రుఁడై – యన్ని గతుల
నుపనిష ద్బ్రహ్మ మనఁగఁ జె – న్నొందె భువిని. 7

సీ॥ తదుపనిష ద్బ్రహ్మ - తత్వరూపుఁడు పూర్ణ కరుణాకటాక్ష వీ - క్షణ యుతుండు
మహదహంకార త - న్మాత్ర విలక్షణాతీంద్రియాత్మకుడు జి - తేంద్రియుండు
త్రిగుణవిధ్వంసి సం - దీప్త శశ్వదఖండ పరతత్త్వసార సౌ - ఖ్యరతవిభుఁడు
నిగమపురాణోప - నిషదంత చింతనావ్యయ సుధా స్వాదుపా - నైకహృదయ
తే॥ శాంతమూర్తి మనోజయా - నంతకీర్తి
శ్రీకరుండు ద్వితీయ దే - శికవిభుండు
గురుకులాంభోధి పీయూష - కిరణుఁడైన
రంగరాజాఖ్య గురుఁడు సె - లంగె భువిని. 8

సీ॥ ఆరంగరాజ స - దాచార్య కరుణా కటాక్ష వీక్షణయుక్తు - డాత్మవిదుఁడు
సర్వదా త్యక్త వా - సన మౌన నిష్ఠాగరిష్ఠ నిర్వాణ సం - తుష్టి యుతుఁడు
వాక్యచతుస్సార - వాహ సౌఖ్యాపరోక్షాద్వితీయ స్వప్ర - కాశమయుఁడు
కరుణనిగ్రహ నిరా - కాశ నిశ్శబ్ద బ్రహ్మైక్యరసా స్వాది - తాంతరంగుఁ
తే॥ డవ్యయాశేష పర శశ్వ - దచలపూర్ణ
శ్రీమదాత్మ తృతీయ దే - శికవరేణ్యుఁ
డైన చిట్టెముశెట్టి వం - శాబ్ధిచంద్రుఁ
డతఁడు లక్ష్మయ నామ స - దార్యుఁడలరె. 9

సీ॥ ఆ లక్ష్మణార్యు న - త్యనుకంప సదపాంగ వీక్షణాలంకృత - విమలచరితుఁ
డవ్యక్తుఁ దవ్యయుఁ - డప్రమేయుఁ డనాద్యుఁ డకలంకుఁ డక్షరుఁ - డద్వితీయుఁ
డగుణుఁ డసంగుఁ డ-నాకాశుఁ దద్వయుఁ డవిషయుఁ డమలినుఁ-డ ప్రతర్క్యుఁ
డగు పరబ్రహ్మ చ - లైక్య సుఖానంద పూర్ణుఁడు సదనుకం - పార్ణవుండు
తే॥ శ్రీ మదాత్మ చతుర్థ దే - శిక విభుండు
జమిలివంశ పయోనిధి - చంద్రుఁడైన
శేషగురువర్యుఁ డెలమి భా - సిల్లె భువిని
తద్గురూత్తము సత్సంప్ర - దాయ మిదియ. 10

సీ॥ ఆ సదాచార్య శి - ఖావతంసుఁడు మాకు త్రిగుణాత్మక ప్రాకృ - తిని హరించి
యరిషడ్గుణంబుల - నంటనీక మనో వికారంబు లన్ని ని - ర్గతముచేసి
పరమగోప్యంబైన - పరమాత్మతత్త్వ మిట్లని కటాక్షించి భ - యంబుఁ బాపి
మముఁ గృతార్థులఁజేసి - మాయావిదూరుఁడై సదములరౌద్రి వ - త్సరమునందుఁ

తే॥ బరగ శ్రావణ మందున – బహుళ తదియ
భానువాసరయుక్త శు – భ ప్రదంపు
దివసమందున బ్రహ్మైక్య – ధీరుఁడయ్యె
శ్రీమదాత్మానుభవుఁడు శ్రీ – శేషగురుఁడు. 11

సీ॥ కుంద మందా రార – విం దోత్పల సుగంధ మల్లికా మాలతీ – మహితతులసి
దళ పుష్పచయములఁ – దద్గురు పాదపద్మంబులఁ బూజించి – తాల్మిమీర
చందనాగరు ఘన – సార కస్తూరికాన్విత యక్షకర్ద మా – క్షతలతోడ
ధూపనైవేద్య ప్ర – దీప దధిక్షీర ఘృతమధు శర్కరాం – చిత ఫలములు
గీ॥ దక్షిణలతోడ గురుకులా – ధ్యక్షయతికి
విమల కర్పూర తాంబూల – వితతితోడఁ
జేరి యర్పించి నిర్మల – శేష మంది
పంచుకొని మెక్కరయ్య స – ద్భక్తులారా! 12

సీ॥ శ్రీ శేషగురునకు – శిష్యుఁడ నగుపీరు దాసుఁడ నే హరి – దాసులకును
దాసుఁడ బుధజన – తాపవిధ్వంస సద్భావు శ్రీవనమాలి – భక్తియుతుఁడ
నై గురుపీఠిక – నత్యంతభక్తితో వర్ణించినాఁడ దు – ర్వారమహిమఁ
జదివిన వ్రాసిన – శ్రద్ధతో విన్నను జనులకు నిష్టార్థ – సంపదలును
తే॥ వృద్ధియుం గల్గు మోక్షార్థ – సిద్ధి గలుగుఁ
గ్రాలు నిది యారవీందు తా – రకము పుడమి
చల్లనగు దయ మమ్మేలు – మెల్లయెడల
నార్త జనపోష రామ భ – ద్రాద్రిరామ! 13

శ్రీ గురుపీఠిక సంపూర్ణము.

ఓమ్

పన్నగాచలనాయక శతకము

మత్తకోకిల వృత్తము

శ్రీరమారమణి మనోహర - చిన్మయాత్మక పాండుర
స్మేర శోభితరాజమండల - స్నిగ్ధ సద్వదనాంబుజా
వారిజాసన సోమశేఖర - వందితాంఘ్రి సరోరుహా
పారమోక్ష శుభప్రదాయక - పన్నగాచలనాయకా! 1

పంకజాయత సత్కృపోద్యద - పాంగశోభితలోచనా
వేంకటేశ్వర భక్తవత్సల - వేదతత్త్వవిచారణా
సంకటౌఘతమోవిదారక - సత్ప్రకాశిత భాస్కరా
పంకజోదర భాగ్యదాయక - పన్నగాచలనాయకా! 2

మండితాండజరాజవాహన - మారకోటి సుమోహనా
జాండభాండ సమస్తపోషణ - చారుమౌక్తిక భూషణో
ద్దండభండన ఘోరభీషణ - దానవాంబుధిశోషణా
పండితావన భద్రదాయక - పన్నగాచలనాయకా! 3

శ్రేయసీయలమేలుమంగ వ - శీకరా శ్రితపోషణా
త్మీయ మాయవికారభంజన - ధీరమానసరంజనా
మేయతోయదకీలవాహ స - మేద్ధ విక్రమసాహసా
పాయసాయిత మోక్షదాయక - పన్నగాచలనాయకా! 4

దీనమానసవీధిఖేలన - దివ్యసంయమి పాలనా
జ్ఞానలీన స్వయంప్రకాశక - సాధుచిత్త నివేశకా
ధ్యానమౌన నిధానరూపక - తత్వకాంతికలాపకా
జ్ఞాననానఘ భద్రదాయక - పన్నగాచలనాయకా! 5

అంబుజాంబక దేవదేవ క - దంబపోషణ శీల పీ
తాంబరాంబర నిమ్న గాది ప - దాంబుజద్వయకారణా

జాంబిక ప్రియవంద్య భక్తజ - నౌఘకల్పమహీజ భూ
పాంబుజోదర భద్రదాయక - పన్నగాచలనాయకా! 6

సారసారితుషారశారద - చంద్రికా ఘనసారమం
దారహార సుధాంబుధీ రజ - తావనీధర హీరపా
కారివారణ తుల్యసర్వది - గంతపూర్ణయశస్తతా
పారవీర విశేషసాయక - పన్నగాచలనాయకా! 7

కాలకాల ధనుస్స్మృటత్తిల - కాంచితోన్మృగనాభిస
త్ఫాలకూలదశాస్య భంజన - పాపవారిధరౌఘవా
తూల నీలపయోధరద్యుతి - తుల్య దేహమహోనుకం
పాలవాల సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 8

గోపభూప యశోదబాలక - గోపికాతి మనోహరో
ద్దీపరూప వికుంతమందిర - దివ్యశక్తి సమస్తలో
కాపరూప మయూరపింఛ వి - కాస కంసవిరోధి ని
ష్పాప శ్రీపతి మోక్షదాయక - పన్నగాచలనాయకా! 9

కామకోమల దేహమండిత - కామితార్థఫలైక చిం
తామణీ మధుసూదనావ్యయ - తత్వరూప నిశాటసం
గ్రామ భీమ విశాలకాల వి - కాసవహ్ని శిఖాభ కో
పామితామల భద్రదాయక - పన్నగాచలనాయకా! 10

యాగయోగఫలాదికారణ - యక్షగాన వినోద సం
భోగ సాగరకన్యమానస - పూర్ణకామ లసద్దయా
సాగ రాగమశాస్త్రవాక్య ర - సార్థ సార పరాత్మ స
ద్భాగధేయ శుభప్రదాయక - పన్నగాచలనాయకా! 11

నాకలోకదివౌకసాది స - నాథ మాధవ సద్గుణా
నీక రాకసుధాఘృణీ నవ - నీత సద్విమలాననా
స్తోక భీకర దానవద్విష - తోయజాంబక స్వస్వరూ
పా కళాకర భద్రదాయక - పన్నగాచలనాయకా! 12

భూతనేత్ర వధూస్తుతాహ్వాయ - భూరివైభవదాత కం
జాతజాతసదావనాస్పద - జన్మపుంజవిఘాత ని
ర్నేత శీతకరార్కలోచన - నిత్య నిర్మల పూత ని
ష్పాతకా తత భద్రదాయక - పన్నగాచలనాయకా! 13

మేదినీసురనాగలోక స - మీరవహ్ని జలాదిభూ
తాధినాథ యజాండ గర్భని - తాంతగర్విత భూధర
ప్రాదినీ దితిసంభవౌఘ మ - హాహవాంగణ భేది భూ
పాదివేది శుభప్రదాయక - పన్నగాచలనాయకా! 14

వాదభేద వికారదోష ని - వారణైక విషాద వి
చ్ఛేద వేదపురాణశాస్త్ర వి - శేష తత్త్వవిభేద ప్ర
హ్లాదమోద ముకుంద దివ్య వి - లాస దాసవినోద సం
పాద శ్రీద సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 15

జానకీ నవమోహనా సదృ - శామలాత్మ పధాను సం
ధాన సూనశరాతికోమల - తత్త్వబోధనిధాన ప్ర
జ్ఞాన దీనశరణ్య పన్నగ - శాయి సంవిదఖండ చి
ద్భాను భానుసహస్రదీపక - పన్నగాచలనాయకా! 16

ద్వేషభీషణవేష సాత్వవ - తేయ హృత్పరిపోషణా
శేషశేషఫణీంద్ర శాయి వి - శేషశ్రీకరఘోష దు
ర్దోషశోష మహాసుధారస - తుల్యమంజులమాధురీ
భాషభూషణ భద్రదాయక - పన్నగాచలనాయకా! 17

దేవదేవ త్రిలోకపాలన - ధీ జనావన తన్మహా
దేవసేవితపాద మేరు ధృ - తీ భవాంబుధిపోత యిం
దీవరావనిభృద్వినీల స - దృక్శరీరప్రభా లస
ద్భావ కేవలమోక్షదాయక - పన్నగాచలనాయకా! 18

రామ కోమలమూర్తి నిత్య ని - రామయాత్మ చిదంతరా
రామ తామరసాసనస్తుత - రాక్షసాంతకభీమ స

త్కామ సామజరాజకష్టవి - దార పావననామ భూ
పా మహామహితార్థదాయక - పన్నగాచలనాయకా! 19

శ్రీశ కేశవ భక్తవత్సల - చిన్మయాత్మ పరేశ దో
షాశపాశవిదూర సాధు మ - నోరవింద నివేశ నా
కాశకేశ విధిస్తుతాహ్వాయ - కంబుకంఠ రమేశ ని
ష్పాశ క్లేశవిశేషనాశక - పన్నగాచలనాయకా! 20

రాజరాజ విరాజపూజిత - రాజబింబ నిభాన నాం
భోజతేజ విశాలలోచన - భూజనాశ్రయరాజ ని
ర్వ్యాజభూజమనోబ్జభృంగ యి - నాన్వయాంబుధిరాజ భూ
పాజరాజిత భూరిసాయక - పన్నగాచలనాయకా! 21

రేఖ మేఘరుచి ప్రవాహ శ - రీరతిర్మణిరేఖ చి
ద్రేఖశేఖర కౌస్తుభాఢ్య మ - రీచి కోద్యదమోఘ స
న్మేఖలా ఘటనావలగ్న ర - మేశ హేమదుకూల శో
భా ఖనీ ఖరశోషసాయక - పన్నగాచలనాయకా! 22

శోభితాభర ణాంచదంగ య - శోధిగత్తముకుంద స
ల్లాభవైభవ శ్యామవర్ణ వి - దారితార్తి పయోభవత్
క్షోభితేభరమైకమానస - చోర నీరజనాభ సం
ప్రాభవాభయ మోక్షదాయక - పన్నగాచలనాయకా! 23

దాసభాస దఖండసౌఖ్య ప - దప్రదానవిలాస కై
లాసవాస ధనుర్వినాశ కు - లాద్రిధారి దయాకరో
ల్లాసకేసరి రాజరా డవ - లగ్న లోక నివాస భూ
పా సదాసమ భద్రదాయక - పన్నగాచలనాయకా! 24

ద్రోహమోహవికార భంజన - దుర్భవాటవిదాహ ని
ర్దేహదేహ హృషీకలక్ష్య ద - తీంద్రియాత్మ నిరీహ హం
సోహమోహవిగోచరా పరి - శుద్ధమోక్ష ప్రవాహ సం
భాహవాహన ఘోరసాయక - పన్నగాచలనాయకా! 25

కోటికోటి తటిద్వికాస త్రి - కూటభాగలలాట శృం
గాటకాటదఖండ చిన్మయ - కైటభారినిశాట మా
యాటతాటకి వంశ భేదన - హాటకోజ్జ్వలశాటి గో
పాట పాటలిగంధ దీపక - పన్నగాచలనాయకా! 26

ఖేచరీచరమార్ధ వైఖరి - ఖేల కిల్బిషమోచ మా
రీచనీచమృగప్రహార మ - రీచిశౌనక కాచ స
ద్గోచరాచల శశ్వదాత్మ సు - గోప్యదీప్యమనోజరూ
పా చరాచరలోకనాయక - పన్నగాచలనాయకా! 27

నాథనాథ సరోజపాద య - నాథబాధవిరోధ ధా
రాధరాధిక కృష్ణవర్ణ వి - రాధశోధన సాధుసే
వ్యా ధరాధరధారి బ్రహ్మశి - వాధవార్చిత బోధదీ
పాధరాధవ భద్రదాయక - పన్నగాచలనాయకా! 28

కంజరంజిత దీర్ఘనేత్రయు - గైక పండితబృంద హృ
త్కంజరంజితకంజబాంధవ - కంజనాభ విపల్లతా
కుంజపుంజత్రుటల్లవిత్రక - కుంజరస్తుత దైత్య రా
ఢ్భంజనాంజన మోక్షదాయక - పన్నగాచలనాయకా! 29

రాక్షసక్షయ దేవసంయమి - రక్షకృత్య పరోక్ష ప్ర
త్యక్షమోక్ష రమామనోహర - ధర్మమార్గకటాక్షదృ
గ్వీక్షణాక్ష మురార్యధోక్షజ - విశ్వసాక్షి సురాధిరా
ట్పక్ష పక్షితురంగదీపక - పన్నగాచలనాయకా! 30

వేణువీణనినాదలోల క - వీంద్రరంజనవాణ గీ
ర్వాణత్రాణ రణాళిదారుణ - వహ్నికీలసదృగ్భృహ
ద్బాణతూణ ధనుష్కళాది ప్ర - భాధురీణ సుధీ సదా
ప్రాణ ఏణధరాన్న దీపక - పన్నగాచలనాయకా! 31

సంకళంక భవాబ్ధి నావ ల - సత్ప్రభావ నదంక ని
శ్శంక శంఖగదా సుదర్శన - శాఙ్గన్పాణి సహస్రమీ

నాంక మోహనరూప దానవ - నాశ శౌరి సుధీమనః
పంక సంకట సన్నివారక - పన్నగాచలనాయకా! 32

మంగళాంగ దనంగ సుందర - మంజులాంగ రమాంగనో
త్సంగ సంగరరంగభీమ కు - సంగతాంధపతంగ సా
రంగ పుంగవపాల పక్షితు - రంగ సాధుజనాంగణా
పాంగరంగ సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 33

నందనందన వందిబృంద స - నందనాది సుచందనా
నందకందళితేందు సన్నిభ - నవ్యవక్త్ర ముకుంద గో
వింద మందరధారి శార్ఙ్గధర - విందనాభ సహేందిరా
స్పంద సుందర భద్రదాయక - పన్నగాచలనాయకా! 34

సంతతాంతర బాహ్యదీపక - సార్వభౌమ మహాంత వే
దాంతచింతన సూరిపాల ని - తాంతనిర్మలస్వాంత వి
శ్రాంత దాంత నిరంజనా వ్యయ - శాంత సత్య నిరంత ని
ర్భ్రాంత సాంత సుమోక్షదాయక - పన్నగాచలనాయకా! 35

చింతతంతువి రామ సద్గుణ -శేముషీవర కాంత శ్రీ
కాంతకాంత సహస్రకోమల - కౌస్తుభోజ్జ్వలకాంతి స
ర్వాంత సంతస సంప్రసాదక - వైరిసంతతిహంత ద్వీ
పాంతరాంత సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 36

చిత్రచిత్రమహాప్రభావ వి - శేష భక్తపవిత్ర చా
రిత్ర మిత్రకులాబ్ధిచంద్ర ధ - రిత్రిపుత్రికళత్ర గా
యత్రి సూత్రకర ప్రధీప వ - హా త్రినేత్రసుమిత్ర స
త్పాత్ర గోత్రధరేశ నాయక - పన్నగాచలనాయకా! 37

దివ్యకావ్యరసానుకూల బు - ధేంద్రసేవ్యచరవ్య క
ర్తవ్య నవ్యతరావ్య యాద్వయ - తత్వరూప రసవ్య భూ
భవ్యపావ్య సుభావ్య కవ్య వి - పక్ష సద్వినుతవ్య సం
భావ్యదీవ్య సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 38

చంద్రచంద్రిక సాంద్రరేఖ య - శఃప్రభాసదువేంద్ర మౌ
నీంద్రచంద్ర ధరేంద్రపూజిత - నిశ్చలాత్మ నిరింద్రియా
యింద్రియేంద్రరిపుప్రహార న - రేంద్రచంద్రమహేంద్ర భూ
పేంద్రవారణ భద్రదాయక - పన్నగాచలనాయకా! 39

భద్ర భద్రకరాభబాహు సు - భద్రసోదర రుద్ర వే
ధాద్రిజిదృషిపుంజ హృద్గత - దైత్యభీత్త్యధిఛిద్ర భా
స్వద్రుచీ ధృతకౌస్తుభాంచిత - సత్కృపైకసముద్ర సం
పద్రసాద్రి సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 40

అర్క రాజవిశాల నేత్ర సు - ధాబ్ధితల్ప జనార్దనా
తర్కవాద విభేదభంజన - తత్వరూప నిరంజనా
మర్కటోత్తమ బృందసేవిత - మండలేశ కటాక్షసం
పర్కశాశ్వత భద్రదాయక - పన్నగాచలనాయకా! 41

చండకాండశరాసనాంచిత - చారుసద్భుజదండ వే
దండమండనపాలశీల స - దండజధ్వజమండితో
ద్దండ భండన వీరనిశ్చల - దైత్యభేది యజాండ రా
ట్పుండితావన భద్రదాయక - పన్నగాచలనాయకా! 42

పద్మబాంధవ వంశసాగర - పద్మవైరి నవస్ఫుర
త్పద్మలోచన పద్మవల్లభ - పద్మనాభ దయానిధే
పద్మగర్భశివాదిపూజిత - పద్మపాద సుధీమనః
పద్మసద్మ సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 43

దుర్గసన్నుతనామ పల్లవ - తుల్యపాదసరోజ ష
డ్వర్గనిర్గత దైత్యభే ద్యప - వర్గనాధశిరోమణీ
స్వర్గరాజ్యసదావనాకర - స్వర్ణభూధరధీర త
ద్భర్గమిత్ర సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 44

శక్రనీలపయోధరాంగ శ - శాంక మండలవక్త్ర ని
ర్వక్రవిక్రమ శక్రవందిత - వారణోత్తమపాలనా

నక్రశోషక చక్రహస్తక - నద్గదాధర శౌరి భూ
పక్రతుక్రయహేతుదీపక - పన్నగాచలనాయకా! 45

కర్ణయుగ్మ సువర్ణరత్న వి - కాసమండలరేఖ వి
స్ఫూర్ణసన్మణి వజ్రకీలిత - భూరితేజకిరీట మ
స్తార్ణవాంతరశాయి పద్మభ - వాండగర్భ మహానుకం
పార్ణవోజ్జ్వల భద్రదాయక - పన్నగాచలనాయకా! 46

దుర్భవార్ణవపోత దుర్దశ - దూర వీర పునఃపునా
విర్భవోజ్జ్వల దుష్టనిగ్రహ - విశ్వశిష్టదనుగ్రహా
నిర్భరాద్వయ కేవలాత్మక - నిర్భయైక నృసింహ రూ
పార్భకార్చిత భద్రదాయక - పన్నగాచలనాయకా! 47

అభ్రకేశ విధిస్తుతాహ్వయ - హాటకాంబరధారి మ
ధ్యాభ్రగాన్వయరాట్తురంగ శు - భాంగ వేంకటనాథ స
చ్ఛుభ్రభాను రుచిప్రభాస య - శోదిగంత త్రిలోక భూ
పాభ్రవాహ సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 48

సప్తసాగర సంచరద్విల - సత్ప్రకాశ జగజ్జగ
ద్గుప్తరూప మురాసురద్విష - కుందకుట్మలదంత సం
తప్త హేమ మణిప్రభాసము - దంచితాభరణౌఘ సం
ప్రాప్తసౌఖ్య సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 49

సప్తకీల శిఖాసదృగ్విల - సత్ప్రకాండ శరాసనో
ద్దీప్తమాన విరోధిభంజన - దేవమందిరగోత్ర ప్రో
క్షిప్త భక్తజనార్తి సత్తుల - సీదళాన్వితదామ సం
ప్రాప్తదివ్యఫలప్రదాయక - పన్నగాచలనాయకా! 50

అగ్నినేత్ర సఖాంబరీషగు - ణాఢ్య పాలనశీల కా
లాగ్నికీల సమానరోష య - ఘౌఘకానన ఘోరదా
వాగ్ని కైటభదానవాంతక - వారిజోదర దుర్దశో
ద్భగ్న సౌఖ్యసుభద్రదాయక - పన్నగాచలనాయకా! 51

భక్తవత్సల కర్మపాశవి - భక్త సద్భవదంఘ్రి సం
సిక్తచేతన యుక్తరంజన - శ్రీరమారమణీశ స
న్ముక్తరూప సమస్తపాపవి - ముక్త శశ్వదఖండ స
ద్భక్తలోల సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 52

రత్నసానుసమానధీర వి - రాధశోధన సూత్ర స
ద్రత్నకీలిత హేమధామ స్ఫు - రత్కిరీట విరాట్ఛిరో
రత్న సూనృతమంజుభాషణ - రావణాంతక భార్గవీ
పత్నిలాంఛన భద్రదాయక - పన్నగాచలనాయకా! 53

రాజమండల సన్నిభానన - రాజరాజవతంస భూ
రాజమండల ముఖ్యపూజిత - రాజయోగిహృదుజ్జ్వలా
రాజశేఖరవంద్య సన్మృగ - రాజరాజితమధ్య భూ
పాజిభీషణ భద్రదాయక - పన్నగాచలనాయకా! 54

సింధురేంద్రశరణ్య భక్తవ - శీకరామృత సద్దయా
సింధు సైంధవరామకామ వి - శేషసన్మృదులాకృతీ
సింధుబంధన సూరిచందన - సింధుతల్ప మహావిప
ద్బంధఖండన భద్రదాయక - పన్నగాచలనాయకా! 55

ఉన్మనీసువిలాసపూర్ణ మ - నోన్మనీయుతభాసురా
చిన్మయాత్మ స్వయంప్రకాశ య - చింత్య నిర్మలతత్వ సం
విన్మయా చల సార్వభౌమ క - వీంద్రమానసకంజశుం
భన్మనోహర భద్రదాయక - పన్నగాచలనాయకా! 56

సర్వతోముఖ సర్వరూపక - సర్వదీపకలాపకా
సర్వపాలన సర్వఖేలన - సర్వలోక విచారణా
సర్వకారణ సర్వధారణ - సర్వకార్యధురంధరా
పర్వతోద్ధర భద్రదాయక - పన్నగాచలనాయకా! 57

హల్యశాపవిముక్తి శశ్వద - హర్నిశైకనివాస కౌ
సల్యతోషరస ప్రవర్ధన - సప్రసాద పరాత్మ సా

కల్యభావ సమస్తరా ద్దశ - కంఠజి న్మమజన్మసా
ఫల్యకారణ భద్రదాయక - పన్నగాచలనాయకా! 58

ఆర్యకార్యఫలప్రసిద్ధి మ - హాప్రచార సుధైక మా
ధుర్యధుర్య సుఖైకవాక్య వి - దోష తోషకర స్వయం
తుర్యధుర్య నిరంజనా వ్యయ - దోర్బలాఢ్య పరార్ధతా
త్పర్యధీర సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 59

విశ్వరూపక విశ్వపాలక - విశ్వమోహన విశ్వసృ
డ్విశ్వపాఠన విశ్వజీవన - విశ్వకర్త పరాత్పరా
విశ్వనాటక శశ్వదాత్మక - విశ్వగర్భ విహంగభూ
పాశ్వ శాశ్వత భద్రదాయక - పన్నగాచలనాయకా! 60

వందనం బిదె వేంకటేశ్వర - వైభవప్రకరేశ్వరా
డెందమం దలరన్ వసింపుము - ఠీవి బూని ముకుంద గో
వింద నీచరణారవిందము - వీడ నీయెడ కోర్కె లిం
పందఁజేయుము జాగుసేయక - పన్నగాచలనాయకా! 61

తల్లి దండ్రివి నేవె మాకును - దాత దైవము నీవె మా
కెల్లకాల మభీష్టభాగ్యము - లిచ్చు మా యిలువేల్పవే
కల్లగాదు ముకుంద మాకును - కల్పవల్లివి గాన మీ
పల్లవాంఘ్రులు గొల్తుఁ బాయక - పన్నగాచలనాయకా! 62

అన్యు లెందరినైనఁగోరి యు - పాశ్రయించిన నేమి రా
జన్యమాన్యుడ వీవు మాకు ప్ర - సన్నమై కరుణించి సౌ
జన్యసౌఖ్యము లీయరా కడు - జాలమేటికి సర్వరూ
పాన్యశోభిత భద్రదాయక - పన్నగాచలనాయకా! 63

తప్పులేమి యెరుంగరా భవ - దంఘ్రులే నెరనమ్మితిన్
తప్పు లెన్నక ప్రోవవే పర - దైవ నీతనయుండ నో
యప్ప నీకృప గల్గినంత న - నంతసౌఖ్యశుభాదికం
బప్పుడే సమకూడుఁ బాయక - పన్నగాచలనాయకా! 64

నీదుసత్కరుణా కటాక్షము - నిక్కమెంతయొ లేక మో
హోదధిన్ గడువంగ శక్యమె - యుర్వి నెంతటివారికిన్
నీదయారసభాగ్యమున్ గన - నేఁ దలంచెద నయ్య నీ
పాదపద్మయుగంబుఁ బాయక - పన్నగాచలనాయకా! 65

ఎంతగా నిను నమ్మివేడిన - నేల నీదయ రాదు మీ
చెంతఁజేరినవార లన్యుల - చెంత గోరుట న్యాయమా
యింతమాత్రపుధర్మమానస - మేల పుట్టదు నాపయిన్
బంతమేలర భద్రదాయక - పన్నగాచలనాయకా! 66

మీర లీక్రియ నిర్ణయామతి - మించి ముంచిన దాత లిం
కేరి నన్నెవరాదరింతురు - నీవెగాక భరింప నె
వ్వారు లేరు చరాచరౌఘుని - వాస ప్రోవుము సద్దయా
పారదృష్టిని జాగుసేయక - పన్నగాచలనాయకా! 67

దండిభూమివిభుండ వంచును - దండఁ జేరినవాఁడ స
త్పుండితావన నీదయాసద - పొంగదర్శన మెప్పుడో
మండలేశ్వర సర్వకాలము - మమ్ముఁ బ్రోవఁగదయ్య భూ
పాండజధ్వజ భద్రదాయక - పన్నగాచలనాయకా! 68

నీపదాంబుజ యుగ్మమున్ గమ - నీయ నిశ్చలభక్తితో
రేపుమాపు మనంబులోన స్మ - రించు వారలకెల్ల సం
తాప పాపనివారణంబగు - దంతిపుంగవపాల నీ
ప్రాపు దాపగు భద్రదాయక - పన్నగాచలనాయకా! 69

నీవె సర్వచరాచరంబులు - నీవె సర్వజగంబులున్
నీవె మానవతిర్యగాదులు - నీవె సప్తసముద్రముల్
నీవెగా కితరంబు లేదని - నిర్ణయించి భజించితిన్
భావమందున నిన్నుఁబాయక - పన్నగాచలనాయకా! 70

దేవ నీకృప యెట్టిదో గణు - తింప శక్యము గాదు నీ
సేవకుల్ బహు విత్తమత్తుల - చెంతఁజేరి యజస్రమున్

సేవ నాదులలోన నుండగఁ - జేసితౌ యిది గొప్పయా
భావమండన భద్రదాయక - పన్నగాచలనాయకా! 71

ఎంతనిర్దయ మానసుండవొ - యేవిధంబున నిన్ను సే
వింతు మజ్జగదంబయౌ నలి - వేలుమంగయుఁ గూడ నీ
చెంత నుండ సహింపదే మఱి - చేరువందునఁజేర్చ నీ
పంత మేమి సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 72

దాసులన్ దయఁ బ్రోవలేకయె - ధారుణీజనులందు నీ
వాసఁబెట్టుక వారిచేఁగొను - వడ్డికాసులచేతనే
గ్రాసమున్ దినుచున్న వాఁడవు - గాని మమ్ములఁ బ్రోవ వో
భాసమానవిలాస రమ్మిఁక - పన్నగాచలనాయకా! 73

ఎల్లకాలము నీవె దీనుల - నేలునట్టి విభుండవై
యుల్లసిల్లుదటంచు శాస్త్రవి - ధోక్తులన్ దగవింటి నా
యుల్లమం దెడఁబాయ కెప్పుడు - నోపికన్ నినుఁ గొల్తు నీ
పల్లవాంఘ్రులఁ జూపవా యిఁక - పన్నగాచలనాయకా! 74

ఎట్టిదో హరి నీమనం బిటు - లెంతవేడినఁగాని యే
మట్టుకున్ బెనుపట్టుగా నణు - మాత్రమైనఁ గరుంగ దీ
పట్టునే విడనాడకుండిన - పాడిగాదిక నన్ను చే
పట్టుకొమ్ము శుభప్రదాయక - పన్నగాచలనాయకా! 75

ఎక్కువైన విభుండవై ధర - నెల్లభక్తజనాళి నీ
వక్కజంబుగ నెల్లకాలము - నాపదల్ విదళించి బల్
చక్కగా దయమీర నేలెడు - స్వామి నిన్ విడనాడి నే
బక్క వేల్పులఁ గొల్తునా యిఁక - పన్నగాచలనాయకా! 76

ఇంతగా నిను వేడినందు క - దేల నీదయరాదు ర
వ్వంతయైనను నాపయిన్ మధు - వైరి నాహృదయంబులో
చింతసేయుదు శ్రీహరే దయ - చేయరా తడవేలరా
పంతగించిన నోర్తునా యిఁక - పన్నగాచలనాయకా! 77

నిన్ను సన్నుతిఁజేయువారల - నేరముల్ క్షమియించ వా
పన్నరక్షణ నాదుదీనతఁ - బాపవా కరుణించవా
యెన్నెరుంగక చేసినన్ నెప - మెన్నకే ననుఁ బ్రోవరా
పన్నుగా వినుతింతుఁ బాయక - పన్నగాచలనాయకా! 78

నేరమేమి యొనర్చినాడను - నీరజోదర నీపదాం
భోరుహంబులఁ బట్టినాడను - బ్రోవకే విడనాడెదో
శౌరి నాహృదయాబ్జమం దని - శంబు స్థాపనసేతు నా
భార మంతయు నీదిరా యిఁక - పన్నగాచలనాయకా! 79

ఏది నీదయ జూపరా చల - మేలరా కరుణించు నీ
పాదముల్ నెరనమ్మితిన్ పొర - పాటు సేయగఁబోకురా
సాదరంబుగ మమ్మునేలెడు - స్వామి నీవని నామదిన్
బాదుగా నిడుకొందుఁ బాయక - పన్నగాచలనాయకా! 80

పన్నగాధిపశాయి నీపద - పద్మముల్ మదిలోపలన్
సన్నుతింతురు నీవె దిక్కని - సర్వకాలము ధీయుతుల్
వన్నెకెక్కిన దండిభూపతి - వంచు నిన్ను భజించు నా
పన్నులన్ దయఁబ్రోవుమీ యిఁక - పన్నగాచలనాయకా! 81

నిన్నుగాక మరెవ్వరిం గరు - ణించి ప్రోవుమటంచు నే
నెన్నడైననుగాని వారల - నెంచి స్తోత్రముఁజేయ నా
పన్నరక్షక నీట ముంచిన - పాల ముంచిన నీవె సం
పన్నమూర్తి సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 82

సారసోదర నీస్వరూపము - సన్నుతించినవారి దు
ర్వారఘోరభవవ్రజంబు ని - వారణం బగునంత చి
త్పూరితంబగు మోక్షసౌఖ్యము - పొందుచుందురు శాశ్వతా
పారనిర్మల భద్రదాయక - పన్నగాచలనాయకా! 83

ఆదిమూలవిరాట్టువై యఖి - లాండకోటి యజాండమున్
బాదుగా సృజియించినాడవు - భార మేమియు లేకయే

వేదవేద్య సమస్తకారణ - వేంకటేశ్వర కీర్తి సం
పాది శాశ్వత భద్రదాయక - పన్నగాచలనాయకా! 84

ఒక్కరీతిని సంచరించక - యుత్తమోత్తమ నీవు పెన్
దిక్కుదిక్కుల బిక్కటిల్లుచు - దీప్తిచేత వెలుంగు ని
న్నెక్కడంచు భజింతు నీక్రియ - లెట్టివో కనఁ జాల పెం
పక్కజంబుగఁ గొల్తుఁ బాయక - పన్నగాచలనాయకా! 85

ఏలరా తడవేలరా చల - మేలరా యిఁక నాయెడన్
ఫాలలోచనవంద్య నీపద - పంకజంబులు నమ్మి నీ
మ్రోల నిల్చి యజస్రమున్ మఱి - మ్రొక్కి సన్నుతిఁజేతు మా
పాలిదేవ సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 86

ఇమ్ముగా భవదీయభక్తికి - నేదియున్ సరిరాదురా
తమ్మికంటి మహాప్రభో దయ - దాచకే నను బ్రోవరా
నమ్మివేడిన వారలన్ విడ - నాడుటేలొకొ నీదురూ
పమ్ము నాకును జూపరా యిఁక - పన్నగాచలనాయకా! 87

ఏకమై పరిపూర్ణమై సక - లేంద్రియ ప్రకరాంత మ
స్తోకమై నిరవద్యమై కడు - సూక్ష్మమై యెడలేక ని
ర్వ్యాకులం బకలంకమై యప - వర్గమైన పరాత్మ రూ
పాకరంబగు భద్రదాయక - పన్నగాచలనాయకా! 88

రెండురేకుల తమ్మిపై పది - రెండురేకులు చేర్చి యా
రెండు ద్రోసియు రెండు బాసియు - రెండు డాసియు రెంటిపై
రెండు నొక్కటిజేసి వేఱొక - రెండు నొందును లేకయే
పండియుండిన భావమీవెక - పన్నగాచలనాయకా! 89

మూటిమించియు మూటిగాంచియు - మూటిచోటువరించి యా
మూటినిం బదుమూటి గెల్చియు - మూటిపై గమకించి ము
మ్మూటికవ్వల సూటిదప్పక - మ్రోయుచుండెడి నాదమే
బాటగాఁ గనుగొందుఁ బాయక - పన్నగాచలనాయకా! 90

నాటుగింటిని జేర్చియున్ మఱి - నాలుగింటిని గూర్చియున్
నాలుగింటి నతిక్రమించియు - నాలుగింటి వహించియున్
యాలవాలం బేమి లేకయె - యంతటన్ విలసిల్లు భూ
పాల నిన్ గొనియాడు దేనిఁక - పన్నగాచలనాయకా! 91

పంచభూతములన్ జయించియు - పంచభూతగుణాంతమై
పంచశక్తి విలక్షణంబయి - పంచకోశాతీతమై
పంచముద్రల కందరాక న - పారమై విలసిల్లి ప్రా
పంచమెల్లను మించి తీవెక - పన్నగాచలనాయకా! 92

ఆరిటిన్ వధియించియున్ బది - యారిటిన్ బరిమార్చియున్
ఆరుజేర్చియు నారుగూర్చియు - నారిటిన్బోకార్చియున్
ఆరుపువ్వులమీదుగాఁ బది - యారుకాంతుల పూర్ణమిం
పార రంజిలు దీవె పాయక - పన్నగాచలనాయకా! 93

ఏడుకోట్లపదార్థమున్ గొని - యేమికష్టము లేకయే
యేడువార్థుల దాటనీదియు - నేడుకొండల వాడ యీ
రేడులోకము లెల్లనేలెడు - ఱేడ నిన్ మది గొల్తు కా
పాడవే మము భద్రదాయక - పన్నగాచలనాయకా! 94

ఎన్నశక్యము గాక నిత్యము - నేకమయ్యు ననంతమై
యన్ని లోకము లందు నిండి స్వ - యం ప్రకాశ విశేషమై
మిన్నుమన్నునుగాక వెల్గు న - మేయదేశికరాయ యా
పన్నులను రక్షించు పాయక - పన్నగాచలనాయకా! 95

చారునీల పయోధరంబుల - సౌరు గేరు శరీరమున్
మారకోటి వికాసమౌ సుకు - మారమున్ అసమానశృం
గారమోహనరూపమున్ గల - కైటభాసురశిక్ష యిం
పారఁగాఁ గనుపించవే యిఁక - పన్నగాచలనాయకా! 96

ఘోరకిల్బిషదూర సద్గుణ - కోవిదాళి హృదబ్జ సం
చార జన్మవితండవారణ - సర్వలోకశరణ్య వి

స్తార భారనివార ణాఖిల - తత్వరూప రమేశ యిం
పారఁ బ్రోవఁగదయ్య నన్నిఁక - పన్నగాచలనాయకా! 97

దాసదోషనివార ణాసుర - దర్పశిక్షణ శౌరి ని
ర్వాసవాఖిల దీనరక్షణ - భాసమానవిలాస వి
ద్యాసమేత సుధీమణీ పర - ధర్మమార్గ విహారణా
భ్యాసవశ్య కిరాతశోషక - పన్నగాచలనాయకా! 98

మత్తకోకిల వృత్తముల్ సుమ - మాలగా జతగూర్చితిన్
జిత్తగింపుము వేంకటేశ్వర - శ్రీకరంబుగ సత్కృతిన్
ఇత్తరిన్ సకలార్థసౌఖ్యము - లీయవే పరమేశ్వరా
పత్తమోర్క సుభద్రదాయక - పన్నగాచలనాయకా! 99

శ్రీపులారికులాబ్ధి చంద్రుడ - శేషయార్యవరేణ్య సే
వాపరుండ బుధాళి సంగమ - వాంఛనీయుడ సత్యభా
మాపురిన్ నివసించువాడ న - మస్కృతు ల్గొను పీరుదాస్
ప్రాపుమీరగఁ జేసె వారక - పన్నగాచలనాయకా! 100

సంపూర్ణము.

ఓమ్

శ్రీ గజేంద్ర మోక్షము, కీర్తన

ఆనందభైరవి - అట తాళము

నరనాథ వినుము భా - సురమైన సామజే - శ్వరుని మోక్షణచరితము-

నిర్దురితము - పరమమోదభరితము - పరగుసుధార్ణవాం - తరత్రికూటము భూ - ధరము యోజనాయు - తం బున్నతత్వము - నురుతరం బగుహాటకంబు న - యోమయంబును రాజతం బనమెరయు మణి ధాతువులతో త్రిశి - ఖరము లతులములై చెలంగెను ॥నరనాథ॥

వరమాతులుంగ ల-వంగ లుంగ కే - సర జంబు జంబీర - హింతాల కుం - ద రసాలఖర్జూర - నారికేళ - సరళ కోవిదార - కదళికా బ - దరి బిల్వ కరవీరా - ద్యవనీరుహ - సరసానంత వ - సంత సమన్విత - భరిత సమంతసౌ- భాగ్యభవాంచితాం - కురిత నవకిసలయిత పుష్పిత - గురు ఫలిత లలితోద్భవిత మా - ధురిత మకరందానుభూతి - స్ఫురణ పరమానందమై తగు ॥నరనాథ॥

హరి ఖడ్గ వ్యాఘ్ర సూ - కరశల్య భల్లూక - కురుర సార మేయ గోకర్ణక- సరవృక గోమాయు - గండభేరుండ - కరికరిణీ నికాయ - ముఖ్య మృగభీ - కర ఘోరారవ భూయ - మరాళము - ఖరఖగస్తోమ భా - స్వరమై గంధర్వ కిం - పురుషకిన్నర విద్యా - ధర సిద్ధసాధ్యాది - సరస విభ్రమసద్విలాసా - కర సదాగీర్వాణ- గణ సం-చర సమన్విత సకల దుష్కృత - నిరసనంబై యలరుచుండెను ॥నర॥

వనితలు దనకుంభ - ఘనత కోడి పయ్యె - దను చన్గవను గూర్పగ నడ కోడి పా - దము లందియలు జేర్పగ - కేల్కోడి జ - ఘనము మేఖల జేర్పగ - పలు కోడి న - గవుమోము విధు దార్పగ - వెతనార్పగ - దనకోమ లాకృతి - గని యంజనాది యంగనలు వెన్దగిలి తో - డనె రాఁ గరీఁద్రుఁడు - దనకరిణీ గణంబు దా నం - తను పిపాసా దీనమనములఁ - దనివి దీరగ నొకమహానది- యెనసి గ్రోలి చరింపుచుండెను ॥నర॥

అమిత గళాగళా - యతము బుద్బుద తరం - గము లంబరము గప్పగా-

ఘీంకార ప్రౌ – ఢిమ గ్రహములు విప్పగ – పృచ్ఛము వీవఁ – గ మహానిలము గుప్పగఁ బదఘట్టన సుమహీజములు గూల్పగఁ జల మొప్పగ – కొమరు మించి పొంచి – కుప్పించి సత్వద – ర్పమున హుంకరించి – పట్టుగ లంఘించి – కమలహితు గబళింప నతి వై–రమునఁ జెలగెడు నుగ్రరాహు – క్రమము నయ్యెడ నొడిసి కరిస – త్తముని బట్టెను నక్ర మొక్కటి ॥నర॥

గిరియును గిరయుఁ గే – సరియుఁ గేసరి యరి – మురి పెన్పోరును బెంపగ – గరాగరి బెరసి మహి చలింపగ – బరాబరి – నొరసి రుధిర మింపుగఁ – ద్రావుచుఁ బగ – నొరసి యొడలు నొంపగ – నదలింపగ – నురుముచు నూచుచు – గఱచుచు గనలుచు దరుముచు దాకుచు – విఱచుచు బఱచుచు – జరుచు నఱచుచు గరియు మకరియు మఱిమఱి న్నొక వెయ్యిసంవ – త్సరము లీక్రియఁబెనగి దూలియు – కరియు మొరలిడె హరిని దలకొని ॥నర॥

ఇవ్వేళ విడిపింప – నెవ్వరు వచ్చెద రడ్డ – మెవ్వాడు నాకాప్తుఁడు పరా త్పరుఁ – డెవ్వాఁడు సర్వాత్ముఁడు – సర్వాధారుఁ డెవ్వాఁ డాత్మారాముడు – నిత్యుఁడు సత్యు – డెవ్వాడు పరమాత్ముఁడు – చిదానందు డెవ్వాఁడు సృజియుంచు– నెవ్వాఁడు పోషించు నెవ్వానిలో నణగీ లోక మెల్లను – నెవ్వఁ డీభువనంబులును భువ – నేశ్వరులు భువనస్థు లొలసిన – నవ్వలను కార్చీకటిని నే – కాత్మ రూపకుఁ డలరు ననుకొనె ॥నర॥

జనన నాశా కృతి – యును కర్మ నామంబు – లును వికారము లేకయె– యెవ్వఁడు తన నేర్పున విశ్వమును జేకొను – హృద్వాక్కుల – గనుగొనగా రాకయె– యేప్రభు మహిమ – మనుపమమై జోకను – నెడలేకయె – తనర ననేకవర్ణముల దోచు పా – వనునకు సద్బ్రహ్మ – మున కిద్ధరూపున – కును గవికి సాక్షికిని బరమాత్మున కనంతున కమితశక్తికి – మొనసి నారాయణున కభివం – దనము లిదుగో చేతుఁగొనుమనె ॥నర॥

లలి కామార్థధర్మ – ములు నిరసించు శాం – తులు నెవ్వాని నుతింతురు– ననఘాత్ము లే – జలజాక్షు నీక్షింతురు – యోగీంద్రులే – యలఘు నుపాసింతురు పండితు లే య – చలుని బ్రశంసింతురు। ధ్యానింతురు – తలప తథ్యముగ ప్ర –

ధాన పురుషుఁడయ్యు – వెలిగెడు ననుకంపా – జలధి నతీంద్రియు – కలుషవిగతు మునీంద్ర గమ్యుని – మలినదూరు ముకుందు పూర్ణుని – తులరహితు మహత్తు నణువు న – ధోక్షజుని సేవింతు ననె కరి ॥నర॥

మును వికుంఠాంతర – మున నగర్యంతర – మున మూల హర్మ్యంబులో– నట పారిజా – త నవీనారామంబులో – సుధారస స్తుతచంద్ర కాంతోపలో – త్పల శయ్యా రం – జన కమలాకేళిలో – వినోదాయ – త్త నిజస్వాంత శాలియై – వర్తిం పగ – సనయుండాపన్నప్ర – సన్నుండు విహ్వలతను గజేంద్రము పాహి – యనగ మొరాలించి వనధిజకుఁ జెప్పకయె సుద – ర్శనము శంఖము దాల్పకయె యా వినతభవు నెక్కకయె యేబల – మును దలంపకె దుమికె శ్రీపతి ॥నర॥

సిరి దనవెంట నా – సిరితో నవరోధ మ – ప్పరివారము వెంటను విహ గేంద్రుఁ డా – గరుఁడముఖ్యుని వెంటను – శంఖచక్రశర చాపములు వెంటను– నారద తుం – బురులాదిగ మింటను – మహాఋషి – వరులు కదలిరి వెంటను – గ్రక్కున నేతెంచిరి శ్రీవైకుంఠ పురమునందు మెలంగు – సరసు లప్పుడు చూడ– శరధి కన్య దనలోఁ బరమపురుషుడు దాఁ జనియెడు – తెరగుఁ జెప్పడె యెవరి కాప – త్కరము లేయవి వొడమెనో యని – యరయు చును దలఁచుచును నడచెను ॥నర॥

చలిత తాటంక యు – గళముతో స్కంధాట – దలివేణి బంధంబుతో – చేలా వి – గళిత కుచయుగళంబుతో – చంచన్మణి కలితమేఖలకాంతితో – శీర్ణ ఫాల లలిత మృగమదంబుతో – హరి కరాబ్జలలిత దుకూలంబుతో – మహనీయ– జలజాప్త కోటిసు – జ్వలతతో నిందిర – వెలయుచు రాఁగ ని – మ్ముల బిడౌజాదిగ– నలరు నిర్జరవరులు దేవ – ర్షులును గుములుంగూడి శ్రీహరి – జలజనాభ నమోయటంచును – వలగొనిరి శౌరిని సిరి న్మరి ॥నర॥

పరమాదయాళుఁడు – హరి మకరీంద్రుని – బరిహరింప నవక్రము నాకంపిత గిరియుత క్ష్మాచక్రము – లీలావృతాం – బరప్రజ్వలిత శుక్రము – సంరక్షితా – మర మునీశ్వరచక్రము – చక్రము నంప నరుణసాహస్ర భా–స్వరమై గుప్పున సరో – వరమున దుమికి మ – కరి శిరమును ద్రుంచె – హరియు నొత్తెను పాంచజన్యము విరివిగా సురభేరిమొరసెను – వరసుమంబులు మింట

గురిసెను - కరివరునికళ శౌరి నొందెను ॥నరనాథ॥

మును దేవలశాప - మును బాసి తానంత - టను గ్రహగతి దొలcగి గంధర్వుcడ - య్యెను హూహూcడనc జెలగి - తన పూర్వ మో - హనదేహమున వెలిగి - శ్రీహరి వేడుకొన నెనరున మెలగి నిజపురి కరిగె - జననాథ గజరాజు - మును ద్రవిడేశుcడు - గననింద్రద్యుమ్నుcడు - నెనసి మౌనము దాల్చి - వనజ నాభుని మది నుతించగ ముని యగస్త్యుం డటకు రాcగను, గొనకయుండిన కుంజరము గమ్మని శపించెను దాల్మి లేకయె ॥నర॥

చెడు గజాశ్వంబులు - చెడును విత్తంబులు - చెడు పాత్ర క్షేత్రంబులు - లోకము లందు - చెడు సంసార సుఖంబులు - నొక్కొకయెడ చెడు కర్మధర్మంబులు- వేతొకసారి చెడును లోకౌఘంబులు నొకపట్టున - చెడు చరాచరంబులు సమస్తము- చెడు పామరుల కివి - చెడని సజ్జనులకు - చెడనిపదవి శౌరి - చింతనా మృతమగు- నుడివినంతనె తత్పయోజా - క్షుడు మరియునన్నడుగు టేమన - నెడపకను నిను గొలుచు టిదియె ప - రేశ నాపని యనె రమాపతి ॥నరనాథ॥

కరిరాజ మోక్షణ - చరితము వినువారి - దురితము వారించును సంకట ములు - దొరగి శ్రేయము మించును - కష్టము బాయు సిరియు విస్తారించును- పరసౌఖ్య మ - క్షరమయ్యు ప్రాప్తించును - ఋతమిది గాక - నరులెవ్వ రేనియు - ధరణి వేకువ లేచి - హరి విధి శ్రీసుధా - శరనిధి ప్రద్యుమ్న - సరసశ్వేతద్వీప నారద - యురగరా డ్గరుడధ్వ జానల - తరణి ధ్రువముఖ్యులc దలంచిన - తిర పదం బిత్తు ననె శ్రీహరి ॥నరనాథ॥

అమరుగ పాంచజ - న్యమును పూరించియు - ప్రమదంబు నిండారను- ఖగారోహ - ణము జేసియును జేరెను - వైకుంఠమున - కమరేంద్రాదులు దారును, నానందింప కమలతో జిగిమీరను శ్రీహరి యధా - క్రమలీల తమిదీరను- సుఖంబుండి రీమహాత్మకు లీవి - ధమునను శుకుcడు - నెయ్యముతో పరీక్షిన్మహా రాజు కెటిcగించె - విమలమగు గోదావరి ప్రాం - తమున భద్రగిరీశ్వరుండై - కొమరు రామ ప్రభుcడు పురుషోత్తముcడు పీర్దాసావితుండగు ॥నరనాథ వినుము॥

సంపూర్ణము

ఓమ్

పూజా విధానము

భూపాలరాగము - ఆది తాళము

పూజ గావింతు గొనుమూ - గోపాలమూర్తి ॥పూజ॥

పూజ గావింతు గొనుము - రాజాధిరాజ మహాతేజాంబు జాప్తకోటి - రాజిత సత్యమూర్తి ॥పూజ॥

శ్రీరమణీమన - శ్చోర నిర్మల నిర్వి - కారా నిశ్శబ్ద నిర్విచారాత్మ షోడశోప-చారము లివె గొనుమూ - హరి షోడశోపచారము లివె గొనుమూ ॥పూజ॥

కేవలానందపూర్ణ - భా వాఖిలోపాద్యంత - ర్భా వాతిరిక్త సుప్రభావ మహాను భావ - యావాహనంబు గొనుమూ - నిర్వాసన పూర్ణ - యావాహనంబు గొనుమూ ॥పూజ॥

వాసుదేవ స్వయంప్ర - భా సాతీంద్రియ సదా - భ్యాసా బుధేంద్ర హృన్ని వాసా మురారి సిం - హాసన మిదె గొనుమూ - దామోదర సిం - హాసన మిదె గొనుమూ ॥పూజ॥

ఆద్యంతరహితా - భేద్యా వేదోపనిష - ద్వేద్య నిర్బోధ్య నిర్బాథ్య పరేశ నీకు-పాద్య మిదియె గొనుమూ - గోపాల బాల పాద్య మిదియె గొనుమూ ॥పూజ॥

వాచామగోచర చ-రాచర దోషపుంజ-మోచనోత్ఫుల్ల కమల-లోచన నీకు నిర్మ-లాచమనంబు గొనుమూ - గోవింద శు - ద్ధాచమనంబు గొనుమూ ॥పూజ॥

పంచతన్మాత్రలు - పంచభూతంబులు - పంచకోశంబులు పంచేంద్రియ ములనె - పంచామృతంబు గొనుమూ కృష్ణపరాత్మ - పంచామృతంబు గొనుమూ ॥పూజ॥

నానాకర్మజ వాస - నానీక వికార వి - తాన విలీన బ్ర-హ్మానందజలపూర్ణ-స్నాన మిదియె గొనుమూ - వారిజోదర - స్నాన మిదియె గొనుమూ ॥పూజ॥

విస్మృత భద్రయశో - నిస్త్రై గుణ్య పరేశ - శస్త్రాస్త్ర ధారణ గభస్తి ధామ

కులేశ – వస్త్ర మిదియె గొనుమూ – రాధాకృష్ణ వస్త్ర మిదియె గొనుమూ ॥పూజ॥

అజ్ఞానతిమిరార్క – ప్రజ్ఞానాతీత స – త్యజ్ఞాన మనంత సర్వజ్ఞాన దీప నీకు – యజ్ఞోపవీత మిదిగో – చేకొను సామీ యజ్ఞోపవీత మిదిగో ॥పూజ॥

శోభితాఖండపూర్ణ – వైభవ నిష్కామ ని – రాభాస నిర్లోభ నిరాభ నిర్లేప శౌరి – ఆభరణంబు గొనుమూ – చిదాత్మ రత్నాభరణంబు గొనుమూ ॥పూజ॥

బంధమోక్ష విరా – మాం ధకార్య జేంద్రామృ – తాంధ సార్చిత రక్షో – గంధాపహర కృష్ణా – గంధ మిదియె గొనుమూ – కర్పూరాగరు – గంధ మిదియె గొనుమూ ॥పూజ॥

లలిత బిందుసునాద – కళలన్మించి యఖండ – విలస దనంత వినిర్మల భావ మృగమద – తిలక మిదియె గొనుమూ – గోవింద కృష్ణా – తిలక మిదియె గొనుమూ ॥పూజ॥

అక్షయ కరుణా క – టాక్షవీక్షణ విశ్వ – రక్షణ దాక్షిణ్య విలక్షణ సల్లక్షణ– అక్షింత లివియె గొనుమూ – సాక్షాత్పరాత్మ యక్షింత లివియె గొనుమూ ॥పూజ॥

నిష్పార నిష్ప్రతీత నిష్పక్ష నిష్ప్రతీత–నిష్పాప నిష్ప్రపంచ నిష్పంచభౌతికాత్మ– పుష్పమిదియె గొనుమూ – పరమాత్మ హేమ – పుష్పమిదియె గొనుమూ ॥పూజ॥

రూపగుణ వికారా – వ్యాపక నానావిషయా – రోపణ మఃచిదగ్ని – చే పరిపక్వాగరు – ధూపమిదియె గొనుమూ – గోవింద కృష్ణా – ధూపమిదియె గొనుమూ ॥పూజ॥

కోపతాపములను – నేపణగించి సంవి – దాపోజ్యోతిని సర్వదా పూర్ణ కేవలాత్మ–దీపమిదియె గొనుమూ – గోపాల చిత్ప్రదీప మిదియె గొనుమూ ॥పూజ॥

నీవారశూకాగ్ర – పావన సచ్చిదాత్మ – భావాంతుడైన వాసుదేవున కఖిలార్థ – నైవేద్య మిదియె గొనుమూ – కేశవ కృష్ణ – నైవేద్య మిదియె గొనుమూ ॥పూజ॥

అంబుజోదర నవీ – నాంబుజ కంధర నీ – లాంబుద రోచిష్ణు పీతాంబరధర

పూర్ణ – తాంబూల మిదె గొనుమూ – గోవింద విమల – తాంబుల మిదె గొనుమూ ॥పూజ॥

సాక్షా దద్వైతాప–రోక్ష క్షరాక్షరవి – లక్షణ లక్ష్యాంతర దీక్ష నిధాన నీకు– దక్షిణ యిదె గొనుమూ – మాచిన్ని కృష్ణా దక్షిణ యిదె గొనుమూ ॥పూజ॥

చారు శ్రీ వత్సమణి–హార రత్నకిరీట–స్ఫార స్మదన సుకుమార శృంగా రాకార– నీరజనంబు గొనుమూ–సచ్చిన్మదాత్మా – నీరాజనంబు గొనుమూ ॥పూజ॥

మంత్ర మంత్రార్థసార – యంత్ర తంత్రోద్ధార – మంత్రాధి దేశ మూల– మంత్రస్వరూప వేద – మంత్రపుష్పము గొనుమూ – గోకులతిలక – మంత్రపుష్పము గొనుమూ ॥పూజ॥

వ్యష్టిసమష్టి భూత – సృష్టి వర్ధిష్ణు హరి – స్రష్టాండాద్యఖిలాధిష్ఠాన కేవలాత్మ– సాష్టాంగ మిదె గొనుమూ – వృష్ణికులేశ – సాష్టాంగ మిదె గొనుమూ ॥పూజ॥

శ్రీసత్యభామపుర – వాస గోపాల పీరు – దాసపోషణ మందహాసాస్య శ్రీనివాస – పూజగావింతు గొనుమూ – శ్రీకృష్ణదేవ – పూజ గావింతు గొనుమూ ॥పూజ॥

మంగళ హారతి

అసావేరి – జుల్వా

దేశికేంద్రాయ తే మంగళం – మాణిక్య సద్గు – రో సనాథ తే సుమంగళం– నాశజననరహిత స్వప్ర – కాశ సుధీ హృదంబుజ ని – వేశ నిరింద్రియ నిరఘ ని–రాశయ నిష్కోశ పరమ ॥దేశి॥

సతతగుణత్రయవివర్జితా – నిరీహ మహా – ద్భుతవిరోధ షట్కనిర్జిత – యుత శమాదిషట్క నిరం – చిత నిరాకాశ నిర్మ – మతని రామయ నిరవయ – వతులిత మహత్ప్రభావ ॥దేశి॥

ఘనసహస్రారమందిర – నిర్వక్ర నిర్వా – సనోపేత కైవల్యేందిర – దినకరాబ్జ నాడికాంచ – దనిలలీన తద్విభాస – దనఘ నిరాకార నిరం – జనాతీంద్రియా ప్రమేయ ॥దేశి॥

త్రివేణి త్రిమండలాంతర - శృంగాటకాధి - నివేశ ప్రభాదురంతరా - దివా కరసహస్రకోటిసువిస్ఫురత్పరంజ్యోతి - భవార్ణవోత్తీర్ణ పూర్ణ - శివంకర విభూతి దాయక ॥దేశి॥

సులక్ష్యార్థసౌఖ్యవర్ధనా - బ్రహ్మేశ్వరాఖం - డలముఖ త్రిదశప్రార్థనా - చలాచలాతిరిక్తకే - వలాఖండ సత్య నిర్వి - కలానంత నిర్విశేష - విలక్షణ పరాత్ప రాత్మ ॥దేశి॥

ప్రపంచాంతర్బహిర్వ్యాపకా - సనాతన ని - ష్ప్రపంచ నిర్మల నిర్లేపకా - అపారసత్కృపాపరాశ్రి - త పుంజసంవిదుపాయస - న్నిపుణ బాహ్యాంతరాంతర - త్రిపుటిహరణ విశ్వభరణ ॥దేశి॥

రోగతాప దుఃఖభంజనా - భక్తార్తిహరణ - యోగ భావిత విజ్ఞానాంజనా- రాగయుతైహికాముష్మి - కాగ సుకర్మాది ఫలత్యాగ నిత్యసత్యభోగ - మాగమాంతార్థ లలిత ॥దేశి॥

ఆరవ వృషత్కళాత్మకా - బాహ్యాంతర వి - స్ఫూర సమస్తాంతరాత్మకా - ధారుణీజలానల స - మీర నభోభూతాతీత - సారాసార నిర్విచార - ధీరవినుత సత్రృభావ ॥దేశి॥

ధరణి హుమ్నాబాదనివాసా - మాణిక్య విభో - గరిమ మహన్మహిమ విలాసా - సరసశేషగురుకృపాన్వి - తరహి పీరుదాస వినుత - చరణ లాలాదాస రచిత - చరిత విదిత వాసుదేవ ॥దేశి॥

సంపూర్ణము

ఓమ్

పరమానంద సుధాలహరి

శ్రీ గురుస్తోత్రమ్

గురు ర్బ్రహ్మా గురు ర్విష్ణు – ర్గురు ర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షా త్పరం బ్రహ్మా – తస్మై శ్రీగురవే నమః.

అజ్ఞానతిమిరాంధస్య – జ్ఞానాంజనశలాకయా
చక్షు రున్మీలితం యేన – తస్మై శ్రీగురవే నమః.

మన్నాథ శ్రీజగన్నాథః – మద్గురు శ్రీ జగద్గురుః
మమాత్మా సర్వభూతాత్మా – తస్మై శ్రీగురవే నమః.

అఖండమండలాకారం – వ్యాప్తం యేన చరాచరం
తత్పదం దర్శితం యేన – తస్మై శ్రీగురవే నమః.

చైతన్యం శాశ్వతం శాంతం – వ్యోమాతీతం నిరంజనం
నాదబిందుకళాతీతం – తస్మై శ్రీగురవే నమః.

విశ్వనాథ ప్రార్థనము

శా॥ శ్రీమ ద్భూధరజాహృదబ్జమధుపా – శ్రీకంఠ దోషాచర
స్తోమోపద్రవ తోయదాళి పవనా – సోమార్ధమౌళీ లస
ద్వ్యోమాతీత పరాత్పరుండ వగు దీ – వు న్మన్మనఃశ్రేణి సు
స్థేమ న్నిల్చి యభీష్ట మీయఁగదె కా – శీవాస విశ్వేశ్వరా!

అన్నపూర్ణ ప్రార్థనము

చం॥ పరశివమూర్తికి న్సదన – పాయినియై తను వర్ధభాగమున్
సరసత నావహించి యని – శంబు జగంబుల కెల్లఁ దల్లియై
పరగెడి విశ్వసృష్ట్యవన – భంజన హేతుపరాదిశక్తి శాం
కరి నగజాత యిచ్చు నధి – కం బగుసంపద లిష్టసిద్ధులున్.

శ్రీమహావిష్ణు ప్రార్థనము

మ॥ నిరతంబు న్భయభక్తియుక్తముగ హృ - న్నీ రేజమధ్యంబునన్
చరణాబ్జంబులు నిల్పి సన్మనులు స్వే - చ్ఛం గొల్తు రెవ్వాని నా
సరసీజాక్షు నుపాశ్రయింతు మదభీ - ష్టార్థంబు చేకూర వా
క్సరసత్వంబును హృద్విశుద్ధి యొదవ - న్సన్మోద మింపొందఁగన్.

శ్రీ లక్ష్మీదేవి ప్రార్థనము

చం॥ జలరుహనాభు వక్షమున - సన్నుతిమీర వసించి కౌస్తుభో
జ్జ్వలమణితుల్యమై సరస - భాసిలి సంతతలోక మాతయై
చెలువుగ సర్వసంపదలు - చేకుర సత్కరుణాప్తిఁ బ్రోచునా
జలనిధికన్య మా కిడుత - చారుతరేష్టపదార్థసౌఖ్యముల్.

బ్రహ్మాదిదేవతా ప్రార్థనము

సీ॥ సరసిజాసనుఁడు భా - స్వత్కృపాలోకన
పరత నాయుష్యసం - పదల నొసఁగు
భారతీదేవి వి - స్ఫారవాక్ప్రౌఢి సు
శబ్దజృంభణము దే - జరిలఁ జేయు
తారకాసురుని వి - దారించు సత్కుమా
రుండు సౌఖ్యోన్నతా - రోగ్య మిచ్చు
దక్షాధ్వరంబు వి - ధ్వంసంబుఁ జేసిన
వీరభద్రుఁడు వంశ - వృద్ధిఁజేయు

తే॥ విఘ్నములకెల్ల నాథుఁడై - వెలయునట్టి
దంతివక్త్రుఁ డవిఘ్నభ - ద్రం బెసంగ
సేయుఁగాత తదంఘ్రిరా - జీవయుగము
నధికభక్తిని సేవింతు - ననుదినంబు.

హనుమత్ప్రార్థనము

కం॥ వనరాశి దాటి ధరణీ
తనయను బొడగాంచి ఘోర - దానవులను భం

డనమునఁ ద్రుంచి విరాజిలు
హనుమంతుని పాదయుగళ - మర్థి నుతింతున్.

సీ॥ వసుధ నాదికవుల - వ్యాసవాల్మీకాది
మునులను భక్తితో - మ్రొక్కి వేడి
దండి భారవి కాళి - దాసాది సంస్కృత
కవులను మనములోఁ - గాంచి తలఁచి
బమ్మెరపోతనన్ - భాస్కర తిక్కన
నన్నయభట్టుల - నతి యొనర్చి
సనక సనందన - శౌన కాగస్త్య ద
ధీ చ్యత్రి గర్గమై - త్రేయ మునుల
హరిహర బ్రహ్మల - నఖిల దేవబ్రహ్మ
యమిసత్తముల నాత్మ - యందు వేడి

తే॥ సకలవే దోపనిష దర్థ - సార మరసి
యాత్మతత్త్వోపదేశంబు - నానతిచ్చి
దేశికోత్తముఁ డన ధాత్రి - దేజరిల్లు
జమిలి శేషార్యవర్యుని - సన్నుతింతు.

అని యి ట్లిష్టదేవతాప్రార్థనం బొనర్చి, నూతన పురాతన సంస్కృతాంధ్ర కవులం గొనియాడి, హరిహరభక్తాగ్ర గణ్యులగు భక్తమహేశ్వరదాస భాగవత దేవషిన్ బ్రహ్మర్షి ముఖ్యులం బ్రస్తుతించి, అస్మద్గురువర్యుని ధ్యానించి, ముముక్షుజనుల కత్యఁతోపయుక్తంబౌనటుల భక్తిజ్ఞానాచల పూజావిధానంబు లను నాలుగు భాగంబులు తత్త్వార్థంబున గీత ప్రబంధంబుగాఁ “బరమానంద సుధాలహరి” యను నామంబున నాయొనర్చు కృతి క్రమం బెట్టిదనిన-

1. రాగము - నాట - ఆదితాళము.

నమోస్తు శ్రీశేషదేశికేంద్ర - నమోస్తు - సమస్తభూతౌఘ
ముఖ్యకారణ - త్రిమండలాద్యంతమధ్యపూరణ ॥నమోస్తు॥

త్రికూటతలచిత్ప్రకాశ ధామం - వికల్పహరనిర్వికారకామం
సుకాంతిహిరణ్మయకోశరూపం - సౌకర్యయుతపంచకోశదీపం ॥నమోస్తు॥

త్రిమండలాతీతముక్తసంగం - సమంచితైకపరమాత్మలింగం
శమక్షమాదిగుణమాన్యచరితం - అమోఘసంవిత్ప్రమోదభరితం ॥నమోస్తు॥

అనాద్యంతసజ్జనౌఘసురతం - వినోదకళబిందునాదనిరతం
మనోరథఫలార్చనానుకూలం - ఘనస్తవితచేతనాదిపాలం ॥నమోస్తు॥

నిరాకారనిర్మలావిచారం - చరాచరవిలక్షణాత్మధీరం
నిరామయవిపత్సరోరుహేభం - నిరంజనపరాత్పరం నిరాభం ॥నమోస్తు॥

దురంతరకిల్బిషరాజిదూరం - దరిద్రతమోపహరోగ్రశూరం
కురోగతాపోత్కరప్రహారం - నిరీహనిరహంకరోపకారం ॥నమోస్తు॥

అరాతిషట్కనికర ప్రణాశం - స్ఫురత్సత్యభామాపురేశం
శరణ్యలక్ష్మీస్వాంతవికాసం - నిరంతరదయాదృతపీరుదాసం ॥నమోస్తు॥

2. రాగము - శంకరాభరణము - ఆదితాళము.

గురుపాదుక మనిశం - మానస - శరణైక్య మసదృశం ॥గురు॥

వరసాధువశంకరవిధివిధుశం - కరనుతసుదశం కలుషాద్రి కులిశం
నిరుపమసంకటనికరవినాశం - నిరవయవిదిశం నిత్యనిరాశం ॥గురు॥

పరోపకరణం భవాబ్ధితరణం - నిరహంకరణం నిగమాచరణం
అరిషట్కహరణం అజరామరణం - నిరశితకరణం నిఖిలంభరణం ॥గురు॥

పరహితపాత్రం పతితపవిత్రం - నిరీహసూత్రం నిర్మలమాత్రం
గురుతరస్తోత్రం గుణగణజైత్రం - సురుచిరక్షేత్రం సుకరచరిత్రం ॥గురు॥

కరుణాపారం కర్మవిదారం - సరసాగారం శాంతాకారం
ఉరుతరధీరం యున్మనిజారం - నిరతవిస్ఫూరం నిర్మితస్ఫారం ॥గురు॥

చలననిరాసం సంవిదాకాశం - లలితనిష్క్లేశం లాంఛనకోశం
ఫలితబుధేశం భద్రగిరీశ - స్థలవసద్రామ శేషగురుప్రకాశం ॥గురు॥

ఓమ్

పరమానంద సుధాలహరి

భక్తిభావము

నమశ్శివాయ నక్షత్రమాల – పంచచామరము

శివ స్తుతామర ప్రసన్న – చిత్ప్రకాశ కాకృతే
భవార్ణవోద్ధృతిప్రసాద – భాగ్యవైభవోన్నతే
సువస్తువాహనప్రద త్రి – శూలహస్త శైలధా
మ వామదేవ శంకరోన్న – మశ్శివాయ ధూర్జటీ. 1

పవిత్రవిద్వదానుకంప – భావసంయుతోర్వపాం
గవీక్షవిశ్వతోముఖప్ర – కామితార్థదాయకా
శివాధవ త్రిలోకనాథ – సేవితాంఘ్రిపద్మ భీ
మ వామదేవ పాహి మాన్న – మశ్శివాయ ధూర్జటీ. 2

ధరాధరప్రదేశహర్మ్య – థామసంయమీద్ధృదం
తరంగరాజితప్రపూర్ణ – తత్వకేవలాత్మరా
ట్పరాత్పరా వికల్ప నిష్ప్ర – పంచ నిర్వికార కా
మ రాజరాత్మలింగ ఓన్న – మశ్శివాయ ధూర్జటీ. 3

నిరంతరప్రభాసమాన – నీరజాప్తకోటికాం
తిరమ్యదివ్యరూప శాంత – నిర్గుణావ్యయాఖిలాం
తరస్థ రాజితాత్మ సుప్ర – ధాన నిర్మలాకృతే
మరుద్భుగింద్రకుండలోన్న – మశ్శివాయ ధూర్జటీ. 4

క్షరాక్షరాద్వయాతిగ ప్ర – శాంత సర్వతోముఖా
చరాచరప్రపంచసాక్షి – చారుబాలచంద్రశే
ఖరస్థిరాభృదింద్రజాధి – కాంత సద్విలాస త
న్మరాళ వాహనార్చితోన్న – మశ్శివాయ ధూర్జటీ. 5

ఇలాజలానలానిలాంత – రిక్షభూతకోటిసూ
జ్జ్వలాఖిలాతిరిక్త నిర్వి – చార నిర్విశేష ని
ష్కలా ప్రలాలితాత్మ నిర్వి – కల్ప నిర్వివాద ని
ర్మలాచలాంతరాత్మ కోన్న – మశ్శివాయ ధూర్జటీ. 6

పినాకి నాగకుండలా కృ – పీటయోనిలోచనా
ధినాథ నాగచర్మ చేల – దివ్యసంయమీట్సుధీ
జనావనా వనీశతాంగ – శైలచాప చండికా
మనోవినోదలాలసోన్న – మశ్శివాయ ధూర్జటీ. 7

పురందరాదినిర్జరాళి – పూజితాంఘ్రివారిజాం
బరాంబర ప్రతాపశాలి – భావజారి నీలకం
ధరా విరూపనేత్ర సర్వ – దాకృపాంబుధీ సుధా
మరీచి మౌళి మండనోన్న – మశ్శివాయ ధూర్జటీ. 8

మృగాంకహస్త సుప్రశస్త – మృత్యుహంతృభీమ ప
న్నగేంద్రకుండలప్రకాశ – నందిరాజవాహనా
నగాత్మజావధూమణీమ – నఃపయోజభృంగ సా
మగానలోల శంకరోన్న – మశ్శివాయ ధూర్జటీ. 9

సుధాంశుమండలార్ధమౌళి – శోభితా గుణాళినీ
రధీ సుధీంద్రసద్ధృదంత – రంగభావ శంకరా
విధిస్వరాణ్ముఖాదితేయ – వేద్య ముక్తిదాయకా
మధుస్వనాంత నిర్మలోన్న – మశ్శివాయ ధూర్జటీ. 10

సనందనాదివందితాంఘ్రి – సారసద్వయా నిరం
జనాగమాంతవేద్య హృద్య – శాంత నిర్గుణాత్మ పా
వనా వనీధరేంద్రవాస – వామదేవపార్వతీ
మనోవినోద శంక రోన్న – మశ్శివాయ ధూర్జటీ. 11

దయాపయోనిధీ ప్రధాన – తత్వ నిర్మలాత్మ చి
న్మయాత్యతీంద్రియామనస్క – మాననీయసద్గుణా

వ్యయాపరేశ ధీర శర్వ - హృద్యబోధతత్వ త
న్మయాద్వయాపవర్గ ఓన్న - మశ్శివాయ ధూర్జటీ. 12

చరాచరప్రపంచసర్వ - సాక్షి నాకనిమ్న గా
స్ఫురచ్ఛిరోబృహజ్జటాప్ర - పుంజచండభండనాం
తరోగ్రనిర్మలప్రతాప - దారుణప్రకాండభృ
న్మరుద్భుగింద్రకుండ లోన్న - మశ్శివాయ ధూర్జటీ. 13

కురంగరాజశూలపాణి - గోప్యభస్మలేపనాం
బరాంబరా వృషధ్వజోరు - భద్రసద్భుగంచలో
ద్భురా విరూపనేత్ర పూర్ణ - భావ నిష్కళంక కా
మరస్థిరాత్మలింగ ఓన్న - మశ్శివాయ ధూర్జటీ. 14

పురామరారిసూదన ప్ర - ఫుల్లభానుసోమచ
క్షు రక్ష రాఖిలాంతరంగ - శుంభదవ్యయాత్మ శం
బరార్యరాతి దక్షయాగ - భంగ విశ్వతోముఖా
మరేశ్వరార్చితాంఘ్రి కోన్న - మశ్శివాయ ధూర్జటీ. 15

ఉమాసుమానినీమనోమ - హోల్లసత్కళా చల
ద్భ్రమప్రమోదలాలస ప్ర - భావకోమలాకృతే
సమస్తమండలాధినాథ - సార్వభౌమ విశ్వరా
ణ్మమ ప్రమోదవర్ధ నోన్న - మశ్శివాయ ధూర్జటీ. 16

నదీహృదంతరావినోద - నర్మ కేళికాబృహ
న్ముదాస్పదాఖిలప్రపంచ - మోహనాతిశోభనా
సదాచిదంబరాతిరిక్త - స్వప్రకాశపూర్ణ కా
మదాంచితాత్మలింగ ఓన్న - మశ్శివాయ ధూర్జటీ. 17

జటాచ్ఛటాప్రపూరసూల్ల - సద్వియద్ధునీధవా
కటీతటస్థ వజ్రభాని - కాశ భోగిమేఖలా
తటిత్పటీరచంద్రికాప్ర - ధాన శుభ్ర పాహి మా
మటత్కటాక్షదృగ్విభా న - మశ్శివాయ ధూర్జటీ. 18

లలాటలాంఛ నాగ్ని హోత్ర – లాఘువ ప్రచండదో
ర్బలాఖిలారివాహినీపు – రాసుర ప్రహారణా
చలాచలాతిరిక్త సుప్ర – శాంత శుద్ధసత్వ ని
ర్మలోజ్జ్వలోన్మనీశ్వ రోన్న – మశ్శివాయ ధూర్జటీ. 19

ప్రసాదసర్వదావిభూతి – భవ్యసంగరోద్భట
ప్రసన్న సంయమీంద్ర సాధు – భక్తలోకపాలనా
లసన్మహీధరాగ్రవాస – లక్షణాగ్నిఫాల భీ
మ సారసాసనస్తు తోన్న – మశ్శివాయ ధూర్జటీ. 20

ప్రభూతభూతరాడ్గణాధి – వస్తుతాబ్జయుగ్మస
న్నిభాంఘ్రిభాసురప్రధాన – నిర్మలప్రభాకరా
సుభద్రభాగ్యదాయక ప్ర – సూనపత్రపూజ్య కా
మభంగ భీమశంక రోన్న – మశ్శివాయ ధూర్జటీ. 21

అపారపాతకాంబుభృన్మ – హానిలాసముల్లసత్
కపర్దపార్వతీమనోవి – కాస నిర్మలాకృతే
ప్రఫుల్లచారునీరజాత – రాజితాక్ష శర్వ జ
న్మపుంజపూతరూప కోన్న – మశ్శివాయ ధూర్జటీ. 22

సహస్రహంసచంద్రదీప్త – సత్పదా సుధీమనో
విహారహంస తత్వరూప – వేదసార కిల్బిష
ప్రహార హంసవాహనాద్యు – పాసనీయరూప స
న్మహాస్ఫులింగలోచ నోన్న – మశ్శివాయ ధూర్జటీ. 23

సమస్తమంత్రవేదశాస్త్ర – సారభూత భూతరా
డ్రమత్రిమండలాగ్ర చిత్ప – రా స్వయంప్రకాశ కా
శమక్షమాదిమంగళ ప్ర – శస్త సద్గుణోన్నతే
మమ ప్రమోదవర్ధ నోన్న – మశ్శివాయ ధూర్జటీ. 24

దురంతఘోరకిల్బిషౌఘ – తోయదప్రచండవా
త రాజరాజితాభ్రకేశ – తాపదుఃఖదూర శం

బరాంతకాంతకాతిశుభ్ర - భస్మలిప్తవిగ్రహా
మరాపరూప కేవ లోన్న - మశ్శివాయ ధూర్జటీ. 25

నిరామయా నిరంజనా వ - నీరధప్రశాంత సు
స్థిరాకలంక నిశ్చలావి - చింత్య నిర్వికల్ప ని
ర్జరావికారనిర్వ్యపేక్ష - సత్యశుద్ధనిష్ప్రకా
మ రంగదంతరాత్మ కోన్న - మశ్శివాయ ధూర్జటీ. 26

నమోస్తు సర్వదా సుధీమ - నఃపయోరుహోజ్జ్వలా
నమోస్తు దీనలోకరక్ష - ణప్రశస్తతత్పరా
నమోస్తు దుర్విపన్నివార - ణా మహేశ శంకరా
మమాంతరంగమంది రోన్న - మశ్శివాయ ధూర్జటీ. 27

సదా పర న్నరాళిసర్వ - సంపదీప్సితార్థసు
ప్రదా సమస్తదోషదుర్వి - పత్ప్రహారణా శుభా
స్పదా పులారి పీరుదాస - పాలనామలాత్మ వా
మదేవవిశ్వకార ణోన్న - మశ్శివాయ ధూర్జటీ. 28

1. రాగము - శంకరాభరణము - చాపుతాళము

రామభజన సేయరాదటే-ఓమనస పరం-ధాముని సేవింపరాదటే ॥రామ॥

ఆముకొన్న ఘోరకిల్బిషౌఘములను పరిహరించి - ప్రేమమీర బ్రోచుతారక నామ మలరు సీతామనోభి ॥రామ॥

సంకటములు దీరిపోవును - సదాసుధీవ - శంకరత్వమనువుమీరును - పొంకముగను దివ్యమంగళాంకవిభవ మమర నిరా - తంక చిదానందసౌఖ్యదాయక మని యెంచి సీతా ॥రామ॥

నీలనీరదాభగాత్రుఁడు కస్తూరితిలక - ఫాలసరోజాత నేత్రుఁడు - మేలిమిపసిండివలువ వ్రేల సత్కిరీటరుచిర - జాలమావరింప సద్దయాలవాలుఁడై వెలుంగు ॥రామ॥

నిరతభక్త పారిజాతము – పావనము నిరం – తరము త్రైలోక్యపూతము – సరసిజగర్భామరేంద్ర సకలనిర్జరౌఘనుతకర పరాత్పరస్వరూప పరవిలోకరూప మొసఁగు ॥రామ॥

పంచపంచవృషీకంబుల – నిరసించి వియ – త్పంచకాంచ దైకసూజ్జ్వల – పంచశక్తి పంచముక్తి పంచకర్తాతీతమై విక – సించి నిర్వికారనిర్మలాంచితమై వెలయునాత్మా ॥రామ॥

వాసనాత్రయం బడంగును – సంపూర్ణచిద్వి – లాసమోద మందగల్గును– భాసమానభద్రశైలవాస రామచంద్ర శ్రీనివాస మహద్భక్తహృద్వికాస నిరామయ సదాత్మా ॥రామ॥

2. రాగము – పూరికల్యాణి – రూపకతాళము

రామరామరామరామ రామకృష్ణతారకం
రామరామ సర్వదోషదుర్విపన్నివారకం ॥రామ॥

సంతతంబు భక్తిమీర స్వామి నిన్ను గొల్వగా
చింత లన్ని దీర మిగుల సేమ మెసగు చెల్వుగ ॥రామ॥

కామమోహములను గెంటి నీమహత్వ మెన్నగా
నాముకొన్న పుట్టుగిట్టు బాములన్ని సున్నగా ॥రామ॥

తామసులము దుష్టమతుల మే మెఱుంగజాలము
నీమవర్జితులము శుద్ధపామరులము గావుము ॥రామ॥

ఎన్నియెన్నిజన్మములను నెత్తి యిడుముపాటులు
పన్నుగా ఘటింపవలయుచున్న వెన్నికోటులు ॥రామ॥

అన్నిటికిని నీపదాంబుజాశ్రయంబె పారము
నిన్ను సన్నుతింపఁ గలిగె నితర మేమి గోరము ॥రామ॥

ఇటకు మున్ను పుట్టి యనుభవించినదియె చాలుగ
దిటమగునీనామభజన కుటిలతలను దోలుగ ॥రామ॥

ద్రోహశీలచిత్తు లనుచు ద్రోహ మెన్నఁబోకుర
మోహజలధినావయైన శ్రీహరే పరాకుర ॥రామ॥

బాములనే యటవికి నీనామమే కార్చిచ్చుర
రామనామ మాశ్రితులకు కామితార్థన్ మిచ్చుర ॥రామ॥

గండదోషములను బాపి నిండుదయను బ్రోవర
యండదండ మాకు నీవై యుండుజానకీశ్వర ॥రామ॥

ఎల్లలోకములను మిగిలి కొల్లలయ్యె నీదయ
చల్లనైనచూపు లెసగఁ జల్లు కల్ల గాదయ ॥రామ॥

ప్రాపు దాపు నీవెగాక పరగ నెవ్వ రున్న వారు
నాపు కాపు నీవెతప్ప నన్యు లెవ్వారు లేరు ॥రామ॥

సతముగా దిహసుఖంబు బ్రతుకు లతుకు లాయెర
గత మనాగతము శాశ్వతము కరుణసేయర ॥రామ॥

పోయె కాలము వృథామాయ ననుసరించియున్
డాయు నిన్ను గొలిచిన సుశ్రేయసంబు మించియున్ ॥రామ॥

మూఁటిఁ గోసి మూఁటి రోసి మూఁటిమూఁటి దాటగ
మూఁటినడుమ బాట సూటినాటి చూడ నేటుగ ॥రామ॥

నిండుపున్నమచందురుని పండువెన్న లందున
దండివియన్మండలమై యుండి యంట వెందున ॥రామ॥

భాసురముగ భద్రశైలవాసుఁ డైనవాఁడవు
వాసుదేవ గురో పీరుదాసు నేలినాఁడవు ॥రామ॥

3. రాగము – బేగడ – త్రిపుటతాళము

కీర్తి యేదిర శరణార్తులమనుచు రామమూర్తి నీవని యెంతురు సేవింపుదు రార్తితో నాశ్రయింతురు ॥కీర్తి॥

వార్త కెక్కినసత్యవర్తనుఁడవై కరుణ – స్ఫూర్తి పాలించి విశ్వమూర్తివై యున్నందుకు ॥కీర్తి॥

మున్నగస్త్యునిశాప – మున నింద్రద్యుమ్నుఁ డ – త్యున్నతకరీంద్రుండునై – మత్తుండునై – యెన్న నసాధ్యుండునై – తన్ను గొల్చుమదేభము – ల్దశలక్షకోటులు వెలయ॥ పన్నుగ నీరు ద్రావుచున్నెడ న్మకరి బట్ట – నెన్ని వగల బెనంగుచును గడు– సన్నమై బలహీనుఁడై – యాపన్నతను హరి పాహి యన మక – రి న్నడంచి గజేంద్రు నేలిన ॥కీర్తి॥

శరణాగతత్రాణ – శపథముఁబూనిన – దొరవని శ్రుతిస్మృతులు – చేయు సన్నుతులు బరగు ననేకరీతులు – నరయఁ దథ్యముగాదె దురితచేతస్కుఁడయ్యు – సొరిది దుర్యోధనుఁడు జూదమున నోడించి – పరమసాధ్వియు ద్రౌపది యంబరముల న్విడిపింపఁగృష్ణా – హరి కటాక్షింపుమన నతులాంబరము లిడి మానంబు బ్రోచిన ॥కీర్తి॥

ధీరత పాండవ – వీరులచేఁ దెగ – టారి కౌరవసైన్యముల్ – బటుదైన్యముల్ – మారినసౌజన్యముల్ వారక ధర్మకుమారముఖులు నీద – యారసమునఁ దేలుతోరము సహింపక॥ క్రూరతను ద్రౌణియు నకులముగఁ గోరి నారాయణ శరాహతి – జేరి నిర్భేదింప నుత్తరభార ముడిపి యబలను బ్రోచిన ॥కీర్తి॥

మునులు సుపర్వులు – మును దశాననుబారి – కిని సహింపగరాకను – స్థితి లేకను – మనఁగ నెచ్చట గాకను – జని సరోభవగర్భాద్యనిమిషుల్ శౌరి పాహి – యని మొరబెట్టగ విని రామచంద్రుఁడవై॥ జనన మొంది నిశాటకుల భేదనముకై కపిసేన గొల్వగ – మొనసినంత విభీషణుఁడు శరణనుచు వేడగ నభయమిచ్చిన ॥కీర్తి॥

వనజారణ్యముఁ బెకలిం – చిన గజేంద్రంబుచా – ద్పున దశగ్రీవాదులన్– సురభేదులన్ – దునిమి కుంభకర్ణాదులన్ – దనర వాస్తోష్పత్యాదినిలింపుల్ స్వ విభుత్వ – మున రంజిల్లగఁ జేసి మునులెల్ల నానందింప॥ దినకరశశాంక తారకమై– యొనరలంకారాజ్యము విభీషణునకు న్మటి ధారవోసితి – వనుచు రామాయణము జెప్పిన ॥కీర్తి॥

దీనులఁ బోషింపఁ – బూనియుందు రెవ్వారు – నానా భువనములందున– మూర్తులందున – ధీనుత నీవైనందున నౌనేలుటందు కీవేకాని యన్యులు లేరు –

నానేర మెన్నక నీవానిగ దయజూచి॥ మేనఁ బొడమి నడుమను పరిహారమై యరుంగంజేసి నిత్యసు - ఖానుభూతి యొసంగుపరమనిధాన సీతాజాని నీదగు ॥కీర్తి॥

వాసనారహితుఁడై - భాసిల్లునీయం దా - భాసమై భువనావళుల్ - చరాచరాళుల్ నీసద్రూపలీలావళుల్ - వాసవా చిన్‌త చిద్విలాస నిర్మల నిరా - భాస కేవలాత్మ సుధీసాక్షి పరమేశ॥ వాసుదేవ జగత్ప్రభో కరుణాసరిద్విభు భద్రశైలని- వాస రాఘవ శేషగురురాడ్భాస పీర్దాసావృతుండను ॥కీర్తి॥

4. రాగము - కమాచ్ - చాప్‌తాళము

కరుణ సేయవే రమాకామినీమనోహర
సరసిజాతపత్రనేత్ర సాధుమనస్తత్పర ॥కరుణ॥

పామరుఁ డతితామసాన్వితసోమరుఁడని చూడకు
రామనామ మేమియు మది నేమర విడనాడకు ॥కరుణ॥

మలినయుతుఁడ చలనగతుఁడ వలన నేర మెంచకు
దలఁప నలఘుకలుషజలధి నలగి నన్ను ముంచకు ॥కరుణ॥

మనమున ననుదినము నీదుఘనము నెంచి వేడితి
యణగిపెనగి కణగినట్టి గుణముల దిగనాడితి ॥కరుణ॥

ఐహికాముష్మికసుఖసాహములను బాసితి
దేహిదేహమోహవూహాపోహణముల రోసితి ॥కరుణ॥

రేపుమాపు శ్రీపతి నీప్రాపు దాపని నమ్మితి
నేపు చూప నోపుకోపతాపములను జిమ్మితి ॥కరుణ॥

భక్తియుక్తియుక్తముగ విరక్తిముక్తుల గూడితి
భుక్తిరక్తిసక్తసిక్తభోక్తల దిగనాడితి ॥కరుణ॥

కంటి వింటి నీపదములు జంట బాయకుంటిని
కంటు గెంటి యంటి నీకు బంట బంటు నంటిని ॥కరుణ॥

పాంచభౌతికాఖిలప్రపంచమైన యెరుకను
గాంచి యెంచి మించి ని న్భజించెద నేమరకను ॥కరుణ॥

మూఁటిమూఁటి దాటి సూటి మేటి స్వప్రకాశుఁడ
ధాటి సాటిలూటి భానుకోటియౌ పరేశుఁడ ॥కరుణ॥

మూఁటి మీటి నాటినక్రియతోటి నిన్ను గొల్వగ
నోటుపాటు చేటులేనిదీటు నేటు చెల్వుగ ॥కరుణ॥

మ్రొక్కితి హరి దక్కితివనియెక్కితి కుధరంబును
నిక్కితి వృథ గ్రక్కితి సుధ మెక్కితి మధురంబును ॥కరుణ॥

పండితహృన్మండితోరుఖండితభవసంచిత
మండలోర్ధ్వన్కుండలీ యఖండితతల్పాంచిత ॥కరుణ॥

వాసవనుత దాసావిత భాసుర భద్రాచల
వాస వాసుదేవ పీరుదాసపాలితాంచల ॥కరుణ॥

5. రాగము – ముఖారి – అటతాళము

ఎంతనిర్దయమానసుఁడవు – రామ నే–నెంతవేడిన – కండ్లబడవు ॥ఎం॥

పంతమేటికి రమా – కాంత నీమనసు ర – వ్వంతైన గరుగదు – యెంత కాఠిన్యమో ॥ఎంత॥

నీదాసులగువారియందు – నీలా – నిరాదరించుట కేమనందు – సాదరఁ బుగ నీప్ర – సాద మిడలే వంత – బీదవానీదుమ – ర్యాద యింతేగాద ॥ఎంత॥

అన్నదమ్ములవైరముననను – భానుజుఁడు – విన్నవించిన వాక్యములను– తిన్నగా ధర్మంబు – దీర్చకయె దోషమని – యెన్నకను వాలి నొక – యేటునను మాటితివి ॥ఎంత॥

ఘననీతిశాలియైనట్టి – జానకిని – జనలోకవాడుకనుబట్టి – వినయ మించుక లేక–వీరపత్నీమనసు – కనలేక ఘోరకా–ననములకు బంచితివి ॥ఎంత॥

ఘనుఁడు వాల్మీకిఋషి వెంట - వచ్చి మృదు - గానమును సేయగా వింట - నణుమాత్రమైన నా - హ్లాదమొందకను నీ - తనయు లగుకుశలవులి - తరులుగా నెంచితివి ॥ఎంత॥

బలధార్తరాష్ట్రపాండవులు - నుభయులకు - గలపోరు దీర్పగాజాలు - తొలిమధ్యవర్తివని - పిలిచినను ధార్తరా - ష్ట్రులను జంపించితివి - వలపక్షమును జేసి ॥ఎంత॥

అలమహాదానగుణశాలి - యైనట్టి - బలిని వంచింప దయమాలి - బలుక పటవటునివలె - నిలచి మూఁడవయడుగు - తలనుంచి వడి రసా - తలమునకు ద్రొక్కితివి ॥ఎంత॥

క్రయము లక్షలకొలదిగాను - విక్రయిం -చియు నిజోత్సవసేవగాను - నియతి దప్పక సేయు - నిలరామదాసు నిటు - దయలేక కొన్నాళ్ళు - ఖయిదులో నుంచితివి ॥ఎంత॥

దాసుఁడై యితరంబు మాని - సంతతో - ల్లాసమున నీసేవ బూని - జేసి సద్భక్తిభా - సిలుతూము నరసింహ-దాసునిం బట్టి గో-దావరిం ద్రోసితిని ॥ఎంత॥

ఎపుడు నీసేవకుల నెల్ల - నీరీతి - కృపదప్పి చూడ నేనొల్ల - నపరాధ మెన్నవని - యాశ్రితత్రాణైక - నిపుణుఁడీవని వింటి-కృప జూడకున్నావు ॥ఎంత॥

వాసిగ గోదావరిని - భద్రాద్రి - వాసుఁడై నెలకొంటివని -యాసించుకొని పీరు - దాసుఁడను నీకు నే - దోసిలొగ్గిన కరుణ - జేసి రాకున్నావు ॥ఎంత॥

6. రాగము - పున్నాగవరాళి - త్రిపుటతాళము

నాటి కిప్పుడె శ్రీమన్నారాయణ యనుచు ॥నాటి॥

నోటినిండా తనివి దీరగ - మాటికిని స్మరియింతు నే నల ॥నాటి॥

అంతకునికింకరులు క్రోధా - వంతులై గజిన్ంచి శరీ
రాంతమున పీడించుబాధా - త్యంతమున గల్గునొ గల్గదొ ॥నాటి॥

వాతపిత్తశ్లేష్మములు సం – ఘాతమై యేకీభవించి ప్ర
ఘాతదుర్వికారజరవి – ఘాతమున దోచునొ దోచదొ ॥నాటి॥

కుత్తుకందు కఫంబు నిండి వి – యత్తలామృతవషన్ ముడిగియు
తత్తరంబున భీతి వణకు – నత్తరిని గల్గునో గల్గదొ ॥నాటి॥

దినకరాబ్జరిపులు గతులు ద – ప్పి నడువగ నలబ్రహ్మరంధ్ర
మ్మునహుతాశనుఁడుడుగునావే – ళ నుగలుంగునొగలుగనేరదొ ॥నాటి॥

వరలువాఙ్ముఖరేంద్రియంబులు – ధరను తద్విషయంబులేనా
శరమునందు విలీనమగు నవ – సరమునను దోచునొ దోచదొ ॥నాటి॥

జ్ఞానకరణము లగ్నియందు స – మానప్రాణోదానపాన
వ్యానములు పవనమున లీనం – బైనతఱి గల్గునొ గల్గదొ ॥నాటి॥

ఘనత నంతఃకరణములు నా – కంబు నొంద సగంధధారుణి
వనమునందు విలీనమగునెడ – నిను దలంపన్గలనొ లేనొ ॥నాటి॥

సరసజలము న్శిఖిని రూపో – త్కరకృశానుఁడు మారుతంబున
స్పశన్పవనము మింట నుడిగిన – తఱిదలంపన్గలనొ లేనొ ॥నాటి॥

సరవి నాకము తన్మ హాహం – కరమునందు తదహము మహదం
తరమునను తన్మహత్తు పరా – త్పరమునం దైక్యంబగుదునని ॥నాటి॥

భాసురంబగుభద్రశైలని – వాసరాఘవశేషగురుకరుణాసమన్విత
పీరుదాసా – భ్యాసమగు సన్మంత్రరాజము ॥నాటి॥

భక్తిభావము సంపూర్ణము

ఓమ్

పరమానంద సుధాలహరి

జ్ఞానభావము

1. రాగము - శంకరాభరణము - ఆదితాళము

పరంధామ శ్రీధరుండవని మునివరు లెట్లు వినుతించిరొ
నిరాతంకసుస్థిరానందతత్పరత్వసుఖ మెటు గాంచిరొ ॥పరంధామ॥

అరూపకుఁడనై విరాజిల్లు నీస్వరూప మెటు వర్ణించిరొ
స్ఫురన్నిజహృదంతర స్థితుఁడవైభరింప నెటు లక్షించిరొ ॥పరంధామ॥

అమాయకుడవై సమస్తబ్రహ్మాండము లుక్షి నెటులుంచితొ
రమేశ నీ వాదిమధ్యాంతశూన్యమై యెటుల వ్యాపించితొ ॥పరంధామ॥

నిరంజనుడవై చరాచరాకృతి శరీరముల నెటు దాల్చితొ
క్షరాక్షరవిలక్షణావ్యయ పరాత్పరాత్మవై యెటు నిల్చితొ ॥పరంధామ॥

గణింపరానియగుణుండ నీచే గుణత్రయం బెటు లాయెనొ
గుణాతీత కారణత్రిమూర్తిన్కరణన్విశ్వ మేచాయనొ ॥పరంధామ॥

నిరామయత నావరింప నీచే ధరావ్యోమముఖరంబులున్
భరింపఁగ స్థావరాదిజంతునికరంబు లతిసుకరంబులున్ ॥పరంధామ॥

అకాముండవై వికాసింప నీవికారంబు లెటు గల్గెనో
సకాయాదివిశ్వకల్పనవిలాసకుండనఁగ నెటు చెల్లెనొ ॥పరంధామ॥

త్రిలోకములు నీవిలోకనముచే వెలుంగ నెటు పాలింతువొ
తలం పుడిగి నిశ్చలద్యోగనిద్రలో నేమి గావింతువొ ॥పరంధామ॥

భవస్థితిలయాదివర్తనములందు వర్తింప నెటులైతివొ
దివాకరశశాంకవహ్ని తారాద్యవార్యరుచు లెటు జేతువొ ॥పరంధామ॥

అనారతము సజ్జను ల్విశ్వపావనుండంచు భావింతురు
కనత్కళాబిందునాదముల కెటు సనాతనునిగా తాంతురు ॥పరంధామ॥

సమాయాప్రపంచమూలప్రకృతి కాదిమూలమై యొకరీతిగా
సమస్తంబు లీనమైనతటి సత్యమై యుందు విఖ్యాతిగా ॥పరంధామ॥

చలాచలవివృత్తులం బడక కేవలాత్మగా ప్రకటింతువు
సులక్ష్యార్థనిస్తులాచింత్యనిర్మలాత్మగా శోభింతువు ॥పరంధామ॥

ధరాభద్రభూధరేశ కోదండరామ విధిశివసేవిత
స్ఫురచ్ఛేషసద్గురోనుకంపాకరార్ధి పీర్ధాసావిత ॥పరంధామ॥

2. రాగము – కాఫీ – ఆదితాళము

ఎంతోబ్రహ్మానంద మాయెనె – మన–చింతలన్నియు దీరిపోయెనె ॥ఎంతో॥

సంతసమున హృద – యాంతరంగము నాత్మా – చింతన చేత నిహ – చింత లేనట్టివారికి ॥ఎంతో॥

కీకారణ్యము బయలాయెనె – యొంటి – మెకము గీటణగి పోయెనె – యేకాంతమున కొండకూకలు సమసి నిర్లోక నిరింద్రియ – నిరాకాశు లైనవారికి ॥ఎంతో॥

ఏడుకోటలు కోలుపోయెనె – యీ – రేడులోకము లేకమాయెనె – యాడుచు బంగారుమేడలోపలఁ జొచ్చి – ఈడైనముక్తికాంతను కూడియున్నట్టివారికి ॥ఎంతో॥

దండిచీకటి వెల్తురాయెనె – చిన్మా – ర్తాండు డఖండ తేజుండాయెనె – నిండు మున్నీటిమీద పుండరీకములోన – నుండే మరంద మానుపండితు లైనవారికి ॥ఎంతో॥

సాకారగుణజయ మాయెనె – తన్ని – రాకారపరవశ మాయెనె – ఆకాయ విషయాదిలోకాతిరిక్తపర – మేకచక్రముగాను జోకతో నేలువారికి ॥ఎంతో॥

మర్మము లన్ని వీడిపోయెనె – సర్వ – ధర్మపరిత్యాగ మాయెనె – దుర్మోహ పాశపరినిర్మితమనః పూర్వ – కర్మవర్జిత నిత్యనిర్మలు లైనవారికి ॥ఎంతో॥

భూమియాకాశ మేకమాయెనె – డెంద – మామీద నిర్వికల్ప మాయెనె –

నామరూపవికారస్తోమవిలీనమై ని – రామయ మొందియు నిక నేమియు గానివారికి ॥ఎంతో॥

భాసురభద్రాద్రివాసుఁడై యొప్పు – శ్రీసీతారాములకు దాసుఁడై – శ్రీశేష గురుసత్కృపాసమన్విత పీరు – దాసాభ్యాస పరాత్మోల్లాస మొందినవారికి ॥ఎంతో॥

3. రాగము – కేదారగౌళ – జంపెతాళము

సర్వంబు బ్రహ్మమని సరణిఁ దెలిసినయోగి – నిర్వాణ పదవిభవ నిరతుఁడై చెలఁగున్ ॥సర్వంబు॥

సదమలవీచి బుద్బుద ఫేన నివహంబు – పదఁపడి వీక్షింప నుదక మగు రీతిన్ – విదితచైతన్యాది విషయప్రపంచంబు – మది నరయ దృగ్బ్రహ్మ మైన విఖ్యాతిన్ ॥సర్వంబు॥

అమలనిర్వీచి బ్రహ్మానందవారాశి – సమరుదంబుతరంగ సమితి యగు నటులన్ – అమలపరాత్మప్రత్యగ్భావమున నిండి సమరున్మనఃప్రపంచముగాఁగ నిటులన్ ॥సర్వంబు॥

మూఁడు కాలంబులును – మూఁడు లోకంబులును – మూఁడు గుణంబులును – మూఁడు మూర్తులును – మూఁడు కాయంబులును – మూఁడు జీవంబులును – మూఁడవస్థల తిరమ్ముగ నుప్పతిలను ॥సర్వంబు॥

తగులసత్త్రాణచైతన్యేంద్రియాద్యఖిల – జగము త్రొడవుల పసిడిగ జూచుగతిని – మిగుల సంవిన్మాత్ర మగుగా మనఃప్రాణ – విగతేంద్రియంబై జెలఁగ స్వతస్థితిని ॥సర్వంబు॥

ఘనఘటావరణమైనను ఘటమహన్నభము – లన నొప్పి నటు బ్రహ్మమును నజాండమును – మును లేనిజగము లేదనెడుభావము కనుం – గొన నిరావరణ మైనను తద్విధమునన్ ॥సర్వంబు॥

శ్రీమించుభద్రాద్రిశిఖరీశ సీతాభి – రామతత్వము పరంధామతత్వమును– ప్రేమ శేషగురుండు పీరుదాసున కాత్మా – రామతత్వ మొసంగె స్వామిచందమున్ ॥సర్వంబు॥

4. రాగము – ముఖారి – అటతాళము

రామనామము – జీవనము – రామనామము ॥రామనామము॥

సామీరీ విభీషణాది – ధీమత్కామాధన్ ప్రసాది
భూమానందామితాంభోధి – సామోపనిషదంతర్వేది ॥రామనామము॥

ఘోరభవార్ణవోత్తారం – దారుణవిపద్విదూరం
సూరిజనోపాసనాధారం – దారిద్ర్యాంబుభృత్సమీరం ॥రామనామము॥

సురయమీంద్రహృత్పవిత్రం – దురితౌఘలతాలవిత్రం
శరణాగతత్రాణసూత్రం – అరివగన్వనవీతిహోత్రం ॥రామనామము॥

పంచవింశతితత్వాతీతం – పంచపంచనినదవిఖ్యాతం
సంచితప్రారబ్ధవిఘాతం – సంచలన్మానసపూతం ॥రామనామము॥

ఆఱుకంజములను మీఱి – కోరి సూక్ష్మద్వారము దూరి
చేరి చిత్సౌఖ్యాధికారి – యై రంజిల్ల నిది మంచిదారి ॥రామనామము॥

చిన్మాత్రతత్వానుకూలం – ఉన్మనీపదాలవాలం
తన్మయప్రమోదావేలం – తారకమంత్రాదిపాలం ॥రామనామము॥

ఆగమాంతతత్వసారం – రాగద్వేషమలినవిదూరం
యోగలక్ష్యాంతరవిస్ఫారం – భోగయోగ్యప్రదాతారం ॥రామనామము॥

ప్రత్యక్షావగమ మస్తోకం – సత్యానృతేంద్రియవిపాకం
నిత్యానిత్యాత్మవివేకం – ప్రత్యగాత్మపరమాత్మైక్యం ॥రామనామము॥

నిరుపమాననిర్వికారం – నిరవయవనిరహంకారం
నిరఘాంతర్బహిష్పూరం – నిరీహాత్మ నిర్విచారం ॥రామనామము॥

దుర్విహారాఘాత్మాగమ్యం – సర్వదా సుధీంద్రగమ్యం
నిర్వాణఫలైకరమ్యం – నిర్వికల్పప్రాప్తసుకామ్యం ॥రామనామము॥

సంగరహితాత్మలింగం – లింగలీనసంవిత్సంగం
రంగదనుకంపాపాంగం – ఇంగితాంతరంగ ప్రసంగం ॥రామనామము॥

భాసురభద్రాద్రివాసం – శ్రీశేషగురోవిలాసం
వాసుదేవతత్వాభాసం – శ్రీసహితాయతపీరుదాసం ॥రామనామము॥

5. రాగము - ఆనందభైరవి - అటతాళము

పాహి శ్రీకోదండరామ - మాం త్రాహి సదానంద దేహి శ్రీరామ ॥పాహి॥

దేహిదేహాంతప్రకాశ - సోహం - సోహంభావాత్మనిరాహం నిరాశ - మోహార్ణవోత్తీర్ణావేశ - శ్రీవై - దేహివధూమనోమోహనావేశ ॥పాహి॥

చారుషట్పయోజాతీత - సహ - స్రారకర్ణికా విస్ఫార విఖ్యాత - మేరుశిఖర వసత్పూత - నిర్వికారసదామృతకారణ నేత ॥పాహి॥

నాదబిందుకళాతిరక్త - వాద - భేదవర్జితపరమాహ్లాద వివిక్త - వేదాంత సారప్రయుక్త - యింద్రి - యాదివికార విషాదవిముక్త ॥పాహి॥

మండితమహదంతర్భావ - యూర్ధ్వన్ - కుండలీంద్ర తల్పాఖండప్రభావ-కాండాధీశ వాసుదేవ - సోమ - చండకరాగ్ని త్రిమండలాతీత ॥పాహి॥

సర్వభూతాంతరారామ - దివ - శర్వరీయేకాత్మనిర్వాణధామ - నిర్వికల్ప నిర్విరామ - ఏత - త్సర్వతోముఖపరసర్వాత్మా రామ ॥పాహి॥

నిర్విశేష నిర్విచిత్ర - నిత్య - నిర్వాసనజగత్సర్వపవిత్ర - దుర్విపల్లతాలవిత్ర-సర్వ - గీర్వాణజటిలహృత్పవైన్కసూత్ర ॥పాహి॥

సారాసారవిచార - హేతు - సారభూత సర్వసారార్ధ పూరా - పార సర్వదాధార - నిరా - ధార నిష్క్రియ నిరాకార నిష్కార ॥పాహి॥

పంచభూతములను మించి - నభో - పంచక మావలనెంచి శోధించి - పంచకర్తల నిగ్రహించి - ప్రభా - సించు పరాత్మవౌ ప్రణుతవిరించి ॥పాహి॥

నాల్గింటిలో మర్మ మరసి పదు - నాల్గింటి నేపార్చి నాణెము న్నెఱసి - నాల్గువీధులనడుమ మెఱసి - యిరు - నాల్గింటికడ వెల్గు దజ్ఞాననిరసి ॥పాహి॥

మూఁడుగుణంబుల రోసి - యిరు - మూఁడుగుణంబుల మొదలంట గోసి-మూఁడుయేరుల కడ ద్రోసి - చూడ మేడలో వెల్గుదౌ మృదురుచిరాశి ॥పాహి॥

రూపనామంబులు లేక - ప్రాపు - దాపు నీవైయుండి దీపింతువేక - ఆపు కాపు నీవె జోక - చిత్కళాప సుధీంద్ర మనఃపరిపాక ॥పాహి॥

ఎందు జూచిన నందె నీవు – పొంది – పొందక పరగి సంపూర్ణమైనావు– మందమతుల కందరావు – యేమి సందు లేకయె పొలుపొందియున్నావు ॥పాహి॥

లోకములెల్ల నీలోన – యెడ – లేక రాకపోకలై కల్లగాను – సాకు దెప్పుడు వీఁకగాను – సర్వ – లోకములను నేమిగాకనె పూను ॥పాహి॥

అతిరహస్యము బట్టబయలు – అంచు – క్షితిలో నెరుగ లేరు మతిలోని మేలు – అతులితగతి గనఁజాలు – దాము – కృతకృత్యు లౌదు రాశ్రితులకు వీలు ॥పాహి॥

భాసురభద్రాద్రివాస – శ్రీని – వాస శేషగురోకృపాసు వికాస – వాసుదేవ సద్విలాస – పీరు – దాసపోషక పరమేశ విభాస ॥పాహి॥

6. రాగము – శుద్ధకాంభోజి – ఆదితాళము

నిన్ను నామది సన్నుతించెదను – శ్రీరామచంద్ర – నిన్ను నామది సన్నుతిం చెదను॥ ఎన్న నఖిలాపన్న రక్షాసన్నసుప్రసన్న శుభకర – కన్న విన్న – వన్నె లన్ని సున్న మిన్ను చెన్ను మున్ను ॥నిన్ను॥

ఇందిరాత్మానందకందళిత–మధుకైటభాదిపు–రందర ద్విషబృందసందళిత– నిందితస్ఫురదిందు మండల సుందరానన యిందుధరనుత – కందుకుందు డిందు జెంద కందు నిందు పొందు విందు ॥నిన్ను॥

పంతమేల దయాంతరంగ హరి – రక్షింపవే స – ర్వాంతరాత్మానంతతేజ భరి – శాంత సుజన స్వాంతసీమ నిశాంత పరమనితాంతముగ సే – వింతు నెంత కంత చింతాత్యంత ధ్వాంతహంతకాంత ॥నిన్ను॥

పంచవింశతిసంచయములైన – చతురంగపంక్తిని – మించి పరిశోభించెదవు గాన – కొంచె మధికము నెంచరాక ప్ర – పంచమరచే నుంచుఘనుఁడవు – మంచి పెంచి నించుమంచు పంచపొంచి యెంచి గాంచి ॥నిన్ను॥

చారుషట్సరసీరుహాతీత – శృంగాటకాంచిత – మేరు శిఖరాగారవిఖ్యాత– ఘోరకలుషవిదార జగదాధార సకల విహారవిరహిత – ఘోరభార దూరపూర మేరుధీర సారాసార ॥నిన్ను॥

చండకరముఖమండలాంతరమై - శోభిల్లు విశ్వద - జాండభాండపిచండ మేదురమై - మండిత శరదఖండశతవిధు - మండలంబుల పండువెన్నెల - నిండి పండియుండుమెండు - నండదండ దండితంౘ్రడి ॥నిన్ను॥

అంగలింగములం గలంగకను-బహిరంతరంబుల-నింగి భంగి యసంగమై తగను - భంగ మెందు గలంగరాక ని - రంగసాంగోపాంగ సద్గురు - హంగురంగు పొంగెఋంగకం - గడంగుమంగళాత్మ ॥నిన్ను॥

వాసుదేవ సదాసుభద్రకర - భద్రాచలాగ్రని - వాసరామ ధరాసుతాధివర-ధీసుశేషగురో సదనుకంపా సహిత పీర్దాసకల్పక - హాసభాసదాసోపాసనాశ పాశక్లేశ నాశ ॥నిన్ను॥

7. రాగము - శుద్ధకాంభోజి - అటతాళము

అంతట దిశల మిన్నావరించిన పర - మాత్మ యెక్కడ నున్నది - యావృ-త్తాంతమెల్ల వినగ నార్యులచే చాల - సంతస మగుచున్నది ॥అంతట॥

పంతమున నే పల్కినానని పండితులు మది నుంచ కిపుడ - త్యంతమోద మెలర్ప నుపనిష - దంతవిదులు ప్రసంగ రీత్యా ॥అంతట॥

అలఘుటాకాశమహాకాశద్వయ మని - పలుకుమాత్రమై యుండగ - ఘటము - పొలసిన ద్వయనామము లే దాకాశమాత్ర -మలరుచున్నది నిండుగ - తలంప నాకాశతత్వముతో ధరణిమొదలగు సకలభూతౌ - ఘలలితప్రాపంచ బహిరం గాంత రంగములందు నెడపక ॥అంతట॥

ఆకాశశరీరం బ్రహ్మంబని శ్రుతియందు - జోక పలుకు చున్నది - చూడ-నాకాశ మేక మనేకవస్తువు లొంది - ప్రాకటమై యున్నది -యాకసంబన శబ్ద మాత్రము నాకసము లే దనుచు పల్కుదు - రాకసము నొకనేర్పువలన నిరాకరించు తెఋంగుదెల్పుడి ॥అంతట॥

మున్ను వ్యోమాతీతం నిరంజనమని - యున్న దాగమ వాక్యము - గాన-మిన్ను మన్ను తానన్నదాని మిగి - లున్నది పరసౌఖ్యము - మిన్ను నాత్మను దెలిసి యెందఋ యెన్నివిధముల నెంచిచూచిన - మిన్నుగాదది - దాటి ప్రత్యగభిన్న

మాత్మను గాంచుటేక్రియ ॥అంతట॥

నినదగుణంబున నింగి యనదగెను నినద మణఁగినంతనె – వ్యోమ – మును లేదు నిశ్శబ్దమును బ్ర – హ్మమని యూరకయ కొంద ఱన్నంతనె – యనఘు లటుకాదందు రారవగుణక నాకము స్వా – నుభవసరణిని విలీనముజేసి నిర్గుణమును నిరారవబ్రహ్మమగు నెటు ॥అంతట॥

కాసారతీర సంకాసిత భద్రగి – రీశిఖరావాసమై – చిద్విలాసపరసతి జానకీశజ్యోతిర్మయా – కాశాతీతోల్లాసమై – భాసుర శ్రీరామతత్వము దాసహృద్యము శేషగురుకరు – ణాసమన్విత పీరుదాసాభ్యాసమగుపరమాత్మ నిరతము ॥అంతట॥

8. రాగము – శహన – అటతాళము

దనరు నభోగ్రతత్వము స్వానుభవసర – ణిని బోధించుట వినరె – బాగు – గను రత్నగభాఽదిగా నీచతుర్భూత – మును జనించి యొనరె ॥దనరు॥

ఎనసి వియద్గుణమున లీనమైనమి – న్ను నడఁగి యంత నిర్గుణబ్రహ్మ మగురీతి ॥దనరు॥

వరహేమ మనగ నాభరణము ల్మొహరీలు–వరహాలు కణికలేక – వేరు– పరుపగ వేరే బంగరు లేదు చూడగ పరికింపగ వివేక – మరి నినదాదితన్మాత్రల వలన నం – బరమాది భూతము ల్బ్రహ్మాండభాండమై – బరగె కావున నీయజాండా వరణమున మహదంబరం బగు – తెఱగు పరిశీలించిన నిరావరణనిశ్శబ్దాత్మ యగునని ॥దనరు॥

రమణీయషట్పంకజములను నాడిత్రయముల నహర్నిశము – పొంక – మమరగత్రైమండలముల నావరించి – సమరున్మనో యుతము – న మరిరువదొక వేయిన్నార్నూఱుమారులు – సమత విహరించుసరణి రేచకపూర – కముల కుంభక గతులచే నీ – క్రమమునను హంసు డంతఃకర – ణమున పిండాండమ్మునై శీ – ఘ్రమున బ్రహ్మాండమై మించిన ॥దనరు॥

అలరు పరమహంస యంతఃకరణమునై – చెలఁగి శ్రోత్రాదిజ్ఞానేంద్రి యము – లందు – గలపిండాండగోళ – కముల శబ్దాదులౌ – జలజభవాండౌఘము

– వెలయునజాండ మిమ్ముల పిండాండమ్మునై యలపిండాండము ప్రవర్తిలుచైతన్యము నందు – నలఘుచైతన్యంబు నీపర – హంసయం దైక్యంబు నగుని – శ్చలత నీహంసయు పరాత్పరు – నందు లీనంబౌ నటంచును ॥దనరు॥

మఱి యంతయు నజాండావరణములే ననంతరము నిరాకాశమై – నిరం– తరము నిశ్శబ్దమై – నిరవయవానంత – స్థిరనిష్ప్రతీకాశమై – యెఱుకావరణము వీడి – పరిపూర్ణతత్వమై – కెరలి ప్రపంచభ్రాం–తిరతి వతిన్ంచునె – సరి పరాత్మైక్య మను పాలు పెరుగురీతైనను మథించిన – సరవి వేరైనట్టివెన్నయు – మరలి తక్రము గలయునే యని ॥దనరు॥

ఇల నదీతటభద్రాచలశిఖరీపూర్ణ – నిలయుఁడై ప్రకటింపుచు – సీతా – లలనసమేతవిలాసవిద్యావిద్య – కలితుఁడై నివసింపుచు – చెలువొందుశ్రీరామ చంద్రుని సత్పాద – జలజ యుగంబు హృజ్జలజమం దెడపక – గొలుచుపీర్ధా సునకు జమిలి – శేషయాచార్యుండు సుదృగం – చలదయాపరుఁడై యెఱుంగం దెలిపె నీ సందియము దీరగ ॥దనరు॥

9. రాగము – కమాచ్ – ఆదితాళము

సేవింపఁగలిగె నమ్మ – శ్రీరామచంద్రుని – సేవింపగలిగెనమ్మ – భావము నిర్మలమై రంజిల – ధీవిశేష మింపొంద న్పర – కైవల్యదాయకము మనఃపావనమని జీవనమని ॥సేవింప॥

ఘోరభయోర్వీభృచ్ఛతారమై – బహుజన్మకర్మ – వారాటవీశాతకుఠారమై – దారుణదుఃభన్రదోషవ్రజ – వారి వాహజంఝూనిలమున్ – ప్రారబ్ధసంసృతిసింధు సము – త్తారణ శుభకారణమని ॥సేవింప॥

రోగదుఃఖతాపవిదారమై – సమస్తనిగ – మాగమాంతార్థైకసారమై – రాగవిరోధ వికారత్యాగ – యోగభాగధేయాం చత్స – ద్భోగీంద్రపర్యంకదయా – సాగరమగు శ్రీగురువరు ॥సేవింప॥

చింతాలతౌఘలవిత్రమై – యజ్ఞానమహా – ధ్వాంతవారణమిత్రసూత్రమై– సంతతవిశ్రాంతమహంతని – తాంత సౌఖ్యలక్ష్మీవైభవమున్ – భ్రాంతిప్రవృత్తివిగత

మ – శ్రాంతంబును శాంతంబని ॥సేవింప॥

నీలతోయధరాంతఃఖేలియై – నీవారశూక – లీలా విద్యున్మహాణుశాలియై– లాలితపీతవిభాస్తుత్యశి – ఖాలసత్పరంజ్యోత్యాకృతి – పాలైకథాత్రాండ జగ – జ్జాలమునకు మూలమిదని ॥సేవింప॥

చండధామహిమాంశువహ్నులన్ – వీక్షింప మించి నిండుపున్నమ పండువెన్నలన్ – మండితతేజస్కహిరణ్మయ మండలంబు బహిరంతరమా – తాన్డైకకోటిప్రభ వెలుగున ఖండం బగుచుండ న్గని ॥సేవింప॥

పంచవింశతితత్వాతీతమై యేతన్మనఃప్ర – పంచాంత బన్హిరనుస్యూతమై– పంచనభోవృతమై సంవిద – చంచలాద్వితీయస్వయం చంచత్సదానందము భా – వించియు శ్రీమించి యుపరి ॥సేవింప॥

నిర్వికారనిరామయాత్మయై – నిరంజనమై – నిర్విచార నిరారవాత్మయై – నిర్విషయావ్యయనిర్గుణమై – నిర్విశేషనిర్బాధ్యంబై – నిర్వాసనాబోధ్యంబై – పర్వగ హరి సర్వగుఁడని ॥సేవింప॥

భాసురభద్రాద్రివాసుఁడై – దాశరథి శ్రీ – వాసుదేవ తత్వవిలాసుఁడై – వాసవసన్నుతశేషగురుద – యాస పీరుదాసావన మున్ – ధీసాక్షి సంపూర్ణచిదా – భాసము సముపాసము గను ॥సేవింప॥

10. రాగము – బిళాహరి – అటతాళము

పుట్టఁగానె సెలవ – మానవులై యిల – పుట్టఁగానె సెలవ॥ పుట్టపై చెద లట్టె గన్పడి – గిట్టినట్టుల మట్టు లేకను – పుట్టుగిట్టుల నట్టియేర్కడ – ముట్టలేని దుష్టమనుజులు ॥పుట్ట॥

కాలమెల్లను వ్యధన్మై – కడచిపోగ – జాలినొంది నిరధన్మై – యాలు బిడ్డలు మూలమని తను – మాలి యింద్రియ లోలుఁడై తమి – దేలి సుఖముల సోలి శ్రీవన – మాలి దలపని బేలమర్త్యులు ॥పుట్ట॥

దేహరూపయౌవనము – పశువిత్తసం – దోహగేహ వధన్నము – మోహ మెడపక సాహసంబున – నూహజెడి మమ కాహమున – పెను – ద్రోహులై

హంసోహ మెఱుగని – కూహ కాత్ములు బాహుబలమున ॥పుట్ట॥

తెలివి గలిగినందుకు – మానసికసం – చలన ముడుగని దెందుకు – తొలుత నేల కలంగెనో యిపు – డిలను తా నెట్టుల జరించునొ – యెలమి ముందెందుల వసించునొ – ఫలిత మెఱుగనితులువ లీభువి ॥పుట్ట॥

ఇంగితార్థము మేలుగా – నెఱింగి గురు – పుంగవుచే చాలగ – నంగలింగ విధి – న్గనుంగొని లింగభంగ మెసంగ నిర్మల సంగతిం దనుసంగ ముడిపి య – సంగ మొందనిదొంగలై భువి ॥పుట్ట॥

సారార్థమును గాంచియు – కామాదివి – కారము లణగించియు – తోర ముగ ముయ్యేరు గడచిక – ళారవవృషత్పారమున కమ – లారివహ్నిపయోరుహాప్తుల– మీరి సద్గతి జేరనిజనులు ॥పుట్ట॥

చింతల దెగటార్చియు – సద్గురునియం – దంతరంగము జేర్చియు – వింత పైకొని భ్రాంతి దొఱఁగి చి – దంతరాత్మే కాంతసౌఖ్యా – నంతముదమున సంతతము వి – శ్రాంతి నొందని శాంతిహీనులు ॥పుట్ట॥

పంచభూతవికృతులు – దిగనాడి ప్ర – పంచార్థసంగతులు – మించి కోశపంచకము గమ – కించి శక్తిపంచకము భే – దించి ముక్తిపంచకము సా – ధించి యచలము గాంచనేరక ॥పుట్ట॥

వాసవార్చితచరణ – భద్రాద్రిని – వాస విశ్వంభరణ – వాసుదేవవికాస శేషగురో సదనుకంపాసమన్విత – దాసహిత పీర్దాసపోషోల్లాసు నెఱుగనిదోసకారులు ॥పుట్ట॥

11. రాగము – కేదారగౌళ – అటతాళము

నరైఁడై పుట్టగ నేమిఫలము – బుద్ధి–నరయగ కుటిల చంచలము ॥నరుడై॥

పరగురూక్తమంత్రపఠన సేయనిదుష్ట – నరునికన్న వానరుఁడే మేలనవచ్చు ॥నరుడై॥

ఎలమి సుజన్మమైనందు – కిపు – డలరుసద్గురుదీక్ష నొందు – తెలివి గలిగి భవదీయవిలాసము – తెలిసి నిర్వాణతత్వల మందనేరని ॥నరుడై॥

మూఁటిమూఁటిని వేభేదించి – పద – మూఁటిమూఁటిని బెంపణంచి – సూటిదప్పకను ముయ్యేటిమధ్యమునందు–హాటక శైలత్రికూట మెక్కనిదుష్ట ॥నరుడై॥

ఒంటిమెకమును వధించి – నా – ల్గింటి నేకముగ దలంచి – కొంటెపోతుల నాఱింటి సంహరించి – యంటుబాసి యఱగంట మేల్కననట్టి ॥నరుడై॥

గుంటిమీద నిర్గమించి – వరి – ముంటిద్వారము నెగ్గలించి – రెంటిసందున ఫణి నంట మేల్కొల్పి యా – మింటి కెగువను ముక్కంటి నరయనట్టి ॥నరుడై॥

మండలత్రయభాగమందు – మా – ర్తాండసందీప్తి యింపొందు – నిండు పున్నమనాటి పండువెన్నలలోనా – ఖండ చిన్మయమూర్తి నండజేరనిదుష్ట ॥నరుడై॥

ఉదయలయస్థితి లేక యెప్పు – డొక్కరీతిని వెల్గు వీఁక – సదమలపరిపూర్ణ స్వయంప్రకాశప్ర – ముదము జెంది నెమ్మది నుండనేరని ॥నరుడై॥

వాసిగ గోదావరిని – మ్నగ – భాసితభద్రగిరిని – వాసలోకము పీరుదాసుకు డెల్పిన – శ్రీశేషగురుకృప సిద్ధిజెందనిదుష్ట ॥నరుడై॥

12. రాగము – బిళహరి – అటతాళము

అలరు శ్రీరామబ్రహ్మానందమగ్నులై – వెలయుచుందురార్యులు॥ సదా చార్యులు ॥అలరు॥

తలప షడ్గుణసంప – న్నులు బాహ్యేంద్రియనిగ్ర – హులు వినిర్జితషడూ– ర్ములు జిదంతర్విష – యులు త్రిగుణాతి రి – క్తులు వేదాగమతత్వ – జ్ఞులు శాంత హృద్వర్థి – ష్ణులుసర్వశాస్త్రవే – త్తులు బ్రహ్మవిద్యానిర్మలయోగనిష్ఠాధ్య – క్షులు జీవన్ముక్తిర – తులు మనోన్మనీయు – తులునై ప్రకాశించి – సద్గతి మించి – పలుకులను బలుకంగ రాకను – తలపులను భావింప రాకను – మెలగుచూడ్కుల కగోచరమై యిల నభోశాశేష ఘనమై ॥అలరు॥

వారక షడ్విధాంభోరుహదళముల – మీరి మహానీయమై – పరాత్మీయమై– కూరిమితోడ ము – య్యేరు గడచి భవ – వారాశికడ నీద – నేరు పిదేయని – మేరుశిఖరసూక్ష్మ – ద్వారము వికసించి – కోరి త్రికూటవి – హారియై యూర్ధ్వ౬మ– హోరగేంద్రునిజిగి – మీర మేల్కొల్పిశృం – గార మైన బం – గారుసౌధమున స్వ–

భారంజనోత్క్షవ - ధూరత్యానందప - యోరాశిలో గ్రుంకుచు - చెలంగుచు - ఘోరమాయా సహితవిషయవి - కారములు చైతన్యహృషీకశ - రీరసచరాద్య - ఖిలజగదా - ధారమై మంగళకరంబై ॥అలరు॥

పూని పరాత్మైక్యానుసంధానసమానసుఖాధ్యక్ష మై - యపరోక్షమై - జ్ఞానాజ్ఞాన త్యాగ - మానావమానవి - హీన కేవలసత్య - జ్ఞానానందసుధీ - మానసాంతర్గత- మౌనారూఢాత్మ - నానాయుపాధ్యధి - ష్ఠానజగత్సన్ని - ధాన నిస్సంగ ని - ర్వాణహరే చతు - రాననేంద్రపం - చాననాదిహృద - ధీనస్వప్రకాశమై - పరేశమై - మానుగను జీవత్రయమ్మును - గాని దీశత్రయము లేనిది - తాను నేనన కెపుడు నిరఘుని - ధానమై - నిశ్శబ్దపరమై ॥అలరు॥

మండలాతీతమై మహదహంకారప్ర - చండప్రభాపూరమై - యవికారమై- యండపిండాండబ్ర - హ్మాండభాండమునంద - ఖండమై వెలిలోను - నిండారి ద్విదళస్థ - పుండరీకాంతమై - నిండుపున్నమనాటి - పండువెన్నెలవలె - మండితమై దశ - మండలవ్యతిరిక్త - పండితవేద్యప - రుండు విరాట్పురు-షుండు పారమా వధిఁ- కుండై వెలుంగొందునె - చెల్వొందు నె - యెండమావులచాడ్పునం గను- చుండు మిహపరసౌఖ్య భోగము - లెండనీడయు లేక రేబగు - లొందు తానైయుండు నెడపక ॥అలరు॥

ఎందు జూచినమరి సందింత లేక చె - న్నొంది వెల్గుచున్నది - బయలైనది- పొందుగ సనకస - నందనాదిముని - బృందము లింద్రియ - బృందము న్విషయాధన్ - మొందనియ్యక బ్రహ్మ - నందులై పరమాత్మ - నొంది సుఖింతురే- నందుకతన ప్రియ - మంది నీమది గల - సందియ ముడిగి మే - లొంది యాకర్ణింపుము - తరింపుము - అందముగ పరమార్థ మిది నీ - వందుమని జమిలి శేషార్యులు-విందుగా పీర్దాసునకు గో-విందుఁడు భద్రగిరివిభుఁడై ॥అలరు॥

13. రాగము - శహన - ఆదితాళము

పరిపూర్ణమైనట్టి బట్టబయలులోన - నెఱుక లేకయెగల్గెను ॥పరి॥

అరుదుగ కలయందు పరికించుచిత్రముల - తెఱగున నీచరాచరవిశ్వాకృతి గాను ॥పరి॥

అరుణాకరముల దోచునంబులాగున నం – బరసూనము చందమున – నరయ రజ్జువునందు నురగమువిధమున – వర నారికేళంబున వారి జనితమైనట్లు ॥పరి॥

మూలప్రకృతి యాలవాలముగ తన – మూలము తానెగాగను – లీలావిలాసముగ కాలాకాలరూపమై – యోలి త్రిగుణ హంకారలయమై సర్వ ॥పరి॥

హరవిష్ణువిరించినిర్జరధరాంబుకృశాను – మరుదభ్రపంచకమునై – నరసరిదంభోధితరుగుల్మలతభూమి – ధరమృగ విహంగాదిభరితమై కనుపట్టె ॥పరి॥

తనువు నింద్రియములై మనసు వికారములై యెనసి విషయ వృత్తులై – కనుపట్టి కులాశ్రమాగారవర్తనంబులై – జననాశములకు నునికిపట్టు తానయ్యు ॥పరి॥

రమణీయశాస్త్రపురాణ వేదాగమ – సమితివాదభేదములై భ్రమరూప మైనట్టి బ్రహ్మాండభాండానం – తములై జూపట్టి చిత్రములు జేయుచుండును ॥పరి॥

అన్ని తానై యుండి యన్నిటికిని వేరై – యున్నాననుచు బల్కును – యెన్నగ నలవిగాకున్నది లేనిదని – యున్నదనును యున్న దెన్నడు లేదను ॥పరి॥

పాపపుణ్యకర్మకు లోబడి సలుపుచు – నాపదసంపదలన్ – ప్రాపించును భవబద్ధులుగను నరక – కూపములను ద్రోసి తాప మొందును దానె ॥పరి॥

అనయ మూర్ణనాభియును సృజించు భక్షించు – పనుపడి పాటములను– కొన కాతంతువుచేత జనినరీతి సీయెఱుక – జనితమై విశ్వము గనును ద్రుంచి తానేగు ॥పరి॥

జలముచే వడగల్లు గలిగి తనకు తానె –బొలియుచంద మీతెల్వియు – చలనము లేని కేవలపరిపూర్ణములో – పల దోచ గురుకృప తెలిసిన తానె లేదు ॥పరి॥

కాసారతీరసం కాసితభద్రగి – రీశిఖరావాస – వాసుదేవ శేషగురుసత్కృపను పీ – ఠ్దాసును రక్షించు తత్వార్థసిద్ధిగా ॥పరి॥

14. రాగము - కమాచ్ - ఆదితాళము

రామ సదా పాహిరే హరే - తారక - నామ ముదం దేహిరే ॥రామ॥

సామగానలోలామరఋషిసు - త్రామసురముఖస్తోమ వినుతపద - తామర సద్వైయామినీచరవి - రామ సుందర శ్యామలాంబుద - శ్యామ కోమల సదామలా కృతి ని - రామ యాత్మ సుధీమనోవశిత - శ్రీమహితచరిత ॥రామ॥

ఇందిరాహృదరవిందకలిత మక - రంద భాస్వదిందిందిరోపమస - నంద నాదిమునిబృందవర్ణిత - మి - ళిందసంవిదానందపూర్ణ ముచి - కుందవరద శర దిందుబింబజిత - మందహాసముఖ కుందరదన రఘు ॥రామ॥

చండకిరణాఖండకోటిస - న్మండితప్రభాజాండభాండ సుపి - చండపుషిత వేదండనేతలస - దండభరద్వాజపుండరీక నయ - నాండజతల్పక పండితహృదిక- రండరంజిత త్రిమండలాంత కో - దండశరాంచిత ॥రామ॥

భూపకులకలాప విధుశిర - శ్చాపఖండనప్రతాప వైరివిపి - నాపరిమిత కీలపరిశోభిత - పాపవిగత కరుణాపాంగవిలో - కాపారజగద్వ్యాపకాత్మ ని-ర్లేపావ రణవిక్షేపరహిత ని - స్తాపనిర్మలోద్దీపితపావన ॥రామ॥

భానుకులపయోనిధి హిమ - భానుసజ్జనమనోనలినావళి - భానుసద్గుణ వితాన భక్తసం - తానసకలప్రజ్ఞానిధానవి - జ్ఞాన తదనుసంధాన సన్నిరభి-మాన పరమనిర్వాణనేత బహు - మాననీయసన్మానిత శుభకర ॥రామ॥

భూవనతేజోవాయుర్వియ - దావళితనుచేతోవికారగుణ - భావవైకృత విరావముఖవిషయ - ధీవిలక్షణ సుధీవిల సిత రా - జీవజాండగర్భావహిత మహ- ద్భావయుత సుభోధా విశేష స - త్కేవలాత్మనిర్భావ నిర్గుణ ని - రావరణ మహాదేవ దేవనుత ॥రామ॥

చారుతరపయోరుహషట్కవి - చారాంతసహస్రార లలితసుక - ళారవ బిందుస్ఫారదనుపమసు - ధారాశితటిద్వారి జారివి - స్ఫూరపరంజ్యోతీరంజిత యవి - కార సన్మయాత్మారామ నిరా - కార నిష్కళ నిరారవ నిర్భవ ॥రామ॥

ఖేలదఖిలమూల ప్రకృతి భవ - సాలమూలకుద్దాల వలగ్నవి - శాలహాటక

దుకూలవిద్విషవి – పాలమృగమదవిలాలిత చిత్రక – పాలదర్పణకపోల విశ్వజగ–దాలయ నిత్యనిరాలంబ స్వయం – పాలనశీల సుమాలిమాలధృత ॥రామ॥

దాసవరద భద్రాచల – వాస రామ సీతాసమేత నవ – భాసమానమకుటా సమానమౌ – ళీ సురుచిర శ్రీవాసుదేవ శ్రీ – శేష దేశికదయా సమన్విత వి – కాసయశఃపీర్దాసమానసని – వాస చిన్మయోల్లాస కేశవ ప – రేశ భద్రకర ॥రామ॥ సదా పాహిరే॥

15. రాగము – దర్బారు – అటతాళము

ఓ మిత్యేకాక్షరం బ్రహ్మ మనుచు శ్రుతి – ఓంకారమే మూలము – చరాచర। స్తోమ విశ్వవిశాలము ॥ఓ మిత్యే॥

శ్రీమించునట్టి నిరామయాత్మయం – దీమహామహిమ చేతోముఖ్యప్రాపంచ ॥ఓ మిత్యే॥

నయమొప్ప జ్ఞానేంద్రియపంచకము కర్మేం – ద్రియపంచకముతోడను–తద్వి–షయపంచకమును పంచప్రాణాంతరేం – ద్రియచతుష్కము గూడను–స్థూలము జాగ్ర – త్తుయవస్థాక్షి యుగంబును – యుక్త సుభోగ – మయము రాజసంబును–విశ్వుం డభిమా – నియు నచలాత్మయును – జీవాత్ముండ – నయవ్యవహారి కుందును – భూనీరా – గ్నియు మరుదభ్రంబును – కంజారిశ – శియు నాత్మయుక్తం బును – నీయష్టమూ – ర్తియు నీశ్వరున కెన్నను – విరాడా – హ్వాయదేహ మొప్పారను – నియతిసంభవావస్థయు విరించి యభిమా – నియును క్రియా శక్తియు రాజసాహంకృ – తియు రవిస్థానం బఖిలకర్తృత్వ భోగమునం దధిష్ఠానా–త్మయును భూతాత్మయు నకారార్థము విలోకింపంగ నదియే ॥ఓ మిత్యే॥

రమణీయజ్ఞానేంద్రియము లైదు కర్మేంద్రి – యము లైదు ప్రాణాదులు – పంచ – కము లంతఃకరణము – ల్తమము కర్మంబు కా – మమును పృథివ్యాదులు–భూతపంచ – కమును స్వప్నా వస్థయు – కంఠస్థా – నమును స్వేచ్ఛాభోగము – సూక్ష్మశరీ – రమునకు నభిమానియు – తైజసుండు ని – త్యమును వ్యాపకాత్మయు–నంతరాత్మ – సమత నదిష్ఠించియు – ప్రాతిభాసి – కమన బరగు నంతయు – దిశలు శ్రో – త్రము వాయుచర్మేంద్రి – యము స్రవియు నే – త్రము లగునా జిహ్వయు – నమరు ప్రచేతనుం డశ్వీను ఘ్రాణేంద్రి – యము వహ్ని వాగింద్రియము

పాణి యింద్రుండు–కమలనేత్రుఁడుపాదము ల్గుహ్యామువిరించి గుదంబు మృత్యువు–
కమలవైరి మనంబు గురుఁడగు సుమతి క్షేత్రజ్ఞుండు చిత్తము ॥ఓ మిత్యే॥

హరుఁ డహంకారము సరవి చతుర్దశ – సురలగుం జతుర్దశ – కరణ – భరణహిరణ్యగ – ర్భతను వవస్థ స్థి – తి రహి మీర నహర్నిశ – మభిమానియు– సరసీరుహాక్షుండును – నిచ్ఛాశక్తి – పురుణింప సత్వంబు న – హంకార మం – బురుహారిస్థానంబును – సర్వపాల – కరణత్వభోగంబును – నందులను సు–స్థిరత వ్యాపకంబును – యగునాత్మవి – స్ఫురిత సూత్రాత్మయును – యది మహాత్మ – మతి యుకారార్థంబును – కారణము ని – దురను నిర్విషయంబును – సరియైన నందు నంబర మున్నందున వాయు – వరయ నీ రగ్ని కుర్వర పాత్రయై యుండు– తరల కీగతి పంచవింశతి తత్వములు వట బీజక్రియమ – గ్నరతనది యజ్ఞానరూప స్మరణమాత్రము కారణాంగము ॥ఓ మిత్యే॥

ఘనసుషుప్త్యవస్థయును హృదివాసంబు – మనుప్రాజ్ఞుఁడభిమానియు – నందు – నను ద్రవ్యశక్తిస్థ – యునజానందభోగ – మును తామసాజ్ఞానియు – వ్యాపకాత్మ – యును పరమాత్మయును – అతఁడే పర –మాధి౯కాత్ముఁడును – బైందవాకృ–తిని యవ్యాకృతంబును – ప్రళయావస్థ–యు నభిమాని యీశుండును– వహ్నిస్థాన – మును సర్వసంహారమును – భోగంబునం – దు నవ్యాపకాత్మయును– శుద్ధాత్మకా – వున మకారాధన్ంబును – నీశ్వరుని మా – యోపాధితనువులకును– మును సాక్షియైనది మూలప్రకృతి స్వరా – ట్టనుతను వది యనాహతనామ మదియె చ – య్యనను పంచబ్రహ్మ మది యయ్యెను మహాకారణము వ్యష్టికి – దనరు భూతోత్పత్తిహేతువు లనగ సద్యోజాత మాద్యము ॥ఓ మిత్యే॥

తలప సద్యోజాతాదులు నివృత్తిప్రతి – ష్ఠలు విద్యశాంతులును – శాంత్యా తీత – కళ లేనువిషయం – బులు పరాదిశ – క్తులగుపంచకంబును – పంచప్రాణ– ములు పంచాక్షరి యన్నను – పంచేంద్రియ – ములు పంచకర్తలును అంతఃకరణ– ములు గూడి యన్నియును – నిరువదేనిమ్ముల మహాకారణమును – తుర్యావస్థ – లలి ప్రత్యగాత్మయును జ్ఞానశక్తి – విలసిల్లు ననయంబును – శుద్ధసత్వ – మలవడు సుగుణంబును – మూధన్‌స్థాన – మలబ్రహ్మానందంబును– చెలువొందుభోగమందలి వ్యాపకాత్మ ని – ర్మలాత్మయౌ నతఁడే కూటస్థచైతన్యుండు – నలరు నం దోంకార ముండుటవలన నదియె త్రిగుణగర్భము – నలఘు భూతోత్పత్తిమూలం బదియె

పంచబ్రహ్మ హేతువు ॥ఓ మిత్యే॥

కెరలి యీమూలప్రకృతిశరీరమునకు – వరలుసర్వసాక్షి – యవ – స్థ రుచింప నభిమాని యీశ్వరుఁడు నందు నహం – కరము శుద్ధసాత్వి – కంబు దనర్చు – నిరవజాండాతీతము – సర్వక – ర్తృత్వసర్వపాలకము – సర్వసం – హారకత్వము సమస్తము – నియంతృత్వ – మురుసర్వభోక్తృత్వము – సర్వైశ్వర్యా– ద్యురుషడ్గుణైశ్వర్యము – నందుల నిరం – తరవ్యాపకము పూర్ణము – మహాత్మభా– సురసత్తామాత్రము – సకలవిశ్వాం – కురిత మోంకారాథన్ము – నరయ పిండాండ బ్రహ్మాండో పాధుల – భరియించునట్టిసత్పరమాత్మ తత్వము – పరమపావనమైన గోదావరితటోద్యద్భద్రగిరి మం – దిరసదాత్మారామ పీర్దాస ఋషి పాలిత శేషగురువర ॥ఓ మిత్యే॥

16. రాగము – కళ్యాణి – అటతాళము

రామభజన సేయరే – సంతత మాత్మా – రాముల సేవింపరే ॥రామ॥

కామాదిరిపుషట్కస్తోమము నంటక – శ్రీమించునీరామ నామ మమృతమని ॥రామ॥

ఆరింటి నణగించరే – నేర్పున పది – యాఱు నిగ్రహించరే – ధీరతతో నాఱుసారముల దాటి – దేరిచూడ సహస్రారము నలరాత్మా ॥రామ॥

రెంటి నొకటి సేయరే – ఆపై నొక – రెంటిని నెడ బాయరె – రెంటినడిమి నద్వనంటి నెమ్మది రెంటి – గెంటి నొంటి వెల్గుమింటిపోలికె నాత్మా ॥రామ॥

మూఁటి నిషేధింపరే – యవ్వల నొక – మూటిని వారింపరే – మూ టిని దాటిన మూఁటికూటమిని శృం – గాటకాంతరమున మేటి వెలుఁగునాత్మా ॥రామ॥

నాలు గొక్కటి గూర్చరె – యేకాగ్రముగ – నాలుగింటిని జేర్పరె – నాలుగింటి లోనిమూలము చేకొని – నాలుగింటి మిగిలి మేలై వెలుగు నాత్మా ॥రామ॥

ఏనింటి నేపార్చరె – నిశ్చలముగ – నేనింటి నటు దార్చరె – ఏనింటిచే నిర్వదేనై యెసంగ న – య్యేనింటి కరయ నిధానమై యలరాత్మా ॥రామ॥

భాసురగోదావరి – తీరమున వి–కాసమై భద్రగిరి – వాసుఁడైన శ్రీనివాసుఁ డెపుడు పీరు – దాసునేలిన శేష దేశికుఁ డగునాత్మా ॥రామ॥

17. రాగము - కళ్యాణి - అటతాళము

అన్ని రూపము లైనవాఁడమ్మ - శ్రీరామమూర్తి - యన్ని గాకయె యున్న వాఁడమ్మ ॥అన్ని॥

మున్ను నేకబ్రహ్మమున నుత్పన్న మూలప్రకృతిబిన్నా - భిన్న మహదవ్యా కృతులయం దెన్నగ హిరణ్యగర్భవిరా - డున్న తేశ్వరతనువులై యంత న్నభోవాతాగ్ని జలములు - మన్ను నైదౌగిభూతము లవిచ్ఛిన్నమై పంచవింశతిబే - ర్కొన్న స్థూలాదిత్రికాయములున్నెరయ విశ్వతైజసప్రా - జ్ఞు ల్నయావస్థాత్రయములం దన్నమయముఖపంచకోశము - లున్ననద ముఖ్యతన్మాత్రలు జెన్నలర షడ్వికారంబులు - పన్నుగషడూర్ములును షడ్భ్రమ వన్నెచిన్నెలైనవాఁడమ్మ - శ్రీరామమూర్తి ॥అన్ని॥

పరమపావన మైనవాఁడమ్మ - సకలార్థసాక్షి - నిరతుఁడై చెలువొందువాఁ డమ్మ - భరితమై యెడలేక సచరాచరములు న్విధివిష్ణురుద్రే - శ్వరసదాశివమూర్తులు దివాకరనిశాకరవహ్ని తార - సురుచిరంబునువిద్యుదావళి గురుతరాఖండోజ్జ్వలం బును - గరిమనాదిచ్ఛాక్రియాశక్తి రజనీదివము త్రిసంధ్యలు - నరయ నాధారాది షడ్విధసరసిజంబుల వెలయ దివ్యా - క్షరము లేబదిపై సహస్రాంబురుహ మున శోభిల్లుపరమా - త్మ రహిమీరగ సచ్చిదానందరసబిందుకళాతిరిక్తము - సరసజ్ఞాన జ్ఞాతృ జ్ఞేయము లెఱుకమఱపుల మీరి సాక్షా - త్పరపరాత్పరుండైన వాఁడమ్మ - శ్రీరామమూర్తి ॥అన్ని॥

కమలజాండానీకవిభుఁ డమ్మ - గన నాదిమధ్యాం - తములు లేనిమహా ప్రభుండమ్మ - సమత భూర్భువముఖకరోర్ధ్వ జగములు నతలాదిగ నధోభువ - నములు తత్తల్లోకపాలకు లమర సంయమియోగిజనపుం - జములు ఖగమృగ పురుషప్రకృతులు నమితవార్ధులు తన్నవగ్రహా - సమితి భూధరనిమ్నగా భూజములు గుల్మలతాప్రసూనఫ - లములు కాననముల్పురాణాగమసదుపనిషదర్థశాస్త్ర - ప్రముఖ చరితకథాప్రబంధౌఘము పయోదస్తనితములు వ - ర్షమును తటిదైరమ్మదంబును కొమరుమీరగ నన్ని తానై - విమలభద్రగిరీంద్ర ధాముఁడు సుమతి శేషగురు ప్రకాశుఁడు - నమర పీర్దాసావితుఁడు కొమ్మా - శ్రీరామమూర్తి ॥అన్ని॥

18. రాగము - నాదనామక్రియ - ఆదితాళము

శివాయ మహాదేవాయ - ఓంఓంఓం నమ - శ్శివాయ మహాదేవాయ॥

శివాయ సిద్ధలింగంభావాయ భావలింగం - భావాభావగర్వభంగం కేవల పరమాత్మలింగం ॥శివాయ॥

వశషసవర్ణస్తభక్తవాసాచారలింగ ఓం - అసమాక్షక్రియాశక్తిసవిఘ్నేశ్వర ఓం - విశదనాసికేంద్రియకారణ మస దృశనకారమేదినినివేశ ఓం ॥శివాయ॥

కలితస్వాధిష్ఠానచక్ర - జ్ఞానశక్తిమహేశ్వర - స్థలగురు లింగస్థావర - సజ్జవృషికకారణ ఓం - సలలితబభమయరలవర్ణ మకా - రలసజ్జలతలజలజాసన ఓం ॥శివాయ॥

సరసమణిపూరకయిచ్ఛాశక్తిశివలింగ ఓం - నిరతప్రసాదస్తవేశ నేత్రేంద్రియ కారణ ఓం-హరిపడాదిఫాంతాక్షరదశయుత-వరసికారపావకనివాస ఓం ॥శివాయ॥

అనుపమానాహతచక్ర మాదిశక్తి జంగమ ఓం ఘనచరలింగవకారకాదిఠాం తవర్ణ ఓం - అనయత్వజకారణరుద్రాధిప - మనిలాలయదివ్యాత్మలింగ ఓం ॥శివాయ॥

తతవిశుద్ధపరాశక్తియుతప్రసాదలింగ ఓం - సతతశ రాణ తలాషోడశ స్వరశ్రవణికారణ ఓం - ఖతలేశ్వరతత్పతియకారసం - గతపంచాక్షరహితశంకర ఓం ॥శివాయ॥

లలితాజ్ఞేయచిచ్ఛక్తిసూజ్జ్వలపరమశివాత్మ ఓం - మలహరప్రణవబీజమానస కారణ ఓం - తులహంక్షంద్విదళ మహత్తత్వ - స్థలసర్వాధీ శసదాశివ ఓం ॥శివాయ॥

చారుసహస్రారచక్రాధారయిష్టలింగ ఓం - సూరాశిఖా చక్రస్వయంజ్యోతి ప్రాణలింగ ఓం - చరమచక్రభాస్వరమహత్కళా - భరతవినిర్మలభావలింగ ఓం ॥శివాయ॥

కాశికాపురీవాసవిశ్వేశాన్నపూర్ణేశ ఓం - శ్రీశబ్రహ్మాదిస్తుత మహేశ పరమేశ ఓం - శ్రీశేషగురుదయాసలలిత పీ - ఠాసావన సవిలాస శుభద ఓం ॥శివాయ॥

19. రాగము - భైరవి - అటతాళము

ప్రశ్న : ధరణిలోపలను భూసురముఖ్యులను జూచి - శరణు సేయనట్టి సరణి యేమయ్య॥ పీరుదాస - పీరుదాస - సుగుణవికాస - పీరుదాస॥

ఉత్తర్వు : పరమాత్మతత్వ తత్పరులైన యేజాతి - నరులైనవారికి శరణార్థి నన్న॥ లక్ష్మణాఖ్య లక్ష్మణాఖ్య దాక్షిణ్యసఖ్య - లక్ష్మణాఖ్య॥

ప్రశ్న : ధరను వర్ణాశ్రమధర్మాతిశయములు - పరికింపవలసిన పద్ధతిగాదా ॥పీరుదాస॥

ఉత్తర్వు : అరయ తృణాదిపంకరుహగర్భాంతమీ - శ్వరుఁ డగు నతనికి శరణార్థి నన్న ॥లక్ష్మణాఖ్య॥

ప్రశ్న : గణుతింప బ్రాహ్మణాగ్రణుల గన్గొని భువి - బ్రణుతింప వలెనన్న ఫణితి యేమయ్య ॥పీరుదాస॥

ఉత్తర్వు : అణుమాత్రమైన చిదాత్మను గనువిచ - క్షణు లెవ్వరైన బ్రాహ్మణు లౌదురన్న ॥లక్ష్మణాఖ్య॥

ప్రశ్న : కరమొప్ప వేదాధికారులైన భూ - సురులె పూజ్యులని స్మరియించు టేమయ్య ॥పీరుదాస॥

ఉత్తర్వు : అరయగ నిగమాగమాంతవేత్తలైన - పరమసాధులు వంశకరు లౌదు రన్న ॥లక్ష్మణాఖ్య॥

ప్రశ్న : భువి చాతుర్వర్ణ్య మానవులందు నగ్రసం - భవులె యోగ్యులని బలుకు టేమయ్య ॥పీరుదాస॥

ఉత్తర్వు : వివరింప కులమేమి స్తవనీయ - మయ్యె నె - క్కువగుణ యుతుని మక్కువసేతు రన్న ॥లక్ష్మణాఖ్య॥

ప్రశ్న : పరికింప షట్కర్మనిరతులై యహింస - పరులైనవారె భూసురు లందు రేమయ్య ॥పీరుదాస॥

ఉత్తర్వు : సరవిఁ శ్వపచుఁడైన హరిభక్తిజ్ఞానభా - సురుఁడైనవాఁ డగ్రేసురుఁ డందురన్న ॥లక్ష్మణాఖ్య॥

ప్రశ్న : పరగ వాజపేయపౌండరీకాదుల – నెరపువారలె ధరాసురు లందు రేమయ్య ॥పీరుదాస॥

ఉత్తర్వు : నిరహంకృతిని పరాత్పరభావ మొందిన – నరులనె బ్రహ్మ విద్వరు లందు రన్న ॥లక్ష్మణాఖ్య॥

ప్రశ్న : గాయత్రిమంత్రశిఖాయజ్ఞోపవీతోప – ధ్యాయులె ద్విజులనిదలంచు టేమయ్య ॥పీరుదాస॥

ఉత్తర్వు : హోయి సదా జపగాయత్రిమంత్రవి – ధేయులౌ వారె సుధీయుతు లన్న ॥లక్ష్మణాఖ్య॥

ప్రశ్న : జలజభవానన జలజసంభవు లని – యిలలో విఖ్యాతిగ బలుకు టేమయ్య ॥పీరుదాస॥

ఉత్తర్వు : పొలుపొంద నెచ్చట పొడముచుండునాయా – స్థలమె యోనిగ నార్యుల్దలపోతు రన్న ॥లక్ష్మణాఖ్య॥

ప్రశ్న : భాసురభద్రాద్రివాసుఁ డైనశ్రీని – వాసుని గలసెడిదాసు లెవరయ్య ॥పీరుదాస॥

ఉత్తర్వు : వాసనరహితులై ధీసాక్షి యగుసం వి – కాసు నెఱిఁగిన వారె దాసులౌ నన్న ॥లక్ష్మణాఖ్య॥

శ్రీ పీర్దేశికేంద్రులవారి శిష్యుఁడగు

వనమా సుబ్బారాయదాసు చెప్పిన తత్వములు

20. రాగము – యదుకులకాంభోజి – అటతాళము

గురుఁడే బ్రహ్మం బనరె – గురుఁడే విష్ణు – గురుఁడే మహేశుఁ డనరె ॥గురుఁడే॥

శరణని వేడగ శిరమున దక్షిణకర ముంచి సత్కరుణ – దురితములను

బాపి పరమజ్ఞానార్థమై చరణద్వయము నొసగెడి ॥గురుఁడే॥

చతురాననుఁడు నుదుట స్థితముగ వ్రాయులిఖితము దుడిచివేయను – హితము మీరగను భసితరేఖ దీర్చి యమిత బోధ నందిచ్చెడి ॥గురుఁడే॥

అక్షీణకరుణాకటాక్షవీక్షణజేసి రక్షింపుమని వేడిన – సాక్ష్యము బుచ్చుక మోక్షసాధనమని దీక్షాత్రయము నిడెడి ॥గురుఁడే॥

సాధనలు బోధించి బాధలన్ని యడంచి మోదమంద జేసియు – శోధించి ముద్రలజూడ తత్వజ్ఞానబోధసేతుననియెడి ॥గురుఁడే॥

మిన్నాదిభూతముల వన్నెలందున బుట్టి యున్న కమలపుబిలమున – నున్నట్టి పాపను నిన్నుగా గనుమని కన్నులకు గనుపఱచెడి ॥గురుఁడే॥

అంగమావరణము లింగవిక్షేపము సంగమును గనుంగొని – అంగలింగము మ్రింగి యింగితముగ నీ వుప్పొంగు చుండు మనెడి ॥గురుఁడే॥

చరణతీర్థమిచ్చి త్రివిధప్రసాదము లురువడిగ నందిచ్చి – మరల స్వస్వరూప మెఱుగజేసి తాను పరిపూర్ణబోధ నిచ్చు ॥గురుఁడే॥

నన్ను నిలుపకను నే నన్నదుండగానె యన్ని మాయ మాయెను – అన్నది విన్నది కన్నది లేదని యున్నదే యున్న దనెడి ॥గురుఁడే॥

కలలేమి జూపి యచలము మెళుకువగాను – దెలియ నేర్చిన చాలును – కులగోత్రములు బోయి కలువరింతలు బాయు ఫల మింతే ననిదెల్పెడు ॥గురుఁడే॥

భాసురతరభద్రాద్రీ శిఖరావాస వాసుదేవునిదయను – జేసి సుబ్బారాయదాస హృద్వాస పీర్దేశికేంద్రులె ధరను ॥గురుఁడే॥

21. రాగము – కమాచ్ – రూపకతాళము

తల్లి వీరమాంబ యంద్రు – తండ్రి ఫీరోజియంద్రు ॥తల్లి॥

కొల్లలుగ బోధను వెద – జల్లువారు జగతిలోన ॥తల్లి॥

తామరసభవుఁడు గురుఁడని – తామరసాక్షుఁడు గురుఁ డని – వ్యోమ శిరోజుఁడు గురుఁడని – నేమము నేమరకుమనెడు ॥తల్లి॥

పంచీకృతపంచభూత – పంచకర్తలను నతిక్రమించి వెలయునాత్మను శో–ధించు మనుచు బోధించెడు ॥తల్లి॥

ఆముకనింద్రియదశకము – తో మారుతపంచకము – ధీమనములస్తోమం బున – మూలము లేదనియెడు ॥తల్లి॥

ఇందు నందు నెందుఁజూడ – సందులేక యున్న బయలు – నందు చిదానందము నిం – పొందగ ననభేద్యమనెడు ॥తల్లి॥

భాససత్యభామపురని – వాసు లయ్యు సుబ్బరాయ – దాసు నేలుటకును కృప – జేసి వసుధ నవతరించిన ॥తల్లి॥

అవధూత యదుసంవాదము

22. రాగము – బేగడ – త్రిపుటతాళము

అనఘ మీకథను విను – మవధూతసంవాద – మని శుకముని పల్కెను– ఆపరీక్షిత్తు – జనపాలునకు వేడ్కను – మును నిరువదినాల్గై యొ – ప్పినగురువులను జె – ప్పినరీతి శ్రీజనా – ర్దనుఁడు వికుంఠమునకు – జనునెడఁ వీక్షించి యుద్ధవుఁ – డెనసి చింతాపరత నమ్రత – గని మురారిపదాబ్జయుగళ – మ్మునకు సాష్టాంగముగ మ్రొక్కిడి ॥అనఘ॥ 1

కరములు ముకుటించి–పరమపురుష యోపం–కరుహనాభ దయాళు – త్రిమూర్త్యాతీత – పరమాత్మ సుప్రియాళు – గురురాయ త్వదంఘ్రియం – బురుహము లెడబాసి – మఱి యేనేవిధమున – మనగల నో సామి – వరదయని వగజెంది నంతనె – కరుణగని యుద్ధవున కపుడు – పరమతత్త్వోపదేశము సు – స్థిరముగా బోధించె శ్రీహరి ॥అనఘ॥ 2

వినుమా యుద్ధవ నీవి – వేకముఁ గురువుగ – నొనరించుకొని సద్బుద్ధి– చేత దుర్బుద్ధిఁ – దునిమి మోక్షసంసిద్ధి – నెనయగ నీవే నేను – నేనే నీవుగా తెలుసు – కొనుమని యానతివ్వ–గను యుద్ధవుఁ డప్పుడు – ఘననిభా నే నెటుల దెలియం – గలనని న్వెండియు ముకుందుఁడు – మనకులము నాలుగవ తాతయు– మును యదుప్రభుఁ డలరు వేళను ॥అనఘ॥ 3

తలప నయ్యెదువిభుఁడు – దత్తాత్రేయమునీంద్రు – వలన దెలిసినట్టి – అవధూతసం–వాదకథనుబట్టి – యెలమి దత్తాత్రేయునితో – యదుమహా రాజవ్వేళ– సలిపినప్రశ్నము ని – ర్మలహృదయప్రకాశ – మలఘులీలా విభూతియు చె – న్నలరు దత్తాత్రేయసంయమి – తిలకుఁడని యార్యులు నుతింపఁ – గలమహాత్ముని యెదురుగాగనె ॥అనఘ॥ 4

మునినాథాత్రమధర్మ – ముల గలగుణత్రయ – మెనయు నాశల మూటిని– నిసుమంత జెంద – కను బ్రహ్మానందపేటిని – మును మీరు దేనిచే నెఱిం – గిన దీపథమని స – వినయములతో మ్రొక్కి – వివరింపు మనవుఁడు – వినుచునయ్యెదు విభునితో న – మ్మునివరుఁడు జెందినమహచ్చి – ద్ఘనసుఖము నీ కారణం బున– గలిగె – గలిగెనని విభజింపబూనెను ॥అనఘ॥ 5

ధరణి సలిల వహ్ని–మరుదభ్రరవీందులు–శరనిధి యజగరము–శుండాల శలభ – శరచారమును భృంగము – మఱి మృగయుఁడు కన్య – మధుమక్షికమును పా – వురము వేశ్య ఖగము – నురగ మూర్ణనాభియు – పరగ శిశువును భ్రమర మెత్తిన – పురుగుతో నిరువదియు నాలుగు – నెరిగి మదిలో గురువులని భా – వించి నిత్యవివేక మొందితి ॥అనఘ॥ 6

విను దుమార్గము లొనరిం – చు నివి సన్మార్గములు జే – యు నివి యటంచు వీని – నెఱింగి పొంది – తి నజానందము బూని – యొనరు నీవిధ మంత నీ – కును యదు మహారాజ – మొనసి భూమిచే గ్రహం – చినగుణ మేమన్న – దనకొనర్చెడిదురపకారము – లనక నోర్చి యపకృతి బూనక – దనుపరుల కుపకరించుననియు – దలచి శాంతఁడనైతి ననె విను ॥అనఘ॥ 7

జలముచే విశదముగ తెలిసినగుణము ని – ర్మలరూపమును చింతించి – తన్ను దర్శించి – కలనామమును వినుతించి – దలకొనువారి మనోంగ – మలినము బాపియు వి – మల మొనర్చుటేగాక మాలిన్యము తనకు లేక వెలయునటు తన్నెవరు గాంచిన – దలచిన నుతించిన జనకలుష – ముల దొలంచుటేగాక తా నా – తలఁపుగాకుం టెఱింగితి ననె ॥అనఘ॥ 8

అనలముచే నెఱింగినట్టిగుణ మున్నచో – టనె హితాహితములు లేక –

తత్కాలమున – గనుపట్టువాని వీడక – నెనసి గబళింపుచు – నెటువంటివారిని దా – పునకు ధీరత రానీ – కను నేకమై యుంట – యును విభాసించుమంచి వెలుం–గును హుతాశనువలన జెందితి – యొనర నొకసంగంబు లేకను – యుంటి తన్మయత న్బరాత్మత ॥అనఘ॥ 9

అనిలముచే దెలి – సినగుణము నానాపు – ష్పనికరసు గంధా – ద్యనేకము లతో – ననుకూలముగ సంబంధ – మున నరుదెంచి తద్గుణ – ములు గాలికి లేనట్లు – తన గ్రందుకొను కామ – ము రోషములయందు – మొనసి కోరికె లుండి యోగీం – ద్రునకు నా కోర్కెలుఁ లేవని – యనయమును నా వివేకమునకు– నొనరగా దెల్పి గల్గె ననెను ॥అనఘ॥ 10

గగనముచే గ్రహించి – నగుణము ఘటమహా – గగన యుగముగను – గన్పించినంత – విగతకలశమైనను – యొగి నేకమై తజ్జన్యము – లగుభూతములచే మ – రుగుపడక సర్వత్ర – నగుపడినటు తనచే – నగు సమస్త చరాచరములకు– మిగిలి కారణమగుచు లోబయ – లగణితంబుగ నిండి పూర్ణం – బుగ వెలుగు బ్రహ్మమును గంటిని ॥అనఘ॥ 11

అనునిచే గ్రహించిన – గుణము భానుఁ డొకఁడయ్యు – ననేకజలకుంభ ములం – దనేకంబు – గను బింబములు తేటగ – దనరుచున్నట్లు రూపమై దగు తేజోమయమైన – ఘనచైతన్య మొకటిగా నుండి యనేకశరీ – రనికరముల వెలుంగుచున్న ప – రాత్పరుఁడు జీవేశ్వరైక్యం – బునను బ్రహ్మానందపదముఁ – గనుట సూర్యునివలన దెలిసితి ॥అనఘ॥ 12

వనజారిచే దెలి – సినగుణ మిందుకి – రణవృద్ధిక్షయములను – జెంది బింబస్ఫు – రణము తఱుగు లేకను – యొనరిన చందమున దేహికిని రాగాది వికృతు – లును యోచింప శరీర – మునకేగాని చిదాత్మ –కును మనోవికృతు లేమియు లే – కను వెలుంగుస్వయంప్రకాశా – త్మను హిమాంశునిచే నెఱింగితి– నని యదుప్రభునకును దెల్పిన ॥అనఘ॥ 13

జలధివలన బుద్ధి – దెలిసినగుణ మబ్ధి – జలబాహుళ్యత నిండి – బహునదీ కూప – ముల సంపూర్ణత నుండి – యెలమి తత్తద్గుణాభివృ – ద్ధుల నొందక

గంభీర – త లలి స్వమహిమ కొదు – వలేక యుండినరీతి – చెలఁగి సచరాచరాది లోకం – బులును గూడియు వానిగుణచం – చలము నొందక చిదానందా – చల స్థితి జెందితి పయోనిధిచే ॥అనఘ॥ 14

తలపగ నజగరమువలన దెలియుగుణము – మలచిల్వ బహుప్రయత్న – మున దుష్టకష్ట – ములొనర్పక యె వినూత్న – ఫలితముగాను తనసమీపమున జేరినదాని – మలచి భుక్తిగా గొనుట – తలపున యోచించి – యిల మెయి న్మానావమాన వి – దళన సాధుల కిటుండుట ని – ర్మలమనస్కతగాన నూరక – గలిగినప్పుడె భుక్తి గొందును ॥అనఘ॥ 15

వినికిచే మృగమువ – లన గ్రహించినగుణము – ముని శృంగమునీం ద్రుఁడు – వేశ్యలగాన – మునను మోదించి నిండు – మనమున నొకకన్యకా – మణిని కోరి పెండ్లాడి – నినదాకర్ణన మృగ – యునివలం జిక్కి లేడి – వనటజెందుట గాంచి జనరం – జనసుగీతము లీప్సితంబున – వినను సద్బ్రహ్మానుభవకీ – ర్తనములు౯ విని సంతసింపుదు ॥అనఘ॥ 16

గజమువలన నెఱుం – గబడినగుణము న – క్కజముగ మావటీఁడు – పొనర్చినట్టి – కలవాదమున నాడు – గజమును కూడగ గోరి – గంధోద్రేకమున సా – మజ మాగోతిలో దుమికి – మావంతువశమైన – నిజము జింతించుటయు గని చి – త్తజవికారముఁ జెంది చేతో – గజము స్త్రీస్పర్శ౯సుఖ మూర్తిని – గలుగ జేయునటంచు మానితి ॥అనఘ॥ 17

శలభమువలన నే – దెలిసినగుణము సూ – జ్జ్వలముగ జ్యోతిరూపము– నైనదీపము – కలితహారాలాపము – వలన చుట్టూరఁ దిరిగి – ఫలమని మ్రింగ బోయి – పొలసి క్రుంగివరీతి – దెలిసిన ధీరులైన – జలజగంధులచెంతఁ జేరిన నెలమి సెగపొంత నవనీతము – నిలఁ గరగి చెడునంచు లోలాక్షుల వరింపక మాని యుంటిని ॥అనఘ॥ 18

విను మీనమున గ్రహిం – చినగుణము ధీవరుఁ డుం – చినగాలమున మాంసంబు – గీలించి వ్రేయ – గను జిహ్వేంద్రియ చపలంబు – నను మ్రింగి క్రుంగినమత్స్య – మును గాంచి జిహ్వోపస్థ – లును జాంచల్యముల్ గాన – ఘన

రుచిపదార్థములు – గొనుట మానియు మితాహారం – బునను జఠరానలము నారుపు – కొనుచు విజితేంద్రియుఁడనై నే – ర్పున విహరింపు చున్నా నిటు ॥అనఘ॥ 19

దనరు భృంగముచే జి – త్తమున గ్రహించినది – వనజ సుగంధముననుమకరందపాన – మున మందబుద్ధిచేతను – ఇనుఁ డస్తమించునక్కాల – మున నది ముకుళింప – గను జిక్కు పడంగాంచి – యు నొక్కగృహం బాసించి– నను సుభోగాదులను గామిం – చునని గేహాపేక్ష నొందక – మొనసి కరపాత్రచే భిక్షం – గొనుచు దొరికినయది భుజింతును ॥అనఘ॥ 20

పరగ రవస్పర్శరూ – పరసగంధము లేను – ధర నొక్కొక్క గుణంబున నొక్కొక్కప్రాణి – మఱిజిక్కి బెడిదంబున – విరివిగ వెతజెందుటే – నెఱిగి మే నింద్రియంబు – లురువడిం గలహింప – నొక్కొక్క యవివేకి – యరయ దమకు వశంబు జేసుక – నరిమురిగ జీకాకుపఱుచుట – పరమసుజ్ఞానసాధన మగు బ్రహ్మబోధము గలుగ నివ్వదు ॥అనఘ॥ 21

మృగయుఁడు లక్షించి – మృగముపై నేత్రాబ్జ–యుగము గదల్పకుండియు–చాపంబునం దా – శుగము సంధించి వెండియు – దగిలి దవేంద్రియౌఘబం – ధన మొనర్చి మది నిలిపి – నగతి నతీంద్రియుఁడ – నై చేతోస్థిరత్వమున – జిగి యెసగ నిర్వాతదీపముచెల్వునను ఘనస్వస్వరూపము – నగు పరాత్మను నాత్మచే నిం – డుగను జూచుచునుంటి ననుకొనె ॥అనఘ॥ 22

విను కన్నియచే గ్రహిం–చినగుణ మొకానొక – ఘనకన్యకను గాంచియు–పరిణయించుట – కును బంధువు లేతెంచియు – మును భుజించుటకై తండుల–ములు సడించు నక్కాల – మున గేల గాజులరొద – వినుపింప దరిద్రురా – లనుచు నిందింతురని తత్కం – కణముల దొలంగించి దంచిన – యనువున న్నొప్పరని నిజ – జనుల విడి యొంటిగ జరించితి ॥అనఘ॥ 23

ఎలమిని దేటివలన – దెలిసినగుణము ని – మ్ముల మధు మక్షికంబు – దాను గూర్చిన – యలరులమధురసంబు – దెలిసి భుజింపకుండి యా – దేనె నొడుచుక జనుమ – ర్త్యులచే పొలసినరీతి – దలచి ధనాద్యపేక్ష – సలుపకను గల్గి

నంతయు ని – శ్చలమతిఁ భజియింపుచును భూ – స్థలమునను సంచరింపుచు ని – ర్మలపరాత్మానంద మొందితి ॥అనఘ॥ 24

సరి పావురమువలన – నెఱిగినగుణము చె – చ్చెరను శబరుఁ డుంచి– నట్టియురులఁ – బరికింపకను మించి – బిర బిరఁ పావురంబుఁ గా – వరమున నురిం ద్రొక్కి – మఱి జిక్కుపడి వెతల – బొరయుట గని యొకపా – వురము భ్రమ దానిజేరి యవల – జరుగనేరక జిక్కి దక్కిన – తెఱగుగని నన్నటుల వెతలఁ– బరతురని సతిసుతుల వీడితి ॥అనఘ॥ 25

వెలబోటివలన నే – దెలిసినగుణము పిం – గళ యన నొకవార – కాంతాతిధనా – దులపై నపేక్షమీర – బొలుపు మీరగ దన్నును – పొందగోరినవారి– వలపుసొక్కించి మక్కు – వల నింపుబుట్టించి – వెలధనంబు హరించి యొకనా – డలముకొన దొరకమికి జింతా – కులత నటు ధనకాంక్ష బాసి వి – మలత నొందినరీతి నైతిని ॥అనఘ॥ 26

విను మాంసభుక్పక్షివ – లన గ్రహించినగుణము – మును ఖగ మొక యామిష – ఖండము గొన మిం – టను జను నెడ గ్రాసము – గొన నొకమహా ద్విహంగం – బును దానిచే నాక్రమిం – చి నితాంతానంద మొందు – టను గాంచి నే నెయ్యెడ – లను మఱేమిపదార్థములు గో–రిన నవియు జేకూరకుండుట– కును నిరర్థకముగ గృశించను – అనుపమామృత పదవి వీడను ॥అనఘ॥ 27

భుజగముచే నెఱుంగ – గ జెలంగుగుణ మిది – భుజగము తను వసింపను – వాసము వేరే సృజియింప తలఁపు లేకను నిజనికేతనముల్గా నే – ల జదలు పురువులచే – సృజన యగువల్మీకము – జేరియుండుట దెలిసి – నిజనిలయము నిర్మించ కెప్పుడు – రజని దివముల్లేక నేకత – సుజనదేశవిహారినై య – క్కజమునం దందుండుచుండుదు ॥అనఘ॥ 28

అలయూర్ణనాభిచే – దెలిసినగుణము సం – చలదూర్ణ నాభియును తూల– పుంజము గోర – కిల స్వయంతంతుజాల – ముల విరచించినచిత్ర – ములనుండి తద్విచిత్ర – కలితతంతువు దనలో – పల నడంచుట గాంచి – యెలమి సచరాచర జగత్పం – క్తుల సృజించి వసించి దా నం – దుల ముదంబంది క్రమ్మర జగ –

ముల నడంచి పరాత్మయగునని ॥అనఘ॥ 29

సమత నర్భకునిచే – సంగ్రహించినసల్ల – క్షణము బాలుఁడు చేలము – దాల్పక నవమా – నము మానముల మూలము – తమి విసర్జించి భూమిజ – నములు గర్జించిన బిడి–యము నొందక పూర్ణానం – దమనస్కుఁడై వర్జించు – ట మది నిం గని యేను తత్క్రియ – నమితపరమబ్రహ్మసన్మో – దమును బొందియు లజ్జవిడి స – త్యము దిగంబరతను వహించితి ॥అనఘ॥ 30

భ్రమర మెత్తినగీట – కముచే నెఱుంగులక్ష – ణము బంభరము హుంకార–మున నొక్కకీట–కమును లంఘించి గార – వమున గూడటు నిర్మించి – యమరగ నందు నుంచి – శ్రమ జంకొదువ ఝుంకా – రము జేసి తిరుగ నా – దము విన౯ విన గీటకము – నవభ్రమరమైనటు నే సదాబ్ర – హ్మమున లక్ష్యంబుంచి చూచుచు– నమలచిత్పరమై వెలింగితి ॥అనఘ॥ 31

సుమతి వసుంధరాత – లమున నన్నిటికి శరీ – రములె ప్రధానమౌటను– వానివానిభే – దములు గ్రహించి తేటను – రమణ నిర్వాణపదసౌ – ఖ్యము నొంద దలంచితి – సుమనోవాక్కుల కతీ – తమై ధాత్ర్యండముల్ నిండి – యమితపూర్ణం బైనసద్బ్రహ్మమును వైరాగ్యభక్తిజ్ఞా – నములచే నెఱుగుటకు నీదే – హమును కారణ మైనకతమున ॥అనఘ॥ 32

గురు వనదగియుండు – నరయ నిట్లు కళే – బరము లీభూమియందు– నండజోద్భిజ్జ – జరాయుజములై చెల్వొందు – మఱియు స్వేదజాతములైన–పరగ చాతుర్విధసృ – ష్టి రహించి యవి సప్త – సరణుల సురభేద – మరుదుగను పదొకండులక్షలు – నరవిభేదములు నవలక్షలు – శరచరమృగవిహంగభేదము – లిరువదియులక్షలు నెలర్పగ ॥అనఘ॥ 33

ఇల బారుతనుభేద – ములు పంచదశలక్షా – చలతరు లతతృణాది–కము లేశోనవిం – శతిలక్ష స్థావరభేద – ముల నెనుబదినాల్గుల – క్షలు కళేబరసంఘ– ముల వానియందు నిహప – రలోకజ్ఞానశక్తి – గలిగి వర్తి౯ంచుటయు బరము౯– దెలియ కిహ మెఱిగి వర్తి౯ంచుట – నెలమి నిహము౯ – బరము దెలియక – నిలిచియుండుటయు నిబ్భంగిని ॥అనఘ॥ 34

అరయ నుత్తమమధ్య – మాధమములై యందు – వరుస మధ్యమాధమము– లైనతిర్యక్థ్నా – వరములు దక్క ద్వయము తిరిగి యుత్తమమైనట్టి – నరులకే సుమోక్షాధి – కరణశక్తి గలిగియు – న్నరీతి యట్లుండియు నీ – నరులలో పాషం డుఁడన నిహ – పరజగత్కాములు నకామియు – మఱి ముముక్ష్వ భ్యాసి యారూ– ఢరహిసప్తవిధముల నుందురు ॥అనఘ॥ 35

సరి పాషండుఁడు వేద – శాస్త్రముల్ మిధ్యలని – విరసకర్మముల్ సేయు– నిహలోక కామి – వరధనతనుభవ జాయా – దిరాజితైహికసౌఖ్యముల్ – స్థిరమని యదృశ్యమౌ – పరలోకము మిధ్యయని – చరియించుస్వర్గకామి – సురజగన్ముఖ సుఖములకుగా – పరమకర్మము లొనర్తురు వా – విరియ కామిశ్రుతిస్మృతులను మ – ఱిఱిగి సత్సేవను సుధీయగు ॥అనఘ॥ 36

విను మముక్షుఁడు రాగ – ద్వేషత్యాగనిత్యాని – త్యనియతవివేకాఢ్యుఁడై– యిహపరభోగ – మున విరాగసదార్ఢ్యుఁడై – ఘనశమషట్కసంపత్తు – లనుసాధన చతుష్క – మును గల్గి పరాత్మాచిం – తనముసేయుచునుండు – ననుపమాభ్యాస యోగిశరీ – రాద్యఖిలవిశ్వం బనిత్యము – నని మహావాక్యోపదేశము – నను నిజాత్మపరాత్మగాగను ॥అనఘ॥ 37

మృగతృష్ణికలయందు – నగపడుజల మట్లు – జగము లాభాసమాత్రమై దోచుట గని మి – ధ్యగను దెలిసినచిత్రమై – మిగిలి జీవేశభావచి – ద్గగనాతీతమై సంవి – త్సగుణరిర్గుణ ద్వంద్వ – విగతమై పరిపూర్ణ – ముగ నలరు కేవలాత్మై తా–నగణితారూఢుఁడు నిజస్థితి – మగుడి ద్వయదోషంబు నొందక – నెగడు మోక్షసతీశుఁడై మఱి ॥అనఘ॥ 38

ముని యదుమహాభూవ – రున కిట్లు బోధించె–నని యుద్ధవునకు శౌరి– బోధింప తద్బో – ధనిరూఢుఁడై కడతేరె–నని పరీక్షిన్మహా రాజ – ఘనునకు శుక యోగి – వినుపింప విని తరిం–చిన దీకథ నెవ్వరై – నను వినఁ జదివినఁ భద్రా–ద్రి నిలయుఁడు శుభములనొసంగును – దనరు శేషగురుప్రభునిసద –

యను నుతించెను పీరుదాసుడు ॥అనఘ॥ 39

23. రాగము – ముఖారి – అటతాళము

శుకయోగీశ్వరుఁడు వేడుకతో పరీక్షిత్తు – నకు బోధించుట వినరె – నిత్య – మకలుషముగ పరమామృతప్రదమహ–త్సుకర మొసగుఁ గనరె – అకలం కమై సరోజాప్తకోటిప్రదీ – పకుఁడైన విశ్వతో ముఖపర మొందగ ॥శుక॥

పరమయోగీంద్రులు నిరుపమబ్రహ్మైక్య – పరత నొంద పూనియు–శ్రేయ–స్కరులై కాలదేశముల గాచుకొన రరయ సర్వము మానియు – సరవి కాయమును విసర్జించుతలఁ పున – నరమర లేక భద్రాసనస్థులయ్యు – స్థిరమతిఁ బ్రాణా నిలము నిర్జించి చేతోవేగముఁ పరి – హర మొనర్చియు బుద్ధిచే నిర్భరత ధీవృత్తి నైపుణతఁ ॥శుక॥

తలప క్షేత్రజ్ఞుతో గలిపి క్షేత్రజ్ఞునిఁ – గలిపి యాత్మ తోడను – యాత్మ – నలవడ బ్రహ్మమం దైక్యమొనర్చి నిశ్చలశాంతితో గూడను – వెలయ నిరూఢులై వికృతులఁ దిగనాడి – యలరునిత్యసుఖము వలయు ననుచు గాంచు – కలిత బ్రహంబునకు దక్కను కాలదేశరజస్తమోహం – బులకు సత్త్వమహత్ప్ర ధానంబులకు సామర్థ్యంబు లేదనె ॥శుక॥

దనరుగాన పరమాత్మ వ్యతికరము లే – దని కాయాదు లందు నా – త్మత్వ – మును వీడి యన్యసౌమనము మాని పూజ్యమును సుస్వాంతములందున – ననయము హరిపదమును నాలింగనము ల – ర్చనముల వైష్ణవమును పరమ పదము – వినుతసర్వోత్తమ మదియు సజ్జను లెఱుంగుదు రీవిధంబున – మొనసి విజ్ఞానాగ్నిచే దహనవిషయవాసనులై మఱి ॥శుక॥

ఘనత నాధారచక్రంబు పాదమూలమున బంధించి నేర్పున – వాయు – వును బిగియించి మెల్లన నాభిస్థలి జేర్చి పనుపడ నటు లోర్పున – మనసి పయోజం బునకు నెగయబట్టి – యనువుపరచి యురమ్మున నటుమీదను – యెనసి తాలుమూలములకును నేగ నిల్పి తిరిగి భ్రూయుగ – మునకు దెచ్చియు చెవులు ముక్కులు కనులు వక్త్రము మూసి యంతయు ॥శుక॥

పరమయోగి యిచ్ఛ బాసి యింద్రియార్థరతి యేమి లేకను – శమత –

వరలి ప్రాణముల వంచి ముహూర్తావ సరము యేమియు గాకను – తరలితబ్రహ్మ రంధ్రము జించి సుషుమ్న – సరణి బ్రహ్మమునందు సాయుజ్యమును బొందు – పరగ భద్రధరాధరాధీశ్వరుఁడు రామబ్రహ్మకరుణా – పరత పీర్దాసునకు శేషయగురుఁ దెఱింగించె నీ మార్గము ॥శుక॥

అవస్థోల్లాస నవకము

24. రాగము – దేవగాంధారి – ఆదితాళము

శ్రీరాములకును వ – శిష్ఠుఁడు ముని తత్వ – సారము నెఱింగించెను– సంపూర్ణభక్తి – మీర తా నాకర్ణించెను – ధీరుఁడైనట్టి శిష్య – తిలకునిం గని కృప– తో రహి దేశికుఁ డా – తీరు బోధింప దివిరె – వారక నప్పు డవస్థోల్లాస ప్ర–కారం బంతయు తోర మెలర్పగ ॥శ్రీరాము॥

శ్లో॥ ఇదం మమేతి సర్వేషు – దృశ్యభావేషు భావనా ।
జాగ్రజ్జాగ్ర దితి ప్రాహు – ర్మహాతో రఘునందన ॥ 1

దరువు॥ ఆరయ స్థూలసూక్ష్మ – కారణము లనుశ – రీరత్రయము నందును – అభిమానాహం – కారము వీడి యంతను – అనృతజడదుః – ఖోరుత్రితాప మంచును – దృశ్యము నశ్య – మై రంజిల్లగ దానును – ఆరూఢిసత్తు చిదానందరూప పరా – త్మారామతత్వమైన – తీరు నీవైతివేని – గారవమున జాగ్రతజాగ్రతయని – దారుతత్వదార్థమని రార్యులిది ॥శ్రీరా॥

శ్లో॥ విదిత్వా సచ్చిదానంద – మద్వయం చ పరాత్పరం ।
నామరూపపరిత్యాగో – జాగ్రత్స్వప్న ఇతీర్యతే ॥ 2

దరువు॥ కనుపడుమృగతృష్ణ – కలరీతి దోచిన – ఘన చరాచరములైన– పాంచభౌతిక – మును తనుహృదయప్రాణ – హృషీకముఖ – రనిఖిల ప్రపంచ వితాన – మెల్ల నిస్సంగ – మును నిత్యసత్యనిధాన – సచ్చిదానంద – మును సాక్షి చైతన్యంబున – జననస్థితివినాశము నొందునటంచు దెలి – సిన జాగ్రతందు స్వప్న – మనిపల్కుదు రార్యులు – దనరుత్వంపదార్థదర్శనం బిది – యనుచు

కేవలాత్మానందుండగు ॥శ్రీరా॥

శ్లో॥ పరిపూర్ణ చిదాభానే – మయి బోధాత్మతాం వినా ।
నకించి దన్య దస్తీతి – జాగ్రత్సుప్తి రితీర్యతే ॥ 3

దరువు॥ నిరుపమానమై నిరం – తర నిరామయచిదం – బర పరిపూర్ణ మయ్యును – నిశ్శబ్దపరా – త్పర బోధరూప మయ్యును – నిర్గుణనిరహం – కరణనిర్వేద్యమయ్యును – వల్లు సద్బ్రహ్మ – మిరవొంద నింతకన్నను – వేరు లేదని – బొరయు సుషుప్తియందును – నెఱడిందు నింద్రియముల – తెఱగున త్రిపుటి కళే – బరేంద్రియవిషయము – ల్మఱి నాకు లేవని చి – త్పర భావము జా – గరమున సుప్తని – యరయుదు రార్యులు – నసిపదార్థ మిది ॥శ్రీరా॥

శ్లో॥ మూలాజ్ఞానవినాశేన – కారణాభ్యాసశేషితై ।
ర్బంధో మే నేతి విజ్ఞానం – స్వప్న జాగ్ర త్ప్రగద్యతే ॥ 4

దరువు॥ ఏను చిదాత్మని – యెఱుగక బహుజంతు – యోనుల జన్మింపు చును – భ్రమసితిరిగి – దానీశ్వరునికృపను – యిహపరభోగ – హీనహృదయము నను – గురుదయలబ్ధ – జ్ఞానోదయంబుచేతను – విదళితమూలా – జ్ఞానమైనందు వల్లను – గాన ప్రారబ్ధదేహ – లీనపర్యంతశంక – హీనుండ నైననాకు – జ్ఞానకర్మేంద్రి యవి – తానము లేదనుజ్ఞానము స్వప్నము – లోని జాగ్రతని ధీనుతు లని రిది ॥శ్రీరా॥

శ్లో॥ కారణాజ్ఞాననాశోపి – ద్రష్టృదర్శనదృశ్యతాం ।
న కార్యోస్తీతి విజ్ఞానం – స్వప్న స్వప్న స్సమీర్యతే ॥ 5

దరువు॥ తలఁపగ నిది శివ – దర్శనకార్యోపాధి – దొలఁగిననిష్ఠగావున– ద్వైతోపాధి – వలన జీవత్వమొందిన – కతము నింద్రియ – చలనహేతువుగాకనా– బడినమూల – బలమైనట్టి యజ్ఞాననా –శనము సద్గురుని – వలన సిద్ధించినందున– పొలుపొందుత్రిపుటి – మొదలుకొని యొకటైన – తులలేని దనుకొని – వలయు నిశ్చయజ్ఞాన – మలవడ కలయందలి కలయని ధీ–రు లిదియు ద్రిపుటిని దొలగిన నిష్ఠని ॥శ్రీరా॥

శ్లో॥ అతిసూక్ష్మవిమర్శేన - బుద్ధివృత్తి రచంచలా ।
విలీయతే యథా బోధే - స్వప్నసుప్తి స్సమీర్యతే ॥ 6

దరువు॥ గురూపదేశ విశేష - సరణిచే తత్వమసి - వరవాక్యములచేతను-దెలిసి పరమే - శ్వరానుకంపమువల్లను - అతి సూక్ష్మానంద - పరిపూర్ణబ్రహ్మ మయ్యును - వెల్గువిజ్ఞాన - స్ఫురణా దృగ్దృశ్యదర్శన - ము లీనమగుచో - టరయ తన బోధయందున - బరగుచున్న దనుదృఢ - భావాతీత మైనట్టి - పరమాత్మ తత్వమాత్ర - మురుధీరు లిదియె స్వప్నాం - తర సుష్ప్యని భాసురముగ భావిం - తు రిది శివాకృత్యనుభవ నిష్ఠని ॥శ్రీరా॥

శ్లో॥ చిన్మయాకాశమయతః - ధీవృత్తిప్రసరే గతే ।
ఆనందానుభవోనామ - సుప్తిజాగ్ర త్ప్రగద్యతే ॥ 7

దరువు॥ పనుపడగ నంతఃక - రణచతుష్టయము వృ - ద్ధిని పొందు నయ్యెడను - మనంబు వేరు - మనఃప్రధాన మనియును - మతి వేరు బుద్ధి - కిని ప్రధానమ్మనియును - యీరీతి నుండ - గను తొంటి జాగ్రత్స్వప్నమును - యం దనుభవ - మును గాంచి ధీయధిష్ఠమును - యొనరినప్పు దింద్రియా - ర్థనికరాస్పదప్రజ్ఞా - ఘనచిదాకాశాద్వయ - మును గుణశూన్యానంద - మనుభవ ధీవృత్తిని ధీరులు సు - ప్తిని జాగరమని వినుతింపగ నిది ॥శ్రీరా॥

శ్లో॥ వృత్తే చరానుభూతాత్మా - ఆనందానుభవే స్థితం ।
సమ్యగ్యవనయత్నేషు - సుప్తిస్వప్న స్సమీర్యతే ॥ 8

దరువు॥ కని మును జెప్పినజా - గ్రత్స్వప్నముల మెలంగినట్టిధీవృత్తి యంతను - నిర్వికార మ - య్యును వెల్గుచున్న యెడను - బ్రహ్మచైతన్య-మును జూచి సమ్మోదమ్మును - సంపూర్ణమైన - దని యీబ్రహ్మముదంబును - అసమాన మైన - దని గాడ్పు లేనిచోటను - దనరుదీపమువలె నిగుణమైనిశ్చలనిర్దో - షనిరంజనంబు సుషు - ప్తిని స్వప్న మందు రార్యులును సత్యజ్ఞానానుభవసుని - ష్ఠని రఘుకులమండన నిర్మలమతి ॥శ్రీరా॥

శ్లో॥ దృవ్యన్నివృత్తి దేశస్య - కేవలాభావభావనా ।
పరంబోధైకతావాప్తి - స్సుప్తిసుప్తి స్సమీర్యతే ॥ 9

దరువు॥ ఈరీతిగాను వి – చారించుకొనగానె – తేరుధీవృత్తియంతను – నిశ్చలనిర్వి – కారనిరామయంబును – నిస్సంగ నిరహం – కార బ్రహ్మము నందును – లీనమై సర్వా – ధారమై జీవత్వంబును – వదలి యఖం – డారూఢి– బ్రహ్మమయ్యును ధీరు ల్దదానుభూతి – స్ఫారనమ్మహాత్ములు చె – ల్వారఁసుప్తిలో సుప్తి – గా రచించిరి సదా – పారచిన్ముదనుభవము నుపనిష – త్సారసహాధిని శ్రీరమ్యంబుగ ॥శ్రీరా॥

దరువు॥ సొరిది జాగ్రత్స్వప్న – సుప్తియవస్థలకు బరగునతీతమయ్యును– తుర్యస్వరూప – మిరువొంద సద్బ్రహ్మంబును – వచియింపఁబడునీ – తెఱ గవస్థా నవకంబును – బ్రహ్మాభ్యాస – పరత నొనరింపవలెను – జననమరణ – పరిహార మౌనీ క్రియను – ఉరుతరావస్థాత్రయోల్లాసగ్రంథానుభవ – మెఱిగి యభ్యసించిన– పరమమోక్షసిద్ధి యగుస – రవి నిది వినంజదివిన వ్రాసిన – నరులకు బ్రహ్మానంద మొదవునని ॥శ్రీరా॥

దరవు॥ అనఘాత్మ యిదియు బ్ర – హ్మాండపురాణమున సనకసనందను లును – శుకమహామునీం – ద్రునకు బోధించి రంచును – వసిష్ఠమహా – ముని రామచంద్రునకును – విభజించిరని – దనరుభద్రాద్రిసదను హరిని ధ్యానించి – ఘనశేషగురుని కృపను–వినుపించె పీర్దాసు వా – విరి కూరేడువంశరం – జనుఁ డగునాగన్నకు – ననుపమబ్రహ్మానుభవ – మును మహత్పదమ్మును నిత్యనిరం – జనము దివ్యపావనము నిర్గుణము ॥శ్రీరా॥

జ్ఞానభావము – సంపూర్ణము

ఓమ్

పరమానంద సుధాలహరి

అచలభావము

1. రాగము - బేగడ - త్రిపుటతాళము

ఏమి చెప్పుదు నేమి చూపుదు నీ మహాపథరమ్యము
తామరసగర్భాదులైనను దలంపరాని దగమ్యము ॥ఏమి॥

సామకామము నామనీమము రామభీమము గానిది
క్షేమహేమము వ్యోమభూమము సీమధామం బైనది ॥ఏమి॥

అందియందక పొందిపొందక సందులేకనె యున్నది
ముందు సనకసనందనాదుల డెందములకై యున్నది ॥ఏమి॥

దిక్కుదిక్కుల పిక్కటిల్లుచు నక్కజంబై యున్నది
చొక్కమై యీటక్కుపిక్కుల నిక్కు లెఱుగక యున్నది ॥ఏమి॥

చూపురూపును కోపుగేపును యేపుమాపును గానిది
యాపుగాపును ప్రాపుదాపును రేపుమాపై యున్నది ॥ఏమి॥

ఎప్పటికి నొకముప్పు లేకను కప్పి కదల కున్నది
తప్పులొప్పులతిప్ప లెఱుగక కుప్పరము గాకున్నది ॥ఏమి॥

రాకపోకలు లేక చలనము గాక నేకంబైనది
టీకుటాకులు సోక రాకను శ్రీక రాకర మైనది ॥ఏమి॥

శిక్షరక్షో పేక్షలక్ష్యాలక్షపక్షము గానిది
మోక్షసాక్షివిలక్షణాక్షరదీక్ష రక్షక మైనది ॥ఏమి॥

ఎన్నిపుట్టిన నెన్నిగిట్టిన నెన్నటికి చెడకున్నది
వన్నె చిన్నె లన్ని సున్నగ నన్నిటికి మిగిలున్నది ॥ఏమి॥

అండపిండాజాండభాండోద్దండతండము గానిది
నిండి ఖండాఖండములకును దండయండయు నైనది ॥ఏమి॥

చింతవంతలు వింతపొంతలు తంతుపంతము లేనిది
యంతకంత కనంతమై ధావంత మింతయు గానిది ॥ఏమి॥

మాతృపితృభ్రాతృగోత్రపవిత్రపాత్రము గానిది
క్షేత్రపాత్రాపాత్రగాత్రపవిత్రసూత్రక మైనది ॥ఏమి॥

అంటు గెంటులు నొంటిజంటలు కంటుగొంటులు లేనిది
అంటియంటక నొంటియొంకట మింటితొంటిది యైనది ॥ఏమి॥

మంకుబొంకులు జంకుజింకులు వంశశంకలు లేనిది
క్రుంకుధృంకులు సంకళంకము లింకి పొంకం బైనది ॥ఏమి॥

భాసురం బగుశేషగురుకరుణాసమన్విత మైనది పీ
ఠ్ఠాసునేలినభద్రశైలనివాస మనదగి యున్నది ॥ఏమి॥

2. రాగము – సావేరి – అటతాళము

రామా నీస్వస్వరూపమరయగ ని – రామయమై యున్నది ॥రామా॥

రామా సీతారామా యిదేమో మరేమియు గాకను – యేమనరాకున్నది– కామరాగము లేమి లేకను నామరూప వికారగుణముల – భూమి నిష్ఠల కందరాకను భౌమసన్మోదం బెలర్పగ ॥రామా॥

జననమరణములను జెందకెప్పుడు నిరం – జనము నిరాకారమై – జనా– ర్దనశూలిధాత్రాదియనిమిషమునిజను – ల్వినుతింప నాకారమై॥ యనుపమానమై యాద్యంతరహితమై తనరి యింద్రియాదుల న్గనుగొనరాకను – తనుమనఃప్రాణాది వృత్తుల దగుల కెప్పుడు మిగిలి తానే – ననక నాహంభావ వైకృతమునకు బాల్పడ కలరుచున్నది ॥రామా॥

తఱుగక విఱుగక పెఱుగక కఱుగక మరుగు వరుగు లేకను – చరా – చరరూపమై యజాండకోటుల కెల్ల॥ నిరవు తానైగాకను – పరికింప భావాభావా తీతమై – పరమపవిత్రమై భాసిల్లుచున్నది – ధరణి జలపావకసమీరాంబరము లైదును శబ్దమాదిగ – పరగ తన్మాత్రౌఘభవసంసరణభావ మెఱుంగ కున్నది ॥రామా॥

ఎఱుకచే జనియించు నెల్లలోకములను – యెఱుకే వర్ధనసేయును – మరలి – హరియించు భరియించు వరియించు చరియించు – తరియించ

తానాయెను – అఱనిమిషమంత మహా యుగమును జేయు – మరలి గోష్పదమాత్ర మఖిలధరిత్రిగ – తిరగి మేరువ తృణమునేయును తృణము మేరువగా నొనర్చును– మెఱపువలె కనరాక నరిగెడుయెఱుకజో లేమెఱుగకున్నది ॥రామా॥

కలపోలికను దోచుతెలివి దేహము జగం–బులు బీజ వృక్షాగతి – ప్రకృతి– బలిసినగురుకృపవలన మేలుకున్న – కల మిధ్యయౌ జగతి – తెలివి లేనంత కేవల పరిపూర్ణమై – పొలుపొంద లోపల న్వెలుపల నంతట – చలన మచలము గాక వెలిఁగెడు వెలుఁగులకు వెలుఁగయ్యు వెలుఁగక – కలుఁగకను మలుగకను నలుగక దలుగకను మెలుగకను యున్నది ॥రామా॥

వాసనాత్రయగుణవాసితవృత్తుల – మోసము లేకున్నది – చిద్వి – లాసము లను మించి హాసవాసము లా–భాసము లేకున్నది – దోసరోసముల వేసట లెఱుగక– నీసడింప నిసుమంతాస లేకున్నది – భాసురం బగుశేషగురుకరుణాసమన్విత మంపొదువ పీ – ర్దాసుఁడను రక్షింప భద్రగిరీశుఁడై వెలుగొందునాత్మా ॥రామా॥

3. రాగము – శుద్ధకాంభోజి – ఆదితాళము

పూర్ణమై యున్న దది – నిరాద్యంతవి – స్తీర్ణమై యున్న దది – వర్ణధర్మాశ్రమ నిర్ణయమును లేక – నిర్నినాదభవార్ణ వోత్తీర్ణమై యున్నది ॥పూర్ణ॥

అన్నిటి మిగిలినదీ – తనకు తానై – యున్నపరాత్మ యది – మన్ను నీరగ్గి గాడ్పుమిన్నుల మీరి లావు – సన్నము గాక ప్రసన్నమై యున్నది ॥పూర్ణ॥

సత్తుచిత్తును గానిది – నిత్యమైసద। సత్తురి త్తైయున్నది – చిత్తవై కారికా యత్తుల కందరాక – సత్తామాత్ర ముత్తమోత్తమ మైనది ॥పూర్ణ॥

బిందుకళయు గానిది – అందియందక – సందు లేకయె యున్నది – ఇందునం దనరాక యెందు జూచిన తానై – మంద మానసులకు పొంద శక్యముగాక ॥పూర్ణ॥

యోగముగాని దది – యైహికపర – భోగము లేని దది – రాగద్వేష వియోగసంయోగార్థ – త్యాగమైన రాజయోగభోగ మైనది ॥పూర్ణ॥

రూపము లేని దది – దృగ్దృశ్యభ్రమా – రోపణ గాని దది – చూపుల కందక నిర్లేపక మైనది – చూపు దలఁపు లేనిప్రాపక మైనది ॥పూర్ణ॥

రాకపోకలు లేనిది – యంతర్బహిర్హృ – షీకవిషయిగానిది – యేక మనేకవిలోకలోకాకృతి – వీక గన్పించునెరక లేక నిరాకృతి ॥పూర్ణ॥

ఖండముగాని దది – ఖండాఖండములు – నిండి తానైయున్నది –అండ పిండాండ బ్రహ్మాండకోట్లకు రాట్పి – చందమై దోచుట కండదండైనది ॥పూర్ణ॥

దివనిశములు లేనిది – హరిహరబ్రహ్మ – దివిను తాకర మైనది – భవము నాశము జూడ లవము నెందు దగులక – యవిరళానారతప్రవిమల మైనది ॥పూర్ణ॥

మానము జెందనిది – శాంతమై యవ – మానము నొంద నిది – పూని ప్రకృతిపురుషజ్ఞానాజ్ఞానము లేక – మానితానంద సత్యజ్ఞానాతీత మైనది ॥పూర్ణ॥

త్రిపుటియు గాని దది – యంతరాంతర – త్రిపుటులు లేని దది – జప తపస్వాధ్యాయనిపుణుల కందరాక – యపరిమిత మైనగురుకృప నుపమించునది ॥పూర్ణ॥

వాసన లేని దది – సదా సచ్చిద్వి – లాసము మించినది – భాసురశేషగురు దయాసమన్వితపీరు – దాసపోషితభద్రాద్రీశమై యున్నది. ॥పూర్ణ॥

4. రాగము – భైరవి – అటతాళము

ఈ మూలము లేనిగుర్తెఱిగే శరీరం – బేమి లేదని దెల్పెనె ॥ఈ మూ॥

కోమలిరో యిది కోటిమారులకైన – నేమారకు మనెనే – సద్గురుమూర్తి భామరో యీయుత్తబట్టబయలే కాని – యేమి లేదని పల్కెనె – నామీఁద నెడపక నామహామహునిద – యామృతమును జిల్కెనె – శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

వనజనాభుఁడు సాందీపునిచే సంగ్రహించి – యనుమానమును లేకను–దను పరిపూర్ణుఁడై జనుదేరఁగాంచి రు – క్మిణి యడిగిన వీఁకను – సద్గురుమూర్తి ॥ఈ మూ॥

వనితామణితో నేమనక యూరకుం–డిన సరేనన బోకను – ఉనికి గాంచి మోదమున నీరహస్య – సూచన జేసె నన రాకను – శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

కలలోన దోచినకరి యేమి లేనటు – వలెను లేదని జెప్పెనె – కలకాల

మొకరీతిగా సమస్తలోక - ములను నిండి యొప్పెనె - సద్గురుమూర్తి ॥ఈ మూ॥

పలుకుల నంటక భావము నొందక - వెలయుచుండు ననెనె - తలఁపు నించుకైన తలపోయరాక ని - శ్చలముగ నుండుననెనె-శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

మృగతృష్ణికలయందు నిగనిగఁదోచునీ - రుగ జగదా భాసము - దగుల రజ్జువం దురగము దోచినతె-రగున మాయావాసము - సద్గురుమూర్తి ॥ఈ మూ॥

గగన ప్రసూనము నగుపడ్డపొల్పున - మిగుల చిద్విలాసము - జిగిమీర వంధ్యపుత్రగతి దోచుదృశ్య - దృగదృక్పరీహాసము - శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

సకల దేశములందు సచరాచరములందు - నొకరీతిగా నుండును - సుకరమై యంతట సూది మోప సంది - వ్వక సత్యమై నిండెనె - సద్గురుమూర్తి ॥ఈ మూ॥

అకలంకమై యెడపక సర్వకాలము - వికల మొంద కుండునె - ప్రకటితమై సర్వపరిపూర్ణమై నిలేఽపకమై వెలయు ననెనే - శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

నానావిధముల పుంఖానుపుంఖములురు - మీనాధికము లెన్నియు - మానుగఁబుట్టిన లీనమైన దన-లోన జూడ నన్నియు - శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

ఆ నీరధి యెఱుఁగ లేనటు నీబ్రహ్మాండానీకములు నన్నియు - పూని జనించిన పోయిన నెఱుగక - తానుండుబయ లనెనే - శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

పుట్టదు యెన్నడు గిట్టదు యెందున - ముట్టదు పరికింపగ పుట్టుగిట్టుల కున్కిపట్టై మిట్టిపడు - నట్టియెఱుక చలించగా - సద్గురుమూర్తి ॥ఈ మూ॥

అట్టిట్టుకదలక చట్టువిధంబున - గుట్టుదెలియ దెంచగా - దిట్టముగా గనుపట్టరాక యుత్త - బట్టబయలు మించగా - శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

కాసారతీరసంకాశితభద్రగి - రీశ దివ్యధామము - వాసుదేవతత్వాభాస మాన శ్రీని - వాస మాత్మారామము - శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

శ్రీశేషగురుసత్కృపాసమన్వితపీరు - దాసాభిస్తుత నామము - వాసనరహిత సుధీసంయమీమనో - భ్యాసనిర్విరామము - శ్రీగురుమూర్తి ॥ఈ మూ॥

5. రాగము – సురట – జంపెతాళము

ఈమహాగోప్యంబు నెవ రందఁగలరు – శ్రీమించుసద్గురు స్వామిచే నలరు ॥ఈమహా॥

ఆమహాదేవదైత్యారివిరించిసు – త్రామాదిసురహృదంతర్గతంబు – నీమాన వులు సంగ్రహించ నెంతటివారు – భ్రామిక హరణమై ప్రబలాభేద్యంబు ॥ఈమహా॥

ఇట్టి దట్టి దటంచు నెతిగింపఁగారాదు – పుట్టిగిట్టెడి దానిపోడి మెఱుఁగ కను – చట్టువలెఁ గదలకను సర్వపరిపూర్ణమగు – గుట్టుదేశికుఁజేరి గొలిచి బడయకను ॥ఈమహా॥

తనమహిమ కొంచెమైనను జూపకను లెస్స – తనమహిమ చూపుదానిని నెఱుంగకను – అనరాక వినరాక కనరాక పెనురాక – లను పోకలను జెందకను వెలుంగగను ॥ఈమహా॥

రూపనామక్రియాలాపసల్లాపకా – రోపణంబులచే నిరూపింపరాకఁ – ప్రాఁబల్కు లోఁబల్కు పైపల్కుల నీ్మరి – సూపనిషత్సారమై పర్వు వీఁకఁ ॥ఈమహా॥

ఏవికారము లేక నేవికల్పము లేక – నేవిచిత్రము లేక వీఁక నిఁపొనరు– నేవిలాసము లేక నేవిశేషము లేక – నేవిచారము లేక నేకమై తనరు ॥ఈమహా॥

కాసారతీరసంకాశ మగుభద్రాద్రి – వాస స్వయంపరంభాస మిరవుగను– శ్రీశేషగురుసత్కృపాసమన్విత పీరు – దాసునకు సంతతాభ్యాస మయి దగనూ ॥ఈమహా॥

6. రాగము – కల్యాణి – ఆదితాళము

రండు గనుమని శేషగురుముఖ్యుండు శిష్యుల కన్నది
నిండుకొని బ్రహ్మాండ మెల్లను నిలిచి కనుపడుచున్నది ॥రండు॥

వృష్టికిని శీతోష్ణములకును కష్ట మించుక లేనిది
స్పష్టమై వాగ్భావములకు నభీష్టముల గనరానిది ॥రండు॥

మొదలు కొన మధ్యంబు లేక నమోఘ మచలం బైనది
కదసి ముల్సొర సందు లేకను గన నభేద్యం బైనది ॥రండు॥

జననమరణము లొంద కనిశంబును పరాపర మైనది
ఉనికి దెలియనినరులు కాట్రోప్లలను సొరం జెడిపొయ్యేది ॥రండు॥

తెలివి విశ్వంబున్నదని యాపొళుకు వెఱుగక యున్నది
తెలివి గన్గొని తెలివి వీడియు తెలివి సమయుచు నున్నది ॥రండు॥

గరిమ స్వప్నము మెళుకువను పొడగన్న విధమున గుర్తది
తిరముగను బయలుం గనుంగొని తిరిగియిక రాబోదది ॥రండు॥

రూపనామక్రియలచేత నిరూపణము గారానిది
ప్రాపు దాపై శేషగురుకృప భక్తవశమై యున్నది ॥రండు॥

ఏమిసాధన లేక సద్గురుస్వామిచే గననైనది
సేమమున సద్గతి ఘటించెడు శేషగురుసత్కృప యది ॥రండు॥

తెలివొనర్చిన నిగమములు విన తెలివికే యింపైనది
తెలివిమాలిన యలచవిధులకు తెలియ నిక నేమున్నది ॥రండు॥

షోడశాక్షరియుక్తమయి యీరేడులోకము లైనది
చూడ నేరనిమూఢమతులకు గూఢమై కనరానిది ॥రండు॥

కపటవృత్తిజటాయుతం బగుజపములను గనరానిది
నిపుణతను గురుసమ్ముఖంబున నిమిషమున గనుపడునది ॥రండు॥

గురువనుజ్ఞను గాంచి శిష్యులగూర్చి యుపదేశించెది
తెరవు తొలఁగి బావిలోబడు నెరపధికుని కరణిది ॥రండు॥

కుక్షికొరకై పదరుచును సద్గురువులంటే కాదది
అక్షయస్థితి లక్ష్మగురునికటాక్షమున గన్పడు నిది ॥రండు॥

పరశురామనృసింహదాసుఁడు పరవశంబై యున్నది
గురుతు నెడసిన భాగవతుల కృష్ణదాసున కైనది ॥రండు॥

పూని వరశివరామదీక్షుతు లానతిచ్చినపథ మిది
తాను నేనను భ్రాంతి లీనం బైనగోప్యార్థం బిది ॥రండు॥

తెలిపి శేషగురుండు ద్వాదశి వెలయ తానై యున్నది
తలఁప షోడశి వీడియును పీర్దాసుఁ డచలం బైనది ॥రండు॥

అచలభావము - సంపూర్ణము.

ఓమ్

పరమానంద సుధాలహరి

పూజావిధానము

1. రాగము - శుద్ధ కాంభోజి - ఆదితాళము

మంగళస్నానములు దీర్చిరి - సీతారాములకు ॥మంగళ॥

గంగావాణియు సర్వమంగళనిభులైన స – దంగనామణులు సెలంగ ముదం బెలర్ప ॥మంగళ॥

ఘనవధూవరులఁ బీఠములనూ – కూర్చుండఁబెట్టి – వనితలు హారతు లివ్వగాను – అనువొందునట్టి కరకంకణములు మించి మ్రోయ – గను రత్నకలిత మైనకనకంపు గిండీలతో ॥మంగళ॥

పరిమళించెడుపన్నీరు సంపెంగనూనె – గొని తల లంటుచున్న తీరు – దినకరతేజు లైనజనకజరాములకు – నును పైనసిక్కాపిండి నెనపి నలుఁగుఁబెట్టుచు ॥మంగళ॥

అలివేణు లంత గుమిగూడి – పాటలు పాడుచు – నలుఁగుబెట్టిరి భక్తి వేడి – అలనా డజాదినిలుంపులు వేడు కొన్నందుకు – బలురక్కసుల ఖండింపనె బుట్టినారంచు ॥మంగళ॥

గంగయమున సరస్వతులు – ముప్వురు భక్తి – పొంగు జల మొనచిౕ సతులు – సంగతి బంగారంపుగంగాళముల నింప – శృంగారవతులు నుప్పొంగి దంపతులకు ॥మంగళ॥

విమలవస్త్రముల తడు లొత్తి – కురులార్పి సంభ్ర – మమున కృష్ణాగరుధూప మెత్తి – రమణి చీనిచీనాంబరములు గట్టించిరి చొ – క్కముగ కస్తూరితిలకములు నొసట దిద్దుచు ॥మంగళ॥

భాసుర భద్రశైలమునను – కళ్యాణమంట – పాసనాసీనులై వెలయగను– శ్రీశేషగురు సత్కృపాసమన్వితపీరు – దాసపోషణులైన శ్రీసీతారాములకును ॥మంగళ॥

2. రాగము - సురట - ఆదితాళము

గురుపూజ సేయరే - గురుభక్తవరులార - పరమాత్ముఁడని భావించి - భక్తి సేవించి - పరమానందము నర్థించి - నిరుపమభవవార్ధి తరియింపఁజేయు శ్రీ - గురుపాదయుగళము నెరనమ్మి శ్రీరామ ॥గురుపూజ॥

హృదయ మనిలము దృ - క్పథ మేకగతిగా త - త్పదమునందు గీలించి- శాంతివహించి - సదమలాత్మయై మించి - విదితబుద్ధిపాత్రను - కుదురొనర్చి కర్మసం - పదతైల ముంచి చి - న్మదసుజ్యోతి ముట్టించి - జదిపి విషయ సముదయమును నే - ర్పొదువ నైవేద్యం బొసంగియు - కదసి కామముఖారి షట్కము - జిదిపి ధూపముగా నొనర్చియు ॥గురుపూజ॥

తోర మెలర్ప నా - ధారముఖర సహ - స్రారతాంబుజశ్రేణి - నిలయుఁవై రాణిం - చి రమ్యమహత్కాంతిని - వారణముఖస్రష్టసారసాక్షరుద్రేశుల్ - మీర సదాశివుని - పై రంజిల్లుసన్ని రా - కారనిస్సంగావికారని - రారవనిరాధార నిరహం - కారవేదాగమోపనిష - త్సారభూతంబై యలరు శ్రీ ॥గురుపూజ॥

కొమరుమించినగంగ - యమునసరస్వతి - కమలగాహన మొనరించి- శమము న్వరించి - విమలజ్ఞాతచేమించి - యమనస్క భావులై - యమృతాంశు శిఖినబిం - బములపై శృంగాట - కమున నాసీనులై - యమితుఁడై రవికోటి తేజస్కమున కేవల సత్యచిదఖం - డమున నాత్మారాముఁడై ని - త్యము స్వయం రంజిలు నిరంజన ॥గురుపూజ॥

పరతులసీదళ సరసిజదళముల - సురుచిరోత్పలములను - హింజుల వకుళ - విరజాజిబంతులను - మఱి మల్లెమొల్లలవిరుల చేమంతుల - కరవీర పున్నాగ - సురభూజచంపక - పరిమళిత సుమములను మాల్యాం - బరసుగంధా క్షతల నర్చన - నెఱపి మృగనాభికర్పూరా - గరుమలయజంబుల నలందియు ॥గురుపూజ॥

భాసురేక్షురసాసు - మాసవసపిఃద - ధీసుధాన్వితముగను - పంచా మృతము భ - క్తి సమర్పించియును వాసుదేవ గోదావ - రీసరిత్తట భద్రాద్రీశికరా

వాస – శ్రీశేషగురోసత్కృ – పాసమన్విత పీరుదాసో – పాసనాకరభవవినుత సీ – తాసమేతుఁడు నాగయాఖ్యుస – దాసురక్షణ జేయు శ్రీహరి ॥గురుపూజ॥

3. రాగము – మోహన – త్రిపుటతాళము

పూజ యొనర్పరె – పొందుగ సద్గురు – రాజశిఖామణికి ॥పూజ॥

భూజనాన్వితదోషరాజి నివారింప – రాజితశ్రీపదాంభోజయుగమునకు ॥పూజ॥

స్వాంత మనిలము ల – క్ష్యాంతమేకముజేసి – సంతసమిరవొందగ – వంతుకెక్కినభగవంతుఁడనుచు గంధా – క్షింతల బంతుల చేమంతివిరులతోను – సంతతవేదాంతరసాంతమ – హంతశాంతచింతాతృటనా – త్యంతవిమలకాంతి కలాపా – నంతునిచరణాంతయుగంబును ॥పూజ॥

సుందరముగ నర – విందతులసీదళ – బృందవకుళములను – కుందమల్లి కామకరందయుతోత్పల – మందారచంపక మాలతీసుమముల – వందితమౌనేందు ధరాద్యర – విందభవ పురందరహృద్యా–నందు డిందు నం దలరారుఁ – డెందము నానందము జెందగ ॥పూజ॥

సౌరభాగరుఘన – సారమలయజక – స్తూరిలేపను జేసి – పూరితదధిఘృత–క్షీరేక్షురసాన్విత – సారపంచామృత మే – పార సమర్పించి – సూరిజనాధారవికారవి–దారధీరమందార నిరారవ – సారాసారనిష్పారాపారా – వారుని కనులారగ తీరుగ ॥పూజ॥

పొంగుచు ముయ్యేటి – సంగమస్థలి నాఙు – చెంగల్వములతుదను – రంగుగ నాసహస్రాంగకమలమధ్య – నింగి తెఅంగు వెలుంగు నిరంగుడై – సంగతి మీరంగ నపాంగో – త్తుంగసంగలింగభంగ – రంగదంతరం గేశుఁ గురు – పుంగవు సత్సంగు నసంగుని ॥పూజ॥

భాసురగోదావ – రీసరిత్తటభద్రా – ద్రీశిఖరమునందు – వాసుఁడైనట్టి సీతాసమేతానందవి – లాసతత్త్వైక్యమౌ – శ్రీశేషగురోచిద్వి – లాసా వాసననిర్భాసా–త్మాసమానదాసోల్లాస – శ్రీసతీసనాథా హరిపీ – ఠ్దాసమనోభ్యాసుని హాసుని ॥పూజ॥

4. రాగము - భైరవి - అటతాళము

శ్రీనివాసునకు ప్రజ్ఞాన ప్రభాసునకు - నానాజగన్నుతోల్లాసునకును - ఆనందశుభదసంత్రాణైకదాసునకు - మౌని వ్రజాంతర్ని వాసునకును ॥జయ మంగళం నిత్యశుభమంగళం॥

కొమరొప్ప నాల్గురేకులను చతుర్వ-ర్ణసమితిచే నాధారచక్రమునను - అమరు దంతిముఖరూపమునను యధీశుఁడై - రమణించునిత్యనిరామయునకు ॥జయ॥

ఆఱురేకులచేత నలరుస్వాధిష్ఠాన - సారసంబున షడక్షరయుతముగ - నారయ విశ్వసృష్టికారణపద్మజా - కారుఁడనదగునిరాకారునకును ॥జయ॥

పదిరేకు లమర నింపొదువ మణిపూరకా - బ్జదశవర్ణోపేతసదనమునను- విదితాఖిలావిత్రప్రదుఁడై వెలుంగు చి - న్మదపయోనిధి యైనమురవైరికి ॥జయ॥

తరలితద్వాదశదళ యుతానాహతాం - బురుహాధిదైవమై పొందుమీర - సరవి ద్వాదశవర్ణభరిత మగునందునీ - శ్వర రూపమున వెల్గుపరశివునకు ॥జయ॥

పదియాఱుదళము లింపొదువ షోడశవర్ణ - సదనమైన విశుద్ధచక్రము నను - పొదలుజీవాకృతిఁ పూర్ణపరబ్రహ్మ - సదమలం బగువిశ్వసాక్షి కెపుడు ॥జయ॥

రెండురేకులు గల్గు పుండరీకమునం ద - ఖండమై హంక్ష మక్షరయుత ముగ - నిండుతేజము నూర్ధ్వకుండలిని మించి త్రై - మండలాంతపరాత్మమండితు నకు ॥జయ॥

ఆరూఢిగ సహస్రారపద్మాంతరోం - కారనాదంబు విస్తారింపగ - శ్రీరమ్యమై ప్రకాశించుగురునకు నిర్వి - కారనిస్సంగ నిరారవునకు ॥జయ॥

కాసారతీరసంకాశ మగుభద్రాద్రి - వాసుడై తగు జానకీశునకును - శ్రీ శేషగురుసత్కృపాసమన్వితపీరు - దాస మనోంబుజోల్లాసునకును ॥జయ॥

5. రాగము - సురట - ఆదితాళము

శ్రీరామచంద్రునకు మంగళం - సీతాసమేతునకు మంగళం ॥శ్రీరామ॥

సూరిజనవ్రజమందార భూరుహవిశ్వా - ధారచిదాత్మునకు మంగళం ॥శ్రీరామ॥

భర్మచేలము కటిభాగంబున – నిర్మలద్యుతిమహనీయంబున నర్మిలి రంజిల్ల ము - హుర్ముహుస్స్వయంజ్యో - తిర్మయ మహాత్మకు మంగళం ॥శ్రీరామ॥

పంచభూతముల న్విభేదించియు – పంచశక్తుల నిరాకరించియు – మించి మండలము ల్లక్షించి మిగిలి శో - భించు పరాత్మునకు మంగళం ॥శ్రీరామ॥

వెలయు త్రివేణిసంగమంబున - పొలుపొంద నతుల విశ్రాంతంబున - జలధినడుమ - నీజలదమధ్యస్థతటి - దలఘు ప్రకాశునకు మంగళం ॥శ్రీరామ॥

తరణినసహస్రకోటితేజంబున – పరిపూర్ణసహస్రారపద్మంబున – సిరిమించు మహామేరుశిఖరమున న్వెలుఁగు - పరమాత్మునకు జయ మంగళం ॥శ్రీరామ॥

మూడుమూర్తులు తాను ముఖ్యంబుగ – మూడులోకములం దశక్యంబుగ– నాడింపుచున్న గొనియాడఁగ రానివిశ్వ – క్రీడావినోదునకు మంగళం ॥శ్రీరామ॥

శిరమున న్గిరీటము నిరవొందగ – నురమున కౌస్తుభమణి – వెలుగొందగ విరివిగ నవరత్నాభరణకాంతులు దిశల - భరితమై యలరు సామికి మంగళం ॥శ్రీరామ॥

భాసుర భద్రాద్రివాసాంతమై వాసుదేవుఁడు సన్మహాశాంతమై – శ్రీశేషగురు సత్కృపాసమన్వితపీరు - దాసాభిస్తుతునకు మంగళం ॥శ్రీరామ॥

6. రాగము - సౌరాష్ట్ర - ఆదితాళము

జానకీశ్రీరాములకు జయమంగళం
సత్యజ్ఞానానందులకు నిత్యమంగళం ॥జానకీ॥

మానుగను పాలు నీళ్ళు పూని యేకమైనరీతి
జ్ఞానాజ్ఞానరూపులై లోకంబుల సృజించినట్టి ॥జానకీ॥

పంచవర్ణచిత్తరువుచే మించిన యంతఃపురమునం
దంచితానందలీల వర్తించు నాదిదంపతులకు ॥జానకీ॥

ఏడుచుట్ల కోటలోను - ఎలమి పువ్వులతోటలోను
క్రీడావినోదంబులను - జోడుగూడి యాడునట్టి ॥జానకీ॥

గంగయమునసరస్వతి - సంగమున రమ్యమైన
బంగారుమేడలోపలను - శృంగారంబై యలరునట్టి ॥జానకీ॥

ఆణిముత్తెములచేర్ల - యపరంజిడోలికయందు
జాణలైశయనించిసొంపె - సగ నుయ్యాలలూగునట్టి ॥జానకీ॥

ముమ్మూలకోనలోపలను - తమ్మిరేకు లాకుతుదను
నెమ్మియలరునా సహస్రా - రమ్మునఁజెన్నొందునట్టి ॥జానకీ॥

చేతనాచేతనమై స - ర్వాతీత మోక్షశ్రీపర
నేత సంవిన్మయస్వయం - జ్యోతిర్మయానందులైన ॥జానకీ॥

ఎల్లలోకములను శో - భిల్లునట్టి శ్రీసత్తెన
పల్లెవాసులై యెప్పుడు - తల్లిదండ్రులై రక్షించు ॥జానకీ॥

వనమా సుబ్బారాయదాసు చెప్పిన మంగళహారతలు

7. రాగము - ధన్యాసి - చాప్ తాళము

మంగళం బనుచు పాడరె - గురుపుంగవునకు ॥మంగళం॥

అంగనామణులెల్ల లింగభంగునకును నింగితముగ ॥మంగళం॥

ఇందు నందు నెందు జూచిన - పొందుగను భక్త - బృందహృదయములను గాంచిన - గ్రందుకొని సహస్రారమందు జూడగాను బ్రహ్మా - నందముగను క్రిందుమీఁదు సందులేక - యున్నవానికి ॥మంగళం॥

ఆఱు విడిచి యాఱు గడచియు - నామీఁద మనో - మారుత మేకంబు జేసియు - ధీరులగుచు బాగుగ ముయ్యేరు గడచి రెంటినడిమి - దారి దెలిసి మేరుశిఖరి జేరి యచట గురువరునకు ॥మంగళం॥

ఆఱుచక్రములను మీఁదుగ నిరువదొకవేయునా – ర్నూఱుమార్లు చేరి కొలువఁగ – సారెసారెకును తదీయసారసముల మీటి మీరు – కోరికలను బార దోలి – వేరులేనిగురుని జేరి ॥మంగళం॥

నాదుబిందుకళల మీరుచు – మోదముతో హంస – పాదు దెలిసి యోల లాడుచు – వాదభేదములను విడిచి – రాదు పోదు లేదటనక – యాదియంత్య శూన్యనిర్నినాద మైన గురున కిపుడు ॥మంగళం॥

అండపిండాజాండ మెల్లను – వ్యాపించియు తా – ఖండాఖండమై గాకను– నిండుమున్నీటిమీద – పుండరీకంబునం ద – ఖండమై వెల్గుచు తా – నిండిన చిన్మండితునకు ॥మంగళం॥

భాసురముగ భద్రశిఖరిని – వెలసినశ్రీని – వాసుదయను చాలాచేకొని – దోసరోసములను నీవు రోసివేయు మనుచు సుబ్బయ – దాసునకును దెల్పి హృన్ని వాసుఁడౌ పీర్దేశికునకు ॥మంగళం॥

8. రాగము – సురట – అటతాళము

నామనంబున పరంధామసద్గురు నీకు మంగళం॥
శుభమంగళం॥ శుభమంగళం॥ శుభమంగళం॥

సత్యాసత్యరహిత నిత్యనిరామయ ॥శుభమంగళం॥
అండ పిండ బ్రహ్మాండాతీత నీకు ॥శుభమంగళం॥

నాదబిందుకళాభేదరహిత నీకు ॥శుభమంగళం॥
పంచతన్మాత్రౌఘ పంచభూతాతీత ॥శుభమంగళం॥

అంగవిలక్షణ లింగభంగ నీకు ॥శుభమంగళం॥
గంగయమున వాణి సంగనిలయ నీకు ॥శుభమంగళం॥

మర్మము వీడ షడూర్మి రహిత నీకు ॥శుభమంగళం॥
నిర్వాణాకర మైనసర్వపూర్ణ నీకు ॥శుభమంగళం॥

భాసురభద్రాద్రి వాసుదేవ నీకు ॥శుభమంగళం॥
సతతసుబ్బాఖ్య పాలిత పీర్దేశిక నీకు ॥శుభమంగళం॥

9. రాగము - మధ్యమావతి - జంపెతాళము

లాలి రామనృపేంద్ర రక్షితకరీంద్ర
లాలి సుయశస్సాంద్ర లాలీ నృపేంద్ర ॥లాలి॥

పాలమున్నీటిలో బాగుమీరగను - మేలైనకుండలీ మేనిపై దగను - నీలనీరద కాంతి నెమ్మి వెల్గగను - నిర్మలాకృతి యోగనిద్ర నొందగను ॥లాలి॥

సప్తవార్ధులనడుమ చెలఁగి వేడుకను - సప్తసుద్వీపాగ్ర సరణి చూడగను- తప్త హేమమయ సౌధాంతరంబునను - తప్తవసుపాత్రవిద్రుమహార తివ్వ ॥లాలి॥

అనువుగను గంగాయమునసరస్వతులు - గొని వేడ్క చల్లెదరు కుసుమసంతతులు - దనరు నిరువంకల సుధాంశాహర్పతులు - మొనసి వీచెదరు ముద మొప్ప చామరలు ॥లాలి॥

పంచవర్ణముల గర్భాగారములను - పంచవేశ్యాంగనల్ బహువినోదమును- పంచలోహవిచిత్ర పళ్లెరంబునను - వాంఛ యింపెసగ నీవాళు లివ్వగను ॥లాలి॥

కరమొప్ప వైకుంఠ పురసౌధమందు - పరిగాణిముత్యాల సరుల సేర్లందు- గరిమ చారుపసిండిఘనడోలికందు - సిరితో వసింప నూచెద రతివ లందు ॥లాలి॥

హరిహరబ్రహ్మేదు లాసుర ల్మునులు - గరుడగంధర్వకిన్నెరకింపురుషులు- నిరతమును వినుతింతు రెవనికీర్తనలు ఒరు లెఱుగరా రట్టివాని వర్తనలు ॥లాలి॥

ఘనసారచందనాగరుసమన్వితము - అనువొంద మృగనాభి యిక్షుకర్దమము- కనకపళ్లెరమందు నునిచి - సమ్మదము - గొని యొసంగిరి సురాంగనామణివ్రజము ॥లాలి॥

గోదావరీసరిత్కూలభాగమున - కొమరారుభద్రాద్రి కుధరసౌధమున - శ్రీదేందుకాంతమణిశయ్యమధ్యమున - వైదేహి పాదంబు లొత్త మోదమున ॥లాలి॥

భాసురాద్వయచిద్విలాస మేర్పడను - శ్రీశేషగురుకృపాంచల మెలర్పగను- వాసుదేవబ్రహ్మ వర్ణింప తగ నుపాసింపగా పీరుదాసుఁ డింపుగను ॥లాలి॥

వనమా సుబ్బారాయదాసు చెప్పిన లాలిపాట

10. రాగము - బిళహరి - అటతాళము

లాలి యనుచు పాడరే - లలనలు మీరు ॥లాలి॥

లాలి లాలి యనుచు మీరు చాలగా నిశ్చలత చిన్మయ – లోలులై చలనమును వదిలియు కీలుదెలిపినగురునిఁ జేరి ॥లాలి॥

పంచభూతముల మించి – సంచితకర్మ – మంచితనంబుగను ద్రుంచి – మించి కోశాపంచకము గమకించి శక్తిపంచకము భే – దించి ముక్తిపంచకము సా – ధించి వంచన లేక గురునకు ॥లాలి॥

రెంటి రెంటిని దెలిసియు – పైగాను నా–ఱింటిని గీటణఁచియు – మంటి మంటిమధ్యమ తా నంటియంటక యున్న గురు నఱ – గంటిచూపులఁ జూచియును మూడింటితుద ముక్కంటినిం గని ॥లాలి॥

నాదబిందుకళలను–పాదుగనుండి – ఖేదమోదము లేకను – వాదభేదంబుల నడంచి యనాదియై యాద్యంతము లనే – భేదభావము లేక నపరిచ్ఛేదమైయున్న పరమాత్మకు ॥లాలి॥

భాసురభద్రాద్రిని - వెలసినశ్రీని - వాసునిదయ చేకొని - దోసముల నెడబాయగా పీర్దేశికదయాస్ఫూర్తిసుబ్బయ - దాస హృద్వనజాంతరైక నివాసుఁ డగు శ్రీరామగురునకు ॥లాలి॥

11. రాగము - బిళహరి - అటతాళము

జోజోజో గోపాలకృష్ణ – జోజోజో కోమలరోచిష్ణ – జోజోజో దయాగరిష్ఠ– జోజోజో కృష్ణా॥

వనరాశినడుమ కృష్ణాశ్రయంబునను – ఘనత సూక్ష్మ ద్వారవతిపురంబు నను – కనకంపు మేడలోపల గోపికలును – గరిమ షోడశసహస్రములు గొల్వగను ॥జో॥

నవరత్న సంఘటితమై వెలుంగగను – నాలుగుస్తంభాల మంటపంబునను–

తవచాతుర్వాక్యార్థ\&తతి గొలుసులుగను - తత్త్వమస్యర్థ మొకతొట్టె జేసియును ॥జోజోజో॥

కన దున్మనిమనోన్మని రూపవతులు - నొనర రుక్మిణి సత్యభామకామినులు- తనవిదీర వసించి రాత్మకేశవులు - మనసుదీరగ నూచి రందు నుయ్యాలలు ॥జో॥

పంచకన్యలు చామరములు వీవగను - పంచకర్త లధిక్రమించి-వేడుకను- పంచవాద్యములు శ్రీమించి మ్రోయగను - పంచామృతము విశ్రమించి గురియగను ॥జోజోజో॥

తనకిశోరమటంచు తగని మోహమున - చనువుమీర యశోద యత్యాదర మున - తనయు నెత్తుక ముద్దులాడ హర్షమున - ఘనత నుయ్యాల లూచె గగనాంతరమున ॥జోజోజో॥

సనకాదిఋషు లుల్లాసమున నుతింప - అనసూయారుంధతులును నివా ళింప - అనిమిషౌఘము ప్రసూనాళి గురియింప - మొనసి దిక్పతులు దిక్కులను పాలింప ॥జోజోజో॥

భాసిల్లుశ్రీసత్యభామ పురమున - శ్రీసత్యభామ రాధా సహితముగను - వాసుదేవ ప్రసన్నవరద మాయెడ ను - ల్లాస మొప్పగ పీరుదాసు నేలగను ॥జో॥

12. మేలుకొల్పు - భూపాలరాగము - అటతాళము

మేలుకో చిత్తమ మూలములే నింద్ర - జాల మైహికమని మేలుకో - బేలవై విషయవిలోలత జిక్కక - మూలము దెలుసుక - మేలుకో - మనస ॥మేలుకో॥

జ్ఞానార్కుఁ డస్త్రాద్రి లీనమై గ్రుంక న - జ్ఞానధ్వాంతము గ్రమ్మె మేలుకో- పూని శమాదికంజానీకములు తేజో - హీనమై ముకుళించె మేలుకో ॥మనస మేలుకో॥

ధృతిలేక విషయసంతతు లనువిహంగముల్ గతిమాని శయనింప మేలుకో- కృతకార్యవిషయార్థతతు లనుమనుజసం - గతి మాని నిద్రింప మేలుకో ॥మనస

మేలుకో॥

క్రూరగుణము లనుఘోరమృగంబులు – గేరుచు నటియింప మేలుకో – వారక కామాదిచోరకానికర సం – చారకమున ధృతి మేలుకో ॥మనస మేలుకో॥

పరమగురూక్తసుస్థిరలక్ష్యమున మది–బరపి నిర్మల మతి మేలుకో – అరయ శమాదివిస్ఫురదిందీవరములు – బరువడి వికసింప మేలుకో ॥మనస మేలుకో॥

లలిమీర హృన్నభోవళిని చిత్కళ లను – వెలుగగ దారలు మేలుకో–విలసిత పూర్ణమంజులజారిపూర్ణమం – డలము ప్రకాశింప మేలుకో ॥మనస మేలుకో॥

విమలసదిందుబింబము విరాజిల్లగ – తమసెల్ల విరిసెను మేలుకో – గమకించి మున్నీటికడ తూర్పు న్వేకువ – సుమతి చుక్కబొడిచె మేలుకో ॥మనస మేలుకో॥

శిఖరముపై నూర్ధ్వముఖమై వేకువ నభి – ముఖమై కోడి గూసె మేలుకో– అఖిలదిగజ్ఞాధ్వాం – తఖరావృతము పరా – ఙ్ముఖమై బోవ సాగె మేలుకో ॥మనస మేలుకో॥

శుకపికాదిఖగనికరధ్వానము రేచి – ప్రకటించె ప్రణవమై మేలుకో – ప్రకృతిజాతము లగువికృతి చెంగల్వలు – ముకుళించె సన్మతి మేలుకో ॥మనస మేలుకో॥

భ్రూమధ్యోదయపూర్వభూమీధరమున ప్ర – జ్ఞామిహిరుఁడు దోచె మేలుకో– శ్రీమించుకాంతిహృద్వ్యోమారూఢుఁడై – భూమార్కుఁ డలరారు మేలుకో ॥మనస మేలుకో॥

వెలయు నాధారాదిజలజము ల్వికసించె – జలజభవాండమున మేలుకో – మలినమెల్ల బాసి యలపట్టపగటి బయలు నీవై ధీరత మేలుకో ॥మనస మేలుకో॥

భాసురభద్రాద్రివాసుఁ డైన శ్రీని – వాసునిపదసేవ మేలుకో – శ్రీశేషగురు సత్కృపాసమన్విత పీరు – దాసుఁడు మేలొంద మేలుకో ॥మనస మేలుకో॥

పూజావిధానము సమాప్తము.

ఓమ్

పరమానంద సుధాలహరి

శ్రీ భద్రాద్రి మజిలీలు

కందార్థములు

శ్రీభద్రాచలరామ వి – భో భవ్యకృపాకటాక్ష – పూర్ణప్రాప్తి – ప్రాభవమున నిజదర్శన – లాభము నొందుటకు ముక్తి – లాలసబుద్ధిన్ – రామమంత్ర – ఫలసమృద్ధిన్ – లోభిత విశ్వ చి – దాభాసమై పరి – శోభిల్లునట్టి ధ – రాభవపతి భక్తి – లాలసబుద్ధిన్ – రామమంత్ర – ఫలసమృద్ధిన్ ॥ 1

పరగుస్వభానాహ్వాయ వ – త్సరమున ఘనచైత్రశుద్ధ – సత్ప్రతిపత్తిన్ – పరమదయాంభోనిధి యగు – హరినామస్మరణ చేతా – నంద మింపొందన్ – వెడలి బ్రహ్మానందము జెందన్ – నిరుపమభవసా–గరము తరింపగ – పరమపావనుఁ డగు – భద్రాద్రీశుని – గొల్వా – నంద మింపొందన్ – వెడలి బ్రహ్మానందము జెందన్ ॥ 2

వరసత్యభామపురమం – దిరుఁ డగు గోపాలమూర్తి – దివ్యకృపావి – స్ఫురణన్ సకుటుంబముగా – వరభద్రగిరీంద్ర యాత్ర – వరలు సుభక్తిన్ – నిత్యము శోభ – స్కరసద్యో ముక్తిన్ – బొరయుటకై యట – దరలి నందిగామ – పురము దాటి గుడి – పూడిమాధవుసేవ – వఱలుసుభక్తిన్ – నిత్యము శోభ–స్కర సద్యోముక్తిన్ ॥ 3

అట తర్లి కూరపాడను – పుట భేదనవాసుఁ డైన – పురుషోత్తము వి – స్ఫుటకాంక్ష సన్నుతింపుచు – పటుతరపరతత్వ సరణి–భావ మూహించి – విజ్ఞాన ప్రభావము నెంచి – చటు లత – గడచి యం – తట తాళ్ళూర వసించి – వటపత్ర శయను హృ – త్పుటమున సద్భక్తి – భావ మూహించి – విజ్ఞాన ప్రభావము నెంచి ॥ 4

ఆవూర భోజనంబులు – గావలయు నటంచు నిల్వ – గా సజ్జనుఁడౌ –

ఈవూరివీరనాఖ్యుఁడు గావలసినవిందుఁ జేసి – గారవించిననూ – బ్రహ్మానంద–పూరితముననూ – గోవింద పాదరా – జీవసేవకులమై యావూరు గడచి ప – రాత్మ జ్ఞాన గోష్ఠి – గారవించిననూ – బ్రహ్మానందపూరితముననూ॥ 5

పరసయును, బలుసుపాడును – వరలింగాపురము దాటి – వచ్చుచు సీతే – శ్వరుపాదయుగము హృదయాం – తరమున గీల్కొల్పి భజన – తత్పరత్వము నన్ – మెలగుచు సుధీ – హృత్పవిత్రమున – నిరువంద నంతలో – ధరణికోటకు జేరి – వరలు వేంకటలక్ష్మీవాసమున పరాత్మ–తత్పరత్వమున – మెలగుచు సుధీ–హృత్పవిత్రమున ॥ 6

ఆరాత్రి నిలచి పరమా – త్మా రాముని తలపునుంచి – తన్నగరాధ్యా – గారుఁడగురామలింగపు – రారిన్ధ్యానించి సుప్తిరతి శయనించి – యంత ప్రభాత–స్థితిని మేల్కాంచి – వారనిభక్ష్యమరా–వతి క్రౌంచాద్రీశుని – నారూఢిఁ గొని యాడి–యాత్మయోగసుప్తి – రతి శయనించి – యంత ప్రభాత – స్థితిని మేల్కాంచి॥ 7

విమలం బగుకృష్ణానది – రమణీయంబుగను గాంచి – రాజితబుద్ధి – క్రమసరణి నుత్తరించియు – సుమతులు సద్భక్త వరులు – సుగుణులు గూడి – చవిటికల్లుగ్రామము వీడి – కమలాక్షునిపాద – కమలము లనవర – త మెద నిల్పి యుపాస – న మొనరింపుచు సుధీ – స్తోమము – గూడి – చవిటికల్లుగ్రామము వీడి॥ 8

బిందునినాదకళాగ్రము – నందు సహస్రాంతసత్ప – రాత్మారామున్ – డెందమున నేమరక నభి – నందింపుచు ప్రకృతిభావ – మంతయు విడచీ – కంచికచర్ల – నంతలో గడచి – పొందుగ జుజ్జూరు–పురము ప్రవేశించి – యం–దోగిరము వేడ్క – నారగించి కుటిల–మంతయు విడచి – కంచికచెర్ల – నంతలో–గడచి ॥ 9

అరయ సదాధారాబ్జము – ఖరషట్కంజాంతమై ప్ర – కాశించుచతు – స్సరణీకనిలయసంవి – త్పరమాత్మారామ మోద – పరవశముననూ – అల్లూరు వే–గిరమే దాటుచును – పరుషతోడ పెద్ద – వరము గడచి యారా – తిరి వెట్టి పాలెమన్ – పురిని నిద్రించి చి – త్పరవశముననూ – అల్లూరు వేగి రమే

దాటుచును॥

మరునాడు మేలుకని శ్రీ - హరినిన్ ధ్యానించి లేచి - హర్ష మెలర్పన్ - పరతెంచి గోపవరమున్ - పరికింపుచు రామచంద్రు - భజన - జేయుచునూ - మాధవు గరుడ - ధ్వజునిఁ బాడుచును - గరిమతోడుత చొప్ప - కట్టలపాలెము- బరగు రాజుల దేవి - పాడు దాటి రామ - భజన - జేయుచునూ - మాధవు - గరుడ - ధ్వజుని బాడుచునూ ॥ 11

చనుదెంచి గోపవీ డం - దున భోజనముల నొనర్చి - తోషణమలరన్ - జనులందరు హరి నెద దల - కొని సీతాపతి ముకుంద - గోవిందా యనుచూ - భద్రద్రిరా - ఘువునిఁ బేర్కొనుచు - దనరుకొమెరగ్రామ - మును దాటి యవ్వల- పనిఁబూని పోయి గం - పలగూడెమును జేరి - గోవిందా యనుచూ - భద్రాద్రిరా- ఘువునిఁ బేర్కొనుచూ ॥ 12

తరువాత కైరవారి, య - పరవారధిఁ గ్రుంకినంత - పక్షులు వృక్షాం - తరములసమాశ్రయించెను - పరితమసము దిశల గవసె - పటుతరముననూ- మింటను తారా-చటులుప్ప తిలను - హరి నెద నిడి యొకరా-తిరి యెడ నచ్చట- వఆలి యోగనిద్రా - పరతఁ బరుంటిమి - పటుతరముగనూ - మింటను తారా- చట లుప్పతిలను ॥ 13

అరుణోదయమున మేల్కని - నరహరి! వైకుంఠ! శౌరి! నారాయణ! శ్రీ- హరి! దామోదర! యనుచును - పరిపరివిధముల మురారి - భజనఁజేయుచునూ- కదలి యెరుకం - పాడు దాటుచును - గురుతుమిగుల ముష్ఠి - గుంట గడచి రమా - వరుని దర్శింపగ - తిరువూరు జని రామ - భజన - జేయుచునూ కదలి యెరుకంపాడు దాటుచునూ ॥ 14

తిరుపూర బంధుగృహముల - మఱివిందులనారగించి - మగుడి కదలి యా - సరణి నరుదేర విపినాం - తరమున గోవిందనామ - ధ్వని పిక్కటిలనూ- కుప్పెనగుంట్లం - దున మోదమునను - సరసిజాక్షునినామ - స్మరణదప్పక నారా - తిరి శయనించి క్ర - మ్మర శ్రీహరినామ - ధ్వని పిక్కటిలను - కుప్పెన గుంట్లం - దున మోదమునను ॥ 15

వనమాలిని సేవింపుచు – పెనుమల్లెను వేగ దాటి భీకర గహనం – బున త్రోవ లింగగూడె – మ్మును బూరగగూడె మపుడె – ముందుగ దాటీ – సర్వజన బృందముతోటి – చనువు మీర నర – సాపురపుతటాక – మున గ్రుంకి – భోజన–మ్ము లొనర్చి – యట లేచి – ముందుగ దాటి – సర్వజన – బృందము తోటి॥

చనుదేరునెడను మధుసూ – దన! గోవిందాయటంచు – దలచుచు విపినం – బున చిత్రతరువు లెన్నుచు – పనుపడి యట చాపరాళ్ళ – పల్లెఁ – జేరు కొని – నిలచి రాత్రి – చల్లగాలికిని – వనజనాభుని డెంద – మున నిడి శయనించి–యును నిద్రజెంది మే – ల్కనియుఁ జాపరాళ్ళ – పల్లె జేరుకొని – నిలచి రాత్రి చల్ల గాలికిని ॥ 17

దనుజాంతక విష్ణు జనా–ర్దన గోవిందా యటంచు – దలపోయుచుకీ–ర్తనములు జేయుచు శీఘ్రము – గనుముల్క లపల్లెఁ జేరి – కమనీయముగనూ–ఓగిరము ల – క్కడ భుజించియునూ – జను లంత గూడి కా – నన మార్గమును బట్టి – చనుచో భూరుహముల – ఘన మెన్నుచును ప్రేమ – కమనీయముగనూ–ఓగిరము ల – క్కడ భుజించియునూ ॥ 18

వనజాక్ష! విష్ణు మధుసూ – దన శ్రీపతి యంచు నామ – తతిఁదలచుచు కీ – ర్తనములనుడువుచు మోదం – బున కిన్నెరసానిఁజేరి – ప్రొద్దుక్రుంకిననూ–నిశీథవే – ళను జనౌఘమును – కనకాంబరధరుని – మనము లోపల నిల్పు – కొని నిద్రఁజెంది మే – ల్కనియు వేకువ లేచి – ప్రొద్దుక్రుంకిననూ – నిశీథవే – ళను జనౌఘమును ॥ 19

అంతట శ్రీహరిభక్తి – స్వాంతంబున దృఢమొనర్చి – సకలజనంబుల్ – దంతెలబోరునుఁగడచియు – సంతసమున భద్రగిరియు – సామీప్య మనుచూ – శిఖరచక్ర – ధామము – గనుచూ – కొంత నడచి బూర – గుమ్మలపాడు ని – శ్చింత గడచి య – త్యంతమోద మెలర్ప – సామీప్యమనుచూ – శిఖరచక్ర – ధామము – గనుచూ ॥ 20

సదమలమై పావనమై – పొదలు మహాగౌతమీప్ర – పూరితమగు త–న్నిదిఁ గడువేడుకఁగనుకొని – విదితముగను స్నానపాన – విధు లాచరించి – బ్రహ్మ

నంద – సుధను వరించి పదపడి శ్రీరామ – పదపద్మయుగళము – ముదమున సేవింప – హృదయము నిర్మల – విధు లాచరించి – బ్రహ్మానంద – సుధను వరించి ॥ 21

ముకుళితకరసారసులై – యకుటితభక్తిప్రవర్ధ – నైకమనమునన్ – ప్రకట మగు భద్రశైలము – సుకరంబని చూచి మ్రొక్కి – శోభస్కరముగా – సమస్తదు – ష్కృతమోచనముగా – అకలంకభావులై – యారోహణముంజేసి – సకలజనంబులు– స్వామిని దర్శింప – శోభస్కరముగ – సమస్తదు – ష్కృతమోచనముగా ॥ 22

దేవాలయము ప్రదక్షిణ – గావించి సమస్తనామ–గణ దేవతలన్ – సేవించి రామలక్ష్మణ – శ్రీవైదేహులను వేగ – చిరభక్తితోను – కనులార ద – ర్శించి మ్రొక్కియును – కేవలముగ వాసు – దేవుని దేవాది – దేవుని సేవించి – భావము రంజిల్ల – చిరభక్తితోను – కనులార దర్శించి మ్రొక్కియును ॥ 23

కలియుగవైకుంఠం బన – వెలయగ సర్వోత్సవంపు – విభవమెలర్పన్ – పొలు పొందుసర్వరాష్ట్రం–బుల చాతుర్వర్ణ్యజనులు – భూరిహర్షమునన్ – జూడ చూడ – చారురమ్యమున – కలసి సీతారామ – కళ్యాణోత్సవము – తలపోయ నేరికి – తరము – గాదనిచూడ – భూరిహర్షమున – చూడఁ జూడ – చారురమ్య మున ॥ 24

ఈనాటికి రామునిక – ళ్యాణముదర్శింపఁగలిగె – లాలితముగఁ బ్ర–జ్ఞాన సుసిద్ధిం జెందితి – మానితశ్రీశేషయార్య – మండనుకరుణన్ – పీరుదాసా – ఖ్యుండ విస్ఫురణన్ – మానుగ భద్రాద్రి – మజిలీలు – జేసితి – భానుతారశశిగ– ప్రకటింప సద్గురు – మండనుకరుణన్ – పీరుదాసాఖ్యుండ విస్ఫురణన్ ॥ 25

* * *

సీ॥ ఉత్తమపురుషుఁడౌ – నుపనిషద్బ్రహ్మ దే
శికనాధుకారుణ్య – సిద్ధుఁడైన
పరిపూర్ణనిర్గుణ బ్రహ్మ తన్మాత్రుండు
రంగరాజాచార్య – రమణశిష్యు

దసదృశాద్వయనిశ్చ – లానందదివ్యప్ర
భాలక్ష్మణాచార్య – భక్తుడైన
నిత్యసత్యాఖండ – నిర్మల పరమాత్మ
శ్రీశేషయాచార్య – శిష్యుడైన

ఆ॥ తత్పదాచన్ నేప్పి – తార్థినై యుండి నే
నస్మదీయ రామ – గురునిమీద
నంకితం బొనర్చి – నాఁడ రక్షింపగా
నయ్యనుజ్ఞ మౌళి – యందు నుంచి.

మ॥ పరిపూర్ణాచలనిర్నినాదనిరఘు – బ్రహ్మప్రమోదామృతో
త్కరసంప్రాప్తమనీషినై పరమస – త్కావ్యంబు నుద్యత్కృతిన్
సరసోక్తిప్రవ్రజసూనమాల్యముగ ను – త్సాహంబునం గొమ్ము స
త్కరుణప్రోవము వాసుదేవ గురుసా – క్షాద్బ్రహ్మనిష్ఠారతిన్.

చ॥ వసుమతి నెవ్వరైనఁ జదు – వన్మతిఁవ్రాసిన విన్న వారు దు
ర్వ్యసనములందుఁ జిక్కక య – వార్యవివేకులునైధరిత్రి సం
తసమున సర్వసిద్ధులు చి–తంబుగఁ గందురు శుద్ధమాయలన్
మసగొనియాడు నీ యెఱుక – మాలిన దాము చలింపరెన్నడున్

కం॥ ఈ పరిపూర్ణార్థము ని
ష్కాపట్యము నిశ్చయము వి – కల్పరహితమై
ప్రాపంచకమున నిది సం
దీపించెడి నారవీందు – దిజ్నాగ మిఁకన్.

కం॥ నిరుపమ నిర్మల శశ్వ
త్పరిపూర్ణ పరాత్మ నిత్య – పావనమూర్తీ
నిరవయవ నిరతిశయమో
దరసాంబుధి రామభద్ర – ధరభృద్ధామా!

మాలిని॥ పరమపదవిహారీ - భక్తహృత్తాపహారీ
నిరుపమ పరమాత్మా - నిత్యసంవిన్మహాత్మా
నిరఘ విమలభావా - నిర్విశేషప్రభావా
భరితభువనసీమా - భద్రశైలేశధామా!

సీ॥ ఇది సదాచార్యు డౌ - నిందిరానాథవ
రప్రసాదాత్త వి - రాజమాన
కవితాప్రకల్పన - గౌరవ మొప్ప కా
శీసగోత్రజుఁడనై - చెల్వుమీర
నరుసోజి సూనుండ - నరసమాంబోదర
జనితుఁడ సజ్జన - సమ్మతుండ
పులహరివంశవి - స్ఫురితవారాశికి
శశి యన సద్గురు - చరణవారి

తే॥ జాతమకరందరసపాన - షట్పదాయ
మానుఁ డగు పీరుదాసుఁడ - మద్విరచిత
కావ్యమునం దప్పు లుండినఁ - గరుణచేసి
దిద్దవలె నార్యు లంద ఱ - తిప్రియమున

శ్రీ భద్రాద్రి మజిలీలు - సంపూర్ణము

ఓమ్

దశావతార దండకము

మత్స్యావతారము

శ్రీరామచంద్రా! లసత్కీర్తిసాంద్రా! మహీభృత్కులేంద్రా! కృపాంభోధిచంద్రా! త్రిలోకాభిరామా! శివాస్తుత్యనామా! సదాపూరితార్థార్థికామా! పరంధామా! నీలాంబుద శ్యామా! ఘోరాజిభీమా! సమస్తాంతరారామ! నీపాదకంజద్వయిన్ మన్మనోవీధి సేవించి మూర్తిత్రయిం దత్కళత్రంబులన్ గొల్చి నిర్విఘ్నమై పర్వ విఘ్నేశుఁ గీర్తించి వాల్మీకి వ్యాసాది మౌనీంద్రులం, గాళిదాసాదులన్ వేడి శ్రీనాథునిం బోతనామాత్యునిం దిక్కనార్యున్ మదిన్ నిల్పి నే డియ్యెడన్ శ్రీరమానాథు చారిత్రమున్ మన్మనోవాక్తనూ శుద్ధి గల్గన్ దశాకార చారిత్రమున్ దండకంబై ప్రకాశించున ట్లే రచింపంగ నూహించి తిన్ భక్తమందార! సీతామనశ్చోర! నీ దివ్యకారుణ్య సాపాంగ దృష్టిన్ విలోకించి రక్షింపవే రామ! నీ దాసదాసుండ దేవా! భవత్కీర్తనం బేను గావింతు; నీ వాది కాలంబునన్ విశ్వకల్పాంతవేళన్ నృపాలుండు సత్యవ్రతుం డొక్క వేణీప్రవాహంబు నన్ స్నానకృత్యంబులం దీర్చి పద్మాక్ష! నిన్ గూర్చి యర్ఘ్యోదకం బెత్తగా రాజు స్వీయాంజలిన్ సూక్ష్మమీనంబు రా నుల్కి దానిన్ జలంబందు వీడన్ జలాంతస్థమై మీనపోతంబు రాజేంద్రుతో నిట్లనెన్ భూధవా! గొప్పమీనంబు లొక్కుమ్మడిన్ స్వల్పమీనంబులన్ మ్రింగగాభీతి నీదోయిటంజేఱునన్నీటిలోఁ గ్రమ్మఱం ద్రోయఁగాఁ బాడియే! జాలరుల్ పెన్వల ల్గ్రమ్మఁగా నెందుఁ బోఁజాలకన్ జిక్కియున్ స్రుక్కునక్కాల మేనేమి సేయంగలన్ బార్థివోత్తంస! నన్ భక్షణార్థంబుగా దుర్జనుల్ కొందఱుం బట్టుకంబోదు రీ పట్టునం బ్రోవుమీ నన్ దయాంభోనిధీ! యార్తులం బ్రోచుకంటెన్ విశేషంబు వేఱున్నదే! యన్నఁ గారుణ్యసంయుక్తుఁడై యన్న రేంద్రుండు దామెల్లనన్ మత్స్యపోతంబునుంబట్టి పాత్రోదకంబందునం బెట్టి వే వీటికిం జేరి గేహంబునం దుంచగా నేకరాత్రంబులో మీన మాపాత్ర మంతై విచిత్రంబుగాఁ బల్కె నో భూపతీ! నేఁ జరింపంగ నిం దిమ్ము లేదయ్యె న న్నింతకంటెన్ మఱీగొప్ప పాత్రంబునందుంచు మన్నన్ విభుం డట్ల చేసెన్ ముహూర్తంబులో మూఁడుహస్తంబులంతై మహాశ్చర్య ముం బెంపఁగా నాధరాధీశుఁ డాపెద్దచేపన్ దటాకంబులో నుంచె నం దగ్గలంబై చరింపం దటాకంబునుం జాలకున్నంత నప్పార్థివేంద్రుండు వేఱొక్కవిస్తారవారి ప్రదే శంబునం దుంచఁగా మీన మందున్ మహోదంచితం బైనసంచారమున్

సేయఁగా లేక యోమానవేంద్రోత్తమా! యిజ్జలాధారమం దిమ్మలేదన్న నప్పుణ్యుఁ డున్ సత్యవాక్యంబుఁ బాటించువాఁ డౌటచే నార్ఝషంబున్ వెసన్ బట్టి వారాశిలో వీడఁగా నందు నక్రాలయం బయ్యె నానక్రముల్ గ్రమ్మినం గిన్కచే న మ్మోసళ్ళం గసింబెంచి ధట్టించి నన్ నిల్వ కేగన్ విలోకించి రాజేంద్రుఁ డమ్మేటిమీనంబుతో నిట్లనెన్ నాకు జూడన్ మహావిస్మయంబయ్యె నీ వేకరాత్రంబులో యోజనంబుల్ శతాధిక్యమై యొప్పెడున్ జూడ మెందున్ వినంబోము నీలాగు మత్స్యంబులం బూర్వమున్ నేఁడు నీవృద్ధి యాశ్చర్య మెవ్వండ విట్లేల యీరూపముం దాల్చితో? యెవ్వ రే యాపదన్ దీనులై ప్రోవుమీ యంచుఁ బ్రార్థించినారో? ఝషంబైన దేవాదిదేవా! రమాప్రాణ నాథుండ వీవాదినారాయణాఖ్యుండవే! తెల్ల మయ్యెన్ జగత్సృష్టివృద్ధి క్షయంబుల్ వొనర్పంగఁ జాతుర్యధుర్యుండ వీవే! మముం బ్రోచుభక్తేప్సితార్థప్రదం బైనమీనావతారుండ వీవే! సదాదిక్కు మాకంచు లక్ష్మీకుచాభోగకేళీపరానందలోలుం డవై మించి క్రీడించుదేవుండ విట్లేల మీనాకృతిం దాల్చితో? తెల్పుమన్నన్ రమా నాయకుం డిట్లు వల్కెన్ ధరాధీశ! యీ నాటికిన్ సప్తమం బౌదివస్స్ఫూర్తిచేఁ బద్మగర్భాహ మున్ నిండు మున్నీటిలోనన్ మునుంగుం ద్రిలోకంబులాలోన విచ్చేయు నాపంపునన్ గొప్పదౌనావ యొక్కండు; తన్నావలో నోషధి వ్రాతమున్ బీజసంతానముం బెట్టి యంభోధిలో సంచరింపంగ సప్తర్షులున్ నావలో నుండి చూడన్ మునుం గాన రాకుండఁ బెన్జీకటుల్ ముంచు నమ్మోని మైకాంతులుం దొల్క వారాశి దోదూయ మానంబుగా నావ తేలన్ బయోరాశి భంగంబులన్ లోనుగాకుండ నే నిర్వలంకుల్ మునున్ వెన్కనే మారకం జక్కగా నడ్పుచుందున్ బలుగ్రావము ల్దాకినం జించుచున్ సంచరింతున్ దుదిం జేరువందొక్క పెన్బాము నా సమ్మతిం గన్పడున్ దాని పెన్గా డ్పులం దూలకుండంగ నా నౌక నా కొమ్మునందిమ్ముగాఁ జేసి నీకున్ మునిశ్రేణికిన్ బాధలేకుండ నిప్పాట మున్నీట నానల్వురే యేగునందాక సంచారముంజేతు నే నందుచే నిజ్జలాటాకృతిం బూనితిన్ భూపతే! తెల్సికొమ్మంచు నంతర్హితంబయ్యెఁ దద్ద్రావిడాధీశుఁ డైనట్టి సత్యవ్రతుం డంత మత్స్యాకృతింబొల్చు శ్రీవిష్ణుపాదాబ్జముల్ చిత్తమం దుంచి తా దర్భతల్పంబునం దూర్పుగా నౌదలం జేర్చియుం గాచుకన్ నాటి కాలంబుకై పండుకోనుండినన్ నీరదవ్రాతము ల్గూడి జల్లించి యత్యుగ్రమై కుంభధారాళి వర్షింపఁగా నేడు సంద్రమ్ము లొక్కుమ్మడిన్ లోకముల్ ముంచి వేయన్ మునుం జన్నకల్పాంతకాలంబునన్

బ్రహ్మనాఁ జెల్లునైమిత్తికంబందు మిన్ముట్టి యత్తౌల్కు మున్నీటిలో మున్గె భూతాళి లోకంబులున్ మేరలుం దప్పియున్ దన్మహారాత్రియం దొక్కటన్ నిత్యమున్ నిల్చి ప్రాణవ్రజోన్మీలన ప్రౌఢి నిర్మించి వెన్వెర్వగా నీల్గుచో నావలింత ల్గడుంగల్గి ధాతృండు సృష్టిక్రమంబంతయున్ మాని తా శయ్యపై మేను డించెం దగం గేల్గడంజేసి కన్ ఱెప్పలున్ మూసి గుర్వెట్టి నిద్రింపు చుండన్ శ్రమాయాసము ల్దీరి తన్నిద్ర వేళన్ బహూచ్ఛ్వాసమార్గంబులన్ వెల్వి వీతెంచఁగా నాది వేదంబులం గాంచి వేగన్ హయగ్రీవుఁడన్ రాక్షసుం డంతలోఁ దస్కరప్రౌఢిఁ గొంపోయి వారాశిలోన న్మనుంగన్ విలోకించి వానిన్ వధింపన్ విచారించి యామ్రానుతీగందు నాబీజముల్ నింపినన్ సర్వకార్యాళికిన్ హేతువైనట్టి విశ్వంభరాదేవు నాబ్రహ్మ రాత్రిం దగం గర్గరుల్ గొప్ప మీసంబులున్ వెల్లనై చిన్నదౌ తోఁకయుం బైడిమేనుంబొడల్ చెల్వుమీరన్ వెలుం గొంటికొమ్ముం గడుందళ్కు చూపుల్చెలంగన్ బయోజాక్ష! మీనంబవై వార్ధిలోఁజొచ్చి యందొక్కమా రప్సర శ్రేణితోఁగూడి వేఱొక్క వేళం దరుల్వట్టి పర్వెత్తుచున్ మింటి కింకొక్క మాటున్ వడిన్ లేచి లంఘించుచు న్నొక్కతేపన్ జలంబందునన్ డాగుచున్ నీటిలో నీటిపైఁ బొర్లుచున్ లేచుచున్ వెండి యింకొక్క తేపన్ ఝుషశ్రేణులన్ మ్రింగునంతన్ వెడద్ర్గక్కు నింకొక్కసారిం గరుల్ గడ్క సారించు మీసల్ గడల్మొల్పుదీప్తిన్ ఘొడల్నించు చూడ్కుల్ కళ ల్మార్పు మైదళ్కు ఝుళ్ళింపు చుండున్ ధగద్ధాయమానంబుగా మీనవేషా! సుధీ బృందపోషా! విరాజిల్లుదీ వంతకు న్మున్ను సత్యవ్రతుండున్ మహావార్ధులొక్కుమ్మడిన్ ధారుణీచక్రము న్ముంచునవ్వేళ భక్త్యైకపాలుండవౌ నీపద ధ్యానపారీణుఁడైనన్ భవ ప్రేరితం బైన పెన్నావ రాఁజొచ్చునం జూచి యమ్మేదినీనాథుఁ డోజన్ వికాసించి మ్రాన్దీగ బీజంబులున్ నావపై నుంచి యందున్ బయోజాక్ష! నీపాద పంకేరుహధ్యాన పారీణు లైనట్టి యమ్మౌనులుం దాను గూర్చుండి మున్నీటిపైఁ దేలుచుండన్ మునుం గాంచె మీనావతారుండవౌ నిన్ను నమ్మీనశృంగంబునం దొక్క పెన్బాముఁ ద్రాటం దగం బిగ్గ బంధించినం బ్రీతి నమ్మౌనులం గూడి సత్యవ్రతోర్వీశుఁడున్ మిమ్ముఁ బ్రార్థించె నిట్లుందనం దుద్భవంబౌ నవిద్యావృతుండయ్యుఁ దన్మూలసంసార విభ్రాంతులై కొందఱుం దేలుచున్ మున్గుచుండంగ నాదైవయోగంబునన్ శ్రీహరింగొల్చి తద్బంధ నిర్ముక్తులై మోక్షసంప్రాప్తులై సంతసంబందరే? దేవ! మమ్మీవు కారుణ్య మింపారఁ గాపాడు మీశా! కనుల్ లేనివాఁడంధునిం దారి చూపంగఁ గైసేసి నట్లే విమూఢాళి కజ్ఞుండు

గుర్వొటయుం జూడఁ జంద్రార్కులే కన్నులై సర్వభూతావళిం జూచునీవే మహాదైవమై సద్గురుండీవయై మోక్ష మొందింపవే వహ్నియోగంబునం బైడికిన్ వన్నె చెన్నొందునట్లే భవత్పాదసేవాప్రభావంబున న్నీదుదాసాళికిన్ గల్మషౌఘం బెడం బాసి మోక్షంబు సేకూరకున్నే? భవత్సుప్రసన్నత్వలేశార్ధముం బోలఁగాఁజాలునే యింద్రభోగంబు లెన్నేనియున్? శౌరి! నీ భక్తితో సాటికిన్ వచ్చునే? కంటికిన్ ఱెప్పవై మేనికింజాయవై బుద్ధికిన్ సాక్షివై బాంధవుండై మనస్థుండవై చిన్మయుండై సమస్తాత్మవై కామకల్పంబవై దైవమైయున్న నిన్నొల్ల కేయన్యవృత్తంబులంబూని సంసార సమ్మోహ పాశంబులన్ బద్ధులై పోవుచున్ నిల్వగానేర్తురే? హేమముం గోరకేయిన్ము నుంగోరునట్టయ్యే వారాశిలోనన్ స్వకర్మైకసంబద్ధమై లోకముల్ సుప్తినిం బొందఁగా నేమహాశక్తిచే నెయ్యడన్ మేల్కొనంజేయునో యట్టియస్మద్గురుం డౌదు మాకున్ దయాం భోధియం చున్ సదా నిన్నుఁ బ్రార్థింపఁగా నీవు సత్యవ్రతోర్వీ శువీక్షించి యాసాంఖ్య యోగోపదేశంబు సేయన్ మహారాజు మౌనివ్రజోపేతుఁడై బ్రహ్మతత్వం బొగిన్ దెల్సుకన్ ధన్యతంబొందె నీకల్పమందున్ వివస్వంతుఁడౌ నుత్పలారాతికిన్ శ్రాద్ధ దేవుం డనంబుట్టి నీసత్కృపన్ సప్తముం డైనమన్వయ్యె నీరీతి నంతన్ మహారాత్రి యుం బూర్ణ మౌనంతకున్ మత్స్యరూపంబుతోఁ దిర్గుచుండంగ నీవానిశాంతంబునం దన్మహావారిరాశిం దగంద్రోసి యవ్వేదచోరుం బొడంగాంచి కిన్కం గరు ల్చక్క నిక్కించియున్ వక్త్రముంజాచియున్ వీఁకతోఁజిన్నదౌతోఁక సారించియున్ మై మెఱుంగుల్పిసాళింపఁగా దౌడలుంగీరి వెల్మీ సముత్తొంగలింపన్ ఝషాకారమై దానవుందాకియున్ నిష్ఠురంబైన పెన్ముష్టిచే వేసినన్ వ్రేటునన్ వ్రేటు దంభోళిధారాభమై తాకినంతన్ హయగ్రీవుఁడుం గూలెఁగల్పావసానంబునం దెప్పుడా వేగుటంచుం బ్రతీక్షించు మౌనివ్రజస్వాంతమోదంబుగాఁ బ్రక్కనిద్రించునవ్వాణియున్ లేచి తాఁబయ్యెదంజక్కనొత్తంగ మాలిన్యమైలీనమైనట్టితేజఃప్రభాదీప్తియుందొంటిరీతిన్ విజృంభింపఁ బ్రాణావళీసంచితార్థంబు లెల్లం గనుంగొల్కులం గానుపింపన్ మెయిం బొర్లియున్ నిక్కి పెల్లావులించెన్ మహానిద్రయుం దీరి మేల్కాంచియుం జాగి మైవిర్చు చుం గన్గవన్ నల్పుచున్ ధాతకూర్చుండెసర్గప్రసంధాతయైనంత దై తేయునింగూల్చి యున్ వానిచేఁ జిక్కులై పడ్డ యామ్నాయకోటిం దగంజిక్కు లున్ విచ్చియుం దెచ్చి కూర్చున్న యన్నల్వ కీవిచ్చితౌరాచిదాకార! నీకై పయస్తర్పణం బిచ్చుచున్నట్టి సత్య వ్రతుండబ్ధిజీవించి మన్వయ్యె నీసత్కృపంగాదె? శౌరీ! స్వరాడ్దానవారీ! దళద్వైరి!

కూర్మావతారము

మున్నాసురానీకముల్ మూకలై కూర్మి రాకాసులం గూడి వైకుంఠవాసా! హరీ! శ్రీనివాసా! యటంచుం గడున్ వేడి మీ ప్రాపుచే మందరాగంబు నొక్కుమ్మడిం బెల్లగింపంగ సంభారమైనంత భూమీధరం బెత్తుకన్ వచ్చి యప్పాలమున్నీరు భాండంబు గావించి తన్మందరాగంబు మంథానముం జేసి యక్కుండలీంద్రుం దరిత్రాడు గావించి పీయూషపానాభి లాషం బయోబ్ధిన్ మధింపన్ సురస్తోమముల్ పుచ్ఛముం బట్టి దై తేయసంఘంబు లమ్మస్తముల్ పట్టి త్రచ్చుందొడంగం బుడుక్కన్ మునింగెన్ సుధావారిధిన్ మందరాగం బధఃపాతమై నంత వారెల్ల దిక్కేది దీనాత్ములై మిమ్ము నారాయణా! భక్తబృందావనా! ప్రోవవే యంచుఁ బ్రార్థించినం గర్కశంబై మహావిస్తృతంబై యొగిన్ లక్షపై యోజనవ్యాప్తమై వజ్రసంకాశమై పొందగుం గర్పరంబున్ విశాలోద్ధతిం బర్వగూఢోత్తమాంగం బజాండంబునైనన్ వెసన్ ద్రింగఁ గానోపువక్త్రంబు విశ్వంబుపై వేఱువిశ్వంబు పైఁబడ్డఁ బెన్బ్బానికన్ నిల్వరింపన్ దృఢం బైనహ్రస్వాంఘ్రులున్ భాసిలన్ లోపలన్ ముడ్చుచున్ వెల్పలం జూచుచున్ దీర్ఘమైనట్టి తుండంబుతోఁ బద్మపత్రంబులం గేరునేత్రద్వయంబుం బ్రకాశింపఁ గూర్మాకృతిం దాల్చి యాధారమై నిల్చి భాండాకృతిం బాలసంద్రంబుపైఁ దేల్చి దేవాసురశ్రేణులుం ద్రచ్చుఁగా వారి కీవే సహాయుండవై యుండఁగాఁ గాలకూటంబు దొల్తన్ జనింపన్ మహావహ్ని కీలల్ జగద్వ్యాప్తమైనం దదుష్ణంబుచేఁ దూలి సైరింపఁగా లేక యవ్వేధ శక్రాదిదేవావళుల్ శంకరుంగూర్చి ప్రార్థింపఁగా సుప్రసన్నానుకం పాపరత్వంబునన్ సత్కటాక్షేక్షణస్ఫూర్తి నీక్షించి విచ్చేసి గౌరీశ్వరుం డవ్విషాగ్నిం గడింజేసి నిర్భీతిచే బల్విడిన్ ద్రింగె దావాసురు ల్విస్మయంబంది చూడన్ జగద్విశ్వ జాలంబు రక్షించె నంతన్ ముకుందాబ్జగర్భేంద్రముఖ్యుల్ పినాకిం బ్రశంసింప నక్కాల కూటంబునుం గంఠభాగంబునన్ నిల్పె గౌరీశ్వరుం డంత దైత్యామరుల్ గ్రమ్మఱంద్ర చ్ఛగా నర్థి సంతానకామార్థసంధాయిగాఁ గామధేనూత్తమం బుద్భవింపన్ ముదం బంది దేవర్షు లద్దానిఁ జేకొన్నమీఁదన్ సితచ్ఛాయ చెన్నొంద నుచ్చైశ్రవం బుద్భవింపన్ సురేంద్రుండు దానిన్ గ్రహించెన్ సుధారాశియం దంతటన్ శ్వేతశైలంబన న్మించునైరావతం బుద్భ వించెన్ బిడౌజుండు దానిన్ వహించెన్ మఱిం ద్రచ్చుఁగా దేవభూజంబు పుట్టెన్ బయోరాశి యందుం బిరుందన్ శశాంకుండు జన్మించె నామీఁద వెంటన్ శరత్పూర్ణ చంద్రున్ హసింపంగ నౌమోము మత్తాళి

నీలద్యుతిన్ మించుకేశంబులుం బద్మపత్రం బులన్ మించునేత్రంబులున్ మంజుకెంజాయ హస్తంబులున్ సూక్ష్మమధ్యంబునుం గర్కశస్వర్ణకుంభోపమం బైనపాలిండ్లు జిత్సైకతశ్రోణులుం బల్లవోద్యత్పదంబుల్ వికా సింప సౌజన్యలావణ్య తారుణ్య వారాశి నానొప్పు నారీలలామంబు పుట్టెన్ రమాదేవి నిన్ రత్నసింహాసనాసీనఁ గావించి దేవాంగనల్ మౌనిపత్ను ల్ముదంబంది నానావిధా ర్థోపచారంబులుం జేయ రంభోర్వశీమేనకాదుల్ జగిన్మీర నృత్యంబులాడన్ మెయిన్ గీతము ల్పాడ భేరీ మృదంగధ్వనుల్ వేణువీణాదివాద్యంబులుం బిక్కటిల్లన్ బిడౌ జాదిదిక్పాలకుల్ రత్నమాణిక్యభూషాంబరాదుల్ వెసందెచ్చి యర్పించి సాలంకృతం జేసినన్ భార్గవీదేవి బ్రహ్మేశ్వరేంద్రాద్య మర్త్యావళిం జూచి యీభోగసౌభాగ్యముల్ లోకసామ్రాజ్య సౌఖ్యంబు లెల్లన్ విచారింపఁగా స్వప్నతుల్యం బటంచున్ మదింగాంచి విశ్వోద్భవ వ్యాప్తి సంహారకర్తం ద్రిలోకాధి నాథున్ సరోజాక్షునిం గాంచి సత్పుష్ప మాల్యంబు కంఠంబునం దుంచి తత్పాదపద్మంబులం బూజగావించి స్వావాసమంచున్ శిరంబెత్తి పద్మాక్షువక్షస్థలిం జూచి మోహించి లజ్జం దలన్ వంచుకున్నంత వైకుంఠు డామెం గృపం జూచి కైసేసి వక్షస్థలిం జేర్చె నవ్వేళ నీశాబ్జగర్భేంద్రముఖ్యామరుల్ సంత సంబంది కీర్తించి రబ్ధీశుఁ డాపూర్వమే స్వాంతరస్తంబమూల్య ప్రభాకౌస్తుభాఖ్యం బ్రకాశించు మాణిక్యరాజంబు నాచక్రి కర్పింప నాతండు వక్షంబునం దాల్చె నాలక్ష్మి శ్రీవత్సముం గౌస్తుభంబుం దగన్ వైజయంతీసుమాల్యంబుసత్తారహారాద్య లంకార మైనట్టికంజాక్షువక్షస్థలిన్ నిల్చియున్నట్టివేళన్ విరించీంద్రముఖ్యామరుల్ దుందుభభీ శంఖవీణామృదంగధ్వనుల్ భూనభోభాగముల్ నిండుగా మ్రోయఁగాఁజేసి రామీఁద తల్లింగమంత్రంబులన్ స్తోత్రముల్ సేయఁగా బుష్పముల్ మింట వర్షింపుచుఀ బాలవెల్లిఀ మథింద్రచ్చఁగా వారుణీకన్య జన్మించినం జక్రియాజ్ఞన్ నిశాటాళి గైకొన్నయంతన్ సుధాకుంభమున్ హస్తపద్మంబునం దాల్చి ధన్వంతరీనామ గీర్వాణ వైద్యుండు వారాశిలోనుండి వచ్చెన్ నిశాటామరశ్రేణులాశ్చర్యమందన్ బలోద్రేకులై యందు దైతేయు లక్కుంభముం గొన్న దీనార్తులై నిర్జరుల్ వాసుదేవా! ముకుందా! హరే! యంచు నిన్ జాలగాఁ బ్రస్తుతింపన్ జగన్మోహినీ రూపముం దాల్చి క్రవ్యాదు లత్యద్భుతభ్రాంతిచే నిన్నుఁజూడన్ నిశాటా మరశ్రేణి వేర్వేఱుగాఁ బంక్తులం దీర్చి కూర్చుండఁగాఁజేసి మున్ముందుగాఁ దత్సుధన్ సర్వమున్ దేవతా శ్రేణికిం బోసి సంజీవులం జేసి దైత్యాళికిన్ భేదముం గూర్చి రక్షించితౌరా! రమామానినీ చిత్తచోరా! సుధీభక్తమందార!

వరాహావతారము

తత్పూర్వకాలంబునం బద్మగర్భుండు బుద్ధిన్ జలాంతర్గతంబైన భూచక్ర మేలాగుసంస్థాపనం బాచరింపంగ నే నోపుదంచుం బయోజాక్ష! దామోదరా! శౌరి! గోవింద! నారాయణా! యంచుఁ జింతింపుచున్నంత నాసాబిలశ్వాస నంగుష్ఠ మాత్రాంగుఁడై యజ్ఞపోత్రిస్వరూపంబుచేఁ బుట్టి నాకస్థలస్థాయియై తత్క్షణంబున్ మహాస్థూలమై తోప బ్రహ్మాదు లత్యద్భుతం బంది చూడం బ్రజాసర్గసంయుక్తు లైనట్టిమన్వు ల్మరీచ్యాదులుం బ్రస్తుతింపన్ సటానిష్ఠురోద్యచ్ఛటాజాతవాతావినిర్ధూత జీమూత సంఘాతమై పర్వ వజ్రాభశుంభత్ ఖురోద్భిన్నకంపత్ఫణీంద్రాష్ట దిగ్దంతి సంతానమై మించ నత్యుగ్రదంష్ట్రోత్థవహ్ని ప్రకీలాస్రవద్రాజత స్వర్ణభూమీధరస్రంభమై యొప్ప గంభీరఘోషా బృహత్ ఘుర్ఘురారావ కల్లోల పంకాఖిలాంభోధి సంకీర్ణమై తోప నూర్ధ్వాండ విస్ఫోటితంబై చలింపంగఁ బొర్లుం దగం గెర్లు దెర్లున్ నభంబంట గెంటున్ వెసన్మట్టె ధట్టున్ వడిన్ ఊప్పుచుం గొప్పరించున్ ముస న్మూరుకొంచున్ నిదానించు వేఱొక్కమాటున్ వడిం దాకి లోకాళిదొంతు ల్వెసం జిమ్ము శృంగంబులం గాంచనాద్రిన్ ఖురోరస్సులం దాకి రాపాడు వేఱొక్కమారున్ ఖురాగ్రంబులన్ సప్త వారాసులన్ రొంపిగాఁ జేసి మట్టాడు నింకొక్క మాటున్ ఘనాభీల వాలోగ్రవాతా హతిన్ నాక మెల్లం బగుల్చున్ మఱింద్రిప్పి వేఱొక్కమాటున్ యుగాక్షంబులన్ విస్ఫులింగంబు లొల్కన్మహాభీకరంబౌ మఱింకొక్కమారున్ మునీంద్రామరస్తుత్యమై యోగ్యమై తోచుచో నొక్కవేళన్ మనోజ్ఞప్రభన్ యజ్ఞ ఘోణిక్రియం దా విహారించు సర్వేశ్వరుం డాదిలో యోగ నిద్రావశత్వంబుచే నున్నెడన్ నీరమధ్యస్థమయ్యున్ రసస్థాన మొం దుర్వరం బ్రీతితో నుద్ధరింపం బయోరాశిలోఁజొచ్చుఁ దీవ్రంబు సైరింపఁగా లేక వేణీశుఁడున్ వీచుల న్మాపు గేలెత్తి విచ్చిన్న చేతస్కుఁడై యార్తిచే యజ్ఞపోత్రీ! ననుం బ్రోవునన్ బ్రోవుమంచున్ మొఱల్వెట్ట శాతక్షురోగ్రాభశోభాఖురా గ్రంబులం దోయవిచ్ఛిన్నముంజేసి నిష్పారమౌ నారసస్థానముం జేరి ధాత్రిం బొడం గాంచి యున్నంత హేమాక్షుఁడుద్యద్గదాదండముం దాల్చి యత్యుగ్రశౌర్యోద్ధతిన్ దన్ను మార్కొన్నశూరుం ద్రిలోకంబులం గానకే వచ్చివారాశిలోఁ జొచ్చి పారంబు లేనట్టి నీరంబు భేదించి తా నారసస్థాన మధ్యంబునం దున్న నయ్యజ్ఞ ఘోణిస్వరూపుం ద్రిలోకైక రక్షున్ విఫుల్లాబుజాక్షుం బొడంగాంచినన్ శౌరి యత్యద్భుతంబౌ

నిజాక్షద్యుతిస్ఫూర్చిచే వానిదేహద్యుతిన్ మాపి దుర్వారశౌర్యంబుచేతన్ విహారింపు చున్నయ్యేడన్ మోరచేఁదున్గి పారంగజేయుం గులక్ష్మాధరాగ్రంబులం గొంతలో రోదసీ భాండమున్ భిన్నమై చిల్లులుం బోవ దాటించుశృంగంబులం గొంత మున్నీరు లేడున్ ఖురాగ్రంబులం బెల్లుకల్లోలమై పర్వగాఁజేయునొక్కింతసేపున్శశాంకార్క తారాగ్రహశ్రేణిఁ దా నొక్క మూలం జనంజేయువాలాగ్రముంద్రిప్పుచుం గొంత కుప్పించి లంఘించు వేగంబుతో నేపుమీరం బొరింగొప్పరించున్ సురారాతిగుండె ల్వెసం బల్లటిల్లన్ వరాహస్వరూపుండు సంగ్రామసన్నద్ధుఁ డయ్యెన్ నిజాక్షాగ్రజాతస్ఫు లింగచ్ఛటల్ రాల దంష్ట్రాగ్రయుక్తావనీమండలుండై సురారాతికిన్ ముందు గారాఁ బొడంజూచి యేలా వనాటంబు నీజీవనాటంబునై యుండెనంచున్ భయాశ్చర్యముల్ స్వాంతరంగంబునం దొంగలింపన్ వరాహస్వరూపంబుతో నున్నదైత్యారితో దానవుం డిట్లనెన్ గ్రోడమా! ఆత్మభూదత్తసద్దానకృత్యంబుచేఁ గొన్న యీభూమిదే నాయధీనం బునై యుండఁ గొంపోవఁగా రీతియే శక్యమే చోరవృత్తిం దగన్ నీవు గొంపోవ ని న్నీ క్రియం బోవఁగానిత్తునే నీమదాటోప మేపార్ప కే నోర్తునే? యోగ మాయాప్రభా వంబు లీవేళ నాయ్రోల సాగించి పోనిత్తునే? నీతృణప్రాయదోస్సత్వశౌర్యంబు వారించి మద్వంశమున్ వృద్ధిగావించి గీర్వాణవంశంబు నిర్వంశముం జేసెదన్ జూడు మీ వన్నఁ బద్మాక్షుఁ డవ్వాక్యముల్ కర్ణశూలంబులై నాటినం గిన్కచే వీని వీడన్ విధాత్రాదిదేవాళికిన్ మోసముం గల్గు నంచున్ ధరిత్రీధరుండౌచు రాకాసినిం దాకి వీతేర హేమాక్షుఁడున్ వెంటనే నక్రమున్ దంతివెంటన్ వడిం దాకుచందంబునన్ దోడనే తాకి నిందాపరత్వంబునన్ మిద్గు లేకన్ జయంబొందు దేనంచు డెందంబులో నెంచి భీరుక్రియం బోరగా యుక్తమే యంచు నాక్షేపముం జేయగా రోషచేతస్కుఁడై ధాత్రినిం దోయమధ్యంబునన్ నిల్పి యంతన్ విజృంభించి దైత్యారి బృందార కానంద సంధాయియై నిల్వగానిర్జరుల్ పుష్పముల్ మెండు వర్షింపఁగాదుందుభీకాహళ స్వానముల్ పిక్కటిల్లంగ రంభోర్వశీమేనకాద్యప్సర స్త్రీజనంబెల్ల నృత్యంబులంజేయఁగా నొప్పుమీఱం గిరీటోర్మికాకుండల స్వర్ణమాణిక్య కేయూరగ్రైవేయహారాద్యలంకార కాంతుల్ దిశల్ గ్రమ్మ సంగ్రామసన్నద్ధుఁడై హేమసద్రత్న వర్ణాంగుఁడై తా గదా దండముం గేలఁ గీల్కొల్పినన్ దైత్యుఁడత్యుగ్రబాణంబులన్ వింట సంధించి మర్మ స్థలంబుం గలంపన్ మహోద్దండకోపోల్ల సత్స్వాంతుఁడై శౌరి శౌర్యోద్ధతిన్ దైత్యునిం

జూచి దైత్యాధమా! నీవు న న్నొక్కసామాన్యమౌ కాననాటంబుగా నెంచినావేర! నే నియ్యెడం గాననాటంబ నౌదున్ బలాఢ్యుండవైతేని నన్ దాకుమీ పోర నీవంటికుక్కన్ విదారింపఁగా నెంత? నీ వూరకే రజ్జులం బల్కుచుం బంతగింపంగ నేలా? దురాత్మా! మహాసత్వశౌర్యప్రభావంతు లైనట్టిశూరుల్ మఱిన్ నీవలెన్ ఆత్మసంస్తోత్రముల్‌సేయు చున్ సంతసంబందిరే? బంటుపంతంబులన్ దుష్టవాక్యంబు లీరీతిగాఁ బల్క నీకేల? యంచున్ హిరణ్యాక్షునిం బద్మనాభుండు హీనోక్తులం దూల నాడన్ మహారోష సందీపితస్వాంతుఁడై పుచ్ఛముం ద్రొక్కినం గృష్ణసర్పోద్ధతిన్ మండి కందోయిఁ బెన్నిప్పుకల్ రాల్చుచుంగేల నుద్యద్గదాదండముం బట్టి హేమాక్షుడుం జక్రినిం దాకి కిన్కన్ వడిన్ వ్రేయగా దానిఁ దప్పించి కేలం గదాదండ ముద్దండభం డోద్ధతిం బర్వ కంజాక్షుడున్ వానిదండంబు భగ్నంబుసేయన్ నిశాటుండు వేఁడొండు దండంబుతో వ్రేసినన్ వ్రేటు తన్ దాకకుండన్ సమిత్కోవిద ప్రక్రియన్ హస్త సల్లాఘవంబుల్ దగంజూపి వక్షంబుపైఁ గొట్టినన్ సోలియంతన్ వెసన్ దెల్వితో లేచి వ్రేసెన్ మురారాతియున్ లెక్కలేకుండ నన్యోన్యజైత్రాసమాకాంక్షతో నల్లకల్లోలమై పోరు దిగ్దక్షిణాంభోతులట్లన్ భయద్ఘోరగంధాంధమాతంగయుగ్మంబు రీతిన్ మహా భీకరోగ్రంబుగాఁ బోరుశార్దూలముల్ చాడ్పునన్ గిన్క దర్పాతిరేకంబునన్ అంకెలన్ వేయుచున్ డాయునాఁ బోతులట్లన్ బృహద్విక్రమాటోపకోపంబులన్ వారిజాక్షుండు హేమాక్షుడుం బోరునవ్వేళ దైత్యారి హేమాక్షువక్షంబు దంభోళిసంకాశ ముద్యద్గదన్ వ్రయ్యనేయన్ నిశాటుండు మూర్ఛిల్లి వేగంబ తెల్వొంది దైత్యారిఫాలంబు నొప్పింప నమ్మేటిశూరుల్ మహారక్తసిక్తాంగులై పుష్పితాశోకభూజంబులట్లన్ వడింబాయుచున్ డాయుచున్ రోయుచున్ ధిక్కరింపుల్ వెసన్ హుంకరింపుల్ పొసంగం గసింబోరు నా వీరులం జూచువేడ్కన్ విధాత్రేంద్రగీర్వాణమౌనీంద్రసంఘాతముల్ నిల్చి యద్ధా త్రికై పోరుయజ్ఞేశ్వరుం జూచి యోదేవదేవా! నిశాటాధముం గిల్బిషాత్మున్ విదారింపకే మీ రుపేక్షింపఁగా రాదు సద్యోదివస్కాల మిప్పట్టునన్ దైత్యునిం ద్రుంపఁగా వచ్చు నింకన్ నిశాకాలమైనన్ నిశాటున్ వధింపంగ సాధ్యంబుగా దీదురాత్మున్ నివారించి మమ్ముం గటాక్షింపు మన్నన్ ముకుందుండు శౌర్యోద్ధతిన్ బల్గదాదండముం బట్టి దైతేయు హన్వుల్ వడిన్ మొత్తగా వాఁడునున్ రోషతామ్రాక్షుఁడై పెన్గదం బట్టి చిత్రం బెలర్పన్ మురారాతి హస్తాయుధంబున్ వడిం గొట్టి వార్ధిన్ బడన్ వేసినన్

శౌరి నిస్సాధనుం డయ్యె దేవారిసంగ్రామధర్మప్రకారంబు యుద్ధంబునుం దక్కి నిల్చున్న దేవావళు ల్మింట హాహారవంబు ల్వొనర్పన్ నిశాటారి యాదైత్యు శౌర్యాతి ధైర్యంబులున్ ధర్మయుద్ధంబు నుం జూచి యుల్లంబునం జిత్రముం బొంది దైతేయవంశాటవీశుక్రమై సం ప్రకాశించుచక్రంబునుం జిత్తవీథిం దలంపన్ సహస్రాంశుబింబ ప్రభాభాసితంబై మహాకాంతిపుంజంబుచేదైత్యగంధాంధకారం బడంగన్ వడిన్ వచ్చి బ్రహాండరాట్సవ్య హస్తాంబుజాతంబు నన్ నిల్చె నంత న్ముకుందుండు తాఁ జక్రహస్తాబ్జుఁడై యొప్పి నం గాంచనాక్షుండు వైచెం గదాదండ ముద్దండసత్వోద్ధతిన్ వైచినన్ దాని దైత్యారి పాదంబునం దన్ని మోదంబుతో హేమనేత్రుం దిరస్కారముం జేసి నవ్వన్ గదం గ్రమ్మఱం ద్రిప్పి కుప్పించి వేయన్ వెసన్ దాని తార్క్ష్యం డహీంద్రున్ వడింబట్టిన ట్లుద్ధతిం బట్టినన్ శౌరి సత్వప్రభా ప్రౌఢికిన్ వైరి నిస్సత్వశౌర్యాంగుఁడై తక్కియున్ వహ్నికీలాభశూలంబు చేపట్టి గోవిందునిన్ వ్రేయఁగా వ్యర్థమైపోవ దానిన్ రథాం గంబుచే మధ్యనే చూర్ణముం జేసినం జూచి తా వెండియున్ ముష్టిఘాతంబుచేఁ జక్రినిం గ్రుద్దినం బుష్పగుచ్ఛంబుచే వ్రేసినట్లయ్యె దానిన్ విలోకించి దైత్యుండు ఘోరాద్భుతం బైన మాయావిశేషంబులం బెక్కులుం జేసినన్ వాని నన్నింటి సమ్మోహ నాస్త్రంబుచేతన్ నివారించినంతన్ మహామాయ కోటుల్ నిరర్థంబులై వ్యర్థమై పోయినం జూచి తా రోషముం దక్కకే లేచి యప్పుండరీకాక్షునిన్ బాహువుల్ సాచి బిట్టూచియుం బొడ్చి పద్మాక్షువక్షంబు పీడించినన్ దాని దప్పించుకం దొల్గినంతన్ విడంబించి వెంటన్ దృఢంబైన ముష్టిన్ వడిన్ వ్రేసినన్ దానవారాతి లెక్కింపకే భీషణ క్రోధుఁడై నిర్జరేంద్రుండు వృత్రాసురుం ద్రుంచు భంగిన్ శతారాభమైనట్టి పాణిన్ నిశాటావలగ్నం బునన్ వ్రేయ నవ్వ్రేటుచే దిర్దిరం దిర్గి సమ్మీలితాక్షుండునై సోలి యొక్కింతసేపైనపైఁ దెల్విచే నిల్చి నంతన్ హిరణ్యాక్షుఁడున్ దుర్బలుండై నిశాటారికిన్ లోఁబడ న్నింగి నింద్రాద్యమర్త్యావళు ల్ చోద్యమందన్ శతారాభ హస్తంబునం గర్ణమూలంబునం గొట్టినన్ గాంచ నాక్షుండు రక్తాక్షుఁడై ధాత్రిపైఁ గూలెవాతాహతిన్ క్ష్మారుహంబట్లు పెన్నెత్తురుల్ గ్రక్కుచుం బండ్లు గీటింపుచుం బ్రాణము ల్వీడె; నంతన్ విధీశామరేంద్రాది దివ్యుల్మహాశ్చర్యముం బొంద యోగీంద్రులున్ లింగదేహంబు భంగంబు గావింప నెవ్వాని హృద్వీధిలో నిల్పి చింతింతు రాదేవు హస్తోరుఘాతంబునం దన్ముఖాంభోజ మీక్షింపుచుం బ్రాణము

ల్వీడె నీయాజిశూరుండు దైతేయుసత్పుణ్య మెబ్బంగిదో మున్ను శ్రీవిష్ణుదాసు ల్మని స్వామి శాపంబుచే నిట్టి జన్మంబు దా రొందినా రంచు బ్రహ్మేంద్రముఖ్యామరశ్రేణి కీర్తింపఁగా ధారుణీచక్రముం గొమ్ముచే నెత్తుకన్ వచ్చిపూర్వ ప్రకారంబునన్ నిల్పి రక్షించినంతన్ సరోజాతగర్భామరేంద్రా మరర్షు ల్మహానందముం బొంది సేవింపఁగా దేవభేరీమృదంగాది వాద్యంబులున్ మ్రోయ గంధర్వ రంభోర్వశీమేనకాద్యప్సరోగీత నృత్యంబులున్ మించ నంభోజనేత్రా! సుధీస్తోత్రపాత్రా! రమాధీశ! వైకుంఠముం జేరి లక్ష్మీసమేతుండవై యుంటి వంచుం బురాణంబులం జెప్పఁగా వింటి వైకుంఠ వాసా! రమాహృన్నివాసా! మహావిస్మయానేక లీలాసముల్లాస!

నృసింహావతారము

ఈ తీరునం గాంచనాక్షున్ విదారించినావంచుఁ దజ్జ్యేష్ఠజన్ముండునౌ హేమ కశ్యుండు వైరంబు వాటిల్లగా మందరాగంబు పైఁజేరి కంజాసనుంగూర్చి పెక్కేండ్లు కాయంబు శుష్కించి జీర్ణింప నత్యున్నతాత్యుగ్రనిష్ఠం దపం బర్థి గావించినన్ బ్రహ్మ ప్రత్యక్షమై తోచినన్ లేచి సాష్టాంగదండప్రణామంబులం జేసి కారుణ్యవార్ధీ! త్రిలోకేశ! వాణీశ! యంచున్ నుతుల్చేసి హస్తంబులన్ ఫాలభాగంబునం జేర్చియున్నన్ నిశాటేం ద్రునిం జూచి నీ భక్తికిన్ మెచ్చితిం గోరు మెద్దని యే నిత్తునన్నన్ సురారాతి గోరెన్ హరాబ్జాక్ష బ్రహ్మర్షి దేవేంద్ర ముఖ్యామ మరానీకముం గెల్చునట్లున్ మనుష్యాళితిర్యక్ మృగస్థావరౌఘంబుచేతన్ గదాఖడ్గచక్ర త్రిశూలాది దివ్యాయుధశ్రేణిచేతం దివారాత్రు లందుం బురారణ్యమధ్యబులందున్ భువిన్ నింగి నిన్ లోపలన్ వెల్పలం జావకుండన్ వరంబుల్ కృపంజేయు మన్నన్ బయోజాసనుం డాక్రియం గోరినట్లే వరా లిచ్చి యంతర్హితుండైన రాత్రించరుం డంతనిర్భీతుఁడై ముజ్జగంబుల్ సురేంద్రాది దిక్పా లురం గెల్చి ప్రౌఢిన్ జగత్కంటకుండైప్రవర్తించువేళందనూజాతుఁడైనట్టి ప్రహ్లాదుఁడుం జక్రపాణీ! పయోజాక్ష! నీపాదభక్తుండు వాక్కాయకర్మంబులన్ నిత్య సత్యవ్రతాఖండ భక్తిన్ రమాధీశ! నీన్నే ప్రశంసింపుచుండన్ విరోధించియుగ్రాసురశ్రేణికొప్పించి నొప్పించి రమ్మంచుఁ బన్ప న్మదోద్రేకులై యస్త్రశస్త్రంబులన్ శూలచక్రాసిబాణాది నానాయుధశ్రేణిచేఁ గ్రమ్మి ఖండించి మొత్తించినం దేపతేపన్ నమో మాధవా! కేశవా! కృష్ణ గోవింద! దామోదరానంత! దీనార్తిదూరా! దురాపద్విదారా! నమో యంచు ధ్యానించినంతం దనుక్లేశ మేమాత్రముం జెందకే హాయిగా నుండె నాతండ్రి

పుత్రుం గడుంబెక్కుమార్గంబులన్ మారణోద్యోగకర్మంబుఁ జేయించినం జావకున్నన్ వితర్కించి నీదేవునిం దొల్లి నాతమ్మునిం జంపినాఁడంచు వైరంబునన్ వాని శిక్షింపఁగా నెంచి పల్మారు రోయం గనన్ రాకపోయెం దగన్నేడు నీ దేవునిన్ నిన్ను ఖండింతు నావైరముందీర్చుకొందున్ సుమీ యేడిరా యియ్యెడన్ నాకుఁ జూపింపురా యన్నఁ బుత్రుండు పల్కెన్ సమస్తేశ్వరుండై విధాత్రాదిగా స్తంబ పర్యంతమున్ నిండి యాకాశమున్ సర్వమున్ వ్యాప్తమై నట్లు విశ్వేశ్వరుం డైనవిష్ణుండు సర్వంబునందుం గలం డంచు భాషింపఁగా డింభకా! యిప్పుడీ స్తంభమధ్యంబునం జూపురా యంచు హస్తంబునన్ స్తంభమున్ వ్రేయఁగాఁ బెళ్ళునం జీలి యత్యద్భుతంబౌ నృసింహాకృతిన్ దాల్చి బ్రహ్మాండభాండంబు ప్రస్ఫోటితంబై ప్రకంపింప ఫుల్లాబ్జపత్రంబులం బోలియుం జక్రచాపాప్పురచ్ఛత్ర రేఖాంకితం బైనపాదంబులున్ క్షీరసింధూత్థ శుండాల శుండాభ శుంభత్ప్రకాండ ప్రచండోరుయుగ్మంబు చెన్నొంద మాణిక్యసత్కింకిణీస్వానధృజ్మేఖలావిస్ఫురత్పీత చేలావలగ్నాంచితంబై చెలంగన్ ఝరీనిమ్నగావర్తులావర్త గంభీరనాభీమహాసూక్ష్మమధ్యంబు పొల్పార హేమాగసాను ప్రదేశాభ తేజోబృహత్కర్కశోరస్కుఁడై దైత్యహృద్దైర్య వల్లీ లవిత్రాయమానాశ్రిత శ్రేణిసద్భృక్చ కోరేందు రేఖాయమానారి భూభృచ్ఛతారాభ వైశ్వానరజ్వాల సంకాశసంభాత శోభానఖాగ్రుండు నై శంఖ చక్రాసి కౌమోదకీ బాణబాణాస నాద్యాయుధాం చద్గిరివ్రాత సాదృశ్యవీరాబ్ధివేలాయ మానోజ్జ్వలానర్గళానేక దోరర్గళుండున్ గనన్ మంజు మంజీర మాణిక్య సంఘద్యుతిస్ఫార హారోర్మికాకుండలోద్యత్కిరీటాది సద్భూషణుండై వళిత్రీనగాగ్రా భశంఖప్రభాబంధుర గ్రీవుఁ డుద్యచ్ఛరత్కాల పాథోధరాంత ర్ధగద్ధక్త సౌదామినీవల్లి తుల్యోగ్ర దంష్ట్రాంకురుండున్ యుగాంతాలనాలాభీల కీలాసమానోరు జిహ్వుండు హేమావనీభృత్ బృహత్కందరాభాస్య నాసావిశాలుండు పూర్వాద్రివిద్యో తమానైకఖద్యో తబింబాభ నేత్రద్వయుండున్ బిడౌజోరుచాపద్యుతిస్ఫార విస్తారభ్రూవల్లి కాబంధురోద్భీ మవక్త్రుండు తద్గండశైలాభస న్మంజు గండస్థలుండున్ నభస్సాంధ్యరాగారుణాంభోద మాలాసదృక్షోత్సటామండ లుండున్ భ్రమన్మందరాగోరువేగాభ్రమధ్యామృతాంభోధి కల్లోల సచ్ఛీకరాకార భాకేసరుండున్ ఘనశ్వేతభూభృత్సదృగ్దీర్ఘ దేహుండు త్రైలోక్య మానప్రభా భాసురుండై నృసింహుండు గంబాన నావిర్భవించెన్ మహాదారుణంబై మహోగ్రంబునై

ముంగలన్ నిల్చియున్నం గదాదండముం దాల్చి పెల్చార్చియున్ వచ్చి కంఠీరవం బున్న యచ్చేరువన్ డాయుమ త్తేభమట్లున్ నృసింహప్రభున్ డాసియున్ హేమ కశ్యుండు తా నాగదాదండముం ద్రిప్పివేయన్ ఫణిం దార్క్ష్యుఁడుం బట్టురీతిన్ సురారిన్ వడింబట్టినం బట్టుదైత్యుండు బిట్టల్క దట్టించి తప్పించుకన్ ధైర్యముం దప్పకే వేగ కుప్పించి విస్వీధికిం బాఱినన్ దానవారాతి యద్దైత్యువెంటన్ వడిన్ లేచి తారాపథం బంటి బల్ శ్యేనముల్ పోరురీతిన్ వెసం బోరుచున్నన్ నభోవీధి జీమూత సంఘంబులన్ డాగి శక్రాది గీర్వాణ బృందంబులుం జింతతో నిల్చి చూడన్ స్ఫురత్ ఖడ్గవర్మంబులం దాల్చి యక్షీణసంగ్రామ సందక్షతన్ భూవి యద్దేశ మధ్యంబునన్ లంఘనాలాఘవస్ఫూర్తి భేదంబులుం జిత్రలీలన్ నృకంఠీరవుం డున్ గరాళాస్యుఁడై దైత్యునిం బిట్టుధట్టించి యన్యోన్యవై రానుబంధమ్ములన్ మెల్లఁ బంచాన నోద్ధూతవహ్ని ప్రకీల ల్దిగంతంబులం గ్రమ్మ దంష్ట్రాంకు రాభీలకాంతుల్ నభోభూమి కోణంబులన్ వ్యాప్తమై పర్వఁగా కంటకాభస్ఫురత్కేసరౌఘాహతిన్ మేఘజాలమ్ములున్ భిన్నమైపోవ శుంభత్సటల్ బిట్టురుఖుళ్పించి కన్‌దృష్టి సారించి భ్రూబంధముం జేసి రోషానలాభీలకీలై తగన్ నాలుకంగ్రోలుచున్ మూషకంబున్ బిడాలంబు దాబట్టురీతిన్ నృసింహుండు కుప్పించి లంఘించి యొక్కుమ్మడిన్ దైత్యు నిం బట్టినం బ్రాణభీతిం గడున్ లోఁబడెన్ మర్త్యకంఠీరవుం డూరుమధ్యంబునన్ వాని నత్యు గ్రతం జండవజ్రప్రతీకాశశాతోన్న ఖాగ్రంబులన్ దైత్యగర్భంబు వ్రచ్చెన్ సురారాతి శల్యౌఘము ల్మాలికల్గాఁగఁ గంఠం బునం దాల్చె హృత్కంజముం జించినన్ శోణితంబుల్ ధరా మండలిం గ్రమ్మ వక్షంబు భేదించు మాంసంబు ఛేదించు నెమ్మి ల్మఱిం బ్రేవులుం దోడు దైత్యేంద్రు నీరీతి బ్రహ్మేంద్రముఖ్యామరుల్ గాఢసంతోష చేతస్కులై చూడఁగా మర్త్యుడుంగాక సింహంబునుంగాక యెన్నన్ నృసింహాకృతిం దాల్చి ప్రౌఢిన్ బగల్ రాత్రి గానట్టిసంధ్యాదికాలంబునం జూడఁగా వెల్పలన్ లోపలం గానిమధ్యన్ సభాద్వార దేశంబునన్ వ్యోమమున్ భూమియుగాని యూరుస్థలిం జేర్చి సప్రాణముల్ నిర్గతప్రాణముల్‌గాని యుద్యన్నఖాగ్రంబులన్ లోకబాధాకరుండై విహారించునా హేమకశ్యున్ విదారించి కాలానలాభీలకీలావలోకుండుఁ జంచత్క రాళోరుభీమాస్య బింబుండునై రక్తసిక్తంబు నౌగాత్రముం గేసరంబుల్ మహాభీకరంబై చెలంగన్ నిశాటాంత్రమాల ల్మెడం దాల్చి మత్తేభముం జంపి గర్జించుసింహంబు

లేవన్ దితిజ్యేష్ఠజుం ద్రుంచియున్ లేచినన్ దైత్యసంఘంబులుం జక్రశూలాస్త్రఖడ్గా శుగాద్యాయుధశ్రేణులున్ మూగి దాడిన్ బ్రయోగింపఁగా వాని లెక్కింపకే దైత్యసైన్యం బులుం దైన్యముం జెందఁగా నొక్కపెట్టన్ నివారించి సంరంభము న్మాని యున్నంత నాబ్రహ్మరుద్రేంద్రులున్ నిర్జరుల్ సంయముల్ సిద్ధులున్ సాధ్యులున్ భక్తి విద్యాధరుల్ కిన్నరుల్ పన్నగుల్ పక్షి గంధర్వముఖ్యావళుల్ వేఱువేఱం బ్రణామప్రవీణాదికస్తోత్ర ముల్ చేసినం గ్రోధమున్ మానకున్నంత లక్ష్మీమహాదేవినిన్ భక్తి రావించినం జూచి తాఁబెక్కుమార్గంబులం బ్రస్తుతింపన్ సమీపస్థలిన్ డాయ భీతిల్లినన్ బద్మ గర్భాదు లావేళఁ బ్రహ్లాదునిం చేరి నీ వానృసింహుం బ్రశంసించి కోపంబు వారింపు మన్నన్ నృసింహాఖ్యసాన్నిధ్యముం జేరి నానావిధ స్తోత్రముల్ సేయఁగా రోషమున్ డించి కారుణ్యముం జూపి యాశీఃప్రయుక్తంబుగా జెంతకుం జేర్చి మన్నించి బోధించి మీ తండ్రి కగ్నిక్రియల్ సేయుమన్నన్ సురారాతికిన్ దానవారీ! భవద్భక్త ముఖ్యుండు స్వర్లోకకర్మంబు గావించినన్ బ్రహ్మరుద్రేంద్రముఖ్యావళిం బిల్చి ప్రహ్లా దునిన్ దైత్య సామ్రాజ్యపట్టాభిషిక్తుం దగం జేయు మన్నన్ ముదంబంది బ్రహ్మాదులున్ దైత్యరాజ్యాధిపత్యంబు గావించి సింహాసనాసీనునింజేసి మేలౌవరంబుల్ గృపంజేసి ప్రహ్లాదు రక్షించి నీ యాజ్ఞఁ బాలింపరే? దేవదేవా! భవద్దివ్యమాయాప్రభావంబు నెన్నంగ నే నెంతవాఁడం గృపాదృష్టి వీక్షించి రక్షింపు నీదాసదాసానుదాసుండ నేఁ బీరుదాసుండ నీనామమంత్రంబు నిత్యంబు పారాయణం బేను గావింతు న న్నేలు శౌరీ!

వామనావతారము

దయాంభోనిధీ! ధీనిధీ! ఆదికాలంబునన్ నిర్జర శ్రేణికిన్ శోక వారాశినిం దాటఁగా నావయై బ్రోవుచో నీవు మధ్యాహ్న కాలంబునం దర్కుఁ డుండన్ గ్రహో డుచ్ఛటాబద్ధసోమస్థితిన్ శ్రీశివద్వాదశిన్ వామనాకారమై దేవతామాతకున్ సంభవిం చెన్ మురారాతియున్ శంఖచక్రంబులొప్పం గదాపద్మముల్ నాల్గుహస్తంబులందాల్చి యుద్యత్పిశంగాకృతిన్ వక్త్రపద్మంబు చెన్నొంద మాణిక్యసత్కుండలోద్భాసి గండాగ్ర భాగుండు శ్రీవత్సవక్షుండు పంకేరుహాక్షుండు నిత్యేంది రావాసభృంగవ్రజవ్యాప్తసద్వై జయంతీలసన్మాలికాలంకృతుండున్ సువర్ణప్రభారత్నసత్కంకణస్వానమంజీర కేయూర కాంచీకలాపుండు గ్రైవేయసత్కౌస్తుభాభూషితుండై జనింపన్ బిడౌజాదిబృందారకుల్

యక్షతార్క్ష్యుల్ మునుల్ కిన్నరుల్ సిద్ధసాధ్యుల్ శశాంకార్కులుం జారణుల్ ఖేచరుల్ పద్మగర్భాదులుం జాలసంతుష్ట చేతస్కులై చింతలం బాసి రంభోర్వశీమేనకాద్యప్సరో గీత నృత్యంబులున్ దివ్యవాద్యంబులున్ మ్రోగఁగా సర్వలోకంబులున్ సౌఖ్యశోభాయ మానంబులై మించఁగాఁ బుష్పవర్షంబు వర్షించి రాదేవతాబృందము ల్సన్నుతింపన్ మదీయోదరస్థాయియై శ్రీరమానాథుఁ డీవేళ నీలాగు వర్తించెనేమో యటం చెంత యున్ దల్లి నంవిస్మయత్రాస సంతోషము ల్పొందినం దండ్రియౌ కశ్యపబ్రహ్మ వేదోక్తమంత్రంబులం బ్రస్తుతింపన్ ముకుందుండు తద్దివ్యదేహాకృతు ల్మాటుసేసెన్ వటుండయ్యుఁ గౌటిల్యరూపంబు దాల్చెం దగం దల్లియుం బాలునిం బ్రక్కలోఁ జేర్చియున్ స్తన్యపానం బొనర్పించియున్ జాత కర్మంబులం దీర్చి యక్కశ్యపబ్రహ్మచే మౌనిబృందంబు లబ్బాలకస్వామికిం దారు బాల్యోచితం బైనచౌలోపనైనాది కర్మంబు లానంద మింపొందఁ జేయించి సావిత్రి గాయత్రి మంత్రోపదేశంబు గావించి జీవుండు యజ్ఞోపవీతంబు నాకశ్యప బ్రహ్మయుం దల్లి మౌంజిన్ దగం గూర్పఁ గౌపీనమున్ ధాత్రి కృష్ణాజినంబునున్ మఱిం దండమున్ సోముఁడున్ దోయ జాప్తుండు ఛత్రంబునున్ ధాతయుం బాత్రమున్ వాణి రుద్రాక్షమాల్యంబు సప్తర్షులుం బ్రీతి దర్భ ల్పవిత్రంబులున్ యక్షనాథుండు భిక్షైకపాత్రంబు నిచ్చెం దగన్ వామనస్వామికిన్ గౌరి భిక్షంబు పెట్టెన్ విధాత్రర్షి బృందార్చితుండై వటుండున్ హితాచార మార్గంబునన్ సుస్వరస్ఫూర్తితో వహ్ని మంత్రంబులన్ వహ్నినిన్ వ్రేల్చి సచ్ఛీలుఁడై లేచి మాయా వటుండున్ విదేశానుగమ్యార్థులై కొంద ఱుర్వీసురు ల్పోవఁగా వారలం గూడి సుత్రామరక్షాపరత్వంబునన్ స్వీయమాయా ప్రభావంబుచే లోకసామాన్యవిప్రార్భకుం డట్టులన్ దేవతా రాతియౌ నబ్బలిన్ జేరి భిక్షంబు యాచింపఁగా నేగుచోఁ గుక్షినిక్షిప్తవిశ్వంభరుం డౌటచే భూమి క్రుంగెన్ ఫణీంద్రుండు భారంబుచే మ్రొగ్గె నవ్వేళ నానర్మదానిమ్నగన్ దాటితత్తీర భూమీసమీపం బునందొప్పు నింద్రారియజ్ఞోల్లసద్వాటికం బ్రీతిఁ దాఁ జొచ్చి కాంచెన్ జిగిస్మీఱ గంధర్వ మేధాలయంబున్ వెసందాటియున్ వచ్చుచోఁ బౌరులుం జూచి గౌరీశుఁడో? మాధవుండో! విధాతృండో! చండాంశుఁడో? పాలకుండో? సదంభస్థితిన్ వచ్చువాఁ డిద్ధరన్ భూసురుం డెవ్వఁ డీసుందరా కారుఁ డంచున్ మహావిస్మయభ్రాంతులై బ్రహ్మచారిన్విలోకించి సభ్యుల్ రహస్యంబునం వారువారల్ ప్రసంగింపుచుండన్

సభా స్థానముంజేరి యాసామగానంబులం జేయుహోత్రౌఘముం జూచి తన్మంత్ర తంత్రార్థ భావంబులం బల్కునయ్యాజులం గూడుచున్ హోమకుండంబులం దున్న త్రేతాగ్నులన్ వ్రేల్చు చో యాజకాళిం బరీక్షింపుచుం బెక్కురీతు ల్మఖప్రక్రియా రంభము ల్సెప్పు సభ్యావళిం గూడుచున్ వామనాకారుఁడున్ జిత్రలీలన్ భయం బందినట్లుం దలంగున్ జెలంగున్ మెలంగున్ విలాసంబుచే వంగుచున్ వ్రాలుచుం గొందఱం జర్చ సేయున్ జట ల్కొందఱన్ జెప్పుఁ దొఁ గొందఱం చేరి తర్కించు సద్గోష్ఠి సేయున్వచించున్ దగం గొందఱం జూచి నవ్వున్ వటుం డిట్లనేకప్రకారం బులం దన్నిరూపంబులై తోచుచున్ దగ్గఱ న్మాయభిక్షుండు రక్షఃపతిం జూచి వీడే బలీంద్రుండు వీడే బిడౌజాగ్ని ధర్మాదిదిక్పాలురం గెల్చి ముల్లోకముల్ దా స్వతశ్శక్తిఁ బాలించు నుద్దాముఁడై మించి నానాధ్వరానీక సద్దానధర్మప్రవీణుండు సత్యానుకంపా వ్రతాచారశీలుండు వీడే గదా యంచు దర్భ ల్పవిత్రాక్షతల్ పట్టియున్ సవ్యహస్తం బొగిం జాచి స్వస్తి త్రిలోకైకరాడ్భర్తకున్ దానవానీకరక్షా లసత్కర్తకంచున్ వటుం డిట్లు దీవించి నిల్చున్న సద్వేదపుంజంబు నా నిష్కళంకుండు సత్తాపసుండున్ లసద్దండఛత్రుండు భిక్షైకపాత్రుండు పూర్ణేందుబింబాననం బొప్ప మాయావివాదుం డునై మించునవ్వామనుం జూచి యాచార్యుఁ డైనట్టి శుక్రుండు దా లేచి ప్రీతిన్ శుభాధిక్యముం గూర్చి ప్రశ్నించినన్ దానవేంద్రుండునన్ వందనం బిమ్ముగాఁజేసి భద్రాసనం బిచ్చి పత్నీసమేతంబుగాఁ బాదముల్ గడ్గి తత్పాదతీర్థంబు మస్తంబునం దాల్చి యంతం దడిన్ దుడ్చి యభ్యాగతున్ దాన వేంద్రుండు వీక్షించి యో వామనా! నిన్నుఁ గన్నట్టివా రెవ్వండ వేదేశ మేగ్రామ మేవంశ మేనామమో నీవు విచ్చేయుటన్ జన్మమున్ వంశమున్ గ్రామమున్ గేహమున్ నేఁడు సాఫల్యమందెం గృతార్థుండ నైతిన్ భవద్దర్శనం బౌట నే ధన్యతం బొందితిన్ నీకుఁ జేలంబులో? కాంచనంబో? తగన్ ధేను పుంజంబొ? వాహంబులో? వారణేంద్రంబులో? రత్నరాజంబులో? భూములో? కన్యలో? ధామవారంబులో? గ్రామపూరంబులో? సద్విజోత్తంస? యేమేమివాంఛింతు వో యిచ్చెదం గోరుమంచున్ బలిస్వామియున్ ధర్మయుక్తంబు గా బల్కినన్ సంతసం బంది సర్వేశ్వరుం డిట్లనెన్ నాకిదే స్థానమంచేక్రియం బల్కనౌ నొక్కటంగాక సర్వత్ర నే నిండియుందున్ మఱెవ్వారివాఁ డంచు నెట్లాడుదున్ నేను నాయంతవాఁ డౌచు వర్తింతు నివ్వేళ నివ్వర్తనం బంచు నేలా వచిం తేను

నానాప్రకారంబులన్ సంచరిం తున్ భువిన్ నేర్పులెన్నేనియున్ నేర్చియున్నాఁడ నా కెవ్వరుం గారు నే నెల్ల జీవాళికిం గూర్తునన్ దొంటివాఁ డంద్రు చుట్టంబు లే దొక్కఁడున్ లక్ష్మియుం దొల్లియుం గల్గె నే నెందుసన్మార్గులం జొచ్చియుందున్ వినంజెల్లు నీవాక్కు సత్యంబు సత్కీర్తిదం బన్వయార్థ్వంబు ధర్మానుకంపాపరుల్ సంగరాళిప్రవీణుల్ వదాన్యుల్ విశేషజ్ఞులై తాతతండ్రుల్ బలోదగ్రశౌర్యుల్ ప్రతాపప్రభావాఢ్యులై తాత లట్లుండ నింద్రాదులుం దన్ను వేడం జిరాయుష్యముం బ్రీతితో నిచ్చె మీ తండ్రి యట్లుండఁగా నీ ప్రతాపంబు సామాన్యమా? యేకచక్రంబుగా మూడు లోకంబు లెల్లన్ సురేంద్రాది దిక్పాలురం గెల్చి సద్దానధర్మంబులందున్ బ్రశస్తుండవై యున్ననిన్ బోలఁగా నీత్రిలోకంబులం దియ్యెడన్ లేరు రాజేంద్రు డైనందుకుం బూజ్యులన్ విప్రులన్ సాధులం దన్పదేనిన్ విగర్వ్యంబులౌ వానిజన్మార్థగేహంబులున్ మున్నునిన్నున్ వదాన్యోత్తము ల్వెక్కు రెన్నం ద్రిలోకేశుఁ డీవంచు విచ్చేసినా నిందు నే నొంటివాఁడన్ వివేషంబు నేఁ గోర మూఁడడ్గులే నేల నా కి మ్మదే చాలు నా బ్రహ్మచూడాగ్రమున్ ముట్టెదన్ దాన వేంద్రా! యటన్నన్ బలీంద్రుండు తాఁ గ్రమ్మఱం బల్కె మీ రన్న మాటల్ యథార్థం బులౌఁ గాని న న్నింత స్వల్పంబుగాఁ గోరనేలా? ధరాఖండమో రాష్ట్రలోకంబులో కన్యలో వారణా శ్వంబులో విత్తరత్నంబులో వేడకే బాల్యవృత్తిన్ వెసన్ నీవు నన్ గోరు నీ స్వల్ప మేరీతి నీకిత్తు నన్నన్ ముఖంబందు నవ్వొల్కఁగా వాగ్మియౌ వామనుండున్ సురా రాతితో ఛత్రమో జన్నిదంబో తగన్ మౌంజియో దండమోగాక యే నిక్కమౌ నెక్కడన్ ధాత్రిఖండంబు నాగాశ్వబృందంబు కన్యార్థభోగంబు లవ్వెక్కడన్ వేడ నొండేమియుం గావు నాకిమ్ము మూఁడడ్గులే చాలు నాపాలి కీ స్వల్పమే చూడ బ్రహ్మాండమౌ లేశమైనం బ్రియస్ఫూర్తి చేకూరు దానిన్ మహామేరుతుల్యంబుగా నెంచ కున్నన్ గృతార్థత్వమే లేదు – ఆశాపిశాచంబుచేఁ దొల్లిరాజు ల్మహారాజులుం జక్రవర్తుల్ తగన్ ధర్మకామార్థభోగంబులం దీప్సితస్ఫూర్తినిం గాంచిరే? యాశకున్ మేర లే దెట్లుభావించినన్ నీవు సద్దాతవంచున్ సమస్తంబు నేఁ గోరుటల్ ధర్మమా? నా కొలందిం ద్రిపాదంబు లేఁ గోరితిం గొంచెమం చెన్న కీవిమ్ము చాలుం బ్రియస్ఫూర్తిచే నన్న యవ్వామన స్వామికిన్ దానముం జేయఁగా సమ్మతింజూపి యత్తోయపాత్రంబు గైకొన్నభూనాథునిం జూచి దైత్యాన్వయాచార్యుఁ డైనట్టి శుక్రుం డిటుల్ విన్నవించెన్

ధరాధీశ! యీతండు భూదేవుడుం గాడు విష్ణుండనాద్యుం డనంతుండు నీ దివ్య త్రైలోక్య సామ్రాజ్యమున్ నిన్ను వంచించి వృత్రారి కీఁబూని యక్కశ్యపబ్రహ్మ సూనుం డునై వామనాకారముం దాల్చి జన్మించి విచ్చేసినాఁ డీక్రియన్ నీవు పాదత్రయం బుర్వి నీయంగ ముల్లోకముల్ మూఁడు పాదాలతో నాక్రమించున్ ధరాచక్రసామ్రాజ్య సంభోగముల్దక్కి భూమీధరారణ్య మధ్యంబులన్ మౌనియై సంచరింపంగఁజేకూరు సత్యంబు నా వాక్యముల్ నమ్ము డెందంబులోనన్ భువిన్ దానధౌరేయులైనన్ ధనం బంతయుం దానముం జేసి నిర్భాగ్యులై ముందు దా రేమియుం జేయఁగా లేరు విత్తంబు లేకున్న సత్కర్మ మేలాగు చేయంగవచ్చున్ ధనం బైదు భాగంబులుం జేసి కామార్థధర్మాశ్రిత శ్రేణికిన్ గీర్తికిం దుల్య భాగాలుగాఁ బంచి యిందందు సౌఖ్యోన్నతిం బొందుటే లెస్స యీ మార్గముం దప్పఁగాఁ బాడియే నాహితం బింత గాదంచు నీ దాన మీ విచ్చినన్ సర్వముం బోవు నీ కున్న లేశంబునున్ దుష్కృతం బేమియున్ లేదు నే నొక్కసన్మార్గముం జెప్పదం గాంతలందున్ వివాహంబు లందున్ ద్విజశ్రేణి ప్రాణార్థ మాన ప్రణాశంబులం బొంకగా వచ్చు దోషంబు లేదందు రార్యుల్ ధరన్ వంశమున్ రాజ్యమున్ దేజమున్ నిల్పు మీకుబ్జుఁడున్ స్వల్ప మార్గంబునం బోడు త్రైవిక్రమ స్ఫూర్తి బ్రహ్మాండమున్ నిండినన్ మాన్పఁగా నెవ్వరున్ లేరటంచున్ హితోక్తుల్ గురుం డానతీయన్ నిశాటేంద్రు డాలించి వాక్రుచ్చె నీ లాగునన్ దావకోక్తుల్ నిజంబౌ గృహస్థాశ్రమాచార మింతే యగుంగాని తద్ధర్మకామార్థ సత్కీర్తు లేమైనఁ బ్రార్థింపఁగా నిత్తునంచున్ వెసన్ విత్తలోభంబుచే నీయకున్నం దగంబల్కి లేదన్న పాపంబుకంటెన్ ధరన్ దష్కృతం బెద్ది? యే నెట్టిదుష్కర్మునైనన్ భరింపంగలంగాని సత్యాపహు న్నోమియలే నంచు భూదేవియున్ బ్రహ్మతోఁ బల్కదే? యాజి వెన్నియ్యకే చచ్చుకంటెన్ వచస్సత్యముం దప్పకే యిచ్చుకంటెన్ సుధీరాళికిన్ భద్రముల్ వేఱ ప్రాపించునే? తొల్లిరాజుల్ మహారాజ్యగర్వోన్నతిం బొందరే? వార లేరీ? మహైశ్వర్య ముల్ గొంచుఁబోఁగల్గిరే? ధాత్రిపై వైన్యుఁడున్ దా గయుండున్ శిబిక్ష్మాధవాదుల్ యశస్కాములై యియ్యరే కోరికల్ యజ్ఞయాగంబులన్ యోగ మార్గంబులం జూడ రానట్టి విష్ణుండు గుబ్జుండుగా వచ్చె మా బోంట్ల కిష్టార్థ మియ్యంగరాదే? తగ న్మున్ను శ్రీదేవికిం గొప్పుపై సత్కుచగ్రావయుగ్మంబుపై మేనిపై ఱొమ్ముపైఁ బైటపైఁ బాదపద్మాలపై నూత్నమర్యాదలం బొందు శ్రీనాథు హస్తాబ్జ

మీరీతిఁ గ్రిందౌట నా కేలుమీదౌట మేల్గాదె? యీ రాజ్యముం గీజ్యముం గాయముం బ్రాయమున్ శాశ్వ తంబే? శశాంకార్కముఖ్యగ్రహంబుల్ గతుల్దప్పినన్ బర్వత వ్రాతముల్ గ్రుంగినన్ మేరు భూమీధరంబట్టె దొర్లాడినన్ సాగరం బింకినన్ మృత్యు వాసన్న మేయైన వంశాంతమైనన్ నిజం బింత రానిమ్ము కానిమ్ము శ్రీనాథుఁడైనన్ శివానాథుఁడేయైన బ్రాహ్మీధవుండైన నౌఁగాక యభ్యాగతుండై పగన్ వచ్చినం ద్రిప్పఁగానేర నాజిహ్వ నీవేళ నీచిన్నికుబ్జప్రభుం గాదటంచూరకే పంప నేనోప సత్యంబుగాఁ బల్కినట్లిచ్చుచో విష్ణుఁ డేలా ననుం గట్టు? తాఁ గట్టినన్ విప్పకే పోవునే? పోవని మ్మన్నమా టెంత యుందప్పు కేనిత్తు నంచన్న శుక్రుండు గోపించి మచ్ఛాసనోల్లంఘనం బీవుగావిం తువే? యింతధిక్కారమా? శీఘ్రకాలంబునందే పదభ్రష్టతం బొందుమంచున్ శపింపన్ నిశాటేంద్రుఁడున్ శాపదష్టుండునైకూడ సత్యంబుఁ బాలించువాఁడై మనస్థైర్యముం బాయకే తాఁ జిరంజీవియై యుండఁగావచ్చు నెన్నేని కష్టమ్ములున్ బంధముల్ గల్గంగాకేమి? జీవార్థబృందంబులుం బోయినం బోవుగాకేమి? మానార్థు లెవ్వేళఁ దామాడుసూక్తి ప్రకారంబె వర్తింతు రేమాత్రముం దప్పఁబో రన్నవేళన్ నిశాటేంద్రు నర్ధాంగి వింధ్యావళీదేవి ప్రాణేశునాజ్ఞానుసారంబుగా నీరపాత్రంబుఁ దాఁ దెచ్చినన్ వేగ దైత్యేంద్రుఁ డాకుబ్జునిం జేరఁగాబిల్చి పీఠంబుపై నుంచి సర్వాఘవిచ్ఛేదమున్ సజ్జనశ్రీదమున్ మౌనిహృన్మోదమున్ శౌరిశ్రీపాదమున్ వామపాదంబునున్ భక్తిప్రక్షాళనంబుం దగంజేసి తత్పాదతోయంబుఁ దా నుత్తమాంగంబునం దాల్చి భక్తిప్రపత్తిన్ నమోవాకముల్ సెప్పి కాలంబు దేశంబు పాత్రంబు గుర్తించి ధాత్రీసురేంద్రాయ వేదస్వరూపాయ విశ్వంభరాయ ప్రదాస్యామి ధాత్రీం త్రిపాదామటంచుంగ్రియాక్షిప్రుఁడై దానవేంద్రుండు చేసాచి పూజించి బ్రహ్మార్పణం బంచు నద్దానమున్ ధార వోయంగ నద్ధార రానీక తానడ్డ మైనం గవిన్ గుబ్జుఁడున్ దర్భచే గ్రుచ్చినం దాన నేకాక్షుఁ డయ్యెన్; సురేంద్రారిదానాంబుధారన్ గ్రహింపంగ మాయావటుం డిమ్ముగాఁ జాచె లక్ష్మీకుచోపాస్తమున్ హస్తమున్ నిర్జరేంద్రారియుం గుబ్జరూపుండు వైకుంఠుఁడే యన్న భావంబుతో దేశకాలంబులన్ శుక్రువాక్యంబులన్ నాశముం జక్క యోజించి సత్పాత్రమంచుం ద్రిపాదోర్విఁ దా దానమిచ్చెన్ జగంబెల్లఁ గీర్తింపఁగాఁ; దత్సముల్ భూమిపైఁ గల్గిరే! ధాత్రి దానంబుతోఁ దుల్య మేదానముం గా దిహ స్వర్గలోకంబులం

గీర్తి సత్కృత్యముం బొందుమంచున్ వటుం డిట్లు పల్కెన్ మహాస్వల్పముం గోరినానంచు భావింపకే యిచ్చితీయర్థమే ముజ్జగంబెల్ల మా కిచ్చుటల్ చాలునంచన్న వాక్యంబులన్ హర్షనిర్భీతచేతస్కుఁడై దానవేంద్రుండు సంతృప్తుఁడయ్యెన్ సరోజాక్షుఁ డున్ సర్వభూతేశ్వరుం డౌటచే విశ్వమెల్లన్ శుభప్రాభవోపేతమై యొప్పినం బంచభూతంబు లంతన్ బళీయంచుఁ గీర్తించె; దేవోరగుల్ సిద్ధగంధర్వులుం గిన్నరుల్ పక్షియక్షాదులున్ దేవమౌనుల్ ప్రమోదించి సంకీర్తనల్ సేయఁగాఁ బుష్ప వర్షంబు వర్షింప దూర్యధ్వనుల్ మ్రోయగా గుబ్జుఁ డింతై మఱింతై యికంతై వియద్వీధి యంతై పయోదాళికంతై సుధా దామునంతై సరోజాప్తునంతై ధ్రువశ్రేణికంతై మహర్వాటికంతైవెసన్ సత్యలోకోన్నతుండై యజాండాంతసంవర్ధియై సూర్యుఁడున్ ఛత్రమై మస్తరత్నంబునై కర్ణభూషంబునై కంఠమాణిక్యమై స్వర్ణ కేయూరమై హస్తభూషంబునై మధ్యవస్త్రంబునై నూపురంబై వటుండిట్లు బ్రహ్మాండమున్ నిండి విశ్వాకృతిం దాల్చి యాకాశమున్ స్వర్గమున్ లోకముల్ దిక్కులున్ జంగమస్థావరం బైన సర్వ ప్రపంచం బునుం దానయై యేకమై చూడఁ ద్రైవిక్రముం డయ్యు భూలోకమంతై భువర్లోకము న్మించి స్వర్లోకముం దాటి యంతన్ మహాలోకమన్ మీఱి వేవేగ దేవర్షి ముఖ్యుల్ మహాభూతసంఘాన్వితం బైనబ్రహ్మాండ భాండంబులున్ మేనికిన్ గప్పుగా నొప్పియుం డన్ విజృంభించి యొక్కడ్గుచేఁ గ్రింది భూలోకముం గప్పి, వేఱొక్కపాదంబునన్ మీదిలోకంబు లెల్లన్ విలంఘించి, కన్పట్టకే పద్మగర్భాండ భాండోత్కటాహం బొగిన్ విచ్చియున్ వేంద్రమైనం బరుల్ గానరా నొక్కఁడై వాగ్భగప్రాప్తుఁడై మాధవస్వామి యొప్పెం; ద్రిలోకంబు లెల్లన్ వడిందాటి యచ్చోఁ బదాబ్జా గ్రతేజంబునన్ సత్యలోకంబునన్ ధాతృతేజం బడంచెన్ సహస్రాంశురీతిన్ దివంబైననిష్పాపులై యందు వాసించురాజుల్ మరీచ్యాదిమౌనుల్ సనందాది యోగీశ్వరుల్ సంతతం బుండినన్ మూర్తిమంతంబులై మ్రోయునుద్యత్ప్రు రాణేతి హాసంబు లామ్నాయముల్ సంహితాదుల్ గురుజ్ఞానవహ్నిన్ విదగ్ధాఘ కర్మౌఘు లైనట్టివారెల్లఁ దత్పాదకంజంబు నీక్షించి సద్భక్తితో మ్రొక్కి తామెల్ల నిత్యంబుఁ బూజించునిక్షేపముంగంటి మంచుం బ్రమోదించిచూడన్ విధాతృండు పూజించె సద్యోగ మార్గంబులన్ బుష్పగంధాక్షత శ్రేణిచే దూపదీపాదు లర్పించి శంఖాది వాద్యంబు లొప్పన్ జయధ్వానముల్ చేసి ప్రార్థించి యున్నంత విశ్వాబ్జగర్భాండమెల్లం

దగం దానయైయున్న సర్వేశ్వరుం జూచి లేశంబు భావింపఁగా లేక దైత్యేంద్రుఁడున్ సభ్యులున్ సన్నుతుల్ చేసినం బూర్వరీతిన్ వటుండై వెలుంగన్ నిశాటౌఘముల్ చూచి మోసంబునన్ విష్ణుఁ డీరీతి మాయావటుండౌట దా సుంత భావింపకే సత్యసంధుండు గానన్ నిజోక్తప్రకారంబు దైత్యేంద్రుఁడున్ దానమీయంగఁ గుబ్జుండునున్ ముజ్జగంబు ల్దగన్ దా గ్రహించెన్ బలారాతి కీఁబూని యంచున్ వటుం దూరుచుం బాఱనీకే విదారింత మంచున్ మహావీరులై హేతిరాహుల్ వడిన్ విప్రచిత్యాది దైతేయు లత్యుగ్రతన్ భండనాటోపసన్నద్ధులై శూలచక్రాసి బాణాదినానా యుధశ్రేణినిం దాల్చి సైన్యాలతో మూగినం జూచి శ్రీవిష్ణుదాసుల్ సునందుండు నందుండుఁ బేర్మిన్ జయుండున్ జయంతుండుఁ దార్క్ష్యశ్రుతాదు ల్మహాయూధనాథుల్ బృహత్సత్వసంపన్నులై సైన్యముం గూర్చిదైతేయ సంఘంబులన్ నాశ మొందించువారై రణాటోపసంరంభులై రాఁగ వారందఱం జూచి దైత్యేంద్రుఁడున్ శుక్రశాపంబుఁ జింతించిదై తేయులారా! యనిం బోరఁ గాలంబు గా దిప్పు డీసర్వభూతాళికిన్ సంపదాపత్ప్రభుం డైనదైవంబు భంజింపఁగా నేమిసేయన్ సురారాతి రాజ్యంబునన్ నిర్జరస్వామినాశంబు దేవేంద్రరాజ్యం బునన్ దానవశ్రేణి చేట్పాటుగానన్ సురారాతులం గాంచినన్ భీతిచేఁ బాఱువైకుంఠ దాసుల్ బలోద్రేకులై మిమ్ములం గెల్వఁగా వచ్చుటల్ దైవసత్వంబుగాదే? జిగిం దైవ మేవేళ వాటిల్లునో నాడు దైత్యాళికిం గెల్పుగున్ నేఁడు వల్దంచు బల్దుర్గము ల్మంత్రి మంత్రౌషధంబుల్ బలవ్యూహసామాద్యు పాయంబులం గాలముం జక్కఁగాఁ జూచి భూనాథుఁడుం బోరుటొప్పున్ రిపుశ్రేణులన్ మోహరింపంగ నిక్కాలముంగాదలుంగం బనేలేదు మీర ల్దలంగుం డటున్నన్, ముకుందైక భక్తాళికిన్ భీతులై చిక్కి దైతేయు లెల్లన్ రసాస్థానముం జేరి రావేళ వైకుంఠుహృద్భావ మూహించి పక్షీంద్రుఁడున్ వేగ దిక్పాలపాశంబులన్ దైత్యరాజేంద్రు బంధించె బాహుల్పదంబుల్ వెసం గట్టినన్ శ్రీధవానుగ్రహం బిట్టులున్నన్ మరెవ్వారుఁ దప్పింపలే రంచు దైత్యప్రభుండేమియుం జింతిలం బోక బద్ధాంగుఁడై నిల్వ హాహాధ్వను ల్దిక్కులం గల్గె సంపల్లయం బైనచో దైన్యకంపంబులం బొందకే తొంటికంటెన్ గడుంబెంపు దెంపున్ ధృతిన్ దేజముం గల్గునింద్రారినింజూచి కుబ్జుండు వల్కెన్ ద్రిపాదోర్విదానంబులో భూమియెల్లం దగం బాద మొందయ్యె స్వర్లోకము న్నాకు నేకాంఘ్రి యయ్యెన్ భవద్విత్త మెల్లం ద్విపాద

ప్రమాణంబె నీవిత్తు నన్నర్థ మీకున్న దోషంబు గాదే? మఱింకొక్క పాదంబుకున్ భూమియేదీ? యనన్, సత్యభంగప్రసందేహచేతస్కుఁడయ్యున్ భయాత్ముండుగాఁబోక సత్యోక్తి నాజిహ్మకుంగా కసత్యోక్తి లేదెన్నడున్ నీతృతీయంఘ్రికిన్ నాశిరం బిమ్ముగా నిత్తు దేవా! పదధ్వంసమైనం గులచ్ఛేదమైనన్ వినిర్బంధమై యర్థ నిర్మూలమై పోయినన్ లే దనంజాల నే బొంకుకుం జాల పద్మాక్షి! నీ వాదిదేవుండవై నన్ను బంధించుటల్ నిగ్రహంబో? లయంబో? శుభార్థంబొ? నేఁజెప్పఁగాఁజాల నీతో విరోధించి నీకెగ్గు గావించి నీ దాసులన్ హింసలం బెట్టి దేవారి ముఖ్యుల్ భవద్దాసు లే స్థానముం గాంతురో యట్టిటెంకిన్ దుదిం బొందరే? తొల్లి పెక్కండ్రు; నీతో విరోధంబెయైనన్ దుదిన్ ముక్తికిం గారణం బౌను; వైరుల్ హితుల్ లేరు నీ కెందు; నీ వెల్లరం బ్రోతు వీవిశ్వమెల్లన్ భవచ్ఛిద్విలాసంబు సర్వేశ! నిన్‌గొల్చినన్ దుర్లభం బేమి? యామృత్యువుం జెల్లెలా? కాలుఁ డేమాప్తుఁడా? కింకరుల్ భృత్యులా? బ్రహ్మయున్ జాతితోఁ జేసెనే తన్ను? నిత్యంబులే వైభవంబుల్ సతంబౌనటే? జీవులుం జెల్లరే? సారహీనంబు సంసారమెల్లం దటిచ్చంచలం బంచు భావింపకే మూఢులున్ సత్యదానాను కంపాపరిత్యక్తులై వ్యర్థులై కూలుచున్నారు ధాత్రిన్; జగత్కంటకుం డైనతండ్రిన్ విరోధించి నిష్కల్మషుం డైన మాతాత ప్రహ్లాదుఁడున్ సాధుసన్మాన్యుఁడై నీ పదద్వంద్వముం గొల్చియున్ ధన్యతం బొంది దీర్ఘాయురారోగ్య సంపన్నుఁ డయ్యెన్ విరోధంబుచేఁగాక మావారలుం దొల్లి నిన్ గాంచిరే? యర్థివై వచ్చి నన్నడ్గుటల్ నాదుపుణ్యంబుగాదే? యటంచున్ హరిన్ వేడుచున్న య్యెడన్ సంతతారాధితాత్మస్థితాబ్జాక్ష శ్రీపాదునిన్ ఘోర సంసార పాపాటవీమూల వేచ్ఛేదకున్ బ్రహ్మబోధాకళాహ్లాదు నిఃఖేదుఁ బ్రహ్లాదునిన్ ముందటం గాంచె నిట్లాగతుం డైన తాతం బొడంగాంచి వారాశిరాట్పాశ బద్ధుండు గానన్ సురేంద్రారి సాష్టాంగముం జేయఁగా లేక లజ్జన్ దలన్‌వంచి యా మ్రొక్కు చెల్లించినంతన్ మఖాగారసీమన్ సునందాదిభక్తాళి సేవింపఁ గూర్చున్న కుబ్జప్రభుం జూచి ప్రహ్లాదుఁ డానందబాష్పంబు లొల్కం బ్రణామంబు గావించి శ్రీవాసుదేవా! బలీంద్రున్ దగన్ నీవు మున్నింద్రసామ్రాజ్యసింహాసనాసీనునిం జేసియుం గ్రమ్మఱం ద్రిప్పుట ల్మేలు సామ్రాజ్యగర్వాంధకారంబునుం బాపి కారుణ్యముం జూపి రక్షించుటల్ గాక బంధించుటే? తత్వసంవేది కింద్రత్వమేలా? భవత్పాదసేవోపమం బౌనె దేవేంద్రభోగంబు? నారాయణా! యంచు భాషింపు

చున్నంత "నాద్యైకభిక్షాం ప్రభో దేహి మే శ్రీసతీవల్లభా" యంచుఁ గేల్మోడ్చి వింధ్యావళీ దేవి సంస్తోత్రముల్ చేసి నిల్చున్న వేళన్ విధాతృండు విచ్చేసి యోసర్వభూతేశ! యో దీనమందార! యో దేవదేవా! లవంబేని సత్యంబునుం దప్ప కే విత్త మెల్లన్ మనస్ఫూర్తిగా నిచ్చె దండార్హుడుం గాడు ధర్మాత్ముఁ డీతండు ప్రోవంగ నర్హుండు విడ్పించి నిర్భీతునించేసి రక్షింపు శౌరీ! భవత్పాదపద్మాభిషేకంబు గావించి పూజించు సద్భక్తుఁడే నీవు ప్రత్యక్షమై వచ్చి వేడన్ నినున్ శ్రీరమానాథుగాఁ దాను గుర్తించి రాజ్యంబు సర్వంబు నర్పించు వానిన్ బలిం బాశబద్ధాంగునిం జేయఁగాఁబాడియే? యన్న బ్రహ్మోక్తు లాలించి శ్రీశుండు పల్కెం గృపాదృష్టిచే నెవ్వనిం బ్రోవ వీక్షింతునో వాని సర్వార్థమున్ నే హరింతున్ మదోద్రేకగర్వాంధులై తమ్ము నన్నుం గనన్ లేనివారిన్ భవాంభోధిలో మున్గుచుం దేలుచుం బుట్టుచుం గిట్టుచున్ సర్వజంతువ్రజ గ్రస్తులై భూరిబాధాప్రభిన్నాత్ములై స్రుక్కఁగాఁ జేయుదున్ విత్తవిద్యావయోరూపసత్పో జ్జ్వలైశ్వర్య కర్మంబులన్ గర్వనిర్ముక్తుఁడై యేకభంగిన్ విశుద్ధామలుండై ప్రవర్తించు నెవ్వాడు వాఁ డెందు నాకూర్చిరక్షింపఁగా నర్హుఁడుంగాన నీతండు శాపాగ్నిసంతప్తుఁడై బాంధవత్యక్తుఁడై వర్జితైశ్వర్యుఁడై బీదయై సత్యకారుణ్యసన్మాన్యసౌజన్యసంయుక్తుఁడై యీ క్రియ న్మాయనుం గెల్చెఁ బుణ్యుం డితండల్పుఁడే? దానవుండంచు నిర్వైరి మర్యాద నేనుం బరీక్షింపఁగా నీక్రియం బల్కితిన్ సత్యసంపన్నుఁడే నిర్మలాచారుఁడే నిక్క మీతండు మేల్మేలు నాకు న్మదిన్ మెచ్చుగావచ్చె; సావర్ణిమన్వోచు నీతండు దేవేంద్రుఁడౌ దేవతాశ్రేనికాపై జిగిం బొందఁగా మత్పదంబిచ్చి రక్షింపుదున్ బాధలున్ వ్యాధులున్ దప్పులున్ నొప్పులున్ లేనియావిశ్వకర్మైకనిర్మాణమున్ దాన వారాధితం బైనసుస్థానధామంబునన్ సద్విబూతిన్ నివాసించు నందాక నీదైత్యనాథుం డటంచున్ బలిం జూచి సేమంబు నీ సేనకున్ నీవు పాతాళలోకాధినాథుండవై యేలుకో! శాశ్వతానంద సామ్రాజ్యపట్టంబు నీదే సుమీ! దేవరాజ్యంబు కంటెన్ గడున్ శ్రేష్ఠ మచ్చోట దుఃఖంబులున్ బాధలున్ దుర్మృతుల్ లేవు ధర్మాత్ము లౌవారికెల్లన్ నివానార్హ మాలోకమం దాధిపత్యంబుతో నొప్పి నీవుండు మెవ్వేళ నీయాజ్ఞకున్ లో బడంబోని దైత్యావళిం బట్టి నాచక్ర మేతెంచి ఖండించు నచ్చోట లోకేశ ముఖ్యాళికిన్ లోనుగాకుంద వే నెప్పుడున్ నిన్ను రక్షింపుచుందున్ గనన్ వచ్చెదం బ్రేమమీరన్ భయం బేమి లేదంచుఁ బద్మాక్షుఁ డీరితి సంప్రీతి మాధుర్యసారంబులై పల్కు వాక్యంబు

లాలించి యానందచేతస్కుఁడై దానవస్వామి సద్భక్తితాత్పర్య మింపొందఁగా నిట్లనెన్ శ్రీహరీ! యోగులున్ మౌనులున్ దేవతానాథులున్ లోకపాలాదులుం బొంద రానట్టి యుష్మత్కృపన్ నన్నుఁ బెంపొందగాఁజేసి రక్షించి తీవాశ్రితత్రాణ బద్ధాదరా! నిన్ను భక్తిం బొడంగాంచి సేవింపఁగా నాపదల్ గల్గునే? యంచుఁ గీర్తింపఁగా బంధని ర్ముక్తుఁడై యిందిరాభర్తకున్ మ్రొక్కి వాగ్భర్తకుం దాఁ బ్రణామంబు గావించి మారారికిన్ వందనం బిమ్ముగాఁజేసి యంతన్ నిజాత్మీయబంధుద్విజశ్రేష్ఠులం గూడి వేడ్కన్ బలీంద్రుండు సుస్థానధామంబునుం జేర గోవిందకారుణ్యసంప్రాప్తుఁడైధన్యతం బొంది ప్రహ్లాదభక్తుండు పద్మాక్షుతో నిట్లనెన్ ధాతయున్ నీ ప్రసాదం బొగిన్ గానఁ డీలక్ష్మిలం బొందగానేరఁ డిట్లెంతలుం జాలఁగాలేరు దైతేయులౌ మాకు బ్రహ్మాదిసం పూజితాంఘ్రిద్వయస్వామి వైనట్టినీ వియ్యెడన్ దుర్గపాలుండవైనావు దేవా! భవత్పాదకం జాతయుగ్మంబు సేవించిగాదే మహైశ్వర్యదివ్య ప్రభావాత్ములై తొల్లి మావారలున్ మించి రెన్నంగ మే మెంత? దుష్టక్రియాలోలతం గుత్సితస్వాంతు లైనట్టి మాకున్ భవన్మంగళోద్యత్కృపాదృష్టిచే సత్పదం బందఁగా మేము మున్నేమిపుణ్యంబులం జేసినామో? మముం బ్రోచుటల్ చిత్రమయ్యెన్; సమస్తాంతరంగుడవయ్యున్ సమా లోకనస్వామివయ్యున్ విపక్షంబు సుంతేనియున్ లేక నిష్కామభక్తాళికిం గామితార్థప్రద స్వామివైనావు కల్పద్రుమప్రౌఢి; నిట్లన్న ప్రహ్లాదునిం జూచి మాయావటుం డిట్లు వల్కెన్ శుభంబే సుతా! నీకు నీ వారికిన్ నేఁడు నీ పౌత్రునిం దోడు కంబోయి సుస్థానముం జేరి యందుండుమా నే గదాపాణినై యెల్ల కాలంబుఁ గాపాడుదున్ లెమ్మటన్నన్ మురారాతికిన్ మ్రొక్కి ప్రహ్లాదుఁ డంతన్ బలిం గూడి సర్వాసురశ్రేణితోఁ దాను ధాత్రీబిలద్వారముం జొచ్చి సుస్థానలోకంబు చేరంగ నిచ్చో ధరన్ బ్రహ్మవిద్యా జకశ్రేణిమధ్యంబునం గూరుచున్నట్టి శుక్రున్ విలోకించి శ్రీశుం డిటుల్వల్కె యాగంబునం దెట్టి లోపంబు గాకుండఁ బూర్ణత్వ మొందింపుమన్నన్ ద్విజస్వామి యున్ సర్వకర్మాధినాథుండవై యజ్ఞ రూపుండవై కర్తవై భోక్తవై యెప్పు నీ వియ్యెడం దృప్తి నొందంగ నే లోపముం గల్గునే? కర్మయోగాళికిన్ దేశకాలార్హసన్మం త్రతంత్రంబు లన్ నిన్నుఁ బేర్కొన్న లోపంబులు న్మానవే? యైన నీయాన పాలించుట ల్మేలుగాదే? హరీ! యింతకంటెన్ శుభం బేమి టం గల్గు? నాకంచు దైత్యేంద్రు యాగంబు సంపూర్తిగావించె నయ్యాజ్ఞచే బ్రహ్మమౌనీంద్ర సాహాయ్యుఁడై కావ్యుఁ

డారీతిఁ దా వామనుండై బలిస్వామి గైకొన్న త్రైలోక్యసామ్రాజ్యమున్ వజ్రి కిచ్చెం గృపాసాంద్రుఁడై; దక్షభృగ్వాదులున్ శంకరుండుం గుమారుండు దేవర్షిసందోహమున్ దేవతానీకమున్ ధాతయుం దాను నేకంబుగాఁ బోయి వే తల్లికిన్ గశ్యపబ్రహ్మకున్ మోదమింపొందగా లోకభూతాళికిన్ వల్లభుండై తగన్ వామనుండున్ యశోధర్మ లక్ష్మీసమేతుండునై దేవతావేదస్వర్గాపవర్గాళికెల్లన్ విభుండై యుపేంద్రాహ్వయుండై ప్రకాశించె నంతన్ విధాతృండు దిక్పాలురున్ శుక్రునిం గూడి యాకాశయానంబునన్ వామనున్ స్వర్గలోకంబుకుం దోడుకంబోయి రిట్లీబలాఢ్యుండు దోడౌటచే నింద్రుఁడున్ స్వీయరాజ్యంబుఁ దాఁ బొందఁగల్గెన్ మహాదివ్యశక్తి ప్రభాభాసమానుండు దమ్ముండు సేకూరఁగా నన్నకుం గోర్కులం దేమిలోపంబు గల్గున్? ధరన్ గర్భ భారంబుగాఁ బుత్రులం గాంచుకంటెన్ దగన్ బల్లిందుడైన సత్పుత్రుఁ డొక్కండె చాలున్ సురశ్రేణిఁ గడ్వారఁగన్నట్టి వేల్పమ్మ కూర్మిం దుదిం గన్న గుబ్జయ్యరీతిన్; సురేంద్రుం డుపేంద్రోరుదోర్వీర్యసంరక్షితం బైన త్రైలోక్య సామ్రాజ్యముం గ్రమ్మఱం బొందె నంతన్ విధాతృండు గౌరీధవుండున్ గుమారుండు దక్షుండు భృగ్వాదులున్ సిద్ధమౌనీంద్ర ముఖ్యుల్ విచిత్రోల్లసద్విక్రముం డైన విష్ణుం బ్రశంసించుచున్ స్వీయలోకంబులం జేరి సౌఖ్యోన్నతిం బొంది రీదివ్య గాథన్ బఠింపన్ సమస్తాఘము ల్వాయు శౌరీ! దయాంభోనిధీ!

పరశురామావతారము

వాసుదేవా! మహాదివ్యభావా! హరీ! నీవు మున్ హైహయాధీశుఁ డౌకార్త వీర్యార్జునుం డొక్కనాఁ డావనంబందు వేటాడ నేతెంచి తాఁబెద్దయుం బ్రొద్దు వేటాడి యాయాసముం బొంది సైన్యంబుతో క్షుత్పిపాసార్తుఁడై వచ్చి జమ్దగ్ని ఋష్యాశ్రమ స్థానముం జేరి దండప్రణామంబు గావించి నిల్చున్నరాజేంద్రు మన్నించి యారాజు కున్ రాజభృత్యాళికం బ్రీతితో హోమధేనుప్రసాదంబుచే నిష్టమృష్టాన్నముల్ చాల నర్పించినం దృప్తిగా మెక్కి కూర్చుండి యాధేనువుం గోరి యీ వైభవం బేల? యైశ్వర్య మేలా? తగన్ ధేనువే చాలు నీయావునుం బట్టి తెండంచు భృత్యాళి నంపన్ బలోద్రిక్తులై వార లా ధేనువుం బట్టి తే రాజు గొంపోయి మాహిష్మతీపట్టణం బున్ వడింజేరియున్నంతలో భార్గవుం డైనరాముండు పిత్రాశ్రమంబుం బ్రవేశించి సంతుష్టిగా నన్నమున్ మెక్కి మాయయ్య వల్దన్న లక్షింపకే ధేనువుం బట్టి కొం

పోవు చున్నాఁడటంచున్ మహాకోపముం బొంది కాలాగ్ని భంగిన్ గరిశ్రేణిపైఁ బాఱు సింహంబు రీతిన్ వెసం గార్తవీర్యార్జునుం దాకఁగా రాముఁ డేగెన్ గుఠారంబు వర్మంబు కోదండకాండైక ముఖ్యాయుధంబుల్ వెలుంగన్ బలోదగ్రుఁడై యుగ్రుఁడై చేరి యక్కార్తవీర్యార్జునుం జూచి నిల్చున్నఁ గాంచెన్ శరాకీర్ణతూణీరకోదండ శుం భత్కుఠారోగ్రభీమున్ మహోద్దాము రామున్ విలోకించి బాల్యంబునన్ బాడబుండయ్యు వైరప్రతీకారముం గోరి క్షాత్రంబు దీపింప భూపాలురీతిన్ రణాటోపము న్మానకే నిల్చియున్నాఁడు విప్రుం డటంచున్ దయంజూపఁగారాదు మాపట్ల నేదోషమున్ లేదు లెండేలసైపన్ ద్విజుం బట్టుడీ కొట్టుడంచున్ బలోపేతులన్ వీరులన్ మారు కొల్పంగ వారల్ గజస్యందనారూఢులై కొందఱున్ ఘోటకారూఢులై కొందఱుం గాల్బలంబుం బదే డుద్ధతాక్షౌహిణుల్ గూడిరా రామునిందామెదుర్కొన్నవారై గదా ఖడ్గ చక్ర త్రిశూలాది నానాయుధంబుల్ ప్రయోగించి నొప్పించినన్ వాని లెక్కింపకే విప్రుఁ డత్యంతరోషోత్కటావేశముం బెంచి నేత్రంబులన్ విస్ఫులింగంబులున్ రాలఁగా మండి యజ్ఞోపవీతంబుఁ జక్కన్ గటిం దోపి ప్రౌఢిన్ గరాళించి భాస్వత్కఠోరోద్ధతిం దత్కుఠారంబు సారించి పెన్మూకలం దొక్కఁడై దూకి యాజిన్ శిరంబుల్ కరంబుల్ గళంబుల్పదంబుల్ విజృంభించి ఖండింపుచుం గాయముల్ మధ్యభాగంబు లూరుల్ రంథంబు ల్గజంబుల్ హయంబు ల్పదాతుల్ ధరం గూలఁగా గండ్రగొడ్డంట దున్మాడి వేఱొక్కహస్తంబునన్ వింట బాణాళి సంధించి పెన్బాణవర్షంబుచే సైన్యమెల్లన్ మహిం గూల్చెఁ దద్రక్తముల్ నేలపై నేరులై పాఱఁగా భూతబేతాళపై శాచముల్ తండతండం బులై రక్తముల్ గ్రోలుచున్ మాంసము ల్మెక్కుచుం జాల సంతృప్తిఁజెందన్ సమిత్కేళి గావించినం గార్తవీర్యార్జునుం డంత నేనూరుహస్తంబులం దన్నిటన్ బాణబాణాస నంబు ల్వడిం దాల్చి వేఱొక్క యేనూరుహస్తాళిచే విందు లెక్కించియున్ శాతబాణాళి సంధించి యత్యుగ్రతన్ బాణవర్షంబు వర్షింపఁగా రాముఁ డుద్దండ కోపోద్ధతిం జాప మెక్కించి తీవ్రోగ్రనారాచసంఘంబుచే రాజు చాపంబులం ద్రుంచి వేఱొక్క బాణాళిచేతం గరంబుల్ సహస్రంబు ఖండించి యంతన్ శిరంబున్ గుఠారంబుచేఁ ద్రుంచినం గార్తవీర్యార్జునుం డీల్గెనవ్వేళఁ దత్పుత్రకుల్ తద్దయున్ భీతిచే యుద్ధము న్మాని పోవం దగం గోవునుం గ్రేపునున్ భండనోర్వీజయశ్రీధవుం డైనరాముండు వేవేగఁ గొంపోయి తాఁ దండ్రి కర్పించి సంగ్రామరంగక్రమం

బంతయున్ వారికిం జెప్పినం దండ్రి యత్యంతచింతాపరీతాత్ముఁడై రామునిం జూచి యిట్లేల హింసా విధానంబు గావించినావయ్య! ధర్మాత్ముఁడై యొప్పునారాజునుం జంపఁగాఁ బాడియే? పుత్ర! శాంతిక్షమన్ వీడినన్ సౌఖ్యముం గల్గునే? విప్రునిం జంపినన్ భూపతిం జంపినన్ దోషమం చార్యులుం బల్కినారంచుఁ జెప్పంగ నాలింపమే? తీర్థయాత్రాపరత్వంబునం బోయి తద్దోషముం బాపుకొమ్మన్న నేడాదిలో సర్వసత్పుణ్య తీర్థంబులం గ్రుంకి రాఁగా జలార్థంబుగా నొక్కనాఁ డెంతయున్ రేణుకాదేవి యాగంగ కుం బోయినన్ జాహ్నవీవారిలో నప్సరస్త్రీలు గంధర్వనాథుండు దోయాటముల్ సేయుచుండంగ వీక్షించు వేడ్కం బరాధీనచేతస్కయై కొంచె మాలస్యమైనన్ నిజే శుండు గోపించునంచున్ వడిం దోయము ల్నించి కుంభంబు మస్తంబునం బూని తా వచ్చుచో హోమకాలంబు మీఱన్ బయఃకుంభమున్ దించి భీతాత్మయై భర్తకున్ మ్రొక్కి కేల్మోడ్చి నిల్చున్న భార్యన్ మునీంద్రుండు బిట్టల్క నీక్షించి యాలస్యముం గూర్చి ప్రశ్నింపకే పుత్రులం జూచి మీ తల్లినిం జంపిరం డంచు శాసించె; వా రెల్లరుం దండ్రివాక్యంబు చెల్లింపఁగా నోడియున్నంత రామా! మదీయాజ్ఞ – నీయన్నలం దల్లినిం జంపుమన్నంతనే తండ్రికిన్ రాముఁడున్ మ్రొక్కి యొక్కడ్గులో నన్నలం దల్లినిం గండ్రగొడ్డంట ఖండించిన న్మెచ్చి మేలొప్పఁగా మస్తకం బూచినం దండ్రినిం జూచి సాష్టాంగ దండప్రణామంబు గావించి కేల్మోడ్చి యీకూలియున్నట్టి వారిం బునర్జీవులుంగాఁ గృపంజూడు మన్నం బునర్జీవులం జేసె; నిట్లే హతంబైన వారిం బునర్జీవులౌనట్టులన్ మన్పఁగాఁ దండ్రి శక్తుండుగాడేనిఁ బిత్రాజ్ఞయైనన్ ధరన్ రాముడ ట్లాచరింపం బరుల్ చూడఁగారాదు; మున్ భీతిచే యుద్ధము న్మాను నయ్యర్జునాత్మోద్భవుల్ దండ్రినిం జంపెనే యన్న వైరంబునుం బూని యారాముఁడున్ లేనివేళన్ నిరీక్షించి మున్యాశ్రమ స్థానమం దంతటం గాచియున్నంతలో నొక్కనాఁ డెంతయున్ భక్తి తాత్పర్యమొప్పన్ మునీంద్రుండు బాహ్యప్రపంచక్రియాతీతుఁడై యింద్రియశ్రేణి బంధించి నారాయణధ్యానపారీణుఁడై యోగనిష్ఠాగరిష్ఠాత్ముఁడై హోమశాలం దపోవృత్తిఁ గూర్చున్న సత్పుణ్యు నారాజ సూనుల్ దగం గ్రమ్మి నోరెత్త రాకుండఁ గంఠంబునం గ్రుచ్చి వే మస్తముం ద్రుంపఁగా నడ్డ మేతెంచి యారేణుకా దేవి దుఃఖింపఁగాఁ దల్లిశోకస్వరం బట్టె యాలించి యంతన్ వడిన్ జామదగ్న్యుండు నచ్చోటికిన్ వచ్చునాలో నరేంద్రాత్మజు ల్పోయినం

గూలియున్నట్టితండ్రి న్విలోకించి శోకించు సైదోడులం దల్లినిం జూచి యారాముఁ డుగ్రంబుగా మీరు దుఃఖింపఁగా వద్దు మాతండ్రి దేహంబు గాపాడు డేనిప్పుడే పోయి ప్రత్యుర్థులం బోరిలోఁ ద్రుంచి యేతెంతునంచుం గుఠారంబు జళిపించుచుం బోయి యాజిన్ రిపుశ్రేణికంఠంబులం ద్రుంచి రక్తప్రవాహంబు నిండేరులై పాఱఁగా రాజులున్ సైన్యముల్ గుట్టలై కూలఁగాఁజేసి తా నంతటంబోక ఘోరప్రతీకారముం జేయఁగాఁబూని ముయ్యే డుమారుల్ నృపాలావళిం బట్టి ఖండించి లోకంబులో రాజ శబ్దంబు లేకుండ రూపార్చె; విద్వేషమున్ దీర్పఁగాలేని పుత్రుండు పుత్రుండె? యారాముఁ డంతన్ శమంతంబునా నొప్పునప్పంచకంబందు భూపాలరక్తం బొగిం దొమ్మిదౌమడ్గులుం జేసి సర్వాత్ముఁడౌ దేవుఁడుం దానెయౌటం దనుంగూర్చి యాగంబు గావించియుం బూర్వదిక్ హోతకున్ బ్రహ్మకున్ దక్షిణంబం దుపద్రష్టయౌ కశ్యపబ్రహ్మకుం గూర్మితో నుత్త రోర్విం దగ న్మధ్యభూమిన్ సదస్యాళికిం గొంతభూదానముంజేసి తా జాహ్నవీతో యరాశిం బృథక్ స్నానముం జేసి నిష్కల్మషుండై పయోదావళిం బాసి భాసిల్లుచండాం శునింబోలె దివ్యాప్తుఁ డౌపుత్రుచే లబ్ధకాయస్థుఁడై సత్తపఃప్రౌఢిచేమింటజమ్దగ్ని సప్తర్షులందుండెఁ దా సప్తముండై ప్రకాశింపఁగా; భార్గవుం డైన రాముం డమోఘప్రభావుండు వేదర్షులందుం బ్రకాశించుఁ బైమన్వకాలంబునందున్; మహాశాంతుఁడై సంగ నిర్ముక్తుఁడై భవ్యుఁడై తా మహేంద్రాద్రియందున్న వాఁ డొప్పుమీఱన్ సుర ల్కిన్నరుల్ సిద్ధులున్ సాధ్యులుం బ్రస్తుతింపంగ; నీ రీతి నార్యుల్ పురాణాదులం జెప్పఁగా వింటి రామా! సదానందధామా! యశఃకామ! నీవే ధరాభార ముం బాప ముయ్యేడుమారుల్ నృపాం భోధికిం బాడబాగ్ని ప్రభన్ వెల్గి యేపార్చితౌరా! నమో జామదగ్న్యా! నమో దేవ దేవా! నమోదీనబంధూ! నమోభక్తమందార! మాం పాహి!

రామావతారము

శ్రీరామనామంబుచే భానువంశంబునం బుట్టి కోదండ పాండిత్య మొప్పం జతుర్వేదవేదాంతవేతృత్వసంపత్తియొప్పన్ ధనుర్వేదపారంగత ఖ్యాతియొప్పంగ గాధేయుయాగంబు రక్షింపఁగా లక్ష్మణుంగూడి యేతన్మునీంద్రోపదేశంబుచేతన్ మహామంత్రసారోక్తదివ్యాస్త్రము ల్పొంది దుస్తంత్రమాయాగుణోపేత నాతాటకం ద్రుంచి ఋష్యాశ్రమస్థానముం జేరి దుష్టాసు రుండౌ సుబాహున్ విదారించి

మాయావి మారీచు నేపార్చి యాగంబు సాంగంబుగాఁ బూర్తిగావించి చక్రాతినిన్ నాతిగఁజేసి యంతన్ విదేహోర్వీరాట్పట్టణంబుం దగంజేరి యచ్చోట గౌరీశు చాపంబు భంగంబుగావించి వై దేహిఁ బెండ్లాడి మాతాపితల్ మోదవారాశిఁ దేలాడఁగా ముప్వురుం దమ్ములుం గూర్మిమీఱన్ విదేహక్షమాధీశు పుత్రీత్రయంబున్ వివాహంబు లాడన్ మహోత్సాహ మింపొందఁగా భద్ర తూర్యస్వనంబుల్ ధరావ్యోమముల్ నిండ సీతాసమేతంబుగా ఛత్రముల్ చామరంబుల్ రథానేక పాశ్వప్రజంబింపు గుల్కంగ సైన్యంబుతోఁకూడి సాకేతపట్టంబుకుం బోవుచో మార్గమధ్యంబునన్ జామదగ్ని ప్రభ న్మాపి సాకేతముం జేరి యామీఁదటన్ దండ్రియాజ్ఞన్ మహారాజ్యభోగంబులం బాసి సౌమిత్రితో సీతతోఁ దాపసాకారముల్దాల్చి యాదండకారణ్యముం జేరి యచ్చో భరద్వాజఋష్యాది మౌనీంద్రులం బ్రోచి యంతన్ విరాధున్ గబంధున్ ఖరున్ దూషణుం ద్రైశిరుం బెక్కు దై తేయబృందంబులం దున్మి యాచుప్పనాతిన్ విరూపంబు గావించినన్ మాయసీతన్ దశాస్యుండు గొంపోవ నన్వేషణార్థం బరణ్యంబునం గ్రుమ్మఱం గాననోర్విన్ నిషాదాం గనన్ బ్రోచి పక్షిప్రభున్ మోక్షమొందించి వాలిం దలం ద్రుంచి సుగ్రీవునిం గాచి యమ్మారుతిం బంపి సీతాసమాచారముం జక్క గుర్తించి శాఖామృగశ్రేణులం గూర్చి వారాశి బంధించి సుగ్రీవనీలాంజనేయాంగదుల్ జాంబవన్ముఖ్యులుం దార్క్ష్యతారుల్ నలుండున్ సుషేణుండు ముఖ్యంబుగాఁ గీశవీరోత్తముల్ గొల్వఁగా నేగి యంభోనిధిం దాటి లంకావరోధంబు గావించి యక్కుంభకర్ణున్ విరూపాక్షు ధూమ్రాక్షుఁ గుంభున్ నికుంభాతికాయున్ మహాకాయు లన్ మేఘనాదాదిదై తేయవీరావళిం దానవానీకముంజుట్టి పెన్మట్టి యొక్కండునుం బోవనీకుండఁ జక్కాడి లంకేశునిన్ రావణుం జంపి యంతన్ దశాస్యానుజుం డైన భక్తున్ విభీషుం గృపం జూచి యవ్వానికిన్ దైత్యరాజ్యాభిషేకంబు గావించి లంకాపురీ రాజ్య మర్పించి దీవించి సీతాసమేతుండవై పుష్పకంబెక్కి సుగ్రీవసామీరినీలాంగ దాదిప్ల వంగాన్వయగ్రామణు ల్గొల్వ బ్రహ్మేశ్వరేంద్రాదిగీర్వాణముఖ్యుల్ ప్రశంసిం పఁగా వచ్చి సాకేతసామ్రాజ్యపట్టాభిషిక్తుండవై శిష్టులం బ్రోచుచున్ దుష్టులం దున్మచున్ సాధుభక్తాళికిం గల్పభూజంబవై సత్కృపాంభోధివై నీవుమాయానరుం డన్న విఖ్యాతితో నొప్పవే? పూజలం బొందవే? దాసులం బ్రోవవే? జానకీప్రాణనాథా! కృపాదృష్టితో మమ్ము రక్షింపవే! రామ! పట్టాభిరామా! సుధీకామ!

కృష్ణావతారము

శ్రీరామ! కృష్ణాభిధానంబుతోఁబుట్టి వ్రేపల్లెలోఁజాలగా బాల కేళీవిలాసంబు లం బ్రీతిఁ గ్రీడించి దుష్టాత్ములైనట్టిదై తేయులం బట్టి ఖండించి నందున్ సదానంద వారాశిఁ దేలించి కూర్మిన్ యశోదమ్మకున్ బుత్రలీలాసుఖం బిమ్ముగాఁగూర్ప నోయన్న రీతిన్ రసశ్రీలనొల్కించు నెమ్మోముతో వేణుహస్తంబుతోఁ గేకిపింఛంబుతోఁ దేని యల్లారుకెమ్మోవితో నున్ను చెక్కిళ్ళతోఁ బొల్పులంజిమ్ము మేల్పుష్పదామంబుతో మంచికస్తూరి తిల్కంబుతో నందముల్గారు కందోయితోఁ బైఁబడంగోరు శృంగార రూపంబుతో బంగరుం గజ్జియల్ మ్రోయఁగా దండతాయెత్తు లల్లాడఁగా హృద్వ చోల్లాస మిం పొందఁగా నామె కౌఁగింటిలో దూరి కన్మూయుచున్ ముద్దులం గుల్కుచున్ ముద్దుమాటల్ గూర్చుచున్ వచ్చియున్ రాని పిన్నల్కులం బల్కుచున్ బాల కేళీవినోదుండవై గోపికాడింభకౌఘంబుతోఁగూడి గోబృందముం గాయుచుం జల్దులన్ మెక్కుచున్ లీలగా వారితోడఁ గాలముం బుచ్చుచుండం బరీక్షార్థమై బ్రహ్మ విచ్చేసి గోగోప సంఘంబులన్ వేడ్కఁ గొంపోయి తా నొక్కచో దాచినన్ వెండియున్ గోవులం గోపసంతానమున్ వేఱనిర్మించి యన్నింటఁదానై మెలంగన్ విలోకించి పద్మోద్భవుం డాత్మలో విస్మయం బంది సత్యంబు గుర్తించి వేవేగ గోగోప సంఘంబులం దెచ్చి హేపద్మనాభా! రమాధీశ! యుష్మత్ప్రభావంబు నెంచంగ నే నెంతవాఁడన్ మదీయాపరాధంబు మన్నింపు మంచుం గడున్ సన్నుతు ల్సేయుచుంబోయె; వేఱొక్క నాఁడింద్రుఁ డేతెంచి కిన్కన్ శిలావర్ష మొక్కుమ్మడిం బెల్లు వర్షింపఁగా గోవులున్ గోపగోపీజనౌఘంబులున్ భీతిచే నిల్వఁగా లేక గోవింద! కృష్ణా! మముం బ్రోవుమన్నన్ దయాదృష్టి వీక్షించి నిర్భీతులై యుండు డంచుం బ్రబోధించి గోవర్ధనంబెత్తి ఛత్రంబుగాఁ బట్టి గోగోప గోపీజనానీకముం బ్రోవఁగా నోడి సూత్రాముఁడున్ వందనంబుల్ దగంజేసి ప్రార్థింపుచున్ నాకముంజేరె నంతన్ జగత్కంటకుండై హ్రదస్థాయియై భూతకోటిన్ మహాబాధలం బెట్టు కాళింగునింబట్టి నాల్కల్వేసందోడి భోగంబులం ద్రొక్కి నొవ్వంగమర్దించి గర్వంబడంగించి ప్రేమన్ జనానీకముంగావవే భక్తరక్షామణీ! యొక్క నాఁడింపెలర్పంగ బృందాటవిన్ వేణు నాదానుమోదంబుఁ జేకూర్చి లీలావినోదంబులం దేల్చి గోపీ వధూటీమనోహారివై రాసలీలావిశేషంబులన్ వారలందృప్తులం జేసి యంతన్ సుధీసాధువిద్వేషియైనట్టి

కంసున్ హతుంజేసి తద్బంధులైనట్టి దుష్టాసుర వ్రాతమున్ సంగరోర్వి న్విదారించి శిష్టాత్ములైనట్టి యా దేవకీదేవికిన్ భర్తకున్ హృత్ప్రమోదంబు గావించి యామీఁదటన్ వారలన్ ధన్యులం జేయవే? యాదవాంభోధి చంద్రుండవై మారకోటీ జగన్మోహనాకార మున్‌జెల్వుమీఱంగ శ్రీరుక్మిణీసత్యభామాది భార్యల్ పదార్వేల గోపీజనంబుల్ ప్రియంబార నీతోడ నెల్లప్పుడుం గూడిమాడన్ మహానందసంధాయివై ద్వారకావాసివై సర్వసౌభాగ్యసంపన్నతన్ సంతతాఖండ లైశ్వర్య సంపూర్ణ కాముండవై పాండవే యైక పక్షుండవై పార్థసూతుండవై శ్రీకురుక్షేత్ర సంగ్రామ రంగస్థలంబందు గీతా ప్రబోధంబు గావించి యథార్తరాష్ట్రుల్ శతంబున్ మహాయోధులైనట్టి గాంగేయ రాధేయ ద్రోణాభి మన్యాది వీరావళిన్ సంగరశ్రేణి నన్యోన్య వైరానుబంధంబులన్ రూపుమాయించి నీ భక్తులైనట్టి కౌంతేయులం బ్రోచి యామీఁద నయ్యాదవానీకమెల్లన్ విరోధించి యన్యోన్య వైరంబులం బెంచి కోపోద్ధతిన్ నాశమై పోవఁగాఁజేసి భూ భారముం బాపి వైకుంఠముంజేరి లక్ష్మీసమేతుండవై శేషతల్పుండవై యాదివిష్ణుండవై యొప్పితౌరా! విపద్దూర! సద్భక్త మందార! న నన్నేలుకోరా! నిరాకార! దామోదరా! సచ్చిదానందమూర్తీ! లసద్దివ్యకీర్తీ! నమస్తే నమస్తే! హరీ!

బుద్ధావతారము

తొల్లి యాత్రైపురీదైత్యనాథుల్ విరోధంబుచే శక్రముఖ్యామరాళిన్ విపద్వారిధిన్ ముంచినం దాళలేకే వెసన్ వెండికొండింటి ముక్కంటినింగూర్చి ప్రార్థింపుచున్ వచ్చి యద్దేవు నీక్షించి దండప్రణామంబులంజేసి కేల్మోడ్చి దేవాదిదేవా! మహోద్యత్ప్రభావా! శివా! త్రైపురీదానవుల్ సత్యసంపన్నులై మమ్ము బాధించుచున్నారు ప్రత్యర్థులన్ ద్రుంచి దీనార్తులన్ మమ్ము రక్షింపుమంచున్ మహాస్తోత్రముల్ సేయఁగా శంకరుండుం గటాక్షించి కోదండమెక్కించి బాణంబు సంధించి మంత్రించి వేయన్ మహాపావకజ్వాలలం గ్రక్కుచుం బెక్కు బాణంబులై తాఁకినన్ రక్కసుల్ స్రుక్కి పెన్గుప్పలై కూల వీక్షించి తోడ్తో మయుం దండఱన్ సిద్ధసారంబుచేతం బునర్జీవులం జేసినం జూచి మారారి చింతింపఁగా నయ్యెడం బంకజాక్షుండు మాయావిలాసంబుతో ధేనువై బ్రహ్మ వత్సంబునై వెంటరా దైత్యసంఘంబు విభ్రాంతితోఁ జూడఁగా గూపముం జొచ్చి యాసిద్ధసారంబునుం గ్రోలి నిశ్శేషముంజేసి బుద్ధాకృతిం దాల్చి

దైతేయపత్నీవ్రతం బెల్ల భంగంబు గావించి కామారి ఘోరోగ్రబాణానల జ్వాలచేఁ దత్పురంబుల్ త్రయంబున్ దహింపించి దైతేయులంగూల్చి సర్వంబు నిర్మూలముం జేసి యింద్రాది గీర్వాణయక్షోరగుల్ సిద్ధసాధ్యాదులున్ దేవతాభామినుల్ దివ్యభేరీమృదంగధ్వనుల్ సేయఁగా బూలు వర్షింపఁగా మౌనిబృందంబు లింపొంది హర్షింపఁగా నప్పురారిం బ్రశంసించుచున్ సర్వలోకంబులన్ సంతసశ్రీలఁ దేలించి రక్షించినా వౌర! బుద్ధావతారా! మహాదోషదూరా! శుభాకార! గోవర్ధనోద్ధార! వీరా! మహోదార! మాంపాహి!

కల్క్యవతారము

కృష్ణా! కలి ప్రత్యుగాంతంబునందున్ జగత్కంటకోద్వృత్తి దుర్వృత్తికిరాతౌఘముల్ వర్ణవృత్తంబులన్ సంకరం బాచరింపన్ మనుష్యుల్ స్వధర్మాశ్రమాచారముల్దప్పి యన్యాయ వృత్తిన్ మహాదోషభూయిష్ఠులైనన్ ధరాదేవి తద్భారముందాల్చలేకున్న సత్కల్కిరూపంబుచే నుల్లస ద్వాజిపై నెక్కి శాతాసి చేఁబూని దుష్టాత్ములంబట్టి ఖండించి వర్ణాశ్రమాచారముల్ చక్కగా నిల్పి పూర్వప్రకారంబునన్ సత్యశౌచ క్రియానీకముం బ్రోచి రక్షింపవే లోకమున్ గల్కిరూపా! సదా సచ్చిదానందరూపా! మహోద్యత్ప్రతాపా! త్రిలోకైక భూపా! నమోరామ! భద్రాద్రిధామా! లసద్దివ్యనామా! మహాసద్గుణస్తోమ! సీతాభిరామా! పరంధామ! నీకున్ సుమాల్యంబుగా నీదశాకార సత్కీర్తనం బియ్యెడం బ్రీతి నా నేర్చిన ట్లొప్పుగాఁ గూర్చి యీ దండకం బేను గావించితిన్ భక్తితో నీకె యర్పించితిన్ నేఁడుగైకొమ్మభీష్టార్థసౌఖ్యంబు మాకిమ్ము నిత్యమ్ము శ్రీశేష యాచార్య కారుణ్యవిస్ఫూర్తి చేతన్ సదా పీరుదాసుండ నీ భక్తుఁడన్ నన్ను నీ సత్కృపా పాంగదృష్టిన్ విలోకించి రక్షింపవే రావణారీ! సరోజాక్ష! లక్ష్మీశ! మాంపాహి! పాహి! మురారీ! హరీ! వాసుదేవా! భవత్పాదసేవాభిలాషైకచిత్తుండ నిన్నే శరణ్యంబుగా నమ్మి యున్నాఁడ! నా దోషముల్ వాపి రక్షింపవే రామచంద్రా! లసత్కీర్తిసాంద్రా! స్తుతాజామరేంద్ర! దయాళూ! నమస్తే నమస్తే నమస్తే నమః॥

సంపూర్ణము

ఓమ్

శ్రీ శేషగురు శతకము

కందపద్యములు

శ్రీ మదఖండ నిరీహ ని
రామయ సంవిత్స్వయం వి - రాజిత మగుశ్రీ
రామపరతత్వగోచర!
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 1

నిర్మల నిత్య నిరంజన
నిర్మధ్యాం తాదిమూర్తి - నిర్విషయజ్యో
తిర్మయ పావనకరుణా
శీర్మహదుక్తిప్రచర్య - శేషాచార్యా! 2

నీమహనీయ దయారస
మేమాత్రము లేకయున్న - నిల వివరింపన్
మామక భవహర మగునే?
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 3

భూమి జలాగ్ని సమీర
వ్యోమాతీత స్వయం స - ముజ్జ్వలిత పరం
ధామ నిజతత్వగోచర!
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 4

ఓమితి బ్రహ్మంబు శ్రుతి
ప్రామాణ్యం బమర నాది - ప్రణవంబుననే
యీ మాతృకత్రయ మొదవె
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 5

మీరి యకార ముకార మ
కారంబులు గల్గి యం ద - కారంబున నం

భోరుహ గర్భుం డొదవెను
శ్రీరమ్యం బమర జమిలి - శేషాచార్యా! 6

తామరసభవుఁడు విశ్వ
స్తోమంబు సృజించుఁ దా ర - జోగుణయుతుడై
యేమఱక సంతతంబును
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 7

దామోదరుం డుకారము
చేమఱి పొడమియును బ్రో చ - శేషజగతిఁదా
నాముకొని సత్వగుణమున
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 8

వ్యోమకచుండు మకారము
చే మానక పుట్టి విశ్వ - శిక్ష యొనర్చున్
దామసగుణ సంయుతుఁడై
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 9

ఈ మాతృకత్రయంబున
కీ మూర్తిత్రితయమునకు - నీ త్రిగుణములం
దేమిట నంటక వెలిఁగెదు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 10

తామరసభవుఁడ వీవే
తామరసాక్షుండ వీవె - తత్వము నీవే
వ్యోమక చుండవు నీవే
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 11

మామక దోషానేక ప
యోము క్సంఘాతములకు - నుగ్రం బగుజం
ఝూమారుత మగు దీవును
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 12

భ్రామిక నెట్టను గాలము
నా మీనము మ్రింగి వెడల - న ట్లఖిలజనుల్
వ్యామోహమునను జిక్కిరి
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 13

ఆముకొనెడు నజ్ఞానత
మోమయ దుర్ధ్వాంతపటల - మోచన మగు చి
ద్వ్యోమమణివన వెలింగెదు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 14

కామా ద్యరిషడ్వర్గము
నేమాత్రంబైన గెల్చు - నెఱుక గలారే
నీ మహిమఁ దెలియ నేర్తురు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 15

వ్యోమప్రభంజనాగ్ని
వ్యోమక్ష్మాభూతరాశి - యొక్కొక టైదై
తా మించె నిరువ దైదుగ
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 16

నేమమునఁ బంచవింశతి
యే మహితస్థూలమై ర - హింపఁగఁ గాయ
స్తోమముల నంట కలరుదు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 17

ఆమిక నింద్రియదశకము
తో మారుతపంచకంబు - తో ధీమనముల్
స్తోమింప సూక్ష్మతనువున
శ్రీ మించిన దేశికార్య! శేషాచార్యా! 18
భూమిన్ సూక్ష్మస్థూలమ
యామల భవకారణంబు - నై కారణకా

యామోఘమై వెలింగెదు
శ్రీమద్గురువర్య! జమిలి – శేషాచార్యా! 19

ఈ మూఁడు దేహములకుం
బ్రామి మహాకారణాంగ – బుద్ధుఁడ వగుచున్
థామముగ నం దజస్రము
శ్రీమించి చెలంగు దొర! శేషాచార్యా! 20

ఆ ముమ్మేనులకు నికా
శామల మగు విశ్వతైజ – సప్రాజ్ఞులకున్
సేమమున వెల్గుచుందువు
శ్రీమద్గురువర్య! జమిలి – శేషాచార్యా! 21

తన్మాత్రసంచయంబు మ
నోన్మనులకు మించియున్ మ – హోజ్జ్వలమై సం
విన్మాత్రగన్ వెలింగెదు
చిన్మోదావార్య! జమిలి – శేషాచార్యా! 22

అతుల విరాడ్వపువు హిర
ణ్యతనువు నవ్యాకృతాంగ – మామీఁద స్వరా
ట్ప్రతను వజాండాకృతి రం
జితమై వెల్గుదువు జమిలి – శేషాచార్యా! 23

దీమసమున జీవేశ్వర
నామాష్టశరీరమై త – నర్చుచు ఘనచి
ద్భూమానందత నొప్పెదు
శ్రీమద్గురువర్య! జమిలి – శేషాచార్యా! 24

భూమిన్ బిండాజాండము
లేమఱకను లోబయల్ ర – హించి వెలుఁగు పూ
ర్ణామల నిత్య నిరంజన!
శ్రీమద్గురువర్య! జమిలి – శేషాచార్యా! 25

సామామ్నాయోపనిష
త్ర్పాముఖ్యార్థైకసార - పరతత్త్వ పరం
ధామ మహాజ్యోతిర్మయ!
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 26

ఈ మాయామయ భువన
స్తోమంబుల కంట కెపుడు - సురుచిర మగు ప్ర
జ్ఞా మాత్రుఁడవై వెలిఁగెదు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 27

శ్యామలఘన మధ్యస్థం
బై మెఱయు పసిండితీవ - యన విద్యుల్లే
ఖామధ్యమున వెలింగెదు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 28

ధీమతముగాఁ ద్రిజగదభి
రామంబుగ నొప్పు నంత - రంగపరాత్మా
రామ పరమామృతప్రద!
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 29

తా మిగుల నినాదశ్రవ
ణామోద విలీన మగుచు - నా హరిణంబున్
భూమి నశించినగతి యగు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 30

సామజము స్పర్శసౌఖ్యముఁ
గామించియు గోతఁ గూలు - గతి నైహికసౌ
ఖ్యామోదరతుఁడఁ బ్రోవుము
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 31

ప్రేమించి రూపలక్ష్యము
చే మగ్నం బగుచు లయముఁ - జెందు మనంబున్

దా మిడుత శిఖిం బడుగతి
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 32

ఏపోప నట్టి జిహ్వా
చాపల్యము చేత మీను - చచ్చినగతి నీ
ప్రాపంచిక భోగంబుల
చేపడితిని నన్నుఁ బ్రోవు - శేషాచార్యా! 33

ఆమోదలీనమై భ్రమ
చే మధుపము గర్వమున వ - సించి నిశీథిన్
దామరసమున నశించెను
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 34

ఈ మహి నైదింద్రియముల
చే మడిసెను నొక్కటొకటి - చే నొం డొండున్
మైమఱచి జంతుచయములు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 35

భూముద్రాధారం బను
తామరయు చతుర్దళాన్వి - తము వశషసలన్
ధామమునఁ దనరు గణపతి
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 36

అనువుగ స్వాధిష్ఠానం
బను షడ్దళసుమము బభమ - యరలన్ వెలయన్
వనతల మగు వనజము నిం
చినయజుఁ డచ్చట విభుండు - శేషాచార్యా! 37

ఆమణిపూరక మనఁదగు
తామరసము దశదళాన్వి - తం బగుఁ దేజో
ధామమున శౌరి విభుఁ డన
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 38

తదనాహతపం కేజ
చ్ఛదనద్వాదశముచేఁ బ్ర - శస్తానిలమున్
సదనముగా భవుఁ డలరున్
జిదచిత్తత్వజ్ఞ! జమిలి - శేషాచార్యా! 39

ఆమీఁద విశుద్ధం బను
తామరసము షోడశచ్ఛ - ద యుతము; తలమున్
వ్యోమము; జీవుఁడు విభుఁ డగు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 40

భ్రూమధ్యంబున నాజ్ఞే
యామలచక్రంబు ద్విచ్ఛ - దాన్విత మగుఁ ద
త్సీమపరమాత్మ వీవే
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 41

క్షేమకరసహస్రచ్ఛద
తామరసము ప్రజ్వరిల్లఁ - దగ నడుమఁ బరం
ధాముఁడ వగు గురుమూర్తివి
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 42

ఈ మహనీయుల సత్పద
తామరసములన్ మనోజ్ఞ - దళపుంజముచే
నేమఱక పూజ చేసెద
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 43

సోమదివాకరనాడుల
కామధ్య సుషుమ్ననాడి - కగ్రంబునఁ జి
ద్ధ్యామానందపరుండవు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 44

ఆ ముయ్యేటికి నడుమఁ ద్ర
యీమండలమునకు మించి - యేకంబై చి

ద్వ్యోమాకృతిచే వెల్గెదు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 45

నామాకృతిగుణసహితం
బై మాయాతీతమై ని - రంజనమై ప్ర
జ్ఞామాత్రము శేషింతువు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 46

భ్రూమధ్యోదయగిరిఁ బ్ర
జ్ఞామిహిరుఁడు మించి వెలుఁగుఁ - గాన నవిద్యా
యామిని వెంటనె తొలఁగును
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 47

వామదిశ నిడానాడిక
సోముని జాహ్నవినిఁ గూడి - సురుచిరలీలన్
దా మెలఁగు ఘోణబిలమున
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 48

నేమమునం బింగళయున్
ద్యోమణి యమునాస్రవంతి - తో దక్షిణనా
సామార్గమునఁ జరించును
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 49

ద్వైమధ్యమున సుషుమ్నయు
ధూమధ్వజ భారతీన - దులఁ దాఁ కెసఁగన్
శ్రీమూర్తి వెల్గుచుందువు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 50

తామరసా ప్తానల హిమ
ధామస్థానంబులకు ని - ధానం బగుచి
ద్భూమాతీతపరాత్మవు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 51

కామాది వికారంబులు
స్తోమంబై మానసమునఁ - దులదూఁగఁగ ని
న్నే మాడ్కిఁ బ్రశంసింతును
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 52

వ్యోమమణి సమస్తరస
స్తోమంబులఁ బీల్చి విగత - దోషం బగున
ట్లీమహి నార్యు లలరుదురు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 53

ఆ ముయ్యేటికి నడుమను
హేమరచితహర్మ్యమున ర - హిన్ వెలయు మరు
ద్భామినిఁ గూడి సుఖింతువు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 54

దీమసమున నాదపృష
ద్ధామంబుల మించి సర్వ - దా కన దాత్మా
రామునితో నొకటైతివి
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 55

పామరుఁడ జడుఁడ మూఢుఁడఁ
దామసుఁడను దుష్టచిత్త - తాత్పర్యుఁడ న
న్నే మాడ్కిఁ గటాక్షింతువొ?
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 56

వ్యోమాది భూతపంచక
మీమహి జంతుప్రజంబు - నీ విశ్వంబున్
నీమాయవలనఁ బొడమెను
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 57

హేమము సకలాభరణ
స్తోమం బైనట్లు సర్వ - తో ముఖ! నీవే

భూమి సమస్తము నైతివి
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 58

కామవికారగుణాకృతు
లేమియు లే వరయ నీకు - నీవు ప్రపంచ
స్వామివి శ్రుతిగోచరుఁడవు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 59

క్షేమ మలర శిష్యజన
స్తోమములకు స్వస్వరూపు - చూపుటకై లీ
లామర్త్యుఁడవై తోచితి
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 60

నా మానసకమలంబున
నీమహనీయోపదేశ - నిర్మలతత్వం
బేమఱక సంస్తుతించెద
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 61

నీమహనీయ దయారస
మేమాత్రము లేకయున్న - నిల మే లగునొ
క్కో? మముబోటి చెనటులకు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 62

కామాదిరిపుల గెల్వఁగ
నీ మంత్రార్థప్రభావ - నిశితాసి మన
స్తామరసంబునఁ బూనితి
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 63

ఓమిత్యేకాక్షర మని
ఓమాపోజ్యోతి యని స - దుక్తి మహావా
క్యామలతత్వమయుండవు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 64

ఆమున్నీటికి మధ్యను
హేమరచితసౌధమున ర - హిన్ వెలుఁగు చిదా
త్మామృతకన్యాయుతుఁడవు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 65

సామామ్నా యోపనిష
ద్ధామప్రకటిత పదార్థ - తత్త్వమసి ప్ర
జ్ఞామాత్రా సత్పరాత్మవు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 66

భీమ మగు నవిద్యావన
సీమన్ విహరింపుచున్న - సింహం బగుదు
స్తామసమును ఖండించితి
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 67

అనువొందు పంచవింశతి
కిని వేఱై వెలుఁగునట్టి - కేవల సచ్చి
ద్ఘనమోదము నా కొనగూ
ర్చిన సద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 68

కొమరుగ జ్ఞానము ధీచి
త్తమనోహంకృతిచయంబు - దగ నంబరజా
తములకు నాస్పదమై మిం
చి మహత్తై తగు చిదాత్మ - శేషాచార్యా! 69

జ్ఞానహృదయధీమతులును
మాను గహంకృతియు భ్రుకుటి - మధ్యముచే వ
క్షోనాభిగళాస్యంబుల
చే నెటి వర్తించునంద్రు - శేషాచార్యా! 70

లలితప్రాణాపానం
బులు వ్యానోదానములును - బొసఁగ సమానం

బిల ననిలపంచకం బనఁ
జెలఁగు చిదానందచర్య! శేషాచార్యా! 71

హృదయము ప్రాణ మపానము
గుదమును వ్యానంబు తనువు - కొలుపు నుదానం
బు దనరు గళమున విహరిం
చెదియె సమానంబు నాభి - శేషాచార్యా! 72

తనరన్ ద్వక్కర్ణవిలో
చనరసనఘ్రాణములు వి - చారింప హుతా
శనపంచక మని భాగిం
చినసద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 73

నినదము స్పర్శయు రూపం
బును రసమున్ గంధమున్ స - ముజ్జ్వలముగ జీ
వనపంచక మని యెఱిఁగిం
చినదేశికవర్య! జమిటి - శేషాచార్యా! 74

ఇరవుగ వాక్కును బదములుఁ
గరములు గుదగుహ్యములును - ఘనతర మగుగ
హ్వారిపంచక మని తెల్పిన
చిరతోషావార్య! జమిలి - శేషాచార్యా! 75

ఈ పంచీకృత విశ్వము
లోపల వెలుపలను నిండి - లోపము లేకే
దీపించు సుధీహృన్ని
క్షేప చిదానందచర్య - శేషాచార్యా! 76

కుండలి భేదించి వియ
న్మండలమును మించి బ్రహ్మ - మయుఁడవునై బ్ర
హ్మాండము నిండిన ప్రకృతిని
జెండినగురువర్య! జమిలి - శేషాచార్యా! 77

కుడియెడమల విహరించెడు
నిడయును బింగళయు నాఁగ - నిరుమార్గములన్
నడచు కరువలియు నిల్కడ
చెడనిదె గురువర్య! జమిలి - శేషాచార్యా! 78

ఆ రెంటికి మధ్యస్థం
బై రంజిల్లెడి సుషుమ్న - యనుత్రోవ బయ
ల్దేరి చిదంబరసీమను
జేరిన గురువర్య! జమిలి - శేషాచార్యా! 79

సారసషట్కంబునకున్
మీరి సహస్రదళములను - మెఱయు ఘనసహ
స్రారాబ్జపీఠమున ద్యుతి
చే రాజిల్లెడిచిదాత్మ - శేషాచార్యా! 80

నాదపృషత్కళలకు న
త్యాదరముగ వెలయు ముక్తి - తామరసాక్షిన్
మోదమునఁ గూడియుంటివి
శ్రీద చిదానందచర్య! శేషాచార్యా! 81

విమలంబై దివ్య మచిం
త్యము సత్యము నిర్వికార - తత్వంబై త
త్వమసి సదర్థంబై మిం
చి మహత్పర మైతి వౌర! - శేషాచార్యా! 82

పంచవిధకోశములకున్
బంచమహాభూతకప్ర - పంచంబునకున్
మించి పరిపూర్ణమై భా
సించు పరాత్మైక్యభావ! శేషాచార్యా! 83

పంచశరీరంబులకున్
బంచావస్థలకు మించి - ప్రజ్వలమై శ్రీ

మించి నిరామయమై శే
షించిన గురువర్య! జమిలి - శేషాచార్యా! 84

పంచక్రియశక్తులకును
బంచనభంబులకుఁ గర్మ - పంచకమునకున్
మించి సుముక్తులపై భా
సించిన గురువర్య! జమిలి - శేషాచార్యా! 85

నడ నుడి భావము లందున
విడువక యొకరీతిఁ జను వి - వేకులకుం జొ
ప్పడుఁగాక మోక్షమార్గము
చెడువారికి లభ్యమగునె? శేషాచార్యా! 86

ఎనుబదినాలుగు లక్షల
జననంబులలోన మనుజ - జన్మము గడు మే
లని యెఱిఁగినందుకుఁ దరిం
చినవాఁడే మర్త్యుఁ డార్య! శేషాచార్యా! 87

మానవజన్మము దొలఁగిన
దీనత నేజన్మ మెత్తి - తికమకపడునో?
ధీనిధియై యిపుడే నీ
చే నియతిం జెందవలయు - శేషాచార్యా! 88

ఏ మార్గము భావించిన
నీ మార్గము దప్ప బోదు - నెఱి ముక్తికిఁ బ్ర
జ్ఞామార్గము నినుఁ గాంచగఁ
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 89

ఈమర్త్యకోటిలోపల
నీ మహిమను దెలియకున్న - నిర్మలుఁడగునా?
కామాదులు విడఁజాలవు
శ్రీమద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 90

ద్యోమణియుఁ బయస్కుంభ
స్తోమంబున బహువిధాలఁ - దోచిన భంగిన్
భూమి సమస్తోపాధుల
సీమల నొప్పారుచుందు - శేషాచార్యా! 91

కలశ విభిన్నంబైనను
గలశ గతార్కుఁడు నిజార్కుఁ - గలసిన భంగిన్
దలఁపం జిదాత్మయగు తాఁ
జెలువొందుఁ బరాత్మ యగుచు - శేషాచార్యా! 92

ఒనర నిరాకారంబున
మొనసి చరాచరము గల్గి - మొత్తంబై వా
ర్ధిని వీచు లటుల వెలయిం
చిన సద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 93

ఘనతంతుపంక్తి పటమై
తనరు క్రియన్ సర్వభూత - తతియైన పిఱుం
దను విశ్వమై ప్రకాశిం
చిన సద్గురువర్య! జమిలి - శేషాచార్యా! 94

వనము తరంగము లైనటు
కనకము బహుభూషణ ప్ర - కారం బగుతె
న్నున నీ విశ్వాకృతిఁ దా
ల్చిన దేశికవర్య! జమిలి - శేషాచార్యా! 95

హరికిన్ వ్యతిరిక్తము లే
దరయఁగ సర్వంబు కేవ - లాత్మ యగు పరా
త్పరుఁడని యెఱిఁగించితి సు
స్థిరతోషావార్య! జమిలి - శేషాచార్యా! 96

ఆకసమున నీలంబు వి
లోకింపఁగఁ దోచె భ్రాంతి - లోఁగొంటను వి

శ్వాకృతిగాఁ దోచితి సు
శ్రీకర! గురువర్య! జమిలి - శేషాచార్యా! 97

ఒగి రజ్జువందు నురగము
మృగతృష్ణికలను జలంబు - మిక్కిలి శశిశృం
గ గతిఁ బ్రపంచము దోచెను
జిగిమీఱ సదార్య! జమిలి - శేషాచార్యా! 98

కలలోఁ జిత్రంబులు సం
కులమై చూపట్టి మేలు - కొనఁ గల్లగున
ట్లలరు జగద్విషయంబులు
చెలువంబులు వట్టిభ్రమలు - శేషాచార్యా! 99

లేని నభోనీలంబును
బూని సమీక్షింప లేక - పోయినరీతిన్
దా నచలబ్రహ్మం బగు
శ్రీనిగమాంతప్రచర్య! శేషాచార్యా! 100

ఉరగభ్రాంతి దొలంగిన
మఱి రజ్జువు రజ్జువైన - మాడ్కి జగద్భ్రాం
తి రహితమే బ్రహ్మం బగు
చిరసౌఖ్యానందవర్య! శేషాచార్యా! 101

ఘనకుంభ తటా కాఖ్యము
లను ద్రోసినఁ దద్గతాంబు - లక్ష్యం బేకం
బని జీవేశుల నటు లర
సిన నేకబ్రహ్మ మంద్రు - శేషాచార్యా! 102

కలశ గృహావరణంబుల
నిలిచిన గగనంబు తుదకు - నిజ మొక్కటి య
ట్టుల జీవపరైక్యంబై
చెలఁగిన నేకత్వ మమరు - శేషాచార్యా! 103

జీవేశోపాధిద్వయ
మీ విట్లు నిరాకరింప – నిటు సద్బ్రహ్మం
బై వెలయు ననుచుఁ దెలిపితి
సేవితబుధవర్య! జమిలి – శేషాచార్యా! 104

వృష్టికి శీతల మనక య
రిష్టోష్ణములకు రవంత – ప్రిదులక యెపుడే
కష్టము నొందక యచలత
శిష్టత నలరారినావు – శేషాచార్యా! 105

పలుకదు పలుకుల నంటదు
నలఁగదు మఱి లేశమైన – నానాగతులన్
వెలుఁగొందు బట్టబయలై
చెలువుగ గురువర్య! జమిలి – శేషాచార్యా! 106

జననమరణాద్యవస్థల
ననిశంబు నెఱుంగరాని – యవ్యయమార్గం
బును జూపి యచల మొందిం
చినసద్గురువర్య! జమిలి – శేషాచార్యా! 107

అదరదు బెదరదు ముదురదు
గదురదు మఱి యెందుకైనఁ – గలఁతపడదు తాఁ
బదరదు బయలుకు బయలై
చెదర దని వచించినావు – శేషాచార్యా! 108

అలుగదు కలఁగదు మెలఁగదు
మలఁగదు మఱి దేనిచేత – మఱుఁగుపడదు కే
వలపరిపూర్ణ మచలమై
చెలువొందు నటంటి వౌర! శేషాచార్యా! 109

పుట్టదు మహదాదులవలె
గిట్టదు మఱి యెన్నటికిని – గీడున్ మేలున్

బట్టదు మూలప్రకృతి యను
చెట్టుకు మే ల్పట్టుగొమ్మ - శేషాచార్యా! 110

బాగుగనిది విని చదివిన
నాగమతత్త్వజ్ఞులను జి - రాయుశ్శ్రీచి
ద్భోగసుఖాత్ములఁ జేయును
శ్రీ గురుదేవస్తవంబు - శేషాచార్యా! 111

ఈ గురుశతకము నీదు కృ
పాగరిమ రచించినాఁడఁ - బరసౌఖ్యాపే
క్షాగరిమఁ బీరుదాసుఁడ
శ్రీ గురుకులవర్య! జమిలి - శేషాచార్యా! 112

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓమ్
నమశ్శివాయ గేయము

ధ్యాన శ్లోకములు

నమామి గోరాడ్గమనం సదాశివం
భజామి బాలేందుకిరీటశోభితమ్
వదామి పంచాక్షర మంత్ర మద్భుతం
కరోమి గంగాధరపాదపూజనమ్.

వందే శంకర మానందం
వందేహం విశ్వరూపకమ్
వందే గిరీశ మద్వైతం
వందేహం సత్ప రేశ్వరమ్.

శ్రీ పార్వతీవల్లభా - సంవిత్స్వ - రూప! మాయిక! దుర్లభా!
పాపాబ్జవనమదేభా - మోక్షప్ర - దీపకర! నమశ్శివాయ. 1

నీపాదకమలసేవ - చేమన - స్తాపములు చల్లారును
కాపాడి రక్షింపవే - భవదీయ - కరుణచే నమశ్శివాయ. 2

శరణు పరమేశ్వరాయా! - రుద్రాయ - శరణు విశ్వేశ్వరాయా!
శరణు భద్రప్రదాయా! - కావవే - శరణంటి నమశ్శివాయ 3

త్వన్నామ పంచాక్షరీ - మంత్రంబుఁ - దవిలి పఠియించువా రీ
భవపాశములఁ జిక్కకే - మోక్షంబుఁ - బడయుదురు నమశ్శివాయ. 4

పలుపాతకములఁ జేసి - నకరబా - ధల నొంది కుందనేలా?
తలఁప నీ చరణసేవం - జేసి ని - ర్మలుఁడగును నమశ్శివాయ. 5

నిరతమును సత్కర్మము - లొనరింప - నెఱుఁగ - శివభక్తజనుల
పరిచర్యసేయ నెఱుఁగ - మన్నింపు - మరలేక నమశ్శివాయ 6

సరసత్వ మెదలేకయే - రసనచే - విరసోక్తులాడుచుందుఱ
గిరిశ! నీనామ మెపుడు - నాయందుఁ - గీల్కొల్పు నమశ్శివాయ. 7

ఏందునఁ దిరంబులేకే - యీ జన్మ - మొందితి నిరర్థముగను
మందె మేలంబు నుడిపి - నీ భక్తిఁ - బొందింపు నమశ్శివాయ. 8

ఉదయించినది యాదిగా - నీషణో - న్మదవృత్తి మెలఁగు నేను
మదనారి! నిన్నుఁ దలఁప - లేనైతి మదిలోన నమశ్శివాయ. 9

కుజనసంగతిచేతను - నీ పాద - భజన మించుక లేకయే
వృజిన మార్జించునట్లు - సేయ కో - విశ్వేశ! నమశ్శివాయ. 10

వినఁ గోరు వీను లెపుడు - లోకరం - జన! ప్రాకృతోక్తు లందు
నెనయింపకే నీ కథల్ - శ్రవణముల - వినిపింపు నమశ్శివాయ. 11

తను వగురుమాల్యాంబరా - దులఁ దాల్పఁ - జననీక నీ పదాబ్జ
మున నంటు రజముభూతి - నామేన - నునుపవే నమశ్శివాయ. 12

కనులు ప్రాకృతవస్తులఁగనఁ గోరు - ననుదినం బీవిధమున
మనసిజారీ! తావకా - కృతులందుఁ బనుపఱుపు నమశ్శివాయ. 13

సరసముగ బాహ్యరుచుల - నాజిహ్వ - మరగి తనియక యుండును
బరమేశ! దివ్యనామ - స్మరణంబు - పురికొల్పు నమశ్శివాయ. 14

ఘనసుగంధాదులందు - ఘ్రాణంబు కామింపుచుండు నీశా!
నినుఁ బూజసేయు పుష్ప - వాసనల నెనయింపు నమశ్శివాయ. 15

నరభవంబున జనించి - సువివేక - మరయ లేశము లేకయే
నెరసు లెంచెడియుల్లముఁ - నిర్మలము - పఱచు మిఁక నమశ్శివాయ. 16

ఇనుము పరుసము సోకఁగాఁ - బసిఁడియై - తనరినటు లెవ్వరైనఁ
నినుఁ గొల్చి ధన్యు లౌదు - రీమాట - నిశ్చయము నమశ్శివాయ. 17

అవసరం బైనయపుడు - శివశివా! - యని పల్కఁగలనొ లేనో!
భవహరా! నిన్నిప్పుడే - తలఁచెదను - బాలింపు నమశ్శివాయ. 18

జారుఁడను పామరుఁడను - బహుదురా - చారుఁడను మూఢాత్ముఁడఁ
గ్రూరుఁడని తలఁప కిపుడు - క్షమియింపు - నేరములు నమశ్శివాయ. 19

తనయుఁ డొక్కెడ నేరముం - జేసినను - దండ్రి మన్నించునటుల
ఫణివి భూషణ! సాపరా - ధిని నన్ను ఁ - బాలింపు నమశ్శివాయ. 20

అజునిసృష్ట్యాదిగా నీ - జన్మప - ర్యంతమును భవము లెన్ని
నిజము జన్మించినానో - లెక్కింప - నేర్తునే నమశ్శివాయ. 21

ఇట కెన్ని భవములైన - శివ! మహా - నట! నీపదాబ్జసేవా
ఘటనచేఁ గడఁగంటిఁగా - నీకటా - క్షముననే నమశ్శివాయ. 22

దండధరభటరౌద్రముఁ - విన్నంత - గుండెలదురుచు నుండును
దండి వెతల నడంపఁగా - నీవె నా - కండ వగుము నమశ్శివాయ. 23

మొనసి కామక్రోధముల్ - లోభ మద - మోహ మత్సర వికృతులు
నెనసి పీడింప నేను - నిన్నెట్లు - వినుతింతు నమశ్శివాయ. 24

మనుజునకుఁ దృష్ణయనెడు - గ్రహ మొకటి - యెనసి పీడింప నతఁడు
వెనుకముందఱ దోచకే - తపియించు - ననిశంబు నమశ్శివాయ. 25

ఈషణత్రయముచేత - రాగవి - ద్వేషములచే డెందము
దూషితం బయ్యె నన్ను - గురుకృపం - బోషింపు నమశ్శివాయ. 26

పలువిచారములచేత - నామనసుఁ - జలనంబు బొందింపకే
మలహరా! నీ నామము - నుల్లమున - నిలుపవే నమశ్శివాయ. 27

కాలంబుఁ గడచె వృథగా - మాయావి - కార దుర్విషయములచే
ఫాలాక్ష! యిఁకనైన నఁ - జేయు నీ - భక్తునిగ నమశ్శివాయ. 28

నా నేరములు క్షమించి - శరణార్థి - నీ నామమంత్ర మొసఁగి
పూని శివసాయుజ్యముం - బొందింప - వే నీవు నమశ్శివాయ. 29

తలఁపునందు జనించిన - సంకల్ప - ముల కర్మవాసనలచేఁ
బలువెతలఁ గారింపకే - నను నీక్రు - పఁ మనుపు నమశ్శివాయ. 30

కరికర్ణవిధముగా నా - మానసం - బొఱసి యూఁగుచు నుండును
పురవైరి! నిర్మలముగాఁ - జేసి నఁ - బోషింపు నమశ్శివాయ. 31

ఉదరపోషణమునకునై - సర్వదా - యూరకను జీవకోటిం
జదిపి చెనటులం గొల్చి నే - ఖలుండైతి - సవరింపు నమశ్శివాయ. 32

ఇలను నేను జనించిన - దాదిగా - నలఘుని ద్రాశనముల
నలవఱచుటాయె నెపుడు - నిన్నెట్లు - గొలిచెదను నమశ్శివాయ. 33

దివము రాత్రులయందును - విషయాను - భవముచేఁ బ్రొద్దుఁ గడిపి
యవివేకమునం జరించు - చున్నాఁడ - నపరాధి నమశ్శివాయ. 34

ఊర కున్నప్పుడైన - మనసు నిఁ - గోరి ధ్యానింపఁ బోదు
క్రూరచిత్తుఁడ న న్నెటుల్ - పాలింతు వో? రమణ నమశ్శివాయ. 35

ఎంతదుష్టాత్మునైన - నీనామ - చింత గల్గినయంతనే
యంతర్విమలు నొనర్చి - ప్రోతు వ - త్యంతకృప నమశ్శివాయ. 36

శివభక్తజనపాదరా - జీవముల - చెంతఁ జేర్పవె - సత్కృప
నవిరళానందపదవిం - బొందింపు - మయ్య నఁ నమశ్శివాయ. 37

పురహరా! యెన్ని గతుల - నైన నిన్ - నిరతంబు నుల్లమునను
మఱపులే కునికికంటెఁ - మేలేది? - పరమేశ! నమశ్శివాయ. 38

ఐహికాముష్మికములం - గాంక్షింప - కూహ నేమఱనిభక్త
వ్యూహంబు లొందఁ గలవు - చిన్ముదో - త్సాహంబు నమశ్శివాయ. 39

మఱియు సృష్టికిఁ బూర్వము - సన్ని రా - మయ నిరంజనరూపమై
పరగి నిర్భిన్న మగుచు - నుందువే - పరమేశ! నమశ్శివాయ. 40

ఘనసచ్చిదానందమై - యద్వితీ - య నిరారవాత్మ యగుచుం
దనరు తత్వం బీవని - వేదముల్ - దలపోయు నమశ్శివాయ. 41

రహి దేశకాలవస్తు - విచ్ఛేద - రహితమై నిర్బాధ్యమై
మహితమై యుంట నిన్ను - స త్తంద్రు - మాన్యు లొగి నమశ్శివాయ. 42

తెలివిచే సర్వదృశ్య - పుంజములఁ - దెలియఁగాఁ జేయుకతన
నలఘుచి త్తంద్రు నిన్ను - వేదవే - దాంతముల నమశ్శివాయ. 43

అమితసుఖదుఃఖములకు – వేఱగుచు – నవిరళ సుఖాకారమై
యమరుకతమునఁ బండితు – లానంద – మని యంద్రు నమశ్శివాయ. 44

వికృతిలేశము లేకయే – నీయందు – వికృతిమయమైన మాయా
ప్రకృతి ముకురమునం దటుల్ – గనుపట్టె – ప్రతిగాను నమశ్శివాయ. 45

ప్రతిఫలించిన బ్రహ్మచై – తన్యసం – గతమైనఛాయ మాయా
యుత మహేశ్వరసంజ్ఞతోఁ – ద్రిగుణసం – తతిఁ గూడె నమశ్శివాయ. 46

సరజస్తమస్సత్త్వముల్ – వేర్వేఱఁ – బరఁగి వికృతులతోడను
వరుసఁ దత్త్వజ్ఞులంద్రు – త్రిగుణపరి – వార మని నమశ్శివాయ. 47

నీయందుఁ బ్రకృతి గూడి – సువి కార – భూయిష్ఠ మైనప్పుడు
మాయాప్రపంచ మిటులం – గనుపట్టె – మహిమతో నమశ్శివాయ. 48

భవదీయసంకల్పము – తామసిక – భావమును బొంది మాయా
భువనప్రకాశ మైన – విధమంద్రు – వివరముగ నమశ్శివాయ. 49

భూతంబు లైదు మనసు – శేముషీ – చేతసాహంకృతి గణో
పేతమై తోచె సచరా – చరభూత – బృందమిల నమశ్శివాయ. 50

తనరు నీ పంచభూత – సత్త్వౌఘ – జనిత మంతఃకరణము
ననువుగా నందుఁ గలిగి – చిత్తజీ – వాత్మాయె నమశ్శివాయ. 51

చెలఁగి నాలుగు ధీమనో – హంకార – చిత్తవృత్తుల విభేద
ములఁ దదంతఃకరణము – వర్తింపఁ – గలదంద్రు నమశ్శివాయ. 52

నాణె మగుపంచభూత – గుణముచేఁ – బ్రాణ మేకం బగుచును
రాణించుఁ బంచగతుల – నని యంద్రు – రసికు లిటు నమశ్శివాయ 53

పూని ప్రాణాపానముల్ – వ్యానం బు – దాన మరయ సమానముౘ
మేని కాధార మని రీ – పంచపవ – మానములు నమశ్శివాయ. 54

మొనసి ప్రత్యేకభూత – సత్త్వగుణ – మునను జ్ఞానేంద్రియములు
జనియించి నిజకర్మములను – మే లొప్పఁ – గనుచుండు నమశ్శివాయ. 55

అలకర్ణచర్మ నేత్ర జి - హ్వానా - సలుగ బుద్ధీంద్రియములు
లలి పంచవిషయంబుల - వేర్వేఱ - దెలిసకొను నమశ్శివాయ. 56

విలసిల్లు భౌతికతమో - గుణముచే - విషయములు ప్రభవించెను
దలంప శబ్దస్పర్శరూ - పరసగం - ధము లేను నమశ్శివాయ. 57

తడయకను భౌతికరజో - గుణముచేఁ - బొడమెఁ గర్మేంద్రియములు
పుడమి బంచవిధంబులై - కర్మ వి - స్ఫూర్తికిని నమశ్శివాయ. 58

బలిసి వాక్కరపాదముల్ - పాయూప - స్థలు నాఁగ నామములను
దలఁపుదురు తత్వజ్ఞులు - మిగుల తా - త్పర్యమున నమశ్శివాయ. 59

వచియించుఁ బనులుచేయు - గమనించుఁ బ్రచురత విసర్జించును
అచట నానందించును - విషయంబు - లై దంద్రు నమశ్శివాయ 60

కుముదహితుఁడు బృహస్పతి - క్షేత్రజ్ఞుఁ - డమరు నీలగ్రీవుఁడు
గొమ రంతరింద్రియముల - కధిపతులు - క్రమముగా నమశ్శివాయ 61

దిశలు మారుతభానులు - నశ్వినీ - దేవతల్ వరుణుఁ డరయఁ
విశద శ్రోత్రాదులకును - నధిపతుల్ - వేర్వేఱ నమశ్శివాయ 62

దీపించు నగ్నీంద్రులు - విష్ణుప్ర - జాపతుల్ మృత్యువచట
నీ పంచకర్మేంద్రియ - కర్తలై - యెసఁగుదురు నమశ్శివాయ 63

మానసాదులు నాలుగు - ప్రాణపవ - మానంబు లైదు కర్మ
జ్ఞాన కరణములు విషయా - త్మలు నిర్వ - దేనయ్యె నమశ్శివాయ 64

పంచభూతములు బలిసి - యొండొండు - పంచీకృతం బగుచును
మించ సృష్టించి తౌర ! - స్థూలప్ర - పంచంబు నమశ్శివాయ 65

జ్ఞానకర్మేంద్రియములు - ధీమనః - ప్రాణాదులును బదేడు
నైన దీసూక్ష్మసృష్టి - యని యంద్రు - ధీనిధులు నమశ్శివాయ 66

ఈస్థూలసూక్ష్మములకు - సంభవ - ప్రస్తార మగున విద్య
నిస్తుల్య కారణమునై - జీవులకు - నస్తి గను నమశ్శివాయ 67

దేహత్రయంబు చేత - భువనసం - దోహముల్ విస్తరించె
నూహింపఁగా నామరూ - పములచే - నుప్పతిలు నమశ్శివాయ 68

కొన్ని యు జరాయుజములు - నండములఁ - గొన్ని సంభవ మయ్యెను
గొన్ని యుర్వీభవములు - తడిచేతఁ - గొన్నయ్యె నమశ్శివాయ 69

ఈ నాల్గు విధములైన - భూతముల - మానవాకృతి యుత్తమం
బైన దని యార్యు లంద్రు - నిర్మల - జ్ఞానమున నమశ్శివాయ 70

ఈ భవమునందెకానీ - మోక్షంబు - నేభవంబునను లేదు
ప్రాభవము దెలియలేక - వ్యర్థుఁ డగుఁ - బామరుఁడు నమశ్శివాయ 71

నరతిర్య గాదులందుఁ - బుట్టుచును - మురికి బాధలకు లోనై
పరితపించుచు నుందురు - దుష్కర్మ - పాలగుచు నమశ్శివాయ 72

కలయోనులను బుట్టుచు - స్వర్గనర కములఁ బొందుచుఁ గుందుచు
నిలక డెంతయు లేక బా - ములచేత - నలిగెదరు నమశ్శివాయ 73

తలపోయ నిల నెనుబది - నాల్గుల - క్షలజాతముల జనించి
పొలసి యలమట నొందుచు - సుఖమింత - పొందరే నమశ్శివాయ 74

వసుధ మానవజన్మము - నెత్తగా - వలసి కర్మాధీనుఁడై
పొసఁగ నీగర్భకూపం - బులఁ బడును - దెసలేక నమశ్శివాయ 75

హర! భవత్కృప గల్గిన - జ్ఞప్తిచే నరయుచును డెందమునను
ధరఁ దొంటి భవబాధలు - క్రమముగాఁ దలపోయు నమశ్శివాయ 76

ఇఁకఁ జాలు నీపుట్టువుల్ - ఛీ! వృథా - యిఁకనైన భవునిఁగొలిచి
యకలంకపద మొందెద - నంచు సా - రెకుఁ దలఁచు నమశ్శివాయ 77

పొడమునెడ మాతృగర్భ - మున నిల్వఁ - బడుటకును వ్యవధి లేక
పుడమిపై నూడిపడిన - మఱచి వా - పోవు మును నమశ్శివాయ 78

తల్లిచనుబాలు గ్రోలి - బ్రతికి పొ - త్తిళ్ళ మలమూత్రములను
గ్రుళ్ళి పొర్లుచు నుండును - దుర్గంధ - కూపమున నమశ్శివాయ 79

బాల్యమున నజ్ఞవృత్తిఁ - జిత్తచాం - చల్యమున వర్తించును
లౌల్యమున యౌవనమున - దుర్విషయ - లంబి యగు నమశ్శివాయ 80

అతిజరాభారమునను - బహుళసం - స్మృతి మోహమును బాయకే
అతుకుగాఁ గర్మపాశ - బద్ధుఁడై వెత లొందు నమశ్శివాయ 81

అవివేకవర్తనంబు - లీలాటి - వంచు నారసి మనుజుఁడు
సువివేకసరణియందు నుల్లంబుఁ - జొన్పవలె నమశ్శివాయ 82

పరతత్త్వవేదియైన - దేశికుని చరణాంబుజముల నొంది
యురుభక్తి సన్నుతోప - దేశంబు - నొందవలె నమశ్శివాయ 83

తలి దండ్రి సతులు సుతులు - నేజన్మ - ములనైనఁగలరు హితులు
నెలమిఁ దనుఁ దెల్పుగురుఁడు - గల్గు టరు - దిలలోన నమశ్శివాయ 84

మనుజభవముననె గురుఁడు - సుజ్ఞాన - మార్గంబుఁ జూపఁ గలఁడు
గనుక విద్యాభ్యాసికి - దేశికుఁడు - గావలయు నమశ్శివాయ 85

గురుకరుణ విద్య లెన్ని - వేర్వేఱఁ - గఱప నాత్మజ్ఞానము
నెఱఁగరా దాత్మవిద్య - లేకున్న ఁ - బరమేశ! నమశ్శివాయ 86

సదయుండు - నిష్కాముఁడు - పరమార్థ - విదుఁ డైనగురువర్యుని
వెదకి తన్ను ఁ గృతార్థునిం - జేయు మని - వేడవలె నమశ్శివాయ 87

శరణార్థియగుచు గురునిఁ - బ్రార్థింపఁ - గరుణించి తన్మహాత్ముం
డిరవుగా నభయ మొసఁగి - శిరముపైఁ - గర ముంచు నమశ్శివాయ 88
ఓశిష్యతిలక! నీకుఁ - దత్త్వోప - దేశ మొనరింతు నిపుడు
వాసిగా నాల్గుసాధ - నములు గల - వాఁడ వను నమశ్శివాయ 89

వారకను సాధనచతు - ష్టయము గల - వార లధికారు లండ్రు
ధీరు లొనరింతు రిట్లు - తత్త్వోప - దేశంబు నమశ్శివాయ 90

ఇది నిత్య మది యనిత్యం - బని యెఱిఁగి - మది వివేకించు టొకటి
త్రిదశైహికార్థసౌఖ్యం - బులఁ గోర - నిది యొండు నమశ్శివాయ 91

సదమలం బగుశమాది - షట్కసం - పదఁ గల్గి యుండు టొకటి
హృదిని మోక్షేచ్ఛమాత్ర - ముండుటే - యిది యొండు నమశ్శివాయ 92

ఈచతుర్విధసాధనం - బులు గల్గి - యాచార్యుకడను జేరి
యాచరింపఁగవలయును - శుశ్రూష - లని చెప్పు నమశ్శివాయ 93

మనములోనఁ గళంకము - లేశమై - నను లేక హరియు హరుఁడు
జనని జనకుఁడు గురుఁడని - తలపోయు - మని చెప్పు నమశ్శివాయ 94

తను ధన స్వాంతములు దే - శికుని సొ - మ్మని నివేదన మొనర్చి
తను పరాధీనుఁడగుచు - మెలఁగవలె - నని పల్కు నమశ్శివాయ 95

ఏసరణి గురుసరణికి - సాటిలే - దీసర్వజగములందు
దీ సాక్షిగా నమ్మమీ - యని తెల్పు - ధృఢముగా నమశ్శివాయ 96

అటుల శిష్యునిమానసం - బరసి యు - త్కట దయాదృష్టిఁ గాంచి
యట బ్రహ్మవిద్య గురుఁడు - దా నిచ్చె - నని పల్కె నమశ్శివాయ 97

గురుఁడు శిష్యుని తోడను - నీరీతి - గురుభక్తిఁ జేసినంత
సరవి దేశికుఁ డప్పుడు - బోధింప - సాగె నిటు నమశ్శివాయ 98

ఉరగంబు రజ్జు వందుఁ - గన్పించు - తెఱఁగు నీ బ్రహ్మ మందుఁ
బరఁగి యీవిశ్వ మెల్లఁ - గన్పట్టు - భ్రాంతిచే నమశ్శివాయ 99

పరికింప రజ్జు వందు - సర్పం బ - భావమై రజ్జు వున్న
తెఱఁగు లేని ప్రపంచమై - బ్రహ్మంబు - దెలియు మనె నమశ్శివాయ 100

ఈవడువున సదుక్తులు - బోధించి - కేవ లాత్మానుభవము
భావమునఁ బట్టునట్లు - పురికొల్పు - పరమాత్మ నమశ్శివాయ 101

బ్రహ్మ మందె జనించును - సర్వప్ర పంచంబు నందె వెలయు
బ్రహ్మంబునందె కలియు - మిగులునది - బ్రహ్మ మనె నమశ్శివాయ 102

అదె పరబ్రహ్మ మరయు - మది సత్య - మది నిర్వికారతత్వ
మది పూర్ణ మది శుద్ధము - నది బ్రహ్మ - మని తెల్పె నమశ్శివాయ 103

అదె విరించి ముకుందుఁడు - నదె శర్వుఁ - డదియె విశ్వేశ్వరుండు
నదె పరాత్పరుఁ డంచును - వివరించు - సదయుఁడై నమశ్శివాయ 104

తలపోయఁ దరముగాక - వాక్కుచేఁ - బలుకంగ వశముగాక
తలఁ పెందు నిల్వఁబడునో - యది తాను - తత్వ మను నమశ్శివాయ 105

మాయతో నది కూడఁగా - నీశ్వరుం - డాయె; నటుల నవిద్యను
బాయకను జీవుఁ డయ్యె - నని తెల్పు - పరమేశ! నమశ్శివాయ 106

కారణోపాధి యీశుఁ - డయ్యె నీ - కార్యంబు జీవుఁ డయ్యె
నారయఁగ ద్వివిధలక్ష - ణము లిట్టు - లని తెల్పు నమశ్శివాయ 107

సరస పిండాండ కార్య - తత్వంబు - లిరువదియు నాలు గయ్యె
వరుసఁ బరికింపు మనుచు - బోధించుఁ - గరుణతో నమశ్శివాయ 108

సకలవ్యవహారములకు - హేతు వగు - నకట కారణబీజము
నొకట కార్యాకారమై - విశ్వంబు - నొనరె నను నమశ్శివాయ 109

పంచభూతములు మొదల - నొండొండు - పంచభాగంబు లగుచుఁ
బంచవింశతితత్వము - లయ్యె భా - వించు మనె నమశ్శివాయ 110

పదియు బాహ్యేంద్రియములు - ప్రాణాది - పంచకము విషయంబులు
తుదిఁజేరి కరణంబు లి - ర్వదినాల్గు - దోచె నను నమశ్శివాయ 111

ఇవి మూఁడు తెఱఁగు లయ్యె - స్థూలసూ - క్ష్మవిధకారణము లనఁగా
వివరింప జీవునకును - నెలవు భా - వింపు మనె నమశ్శివాయ 112

స్థూలదేహాభిమాని - యై విశ్వ - లీలముఖమున వసించి
యోలి జాగ్రదవస్థను - భోగింపు - చుండె నను నమశ్శివాయ 113

తేజసూక్ష్మాంగసాభి - మానియై - తైజసాఖ్యను గళమున
నోజఁ గల లనుభవించి - విహరించు - చుండె నను నమశ్శివాయ 114

ఘనకారణాంగవశుఁడై - ప్రాజ్ఞుఁ డనఁ - గా పక్షమున వసించి
యెనయు నిద్రావస్థను - భోగించు - నని చెప్పు నమశ్శివాయ 115

తలిదండ్రి శుక్లశోణి - తములచే - వెలయు నీ స్థూలతనువు
తలఁప నన్నమయకోశ - మగు నంచుఁ దెలిపె నిటు నమశ్శివాయ 116

ప్రాణాదిమారుతంబు - లీయైదుఁ - బ్రాణమయకోశ మండ్రు
మానసము జ్ఞానేంద్రియ - మ్ములు మనో - మయ మండ్రు నమశ్శివాయ 117

మతియు జ్ఞానేంద్రియములు - విజ్ఞాన - మయకోశ మండ్రు దనకు
నితర మీకోశంబులు - దాఁ గాని - దెఱుఁగు మనె నమశ్శివాయ 118

మానుగను బ్రాణమయము - విజ్ఞాన - మయ మనోమయము లరయఁ
బూని సూక్ష్మాంగ మయ్యె - నని యిట్లు - బోధించె నమశ్శివాయ 119

మహిని గాఢాజ్ఞానము - నానంద - మయకోశ మండ్రు బుధులు
మహిమ నిది కారణాంగ - మని తెల్పె - మద్గురుఁడు నమశ్శివాయ 120

ఈవిధి చతుర్వింశతి - తత్వములు - నీవుగా విన్నిటికిని
భావింపఁ బ్రత్యగాత్మ - వని తెల్పె - వరగురుఁడు నమశ్శివాయ 121

ఈ మూఁడు దేహములకు - వివరింప - నీమూఁ డవస్థలకును
శ్రీ మించి వెల్గునట్టి - యాత్మ వని - చెప్పె నిటు నమశ్శివాయ 122

విశ్వతైజసప్రాజ్ఞనా - ములచే - వివశుఁడై - త్రివిధగతుల
నశ్వరస్థితి సంసృతి - బద్ధుఁ డౌ - నని తెల్పె నమశ్శివాయ 123
మాయావశత్వమునను - మూఢుఁడై - కాయంబె తా నంచును
శ్రేయఃపదముఁ గానకే - చెడిపోవు - జీవుఁడను నమశ్శివాయ 124

పంచకోశములకడను - నేతత్ప - పంచ బహిరంతరముల
నంచితస్ఫూర్తి వెలుఁగు - నదియు నీ - వని తెల్పె నమశ్శివాయ 125

దేహేంద్రియములు గావు - ప్రాణసం - దోహ మంతఃకరణము
దేహిగా విందులకును - సాక్షి వని - తెలియఁదగు నమశ్శివాయ 126

వినుము వ్యష్టిసమష్టులు - భావించి - కను మవిద్యామాయలు
నొనరఁ బిండాజాండము లు - పాధు లౌ - నని చెప్పె నమశ్శివాయ 127

జీవేశ్వరోపాధుల - నిరసింప - జీవశివు లైక్య మగుచుఁ
గేవ లాత్మయి వెల్గును - నీవు పరి - కింపు మనె నమశ్శివాయ 128

ఘటతటాకములఁ ద్రోసి - పుచ్చినం - తట జలం బేకమైన
యటులఁ బ్రత్యక్పరాత్మల - యైక్య మని - దిటపఱచె నమశ్శివాయ 129

నీవె బ్రహ్మం బైతివి - బ్రహ్మంబు - నీ వైతి వని సోహమ౯
భావానుభవముచేతఁ - జూడు మనె - భక్తునకు నమశ్శివాయ 130

గాలికిం దూలిపోదు - వహ్ని చేఁ - గాలఁబో దెప్పటికిని
నోలి నీటం దడియదు - బ్రహ్మ మని - యొప్పించె నమశ్శివాయ 131

నీవు కామవికారముల్ - హృదయంబు - గా వహంకృతిచిత్తముల్
గావు సాక్షి చిదాత్మవు - సత్యంబు - గను మనియె నమశ్శివాయ 132

తను వింద్రియవికారముల్ - దోచిన - ట్లనుమాన మింతెకానీ
యెనయ వెన్నటికి నిన్ను - నిర్మలుఁడ - వని తెల్పె నమశ్శివాయ 133

ఎన్ని తనువులు వచ్చినం - బోయినను - నన్నిటికి మీఱి నీవు
చె న్నె సఁగుచుందు వనుచు - బోధించె - సిద్ధముగ నమశ్శివాయ 134

నీవె బ్రహ్మం బనుచును - బల్కెడుమ - హావాక్యములు నాలుగు
భావింప దృష్టాంతమౌ - నని తెల్పె - భద్రముగ నమశ్శివాయ 135

అందుఁ ద త్త్వ మసి బ్రహ్మ - మనుసన్మ - హావాక్యసరణి మిగులఁ
జెందు నేకత్వంబున - విను మంచుఁ - జెప్పె నిటు నమశ్శివాయ 136

అరయఁ ద త్త్వం పదముల - వాచ్యార్థ - మిరవొందు జీవశివులు
సరని నైక్యం బసి పదా - ర్థం బంచు - నెఱిఁగించె నమశ్శివాయ 137

ఉభయవాచ్యార్థములను - గడద్రోయ - నుభయ లక్ష్యార్థములకు
నభయత సద్వైక్యత్వము - సహజ మగు - నని తెల్పె నమశ్శివాయ 138

నిర్వికారి వఖుండవు - సత్యంబు - నిర్వకల్పుఁడవు నీవు
సర్వంబు నీయందునఁ - దోచు మై - చాయఁగా నమశ్శివాయ 139

నీవె నీవై యెప్పుడుఁ - బరికింప - నీకంటె వేఱు లేక
కేవలానందసిద్ధిఁ - బొంది పరి - కింపు మనె నమశ్శివాయ 140

అనుదినం బిదియు నెదను - నిశ్చయం - బలవఱచి సందేహము
నునుచకే ధ్యానింపుము - బ్రహ్మ మీ - వని తెల్పె నమశ్శివాయ 141

సకలసంశయరహితుడై - సర్వదా - సచ్చిదానందరూప
మకలంకమూర్తి తానై - వెల్గు ననె - నమలతను నమశ్శివాయ 142

అనుపమాచలపూర్ణుఁడై - దివ్యసిం - హాసనారూఢుఁ డగుచు
ఘనసదానందసిద్ధి - వెల్గొందు - నని తెల్పె నమశ్శివాయ 143

నీవే చరాచరములు - విశ్వంబు - నీ కన్య మేమి లేదు
పావనస్ఫూర్తితోను - బయలందు - బ్రహ్మ మనె నమశ్శివాయ 144

తెలివిమాలినవాఁడునై - యీరీతిఁ - బలికె నని ప్రాజ్ఞులందుఁ
దలఁపకను బ్రోవవలయు - నా కేమి - దెలియునది నమశ్శివాయ 145

కన్న బిడ్డల పలుకులు - తండ్రులకు - కర్ణపేయము లగుఁగదా
కన్న తండ్రిని నానుడుల్ - ప్రియమునఁ గని బ్రోవు నమశ్శివాయ 146

చదువఁబోవను వేదముల్ - జడుఁడనై - చదువఁబోవను శాస్త్రముల్
వదరితిని వచ్చినట్లు - మన్నించి పద మిమ్ము నమశ్శివాయ 147
శరణు శ్రీకాశీశ్వరా - విశ్వేశ - శరణు భవభయవినాశా!
శర ణన్న పూర్ణేశ్వరా! నన్నెపుడుఁ - గరుణింపు నమశ్శివాయ 148

శరణు సచ్చిత్సుఖాత్మ - జ్ఞానదా! - శరణు సర్వజ్ఞమూర్తీ!
శరణు భక్తాత్మవర్తీ! - నాయార్తి - చల్లార్పు నమశ్శివాయ 149

శ్రీశేషగురునికృపను - గని పీరు - దాసుఁడను బల్కినాఁడఁ
ఈశ! నను రక్షింపుము - శివ! నీకు - దాసుఁడను నమశ్శివాయ 150

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః,

ఓమ్

శ్రీ రామ శతకము

కందపద్యములు

శ్రీమ న్నారీతోషణ
క్షేమంకర భక్తపాల - జితనీలాభ్ర
శ్యామలశరీర సుగుణో
ద్దామా వైకుంఠధామ - దశరథరామా! 1

శ్రీకామినీ మనోహర
నాకేశార్చితపదాబ్జ - నారాయణ నా
ళీ కాసనాది వందిత
సాకేతపురీశ నాగ - శయనా! రామా! 2

రత్నా న్వితభూషణ ముని
రత్న మనఃప్రమద జనక - రాజకుమారీ
రత్నప్రియ రాజశిరో
రత్న పరాత్పర మురారి - రాఘవ! రామా! 3

భండనజితరిపు రఘుకుల
మండన కోదండపాణి - మధుసూదనవే
దండార్తిహరణ దోర్బల
ఖండితశివచాప కంబు - కంధర! రామా! 4

శక్రాదినిఖిలసురముని
చక్రార్చితపాదపద్మ - జలజాక్ష! హరీ!
అక్రూరముఖ్యలక్షణ
చక్రాయుధ నన్నుఁ గృపను - సాఁకుము రామా! 5

శరనిధిగంభీర మహా
దురితగహన వీతిహోత్ర - దుర్జనశిక్షా!

పరమదయాకర! నరవర
పరితాపవికారదూర - పావనరామా! 6

మానవరూప నిశాచర
కాననకాలాగ్నిహోత్ర - కమలాసనపం
చాననవందిత చంద్రని
భానన శృంగారసద్గు - ణార్ణవ రామా! 7

దుర్వారబాహుదర్ప య
నిర్వాచ్యాతిప్రభావ - నీరజనాభా!
గీర్వాణవర్గరక్షక
గర్వోన్మత్తుండ నన్నుఁ - గావుము రామా! 8

మందరధర చతురాస్యపు
రందరమునిబృందపోష - రవికులభూషా!
సుందరరూప దయాళు వ
సుంధరపుత్రీవినోద - శుభకరరామా! 9

వందే కార్ముకపాణీ
వందే శృంగారమూర్తి - వందే శౌరీ!
వందే కుండలిశయనా!
వందే లోకైకనాథ - వందే రామా! 10

రక్షించు భక్త వత్సల
రక్షించు భవార్తిహరణ - రాజీవాక్షా!
రక్షించు విహగవాహన
రక్షించు దయాపయోధి - రఘుకులరామా! 11

విన్నప మాలింపుమ యా
పన్న శరణ్యా ధరిత్రి - భావింపఁగ నా
కన్న నఘాత్ములు గలరే?
మన్ననతో నన్నుఁ బ్రోవు - మా రఘురామా! 12

పుల్లాబ్జనయన మచ్చి
త్తోల్లాసము పెంపుమీఱ - నురుతరరుచి రం
జిల్లుచు విచ్చేసి రమా
వల్లభ ననుఁ బ్రోవు భక్త - వత్సల రామా! 13

మది నిలిపి భక్తితో మీ
పదయుగ్మముఁ గొలువలేని - పాపాత్ముఁడనై
తుదిలేని యనంతభవాం
బుధిఁ దేలుచునుంటి నన్నుఁ - బ్రోవుము రామా! 14

ఏమాడ్కినైన నైహిక
కామాధ్వాంతం బణంచి కరుణింపుము సు
శ్యామలవిమలశరీరా!
కామితమందార! దైత్య - కంటక! రామా! 15

కల్మషయుతగాఢతమో
గుల్మములోఁ జిక్కినాఁడఁ - గూడ దనక ని
ష్కల్మషునిఁగఁ జేయము నను
వ్రేల్మిడి భవదవనగుణము - వెలయఁగ రామా! 16

నీనామదవానలమునఁ
బూని భవాంభోధు లింకి - పోవు నటంచుఁ
నీనామ మనారతమును
బూనికతో సంస్మరింతుఁ - బ్రోవుము రామా! 17

కింకిణులు మొరయ సన్మణి
కంకణకరరుచులు - మెఱయఁ - గ్రక్కున ఫణి రా
ణ్ణంకణనుత! రాఁగదె నా
వంకకు సౌందర్య ముట్టి - పడఁగా రామా! 18

కరి మకరి పెనఁగులాడఁగఁ
గరి డస్సి "కృపాళు నన్ను ఁ - గావు" మటన్నఁ

బరతెంచి చంపి మకరినిఁ
గరి నేలినదేవ! భక్త - కల్పక రామా! 19

జూదమున ధార్తరాష్ట్రను
తాదులచే ద్రుపదతనయ - యవమతయై నీ
యాదరువుఁ గోరినంతనె
మోదముతో వలువలిచ్చి - ప్రోవవె? రామా! 20

క్రూరాస్త్ర మపాండవముగ
వే రా నుత్తరయు నిన్ను - వేడినఁ గృప యిం
పారఁగ రక్షించితి వీ
వౌరా! యభిమన్యుసుతుని - నచ్యుత రామా! 21

ఏసరణి మోక్షమరయుదు?
నేసరణి భవాంబురాశి - యింకును? దండ్రీ!
యేసరణి నిన్నుఁ గాంతు? మ
ఱేసరణిఁ గృతార్థుఁడౌదు? - నే నిల రామా! 22

ఏక్రియ నటుకులు బొక్కితి
వేక్రియ నెంగిలిఫలంబు - లిడఁ దింటివి నీ
వేక్రియఁ గుడిచితి మెతు కొం
డాక్రియ భుజియింపుమా శ్రి - తావన రామా! 23

ఏక్రియ గజేంద్రు నేలితి
వేక్రియఁ బ్రహ్లాదు కభయ - మిచ్చితి కృప నీ
వేక్రియ హరిణము నేలితి
వాక్రియ న న్నేలుమా శ్రి - తావన రామా! 24

విద్వద్వంద్య మరుద్భు
గ్విద్వేషధ్వజ దశాస్య - విద్వేష హరీ!
అద్వయ జితనీలపయో
భృద్విలసద్గాత్ర బాహు - విక్రమ రామా 25

ఉరమున మణి విలసిల్లఁగ
శిరమున మకుటము ధరించి - శ్రీసహితుఁడవై
పరతెంచి మధుర మంజుల
తరభాషలఁ బల్కుమయ్య - దశరథరామా! 26

అపరాధంబు లనేకము
చపలుఁడనై చేసినాను - చల మూనక నా
కపటంబుల లెక్కింపక
కృపతో రక్షింపు జాన - కీపతి రామా! 27

దండధరుభయం బేల? య
ఖండస్థిరమోక్ష మొసఁగు - కమలాక్షుఁడు నా
దండను దయతోఁ గాపై
యుండఁగ నా కేమిచింత - లున్నవి రామా 28

శరణు పరాక్రమశాలీ
శరణు రమానాథ! సర్వ - జగదాధారా!
శరణు దయాపర శుభకర!
శరణు మహావీర! జనక - జాప్రియ రామా! 29
నవకైరవచ్ఛ దేక్షణ
నవతులసీపత్రదామ - నారదవిను తా
నవరత్న ఖచితకుండల
నవచంద్రనిభాస్య! ధరణి - నాయక రామా! 30

కటకట లేటి కొనర్తువు
కటితటి పీతాంబరంబు - కాంతులు మెఱయన్
నిటలాంచితతిలకముతోఁ
గుటిలాలక చేర రమ్ము - కోసలరామా! 31

సురవరనుత హరి మురహర
నరహరి భవహరణ ధరణి - నాయక వరదా!

ఉరుతరకీర్తివిరాజిత
గిరిజాస్తుతనామ! జానకీపతి రామా! 32

నీపదపద్మము లెప్పుడు
నేఁ బూజలొనర్తు వేడ్క - లింపలరఁగ నీ
రూపం బెప్పుడు చూతునొ?
ప్రాపై ననుఁ బ్రోవు భక్త - వత్సల రామా! 33

ఏ వేళ నిన్నుఁ జూతునొ?
యేవేళ స్వయంకృతాఘ - మెల్లఁదొలఁగునో?
యేవేళ మోక్ష మబ్బునొ?
యేవేళఁ దరింతునో? హ - రీ! రఘురామా! 34

సకలాఘనికృంతన మని
ప్రకటితముగ నీదుపాద - భజనం బనిశం
బకలంకభక్తిఁ జేయుదు
వికచాంబుజనేత్ర! కావ - వే రఘురామా! 35
ధర నొప్పు కార్తవీర్యుని
కరములు వేయింటి నఱికి - క్షత్రియవంశం
బిరువదొకమాఱు చెండితి
మఱి భార్గవరాముఁ డనఁగ - మాధవరామా! 36

పరమమునీశ్వరసేవిత
చరణా! వేదాంతవేద్య - సాకేతపురీ
శ్వర సుగుణాకర శ్రీధర
పరమపవిత్రా సురారి - భంజన రామా! 37

అనుపమదోర్బలఖండిత
దనుజస్తోమా! మహీసు - తాప్రిత రామా!
కనదరవిందదళాంబక
యనుదినము భజింతుఁ గరుణ - నరయుము రామా! 38

కనకమణిఖచితకుండల
కనకోదరజనక మోక్ష - కారణ చక్రీ!
కనకాక్షాసురసూదన
కనకాంబరధారి! భక్త - కల్పక రామా! 39

నిత్యానంద పరాత్పర
సత్యవ్రత నిగమరూప - సర్వేశ్వర! యా
దిత్యకులవర్ధన! దిగం
తాత్యంతయశఃప్రకాశ - యద్వయ రామా! 40

అన్యుల నెవ్వరిఁ గొల్చిన
నన్యాయ మటంచు నిన్నె - యర్చింతును న
న్న న్యుఁ డనక సాకుము రా
జన్యశిరోరత్న జనక - జాప్రియ రామా! 41

కంజాక్ష గరుడవాహన
మంజుమృదుస్వాదుభాష - మానుషవేషా!
కుంజరపాలక! పాపవి
భంజన దయఁజూడు పతిత - పావన రామా! 42

రంజితపీతాంబరధర
మంజులవేషోత్పలాక్ష - మహిమాధ్యక్షా!
కంజారివదన! సద్గుణ
పుంజ యఘం బుడిపి నన్నుఁ - బ్రోవుము రామా! 43

శుభకర గిరిధర జలము
జ్నిభగాత్ర! దయాపయోధి - నీరజనాభా!
యభము శుభంబు లెఱుంగక
యభిరతి ని న్నే భజింతు - నయ్యా! రామా! 44

కోఁతికి శక్యమె జంభా
రాతికి శక్యంబుగాని - రక్షోవిభులన్

ఖ్యాతి జయింపఁగ? నెయ్యెడ
ధాతకు నీమహిమ లెన్న ఁ - దరమా? రామా! 45

ధర్మపరిపాల మాధవ
నిర్మలచారిత్ర నీల - నీరదగాత్రా!
కర్మభవపాశఖండన
దుర్మదఖలనాశ! సుజన - తోషణ రామా! 46

మార్తాండవంశమండన
యార్తజనావన! చరాచ - రాత్మకమూర్తీ!
కీర్తింతు ని న్నెపుడు నా
యార్తినిఁ బోకార్చి కరుణ - నరయుము రామా! 47

స్పర్శనభుక్పర్యంక సు
దర్శనశరఖడ్గచాప - ధారి! హరీ! నీ
దర్శనకాంక్షి ననుఁ బ రా
మర్శించి తరింపఁజేయు - మా రఘురామా! 48

సురసిద్ధసాధ్యవిద్యా
ధరకిన్న రగరుడయక్ష - తాపసముఖ్యుల్
నిరతం బెవని నుతింతురొ
యిరవొందఁగ వానిఁ గొలుతు - నెప్పుడు రామా! 49

దేవుఁ డని యెవనిపద రా
జీవంబుల నెల్లరుఁ భ - జింతురొ యతనిఁ
భావించి యే నజస్రము
సేవింతును నిత్యమోక్ష - సిద్ధికి రామా! 50

అగజాత యెవనినామం
బగణితమహిమాభిరామ - మని నుతియించుఁ
దగ నే నానామమునే
పొగడుదు నహరహము నోరు - మూయక రామా! 51

మే లగురీతి నిజోదర
గోళమునం దెవఁడజాండ - కోట్లను దాచెఁ
వాలాయంబుగ వానినె
యాలోకింపఁగ నుతింతు - ననిశము రామా! 52

లోకైకవంద్యు సజ్జన
లోకశరణ్యు నతభక్త - లోకనివాసుఁ
బ్రాకటభక్తి భజింతును
నా కాశ్రయ మిచ్చి ప్రోవ - నగధర రామా! 53
దిశలం దెవనియశం బా
శశిదినకరతారకముగ - సంవ్యాప్తంబై
విశదముగ వెల్గు నాతని
వశ మెఱిఁగి భజింతు భక్తి - పథమున రామా! 54

కల్యాణమయశరీరా
కల్యాణయశోవిశాల - కనకదుకూలా!
కల్యాణగుణ జగత్త్రయ
కల్యాణప్రదభవార్తి - ఖండన రామా! 55

రవి ప్రాగ్దిశ నుదయింపఁగ
ధవళమయూఖుండు కాంతి - దప్పుతెఱఁగునన్
భవదభిరుచి సోఁకిన దు
ర్భవపాశము లెల్లఁ దెగును - రఘుకులరామా! 56

కుముదాప్తుఁ డుద్భవింపఁగఁ
గుముదాంగన రుచులు మీఱి - కులుకుక్రియఁ నీ
విమలప్రభ సోఁకిన చి
త్తము నిర్మలమై రహించు - దశరథరామా! 57

నారాయణ నీనామముఁ
బారాయణసేతుఁ బాప - పరిహారముగా

మీఱినదయ నీసాక్షా
త్కారము నా కొసఁగుమయ్య - తారకరామా! 58

సనకసనందనముఖ్యులు
పనుపడి దురితౌఘకర్మ - పాశము దెగి ము
క్తినిఁ బొంది రెవనిసేనల
ననిశము నే నతనిఁ గొలుతు - నచ్యుత రామా! 59

మానుగఁ బ్రాచేతసశుక
శౌనకకశ్యపవసిష్ఠ - సంయమిసంఘ
ధ్యాననిధానమ వని నిను
ధ్యానింతు నెఱింగి మోక్ష - దాయక రామా! 60

కమలాధరిత్రు లెవ్వనిఁ
దమిమీఱ భజింతు, రెవని - తనుమధ్యమునన్
గొమరారుఁ బీతవసనము
క్రమమున వినుతింతు నతని - ఖరహర రామా! 61

పవనాశనవిద్విషవరుఁ
డెవనికి సద్వాహమయ్యె - నేర్పడ భీమా
హవరిపుమర్దనుఁ డెవ్వం
డవనిం జింతింతు నతని - నద్వయరామా! 62

మరుదశనుం డెవనికి వి
స్ఫురదున్న తతల్ప మయ్యెఁ - బుష్పాయుధుఁడున్
బరమేష్ఠి యెవనిసుతులై
పరఁగిరి యే నతనిపదముఁ - బట్టుదు రామా! 63

సురుచిరకౌస్తుభ మెవ్వని
యురమున విలసిల్లుఁ, జక్ర - మొప్పునెవనికిం
గరమందు, నట్టివిభు నే
నిరతముఁ బూజింతు మేది - నీపతి రామా! 64

భగవన్నామామృతమున
నగణితతాపత్రయాగ్ను లారకయున్నే?
నగధర! నీనామమునే
పొగడుదు భవతాప మార్చి – ప్రోవుము రామా! 65

నీనామమె జపతపములు
నీనామమె మంత్రరాశి నిఖిలమునీంద్రుల్
నీనామమె స్మరియింతురు
నీనామమె నాకు దిక్కు – నిత్యము రామా! 66

నీనామమె యజరుద్రులు
నీనామమె సురలు మునులు – నిఖిలజగంబుల్
నీనామమహిమ దెలియని
మానిసి భవబాధలందు – మడియును రామా! 67

నీనామమె ప్రహ్లాదుని
నీనామమె కరివరేణ్యు – నిꣳ ఖట్వాంగుꣳ
నీనామమె రక్షించెను
నీనామమె నాకు రక్ష – నిజముగ రామా! 68

నీనామమె పాంచాలికి
నీనామమె పాండవులకు – నిష్కలుషులకుꣳ
నీనామమె దిక్కయ్యెను
నీనామమె నాకుదిక్కు – నిజముగ రామా! 69

నీనామమె ముచికుందుని
నీనామమె పో కుచేలు – నిꣳ సుగ్రీవుꣳ
నీనామంబె విభీషణు
నీనామమె ప్రోచె ధారు – ణీపతిరామా! 70

నీనామమె సూక్తంబులు
నీనామమె నిగమరాశి – నీనామముతో

నేనామము సరిపోలదు
నీనామ జపంబు ముక్తి - నిధి రఘురామా! 71
నీనామమె నాప్రాణము
నీనామమె భుక్తిముక్తి - నిఖిలాధారా!
నీనామ మెపుడు దలఁచిన
మానుగ యమబాధ లన్ని -మలుగును రామా 72

నీనామజపసు ధారస
పానంబొనరింప సర్వ - పాపము లుడుగున్
నీనామమహిమ లిట్లని
మానుగ వర్ణింపఁదరమె - మహిలో? రామా! 73

జననియు జనకుఁడ వీ వే
యనుజన్ముఁడ వగ్రజుఁడవు - నధిపుఁడ వీవే
ననుఁబ్రోచు విభుఁడ వీవే
యని నిన్ను భజింతు నహర - హంబును రామా 74

ఘనముక్తా స్ఫోటతటం
బున నీటికణంబు పడిన - ముత్యం బగుచొ
ప్పున నీనామముఁ జవిచూ
చినమాత్ర పవిత్ర మగును - జిత్తము రామా! 75

ఇందిరతో జతగా మ
న్మందిరమున కరుగుదెంచి - మది రంజిలఁగా
నందెలు మొరయఁగ హరి నా
ముందర నృత్యం బొనర్పు - మ్రొక్కెద రామా! 76

సింధురవరదా స్ఫురదర
విందచ్ఛదనేత్ర శౌర్య - విజితనరేంద్రా!
కుందవకుళసన్ని భరద
వందన మిదె కొనుము భక్త - వత్సల రామా! 77

ఖద్యోతకోటితేజా
ప్రద్యుమ్నసహస్రరూప – రఘుకులభూపా
ఆద్యంతశూన్యవిభవా
సుద్యుతికోటీర! కీర్తి – శోభిత రామా! 78

విచ్చేయు రామచంద్రా
విచ్చేయు మహానుభావ – విక్రమదేవా!
విచ్చేయు రవికులాగ్రణి
విచ్చేసి తరింపఁజేయ – వే రఘురామా! 79

పద్మా రిసన్ని భానన
పద్మాప్రియ పద్మహస్త – పద్మాక్ష హరీ!
పద్మా ప్తవంశమండన
పద్మోదర పాహి పాహి – భవహర రామా! 80

సుజనసమూహవశీకర
వృజినప్రచయాపహరణ – విశ్వాత్మ హరీ!
రజనీచరాన్వయాంతక
ద్విజవాహన! నన్నుఁబ్రోవ – వే రఘురామా! 81

కుక్షి నెలకొన్న జగముల
రక్షింప జనించినావు – రఘురాముఁడవై
పక్షిధ్వజ! నిజమరసిన
నక్షరుఁడవు నీప్రభావ – మతులము రామా! 82

విలసత్కాంచనమణిగణ
మిళితవిరాజితవిభూష – మేచకదేహా!
దళితజగత్కంటకదితి
కులనాయక! యభయ మిమ్ము – గొబ్బున రామా! 83

శశిమౌళివినుత చక్రాం
కుశకార్ముకపాణి సూర్య – కులభూపమణీ!

కుశలం బొసంగి నను నీ
కుశునివలెఁ బ్రేమ నేలు - కొనుమా రామా! 84

శ్రీపతి సన్నుతగుణ పృ
థ్వీపతి కరుణాపయోధి - విక్రమజితలం
కాపతి నిత్యనమద్భా
షాపతి నినుఁ దలఁతు సారె - సారెకు రామా! 85

భూధరనందనసన్నుత
భూధరధర మధువిరామ - బుధరక్షక గం
గాధరకీర్తితనామా!
శ్రీధర మాం పాహి రాజ - శేఖర రామా! 86

ఇంద్రార్చిత పాదాంబుజ
యింద్రారివిరామ రామ - యినకులసోమా!
యింద్రానుజధవళ యశ
స్సాంద్ర! భవన్మహిమ లెన్న - శక్యమె? రామా! 87

ఓభవపాశత్రుటనా
యోభానుకులావతంస - యోపరమాత్మా!
యోభార్గవీమనోహర
యోభక్తమనోభిరామ - యోరఘురామా! 88

నవ్యతరకాంచనాంబర
క్రవ్యాదాసురవినాశ - కమలాక్ష! హరీ!
అవ్యయ భువనత్రయసం
సేవ్యశరణు శరణు కావు - శ్రీరఘురామా! 89

కరిరాజవరద రాఘవ
హరసురకమలాసనార్చి - తాంఘ్రి దయాళూ!
సురకంటకమురమర్దన
ధరణీజాత్మాభిరామ - దశరథరామా! 90

అతిలోభిని గర్వితుఁడ న
నృతభాషణుఁడ౯ ఖలుండ - నీచుండను ని౯
నుతిసేయనట్టి యధముఁడ
మతిహీనుఁడ నెట్లు నన్ను - మనుతువొ? రామా! 91

అతిదుర్వర్తనపరుఁడను
నతిదుష్కర్ముఁడను దంద్రి - యఘబంధనసం
యుతుఁడ దురాచారుఁడ నీ
సుతునివలెన్ నన్ను c గరుణc - జూడుము రామా! 92

పరిమత్తగర్వచిత్తుఁడ
దురితమనస్కుండ జడుఁడ - ద్రోహిని బాపా
చరణుఁడc గామాంధుఁడ నీ
కరుణకుc బాత్రుండ నన్ను c - గావుము రామా! 93

క్రూరాత్ముఁడ నాశ్రితజన
దూరుఁడ ని న్నెఱుcగలేని - దుస్సంగతుఁడ౯
జోరుఁడ నీచుఁడ శైలో
ద్ధారా! ననుc గావు కరుణ - దశరథరామా! 94

జలజాక్ష భక్తవత్సల
జలజాసనవినుతనామ - సంగరభీమా!
జలజారిమండలానన
తలcచెద నీనామ మెపుడు - దయcగనురామా! 95

మండితవిహగస్యందన
పండితసుజనస్తుతాఖ్య - పార్థివముఖ్యా!
దండితసురవిద్విషగణ
ఖండితభవపాశ మోక్ష - కారణ రామా! 96

ఏనామముతోc బిలిచిన
నానామమె నీకుc గూర్చు - నన్న తలcపుతో

నీనామభేద మెన్నుట
మానితి నీ భేద మరయ - మాకే రామా! 97

ఎవ రెన్ని వేళ్ళఁ గొన్నన్
దవిలి నదీతోయ మెల్లఁ - దగ నొక్కటి గా
భువి నొప్పురీతి నొప్పెదు
వివిధాఖ్యల నీ వభేద - వృత్తిని రామా! 98

శతకందపద్యముల నీ
ప్సిత మొదవ రచించినాఁడ - సీతాసుమన
శ్శృతపత్రమిత్ర! కైకొను
మతులితమోక్షప్రదాత - హరి రఘురామా! 99

పరఁగ యతిప్రాసలవిధ
మెఱుఁగను లక్షణ మెఱుంగ - నెసఁగినభక్తిఁ
దొరలినపదములతో నీ
గురుమహిమలఁ బల్కినాఁడఁ - గోసలరామా! 100

నాపల్కులందుఁ దప్పులు
ప్రాపుగ నెలకొన్న యేనిఁ - బద్మదళాక్షా!
నీపై భారం బునిచితి
నేపగిదిఁ దలంచి నన్ను - నేలెదొ! రామా! 101

అవనిఁ బులహోరివంశో
ద్భవుఁడను బితృమాతృదైవ - భక్తిపరుఁడ నీ
కవనతుఁడఁ బీరుదాసుఁడ
ధవళేక్షణ! నన్నుఁ బ్రోవు - దశరథరామా! 102

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓమ్

సాత్రాజితీయము

(యక్షగానము)

కృత్యాదికము

శ్రీ వైదేహికరాబ్జయుగ్మ మెవనిఁ - సేవించునో నిత్యమో
దావేశంబు దలంప నెవ్వనిపద - ధ్యానంబునఁ గల్గునో
యేవానిం గొలువఁ భవం బడఁగునో - యే నట్టిశ్రీరాము రా
జీవాంఘ్రిద్వయ మాశ్రయింతు భవవి - చ్ఛేదంబు ప్రాప్తింపఁగఁ.

శ్రీ లలనామణీహృదయ - సీమవసించి సమస్తలోకముల్
పాలనసేయుచుం బరమ - పావనమూర్తి సుధీజనాళికిన్
లాలితకల్పభూరుహవి - లాసమున న్వెలుఁగొందు వేణుగో
పాలుఁడు సత్యభామపుర - వాసుఁడనంతుఁడభీష్ట మిచ్చుతఁ.

ఘనత రజోగుణంబున జ - గంబుల నేర్పెసఁగఁ సృజించి మే
లొనరఁగ సత్వలక్షణపు టొర్మి సమస్తముఁ బ్రోచుచుందమో
గుణము వహించి విశ్వమును - గొబ్బున నంతమునొందఁజేయుచు
న్దన రెడునాదిశక్తి పర - తత్వగుణోన్నత సీత ప్రోవుతఁ.

తనరంగ శుద్ధస - త్వప్రధానాంగుల
మఱి రజస్సత్వత - మస్సహితుల
జగదుద్భవస్థితి - సంహారకారుల
హంస విహంగ వృ - షాను గతుల
గురుతరసౌందర్య - కోమలాకారుల
స్తుతకమండల చక్ర - శూలధరులఁ
జెలఁగి సత్యవికుంఠ శీతాద్రివాసుల
రుక్మనీలశ్వేత - రూపకులను

సర్వ సద్గుణభరితుల - శారదా ర
మా శివా ప్రాణనాథుల - మహితవిభుల

బ్రహ్మ విష్ణు మహేశ్వర – ప్రభుల నెపుడు
చేరి భజియింతు నిష్టార్థ – సిద్ధికొఱకు.

భువనములన్ సృజింపఁగను – బ్రోవ హరింపను నేర్పు శ క్తికం
భవరుహ విష్ణుశర్వులకుఁ – బాళి నమర్చి సుఖంబు లిచ్చుచున్
సువిమల సత్త్వరైక్యపరి – శుద్ధవివేకవిభూతు లిచ్చు నా
సవినయ భారతీజలధి – జా గిరిజాంగనలన్ భజించెదన్.

అనయంబున్ బరిపూర్ణభక్తిని సదా – హ్లాదంబు చెన్నొందఁ జ
య్యన శ్రీరాముని సత్స్వరూప భజనా – త్యానందవార్ధిన్ నిమ
గ్న నిజస్వాంతము పొంగిపోవఁగఁ బ్లవం – గశ్రేణి కీర్తింపఁబా
వనుఁడైసాధుచయంబు నేలుకొనునా – వాతాత్మజున్ గొల్చెదన్.

తన దేహమున గేహ – మున మోహమును సాహ
మును ద్రోహమును లేక – తనరువానిఁ
బెను తాపమును బాప – మును బాప భువి నోపి
నిజరూపమును జూప – నెరయువాని
ననుకంప నెనయింప – ఘనసంపదలఁ బెంపఁ
దరియింప నొనరింపఁ – దగినవాని
భువియందు దివియందుఁ – బొలుపొందుచును సందు
లను గొందులను గ్రంది – యొనరువాని

మలినచలనయుతస్వాంత – కలన మఱచి
తిరుపుమఱపుల జరపి సు – స్థిరము వఱపి
విమలతత్త్వార్థ మొసఁగిన – జమిలి శేష
గురువరేణ్యుని సద్భక్తిఁ – గొలుతు నెపుడు.

శ్రీ మహిళాంతర – క్షేమంకరోజ్జ్వల
సరస విదర్భదే – శంబునందు
వెలుఁగొందుశ్రీకొండ – వీటిసీమను మహా
లక్ష్మీవిలాస మె – లర్ప మిగులు

మాదలపురిలో ను - మామహేశ్వరకృపా
పొంగవిస్ఫూర్తిచేఁ - బరగుచున్న
వంశంబులను గుబే - రాంశమై నాయక
మణి యనం దగి రాజ - మాన్యముగను

వరమహాపుణ్యకరమైన - వైశ్యకులము
నందు భద్రగుణోపేతుఁ - డై చెలంగుఁ
బొట్టి రామాభిధానుండు - పొలుపుమీఱ
నతనిసతి వీరమాంబ నా - నలరు భువిని.

ఆదంపతులకుఁ జిరపు
ణ్యోదయు లగుసుతులు నల్వు - రుదయించిరి యీ
మేదిని భద్రయశస్సం
పాదకులై సుగుణకాంతి - పరులై యొప్పన్.

మఱి యగ్రజుండు బాపయ
సరసులు దగ ముత్తయాను - జన్ము లతనికిన్
గరిమన్ రామయ లక్ష్మయ
లురుతేజులు విమలకీర్తి - యుతు లతులగుణుల్.

అందు నుదారసాహసమ - హావిభవంబున మించి సంతతా
నంద మెలర్పఁ బండితజ - నద్విజముఖ్యుల కీప్సితంబు చె
న్నొంద నొసంగుచున్ సురుచి - రోన్న తిఁ బొట్టికులాంబురాశిపూ
ర్ణేందుఁడనన్వికాసముప - హించెఘనంబుగముత్తయాఖ్యుఁడున్.
హరినామస్మరణప్రభూతపరమా - హ్లాదాభివృద్ధిన్ మహా
గురుభక్తుం డగుపీరుదాసుఁడని యో - గ్యుల్మెచ్చవర్తించు నన్
గరిమం బిల్చి బహూకరించి హరిముఖ్యప్రాభవంబెల్ల శ్రీ
కరమొప్పన్గృతియక్షగానమునవే - డ్క న్ జెప్పుమామెచ్చెదన్.

అని నిర్దేశించినఁ బా
వనుఁ డగుశ్రీరామదివ్య - వర్ణనమును నే

వినుతింపఁగోరి పల్కితి
నను శ్రీహరి వలుకఁజేయు - నటువలెఁ బ్రీతిన్.

సూత శౌనక వాల్మీకి - శుక వసిష్ఠ
నారద వ్యాసమునులకు - నతు లొనర్చి
కాళిదాస మయూర తి - క్కనకవిప్ర
ముఖులఁ గొనియాడెదను మది - ముద మెలర్ప.

గణము యతిప్రాసలు ల
క్షణసంగతు లే మెఱుంగ - సద్గురు నారా
యణుకరుణఁ బల్కెదను గవి
గణములు దప్పున్న దిద్దఁ - గా వలయుఁ గృపన్.

అని యిట్లభీష్ట దేవతాచార్యప్రార్థనంబును సత్కవికీర్తనంబును గావించి నాయొనర్పంబూనినసాత్రాజితీ నాటకం బనుయక్ష గానంబు విరచింపఁ బరమానందకందళితహృదయుండ నైతిఁ గావునఁ దత్కథాక్రమం బెట్టిదనిన

ద్విపద

కుందమందారవ - కుళహేమపుష్ప
చందనఖర్జూర - జంబీరపనస
భూరుహంబుల చేతఁ - బొలుపొందునైమి
శారణ్యసంవాసు - లగుశౌనకాది
మునులకు సూతుండు - మును చెప్పినట్టు
లెనసి పరీక్షిన్న - రేంద్రున కొప్పి
శుకయోగివరుఁడు మం - జులత బోధించు
నకలంక మగునమ్మ - హాభాగవతము
వరదశమస్కంధ - భాగంబునందుఁ
బరఁగు శమంతకో - పాఖ్యాన మనెడి
హరికథాసారంబు - నాలించినంత
పరమనిర్వాణసం - పద నొందఁగలరు.

దరువు - సౌరాష్ట్రరాగము - ఆదితాళము

వినుము సత్రాజిత్తు - విష్వక్సేనునకుఁ గీ- డొనరించి వినయముతో - ఘనభక్తితో - నెనసి కెరలి తన - తనయ శమంతక - మణుల నొసఁగె మైత్రిని - మనుజేశ్వర! ॥వినుము॥

హరియెడ నపరాధ - మరయఁ దానేమి చేసె - మరల సత్రాజిత్తు - మణిఁ గూతు నెటు లిచ్చెఁ - దెఱఁగు తేటపడ - నెఱిఁగింపు మునీ - శ్వర యనంగ సు - స్థిరమతి భూవర ॥వినుము॥

ఇనునకు భక్తుఁడై - హితమునఁ గొలువ నా - తనిసే వలకు మెచ్చి - తడయక - శమంతక - మణి నొసఁగిన నా - మణి మెడ నొప్పఁగఁ - దను వెలింగె స - త్రాజిత్తుఁడు మఱి ॥వినుము॥

తనరు నమ్మణితోడ - ద్వారకానగరికిఁ - జనుదేర దూర మున - జను లది గనుంగొని - మణివి కా స త - ద్ఘృణితిరోహితే - క్షణులై సూర్యుం - డని శంకించిరి ॥వినుము॥

వార లచ్చెరువంది - వచ్చి శ్రీహరి కిట్లనిరి - నారా యణ! శ్రీధర! ము - రారి! శౌరి! ముకుంద! - వారిజాక్ష! కం - సారి! మానమ - స్కార మి దె వి - జ్ఞాపన మొక్కటి॥ ॥వినుము॥

సురవిభు లపేక్షిం - తురుగద దేవేశ! నిన్ - బరికింప యదుకులాం - తరగూఢమూర్తివి - యరయ నిఖిలజగ - దంత రాత్మయగు - హరి! భవదాకృతి - దర్శించుటకై ॥వినుము॥

నిగనిగకాంతులు ది - గంతము లావరింపఁ - దగ నరుదెంచె నిదే - తరణియో విరించియో - మిగులుసరణిఁ జే - రఁగవచ్చె ననన్ - భగవంతుఁడు జడు - లగువారిం గని ॥వినుము॥

మణియుతుఁ డైనస - త్రాజిత్తుగాని దిన - మణియుఁ గాఁడని పల్కె - మఱి సత్యభామపుర - మణివాసుఁడు కా - రణమూర్తి మహా - గుణగణకౌస్తుభ - మణిగోపాలుఁడు ॥వినుము॥

ద్విపద

అంత సత్రాజిత్తుఁ - దనుపమశ్రీద
సంతోషమంగళా - చారసంచార
మైనస్వకీయ గే - హంబున కరిగి
తాను భూసురులచే - తన్ నిజదైవ
మందిరం బందుఁ ద - న్మణి నుంచి నంత
నందునఁ బ్రతిదినం - బష్టబారువుల
కనక మొసంగు నీ - కరణి నీధరణి
జనపాలుఁ డేలిన - సరస నమ్మణియు
మఱిపూజ్యమానమై - పరఁగు నెల్లరును
దురితరోగారిష్ట - దుర్భిక్ష భయము
మాని సుఖింతురు - మానవాధీశ!
మానుగ నొకమారు - మణినిఁ గృష్ణునకు
నిమ్మన్న హరి కాతఁ - డీక ధనేచ్ఛఁ
బొమ్మని చెప్పెను - బురుషోత్తమునకు
నీకున్న మీఁదట - నేమౌ నటంచు
వ్యాకులితాత్ముఁడై - వర్తించువేళ
ననుజుఁ డైనప్రసేనుఁ - డామణిం గంఠ
మునఁదాల్చి యడవికి - మురియుచు వేఁట
కై పోవ వాని ను - క్కడఁచి సింహంబు
దీపించు మణిఁగొని - తెంపునం బాఱ
దాని వధించి యు - ద్ధతి జాంబవంతుఁ
డానందమున నమ్మ - హామణిం గాంచి
కొనిపోయి భూధర - గుహఁ జొచ్చి యందుఁ
దనముద్దుగారాబు - తనయకుం గేళి
కా కందుకంబుగాఁ - గావించినంత
వైకుంఠునకు నప - వాదంబు గలిగె.

మఱియు నిచ్చట సత్రాజిత్తుండు వేఁటకై యరిగిన నిజానుజుండు మగుడిరామికి మిగుల వితర్కించుచు శోకవ్యాకులితమాన సుండై యుక్తాయుక్తంబులు దలంపక హరిపై లేనిపోనియప నింద మోపి యిట్లని పలికె–

దరువు – నాదనామక్రియరాగము – ఆదితాళము

మణి కంఠమునఁ దాల్చి – మావాఁ డరణ్యము – నను వర్తింపఁగ న్యాయమా – యన్యాయమా – మణికొఱకై తమ్ముని వధించి నా – మణిఁ గొంపోయెను – మధుసూదనుఁ డిటు ॥మణి॥

హరికి మర్యాద లే – దని యెగ్గులాడిన – సరణి నాశౌరి యాలించి మదినుంచి – యెఱుఁగకున్న యెడ నీయపవాదము – పొరయఁగలిగె నే – వెరపునఁ బాయునొ? ॥మణి॥

అని వితర్కింపుచుఁ – జను దెంచె నాజాడ – వనవీథిం బొడగాంచెను– ధృతి మించెను – దనవా రందఱుఁ గనుగొన ధరఁ గూ – లినప్రసేను హయమును సింహంబును ॥మణి॥

మృగపతిన్ దునిమి య – రుగు భల్లూకముజాడఁ – దగిలి యాగుహ శౌరి – జిగిమీఱి – యగుపఱచఁగ వెను–దగిలి వచ్చు తన – తెగలఁ గొండబిలము– మొగదల విడచెను॥ ॥మణి॥

అతిసాహసమున నా – జానుబాహుఁ డైన శ్రీ – పతి నిరంతరనిరంధ్రము– నిబిడాంధము – నతిభయదంబైప్రతిలేకుం డిన – వితతగుహాంతర వీధి సొచ్చె హరి ॥మణి॥

అరిగి యచ్చట నొక – యబల కెదురవినోదా–కరకేళి కందుకంబుగా – వ్రేలం దగఁ – మఱిగట్టినభా – సురసన్మణిఁ గనె – ధర సత్యభామా – పురిగోపాలుఁడు ॥మణి॥

కందార్థదర్పులు

తిన్నగఁ బదములు మోపుచు
వెన్నుం దయ్యబలకడకు – విచ్చేసిన న
క్కన్ని యగుండెలు ఝల్లనెఁ

బన్నుగ మతి దానిదాది - పలుమొఱం బెట్టెఁ - ఆధ్వని వినఁ - బడి చెవిముట్టెఁ - బలపరాక్రమజాంబవంతుఁ డ - ఖిల జగత్రభుఁ డను చుఁ దెలియక - యలిగి ప్రాకృతమానవుం డని తలఁచి హరితో రణము జేసెను - జలము రెట్టించి - యిరువు రపార - బలముల మించి ॥

విడఁబడి మాంసమునకుఁ బో
రెడు డేగలరీతి హుంక - రించి శరములఁ
వడిఁ దరులఁ గరములను బద
పడి జయవాంఛలను శౌర్య - బలము దీపింప - హరిజాంబ - వంతులు గసిపెంప - నలిగి యిరువదియెనిమిది దినం - బులు పెనంగిరి యడిదములు తరు - వులు నిరిగినఁ వెనుకదీయక -యలఘుపౌరుషమునను బోరిరి - హరిహరిభాతి నిద్దఱు మత్త - కరికరి ఖ్యాతి ॥

పటురోషాహంకృతు లా
ర్భటములఁ బిడికిళ్ళపోట్లఁ - బవలుఁ రేలుఁ
స్ఫుటసంగ్రామజయేచ్ఛఁ
జటులత భల్లూకవిభుఁడుఁ - జక్రి యిరువురుఁ - బోరుచు నాత్రి విక్రమశూరు- చటులతరముష్టిహతులను దు - ర్ఘటవిపజ్జర్జరిత కాయవి - కటభయంకర మానసుండై - తటమటఁ దైన్యమున నిట్లనె - నటవీచరేంద్రుఁ - డత్యార్తిన - య్యదుకులచంద్రు ॥

దేవా! పురాణపురుషుఁడ
వీవిశ్వాధీశ్వరుండ - వీవే సకలం
బీవని తెలియు దఖిలభూ
తావళి ప్రాణప్రతాప - ధైర్యసత్యములు - విశ్వసర్గస్థైర్యనాశములు - నీవకావె మునీంద్రగణహృ-త్పావనుఁడ వలనాఁడు సాయక - పాపకంబును బఱపి జలనిధి- లావు నింకించి బంధించితి - దేవాదిదేవా - దయాంభోని - ధీ! వాసుదేవా!

ఎవఁడు ప్రతాపద్యుతి దా
నవమత్తతమఃపటల మ - ణంచె సరోజా

తవిసరముఁ ద్రెంచుకరిగతి
నెవఁడు దశగ్రీవుశిరము – లెల్లను ద్రుంచెఁ – సకలబృందారకులఁ బాలించెఁ – రవిసుధాకరతారకముగా – నెవఁ డొసంగె విభీషణునకుఁ – వివిధలంకారాజ్యమును గృప – నెవఁడు నన్నే లెను జగత్ప్రభుఁ – డవు నీవకావే – పరమకరు – ణాం భోధి వీవే ॥

ద్విపద

పరమపావన! మారు – పడి చేసి తెగ్గు
మఱి నేర మెన్న క – మన్నింపవలయు
నని యిట్లు స్థిరభక్తి – యతిశ యిల్లఁగను
వినుతింప జాంబవం – తునిఁ గటాక్షించి
యతనితనూనిగ్ర – హనివారణముగఁ
దతసరోజాతహ – స్తంబున నతని
కాయంబు నిమిరి చ – క్కనిభాషణములఁ
బాయక భల్లూక – పతి కిట్టు లనియె
నీమణి నేను హ – రించినా ననుచుఁ
బామరుల్ చేయు నె – పంబు దప్పుటకు
మానుగ నీగుహా – మందిరంబునకు
నే నరుదెంచితి – నిది హేతు వనిన
విని సంతసించి వా – విరి జాంబవంతుఁ
డును మణి ముద్దుకూఁ – తును జాంబవతిని
గానుకగాఁ దెచ్చి – గరిమ నర్పించె
శ్రీనివాసునకు సు – స్థిరమతి నతఁడు.

హరివెంట మున్ను వచ్చిన
పరివారము బిలముఖమునఁ – బదిరెం డగువా
సరములు గృష్ణునిరాక కె
దురు గని వేసారి చనిరి – దుఃఖాత్మకులై.

దరువు

హరి నెట్లు చూచెద మకట! - యంచుఁ - బరిజనము లేడ్చినా రొకట - నిజపురంబును బ్రవేశించి - తాము - హజముగాఁ బౌరులను గాంచి ॥హరి॥

దేవకీపితృబంధుగణము - రుక్మి - ణీవధూసుతమిత్రగణము - గుహఁ జొచ్చి హరి రాక చిక్కె - నంచు - బహువిషా దంబునను స్రుక్కె ॥హరి॥

దుర్గమం బగుగుహాంతమును - శౌరి - నిర్గతుండై చేరవలెను - అనుచు నేఁడని పౌరులెల్ల - దుర్గం - గని మ్రొక్కి భక్తిరంజిల్ల ॥హరి॥

డోలాయమానమానసులై - రంత - జాలిచే సేవింప వశులై - గిరిజాత పలికెఁ దా మణితో - వచ్చు - హరి ముదంబున - వధూమణితో ॥హరి॥

అంతలో యత్నంబుతోను - లక్ష్మీ - కాంతుండు విచ్చేసెఁ దాను - స్వవధూమణుల్ బెగడిచూడ - జాంబ - వతికన్యామణులతోడ - సత్యభామాపురీశ్వరునిఁ - గొలిచి - రత్యంత సంతోషకరుని ॥హరి॥

ద్విపద

మణితోడఁ గన్యకా - మణితోడఁ! జక్రి
రణజయుఁడై వచ్చి - రంజిల్లఁ గాంచి
పౌరు లానంద సం - భరితాత్ము లైరి
శౌరి యంతట రాజ - సభకు నాసత్ర
జిత్తునిఁ బిలిపించి - చెలువుగాఁ దనదు
వృత్తాంత మంతయు - వినిపించి మణిని
నిచ్చిన నతఁడు గ్ర - హించి సిగ్గునను
బుచ్చుకొని పురికిఁ - బోయి వెఱగునను
మదిని బశ్చాత్తాప - మొదవంగ భయము
గదురంగ దుఃఖసా - గరమందుఁ గూలి
ఖలులదోషముఁబాపఁ - గా నోపునట్టి
జలజాక్షునెడఁ గలు - షము గలదంచుఁ
బలికిన దుష్టాత్ము - పాపంబునకును

గలదె? పారం బని - కపటినై యేల
హరిమీద నిటులమి - థ్యాభియోగంబు
నెఱపితి? దుష్టుఁడ - నీచుఁడ నర్థ
లోభుఁడ దుశ్చంచ - లుఁడ దురాత్ముండ
నీభూరిదురితంబు - నెటుల మన్నించు
జలజనాభుండు ప్ర - సన్నుఁ డై యెటుల
నెలిమితోఁ బాలించు - నెఱుఁగంగరాదు
మణినిఁ గుమారికా - మణి నిచ్చి దివ్య
మణిధరుపాదముల్ - మఱి పట్టికొందు
నేని నే జీవింతు - నిది సదుపాయ
మౌ నన్యవృత్తిచే - నతఁడు దృప్తిపడ
డనుచు నీరీతి నే - కాంతస్థుఁ డగుచుఁ
దనమదిలోఁ బల్వి - ధముల యోచించి
తనకూఁతు సత్యభా - మను రతిరూపఁ
గొని వచ్చి మణితోడఁ - గూర్మి శ్రీహరికి
నిచ్చి నతుండైన - నిందిరాప్రియుఁడు
మెచ్చుగా మన్నించి - పుచ్చె నాతనిని.

అప్పుడు సత్యభామ యిట్లని పలికె -

దరువు - భైరవిరాగము - ఆటతాళము

మాతండ్రి యగుసత్రాజిత్తు - ఘన - నీతి గన్గొని విమల చిత్తుఁ - డాతరిం బరిలబ్ధ శోభనుఁ - డై తదాయ తనేత్రునకునఁ - బ్రీతి వనితామణిని మణినిఁ - ఖ్యాతినొసఁగెను హరికి శౌరికి ॥మా॥

దనుజేంద్రారి శ్రీశౌరి - కృపా - వనరాశి లోకోప కారి - నను విశాల యశోవిలాసుం - డనిమిషులు గడు సంత సింపఁగ - ననుపమ శ్రీమీఱఁ బెండ్లా - డెను మహావిభవం బెలర్పఁగ ॥మా॥

నను మెచ్చి మణియిచ్చినాఁడు - దిన - మణి నీకుఁ గృప నల్లనాఁడు - మణులు మాకుం గలవు గన్యా - మణియె చాలు నటంచు మరల - న్మణి

నొసంగె సురేంద్రముఖసుర - గణము లభినుతి సేయ శ్రీహరి ॥మా॥

అంత నక్కడ పాండుసుతులు - బల - వంతముగా జననీ యుతులు - వింతగా లాక్షాలయమునం - దంతలో మరణించిరను వృ - త్తాంతము న్విని రామకృష్ణులు - చింతతోఁ గరి పురికిఁ జనిరట ॥మా॥

ధృతరాష్ట్ర విదుర గాంధారీ - గంగా - సుతకృపద్రోణులఁ జేరి - హితముగా దుఃఖోపశమనము - ధృతియెలర్పఁగఁ జెప్పె నత్తఱి - శతమఖాదిసురుల్ నుతింపఁగ - సత్యభామ పురీశుఁ డగుహరి ॥మా॥

ద్విపద

జననాథ! వినుమయ్య - శతధన్వుఁ డంత
మణి సత్యభామను - మును చెప్పినట్లు
దనకీయలేదని - తగ వేది మివులఁ
గినిసి యక్రూరునిఁ - గృతవర్మఁ గూడి
హితవృత్తిచే మన - కిచ్చెద నంచు
నతఁడు సమ్మతిఁజేసి - యది దప్పి మగుడ
జలజాక్షునకు నిచ్చి - శపథంబు దప్పె
ఖలుఁడు సత్రాజిత్తు - కడిమితో నతని
మణి నిమ్మటంచుఁ జ - మత్కృతిఁజేసి
కణకతో హింసింపఁ - గాఁ దగునంచు
మంతనంబు లొనర్చి - మర్యాద మాని
పంతంబు దీపింపఁ - బగను సాధింపఁ
గటికివాఁ డటుపట్టి - ఖండించుపశువు
నటు లొకరేయి ని - ద్రావస్థ నున్న
తఱి నిలు సొచ్చి స - త్రాజిత్తుఁ బట్టి
నఱికి తదీయాంగ - నలు మొఱఁబెట్ట
పెనులోభమునఁ జేసి - పెరికి యమ్మణిని
గొనిపోయె నాతఁడు - గుటిలాత్ముఁడగుచు
తరుణికై పసిఁడికై - ధర మూఢజనులు
దురితదుష్కర్ములై - తుది నశించెదరు.

గీతార్థములు

ఇటుల మృతుఁడైన తండ్రికై - యేడ్చి యేడ్చి
సత్యభామయుఁ బితృమన - శ్శాంతి గోరి
తైలఘటమున శవ - ముంచి - దంతిపురికి
నరిగి సర్వజ్ఞుఁ డైన శ్రీ-హరిని గాంచి - మఱిసత్రాజిత్తు మరణము - నెఱిఁ గించినఁ శ్రీ - హరిబలభద్రులు నిజము - పరమేశ్వరు లయ్యు నిల - నరభావముల విలాపా - తురు లైరంతఁ గలుషించి - హరి సత్యభా - మాయుతుఁడై మరలి ద్వారకాపురికి - వేంచేసినఁ మ్రొక్కిరి పౌరు లెల్ల హరికి.

హరియు శతధన్వుఁ దునిమెద - నని వచింప
నది దెలిసికొని ప్రాణభ - యమున నతఁడు
తరలి కృతవర్మయింటికిఁ - దనకుఁ దోడు
రమ్మనఁగ నాతఁ డిట్లనె - రాజసమున - నమ్మహనీయమూర్తులు - శ్రీరామకృష్ణు - లిమ్మహిఁ జక్రవర్తులు - దొమ్మిసేయ నెవఁ డోవుఁ - జుమ్మీ బంధుయుక్తుఁ డై - క్రమ్మి కంసుండు స్రుక్కఁడె - యమ్మాగధుఁడు భటసై - న్యమ్ముల్ విడిపెక్కు తోయముల్ - దిక్కు ల్పాఱడె - నమ్ము హరిబల శౌర్యముల్.

దరువు - సౌరాష్ట్రరాగము - ఆదితాళము

అని యుత్తరముఁ జెప్పిన విని - శతధన్వుఁ డార్తి - నక్రూరునింటికిం జని - వనమాలితోడఁ బోర - ననికి సహాయుఁడవు గ - మ్మని చీర నక్రూరుఁడు హరిశౌర్య ముగ్గడించె ॥అని॥

వినుమా హరిబలధైర్యము - వర్ణింపఁదరమె - ఘనసు ప్రతాపస్థైర్యము- దనర నెవ్వఁడు విశ్వ - మును సృజించుఁ బోషించుఁ - దునుము నెవ్వానిచర్య- లను బ్రహ్మాదు లెఱుఁగరు॥అని॥

ఎవనిమాయ మోహించును - నెల్లలోకంబు - లెవనిలోన వర్తించును - నెవఁ డేడేండ్లపాపఁడై - యెత్తెఁ గొనగోటఁ గొండ - నెవఁడు గూటస్థుఁ డీశ్వరుఁ - డెవఁ డాద్యంతరహితుఁడు ॥అని॥

ఎవఁడు సర్వాంతరాత్ముఁడు - అజుఁ డప్రమేయుఁ - డెవఁ డఖిలగుణా

తీతుఁడు ఎవఁ డట్టిసత్యపురా - ధివరుం గోపాలమూర్తి - ని వినుతించెదఁగాని - భువిఁబోర వెఱతు ననెను ॥అని॥

సీసార్థములు

అని యిటు లక్రూరుఁ - డానతిచ్చిన నమ్మ
హామణి నుంచెఁ దా - నతని చెంత
వెఱగుపాటునఁ బటు - వేగాన్వితాశ్వంబు
నెక్కి వే శతధన్వుఁ - డేగె నపుడు

శతయోజనములదూరము-నంత రేవతీ-పతికృష్ణు లాప్రకారము - పతగేంద్ర కేతనాలం - కృత మయినరథ మెక్కి యు - ద్ధతి నేగి మిథిలాపురి భా-సితులై చేరఁగ నం - దనతిదూరమున హయంబునఁ - డిగి పాఱెను - శతధన్వుఁడుఁ భయంబునఁ.

పదచారియై తాను - బరుగిడఁ, బోకు పో
కు మటంచుఁ బంకజా - క్షుఁడు భయంక
రస్థితి వానిశి - రంబుఁ జక్రంబు చేఁ
దగిలివ్రేయఁగ శత - ధన్వుఁ డీల్గె

నంతట వానిచేలము - నందు వెదకి శ - మంతయు లేనిమూలము - నంతయుఁ దెలిసి యూరక యంతమొందె శతధన్వుఁ డి - టెంతయునన రాముఁడనె శ - మంత మపహరింపఁగ - నెంతైన శతధన్వుఁ డే - పురిదాప నెవరి - కిచ్చె నితఁడు సామాన్యుఁడే.

దరువు - పంతువరాళిరాగము - ఆటతాళము

పురుషోత్తమ! చక్ర - ధర! నీ వరిగి మన - పురమున వెదకుమంత - నేను - గరిమ జనకమహీ - వరుని దర్శింపఁగ - నరిగివత్తు ననంతా - మఱియు వాంఛ జనించె నీవింక - మరలిపొమ్మని చీరి రాముఁడు - సురుచిరం బగుమిథిలఁ జొచ్చిన - నెఱిఁగి జనకుఁ డెదురు నడచెను ॥పురు॥

పరమానంద సం - భరితుఁడగుచు నర్ఘ్య - పాద్యాది విధులొనర్చి - యంతఁ బరమభక్తి వివిధా - భరణాంబరం బుల - నిరవుగ నర్చించి - గరిమతో

నిట నుండుమన సం–బరము మీఱఁగ నుండె నచ్చట – నురుసుఖంబునఁ గొన్ని సంవ–త్సరములుఙ – బలరామమూర్తియు ॥పురు॥

విని యింతయును దుర్యో – ధనుఁడు మిథిలాపుర – మున కరుదెంచఁ గను – జనక – ధరణీవరుండు న – త్తఱి సన్మానించెను – మఱి మైత్రి మించఁగను – బరఁగ గదారణకౌశలముఁ జె – ప్పెరఁజలంబున – నేర్చె నాహల – ధరునిచే దుర్యోధనుఁడు దు – స్తరబలప్రౌఢిమ మెలర్పఁగ ॥పురు॥

అట శౌరి ద్వారకా – పుటభేదనము కేగి – కుటిలుఁడౌ శతధన్వుని – శిర స్త్రుటనము మణి లేకుం – డుట సత్యభామతో – స్ఫుటముగా ననె నిట్లని – ఘటితసత్యవధూమనఃప్రియ – నటుఁడు దను గావునను హరి యం–తటను సత్రాజిత్తునకు స – ద్గతిక్రియలు సేయించెఁ గడు సిరి ॥పురు॥

పగ నక్రూరకృతవర్మ లాశతశధన్వుఁ – దెగటార్చుట వినంగ – భీతిఁ – దెగఁబడి ద్వారకా – నగరము వెలువడి – మిగుల దవ్వుఁ జనంగఁ – బొగిలి యక్రూరుండు లేమిని – నొగిననావృష్టికలుషంబులఁ – దగిలి యుత్పాతములఁ గడుహృ – త్తాపములఁ బౌరులు గలంగిరి ॥పురు॥

వెఱచి వృద్ధజనుల్ హరితో నిట్లనిరి మా – మొఱ వినవే శౌరీ – కాశీ – శ్వరుఁ డేలు మహి వాన – గురియకు న్నను ధరా మరు శ్వఫల్గును నిఁ గోరి – యరయఁ దోడుక పోయి గొందిని – యనెడు కన్యక నిచ్చి కాశీ – వరుఁడు సమ్మా నింప నచ్చటఁ – గురిసె వానలు వసుధ నంతట ॥పురు॥

అతనితనయుఁ డైనయక్రూరుఁడంతవాఁ – డు తపస్సం పన్నుండు – మరలి – యతఁడు వచ్చెనేని – గతమై యుత్పాత ముల్ – క్షితి వృష్టి గురియు మెండు – కుతుకమున రప్పించి మము స – మ్మతిని మన్నించి రక్షించుము – హితముగను సత్యభామపుర – స్థితహరీ! వేణుగోపాలా! ॥పురు॥

కందార్థపుదర్వులు

అనవుడు వృద్ధులపల్కులు
విని కృష్ణుఁడు భటులఁ బంపి – వేగమె యక్రూ
రుని రావించియుఁ బూజిం

చెను – గొన్ని ప్రియోక్తు లాడి – శ్రీధరుఁ డెలమిఁ – సర్వజ్ఞుండై – సిరిమించి చెలిమిఁ – గని మృదుమధురవాక్యముల ని – ట్లనియె నాశతధన్వుఁడును దాఁ – జనునెడఁ మణిఁ దెచ్చి నీ గృహ – మునను దాచుట నిజము దెలిసెను – సత్రాజిత్తునకుఁ – దనయులు లేమి మైత్రిచేఁ దనకు.

ఘనకార్యములను గూర్చిన
ధనము ఋణమును విభజించి – తగఁగొనియెద రా
తనిపుత్రిక లందఱుఁ దమ
జనకుఁడు దుర్మృతికిఁ జిక్కి – చనెఁ గావునను – అతనికిం గ్రియలు – జరుపఁ గావలెను – మణిని నీవె యొసంగు మాయ – న్న నను నమ్మడు సకలబాంధవు – లును గనుంగొనఁజేయు నీదుభ – వనమునం దపకీ ర్తికిల్బిష – సహితముగను – నఘములు గల్గు శాశ్వతముగాను.

వెలయ నిటు సామవచనం
బులఁ గృష్ణుఁడు పలికినంతఁ – బొరి నక్రూరుం
డలచేలబద్ధ మగుమణి
జలజాక్షున కిచ్చె నపుడె – సంతసమునను – బాంధవు లెల్ల – వింతగాఁ గనను – జెలఁగి శ్రీహరి దెచ్చి చూపెను – లలిత రుచిరలసద్దిగంతము – నలఘుతరతమ సత్ప్రహంతము నలరుసన్మణి నాశమంతము – నలవడఁ జూపి – యావిధ మాజనుల – కెల్లఁ దెలిపి.

హరి యక్రూరున కప్పుడె
గరిమఁ మణి నిచ్చె మగుడఁ – గరుణాన్వితుఁడై
పరమాత్ముఁ డీశ్వరుఁడు శ్రీ
హరి తన్మణి దెచ్చియిచ్చి – నట్టి చరితము – విని పఠించు – నంత సంతతము – నరులకును దోషదుర్యశముఁ – నఱికి నిశ్రేయస మొనర్చును – మఱియు నంతట నొక్కనాఁడా – హరికృపా గరిమఁ గొంతికొ – మరుల నీక్షింప – వేడుకచే న – త్తఱి నిశ్చయింప.

దరువు - కల్యాణిరాగము - ఆటతాళము

పరంగు సాత్యకిప్రముఖయాదపు లెల్లఁ - బరివేష్టించి కొల్వఁగా - దామో- దరుఁ డింద్రప్రస్థన - గరమున కేతెంచెఁ - బరమానందము మీఱఁగా - నరయఁ బ్రాణంబులను గాంచిన సరస నింద్రియముల తెఱంగునఁ బరమపురుషుం డైనశౌరిని - దురితదూరుని ॥పరఁగు॥

తనరఁ గౌఁగిలించు - కొనినశ్రీహరి దివ్య - తనుసంగమున నిర్గత - కల్మ - షనికాయులై ముకుం - దునిహాసభాసితా - నన మానందపూరిత - మనములను ననురాగముల ద - ర్శనము చేసిన యుధిష్ఠిరునకు - ననిలసూతికి మాధవుఁడు మ్రొక్కి - మక్కువను దక్కి ॥పరఁగు॥

నరుని నాలింగన - స్ఫురణ సత్కరించి - చరణములకు మ్రొక్కినఁ - జక్రి - తిరిగి నకులసహదేవుల గ్రుచ్చి యె - త్తి రుచిరంబుగఁ జిక్కిన - సరగునను నవరత్నసింహా - సనమునం దాసీనుఁడై శ్రీ - కరముగను రంజిల్లుచున్నంత - నిఁక నేమి చింత ॥పరఁగు॥

ఘనకచభారకుం - చనయై పెండ్లికూఁతు - రనఁ గ్రొత్త గుటఁజేసి - లజ్జా - వనతయై పాంచాలి వనజనా - భునకు వంద నము భక్తిఁజేసి - తనర సాత్యకి పాండవులచేఁ -బ్రణతుఁడై పీఠమునఁ గూర్చుం - డెను నుతింపుచు సత్యపురవాసు - నాశ్రితోల్లాసు ॥పరఁగు॥

ద్విపద

తక్కినయనుచర - తతి వారిచేత
నక్కడఁ బూజిత - మై సుఖం బుండఁ
దిరముగా నత్త కుం - తీ దేవికడకు
హరి యేగి మ్రొక్కి యి - ట్లనియెఁ దానపుడు
కొడుకులుఁ గోడండ్రు - గోరి నీయాజ్ఞ
నెడపక కలపను - లెల్ల సేయుదు రె?
యత్తా! భవన్మృదు - చిత్తం బెలర్ప
నుత్తమస్థితిగతు - లొప్పునే నీకు?

అనవుడుఁ బ్రీతివి - హ్వలత నొందుచును
గనుఁగవ నుదకంబు - గ్రమ్మంగఁ గుంతి
పొరి గద్గదస్వరం - బున సుయోధనుఁడు
పఱచిననెపముల - బాధలఁ దడవి
వినిపించి క్రమ్మఱ - వెన్నునిఁ జేరు
కొని గొప్పచేసి మ - క్కు వ నింపుమీఱ
నన్ను నాకొడుకుల - నారయ మఱువ
వెన్నఁగ నీవు మా - పెన్నిధి వయ్య!
యెన్ని కష్టములైన - నిన్న మ్మి మనుచు
నున్నాము దిక్కెవ్వ - రున్నారు మాకుఁ
బిన్న వాండ్రకును బ్రా - పింపఁగ నీవె
యెన్నటికైన నీ - వే మాకు దిక్కు
గా కన్య మేమి? ని - క్కము సర్వభూత
లోకేశుఁడవు నీవు - నాకు దైవమవు
నావా రనెడి భ్రాంతి - భావన లేదు
కనుఁగొన్న నాభాగ్య - గరిమ యెట్టిదియొ?
మనమున దయఁబూని - మా చిక్కు లెల్లఁ
బాపుచుందువుగదా - పరమేశ! నీవు
మాపాల నుండఁగా - మాకేమి కొఱత!

దరువు - సౌరాష్ట్రరాగము - ఆదితాళము

సరసిజాక్ష! కేశవ! నారాయణ! పరమేశ్వర! కృష్ణా! హరి! యనుచు యు- ధిష్ఠిరుఁ డిట్లని సు - స్థిరమతితో నీశ్వరునిఁ గొనియాడెను ॥సరసిజాక్ష॥

తెలియఁగ లేరు నిస్తులభవదాకృతి - నెలమి నేక్రియఁ దోచునో - యల సనందనాదులు దమభావం - బుల గణింపలే - రలఘుతరాత్ముని ॥సరసిజాక్ష॥

అనుపమశుభచరిత్రుని నేఁడు మా చుట్టమం - చును విలోకింపుచుంటి మీ - యనువున నల్పగుణాఢ్యుల మగుమా - కును సచివుండ స - ఖుండ వైతి విటు ॥సరసిజాక్ష॥

అరయఁగఁ బూర్వకళే - బరముల నెంతతపము - దిరముగాఁ జేసినా మొకో - సరసిజభవనుత! సత్యభామపుర - వర! యని ధర్మజుఁ - డరుదుగ వేడెను ॥సరసిజాక్ష॥

ఈ విధంబునఁ బ్రార్థింపఁ - గృష్ణుఁ డలరి
రాజసుఖభోగియై ధర్మ - రాజు నంతి
పురములోఁ గొన్ని నెలలు సొం - పుగ వసించి
యుండె నందొక్కనాఁడు మ - హోన్నతముగ.

కందార్థములు

జవనాశ్వారూఢుండై
నవకంకటశరశరాస - నధరుండై మా
ధవుతోడ వేఁటకుం జని
సువిజయుఁ డాసక్తిఁగూల్చె-సూకరకరులన్ - శార్దూలభ-ల్లూకసింహములన్-వివిధమృగవ్రజా - న్వితకాననంబులఁ -దవిలి గంధర్వబృం - దంబులు పాఱంగ - సూకరకరులన్ - శార్దూలభ - ల్లూకసింహములన్ ॥

మఱియొకట శరాహతమై
యొరగినమృగపంక్తి నెల్ల - నుర్వీశునకున్
బరువడి తెచ్చిరి సేవకు
లిరుగడలన్ నరునిఁగొల్చి - రింపుగఁ దరణి - యంతటఁ గడు - నేచంగ దప్పిగొని - పోరి డస్సి యమునకుఁ బోయి రమ్మహారథులు - నరనారాయణు లందు - న్వార్చి జలంబులను - నిరవుగాఁ గ్రోలి యొక - పులినసీమఁ - బరఁగుచుండిరి పాయక ॥

ద్విపద

అచ్చట నొప్పారు - నచ్యుతార్జునులు
ముచ్చటఁ గాంచిరి - మ్రోల నానదిని
గురులోలనీలసం - కులవీచులందు
నురుకచభారస - ముజ్జ్వలితాళి
మాలికన్ బాలేందు - మండలసుప్ర

భాళికఁ మారద - ర్పణసమగండ
పాలికఁ మిహిరుని - బాలిక నపుడు
మేలిమిబొమ్మగా - మెలఁగంగఁ జూచి
వనమాలి పంచిన - వచ్చి యర్జునుఁడు
వనిత కిట్లనియె నె - వ్వరిదాన వొంటి
నేమి కారణమున - నిచ్చట నుంటి
వేమి నీయభిధాన - మెట్టిది కోర్కె
పరిణయ కాంక్షచేఁ - బరఁగుచున్నట్టి
నెఱిదోచె నీరాక - నెలఁత సిద్ధించెఁ
గాన నీచిత్తసం - కల్పంబుఁ జెపుమ
మానక తీర్చెద - మదగజయాన!

దరువు

అనిన విజయునిదిక్కు గాంచి - కాళింది దాని - ట్లనియె మక్కువనెదలో మించి-విను నరవీరాగ్రణి! నేభానుని-తనయను నామంబునఁ గాళిందిని ॥అనిన॥

తరణి సంకల్పితగేహ నిందు - నదిలోఁ గంజాక్షు - పరమాత్ము నీశ్వరునిముందు వరుగాఁ గోరియు-నురుతపంబు సు-స్థిరమతిఁ జేసితి - నొరునిం గోరక ॥అనిన॥

హరి యిందు వచ్చి నిన్నుఁ బ్రేమ - వరియించు నర-న్యరతి ననుచు నాతోఁ బ్రేమ-సరగున మును మ - జ్జనకుఁడు సెప్పిన - సరణిదియని యా - తరుణి చెప్ప విని ॥అనిన॥

నరుఁ డాపల్కులు శౌరితోడఁ - జెప్పిన సర్వే - శ్వరుఁడు గావున ముదముతోడ - హరి హరిమధ్యను - నరదముపైఁ గొని - మరలె సత్యపుర - వరగోపాలుఁడు ॥అనిన॥

కందార్ధములు

హరివిజయులు ధర్మజుకడ
కరుదెంచిరి! వారు గోరి - నంతఁ బురం బ
త్తఱి మెచ్చ విశ్వకర్మయు

నురుచిత్రముగా రచించె – నుజ్జ్వలముగను – నింద్రునిఖాండ–వోద్గహనమును – గరిమ ననలున కిచ్చుకోరిక – నరునిరథికునిఁ జేసి యదుకుం – జరుఁడు సారథిగాఁ జెలంగుచు – మఱదితోఁ జని ఖాండవంబు ద – హించనయ్యెడను – ననలుఁడు సంత – సించి యింపుగను ॥

జయ మలర విజయునకు న
క్షయతూణీరము నభేద్య – కవచంబును ని
ర్భయగాండీవముఁ దేజో
మయరథరథ్యముల నిచ్చె – మయుఁ డనువాఁడుఁ – దగ వహ్నిశిఖా – చయబాధ దనకుఁ – నయముగను వారించిన ధనం – జయున కొక్కసభఁ రచించెను – నియతి నాసభలోనఁ గౌరవ – నేత గమనాగమనములను – నిలిపియుండుటయు – జలస్థలీనిర్ణయమతియు ॥

ద్విపద

అంతఁ గృష్ణుడు ధర్మ – జాదులఁ బాసి
సంతసంబునఁ దన్ను – సాత్యకిప్రముఖ
సహచరుల్ గొలువంగఁ – జనుదెంచె నపుడు
రహిమీఱఁ దనదుపు – రమునకు; బంధు
జనుల కానందంబు – సమకూఱురీతి
ననురాగడోలాస – మారూఢుఁ డగుచు
సుదినంబునం దొక్క – శుభలగ్నమునను
ముదితుఁడై కాళింది – ముదితఁ బెండ్లాడె;
మఱియు నవంతిభూ – మండలం బేలు
దొరలు విందానువిం – దు లనెడివార
లకట! సుయోధను – నకు వశ్యులగుచుఁ
దికమక రాజాధి – దేవికూఁతు రగు
ననుఁగుఁ జెల్లెలి వివా – హముసేయఁ గోరి
పనుపరులై స్వయం – వరముఁ జాటింప
నాలించి శ్రీహరి – యరసి బాంధవము

మేలుగా నాకన్య - మేనత్తకూఁతు
రగుటయుఁ దనుఁగోరి - నదియౌట -దెలిసి
తగిన వైభవము తోఁ - దా నేగి యచట
వరస్వయంవరమంట - పమునందు వెలయు
దొరలనెల్ల జయించి - దోశ్శక్తి మించి
వెలయఁ జేకొనె మిత్ర - విందను జికుర
లలితకాంతిజితరో - లంబను నపుడు;
కోమలి వినుమమ్మ - కోసల నేలు
భూమీశుఁ డొక్కఁడు - పొలుపొందు నగ్న
జిత్తుండు ఘనపుణ్య - శీలను నాగ్న
జిత్తినిఁ దనకూఁతుఁ - జెలఁగి పెండ్లాడ
వసుధేశు లేతేర - వాడికొమ్ములను
బసమించువాని నే - ర్పడ వీరగంధ
మును సోకఁగాఁ బాద - ములు దువ్వువాని
సమదభీకరగోవృష - ముల నేడింటి
సమకూర్చి తిగిచి లె - స్సగ బాహుశక్తి
నెవఁడు పట్టియుఁ గట్టు - నెలిమి నాతండ
యువిదకు విభుఁడన - నొగి వానిఁ బట్టఁ
జాలకుండిరి భీతి - క్ష్మాపతు లెల్ల
నాలీల భగవంతుఁ - డైనకృష్ణుండు ॥

దరువు - ఆటతాళము

తరుణిరొ! మురవైరిమహిమ - లెన్న - సురలకుఁ దరముగా దమ్మా - వరుసగోవృషముల జయించినవాఁడె యాకన్యకు విభుం డను - గరిమ శుభ వాక్యంబు విని శ్రీ - హరియుఁ గోసలపురికి వెడలెను ॥తరుణిరొ॥

పరిచరావృతుఁ డగుచు శౌరి - చక్ర - ధరుఁడు విచ్చేయఁ దాఁగోరి - సరగునను గోసలనృపుం డెదు - రరిగి తోడ్కొని తెచ్చి పాద్యము - గరిమతో నిచ్చి యర్చించి - సురుచిరాసనమునను జేర్చెను ॥తరుణిరొ॥

ఆరాజకన్య మోదమున - దాన - వారి నటుగాంచి డెంద మునఁ - గోరెఁ దనకు విభుం డటంచును - వారిజాక్షుఁడు విష్ణుఁ డవ్యయుఁ - డారయ విభుం డౌటకును సమ - కూఱెఁ దొల్లిటినోముఫల మిది ॥తరుణిరొ॥

కమలాకమలభవేశ - దిక్పా - లముఖులు సేవింతు రాశ - సుమతులై యెవ్వానిసత్పద - కమలరజము శిరంబు దాల్తురు - సమరసానందుఁ డవ్యక్తుఁడు - సత్యభామపురీశుఁ డగుహరి ॥తరుణిరొ॥

ఇట్లు నాగ్నజి త్తి - యెదను జింతించున
య్యెడను గృష్ణుఁ డన్న - రేంద్రుఁ గాంచి
నీరధరగభీర - నినిదభాషణములఁ
బలికె మధురవాక్య - పటిమ వెలయ

ద్విపద

అన్యులఁ గాంక్షింప - రధిపతు లెందు
మాన్యత నే నీకు - మారికం గోరి
యడిగితి నిమ్ము క - న్యాశుల్కదులము
పుడమి నాయఁడ మే మె - పుడు గాము తెలియు
మన విని నగ్న జి - త్తనియెఁ దా నిట్లు
వినయవిధేయుఁడై - విన్నపంబుగను
గన్యఁ గొనంగ లో - కత్రయంబునను
నన్యు లోపుదు రెవ్వ - రంభోరుహాక్ష!
నీకన్నఘనుఁ డైన - నృపచంద్రుఁ డెవ్వఁ
డేకత సిరి నీ మె - యిం బొంది యెపుడు
పరమపావని యనం - బరఁగుచు నుండె
సరసుఁడై గోవృష - సప్తక మెనసి
పట్టి కూల్చు నెవండు - వానికి ముద్దు
పట్టి నిచ్చెద నన్న - వసుధేశు లెల్ల
మదగర్వమున వచ్చి - మసలి తచ్ఛృంగఁ
బదహతి కోపక - పాటి రియ్యెడను ॥

దరువు - ఆనందభైరవిరాగము - అటతాళము

సరసీజాయతదళ లోచనా - పాపమోచనా ॥సరసీ॥

తరణి తమముఁ బాఱఁదోలు - కరణిని భీమాహవోర్వి - నరిచక్రంబును దోలినాఁడ - వాజిఁ గ్రీడావిలాసమున ॥సరసీ॥

ఘనశూరుఁడవు గోవృషంబుల - సప్తకమును సంగర కేళిఁ ద్రుంచు మహాబల - యనుపమప్రకాశమునఁ జయ్యన శీతాంశుబింబాస్యను - ననువున నిచ్చెద నని ప - ల్కిన వాక్యంబు లాకర్ణించె ॥సరసీ॥

కనియెఁ బూతనబక కంసారి - మధుసూదనుఁడు - కైటభాదిఖలవిదారి - యెనసి ఘనకల్మషంబుల - ననుపమపౌరుషం బుల - హననగుణోన్మిషంబుల - నసమానగోవృషంబుల ॥సరసీ॥

పటము చక్కగా బిగియించెను - జిత్రగతి వి - స్ఫుట సప్తమూర్తులు వహించెను - జటులతఁ బట్టి విక్రమో - త్కటమునం గర్కశముష్టిఁ గటతటమునం బడగ్రుద్ది యీడ్చె నంతట వృషభంబులఁ ద్రుంచె - గిరితుల్య మయిన వృషభంబుల- నన్ని టిఁ గట్టి - సరిగా నీడ్చెను ముద మిమ్ముల - మురియుచు నగ్న జిత్తుఁడు - మఱి నాగ్నజిత్తి నొసంగి - ధరణీశు లందఱు మెచ్చఁ - బరిణయ మొనర్చె నపుడు ॥సరసీ॥

ఆరాజతరుణు లానందంబునఁ - జెలంగ భూసు - రాశీర్వాదంబు లక్కాలంబునఁ - జారుగీతనృత్యముల భేరీమృదంగముల మిన్నుభోరుకలగ - సత్యభామ - పురి వేణుగోపాల మూర్తికి ॥సరసీ॥

ద్విపద

అంతట నాకోస - లాధీశ్వరుండు
పంతుగా నవ్వధూ - వరులఁ బూజించి
రథముపై నెక్కించి - రమ్యం బెలర్ప
విధియుక్తముగఁ బది - వేల ధేనువుల
నవదుకూలాభర - ణంబుల నొప్పు
యువతులు మూఁడువే - లుత్తమకరులు

రథము లనేకతు - రంగయూథములు
నధికంబుగా సుభ - టాదివస్తువుల
నరణం బొసంగి య - య్యవసరమునను
గురువైభవముతోడఁ - గూరిమితోడఁ
బనుప నాకోసలు - పట్టికై తొల్లి
ఘనవృషభములచేఁ - గడు గాసిఁజెంది
వెఱచి పాఱినన్నృప - వీరు లెదిర్చి
హరిఁ దాక వారలఁ - బరిమార్చె నరుఁడు
శశబృందములను గే - సరి చంపురీతి
నశనికర్కశశరా - హతుల నొప్పించి;
పసమీఱి ద్వారకా - పట్టంబుఁ జేరి
కుశలం బెలర్ప ము - కుందుఁ డఖండ
విభవంబుతోడ వా - విరి నాగ్నజిత్తిఁ
బ్రభమీఱఁ బెండ్లాడి - ప్రమద మింపొంద
స్వపురంబులోపల - సరసవిలాస
నిపుణుఁడై సుఖముండె - నీరజాక్షుండు
హరితోడ వైర మె - వ్వరికైనఁ దగదు
నరమాత్రుఁ డని కృష్ణు - నరయఁగా రాదు ॥

దరువు - త్రిపుటతాళము

మగువరొ వినుమమ్మా మాధవుచరితముఁ - బొగడ శక్య మటమ్మా ॥మగువరొ॥

జగములున్ వినుతింప - నగధరుండు గ్రమ్మఱన్ - సుగుణసముద్రభా- సురకేకయకుమారిన్ ॥మగువరొ॥

వరభద్రకన్యను - సరవిఁ బెండ్లియాడెను - నరివర్గంబు భీతిల్లఁగా - సురలం దటిమి మున్ను - గరుడుఁ డమృతంబుఁ గొన్న తెఱఁగునన్ - నరేశ్వరులఁ - బరిమార్చి విజయుఁడై ॥మగువరొ॥

వనజదళాక్షుఁడు - గొనితెచ్చె మద్రకన్య - కను సమద మృగేక్షణన్ - ఘనపుణ్యలక్షణన్ - సునయవిచక్షణన్ - వని తామణిలక్షణన్ - దనరం బెండ్లియాడెను ॥మగువరొ॥

ప్రియసతు లిటు రుక్మి - ణియు జాంబవతియు నెం - తయు సత్యభామ లెలమి - నయమెలర్పఁగాఁ గాళిం - దియు నాగ్నజిత్తియు భ - ద్రయు లక్షణ యనంగఁ - దగ నెన మండ్రు సతులు ॥మగువరొ॥

అల నరకునిఁ ద్రుంచి - యానిరుద్ధకన్యామ - ణుల సహస్రసంఖ్యలను - లలితరోహిణి మొద - లైనవారిన్ గ్రహించె నిల సత్యభామపురీ - నిలయుఁ డైనగోపాలుఁడు ॥మగువరొ॥

ధరకు హితసూనుఁ డైనయా - నరకు నేల
హరి వధించెను? నరకుఁ డ - య్యతివగణము
నేల కారలఁ బెట్టె? ము - నీంద్ర! యని న
రేంద్రుఁ డడిగిన మగుడ ము - నీంద్రుఁ డనియె

ద్విపద

నరకదైత్యునిచేత - సురమాత యదితి
వరకుండలంబులు - వరుణుని ఛత్ర
మును మణిభూధర - మనునమరాద్రి
యును హరియింపఁబ - డిన వజ్రి వచ్చి
హరికిఁ జెప్పిన విని - యా యుపేంద్రుండు
నరకవధార్థమై - కెరలి ఖగేంద్ర
వాహనారూఢుఁడై - బయలుదేరఁ గని
సాహసం బొప్పఁగా - సత్య యిట్లనియె
దేవ! నీ వలఘుడై - తేయులఁ ద్రుంచు
ప్రావీణ్యమును జూడ - బహుకాంక్ష గలిగెఁ
బ్రాణేశ! ననుఁ బ్రాభ - వమున నీ వెంట
రాణింపఁ గొనిపొమ్ము - రణవిలాసంబుఁ

గని వచ్చి నీవధూ - మణులకుం జెపుదుఁ
దనరంగ యుష్మత్ర్ప - తాపమహిమల
నన విని శౌరి ప్రి - యాంగన కిట్టు
లనియెను మృదువచ - నామృతం బొలుక ॥

దరువు - అటతాళము

రమణీమణు లీవిధమునఁ గోరికసేయఁ-గ్రమము గాదు తెలియ - సమద భృంగనికాయ ఝుంకా - రములు గావు భయంకరోద - గ్రమదకరి బృంహితము లగుఁగానీ - మృదు కీరవాణీ ॥రమణీ॥

అనిల నిర్గతకంజ వనరేణువులు గావు - మన మానందము నొందఁగా - ఘనతురంగ వితాన పటురింఖాముఖోత్థాపిత పరాగ-మ్మున మనోవికలంబు నగు సుమ్మా - కనకంపు బొమ్మా ॥రమణీ॥

వర మరాళ రాజీ - వ సర స్తీరము గా - దరసి వినో దింపఁగా - నురుతరార్భట భీమరాత్రిం - చర మహాసైన్య ములు బహుదు - స్తర కఠోరాకృతులఁ బరికించి - వెరగునను మించి ॥రమణీ॥

కుముద సరోరుహ కుసుమ సుగంధాది - రమణీయములు గావుగా - అమితరిపుగణశూలఖడ్గ గ - దాస్త్ర శస్త్ర శరాదిసాధన - సమరముఖ మేడ నీ వేడ - సకియ నను వేడ ॥రమణీ॥

కలహంసగమన యీకలహ గమనము మాని - నిలువు నిలువు మిచ్చుట - వలదు నే వేగిరమె పోయి - వత్తునని సత్యభామపురీ - నిలయుఁడగు మధుకైటభారాతి - పలికె నీరీతి ॥రమణీ॥

గీతార్థము

అసురు లైన నేమి - యమరు లైన మఱేమి
భయము? తావకోరు - బాహుదుర్గ
ములను దాగియుండ - మోసమే మిఁక నాకు
వత్తు నీదు వెంట - వాసుదేవ - నీసేవఁబాసి యోర్తునా - యనుచు
నంజలిఁ - జేసి నే తాళ నేర్తునా? ॥

అని యివ్విధంబున సత్యభామయుఁ దనకు మ్రొక్కిన హరి హస్తకంజంబులఁ గ్రుచ్చియెత్తి తోడుకొని విహగేంద్రారూ ఢుండై యాకాశపథంబున నేగి శైలశస్త్రతోయ దహన పవన దుర్గమంబై ముర దానవ పాశావృతం బైన ప్రాగ్జ్యోతిషనగరం బును సమీపించి యప్పుడు_

ద్విపద

గదచేత శైలదు - ర్గములు వగులఁగఁ
జదిపి శరంబుల - శస్త్రదుర్గములు
మొదలంట భంజించి - మొనసి చక్రమునఁ
జెదర జలానిల - శిఖిదుర్గములను
జెలఁగి నిశ్శేషంబుఁ - జేసి యామీఁదఁ
జలపట్టి మురదైత్యు - చటులోగ్ర పాశ
ములను దత్ప్రాకార - ముల గదాహతుల
నలినలిఁజేసి యం - త్రముల ఖండించె
నమరవైరుల హృద - యములు చలించి
భ్రమపడఁ గౌస్తుభా - భరణ భూషితుఁడు
శౌరి యప్పుడు పాంచ - జన్యంబు నిండఁ
బూరింపఁ బ్రళయ ప్ర - భూతకాలంబు
ధర గర్జనంబువి - ధమునఁ దద్ఘోర
తరమహాధ్వని విని - తడయక పంచ
శరుఁడగు మురనిశా - చరుఁ డంత నిద్ర
పరఁగ మేల్కని త్రుళ్ళి - పడి నీల్గి లేచి
యావులించి జలమ్ము - లార్చి వే వెడలి
తా వచ్చి శౌరి ను - ద్ధతిని వీక్షించి ॥

దరువు - ఆదితాళము

తరుణీ మణీ! వినవే - యీ చరితము భా - సురమైనది కనవే ॥తరుణీ॥

హరిని గదిసి కల్పాంతానల మాసరణి మండి దుర్నిరీక్ష్యుఁడై బెరసి కరాళించుచుఁ జెచ్చెరఁబంచముఖంబుల మురాసురుఁడు - గినిసి భూతపంచకుఁడై

విశ్వంబును మ్రింగం గబళించు పోలికను - ననలాభీలోత్కీల జాల కృద్ఘన శూలంబున గరుడుని వైచెను ॥తరుణీ॥

భూనభోంతరాళంబు నిండఁగాఁ - దానార్చుచుఁ బరువడి బిరుసునఁ బగ - తో నెదిర్చి హరి హరి నిలునిలు మనినను శ్రీనాథుఁడు రంజిల్లెఁ జెలంగుచు ॥తరుణీ॥

సుర లలర ఖగేంద్రునిపైఁ-బడ వచ్చిన శూలము శ్రీ-హరి నడుమనె తన-కరమునఁ గొని ముత్తునియలుగా-వేగిరమె విఱచి రోషానల మలరఁగ ॥తరుణీ॥

మురముఖముల శాతాశుగముల వడిఁ - బఱపి మెఱయ మురుడుం గదవైచిన - హరి గదచేఁ దద్గద చూర్ణంబై - విఱుగ నడఁచి క్రమ్మర సమరంబున ॥తరుణీ॥

దనుజుఁడు గేలెత్తుక వడిరాఁగాఁ-గని చక్రంబున వాని శిరము లై-దును ఖండించిన మును వజ్రాహతిఁ-దునిగి కూలు కొండలగతిఁ గూలెను ॥తరుణీ॥

మురుఁడు జలాంతరమునఁ గూలెనని ని - ర్జరులు పొగడి రానందంబున శ్రీ-హరియు సత్యభామ పురీశుండై - పరఁగె భక్తజనపాలన శీలుఁడు ॥తరుణీ॥

ద్విపద

మురుని సూనులు శోక - మున మురాంతకునిఁ
బరిమార్తు మని బాహు - బలము దీపింప
నలిగి తామ్రుండును - నంతరీక్షుండు
బలిసి శ్రవణుఁడు వి - భావసుం డెనసి
యకట! నభస్వతుఁ - దరుణుండు నాఁగఁ
బ్రకటిత శౌర్యవి - క్రములు గ్రోధారు
ణాంబకు లగుచుఁ గా - లాంతక చోది
తంబైన ప్రళయ వా - త స్తబకంబు
పెంపున నరకుచేఁ - బ్రేరితు లగుచుఁ
దెంపునఁ బీరదై - తేయసేనాధి

పతి పురస్సరు లౌచుఁ - బఱతెంచి హరిని
నతిరయంబునఁదాఁకి - యార్చి శ రాసి
పరశు గదాంకుశ - పాశ త్రిశూల
కరవాల శక్తిము - ఖ్యము లగుసాధ
నములఁ బ్రయోగింప - నన్నింటినడుమ
నిముసంబులోఁ దుత్తు - నియలు గావించి
ఘనభుజదండ వి - క్రమము దలిర్పఁ
గనలి శాతశిలీము - ఖంబుల ముంచె
ననిలోనఁ గాకగృ - ధ్రాశనంబుగను
దనుజారి దనుజుల - తలలు గంఠములు
నుదురు భుజంబులు - నోళ్ళు హస్తములు
నుదరముల్ నడుములు - నూరు పాదములు
నవయవంబులు దిల - లంతలై చెదరి
యవనిఁ బడంగూల్చె - నా నిశాచరుల.

దరువు - కాఫీరాగ

హరి శరజాల చక్రమునఁ - దన - పరిచరుల్ మడియుకతమున - వెఱపు రోషంబు ముప్పిరిగొనఁ గౌస్తుభ - ధరుని ధిక్కరించి - నరకుండు గ్రక్కున ॥హరి॥

సరకుసేయక నిశాచరుఁడు - దివ్యాం - బరకుండల ముఖాలంకరుఁడు- గిరులఁబోలు గొప్పకరులు-గర్జిల్లఁగ-నరద మెక్కి సిం-హధ్వనితో వచ్చె ॥హరి॥

ధరణీసుతుఁడు వీక్షించె - మృగ - ధరమండలముపై వసించె - వరతటి ద్యుతవారి - ధరమో యనఁగ ఖగే-శ్వరుని మూపునఁ బ్రభా - కరుఁడై వెలుఁగు హరిని ॥హరి॥

శరచాపశంఖచక్రములు - మించి - పరఁగ సత్యాత్రి విక్రములు - మెఱయుచుండఁజూచి - నరకుఁడార్చుచు భయం - కరదారుణాకృతి - నొరసి రణమునకు ॥హరి॥

అలుకతో గమకించువానిఁ-గని యి-మ్ములఁ దమ కించక పూని-లలనా మణి మహోజ్జ్వలసంభ్రమంబున - లలిత సత్యపురీ - నిలయునిసరసను ॥హరి॥

ద్విపద

వేణి నమర్చి, నీ - వీగ్రంధి మెలిచి,
జాణయై భూషణ - జాలంబు మెఱయ
వదనేందుమండల - ప్రభలు నల్దెసలఁ
గదిసి పర్వఁగఁ గరా - గ్రమునఁ బయ్యెదను
జక్కగా దోఁపి భా - స్వద్వీరరసము
నుక్కుమీఱఁగ లేచి - యువతీలలామ
పరఁగ నాథునియగ్ర - భాగాన నిలిచి
మఱి నిశాచరుల దో - ర్మదము నణంపఁ
గోరి సిద్ధంబైన - కోమలిం జూచి
సారసాక్షుఁడు మృదు - సల్లాపమునను
నవమోహనాంగి! దా - నవులను గెలువ
నవిరళదర్ప మిం - పడరఁగ నేల
కణఁగి లేచితి విట్లు - గార్యశేముషిని
రణరంగమునకు సం - రంభమున నిపుడు
రమ్ము కార్ముకము గై - కొమ్ము కెంగేల
నిమ్ముగా నిది సగు - ణ మ్మొనరింపు
మని సత్యభామకు - నంబుజేక్షణుఁడు
ఘనవీరదైత్యసం - ఘత్రాసనంబు
పరరాజబాహుగ - ర్వనిరాసనంబు
వరశరాసనముఁ దీ - వ్రముగ నందించె
నావిల్లు గైకొని - యద్భుతశక్తి
లావును దేజోవి - లాసప్రభూత
వీరప్రతాపంబు - వెలయంగ నసుర
వీరు లాలోకింప - విల్లు సంధించి

వీర మాఁడుదియైన - విధము దోపఁగను
వారక మొరయించె - వడి నారి దిగిచి
యరిసైన్యరింఖణా - ద్యాస్పదం బైన
గురునిస్వనంబు ది - క్కులు పిక్కటిల్ల.

దరువు - అటతాళము

తరుణీమణి చిత్రమైనది యీచరితంబు గోరి వినవే ॥ కఱకున నంతకాకారులై విలసిల్లు-నరకాదివీరుల సరకుగొనక మీరి ॥తరుణీ॥

కనకకంకణఝుణంఝుణనిస్వనంబులు - ఘనశింజినీధ్వనినను కరింపఁగను- సాంద్ర-తనులసత్తాటంకమణిగణ - ధగధగ ద్యుతిజాలమును ద-ర్పణకపోలసు మండలరుచుల్ మొనసి యేకంబై వెలింగెను ॥తరుణీ॥

నిజపాండురాపాంగనిగనిగరోచు ల - క్కజముగ శర జాలకాంతి నడంపన్ - బాణ - వ్రజవిపాతఘుమంఘుమాయిత - సృజితనిస్వనముల నిశాచర - భుజబలాటోపార్భటంబుల - గజి బిజిం బరపంగఁజేయుచు ॥తరుణీ॥

పటువీరశృంగారభయదరౌద్రాద్భుతో - త్కటతలు చెలఁగి చక్కనిమెలంతుక యయ్యె - నాఁగ - నిటుల నిఘువుం దొడుగుటయుఁ దిగు - చుటయు నేయుట యెఱుఁగరాకుం - డుటయు ననిసేయుటయుఁజూప - ట్టుట మహాద్భుతతర మొనర్చెను ॥తరుణీ॥

అరిని విలోకించు హరిని వీక్షింపుచు - నురుమార్పు నలరించు - నురుకోపరా గోద్ధత - జాత - విరతభ్రుకుటియు మంద హాసము - వీరశృంగారం బెలర్పఁగఁ- దరుణి కన్నులకెంపు సొంపును - బరఁగఁ జండాస్త్రములఁ గురిసెను ॥తరుణీ॥

సరసాలోకముల్ - హరిదెస నెఱపు సం-గర ముగ్రస్థితి హేలా-గతి నొనర్చెను సత్య-భామ - యరినిశాచర సైన్యముల దు - త్తుఱుముగా ఖండితము లగుశే - ఖరగళం బులు నెదలు నడుముల్-కరము లూరులు జంఘ లంఘ్రులు ॥తరుణీ॥

అలరుచుండెఁ బ్ర - త్యాలీఢమానము - నలికలలాట ఘర్మాంబుబిందువులతోఁ- జూడ-సలలితజ్యానఖశరద్యుతి-వెలయ లక్ష్యాలోకనముతో - వలయకృత కార్ముక విముక్తా - వార్యశితవిశిఖౌఘములతో ॥తరుణీ॥

ఉరుహతారియై – యొప్పునాబొమ్మల – పరిణయంబు లకు – నరుగ నొల్లని బాల – తా బ – వరమునకు నెటు రాఁగడంగెను – బరపురుషులం జూడ వెఱచిన – గరిత రిపుల గెలువ నెటోర్చెను – సరస సత్యపురీశుతోడను ॥తరుణీ॥

ద్విపద

బంగరుయ్యేల నెక్క – భయపడుకోమ
లాంగి యేమాడ్కి వి – హంగేంద్రుమూపు
నెక్కె? సందడిని స – హింపనిలేమ
యక్కలహోళికా – హళ భేరి కాది
భూరివాద్యముల నే – పొల్పున నోర్చెఁ?
జారుమయూ రపుం – జములకు నృత్య
మును గఱపుచు భార – మున డస్సి తొలఁగు
ననబోణి యేరీతి – నటియింప నేర్చె?
నాలీఢమానాదు – లమరంగ నోర్చి
యాలంబులో నెట్టు – లసురులఁ ద్రుంచె?
వీణఁ జక్కగఁ బట్టు – వెర వూనఁ బోని
జాణ యేచందానఁ – జాపంబుఁ బట్టె?
లతను ద్రాకునఁ – గూర్చు – వితమేని గనని
సతి గుణంబును శరా – సనపంక్తి నెటులఁ
గూర్చెను? ముత్యంబు – గొని సరంబునను
గూర్చలేనిసఖి యే – కొలఁది బాణములఁ
జెలఁగి సంధించెను? జిలుకకుఁ బద్య
ములు నేర్పఁజాలని – ముగుద యేసరణిఁ
దల గోయ నస్త్రమం – త్రము లెల్ల నేర్చె?
లలిత వాక్యాలాప – ములుగాక యెపుడుఁ
బెద్దగా మాటాడ – భీతిల్లుపడఁతి
తద్దయు సింహనా – దం బె ట్లొనర్చె?
నన విలసిల్లుచు – నాసత్యభామ
యనిసేయుచుండె న – వ్వనితాలలామ.

దరువు

ఆరణకేళీవి - హోర మిట్లని చెప్ప - నేరికైనఁ దరమే - జగతియందు - నేరికైనఁ దరమే.

నారీగుణధ్వని - భూరిగర్జనముగా-నారయ సుర లెల్ల - సారంగపాళిగాఁ-జారుధను వింద్రునిధనుస్సుగ - వారిజాక్షుఁడు వారిధరముగఁ - దారమణియుఁ దటిల్లతగ నిం - ద్రారి దావాగ్ని యుత మనఁదగె ॥ఆరణ॥

అమితప్రావృట్కా-లము సేసె విశిఖచ-యము పయశ్శీకరాళి-గాఁ జేసెను- విమలేందుబింబమై యినబింబమై యొప్పు-కమలాక్షిముఖమండలము సొంపు గమకింప - కొమరు చేలాంచలము దనరెను - గామకేతువు ధూమకేతు వ-న మదనపరిధియై యుగాంతే - నపరిధి యనఁ నెలఁతచాపము ॥ఆరణ॥

అలరు; సుధాప్రవాహంబై-యనలశిఖావిసరమై తనరునింతి- సందర్శ నము- లలి మోదదాయియై - పలురోషదాయియై - పొలతి గురియించును-ములుకుల వర్షము - వెలయు హరికిఁ నరకునకు ని - మ్ములను శృంగారవీరరస-మ్ములు దలిర్పఁగ - సత్యపురీస - న్నిలయుఁ డగుగోపాలు తోడను ॥ఆరణ॥

పిడుగులవడుపున బెడిదపు
వడిఁ గోలలఁ దాఁకి దాన - వస్తోమంబుల్
వడి చెడి మడియఁ నిలువక
విడివడి రిపుబలము నరకు - వెనుకం జొచ్చెఁ

ద్విపద

ఆవేళఁ గంసారి - యామనోహరిని
భావించి సంతోష - భరితచిత్తుఁ డయి
సలలితేక్షణుఁ డయి - సరససల్లాప
ముల నాజిసన్నాహ - మును నివారించి
పలికె నీ రాక్షస - పతిసేన కొమ్మ!
తొలఁగె నీయనికిఁ బొం - దుగఁ గొమ్ము జయము
మెచ్చితిఁ గోరుము - మేలైన సొమ్ము

లిచ్చెదఁ గైకొను - మిందీవరాక్షి!
యని పల్కి హృదయమో - హనదీపనముగ
నొనర సన్మానసం - యుక్తసల్లాప
ములఁ బ్రియురాలి ని - మ్ముగఁ బెద్దసేసి
చెలికరంబున నున్న - యలఘుబాణాస
నముఁ దాను గైకొన్న - నరకుఁ డయ్యెడను
గమలనాభునిదిక్కు - గాంచి యిట్లనియె.

దరువు

తగవు గాదు శ్రీధర! నీ కిది యని పగ నెదిర్చి పలికె-నరకుఁడు - మగువ లేచి మగవా రెదుటను-దన-మగతన ములు సూపఁగ నగునా యిది ॥తగవు॥

జగడము మానుట మగతనమా యిటు మగువలదెసఁ జనరు-దనుజులు-మగలకుమగలగుటఁ వెగటొందక - పగ వారిఁ మొనదగిలి త్రుంతు రన ॥తగవు॥

నరకా! నినుఁ దెగ - నఱకెదఁ గను మత్కరకార్ముక గళితా - శుగముల-నురుమార్చెద - భీకరకాయుఁడ! నిర్జరకిన్నరసతు లలరఁగ హరి యనె ॥తగవు॥

హరి యిటు నరకాసుర యోధులపైఁ- ఒఱపె శతఘ్ని యనఁ - జెలఁగెడు - వరదివ్యాస్త్రము దానికి వారం - దఱొక్కపెట్టఁ దల్లడమందిరి ॥తగవు॥

శరఖండితతురగములు గదాజ-ర్జరితకరీంద్రములు - సుదర్శన - పరిదళితాసుర - చరణమధ్యకర - శిరభుజోరుకంధర ములు గూలెను ॥తగవు॥

సురరిపు యోధులు శూరులు దైన్యముఁ - బొరసి యుక్కడంగి - విచ్చిరి - హరిమ్రోలఁ నిలువంజాలక - పారిరి హాహానినదముల బెగడుచు ॥తగవు॥

కెరలి మొనసి నిర్జరభిద్యోధులు-గురుతరాస్త్రసమితిఁ-బఱపిన-మురవిరోధి మూఁడేసికోలలఁ -దుఱుమునేసె సంగరమున వ్రేల్మిడి ॥తగవు॥

చరణనఖంబులఁ బక్ష - చంచుతీవ్రాహతులం బన్ని - నట్టి - కరిసంఘంబులఁ గూల్చెను ఖగపతి - హరిని సత్యసుందరినిఁ మోయుచు ॥తగవు॥

గరుడపక్షపవన-గురుహతికిఁ గర్బురులు దాళలేక-మిగిలిన-యరిసైన్యము

లనిఁ బాఱంజూచి భా - సురసత్య పురీశ్వరుఁడు వెలింగెను ॥తగవు॥

ద్విపద

నిలువ నోపక యామి - నీచరు లెల్ల
గలఁగి పురికిఁ బాఱఁ - గా ధరాసుతుఁడు
మును గులిశాయుధ - మ్మును దిరస్కార
మొనరించునిజకర - మ్మున ఘనశక్తిఁ
గొని వడి నాగాంత - కుని వైవ నదియుఁ
బెనుమంట లెగయంగ - వే వచ్చి యతనిఁ
దాఁకిన విరిదండ - దాఁకిన ట్లగుట
వీఁకతో నతఁ డొప్పె - వీక్షింప మత్త
శుండాలముం బోలి - సుభగుండు హరియు
దండధరాకృతిం - దనరె; నయ్యెడను
బెనుకోపమున మండి - భీకరోద్ధతిని
గనుఁగవ విస్ఫులిం - గములు రాలంగ
రక్కసఱేఁడు శూ - రత గజేంద్రంబు
నెక్కి రణంబున - నెదిరించె హరిని.

దరువు - మధ్యమావతిరాగము

నరకుఁ డావారణనాథు నెక్కి సంగరమున నెదిరించి రోషించి - సరకుఁగొనక హరిన్ ద్రిశూలము నురువడిం బఱపిన ముకుందుఁడు - కఱకుగను జక్రంబు వైచెను మంట లెగయఁగ ॥నరకు॥

మండుచు దనుజులగుండె లవియ దిశల్ నిండ మ్రోయుచుఁ దాఁకెను - జండకరనిభరత్న మయనవకుండలాంచితమస్తకము పెను - కొండశిఖరమురీతిఁ గూలఁగ ఖండితం బొనరించె నరకుని ॥నరకు॥

వనమాలి తల ద్రుంచెనని ననుఁ బ్రోవుమని భూదేవిని వేడు - కొనురీతిగఁ బెనురొదన్ గదనావనిం గూ - లెను ధరాసుతుఁ డంత నమరులు - మునులు సత్యపురీశు హరినిన్ వినుతిఁజేసిరి సంతసంబున ॥నరకు॥

ద్విపద

శ్రీరమాధీశాయ - చిద్విలాసాయ!
కారుణ్యహృదయాయ - గరుడధ్వజాయ!
కౌస్తుభాభరణాయ - కనకచేలాయ!
నిస్తులవిభవాయ - నీరజాక్షాయ!
వితతప్రతాపాయ - వేదరూపాయ!
నతజనత్రాణాయ - నారాయణాయ!
సమరనిర్జితరాక్ష - సాయ నిత్యాయ!
నమ ఇదం నమ ఇదం - నరకాంతకాయ!
కనుగొంటి మీలోక - కంటకనరక
దనుజుండు గూలె నిం - తట సుఖం బుండు
మని పూలు గురిసిరి - హర్షంబు మీఱ
ననిమిషబ్రహ్మర్షు - లాకాశవీధి
నంతట భూదేవి - హరిఁ జూడ వచ్చి
సంతసంబున రత్న - సౌవర్ణకలిత
ఘనకుండలములు చ - క్కని వైజయంతి
వనమాలయును మఱి - వరుణప్రదత్త
మైనఛత్రంబు మ - హారత్న మొకటి
తాను సమర్పించి - తగ మ్రొక్కి భక్తిఁ
గరకమలంబుల - గరిమతో మోడ్చి
పరమపురుషు జగ - ద్గురు దీనబంధు
జగదేకపాలు ల - సద్గుణజాలు
నగణితాంతర్భావుఁ - డగుదేవదేవు
నురుతరమహిమాఢ్యుం - గరుణాసముద్రుఁ
బరమాత్ము నీరీతిఁ - బ్రస్తుతిఁజేసె

దరువు - ఆదితాళము

పరమదయార్ద్రమతీ! కమలాపతీ! సరసిజలోచన దురితవిమోచన - వరసుధీపావన శరణాగతావన ॥పరమ॥

అనయము సకలభూతాంతరారామునకు - ననుపమా నందునకు ననంతశక్తికి శరణు ॥పరమ॥

అదిమధ్యాంతములు లేనియాపరంధామునకు - వేదాంత సారమైన విభునకు నతులొనర్తు ॥పరమ॥

విశ్వదీపకునకు విశ్వరూపకునకు - విశ్వతోముఖునకు విశ్వభరునకు శరణు ॥పరమ॥

సకలనిధానునకు సకలార్థసాక్షికి - నకలంకమూర్తికి నాత్మేశునకు శరణు ॥పరమ॥

బ్రహ్మను గన్న మేటిపరమనిర్వాణపర - బ్రహ్మమునకుఁ జిత్ప్రభావ పూర్ణునకు శరణు ॥పరమ॥

నిర్మలాత్ముఁడు విశ్వనిర్మాణకుశలియై - నర్మిలి వెలయు సనాతనాత్మునకు శరణు ॥పరమ॥

సత్యభామాపురీశాదిత్యకోటిప్రకాశ - సత్యభామాధీశ సత్యపరేశ! శరణు ॥పరమ॥

ద్విపద

దేవ దేవా! నిత్య - పావనా! నీవు
కేవలం బైనని - ష్కిల్బిషాఖ్యుఁడవు
సృజియింపఁగా జగ - చ్ఛ్రేణుల కాది
నిజరజోగుణమును - నిగుడించినావు
తనర సత్వగుణప్ర - ధానుండ వగుచు
ననయంబుఁ బాలింతు - వఖిలలోకములఁ
బొరి తమోగుణముతో - భువనంబు లెల్లఁ
బరిమార్చె దొర! ని - ర్భర కాలమూర్తి!

పరమేశ్వరుఁడవు చి - ద్భ్రహ్మప్రధాన
పురుషుఁడ వజుఁడవు - పురుషోత్తముఁడవు
పరుఁడ వభ్రానిల - పావకాంభోర్వి
వరభూతతన్మాత్ర - వర్గంబు లింద్రి
యంబులు నధిదేవ - తావళి మాన
సంబును గర్తయె - సఁగ మహ త్తత్వ
మును జరాచరసంఘ - ములును విశ్వంబు
లనుపమమూర్తినీ - యందు జన్మించు
బెంపొందు లయమొందు - భిన్న పద్ధతుల
నింపుగా నీమాయ - నెఱుఁగంగ నగునె?
యదిగాక మానర - కాసురపుత్రుఁ
డుదితభయార్తుఁడై - యున్న వాఁ డితనిఁ
బరునిఁగాఁ జూడక - శరణార్థిరీతిఁ
గరుణాకటాక్ష వీ - క్షణ మొప్పఁగనుము
తొడరి తండ్రి తెఱంగు - దుడుకండు గాఁడు
కడు బాలకుండు లో - కక్రమం బెఱుఁగఁ
డాశ్రయహీనుండు - హరి! నీపదాంబు
జాశ్రయుఁ డరయుమా - యభయం బొసంగి
దీనరక్షణ! జగ - దీశ! పరేశ!
శ్రీనాథ! యనుచుఁ బ్రా - ర్థింప భూదేవి
హరియు భక్తావనుం - డగుట మన్నించి
నరకాసురాత్మజు - నకు భగదత్తు
నకు నభయం బిచ్చి - నానార్థవిభవ
నికరంబు లొసఁగి న - రకుమందిరమున
నివసించి వెన్నుండు - నెనరుతో వాని
నవనీవిభుఁడుగాఁగ - నభిషిక్తుఁ జేసెఁ
బదపడి నరకుచే - బద్ధ లైకుములు

పదియాఱువేలభూ - పాలకన్యకల
సురుచిరతారుణ్య - సుందరాస్యలనుఔ
వరుసగా విడిపించి - వారు గామింపఁ
బరిణయం బాడె వై - భవ మొప్ప నంత
హరి సత్యభామాది - తరుణులం గూడి
ద్వారకాపురికేగి - తగ సుఖం బుండె
పీరుదాసునిఁ బ్రోచు - శ్రీరమాధవుఁడు.

ఫలశృతి

పరఁగ సాత్రాజితీ - చరితంబు గోరి
ధరణి జనుల్ విన్నఁ - దగఁ బఠించినను
దురితంబు లెడఁబాసి - యురుతరైశ్వర్య
భరితులై సార్థక - చరితులై చిరము
సత్యభామాపురీ - శ్వరునిసత్కృపను
నిత్యశుభంబుల - నెగడుచుండెదరు.

సమాప్తము

పంచీకరణము

గురుస్తోత్రము

గురుర్బ్రహ్మా గురు ర్విష్ణు ర్గురు ర్దేవో మహేశ్వరః
గురు రేవ పరం బ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః ॥

అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా
చక్షు రున్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః ॥

అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
తత్పదం దర్శితం యేనతస్మై శ్రీ గురవే నమః ॥

చిన్మయం వ్యాపితం సర్వం త్రైలోక్యం సచరాచరం
తత్పదం దర్శితం యేనతస్మై శ్రీ గురవే నమః ॥

అనాదినిర్వికల్పపరబ్రహ్మమునందు నవ్యక్తతమ స్సైనమూల ప్రకృతి వ్యాపించి యున్నందున సంకల్పరూపంబుగా నొకమహ త్తత్త్వంబు గల్గెను. ఆమహత్తత్త్వంబునం దధిష్ఠానశక్తివలన మహదహంకారంబు గల్గెను. ఆయహంకారమునందుఁ ద్రిగుణాత్మక మైనమాయ గలిగెను. ఆమాయయందుఁ దన్నిజాంశమైన యీశ్వరుఁడు ప్రతిఫలించి మాయాశబలబ్రహ్మ మాయెను. ఆమాయాశబలబ్రహ్మమునందుఁ బ్రణవ రూపమైన ఓంకారంబు గల్గెను. అందు "అకారము – ఉకారము – మకారము" అను మూఁడుమాతృకలు గల్గెను. అకారమున బ్రహ్మ పుట్టి రజోగుణయుక్తుఁడై సర్వప్రపంచసృష్టి కారకుఁ డయ్యెను. ఉకారమున విష్ణువు పుట్టి సత్వగుణయుక్తుఁడై సర్వలోకపరిపాలకుఁ డయ్యెను. మకారమున శివుఁడు పుట్టి తమోగుణయుక్తుఁడై సర్వభువనలయకారకుఁ డయ్యెను. అట్టి ఓంకార రూపమైన శబ్దతన్మాత్రయం దాకాశంబు గల్గెను. ఆకాశంబున స్పర్శతన్మాత్రంబున వాయువు గల్గెను. వాయువునందు రూపతన్మాత్రంబున నగ్ని గలిగెను. అగ్ని యందు రసతన్మాత్రమున జలంబు గల్గెను. జలంబునందు గంధతన్మాత్రంబున భూమి గలిగెను. భూమియం దోషధులు గల్గెను. ఓషధులం దన్నంబు గలిగెను. అన్నమందు నరమృగపక్షిస్థావరజంగమాదు లుద్భవించెను. ఇవి యన్ని యుం గూడి యీమహాప్రపంచమయ్యెను.

పంచీకరణలక్షణము

ఆకాశార్ధభాగము జ్ఞాతృత్వం బయ్యెను. తక్కిన భాగము నాలుగుతునియలై వానియందు మిగిలిన వాయ్వగ్నిజల భూమ్యంశంబులం గూడి మనోబుద్ధి చిత్తాహంకారంబులయ్యెను.

వాయువు నర్ధభాగము వ్యానం బయ్యెను. తక్కిన భాగము నాల్గుఖండంబులై యాకాశాగ్ని జలభూమ్యంశంబులం గూడి సమానోదానప్రాణాపానంబు లయ్యెను.

అగ్నియెక్క అర్ధభాగము నేత్రం బయ్యెను. తక్కిన భాగము నాలుగుఖండంబులై యాకాశవాయుజల భూమ్యంశములం గూడి శ్రోత్వత్రగ్జిహ్వాఘ్రాణంబు లయ్యెను.

జలార్ధభాగము రసం బయ్యెను. మిగిలిన భాగము నాలుగుఖండంబులై యాకాశ వాయ్వగ్ని భూమ్యంశబులం గూడి శబ్దస్పర్శరూపగంధంబులయ్యెను.

భూమియొక్క అర్ధభాగము పాయు వయ్యెను. తక్కిన భాగము నాలుగు ఖండంబులై యాకాశ వాయ్వగ్ని జలాంశములఁ గూడి వాక్పాణిపాదోపస్థ లయ్యెను.

జ్ఞానమనోబుద్ధిచిత్తాహంకారములు – ఇవి యైదును ఆకాశపంచకము. సమానవ్యానోదానప్రాణాపానములు – ఇవి యైదును వాయుపంచకము. శ్రోత్రత్వఙ్నేత్రజిహ్వాఘ్రాణములు – ఈయైదును జ్ఞానేంద్రియములు; అగ్ని పంచకము. శబ్దస్పర్శరూపరసగంధములు – ఇవి యైదును విషయములు; జలపంచకము. వాక్పాణిపాదోపస్థపాయువులు – ఈ యైదును గర్మేంద్రియములు; భూమిపంచకము.

మానసాద్యంతఃకరణములు నాలుగు; ప్రాణాదివాయువు లైదు; శ్రోత్రాది జ్ఞానేంద్రియము లైదు; శబ్దాదివిషయంబు లైదు; వాగాదికర్మేంద్రియము లైదు; ఈ యిరువదినాలుగును గూడి స్థూలదేహమగును.

జ్ఞానేంద్రియములైదు; కర్మేంద్రియము లైదు; సమానాదివాయువు లైదు; మనోబుద్ధులు రెండు; ఈ పదియేడును గూడి సప్తదశకలింగ మైనసూక్ష్మదేహ మగును.

ఈ స్థూలసూక్ష్మముల రెండింటికిని జన్మ కారణమైన అవిద్యయే కారణదేహము. మొదట జీవుఁడు స్థూలదేహాభిమానియై విశ్వుఁ డనునామంబున ముఖమం దుండి

జాగ్రదవస్థను భోగించును. సూక్ష్మదేహాభిమానియై తైజసుఁ డనునామంబునఁ గంఠమం దుండి స్వప్నావస్థను భోగించును. కారణదేహాభిమానియై ప్రాజ్ఞుఁడను నామంబున వక్షస్థలమందుండి సుషుప్త్యవస్థను భోగించును. ఈ చతుర్వింశతితత్వా తీతుఁడై దేహత్రయవిలక్షణుఁడై అవస్థాత్రయసాక్షియై ప్రకాశింపుచున్న చిదాత్మయే తాను. అట్టి తన్నుఁదా నెఱుంగుటయే జీవన్ముక్తి.

భూతగుణములు

అస్థి–మాంసము–చర్మము–నాళ్ళు–రోమములు– ఈయైదు భూమి గుణములు.

చొంగ–మూత్రము–పిత్తము–శుక్లము–శోణితము–ఈయైదును జలగుణములు.

ఆఁకలి – దప్పి – నిద్ర – ఆలస్యము – సంగమము – ఈయైదును అగ్నిగుణములు.

చాచుట–ముడుచుట–వణుకుట–నడచుట–పరుగుట–ఈయైదును వాయు గుణములు.

కామము–మోహము–భయము–లజ్జ–లోభము ఈయైదును ఆకాశగుణములు.

పంచీకరణము

ఆకాశపంచకము

జ్ఞానము మనస్సు బుద్ధి చిత్తము అహంకారము

వాయుపంచకము

సమానము వ్యానము ఉదానము ప్రాణము అపానము

అగ్నిపంచకము

శ్రోత్రము చర్మము నేత్రము జిహ్వా ఘ్రాణము

జలపంచకము

శబ్దము స్పర్శము రూపము రసము గంధము

భూమిపంచకము

వాక్కు	పాణి	పాదము	ఉపస్థ	పాయువు
ఆకాశాం శములు	వాయ్వం శములు	అగ్న్యం శములు	జలాంశ ములు	భూమ్యం శములు

జ్ఞానము సమానవాయువుతోఁగూడి శ్రోత్రేంద్రియద్వారమున శబ్దమును గ్రహించుచు వాగింద్రియ ద్వారమున వచియించును. అజ్ఞానమే మనోరూపమై వ్యానవాయువుతోఁగూడి చర్మేంద్రియద్వారమున స్పర్శను గ్రహించుచుఁ బాణీంద్రియ ద్వారమున నిచ్చిపుచ్చుకొనును. అజ్ఞానమే బుద్ధిరూపమై ఉదానవాయువుతోఁగూడి నేత్రేంద్రియద్వారమున రూపమును గ్రహించుచుఁ, బాదేంద్రియద్వారమున గమనముచేయును.

అజ్ఞానమే చిత్తరూపమై ప్రాణవాయువుతోఁగూడి జిహ్వేంద్రియద్వారమున రసమును గ్రహించుచు నుపస్థేంద్రియద్వారమున నానందించును. అజ్ఞానమే అహంకారరూపమై అపానవాయువుతోఁ గూడి ఘ్రాణేంద్రియద్వారమున గంధమును గ్రహించుచుఁ, బాయురింద్రియద్వారమున మలవిసర్జనము చేయును.

షట్చక్రవివరణము

1. ఆధారచక్రము గుదస్థానమం దుండును. దానికి రేకులు నాలుగు. అందు "వశషస" లనువర్ణంబు లుండును. భూమి భూతస్థానము. నాసికేంద్రియము కారణము. గణపతి అధిదేవత. అచ్చుట హంసలు 600 అర్పణము.
2. ఆధార చక్రమునకు రెండంగుళములపైన ఉపస్థదగ్గఱ స్వాధిష్ఠానచక్రముండును. దానికి రేకు లాఱు. అందు "బభమయరల" అనువర్ణంబు లుండును. జలము భూతస్థానము. జిహ్వేంద్రియము కారణము. బ్రహ్మ అధిదేవత. అచ్చుట హంసలు 6000 అర్పణము.
3. స్వాధిష్ఠానమునకు ఎనిమిది అంగుళములపైన నాభిదగ్గఱ మణిపూరకచక్ర ముండును. దానికి రేకులు పది. అందు "డఢణతథదధనపఫ" లను వర్ణంబు లుండును. అగ్ని భూతస్థానము. నేత్రేంద్రియము కారణము. మహావిష్ణువు అధిదేవత. అచ్చుట హంసలు 6000 అర్పణము.
4. మణిపూరకమునకు పదియంగుళములపైన వక్షస్థలము నందు అనాహతచక్ర ముండును. దానికి రేకులు పండ్రెండు. అందు "కఖగఘఙచఛజఝఞటఠ" లనువర్ణంబు లుండును. వాయువు భూతస్థానము. చర్మేంద్రియము కారణము. శివుఁడధిదేవత. అచ్చుట హంసలు 6000 అర్పణము.
5. అనాహతమునకు ఎనిమిదంగుళములమీఁదఁ గంఠస్థానమున విశుద్ధచక్ర

ముండును. దానికిరేకులు పదియాఱు. అందు 'అఆఇఈఉఊఋౠఌౡ
ఏఐఓఔఅంఅః" అను వర్ణంబు లుండును. ఆకాశము భూతస్థానము. శ్రోత్రేంద్రియము కారణము. జీవుఁ డధిదేవత. అచ్చట హంసలు 1000 అర్పణము.

6. విశుద్ధమునకు ఆఱంగుళములపైన భ్రూమధ్యస్థానమున ఆజ్ఞేయచక్ర ముండును. దానికి రేకులు రెండు. అందు "హంక్షం" అనువర్ణంబు లుండును. మహత్తత్వము స్థానము. అంతఃకరణము కారణము. పరమాత్మ అధిదేవత. అచ్చట హంసలు 1000 అర్పణము.

7. ఈయాఱుచక్రములకు మించి శిరోమధ్యమున బ్రహ్మరంధ్రస్థానమున సహస్రార చక్ర ముండును. దానికి రేకులు వేయి. అందు ఓంకారబీజాక్షర ముండును. గురుమూర్తి అధిదేవత. అచ్చట హంసలు 1000 అర్పణము.

అధ్యాత్మము - అధిభూతము - అధిదైవము

1. ఆకాశపంచకమునకు :-

జ్ఞానము భ్రూమధ్యస్థానమునం దుండుటే అధ్యాత్మము. సర్వేంద్రియ గ్రహణ శక్తిచేఁ బ్రకాశించుటయే అధిభూతము. ప్రత్యగాత్మయే అధిదైవము.

మనస్సు హృదయకమలమున నుండుటే అధ్యాత్మము. సంకల్పమే అధిభూతము. చంద్రుఁడధిదైవము.

బుద్ధి నాభిస్థానమునం దుండుటే అధ్యాత్మము. నిశ్చయమే అధిభూతము. బృహస్పతి అధిదైవము.

చిత్తము కంఠస్థానమునం దుండుటే అధ్యాత్మము. విచారమే అధిభూతము. క్షేత్రజ్ఞుఁడధిదైవము.

అహంకారము నోటియం దుండుటే అధ్యాత్మము. నేను అని అభిమానించుటయే అధిభూతము. రుద్రుఁడధిదైవము.

2. వాయుపంచకమునకు :-

సమానవాయువు నాభియం దుండుటే అధ్యాత్మము. భుజించినయన్నరసమును

డెబ్బదిరెండువేల నాడులకుఁ బంచిపెట్టి సమపుష్టిగా నడిపించుటయే అధిభూతము. జయుఁడధిదైవము.

వ్యానవాయువు శరీరమంతటను వ్యాపించియుండుటయే అధ్యాత్మము. శీతోష్ణ స్పర్శగ్రహణరూపముగా సమస్తనాడులను, గీళ్ళను, నాడించుటయే అధిభూతము. విశ్వయోని అధిదైవము.

ఉదానవాయువు కంఠమున నుండుటయే అధ్యాత్మము. వైఖరీయుక్త మైన పలుకులు పలికించుటయే అధిభూతము. అజుఁడధిదైవము.

ప్రాణవాయువు అధ్యాత్మము. హృదయకమల మధిష్ఠించి యుండుటయే అధిభూతము. విశిష్టః డధిదైవము

అపానవాయువు గుదస్థానమం దుండుటే అధ్యాత్మము. మలమూత్రత్యాగముగా నిశ్వసించుటయే అధిభూతము. విశ్వకర్త అధిదైవము.

3. అగ్ని పంచకమునకు :-

శ్రోత్రమధ్యాత్మము. శబ్దగ్రాహిక మధిభూతము. దిక్కులధిదైవము. చర్మేంద్రియ మధ్యాత్మము. స్పర్శగ్రాహిక మధిభూతము. వాయువధిదైవము.

నేత్ర మాధ్యాత్మము. రూపగ్రాహిక మధిభూతము. సూర్యుఁడధిదైవము.

జిహ్వేంద్రియ మధ్యాత్మము. రసగ్రాహిక మధిభూతము. వరుణుఁడధిదైవము.

ఘ్రాణేంద్రియ మాధ్యాత్మము. గంధగ్రాహిక మధిభూతము. అశ్విను లధిదైవము.

4. భూమి పంచకమునకు :-

వాక్కు ఆధ్యాత్మము. వచన మధిభూతము. అగ్ని అధిదైవము.

పాణి ఆధ్యాత్మము. ఇచ్చిపుచ్చుకొనుటయే అధిభూతము. ఇంద్రుఁడధిదైవము.

పాదమాధ్యాత్మము. గమనమధిభూతము. విష్ణు వధిదైవము.

ఉపస్థ ఆధ్యాత్మము. ఆనంద మధిభూతము. బ్రహ్మ అధిదైవము.

పాయు వధ్యాత్మము. మలవిసర్జన మధిభూతము. మృత్యువు అధిదైవము.

నేత్రపంచీకరణము - తారకోపాస్తి

అండాండము భూచక్రము. పిండాండము చరాచరములు. బ్రహ్మాండము బాహ్యమునకు సరి.

ఆత్మ (తన) యందు కనుగ్రుడ్డు అండాండము. బిందు వనెడిపాప పిండాండము. ఆపాపమధ్యమున వెలుఁగుకళయే బ్రహ్మాండము. ఆకళలోని నిష్కళయే బ్రహ్మము.

మూర్తిత్రయ వివరము

ఎఱుపు బ్రహ్మ–ఆకారము మాతృక–రజోగుణము. తెలుపు విష్ణువు–ఉకారము మాతృక - సత్వగుణము. నలుపు రుద్రుఁడు - మకారము మతృక - తమోగుణము ఇదే హృదయకమలము. సంగమనిద్రాదు లిచ్చటనే కలుగును.

పంచభూత వివరము

పృధివి ఎఱుపు. ఉదకము తెలుపు. అగ్ని నలుపు. సునీల మైన పాపే వాయువు. ఆపాపమధ్యమున వెలుఁగు కళయే ఆకాశము. ఆకళలో నిష్కళయే బ్రహ్మము. అదే చిదాకాశము.

త్రివేణి వివరము

పై నలుపు గంగ. సునీల మైనపాపయే యమున. ఆపాపమధ్యమున వెలిఁగేకళ సరస్వతి. ఇదే త్రివేణి సంగమము. త్రికూట స్థానము.

పంచశక్తి వివరము

ఎఱుపు ఆదిశక్తి, తెలుపు ఇచ్ఛాశక్తి. నలుపు క్రియాశక్తి. సునీల మైనపాపయే జ్ఞానశక్తి. పాపమధ్యమున వెలిఁగేకళ పరాశక్తి. ఆకళలో నిష్కళయే బ్రహ్మము.

త్రినాడీ వివరము

ఇది ఎడమ భాగము - జీవస్థానము. పింగళ కుడిభాగము - ఈశ్వర స్థానము. నడిమినాళము సుషుమ్న - బ్రహ్మస్థానము.

ఇంక నిశ్చయమార్గ మేలాగన్నఁ బైనలుపు ఇడ. సునీల మైన పాప బిందువే పింగళ. ఆపాపమధ్యమున లోపల వెలుపల జగత్తుల నెల్లఁ బ్రకాశించుచున్న కళయే

సుషుమ్న. అదే సహస్రారము. అదే బ్రహ్మరంధ్రము.

త్రిమండల వివరము

నలుపు అగ్నిమండలము. సునీలమైనపాపయే సూర్యమండలము. ఆపాపమధ్య మునఁ బ్రకాశించుచున్న కళయే చంద్రమండలము.

నాదబిందుకళావివరము

పైనీలమందే నాదము. సునీల మైనపాపయే బిందువు. నడుమ నీవారము వంటి సూక్ష్మరంధ్రమున జగద్వ్యాప్తమై వెలుపల లోపల సర్వపరిపూర్ణమై ప్రకాశించుచున్నదే సుషుమ్న. అదే భ్రూమధ్యము. అదే బ్రహ్మరంధ్రము. అదే ఆపోజ్యోతి. అదే ముక్తికాంత. అదే నీలతోయదమధ్యస్థ. అదే విద్యుల్లేఖ. అదే కోలాటపుమండపము. అదే ఊర్ధ్వకుండలిశక్తి. అదే ఉన్మని. అదే ఆత్మస్వరూపము. అదే ప్రత్యగాత్మ. అదే నీవు. ఈ దేహేంద్రియాది సర్వప్రపంచమును నీవు గావు. నీవే ఆస్వయంజ్యోతివి. నిన్ను నీవు ఆత్మయందుఁ గనవలెను.

అనుభవప్రకరణము

నేత్రాంతమునఁ బ్రకాశించుచున్న తేజస్సు – హృదయస్థమై ఉచ్ఛ్వాసము చేయుచున్న ప్రాణవాయువు – అంతఃకరణరూపమైనమనస్సు – ఈ మూఁడును గూటస్థచైతన్య మైనహంస స్వరూపము. ఆస్వరూపమే తాను. అనఁగా అంతఃకరణ రూపమైనమనస్సు – అధిష్ఠానచైతన్య మైనప్రాణవాయువు – అంతఃకరణ ప్రతిబింబమైన తేజస్సు – ఈ మూఁడును గూటస్థమై “సోహం సోహం” అని స్మరించుచున్నవి. “సోహం” అనఁగా నిత్యనిరంజన మైనపరబ్రహ్మమే నేను అని భావము. కావున నోట జపించకుండఁ దనంతట తానే రేయింబవలు 21600 జపమగుచున్నది. కనుక అజపగాయత్రి యని పేరు వచ్చినది.

“దీర్ఘాస్థిమూర్ధపర్యంతం బ్రహ్మదండీతి కథ్యతే”

అనువచనప్రకారము ఆధారము మొదలుకొని ఆజ్ఞేయమువఱకుఁగలవెన్ను పెద్దయెముక బ్రహ్మదండి యనఁబడుచున్నది. అది వీణాదండముగాను, దానికి ఆధారము మొదలాఱుచక్రములు మెట్లుగాను, ఆమీఁద ఇడాపింగళాసుషుమ్న

లనునాడులు మూఁడు తంతువులుగాను, ఉన్న విధము –

ఇడానాడి ఆధారకమలము మొదలుకొని యెడనుపార్శ్వమున ఆజ్ఞేయ పర్యంతము వచ్చి యక్కడ నున్న గంగానదినిఁ, జంద్రమండలమును, వ్యాపించి యెడమముక్కుగుండా ప్రాణవాయువు నుచ్ఛ్వసించును గనుకఁ జంద్రనాడి యనిపించుకొనును. పింగళానాడి ఆధారము మొదలుకొని కుడిభాగమున ఆజ్ఞేయపర్యంతము వచ్చి అక్కడనున్న యమునానదిని, సూర్యమండలమును, వ్యాపించి కుడిముక్కు గుండా ప్రాణవాయువు నుచ్ఛ్వసించును గనుక సూర్యనాడి యనిపించుకొనును. సుషుమ్నానాడి ఆధారము మొదలుకొని కపాలపర్యంతము వచ్చి తిరిగి ఆజ్ఞేయమునకు వచ్చి యక్కడ నున్న సరస్వతీనదిని, అగ్ని మండలమును, వ్యాపించి భ్రూమధ్యమునఁ బ్రకాశించును గనుక బ్రహ్మనాడి యనిపించుకొనును. ఈనాడీత్రయకూటస్థ చైతన్య మైనహకారము పురుషుఁడు. సకారము ప్రకృతి. ప్రకృతి పురుషులకు మధ్య అనుసంధానరూప మగుబిందువు గూడి హంస యన నొప్పెను. తానైన హంస నిరాకారనిరంజనమైనపరిపూర్ణపరబ్రహ్మమునందు నైక్యమై యేకీభవించుటచేతఁ దానే బ్రహ్మమాయెను. ఇందుకు "తత్త్వమసి" అనుసామ వేదమహావాక్యమే ప్రమాణము. అనఁగా తత్పదవాచ్యార్థ మీశ్వరుఁడు. త్వంపదవాచ్యార్థము జీవుఁడు. ఈ రెండింటికైక్యమే అసి పదము. ఈయుభయవాచ్యార్థములవలన సర్వజ్ఞత్వాదా గుణములు గలయీశ్వరునకు అహంకర్తృత్వ భోక్తృత్వ కించిద్జ్ఞత్వాదిగుణములు గలజీవునకు – ఐక్యము ఘటింపదు. ఘటతటాకావరణములఁ గడఁద్రోచి చూచినప్పు డారెంటియందలిజల మేకీభవించినట్లు కారణోపాధియైన యీశ్వరునకుఁ గార్యోపాధి యైనజీవునకు వ్యష్టిసమిష్టిరూపము లైనపిండాండ బ్రహ్మాండోపాధుల రెంటినిఁ గడఁద్రోచి యందు బ్రహ్మచైతన్యమాత్ర మున్నట్లు భావించినప్పుడు తత్పదలక్ష్యార్థ మైనపరమాత్మకును, త్వంపదలక్ష్యార్థ మైనప్రత్యగాత్మకును, ఐక్యము సిద్ధించెను. కాన తత్ = ఆపరబ్రహ్మమే; త్వం = నీవు; అసి = ఐతివి. అనఁగా నీవే బ్రహ్మ మైతివని తత్పదవాక్యార్థము. సర్వకాలములయందు, సమస్తవస్తువులయందుఁ, దనకు తానే మొదలునడుమ చివరలు లేక నిండి నిబిడీకృతమైయున్న అచలపరిపూర్ణ బ్రహ్మమునందుఁ జరాచరరూప మైనప్రపంచమును, దేహేంద్రియాదిరూపమైన యెఱుకయును, ద్రాటియందుఁ బాము తోచినట్లు తోచి గురుకటాక్షముచే విచారించి

చూచినప్పుడు త్రాటియందుఁ బాము లేనట్లు ఈమూలములేని గుర్తెఱిఁగే శరీర మేమియు లేదు. అనఁగా ఆరోపించిన జగత్తు అభావమైయున్నది. పరబ్రహ్మ మనఁగా ఉత్తబట్టబయలు – ఏమియు లేదు ఈపరిపూర్ణము తప్ప నేమియు లేదని భావము.

మహావాక్యవివరణము

1. ప్రజ్ఞానం బ్రహ్మ :–

ఇది ఋగ్వేదవాక్యము. దేహేంద్రియాదిసర్వప్రపంచమును విచారించి నిరాకరించినప్పుడు మిగిలినది జ్ఞానము, జ్ఞానస్వరూపమనఁగా సర్వాధిష్ఠానశు ద్ధచైతన్యమాత్ర మైనతాను కేవలపరబ్రహ్మ మైతినని భావము. అనఁగాఁ బ్రజ్ఞాన స్వరూప మైననీవు దేహత్రయవిలక్షణమై ప్రకాశించుచున్నావు గనుక నీవెబ్రహ్మమని యీవాక్యము ప్రతిపాదించుచున్నది.

2. అహం బ్రహ్మాస్మి :–

ఇది యజుర్వేదవాక్యము. అనఁగా శరీరేంద్రియమనఃప్రాణాధిష్ఠానమై విలక్షణ ప్రత్యగాత్మ యైననేను సర్వకాలములయందు సమస్తవస్తువులయందు మొదలుకొన లేక నిండియున్న సర్వపరిపూర్ణబ్రహ్మ మైతినని యీవాక్యార్థము ప్రతిపాదించుచున్నది.

3. తత్త్వ మసి బ్రహ్మ :–

ఇది సామవేదవాక్యము. తత్పదవాచ్యార్థమీశ్వరుఁడు త్వం పదవాచ్యార్థము జీవుఁడు. అనఁగా వ్యష్టిసమిష్టిభావము. వ్యష్టి అనఁగా దేనికది విడివిడిగానుండుట. సమిష్టిఅనఁగా నన్నియుఁగలసి యేకమై యుండుట. సమిష్టిలో వ్యష్టి అంతర్భూత మేలాగన్న – విడియగునేని వృక్షమును, పలువృక్షములు గూడినప్పుడు వనమును అయినట్లు వ్యష్టిదేహేంద్రియాధిష్ఠానమైనది జీవుఁడు. సమిష్టి దేహేంద్రియాధిష్ఠాన మైనది యీశ్వరుఁడు. వ్యష్టి అవిద్య, సమిష్టి మాయ. అట్టి మాయయు, మాయా ప్రతిబింబమును, మాయాధిష్ఠానచైతన్యమును, ఈమూఁడును గూడినది ఈశ్వ రుఁడు. అవిద్యయు, అవిద్యాప్రతిబింబమును, అవిద్యాధిష్ఠానచైతన్యమును, ఈమూఁడును గూడినది జీవుఁడు. వ్యష్టిశరీర త్రయాభిమాని జీవుఁడు. సమిష్టి శరీరత్రయాభిమాని యీశ్వరుఁడు. త్వంపద వాచ్యార్థ మైనజీవునకు – తత్పదవాచ్యార్థ మైనయీశ్వరునకు ఐక్యమే అసిపదము. ఈవిధము లక్షించుట యేలాగన్న

నొక్కదేశంబున, నొక్క కాలంబున, నొక్కరూపంబున, నొక్కవృత్తినుండు పురుషుఁడు వేఱొక్క దేశంబున, వేఱొక్క కాలంబున, వేఱొక్క రూపంబున, వేఱొక్క వృత్తి ననుసరించి యున్నపురుషుని ఏతద్దేశకాలరూపవృత్తులను లక్షింపక లక్షించిన నతఁడె యితఁడనెడు నిశ్చయ మేర్పడుటయే యేకత్వము. ఇది జహదజహ ల్లక్షణప్రకారము. జీవేశ్వరైక్య మిటువలెనే. ఈవాచ్యార్థము నిరాకరించి లక్షించువిధము – త్వంపద లక్ష్యార్థము ప్రత్యగాత్మ; తత్పదలక్ష్యార్థము పరమాత్మ; అన్నప్పుడు చిద్రూపమైన దేహత్రయ విలక్షణము, నవస్థాత్రయసాక్షి పంచకోశవ్యతిరిక్త మైనకేవలప్రత్యగాత్మ. తత్పదలక్ష్యార్థ మైనది పరమాత్మ. సమిష్టి దేహత్రయ పంచకోశపంచమహాభూత విలక్షణమై, దేశకృతకాలకృత వస్తుకృతపరిశ్ఛేదశూన్యమై, స్వజాతీయవిజాతీయ స్వగతభేదరహితమై, సత్యజ్ఞానానంతస్వరూప మైనది పరమాత్మ. ఈ రెండిటి కైక్యమే అసిపదము గనుక తత్ = ఆయొక్క నిరాకారమైన పరమాత్మ; త్వం = ప్రత్యగాత్మ యైన నీవు; అసి = ఐతివని యీవాక్యము ప్రతిపా దించుచున్నది.

4. అయ మాత్మా బ్రహ్మ :–

ఇది అదర్వణవేదవాక్యము. అయం ఈతనువు ఇంద్రియమానసాదులకు విలక్షణముగాఁ బ్రకాశించుచున్న ప్రత్యగాత్మ – సాక్షాత్తుగా ఆత్మ. ఈయాత్మయే వెనుకఁ జెప్పినరీతి విచారించినఁ గేవలాద్వితీయాపరోక్షస్వయంప్రకాశపరబ్రహ్మ మని యీవాక్యార్థము.

ఈనాల్గుమహావాక్యములు నీవే బ్రహ్మమని సప్రమాణముగా బోధించుచున్నవి. కనుక లవణాదిసప్తసముద్రములును, జంబూద్వీపాదిసప్తద్వీపములును, అతలాద్యధో లోకసప్తకమును, భూర్భువరాది ఊర్ధ్వలోకసప్తకమును, ఆలోకాధిపతు లైన యింద్రా ద్యష్టదిక్పాలకులును, సూర్యచంద్రాదినవగ్రహములును, నక్షత్రధ్రువాది మండలము లును, పృధివ్యాదిమహాభూతములును, అవ్యక్తమహదాదిసప్తావరణం బులును, జరాయు జాండజస్వేదజోద్భిజ్జంబు లైనభూతకోటులును, గూడి యొక బ్రహ్మాండ మగుచున్నది. అట్టి బ్రహ్మాండము పంచభూతమయము. ఆపంచభూతములు తన్మాత్ర లైనశబ్దస్పర్శరూపరసగంధంబులు. వానియంతరమందు అవిద్యాధిష్ఠాన మైనతాను

అంతఃకరణరూపమై పిండాండగోళకము లైనశ్రోత్రచర్మనేత్రజిహ్వాఘ్రాణేం ద్రియద్వారమునఁ దన్మాత్రజనితమైనపంచభూతమయబ్రహ్మాండమై పరిణమించెను. ఆతీరుననే శబ్దాదిజనితతన్మాత్రమైనబ్రహ్మాండము పిండాండ మైనశ్రోత్రాది జ్ఞానేం ద్రియ ద్వారమున లీనమై, యేకరూపమై, యంతఃకరణమయ్యెను. ఆయంతః కరణము అవిద్యాప్రతిబింబమును గూడి ప్రత్యగాత్మ యయ్యెను. అది హంసస్వరూప మయ్యెను. ఆహంస నిరాకారమై బ్రహ్మాండమందు లీనమైనప్పుడు బ్రహ్మాండావరణము లేక నిరావరణనిరాకాశనిశ్శబ్దమై పరబ్రహ్మమయ్యె. ఇది యన్య మేదియు లేక ఇంద్రియాదిసర్వప్రపంచమును – సంకల్పరూప మైనమనస్సును – అగుచు ఆసం కల్పాదివాసనావృత్తి రహిత మైనప్పుడు మనోవృత్తి లేనిదై శుద్ధసత్వమై కూటస్థచైతన్య మైనది. ఆచైతన్య మేమనఁగా హంస యేకత్వ మైనప్పుడు నిరంతర సహజామనస్క మైనసమయము దేహేంద్రియాదిప్రపంచ మంతయు నభావమై అద్వితీయాపరోక్ష స్వయంప్రకాశ మైనతానే తానై రెండవది యేమియు లేక నిర్వికల్పమై పరబ్రహ్మమై యున్నతనయందు చరాచరాండపిండబ్రహ్మాండము లను స్థానభూతమై సనాతనమై యుండును. అట్టిప్రత్యగభిన్నపరబ్రహ్మచైతన్య మైనయెఱుక షోడశాక్షరీమంత్రార్థము. ఈయెఱుకరూప మైనసమస్తలోకములు నెండమావులయం దుదకము దోచినట్లు దోచంబడుచున్నవి. కనుకఁ గలలోఁ దోచినశరీర మేలాగో అలాగే, యీ మూలము లేని గుర్తెఱిఁగే శరీరము ఏమియు లేదు. ఈవిశ్వ మంతయు నభావమై కేవలాత్మయైన ద్వాదశాక్షరీ మంత్రార్థప్రయుక్తము. పరిపూర్ణము, స్వతసిద్ధము. ఇది సకల వేదాంత సిద్ధాంత మైనరహస్యము.

ఓం శాంతిః

సమాప్తము

ఓమ్

స్వప్రకాశము

(అచల సిద్ధాంతము)

సీసపద్యములు

శ్రీమదవ్యయ నిర్వి - శేషనిశ్చల నిరా
మయ నిరాకార ని - ర్మల నిరీహ
నిరుపమ నిర్గుణ - నిష్కామ నిశ్చింత
నిష్క్లేశ నొర్ద్వంద్వ - నిష్కళంక
నిర్వ్యాజ నిర్బంధ - నిస్తాప నిష్కర్మ
నిర్ఘోష నిర్భయ - నిర్వికార
నిర్వాసనాసంగ - నిర్భేద నిర్భిన్న
నిస్తుల నిర్జర - నిర్విచార

నిత్య సత్య శుద్ధ - నిర్నాద కేవలా
ఖండ సర్వతోము - ఖామలాత్మ
స్వప్రకాశమాన - సదయ చిట్టెంశెట్టి
వంశ్య లక్ష్మణార్య - వర్యధుర్య! 1

శ్రీమించు నచలంబు - శివరామదీక్షితుల్
రాముడు గన్వయ - సోముఁడగుచు
వర ద్వాదశాక్షరీ - పరషోడశాక్షరీ
భావముల్ గూర్చి ప్ర - బంధ మొండు
గావింప నదియు భా - గవతుల కృష్ణయ్య
కందార్థము లొనర్చి - పొందుపఱచెఁ
దత్పదార్థము ముఖ్య - తాత్పర్యయుతముగా
సీసపద్యంబులు - చేసి యిపుడు
సాంగముగ రచింప - సద్బుద్ధి వొడమెను
బరఁగుసర్వపూర్ణ - భావ మెల్ల ॥స్వప్రకాశమాన॥ 2

పరఁగు నీసంసార - బాధకుం దాళక
వరశిష్యుఁ డొకఁడు ని - ర్వక్రబుద్ధిఁ
బొలుపొందుసద్గురు - పుంగవుం గని మ్రొక్కి
తన పూర్వజన్మస - త్కర్మమునను
దేవ! శుభప్రద - దివ్యమార్గ మొకండు
బోధింపవే పుణ్య - పురుష! యనిన
నతని శ్రద్ధావిన - యప్రవృత్తికిఁ జాల
హర్షించి కరుణాళుఁ - డగుటవలన

నమరవిశదపఱతు - నచలమార్గము నీకు
భక్తితోడ వినుము - భక్త యనెను ॥స్వప్రకాశమాన॥ 3

ముకుళితనిజకరాం - భుజయుగళుం డైన
శిష్యునిఁ బ్రేమ వీ - క్షించి గరుఁడు
నిరుపమానవి శేష - కరుణాసముద్రుఁడై
వరసుధామాధుర్య - వాక్యములను
నిర్మలానందుఁడై - నిజబోధమార్గంబు
విన్నవింపఁదొడంగె - విశ్రుతముగ
విను సంశయంబులు - విగతమౌ పరిపూర్ణ
మొకటిలేని యెఱుక - యొకటి గలవు

ఎఱుక పూర్ణములను - నెఱిఁగి గుర్తును వీడు
మని యెఱుంగఁ బల్కి - తౌ మహాత్మ! ॥స్వప్రకాశమాన॥ 4

ప్రథమమందున శుద్ధ - పరిపూర్ణ భావంబు
రచియింతుఁ దదనంత - రమున నెఱుక
విధ మెఱింగింతును - విశదంబుగాఁ దుదిఁ
గుర్తును వినిపింతుఁ - గూర్మి వెలయ
విడువక మద్వాక్య - విధము మానసమున
హత్తించి చిత్తేంద్రి - యంబులం జ

లింపకుండితివేని - యింపొందు విద్వత్స
భామధ్యమునఁ గని - బళి రె యిట్టి
సరళి కెదురు లేదు - సరియనునట్లు చే
సెద నటంటి వౌర! చిదచిదాత్మ ॥స్వప్రకాశమాన॥ 5

ఓ దేవదేవ! కృ - పోదధి! సద్భక్త
మందార! తా మింత - మహితవిభులు
గావునఁ దమదైన - ఘనసన్నిధానంబుఁ
జేరితి గురుపాద - సేవకొఱకుఁ
దనరుత్రిలోకంబు - లను విలోకింప మీ
సాటి పోల్పంగ నే - సాటివారు
లే రింతవారని - లెస్సగా నమ్మితి
మానసంబున నాదు - మనవి వినుఁడి
యెటుల వినుతు మన్న - నటు లాలకించెద
బోధచేయుమయ్య! - భూరికరుణ ॥స్వప్రకాశమాన॥ 6

బాహ్యాంతరేంద్రియ - బద్ధసమ్మోధమా
నసులనైనను బ్రస - న్నా చలత్వ
మరయ నవిద్యామ - హాంధకారపటల
దూరులుగాఁ జేయు - వార లెల్ల
మీసన్నిధికిని వి - చ్చేసినఁగనిమహా
పరిశుద్ధసంపూర్ణ - భావసహిత
బోధోక్తులను ముఖ్య - సాధనసూక్తులఁ
దగినయుక్తులతోడ - నొగి వినంగ
వచ్చితిని భవత్ప్ర - భావంబు వెలయంగ
బుద్ధిహైస్య మెల్ల - దిద్దు మయ్య ॥స్వప్రకాశమాన॥ 7

ఉత్పత్తి విలయంబు - లొందుచు ననిశంబు
నామరూపక్రియా - నటన గల్లి

ప్రభవించు చైతన్య - భావ మించుక యెఱుం
గక నగేంద్రమురీతిఁ - గదల కెపుడు
జననలయాద్యవ - స్థల నేమి చెందక
నామరూపక్రియా - నటన లేక
యలరారు బట్టబ - య లిదని వీక్షింపఁ
దగు; మనోవాగతీ - తంబు దెలియ
మఱి దురాశపడక - మర్మంబు గురుని చే
నరయ మనుచుఁ బల్కిచ - తౌర! దేవ ॥స్వప్రకాశమాన॥ 8

కరమొప్పఁ దెలివైన - కైవడి నుండును
సమత నెఱుంగ న - సాధ్య మగును
గణుతింప జ్ఞప్తియే - క్రమమునఁ దెలియదు
తెలివికిఁ బ్రజ్ఞకుఁ - దెలియఁ గష్ట
మగుసుమీ; బట్టబ - యలు గుర్తు నెఱుఁగనే
యెఱుఁగదు తరుగదు - కరుగ దెపుడు
విరుగదు పెరుగదు - పరఁగదు తిరుగదు
కన దాలకింపదు - కాదు గాలి
యిట్టి దట్టి దనుచు - నెఱుఁగ రానిది యంచు
విన్నవించి తౌర! విమలమూర్తి! ॥స్వప్రకాశమాన॥ 9

వచనంబులఁ దలంచి - వచియింప రానిది
కనుఁగొనఁ దృష్టికిఁ - గానరాని
దగుచు మతికి హృద - యంబున కందక
సతతంబు ములు మోపు - సందు లేక
పరఁగుచున్నది బట్ట - బయ లనం బరిపూర్ణ
నిర్వికార నిరస్త - నిర్గుణాత్మ
యై సర్వదేశంబు - లందు సమస్తవ
స్తువులం జరాచర - స్తోమములను

ననిశ మొక్కరీతి - నచలమై మఱి ద్వంద్వ
ములకుఁ గలఁగ దంచుఁ - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 10

తనమహత్త్వం బేమి - యును నెఱిఁగింపదు
పలువికారంబులఁ - గలయ దెపుడు
పంచభూతమయప్ర - పంచకంబు నెఱుంగ
దేప్రభావంబుల - నెన్నఁబడదు
పరు లెగ్గులాడినఁ - బ్రతి వల్కఁగాఁ బోవ
దెలిమి సంపూర్ణత - నెసఁగియుండుఁ
బుట్టని గిట్టని - బట్టబయలు కేవ
లాత్మ యనుచుఁ గొల్తు - రఖిలదివిజు

లేమని యనరాక - యేకమై యున్న దీ
గుట్టుఁ దెలియు మంటి - గురువరేణ్య! ॥స్వప్రకాశమాన॥ 11

హోమముల్ యోగముల్ - నీమముల్ దానముల్
ధర్మముల్ వ్రతములుఁ - గర్మములును
జపములు తపములు - సంధ్యాద్యనుష్ఠాన
ములు ప్రతిమార్చన - మ్ములు సమస్త
తీర్థయాత్రలు జన్మ - సార్థకమని యిచ్ఛ
యించి మానవు లొన - రించ బయలు
పలుక దెఱుంగదు - పరఁగు సువర్ణాద్రి
యించుకైనను సంచ - లించనట్లు

నేను నీవు నాక - యౌను గా దన కొక్క
తీరు నలరునంటి - వౌర దేవ ॥స్వప్రకాశమాన॥ 12

హెచ్చుతగ్గులు లేని - దెగ్గులగ్గులు లేని
దింతింత యనరాని - దెఱుక లేని
దేవిచారము లేని - దేవిస్మయము గాని
దీబట్టబయలు మ - ఱెంత దనుచుఁ

డెలుపుదు పుత్ర! నేఁ - దెలుప నీవు వినఁగ
　　　　నిది మహాశాస్త్రమౌ - నెందు కిపుడు
సకలలోకములందు - సకలార్థములయందు
　　　　నంతరంగభావాబ్ది - యంతములను

సతత మొక్కరీతి - సంపూర్ణమై యుండె
నదిగొ! యున్న దరయ - మంటి దేవ ॥స్వప్రకాశమాన॥ 13

అవనికంశిఖివాయు - వంబరాద్యఖలిత
　　　　త్వసమాత్మక మగుచై - తన్య మరయ
నఖిలప్రపంచక - మయ్యె దీనికి రాక
　　　　పోక లెందుఁ గలవొ? - పొందుమీఱఁ
బరిశుద్ధ మీబట్ట - బయ లది గాదన్న
　　　　వట్టిపల్కగుసుమా! - భద్ర మొదవ
నఖిలాండకోటి బ్ర - హ్మాండభాండం బెల్లఁ
　　　　దనలోన వచ్చినఁ - జనిన మగుడి

పోఁడిమి చెడకుండఁ - బూర్ణమై యున్న దీ
యచల మనుచుఁ బల్కి - తౌర! దేవ ॥స్వప్రకాశమాన॥ 14

స్తనితసౌదామినీ - సజలాభ్రముల్ వృష్టిఁ
　　　　గురియఁ గూడుట పాయు - టెఱుఁగనట్టి
నింగివోలెను, ఝరీ - నిన్ను గాదిప్రవా
　　　　హము లెన్ని గలిసిన - నఖిలమైన
భూరిమీనాదికం - బులు పరంపరలుగా
　　　　దనలోనఁ గలిగినఁ - జనిన రెండు
గుర్తు లేకుండి య - కూపార మింపొందు
　　　　నటువలెఁ, బరిపూర్ణ - మలరుచుండు

మృగజలంబు లట్ల - జగము లుండినఁ జన్న
నచల మెఱుఁగకుండు - నంటి వౌర! ॥స్వప్రకాశమాన॥ 15

అనుహొందుచైతన్య - మైనట్టి భూతపం
చకము నీ గుర్తుకే - చరణయుగము
డవలగ్నమై హృద - యముఁ గంఠమస్తకా
ద్యవయవాంగము నయ్యె - నవని మొదలు
చేసి యిట్లన్నింటఁ - జెలఁగి గుర్తెఱుఁగును
నాకసంబు బయ ల - నంగ నొప్పు
దీమర్మ మెఱుఁగక - యిలఁగొంద ఱాకాశ
మే పూర్ణమని మతి - చూపుచుంద్రు
దాన నీవు గుఱిని - ధానంబు దప్పకు
మని యనుజ్ఞ యిచ్చి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 16

భాస్కరుండు తమఃప్ర - భావ మెఱుంగునే?
యతిరంజిత వనహు - తాశనుండు
పటుతరంబుగఁ - జెదల్ - పట్టు టెఱుంగునే?
దివము నిశిఁ నిశిఁ - దివము నెఱుఁగ
నగునె? లేమిని లేశ - మైన నెఱుంగునే?
యబ్ధికన్యక; జని - తాన్నవితతి
ధరణి యెఱుంగునే? తగ జన్మవిలయస్థి
తు లనుభవించు గు - ర్తును భవంబు
లయము స్థితియు లేని - బయ లట్లె తెలియదు
నమ్మ మంచుఁ దెలిపి - నావు దేవ ॥స్వప్రకాశమాన॥ 17

గుర్తుచే జనియించుఁ - గుతలప్రపంచంబు
మగుడి యాగుర్తుతో - మాసిపోవు
నిలువ దీబయ లన్నఁ - దెలివితో రాఁబోదు
తెలివితోఁ జనఁబోదు - తెల్వినరయఁ
దనయందు లేశమై - నను లే దిదియు నిశ్చ
యంబగు నుండుండి - యట్టితెల్వి

దా నగు; నెఱుక త - త్వ మెఱుంగువస్తువు
నెఱుకని తెలియుమా - యెఱుక నుఱుఁగ
దిట్టి దట్టి దంచు - నెఱుఁగరా దీబయల్
గాంచు మంటి వధిక - కరుణతోడ ॥స్వప్రకాశమాన॥ 18

బీజమే భూజమై - రాజిల్ల నుదయించె
భూజమే బీజమై - తేజరిల్లె
బీజభూజములకుఁ - బృథివిలో వేఱొక్క
బీజమున్నదని చె - ప్పినదురుక్తి;
వినరాదు కనరాదు - తనకుఁ దానే పుట్టుఁ
దనకుఁ దానే యేగుఁ - దడయ కిట్టి
విత్తుచెట్టులతీరుఁ - బృథివి యెఱుంగన
ట్లుత్తబై లెఱుఁగదు - సత్తు చిత్తు
లనఁ జెలంగురెంటి - వినరాదు కనరా ద
టంచుఁ దెల్పినట్టి - యమలమూర్తి ॥స్వప్రకాశమాన॥ 19

సాలంబునను బీజ - సంభవం బయ్యెను
సాలకారణము బీ - జంబు నయ్యెఁ
బుడమిపై నివి రెండుఁ - బుట్టినగిట్టిన
విధ మెఱుంగకయుండు - పృథివిభంగి
నింపు మీఱ శరీర - మెఱుకల సదపత్తు
లను బ్రకృతిపురుష - లను వచింప
సగుణనిర్గుణములఁ - జావుపుట్టుకలను
హెచ్చుతగ్గులను జీ - వేశ్వరులను
బంధమోక్షములను - బాపపుణ్యములను
బయ లెఱుంగ దనుచుఁ - బల్కినావు ॥స్వప్రకాశమాన॥ 20

తెలివి యే దేహ మిం - ద్రియవిషయంబులుఁ
దెలివియే యాచార - ములుఁ గులములుఁ

దెలివియే శ్రుతిశాస్త్ర - ము లితిహాసాదులుఁ
దెలివియే నీ వేను - దెలిసికొనఁగఁ
దెలివియే తల్లిదం - డ్రులు దారపుత్రవ
ర్గంబులుఁ బుణ్యపా - పంబు లిలను
హరిహరబ్రహ్మలు - సుర నర వన సరి
త్తరు నగ మృగ ఖగ - తతులు నిఖిల
భూతములు సమస్త - మును మఱి తెలివిగాఁ
దెలియు మంచు నిజముఁ - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 21

తెలివియే విద్యయుఁ - దెలివి యవిద్యయుఁ
దెలివియే నాదబిం - దులుఁ దలంపఁ
దెలివియే బ్రహ్మంబుఁ - దెలివియే ప్రకృతియుఁ
దెలివియే యానంద - విలసనంబుఁ
దెలివియే బంధంబుఁ - దెలివియే మోక్షంబుఁ
దెలివియే యిహపర - ములు వచింపఁ
దెలివియే జ్ఞానంబుఁ - దెలివియే జ్ఞేయంబుఁ
దెలివియే జీవేశ్వ - రులు నిజంబు
సగుణనిర్గుణములు - సర్వంబుఁ దెలివియే
తెలివిఁ దెలియు మనుచుఁ - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 22

సకలవికార వి - చారకామ్యాదుల
కెఱుక యాలయ మన - నెలమిఁ దనరు
నఖిలవిచిత్ర మా - నావమానములకుఁ
గోపాదులకుఁ దెల్వి - కూడ వెల్లి
తంతుపంతములకుఁ - దగఁ దెల్వి పుట్టిల్లు
నానాభ్రమల కెల్ల - నగర మెఱుక
కర్తృత్వభోక్తృత్వ - కార్యకారణముల
కెఱుక మూలము తానె - ధరణి యెల్ల

నఖిల రూపములను - నవలీలఁ గల్పింపఁ
దెలిపి కారణ మని - తెల్పినావు ॥స్వప్రకాశమాన॥ 23

మానుగ సకలంబు - దానయై తనకు న
యృఖిలంబు వేఱని - యరయుచుండుఁ
దలపోయుఁ గ్రమ్మఱఁ - దాను భావింపుచో
సకలంబు నెఱిఁగెడి - సాక్షి యగుచు
నున్నా నటంచును - నూహించి తనయందె
తాను మోహముఁజెందుఁ - దథ్య మనుచు
నెన్ను; నెన్నొ విధంబు - లెఱుక కార్యంబులు!
విన్నవారికి మహా - విస్మయంబు

మిథ్య తథ్య మంచుఁ - దథ్యంబు మిథ్యంచుఁ
బలుకు నెఱుక యనుచుఁ - బలికితౌర ॥స్వప్రకాశమాన॥ 24

ఓతనూభవ! విను - మూర్ణనాభియుఁ దా జ
నించినపిదప సృ - జించు నొనర
దినముఁ హరించును - దిరముగా వెండియుఁ
దనలోని తంతుసం - తతుల చేత
ఘనపట్టణంబులఁ - గట్టి యట్టె లయించు
నటువలె నీగుర్తు - నంతలోనె
తా నుద్భవించి యం - తటఁ గాంచు నఖిలాండ
కోటిబ్రహ్మాండసం - కులత నెల్లఁ

దత్క్షణమునఁ ద్రుంచి - తా నట్టె కనరాక
యెఱుక పోవు నంచుఁ - గఱిపినావు ॥స్వప్రకాశమాన॥ 25

ఒనర మాతాపిత - లును గన జీవేశ్వ
రులు ధరిత్రీవ్యోమ - ములు చెలంగి
మఱి కల్మిలేములు - నెఱుకమఱపులును
స్వప్నజాగరములు - సరవి శుక్ల

శోణితంబులు నన్ను - పానంబులు ప్రకృతి
పురుషులు సద్వధూ - వరులు గాఁగ
నిన్ని తెఱంగుల - నింపారునెఱుక చేఁ
బరిపూర్ణతత్వంబు - నెఱుఁగు మట్టి
తెలివిచేత నీవు - దెలిపిన తెలివిని
దీసివేయు మంచుఁ - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 26

తనరారు నొకదేహ - ధారికళేబరం
బున సకలావస్థ - లును జనించి
యంతలో మఱుమాయ - మగునట్టి తెన్ను న
నకలంక మగుబయ - లందుఁ దోచు
లేనియెఱుక; తన - లో నచలం బుండఁ
గని తనపూర్వసం - గతి గ్రహించి
తనలేమి నిజమని - తలపోసి వే లేచి
యొకకొంతసేపైన - నుండలేక
సర్వముఁ దనవెంటఁ - జను దేర మాయమై
యేగునెఱుక; దీని - నెఱుఁగు మంటి ॥స్వప్రకాశమాన॥ 27

సంసారుగాఢను - షుప్తిలో మెలకువ
యేరీతిఁ దనకుఁ దా - నేగు దెంచు
నా రీతి నెఱుకయు - వారక బయలంచు
వావిరి తనకుఁ దా - నే వసించి
సుఖదుఃఖముల చవిఁ - జూచుచుఁ బెరుగుచుఁ
దఱుఁగుచుఁ దనకుఁదా - సురిగిపోవు
నింతలో బయలున్న - దెఱిఁగిన నేలోక
మున నుండఁజాలక - పోవు నెఱుక;
యెఱుఁగకున్న వచ్చు - నెఱిఁగినఁ దనకుఁదాఁ
బోవునంచుఁ దెలిపి - నావు దేవ ॥స్వప్రకాశమాన॥ 28

కాయంబుఁ జూచుక - న్దోయి కాయమునకు
వేఱుగాకున్నయా - తీరు నెఱుక
యరయఁ గోహం కస్వ - మని తన దాసోహ
మని సోహమని కనుం - గొనుచు నుండు
దేహంబుగా మఱి - దేహిగాఁ బ్రఖ్యాతిఁ
గనియు దహము తాను - గాక యాత్మ
యైన వి దేహియే - తా నంచుఁ దన్ను ఁదాఁ
గనుటె జన్మవిశేష - మనుచుఁ దలఁచు
బహువిచిత్ర మెఱుక - పరికింప నేమిలే
దనుచుఁ దెలియఁజెప్పి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 29
పరఁగఁ బిండాండంబు - విరివి బ్రహ్మాండంబు
రెండును మఱియు నీ - రెంటిలోని
జీవాత్మపరమాత్మ - నా వెలసిన రెండ
హంబులు నాల్గుఖం - డంబు లేక
మై యఖండంబై మ - హాకృతితో నొప్పు
నెఱుక రూపం బిది - యీరహస్య
మెఱుఁగఁ జెప్పినవాఁడె - గురుఁడు దైవము తండ్రి
గాన ఖండముగ న - ఖండముగను
గానుపించు నెఱుక - గనిన మూలంబు లే
దనుచు నెఱుఁగఁబట్కి - నట్టిదేవ
స్వప్రకాశమాన - సదయ చిట్టెంశెట్టి ॥స్వప్రకాశమాన॥ 30
అచల మొక్కటిదక్క - నన్య మైనకళేబ
రేంద్రియాద్యఖిలబ - హిఃప్రపంచ
ము సమస్తవికార - ములు వికల్పము లెల్లఁ
దెలియుమా యెఱుకగా - ధీరవర్య!
యెఱుకయే యచలంబు - నెఱుఁగుచున్నది చూడ
నెఱుక నెఱుంగ వే ఱేమి లేద

యీ రెంటి నెఱుఁగున - దెఱుకయే తనమూల
మెఱుఁగని దెఱుకయే - యెఱింగినంతఁ
దానె లేక పోవుఁ - దగ నీరహస్యంబు
విప్పి చెప్పినావు - విమలచరిత! ॥స్వప్రకాశమాన॥ 31

సుకృతదుష్కృతములు - సుఖదుఃఖములు చాలఁ
బొరయచుండు సతంబు - నెఱుకచేత
భ్రమపడువారికిఁ - భావింప వెఱుకను
నెడపిన ఘనసంయ - మీశ్వరులను
నిజ మింత దెలియుమా - నీకు నే నాగామి
బోధ గావింతు స - ద్బుద్ధి వినుము
పాపలోపల నవ - స్ఫటికసంకాశమై
నట్టియాపోజ్యోతి - యరయఁ బ్రత్య
గాత్మ యని గ్రహింపు - మద్దాని గుఱుతించి
యచల మెఱుఁగు మంటి - వార్యవినుత ॥స్వప్రకాశమాన॥ 32

మఱి విను మెఱు కన్న - మఱు పన్న గుఱు తన్న
దేహి యన్నను మంచి - తెలివి యన్నఁ
జైతన్య మన్నను - సాక్షి యన్నను మాయ
యన్న స్వయంజ్యోతి - యన్న స్ఫురణ
మన ద్రష్ట యన్నను - గనుఁగొను మెఱుకగా
నిది లేక యీ వేమి - యెఱుఁగలేవు
మఱి చలాచలముల - మర్మం బెఱుఁగుసాక్షి
యెఱిఁగి తా లేనని - యేగు నెటకొ
యీవిధం బెఱింగి - యెఱుక చేఁ బరిపూర్ణ
మరయు మనుచుఁ గఱపి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 33

మనమున ననుమాన - మును మాని యాలింపు
మివిగాక గుర్తుపే - ళ్ళింకఁ గలవు

మతి యన బుద్ధినా - మటి యహంకృతి యన
మానస మనఁగఁ బ్ర - జ్ఞాన మనఁగ
నంతఃకరణ మన - నభిలాష యన భ్రాంతి
యనఁగ సంకల్పదృ - శ్యము లనంగఁ
జెలఁగుచుఁ దన్ను న - న్యుల నెఱుంగుచు సాక్షి
తానె సర్వంబుగాఁ - దనరుచుండుఁ

దనదుగుర్తు నెటిఁగి - కనఁబడకుండు నీ
యెఱుక మర్మ మెల్ల - నెఱుఁగు మంటి ॥స్వప్రకాశమాన॥ 34

అతిభక్తితో విను - మన్యు లీయెఱుకను
బలికిరి సాక్షిగా - వత్స! యేను
నహము సాక్షి యనంగ - నానతిచ్చితి రెండు
వేఱన రా దొక్క - తీరుగాఁగఁ
దెలియంగ వలయు మా - టల భేద మని నమ్ము
మనరాని వినరాని - యరయరాని
యీబట్టబయలందు - నెలమితోఁ దనకుఁ దా
నేతెంచి క్రమ్మర - నేగుచుండు

నిన్ని పాటు లెఱుక - కేలాటి మార్పులే
దచలమునకు; దాని - నరయు మంటి ॥స్వప్రకాశమాన॥ 35

అనుహొందు వన్నియ - లై దొక్క చోటను
గూటస్థ మైనయ - చ్చోటు హృదయ
పద్మ మందురు జనుల్ - భావింప నెఱుక యం
దున్న దనుచు శ్రుతు - లొప్పఁ బల్కు
నదియె సహస్రార - మన నొప్పు నద్దానిఁ
గనుఁగొనుటే మోక్ష - మనిరి బుధులు
వన్నె లన్నియు మీటి - యున్న వస్తువు తీరు
నెన్న ఁ డెఱుంగక - యెన్ని గతులఁ

బలుకు నాగమములు - పామరు లచలంబుఁ
దెలియఁజాల రనుచుఁ - బలికినావు ॥స్వప్రకాశమాన॥ 36

సులభమార్గ మొకండు - గలదు మోక్షమునకుఁ
దెల్పెద వినుము సం - దియము లెల్లఁ
దొలఁగిపోవు నిజంబు - పలుకులయర్థంబు
పలుకులు వాసి ని - ల్వఁబడుచోటు
వారక నీ రెండుఁ - బరికింప నొకఁడయ్యెఁ
దెలివి దేహము లయ్యెఁ - దెలిసికొనుము
తెలివి దేహముఁ బాసి - తిరముగాఁ దా నిల్వఁ
బడుచోటు పరిపూర్ణ - పదము చూవె
యెఱుకఁ దవిలి యచల - పరిపూర్ణభావంబు
నరయు మంచు బుద్ధి - గఱపినావు ॥స్వప్రకాశమాన॥ 37

పరఁగ నీయెఱుక సం - భవము నెఱుంగఁగా
నంబుజగర్భాదు - లైనసురలు
చాల రన నరుండు - సంగ్రహింపఁగలాఁడె?
వాఁ డెఱుంగుదు నంట - వట్టిమాట
యిది విచిత్రముగదా? - యిట్టివానికి రాక
పోకలు దప్పవు - పుడమిమీఁద
నఱమ ఱేమియు లేక - యత్యంతభక్తి స
ద్గురుమూర్తిపాదపం - కరుహపూజ
నం బొనర్పలేని - నరులకు నచలంబు
దెలియదంచు నిజము - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 38

ఎలమితో విను లేని - యెఱుక యీబయలందుఁ
దా నుద్భవించిన - తద్విధంబు
వంధ్యాకుమారుకై - వడి, గగనప్రసూ
నము గతి, ధనపతి - నగరమట్లు,

గొయ్యమానిసిపోల్కిఁ, - గుందేటికొమ్మట్లు,
మృగతృష్ణలో నీరు - పగిది, రజ్జు
సర్పము చందాన, - స్వప్న సౌఖ్యము రీతి,
భ్రాంతిచే నెఱుక సం - భవముఁగాంచు

బయలునందు; నిజము - పరికింప లేదురా
భ్రమఁ దొలంగి చూడ - వలయునంటి ॥స్వప్రకాశమాన॥ 39

ఎటులఁ జెప్పుట లేని యెఱుకని ప్రశ్నింపఁ
జెప్పదఁ జెనియొగ్గి - శిష్య! వినుము
లేని యాకాశ ప్ర - సూనంబు లేనిమృ
గాంబువు లేనివం - ధ్యాసుతుండు
లేనిధనదురాజ - ధాని లేనిశశవి
షాణంబు లేనట్టి - స్వప్న సౌఖ్య
మున్నట్టులే విను - చుందు మత్తెఱఁగునఁ
బరిపూర్ణమున లేని - యెఱుకగూడ

నున్నయట్లు చెప్పు - చుందు రసత్యంబు
దీని నెఱుఁగు మంటి - దేశికవర ॥స్వప్రకాశమాన॥ 40

సలలితంబుగ గుర్తు - సంభవ మెట్లన్న
నారికేళములోని - నీరమట్లు
దనకుఁదాఁ బుట్టిన - యనువునఁ దిలకింపు
మెఱుక క్రమ్మఱ నెట్టు - లేగు ననిన
ద్విరదంబు మ్రింగిన - వెలగపండు తెఱంగు
దనకుఁదాఁ దెలియక - తఱిగిపోవు
గొనకొని పరిపూర్ణ - మును గాంచినంతనే
లేనట్టియెఱుక వి - లీన మగుచు
బలిమి దనకుఁ దానె - భస్మాసురుఁడు మ్రగ్గి
నట్లు మ్రగ్గు నంటి - వమలచరిత ॥స్వప్రకాశమాన॥ 41

గడియలో మోదంబు - గడియలో ఖేదంబు
గడియలోఁ గష్టసు - ఖంబు లోకటఁ
గలిగి వెంటనె పోవు - నిలువక యెచటికో
యిది విచిత్రముగదా - యెంచిచూడ
నింతమాత్రమె సుమీ - యెఱుకమూలం బెన్నఁ
దనకుఁ దానే వచ్చుఁ - దనకుఁ దానె
పోవు నమావాస్య - పూర్ణిమల విధాన
నీదేవభావంబు - నెంత వినుతు

సంశయంబు మాని - సర్వంబు బయలుగాఁ
జూడు మనుచుఁ ద్రోవఁ - జూపినావు ॥స్వప్రకాశమాన॥ 42

పొందుమీఱఁగ రాక - పోకలు లేకుండఁ
జెలఁగి యేకస్థితి - వెలుఁగునట్టి
యీబట్టబయలందు - నెఱుక యెల్లప్పుడు
రాకపోకలు గల్గి - ప్రతిమలోని
పెరుమాళ్ళవలెఁ దోచుఁ - బరికింప బయలందు
లేక తోఁచినగుర్తు - లేనె లేదు
గురునిచే నీమర్మ - మెఱిఁగినవారికి
నిక్క మీయెఱుక హు - ళక్కి యగుట

యింతదెలిసి యెఱుక - వింతలఁ జిక్కక
యచల మెఱుఁగు మంటి - వమలచరిత ॥స్వప్రకాశమాన॥ 43

సారెకు బుడగలు - జలములో నేర్పడి
యంతలోఁ దమకుఁ దా - మవియునట్టు
లెఱుకయుఁ దనకుఁదాఁ - బరిపూర్ణమందునఁ
గనుపించితనకుఁ దాఁ - జనును బిదప
నచల మున్న తెఱంగు - నరసినంతనె తాను
దినమణిదీప్తి నె - దిర్చి తమము

నిలువఁజాలనిరీతిఁ - దొలఁగుచుఁ దనకల్మి
వృథ యని తనలేమి - విశద మనియుఁ
దెలిసికొని క్షణంబు - నిలువక తా నేగు
నెఱుక మర్మ మింత - యెఱుఁగుమంటి ॥స్వప్రకాశమాన॥ 44

పరికింపఁ దొలకరి - మెఱుపుల కైవడి
జలములో బుద్బుద - సమితికరణి
నొప్పారువాడిమ - యూఖునికిరణజా
లములోన మెఱయునీ - లంబుపగిది
నంతలోఁ గనుపించు - నంతలోఁ గనుపింప
దొకరీతిఁ గలకాల - ముండ దెఱుక
తిలకింపఁ బగలురా - తిరివోలె నెచ్చోటఁ
దిరముగా నుండక - తిరుగుచుండు
నచల మట్లుగాక - యచలంబుగతి నొప్పు
ననుచుఁ దెలియఁబలికి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 45

అంతట దీపించు - నచలంబులోఁ దెల్వి
తనకుఁ దానే పుట్టి - తగినరీతి
నఖిలావయవపుష్టి - నంది దేహత్రయ
వాసనాధిష్ఠాన - వశముఁ జెంది
దేహి యనం దగి - దీపించి పరిపూర్ణ
మును గాంచి తనకుఁ దాఁ - బోవు; నెఱుక
మఱు గిట్లు దెలిసిన - గుఱుతు నిల్వదు చూవె
పరిపూర్ణ మెపు డొక్క - భంగి నిఖిల
వస్తుసముదయముల - భాసిల్లుచుండును;
దీని నెఱుఁగు మంటి - దేశికపర ॥స్వప్రకాశమాన॥ 46

ముదముతో విను తన - మూలంబు పరికింపఁ
దనతల్లిదండ్రులు - తథ్య మింత

వారిమూలం బెన్న - వారినిఁ గన్నట్టి
వారేసుమీ వేఱు - తీరు లేదు
తనకు వారికి భవ - స్థానంబు వేఱొక్కఁ
డున్నట్లు దలఁచుట - యొప్పు గాదు
దీని రహస్యంబు - దెలియంగ బ్రహ్మాదు
లైనఁ జాలరు; వారి - జాసనాండ

నికరసంభవంబు - నీవల్ల నా వల్ల
నైన దనుచుఁ దెల్పి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 47
కనుపింపనట్టిదా - నిని శూన్య మనవచ్చు
నచలంబు నిట్లని - యనుట తగదు
కనిపించుచున్నది - కను మదే పరిపూర్ణ
మెఱుక లేనిది శూన్య - మెఱుక తలఁప
బయలందు లేమి నే - ర్పడ శూన్యమని తెల్పఁ
బడె నెఱుంగు మి దే న - భం బనంగ
నెఱుక నభములు దా - మేక మైనపు డాకప్పు?
సము బయ లెట్టు లే - కముగ నొ

నచల మదిగొ! చూడ - నగు, శూన్య మనరాదు;
దీనిమర్మ మెల్లఁ - దెలియు మంటి ॥స్వప్రకాశమాన॥ 48

చూపట్టు నచలంబు - లోపలఁ బరికింప
మఱిలేదు గావున - నరయు మెఱుక
నే శూన్య మనుచు నా - కాశం బటంచును;
విశ్వంబు దీనిచే - వెలసె నయ్యు!
యరయ నహంబన - దచలంబు దా నహ
ముదయించుటకుఁ బూర్వ - మున్నదగుట
నహ మున్నదో లేదా - యరయదు తలఁప దీ
యహమె విశ్వంబెల్ల - నహమె యెఱుక

తనదు గుట్టెటింగి - తరలిపోవు నహంబు
దెలిసికొమ్మటంచుఁ - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 49

అత్యంతభక్తి నీ - వాలింపవలయు నా
వరణం బనంగ నం - బరముసుమ్ము
మఱి నిరావరణంబు - పరిపూర్ణమె యని
పెద్దలు సెప్పిరి - తద్ద, యెఱింగి
యావరణము మితం - బై విరాజిల్లు; ని
రావరణం బొప్పు - నమిత మగుచు;
నీ రెండు వేఱని - యెఱుఁగుమా? యావర
ణమున నిరావర - ణంబుఁ గాంచి

యావరణము వీడి - యచల ప్రభావంబు
నరయు మనుచుఁ దెలిపి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 50

అంతరిక్షము శూన్య - మని లోకు లందురు
భావింప నందుండి - వాయు వగ్ని
సలిలావనీభూత - సమితి యేర్పడె నంచుఁ
జీకాకుఁగాఁ జేసి - చెప్పినారు
ఛీ! వినరా దిట్టి - చెల్లనిమాటలు
గొడ్డురాలికి నెందు - బిడ్డ లేదు
వేడుకకొఱకుఁ జె - ప్పినమాటయే కాని
పాటింపఁ గలదె? కుం - దేటికొమ్ము

లేనివిశ్వ మెల్ల - లేదని కనుగొన్న
వాని కెందు లేదు - హాని యంటి ॥స్వప్రకాశమాన॥ 51

పరిపూర్ణమై యొప్పు - బయలందు లేనట్టి
గుర్తును గొందఱు - కొంతవఱకుఁ
గలదు లేదని పెక్కు - గతులఁ జెప్పఁగ నేల?
లేని దెప్పటికైన - లేనె లేదు

మొదటఁ గల్పన చేసి - పిదప లేదను టేమి?
వెఱ్ఱిమాటలు చెవిఁ - బెట్టవలదు
పూని య మేధ్యంబు - మేనినిండ నలంది
కడు రోఁతపడి వెండి - కడిగినట్లు

మొఱకు లన్నమాట - పరిపాటి సేయకు
మని యెఱుంగఁబల్కి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 52

అన్నంబులోనిసూ - క్ష్మాంశంబు మనసయ్యె
నరయఁదోయము ప్రాణ - మయ్యె? వీని
నెఱుఁగమ యీద్వయం - బెన్నఁడు గలియదో
నాఁడె యీయెఱుక వి - నాశ మగును
నీ రెండు గలియుటే - యెఱుక యనంబడు
నివి రెండు లేకున్న - నెఱుక లేదు
తెలివికి మూలఁబు - దెలుప లేనే లేదు
భ్రమపడఁబోకుమా - వత్స! యెఱుక

మాయగాఁ దలంచి - మతిమంతుఁడవు గమ్ము
శ్రేయ మెసఁగు నంటి - చిన్మయాత్మ! ॥స్వప్రకాశమాన॥ 53

పసిబాలికలు రంగు - ప్రతిమల జతగూర్చి
తమవధూవరుల చం - దమునఁ గూడి
పెండ్లిపేరంట్రముల్ - ప్రీతిఁ జేయఁగ వారి
తలిదండ్రు లది గని - తథ్య మనుచుఁ
దలఁతురే? మదియందుఁ - దద్విధంబున నిన్ను
నీవు భావింపుము - నిజము దెలిసి
కల్లసంసారమ - గాంచి భూజను లుల్ల
సిల్లఁగ గురుమంత్ర - సిద్ధు లరసి

నిక్క మనుచుఁ దలఁప - నేర్తురే? యెందైన
నిది యెఱుంగు మంటి - సదమలాత్మ ॥స్వప్రకాశమాన॥ 54

ఇంపుమీఱ శరీర - మెఱుకలు రెండింటి
లోన దాని నిదియు - దీని నదియుఁ
జెలఁగి సృజించు; నీ - తెలివి మేనులు రెండు
మూలము లేక యే - లీల సృజన
మయ్యెను? లేనెలే - వంటి నంటిని గాక
లేని మే నెఱుకలు - దేనిలోన
నిపు డున్నవో చూడు - మింపుగా; లేనట్టి
మే నెఱుకలు రెండు - లేనివె యని

నమ్ము నీవు మదిని - నామాట లెస్సగా
నని యెఱుంగఁ బల్కి - నట్టిదేవ! ॥స్వప్రకాశమాన॥ 55

విను తెల్వి పనిసేయ - దనకుము తెలియుట
మఱచుట యివి రెండు - మఱి తెలివికిఁ
బనులౌను; లేనిస్వ - ప్నము గల్గినప్పుడు
నీకుఁ గన్పడుదృశ్య - నివహమెల్ల
నీవు మేల్కనినంత - నిలువనిదేకదా?
కల నిక్కమని యెట్లు - పలుకఁగలవు?
కలయందు మెలఁకువ - గలయట్లు బయలందుఁ
దెలివి యున్న దటంచుఁ - దెలియవలయుఁ

గలయుఁ దెలివి రెండుఁ - గల్లలుగా నమ్మి
యచల మెఱుఁగవలయు - నంటి వౌర ॥స్వప్రకాశమాన॥ 56

పరికింప నొకయంకె - తరువాత బిందువుఁ
బెట్టినప్పుడు దాని - విలువ హెచ్చు
నటుగాక దానినే - యంకెముం దుంచిన
లెక్కకు రాక హు - ళక్కి యగును
దలఁప బిందువుకు స్వ - తస్సిద్ధ మైనట్టి
విలువ యేమియు లేదు - తెలివి యిట్లె

యుండియు లేకుండు - నొప్పుగా నచలంబుఁ
గాంచి తన్ను హుళక్కి - గాఁ దలంచు
నన్నికడల వెలుఁగు - చున్నది యచలమే
యని యెఱుంగఁజెప్పి - నట్టిదేవ! ॥స్వప్రకాశమాన॥ 57

పరిపూర్ణ మైనట్టి - బయలులోపలఁ దెల్వి
తనకుఁ దానె జనించి - తనభవంబు
మూల మెట్టిదొ దాని - మొద లెఱుంగఁ దలంచి
నంతనే తాను గ - ల్లగుట కిపుడు
కలదు దృష్టాంతంబు - దెలిపెద వినుము స్వ
ప్నంబులోఁ గన్న దృ - శ్యంబు లెల్ల
మెలఁకువ రాఁగానె - తిలకింప లేనట్లు
దన్నెఱింగిన గుర్తు - తానె లేదు
తెలివికలల తెఱుఁగు - దెలిసి సద్గురుబోధ
బయ లెఱుంగు మంటి - పరమపురుష ॥స్వప్రకాశమాన॥ 58

స్వచ్ఛమై మధురమై - సల్లలితం బై ప్ర
కాశించునదియె శ - ర్కర యటంచుఁ
దెలిసి చూచినరీతిఁ - జెలఁగి సమస్తలో
కాన్వితంబై తన - రారువస్తు
వది తెల్వి యనుచు నె - మ్మదిఁ గనుంగొనరాదె?
నామాట దృఢముగా - నమ్మవలదె?
యెఱుకచే నచలంబు - నెఱిఁగి యీయెఱుకను
నెఱుక చేతనె పట్టి - యెగురఁగొట్టు
మఖిల మెఱుకతోడ - నరుగుటె పరిపూర్ణ
మని యెఱుంగఁబల్కి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 59

మరణంబు జననంబు - మఱి మేలుకొనుటయు
గాఢసుషుప్తిలోఁ - గ్రందుకొనుట

యివి నాల్గు సహజంబు - లిమ్ముగా నెఱుకకుఁ
గావున నిత్యంబు - గాదు తెలివి
యప్రమేయం బగు - నచలంబు కేవి చా
రములు మఱే విక - ల్పములు లేవు
మన్ననతో రెంటి - మర్మంబుఁ దేట గా
విన్నవించితి నీకు - విశ్రుతముగ
నెన్నఁడైన నెఱుక - యున్నట్లు చూడకు
మని యెఱుంగఁ బల్కి - తౌర దేవ! ॥స్వప్రకాశమాన॥ 60

ఎఱుకయుఁ గలఁ దోచు - పురుషుండు నీ రెండు
నెఱుకగాఁగఁ దలంచి - యెఱుఁగవలయు
నెఱుకయే ధరియించు - నీవిశ్వరూప మం
తయుఁ గలఁ దోచు విం - తల తెఱంగు;
కలలోనిపురుషుండు - మెలఁకువఁ గన్నంత
నెటుల లేకుండునో - యటులె యెఱుక
యచలంబుఁ గనుఁగొన్న - యంతనే రూపఱు;
మెలఁకువ బయ లని - తెలియవలయు
నెఱుకపొందు వదలి - పరిపూర్ణమును జూడ
వలయు నంటి వౌర - భవ్యచరిత! ॥స్వప్రకాశమాన॥ 61

రమణీయ చిత్రవ ర్ణప్రభాభాసిత
కుడ్యంబు లెటులఁ గ - న్గొంటి వటుల
నెఱుకను బయలును - నీజగ మంతను
దెలియుమా యూహతోఁ - దేటపడఁగఁ
దెలిపినంతనె భ్రాంతి - దొలఁగి వీడుము మోహ
జగముల నారీతి - సలిపినంత
నిన్ను నీభువనంబు - లెన్న నీలాగని
తెలుప నెవ్వరికైనఁ - దేటపడదు

నీవు నేను లేని – నిఖిల మేమియుఁ గాని
యచల మనుచుఁ దెలియు – మంటి వయ్య ॥స్వప్రకాశమాన॥ 62

మానుగా బయలులో – లేనెఱు కొక్కటి
దోచి తన్నెఱిఁగిన – తోన మృషగ
వీడిపోవు నెటన్న – వినుము చేతులు తమ
పను లొనరించి మా – నిన తెఱంగు
నదిగాక నోరు యు – క్తాయు క్తములను భా
షించి తనంత చా – లించినట్లు;
కలలోని వింతలు – మెలఁకువం గనలేవు
వెలుఁగుమ్రోలఁ దమంబు – నిలువ నట్లు

బయ లెఱుంగునరుని – పను లెల్లఁ గల్లని
యెఱుఁగ వలయు నంటి – పరమపురుష ॥స్వప్రకాశమాన॥ 63

మెలఁకువ నంటదు – కల; కల నంటదు
మెలఁకువ; నిజ మింత – దెలియవలయు
నీ రెంటికైవడి – నెఱుకయు బయలును
నొకదాని నొకఁ డంట – కుండు నెపుడుఁ ;
గలయెఱుకలు రెండుఁ – దలఁప మిధ్యలు చూవె
బయలు మెలఁకువ లె – ప్పటికి నుండు
నీరహస్య మెఱింగి – యెఱుక కలల రెంటి
విడుపుము పరిపూర్ణ – విధ మెఱుంగు

మెఱిఁగినపుడె ముక్తి – కరతలామలకమై
యొప్పు నంచుఁ దెలియఁ – జెప్పినావు ॥స్వప్రకాశమాన॥ 64

అరయంగ మెలఁకువ – యెఱుఁగదు సుప్తిని
మెలఁకువ నెఱుఁగదు – చెలఁగి సుప్తి
యెఱుకమఱపులను – బరిపూర్ణ మెఱుఁగదు
మఱపుబయలు రెంటి – నెఱుఁగు గుర్తు

గురుకటాక్షముచేతఁ - బరఁగు నీ రెంటిని
గుఱుతించి యచలంబు - తెఱఁగు దెలిపి
యవలీల నీగుర్తు - నవల కీడ్చినఁ జాలుఁ
బరులు నే ననుభేద - భావ మెడయు

నరయ నపుడె యచల - పరిపూర్ణతత్వంబు
దేటపడు నటంచుఁ - గెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 65

పనిఁబూని సంకల్ప - మున లేని దయ్యసం
కల్పంబు లోనఁ జొ - క్కముగఁ దోచి
యును దోచకయె చను - చుండు సంకల్పమే
తప్పని కనుఁగొన్న - తత్క్షణంబు
దానె లేనని పోవుఁ - దగ నసంకల్పమే
నిల్చు సంకల్పింప - నెలవు లేదు
సగుణనిర్గుణములు - సాక్షిపూర్ణంబులు
ద్వయ మద్వయంబను - తలంపు లేదు

గాన నీకు నేను - గట్టిగాఁ దెల్పితి
నిక్క మెఱుఁగు మంటి - నిర్మలాత్మ ॥స్వప్రకాశమాన॥ 66

వివరింపఁ దనకుఁ దా - విడిపోవ దెఱుకయుఁ
బృథివి నెవ్వరు విడి - పింపలేరు
గురుఁ డొక్కరుఁడుదక్క - గురునకుఁ బరిచర్య
గావించి బోధ చొ - క్కముగ వినుచు
రాకపోకలు లేని - రాజమార్గము గాంచి
పరిపూర్ణతత్వంబు - నెఱిఁగినంత
నెఱుక మ్రగ్గు నిజంబు - హరినిఁ గలంగన్న
కరి మ్రగ్గినట్టు లీ - క్రమముఁ దెలియు

మని యెఱుంగఁ బల్కి - నట్టికృపానిధీ!
మతులొనర్తు భక్తి - నతు లొనర్తు ॥స్వప్రకాశమాన॥ 67

మఱి పరోక్షంబైన - పరిపూర్ణ మపరోక్ష
మెట్లగు? గురుకృప - నెనయకున్న
నపరోక్ష మగుగురు - కృప చక్కగాఁ గల్గి
నపుడు పరోక్షమై - నట్టిబయలు;
విపరీత బుద్ధిని - విడిచి శ్రద్ధాభక్తి
గురుమూర్తి పాదపం - కరుహములను
గొలుచుచు నీకీలు - దెలిసినంతనె
యెఱుక నిన్నెడఁబాయు - నింత నిజము
పరమగురుని కృపకుఁ - బాత్రుండవై పరి
పూర్ణ మెఱుఁగు మంటి - పుణ్యచరిత ॥స్వప్రకాశమాన॥ 68

అరయ నే నెవ్వండ - నని జీవుఁడనుచుండు
నేనె నే ననుచుండుఁ - బూని శివుఁడు
పరిపూర్ణ మీరీతిఁ - బలుకక యీవిశ్వ
మంతట నిండి తా - నలరుచుండు
నే ననుజీవుండు - లేనినాఁడు శివుండు
పరిపూర్ణతత్వ మె - ట్లెఱుఁగ నేర్చు?
మానుగ జీవుఁడు - నే నని యనకున్న
శివుఁ డెట్లు దా ననుఁ? - జెలఁగి రెంటి
భావ మెఱిఁగినంత - జీవేశు లొక్కటే
యగుదు రనుచుఁ దెలియు - మంటి దేవ! ॥స్వప్రకాశమాన॥ 69

ఘన మైనవటవృక్ష - మును బోలు మేనికిఁ
గలవు తొమ్మిదిరంధ్ర - ములు దలంప
వీనియం దొకరెంటి - భోన మల్కలు నాల్గు
నెలఁగు; నెఱుపు నల్పు - దెలుపు కఱియు
నీనాలుగింటికిఁ - బైన నగ్రంబునఁ
బరఁగుఁ దూ టొకటి, యం దెఱుక యనెడు

పులుఁ గుండు; విను మట్టి - పులుఁగుల రెండింటి
గురుకృపాస్వధితిచేఁ - గూలనేసి
యఖిలమున వెలుంగు - నచలంబుఁ గనుమంచుఁ
బలికినావు గుట్టు - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 70

దేహంబుతోడ నే - తెంచిన యీ తెల్వి
తనువును దను వని - తన్నుఁ తానె
యనుచు నెఱుంగు; దే - హముఁ బాసినంతటఁ
దనువు నెఱుంగదు - త న్నె ఱుఁగదు
తానె లేకుండును - దథ్య మింతయు వత్స!
యచల మున్నది నిక్క - మరసినంత
తనమాట దలపోయఁ - దనకె సిగ్గగుటచేఁ
దాను దేహాత్మలు - గా నటంచుఁ
బాటిపోవు నెఱుక - పరిపూర్ణ మొక్కటే
యన్ని యగుచు వెలుఁగు - నరయు మంటి ॥స్వప్రకాశమాన॥ 71

గాలివానకుఁ జెట్టుఁ - గూలు నొకప్పుడు
వేఱొకప్పుడు చెడు - విత్తనంబు
గాన నీ రెంటికిఁ - గడగండ్లు - దప్పవు
ధరణి నీ కడగండ్ల - నెఱుఁగకుండు
నీరీతి దేహాత్మ - లెసఁగినఁ బోయిన
బయ లెఱుంగకయుండు - భద్రగతుల
నిది యెల్ల గురుబోధ - నెఱిఁగి - నిశ్చలబుద్ధి
భవనాశరహితస - త్పథము ద్రొక్కి
యెఱుకఁ దొలఁగి యచల - పరిపూర్ణ మెఱిఁగిన
వాఁడె ధన్యుఁడనుచుఁ - బలికినావు ॥స్వప్రకాశమాన॥ 72

షణ్మతంబులవారు - స్వమతసమ్మత మైన
శాస్త్రమర్యాదల - సంతరించి

మితము దప్పక భిన్న - గతుల వాదించుచుఁ
దమతమమతము లు - త్తమము లనుచుఁ
జెప్పుచుందురు వీనిఁ - జెవిఁ జేర్పఁబోకుము
బుద్ధినిశ్చలత ని - ర్మూల మగును
నిరుపమానప్రభా - పరిపూర్ణమై యొప్పు
నచలంబుఁ గాంచి స - త్యముగ నమ్మి

లేనియెఱుక లేనె - లేదని తలపోయు
మనుచు బోధచేసి - నట్టిదేవ! ॥స్వప్రకాశమాన॥ 73
వినుము కొందఱు దశ - విధనాదములయందు
నాకాశపంచక - మందుఁజక్ర
షట్కంబునందు ల - క్ష్యధ్యానములయందుఁ
బరమహంసన నొప్పు - ప్రణవమందు
బుద్ధి నాటింతురు; - పుడమిఁ గొందఱు యోగ
పద్ధతి మే లంద్రు; భజన లెస్స
యందురు గొందఱు; - గొందఱు సిద్ధప
ద్ధతుల వర్తింతురు - తగిన వనుచు

నరయు నిట్టి వెల్లఁ - గొఱగాని వని నమ్మి
యచల మొక్కదాని - నరయు మంటి ॥స్వప్రకాశమాన॥ 74

పొందుగాఁ గొందఱు - భూతంబు లైదింటిఁ
బ్రథితి కెక్కిన వందు - రధికముగను
గర్మంబునే లెస్స - గాంతురు కొందఱు
పరికింపఁ గొందఱు - ప్రాణములను
శ్రేష్ఠంబు లని విశ్వ - సింతురు మఱి కొంద
ఱిం దేమి లేదని యందు రరయ
నవివేక వాక్యంబు - లివి యెల్ల నన్నింటిఁ
గను మిట్లె యెవ్వ రే - మనిన నేమి?

ముందు బయలు గాంచి - యం దుంచ కెఱుకను
నెగురఁగొట్టు మంటి - గురువరేణ్య! ॥స్వప్రకాశమాన॥ 75

దేవుని నిన్ను నే - తీరైన దెఱుఁగవు
నీ వెట్టివాఁడవో - నిక్క మెఱుఁగ
వైతి నీ కిట్టిదు - రాలాపబొధ లిం
కేటికి? దేవుని - నెఱుఁగు మిపుడు
నామరూపక్రియా - నటన మేమియు లేని
దేవునిలో నిన్ను - నీవు దెలిపి
యవ్వలితీరు న - న్నడుగుము దెల్పెద
నరుఁ డెల్లపుడుఁ దా నొ - నర్చుపనుల
లోఁ దెలిసి సేయు - టే తగు నిజ మిది
యెఱుఁగు మింత - యంటి - గురువతంస ॥స్వప్రకాశమాన॥ 76

నా చెప్పినది నీకు - నచ్చిన నమ్ముము
లేకున్న మానుటే - లెస్స చూవె
నే నేమి చెప్పిన - నీ కేమి దోఁచునో
కానిపోనితెలంగుఁ - బూన వలదు
పంచాక్షరములఁ బ్ర - పంచంబు జనియించెఁ
బ్రణవ మున్న దటంచుఁ - బలుకు శ్రుతులు
మఱి యెఱుంగుము దాని - నెఱుకగా నీమది
దానిచే నచలత - త్వంబు నెల్ల
నెఱిఁగి యచలమందు - నెఱుక నిల్పకు మంచు
బోధచేసినట్టి - పుణ్యచరిత! ॥స్వప్రకాశమాన॥ 77

జడము గుర్తగు సర్వ - జగములు జడ మగు
నెఱిఁగింపఁ బరిపూర్ణ - మేమిగాదు
గుఱుతు జగంబు ల - స్థిరములు దలపోయఁ
బరిపూర్ణ మొకటె శా - శ్వతము చూవె

యేమార్పు లేనిది - యెందైనఁ గలయది
మఱి వీనితారత - మ్యంబు నెల్లఁ
దవిలి సద్గురుబోధ - నెవఁడు గుర్తించునో
మరలఁ బుట్టఁడు వాఁడు - ధరణిమీఁదఁ

దొంటి పగిది నితర - దుర్భవభ్రాంతులై
నట్లు గాదు చూడు - మంటి దేవ ॥స్వప్రకాశమాన॥ 78

తనువుగుర్తులు రెండు - దలఁప నేకం బంచు
ననఁగూడ దని కొంద - అజ్ఞవృత్తి
వాదింతు రీభువిం - బరికింప నీరెండుఁ
గడకు నొక్కటిగాఁగఁ - గానుపించి
వెండి కన్పింపవు - వినుము రెండొక్కటే
యని యెఱుంగుట యొప్పు - నన్నిగతుల
ననుమాన మేటికి? - నందఱివాక్యముల్
వినక నే నానతి - చ్చిన తెఱంగు

ననిశ మొక్కరీతి - నలరు నీపరిపూర్ణ
మరయు మనుచుఁబల్కి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 79

కన్ను లప్రక్కలఁ - దిన్నగా వ్రేళ్ళుంచి
భ్రూమధ్యమున దృష్టిఁ - బొందుపఱిచి
యం దున్న పున్నమ - చందురు కాంతిలో
నచల మున్నది చూడు - మందు రరయ
బయలు గా దది గుర్తు - పలుపోకలం బోవు
నిలువదు మిథ్యగాఁ - దెలియు మెఱుక
యెన్ని శరీరంబు - లెత్తివచ్చిన నేమి?
పోయిన మఱియేమి - పొలుపు చెడక

యన్ని కడల వెలుఁగు - చున్న దీయచలంబు
గాంచు మనుచు బుద్ధి - గఱపినావు ॥స్వప్రకాశమాన॥ 80

మానవు లంద ఱా - త్మానుభవం బైన
పరమపదం బని - పల్కి రిటుల
నది నమ్మకుము గుర్తు - నరయరా దెచ్చోట
ననుభవ మెవ్వరి - కైనఁ గల్ల;
యది గురుబోధగా - దచలంబునుం గాదు
విను మిదిగాక నే - విశదపరతుఁ
దనుఁ దాఁ గనుటె మోక్ష - మని కొంద ఱందురు
వట్టిమాటలు సుమా - బయలునందు
లేదు గుర్తు తాను - లేఁడు విశ్వము లేదు
వట్టి భ్రాంతి యనుచుఁ - బలికినావు ॥స్వప్రకాశమాన॥ 81

మానుగా నీమాయ - లేని యహం బాయెఁ
గావునఁ దనకుఁ దా - నే విశాల
మైనంతఁ బరిపూర్ణ - మవలోకనము సేయ
మాయ యేమిటను లే - దాయెఁ దలఁప
మాయను గనుఁగొన్న - మాయకే కడుచిత్ర
మాయె సంశయమెల్లఁ - బోయె నేఁడు
మాయకు మూలంబు - మాయయే జగ మెల్ల
మాయయే తనుఁ గాంచి - మాయ మయ్యె;
భ్రాంతి లేనిదాయెఁ - బరిపూర్ణ మైనట్టి
బట్టబయలు; సత్య - మిట్టి దంటి ॥స్వప్రకాశమాన॥ 82

ఉన్నది యచలంబు - మున్ను లేనియహంబు
లేనిప్రపంచంబు - మానసమునఁ
దనకుఁ దాఁ దలపోసిఁ - తగఁ గాంచినప్పుడు
లేనట్టియీ రెండు - లేకయుండు
నవల లే దేమియు - నచలంబులోపల
లేనియహంబును - లేనిరీతిఁ

బూని చూచిననాఁడు - లేనిది కలదని
నీ వెట్లు చెప్పంగ - నేర్తువొక్కొ?
యిటుల నెఱుక లేక - మఱుమాయ మగుఁగాన
బయలు సత్య మనుచుఁ - బలికినావు ॥స్వప్రకాశమాన॥ 83

ఎఱుకయు నచలంబు - లెట్టివో లెస్సగా
గురుముఖంబున రెంటి - గు ర్తెఱింగి
యెఱుక లేనిదియంచు - సరిచేయకుండినఁ
బరిపూర్ణతత్వంబు - పట్టు వడదు
మొదల బిందువు దేహ - మునఁ బుట్టు; బిందువు
చేత హృషీకాంగ - జాత మయ్యె;
నిటుగాక యివి యెల్ల - నెట్లు పుట్టినయది
తెలుప బ్రహ్మకునైన - నలవిగాదు
గానమూల మేమి - లేనట్లు భావించి
యచల మున్న దనుచు - నరయు మంటి ॥స్వప్రకాశమాన॥ 84

విను దేవుఁ డెవరికిఁ - గనరానివాఁ డని
నామరూపగుణజ - న్మక్రియాదు
లతనికి లేవని - మతిమంతు లనుమాట
బయలున కొప్పు సం - దియము వలదు
రూఢిగా గుణనామ - రూపాధికము లున్న
యెఱుకను వినఁబోకు - మెన్న ఁబోకు
మంతటఁ గుర్తున్న - దని యజ్ఞు లందురు
నమ్మకు మెఱుక యం - తటను లేదు
కనఁగ నచ్చుటచటఁ - గనుపించి వేపోవు
నంత టున్న దొక్క - యచల మంటి ॥స్వప్రకాశమాన॥ 85

బయలు నభం బని - భయపెట్టెదరు గొంద
అంతమాత్రమున భ - యంబు వలదు

బయలందు శబ్దంబు - పనుపడినట్లైన
బయ లంబరం బని - పలుకవచ్చు
నీకు దుర్భ్రమ యేల - నినదంబు లేదాయె
బయలంబరము గాదు - ప్రథితి గన్న
పరిపూర్ణ మని నమ్ము - పరికించి తెల్విని
నమ్మకు మెడయుము - నెమ్మనమున
నెఱుక మిథ్య యచల - పరిపూర్ణమే సత్య
మని యెఱుంగఁ బల్కి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 86

నీకలలోపల - నిను నన్ను లోకులఁ
బలులోకములఁ గాంచి - భ్రమయ నేల?
మదపాంగవీక్షణ - మహిమచే మెలఁకువ
గైకొని కల మిథ్య - గా నొనర్చి
యరిగెద వెచటికో - యఖిలంబు నీతోడ
నరుదెంచు నెచటికో - యరయు మింత
బయలెరుకల రెంటి - భావంబుఁ దెలిపితి
నీ కిందుఁ గలగుట్టు - నిక్కముగను
దెలిసినంతమీఁదఁ - దెలివి శూన్యం బని
యచలతత్వ మెల్ల - నరయు మంటి ॥స్వప్రకాశమాన॥ 87

అది యిది నేను నీ - వని చెప్పఁబడునది
ప్రాణమా? దేహమా? మానసంబ?
యింద్రియదశకమా? యే మది చెప్పుము
సంశయం బేల? ని - జంబు దెలుప
నిది రీతిగాదు నీ - వది వినలే దెన్నఁ
డిదె పరిపూర్ణంబు - మొద లెఱింగి
యవలీలఁ గని లేని - యహమును దేహేంద్రి
యంబులు లేనెలే - వంచుఁ దలఁచి

గురునికరుణ వడసి - పరికింపు మచలప్ర
భావ మని యెఱుంగఁ - బల్కినావు ॥స్వప్రకాశమాన॥ 88

వినుము వత్స! ప్రపంచ - మును నిన్ను నన్ను ని
జం బని యెఱిఁగెడు - జ్ఞప్తిచేత
ననువుగాఁ బరిపూర్ణ - మును గాంచి యిన్నింటి
నెఱిఁగినయెఱుకను - దొలఁగవలయు
నిదియే వివేకంబు - మది నింత దెలియుము
మఱి వీని నన్నింటి - నెఱిఁగినట్టి
యెఱుకను బయలని - యెఱిఁగింపఁగా రాదు
బయ లుండ నెఱుక య - బద్ధ మగును
నిరుపమానమహిమ - నెగడి యెల్లెడ నొప్పు
నచల మదిగొ చూడు - మంటి దేవ! ॥స్వప్రకాశమాన॥ 89

ధనబలవిద్యాప్ర - తాపధైర్యంబులు
సదమలగుణరూప - సంపదలును
స్వప్నదృశ్యంబుల - వంటివి; పురుషుండు
గలఁ గన్న వివిధసం - ఘటనములను
మేల్క నెనేని యే - మియుఁ గన లేకుండుఁ
దెలుప నేటికి? కల - మెలఁకువలను
నెఱుకబయళ్ళకు - సరిపడ జతగూర్చి
కలయెఱుకలు రెండుఁ - గల్ల లను చు
సద్గురూపదేశ - సరణి గ్రహించుటే
ముక్తిమార్గ మంటి - పుణ్యచరిత ॥స్వప్రకాశమాన॥ 90

పనుపడి యీవట్టి - బయలు నీ వియ్యెడఁ
గలుగుట గాంచి ని - క్కముగ నెఱుక
నేనని నీవని - నిఖిలజంతుమయప్ర
పంచ మని యవలో - కించి పిదప

నెఱుకను విడనాడు - మీ వహర్నిశ మిది
యేమఱ కున్నంత - నింపుమీఱ
బ్రహ్మవిష్ణుమహేశ్వ - రత్రిదశేంద్రాది
బృందారకులను నే - వించుతలంపు
వొరయఁబోదు నీకుఁ - బరిపూర్ణుఁడవు నీవు
తెలియు మింత యనుచుఁ - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 91

అచల మున్నది చూడు - మదిగొ లే దనకుము
తెలియును నాకని - పలుకవలదు
తెలియఁగా నీ కది - సులభసాధ్యము గాదు
శబ్దాదితన్మాత్ర - సమితిగాని
యాద్యంతములుగాని - యరయ లేనిది గాన
దానికి సాటి యెం - దైన లేదు
పరిపూర్ణ మెఱుక చే - నెఱిఁగి యాయెఱుకను
బాఱఁదోలుము చెంతఁ - జేరకుండ
నీకు నచలసిద్ధి - నిత్యంబుగాఁ గల్గు
నని వచించినాఁడ - వమలచరిత ॥స్వప్రకాశమాన॥ 92

పట్టుగాఁ జూపట్టు - నట్టి దిట్టి దటంచుఁ
బలుకరా కుండుము - బట్టబయలు
చూడరా కుండిన - శూన్యం బనఁగ వచ్చుఁ
బ్రత్యక్షముగఁ దోచుఁ - బలుక వశమె?
యెపుడైన బయలునం - దెఱుక చొరంబోదు
చొచ్చినఁ గడు నొచ్చి - చచ్చిపోవు
నటుగాన గుర్తు లే - దనవచ్చు నచలంబు
ననరాదు పరిపూర్ణ - మనవతరము
నిలిచి యొప్పుచుండు - నిలువదు దీనియం
దెఱుక; యీరహస్య - మెఱుఁగు మంటి ॥స్వప్రకాశమాన॥ 93

అనుపమ పరిపూర్ణ - మనిన నెట్లుండునో
తెలిసినయా తెల్వి - నిలువ లేక
బయటికిం జను; తన్నుఁ - బరికించుకొన గుర్తు
తనకుఁ దా మిధ్యగాఁ - గనఁగనయ్యె
నెఱుకయందు జనించు - నీప్రపంచం బెల్ల
లేనియెఱుకరీతి - లేక యరుగు
నెఱుక యున్నప్పుడే - యెఱుకయు నీవిశ్వ
మును లేనియెఱుకకుఁ - గనుఁగొనంగ

నెంతో చిత్ర మయ్యె - నేమని తెల్పుదు
ననుచు బొధచేసి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 94

గురుఁడు చూపకయున్నఁ - బరిపూర్ణ మేరీతి
ననువుగాఁ దనకుఁ బ్ర - త్యక్ష మగును
గురుఁడు చూపునయేనిఁ - బరిపూర్ణ మపుడె ప్ర
త్యక్ష మగును దెల్వి - యరుగుఁ దుదకు
నెఱుక సన్న పిఱుంద - నేదిరా ప్రత్యక్ష
మెఱిఁగి యిట్టిట్టిదం - చెఱుఁగువారు
పరమపదంబన - బయలన గురుగుహ్యా
మన గోప్యమన బ్రహ్మ - మనఁగ నచల

మన ననంత మవఁగ - నన్నింటి నొకటిగా
నెఱిఁగి యట్టియెఱుకఁ - దొఱఁగుమంటి ॥స్వప్రకాశమాన॥ 95

భవనాశములు లేని - బట్టబయ లటంచు
మొదట దీనికి నామ - మొదవలేదు
చైతన్య ముదయించి - సంతసంబునఁ బేరు
పెట్టి యీ బయలందు - గుట్టుచెడక
తడ వుండఁజాలక - తా నట్టె తెగటారు
గగనప్రసూనంబు - కరణి నొప్పుఁ

బుట్టిచచ్చుచు వెండి - పుట్టిగిట్టుచు నుండు
నెఱుక యీకడగండ్లఁ - బొరయకుండ
బయలు గాంచినంతఁ - బరుగెత్తి పోవురా
నిజ మెఱుంగు మంటి - నిర్మలాత్మ ॥స్వప్రకాశమాన॥ 96

కాయస్వరూపంబు - గాని దహంభావ
మును లేని యఖిలభూ - జనులు జేరి
వినఁగ సోహం సోహ - మని పల్కుచున్నను
వ్యామోహపడనిది - హర్షశోక
ములు లేని దచలంబు - మొద లెఱుంగుము యిట్టు
లరసినఁ దుదకు గు - ర్తురుగవలెను
మొనసి కోహం కస్య - మనుచు వక్కాణించు
దేహిదేహంబులఁ - దెలియనట్టి

యచల మదిగొ చూచి - యనయంబు దృఢముగా
నమ్ము మింతె చాలు - నంటి దేవ ॥స్వప్రకాశమాన॥ 97

చెలఁగి యేవస్తువు - చేతదేహం బను
చెట్టు పుట్టుచునుండెఁ - జెప్పనేల?
యా వస్తువే దాని - కరయఁగా బీజము
దానినే సాక్షినా - ద్రష్ట యనఁగ
భావింపు మెఱుకనాఁ - బడు నిదే స్పష్టము;
నిశ్చలబుద్ధిఁ జిం - తింతువేని
నెఱుకను బరిపూర్ణ - మెఱుఁగనట్లు ధరిత్రి
యెఱుఁగదు మఱి బీజ - వృక్షములను

జెప్పినాఁడ నచల - సిద్ధాంత మిట్లని;
యెఱుఁగవలయు నంటి - గురువరేణ్య ॥స్వప్రకాశమాన॥ 98

పొలుపుగా నేపరి - పూర్ణంబు కాయంబు
లోపల వెలి నిండి - దీపితముగఁ

దఱుఁ గేమి లేకుండుఁ - దత్పరిపూర్ణమే
విశ్వంబులోపల - వెలుపలందుఁ
బిక్కటిల్లుచు సర్వ - దిక్కుల నిండి యు
న్నది దానియందె యు - న్నవి తలంపఁ
దనువు జగంబులు - దలఁప లేనివి చూవె
పరిపూర్ణబోధ ని - ట్లెఱిఁగినంత
జగము తనువు రూప - సంపద లెడఁబాసి
పోవునంచుఁ బల్కి - నావు దేవ ॥స్వప్రకాశమాన॥ 99

తెలి వన్న సకలంబు - దెలియుట; మఱపన్నఁ
దెలివిచే నవి వేఱ - తెలియకుంటె;
యెప్పటి కీరెంటి - నెఱుఁగనిదే బయ
లిది నీ వెఱింగి యీ - యెఱుక మఱవు
మిత్తఱిఁ దెలివినే - యుత్తరించినటైనఁ
బైమాట నెఱుఁగ నె - వ్వండు గలఁడు?
తెలి వచలం బని - ధిక్కరించెద వీవు
పరిపూర్ణమైన నే - ర్పడఁగ నాకుఁ;
జూపు మవ్యయముగ - శూన్య మెట్లగపడు?
నవి యెఱుంగఁ బల్కి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 100

ఎందఱు లేదన్న - నీక్షింప నగుఁగదా?
నేఁ దెలిసెద నన్న - నే ననునది
బయల నిల్వదుగదా? పరికింప నే దీని
వెనుకఁగదా? నాకు - వెదకిచూడ
మూలమిదేకాని - పూని వేఱొక్కటి
లేదనుట హుళక్కి - లే దహంబు
సకలవస్తువిషయ - సాక్షిత్వములకుఁ దా
నొకరూపమై యుంట - నూహసేయ

నెల్లపనులు భ్రాంతి - యెఱుక మూలము లేని
దెందు లేని దనుచు - నెఱుఁగు మంటి ॥స్వప్రకాశమాన॥ 101

సత్యమై నిత్యమై - సర్వసంపూర్ణమై
పరఁగు నెల్లప్పుడు - బట్టబయలు
పరికింప దీనికి - వ్యతిరేకముగ నుండు
నెఱుక యెచ్చోట సు - స్థిరము గాదు
గురుకృపచే నింత - యెఱిఁగి యెఱుక యస
త్యం బని నమ్మిన - నంతె చాలుఁ
దలఁప నిత్యానిత్య - ముల నిర్ణయ మెఱింగి
నిత్యుఁడై నిజబోధ - నెగడునట్టి
వాని కెవఁడు సాటి - వసుధలో లేఁడని
చాటిచెప్పినావు - సదయహృదయ ॥స్వప్రకాశమాన॥ 102

ఈపరిపూర్ణంబు - లోపలఁ దోచిన
యెఱుక స్వప్న మువంటి - దెఱుఁగఁ గల్ల
తనమర్మ మిట్లని - తానె తెల్పినఁ దెల్వి
తన్నెఱుంగు నపేక్షఁ - దగులఁబోదు
దీని నేమఱవద్దు - దేశికునాజ్ఞను
జవదాటవలదు లే - శంబుగూడ
నెఱుక యీవడువున - నెఱిఁగి పోయినమీఁదఁ
బరిపూర్ణ మొకటె సు - స్థిరత నొప్పు
మొదలు చివర లేని - దది మనోవాగతీ
త మని తెల్పినట్టి - తత్త్వవేద్య ॥స్వప్రకాశమాన॥ 103

ఘనవిపత్ప్రద మగు జననలయాదుల
ననిశం బెఱుంగక - యలరునట్టి
యీబట్టబయలులో - నెడపక తను దానె
తప్పక కనవచ్చి - త్వరగ నెఱుక

తాఁ గానరాక యు - త్తమపరిపూర్ణప్ర
భావంబుఁ గనలేక - పాఱిపోవు
నెయ్యెడ బయ లున్న - నెఱిఁగి తా లేకుండుఁ
బరమసద్గురుబోధ - వలన నింత

యెఱిఁగినంతలోనె - పరిపూర్ణసంసిద్ధి
గలుగు నంచుఁగృపను - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 104

తగు సరసాన్న మిం - పుగ శుక్లమగు రసం
బెన్న శోణిత మగు - నెలమి మీఱ
రెం డేక మైనంతఁ - బిండమై తను వంచు
నెఱిఁగింపఁబడు నందు - నెఱుక గలిగి
నదె మాయచూవె; పెం - పొదవ మూలము లేని
దిది నమ్మినావు నె - మ్మదిని నీవు
పరిపూర్ణ మున్నది - పరికించి యీలేని
దెప్పుడు లేదని - యెఱిఁగినంత

చాలు నదియె నీకుఁ - జాల మే లొనరించు
నని యెఱుంగఁబల్కి - నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 105

పసిఁడినా బహువిధా - భరణంబు; లినుమునాఁ
జటులాసిశూలాది - సాధనంబు;
లనువొందనిత్తడి - యనఁ బాత్రసామగ్రి;
యంగం బనఁగ నవ - యవచయంబు;
గాంతారమన వృక్ష - సంతతి; వసుధనా
ధనరాశి; ముళ్లునాఁ - దత్వసమితి;
భువనంబునా సర్వ - భూతసంతానంబు;
శైలం బనఁగ శిలా - సముదయంబు;

గుర్తనంగఁ దత్వ - కులసమన్విత మిట్టు
లరయు మెఱుకె విశ్వ - మంటి దేవ ॥స్వప్రకాశమాన॥ 106

కను మోయి మాయావి - కారంబు భావింప
జనకునిర్ఘరకో - శంబునుండి
మాతృగర్భముఁ జొచ్చి - మాఱురూపంబున
జన్మించె నవయవ - సంచయంబు
జనితమై భువిమీఁద - వినుచు గ్రహించుచుఁ
గనుఁగొంచుఁదినుచు మూ - ర్కొనుచుఁజనుచు
వచ్చుచుఁ బల్కుచు - వర్ణాశ్రమోచిత
కర్మముల్ సేయుచుఁ - గ్రమముతోడ

ననుదినైధమాన - మగునిట్టితనువుచే
బయలు గాంచి మాయఁ - బాయు మంటి ॥స్వప్రకాశమాన॥ 107

వినుమహంకృతి లేశ - మును లేనిపరిపూర్ణ
మున లేక తనకుఁ దా - జననమంది
తనమాయచేఁ దానె - తనువు జగంబులై
పరిణమించినయహం - భావ మరయ
నెండమావులవంటి - దిది యసత్యముసుమా!
ప్రజలాడు గజిబిజి - పలుకు లెల్ల
విని నచ్చినట్లుండు - మనసుపద్ధతి మార్చి
మఱి నీనిజస్థితి - నెఱుఁగవలయు

నిందు కచల బోధ - మెంతయుఁ దగియుండు
ననుచుఁ గఱపినాఁడ - వమలచరిత ॥స్వప్రకాశమాన॥ 108

ఇది యున్న దిది యున్న - దిది యున్న దనువాక్య
ములచేతఁ బరిపూర్ణ - మును నెఱింగి
యిది లేని దిది లేని - దిది లేని దనిపల్కు
తెలివిచేఁ దెలివిని - దెలియ వలయు
నింకఁ బై నున్నది - యెఱుఁగు టేలా గన్న
వినుము సంభవనాశ - విరహితమగు

రాజమార్గం బిది – రాత్రిందివంబులం
దప్రమత్తత నుండు – మచలబుద్ధి
నాదునిశ్చయోక్తి – నమ్ముము తరియింతు
వనుచు నెఱుఁగఁ బల్కి – నట్టిదేవ ॥స్వప్రకాశమాన॥ 109

ఎఱుఁగ ననెడునది – యెఱుకయే యెఱుఁగుదు
నని తన్నుఁ బరులఁ గాం – చునది యెఱుకె
బయ లెఱింగినయంతఁ – బాఱిపోయెడునది
యెఱుకయే యీమర్మ – మెఱిఁగి నరుఁడు
సత్యమై బుద్ధమై – నిత్యమై శుద్ధమై
రాజించునిర్గుణ – బ్రహ్మపదము
దెలిసి యా తెలివిని – దేశికోత్తమమంత్ర
కుద్దాలమునఁ ద్రవ్వి – కూల్పవలయు
నెఱుకె చదువు వినును – నెఱుకయే శంకించు
నెఱుకె తుదకు లేక – యేగు నంటి ॥స్వప్రకాశమాన॥ 110

పరిపూర్ణ మేచదు – వెఱుఁగదు లేనెఱు
కెన్నటికైన బై – లున్న దనుచు
నెఱిఁగినఁ దనలేమి – యెఱిఁగి మాయం బగు
చూపుల నుండువ – స్తువును మఱియుఁ
జూపులఁ గాంచువ – స్తువులును జూపులుఁ
దెలివిగా నీమదిఁ – దెలియు మింత
చూపులు లేనట్టి – శుద్ధనిర్గుణతత్త్వ
మేది గాంచదు తెల్వి – లేదు గనుక
కంటిపాపలందుఁ – గలకాంతి యాత్మని
కొందఱందు రదియు – గుర్తె యంటి ॥స్వప్రకాశమాన॥ 111

పంకజాప్తుని రాఁక – పరికించినంత నే
నిముసమైనఁ దమంబు – నిలువలేక

యరుగుచందంబున - ననుపమ దేశిక
కరుణాకటాక్షవీ - క్షణము నొంది
గురుభ క్తిపరు లైన - పరమభక్తులఁ గాంచి
భయపడి యెఱుక తాఁ - బాఱిపోవు
సందేహపడకుము - సకలశాస్త్రపురాణ
వేదార్థముల నెల్ల - వెదకి చూడ
నెఱుక కానరాదు - పరమార్థ మిది వత్స!
తెలియు మింత యనుచుఁ - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 112

పరికింప దెలివియే - పంచకోశంబులు
తెలివె భూతంబులఁ - దెలియుచుండుఁ
దెలివె సమస్తంబు - దెలివియే తెల్వినిఁ
దెలియు నీ తెల్వినిఁ - దెలియ వేఱె
తెలివి యున్న దె? చూడఁ - గలదని వాదించు
వారికి నరకమే - ప్రాప్త మగును
వారక సద్గురు - పాదసేవాపర
తంత్రులై యచలత - త్వంబు దెలిసి
యెఱుక విడిచినట్టి - వరమనీషుల కెందు
నెఱుక లేదు దీని - నెఱుఁగు మంటి ॥స్వప్రకాశమాన॥ 113

శ్రీగురుమంత్రంబు - చేత రూపఱిపోవు
నెఱుకను బయలును - నెఱిఁగి యెఱిఁగి
యెఱుకయే బయలని - యెంచు పాపత్ముల
మార్గంబు సరిగాదు - మానవలయు
నేల నీ కిది వృథా - యెఱుక యే మాత్రము
లేనిమార్గంబును - బూను టొప్పు
గురుకటాక్షముచేతఁ - బరిపూర్ణము నెఱింగి
యీ తెలిసిన తెల్వి - నెప్పటికిని

నెఱుఁగఁబోకు మింతె - యీనిశ్చయము నీకు
గట్టిపఱతు నంటి - కలితహృదయ ॥స్వప్రకాశమాన॥ 114

మరణసుషుప్తులఁ - బొరసినవారికి
భిన్నుఁడై యుండు మే - ల్కొన్నవాఁడు
మృతుఁడైనపురుషుండు - మేల్కొన్న పురుషునిఁ
గలఁ గన్న పురుషునిఁ - దెలియలేఁడు
మఱి నిద్రఁగూరిన - పురుషుఁ డిట్టులఁగాక
కలమెలంకువలఁ దాఁ - గనుచునుండు
నిరువురకుఁ జన్మ - మరణముల్ దప్పవు
కాని సద్గురుమూర్తి - కరుణవలన
మేలుకొన్నవారు - మేదినీస్థలియందుఁ
దిరిగి పుట్టకుందు - రెఱుఁగు మంటి ॥స్వప్రకాశమాన॥ 115

తిలకింపఁ దెలివికిఁ - దెలివియే కొడుకులు
తెలివియే తల్లిదం - డ్రులు దలంపఁ
దెలివియే యన్యులు - దెలివియే తగుమూల
మరయఁ దెల్వికి మూల - మచల మనుచు
నెట్లు చెప్పుదు? నెందు - నెఱుక లేక ప్రపంచ
మేమియు లేదోయి - యెఱుక లేని
యీయుత్తబట్టబై - లిత్తఱిఁ బొడఁగాంచి
తెలివి తా లే నని - తొలఁగినంత
నవలిమాట నేను - నందును బరిపూర్ణ
మదియె తెలియు మంటి - వార్యవినుత ॥స్వప్రకాశమాన॥ 116

అరయఁగా లేదు లే - దనుచు నెందఱు గూడి
వాదించినను లేక - పోదు బయలు
పోదు పోదని యొక్క - మొగి నంద ఱేకమై
వాదించినను నిల్వఁ - బోదు తెలివి

నిజమెచ్చటను దెల్పి - నిలువదు గావున
నచల భావజ్ఞుల - యక్కటికముఁ
బడసి యెఱుకయొక్క - పాదు పెకల్చెడు
విధ మెఱింగినఁ దెల్పి - విడిచిపోవుఁ
బూని యచల మెఱిఁగి - లేని మేనెఱుకలఁ
దిరిగి కనకు మంటి - పరమపురుష! ॥స్వప్రకాశమాన॥ 117

నామరూపక్రియా - నటనాదు లెవ్వియు
బరిపూర్ణముననుఁ జూ - పట్టఁబోవు
నిజము విచారించి - నీ విం తదెలియుము
నామరూపక్రియా - స్తోమ మెల్లఁ
గర మొప్ప నెఱుకలోఁ - గలదు వీక్షింపుమా
పరమపావన మైన - బయలెఱుకలఁ
జూచి చూడకుము నే - శోధించి పలుమాఱు
వినఁజెప్పి తిది గాక - వేఱుత్రోవ
యెదియు లేదు ముక్తి - కీత్రోవ యొక్కటే
తగిన దెఱుఁగు మంటి - తత్వవేద్య ॥స్వప్రకాశమాన॥ 118

నామాట లెస్సగా - నీమదిం దెలియుము
చులకనపలుకగాఁ - దలఁపవలదు
పలుమాఱు గురుమూర్తి - వచియింప విను టొప్పు
లేకున్నఁ జదువుట - లెస్స సతము
మొదట నిన్ గాంచి యే - మూఁడుమాటలు నీకుఁ
జెవినాటునట్లు నేఁ - జెప్పినానొ
యట్టిమాటలు నీవు - గట్టిగా మది నిల్పి
మఱువకుండుము వాని - మహిమవలన
నీదుకోర్కు లెల్ల - నిజము సిద్ధించును
విశ్వసింపు మనుచు - వినిచినావు ॥స్వప్రకాశమాన॥ 119

మంత్రరాజంబుశ్రీ - మద్ద్వాదశాక్షరీ
మంత్ర మాలింపుము - మానితముగ
నిది యుత్తబయ లని - యింతకంటె మఱేమి
దెలుప లే దనుటయే - దీనియర్థ
మదిగాక విను షోడ - శాక్షరీమంత్రంబు
నత్యంత ఘనకుతూ - హల మెలర్ప
మొనసి గుర్తు నెఱుంగు - తను వేమి లేదని
తలఁచుటే దీని త - త్వంబుచూవె
మహిమనొప్పునిట్టి - మంత్రద్వయార్థంబు
నెఱిఁగినట్టివారు - గురువు లంటి ॥స్వప్రకాశమాన॥ 120

అన్నంబు భుజియింప - నాఁకలి విమలపా
నీయంబు గ్రోలిన - నీరువట్టు
మానుగ రోగంబు - మంచియౌషధసేవఁ
దమము వెలుంగున - సమసిపట్టు
లీబోధ నీచెవి - కెక్కినయంతనే
మఱి నిల్వఁజాల దీ - యెఱుక క్షణము
పరమార్థ మిది దీని - మఱవకు మెఱుకను
మఱువుము పరిపూర్ణ - మెఱుక గాదు
మఱపు గాదు దివ్య - మహిమాన్వితం బిది
తెలియు మనుచుఁ గృపను దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 121

సదమలగుణపూత - చరితుఁడై శిష్యుండు
సవినయభయభక్తి - సహితుఁడగుచు
సద్గురు ప్రభునకు - శరణాగతుం డయి
త్రివిధప్రసాదల - బ్ధవరుఁ డగుచు
భవనాశములు లేని - పరమదివ్యపదంబుఁ
గని నిర్వికారుఁడై - క్రాలునేని

జగతిలో వానికి – సాటి పోల్చంగ నె
వ్వరు లేరు నీవు త – త్సరణిఁ దెలిసి
స్వపరభేద ముడిగి – సర్వభూతములందు
ననయ మొక్కరీతి – నలరు మంటి ॥స్వప్రకాశమాన॥ 122

భవనాశములు లేని – బయలు తత్వ మెఱిఁగి
భవనాశములు రెండు – వడయునట్టి
దెఱుకని లెస్సగా – నెడ ధృఢంబై యుండు
దనుక నీ వీసుమం – త్రము జపించు
మా వివేక గుణాఢ్య! – మఱువక; లేనిది
లేదన్న దోషంబు – గాదు చూడ
లేని దెన్నటికైన – లేదని తెలియుము
పరిపూర్ణ మెన్న ని – ప్పగిదిఁగాక
సర్వపూర్ణ మగుచు – సంకల్ప రహితమై
యలరుచున్న దంటి – వమలచరిత! ॥స్వప్రకాశమాన॥ 123

తనుచిత్తములు ప్రాణ – ధనములు గురునకుఁ
దద్దయు భక్తితో – ధారవోసి
చొక్కి చతుర్విధ – శుశ్రూష లొప్పంగఁ
జేయుచు సద్గురు శ్రీకరాంఘ్రి
జలము కాశీగంగ – సదృశం బనుచు దేశి
కునిఁ గన్న విశ్వేశుఁ – డనుచుఁ దలఁచి
యతఁ డుపదేశించు – నది తారకం బని
యెన్నుచు నతఁ డెందు – నున్న నదియె
కాశియదె ప్రయాగ – గయ యదె భద్రాద్రి
యదియె యనుచుఁ దలఁపు – మంటి దేవ ॥స్వప్రకాశమాన॥ 124

పూర్ణకుంభముఁ దెచ్చి – ముందటఁ బెట్టించి
చూపించిన ట్లెల్ల – చోట్ల నిండి

యున్నట్టిబయలు ప్ర - సన్నంబు గావించి
వివిధమాయాగుణ - వృత్తితోడ
నటియించుచున్న యీ - కుటిలంపుగుర్తును
నవలీల విడిపించి - తిని మహాత్మా!
సంశయంబులు దీఱె - సంకల్పముడిగె ని
స్సంకల్ప మరయ సా - క్షాత్కరించె
నచలమునను లేని - యాగుర్తు నెఱింగించి
యెఱుక లేని దనుచు - నెఱుఁగు మంటి ॥స్వప్రకాశమాన॥ 125

లలితఖండాఖండ - చలన మించుక లేక
నిండిన బ్రహ్మంబు - నుండఁ గాంచి
చిజ్జడంబులను జ - ర్చింపక నీమది
లోకవాసనల ని - రాకరించి
యెండలోఁ దనరారు - దండి చీఁకటిభంగి
ననృతకాయము లేక - యలరునట్టు
లెఱుగ జగంబుల - నెఱుఁగుము లేవని
తోచియున్నట్టులఁ - దోచరాక
బయలు గాంచినంతఁ - బాఱిపోవు హుళక్కి
దెలియు మింత యనుచుఁ - దెలిపినావు ॥స్వప్రకాశమాన॥ 126

అచల సిద్ధాంతంబు - నతిసంగ్రహంబుగ
వినిపింతుఁ దుదిమాట - వినుము వత్స
యెపుడైన నెందైన - నెఱుక లేనిది చూవె
కలయట్లు చూపట్టుఁ - గాని కల్ల
పరిపూర్ణ మరయ స - ర్వవ్యాప్త మసమాన
మవ్యయ మాదిమ - ధ్యాంతశూన్య
మెఱుకయే బయ లని - యెఱింగింపఁబోకుము
గుఱుతింపు మిం దున్న - గూఢభావ

మెఱుక యెపుడు నాస్తి - పరిపూర్ణ మెపు డస్తి
యని యెఱుంగుమంటి - వార్యవినుత! ॥స్వప్రకాశమాన॥ 127

అరయ మద్గురుపుంగవుఁ - డైనశేష
గురుని గురుఁడైన లక్ష్మణ - కోవిదునకు
నంకిత మొనర్చి పీరుదా - సాహ్వయుండ
వ్రాసితిని "స్వప్రకాశము" - వాసి కెక్క 128

ఇది పఠించిన వ్రాసిన - నెలమి విన్న
నచలపరిపూర్ణతత్త్వర - హస్య మెల్ల
గ్రాహ్య మగుఁ; గాన నీగ్రంథ - రాజ, మవని
నారవిసుధాంశుతారమై - యలరుఁ గాత! 129

పరమపదవిహారీ - భక్తహృత్తాపహారీ!
నిరుపమ పరమాత్మా - నిత్యసంవిన్మహాత్మా!
నిరఘువిమలభావా - నిర్విశేషప్రభావా!
భరితభువనసీమా - భద్రశైలేశధామా! 130

ఓం శాంతిః

సమాప్తము.

ఆచార్య శతకము

తేటగీతి పద్యములు

శ్రీమదవ్యయ కేవలా - చింత్య విమల
సచ్చిదానందపూర్ణ శ - శ్వత్ప్రకాశ
తారకబ్రహ్మ శ్రీరామ - తత్త్వవేద్య
అస్మ దాచార్య రామచం - ద్రార్యవర్య! 1

నీదుమహనీయపరతత్త్వ - నిర్ణయంబు
సాంగముగ నేను మీకృపఁ - సంగ్రహించి
స్వానుభవ మార్గమున నుపా - సన మొనర్తు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 2

వివిధమాయాగుణాన్విత - విషయసంగ
సౌఖ్యభోగానురక్తులై - సకలజనులు
నీప్రభావంబు గన లేరు - నిక్కముగను
అస్మ దాచార్య రామచం - ద్రార్యవర్య! 3

పంచవింశతిభావంబు - మించి తనరు
ఘనత షడ్వింశతిస్వప్ర - కాశ మరయఁ
దరమె? నీకృప నొందని - నరుల కవని
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 4

జననమరణప్రవాహదు - స్సంకటంబు
వొరయకుండఁ దనర్చుసం - పూర్ణమోక్ష
సిద్ధి గల్గునె నీకృపఁ - జెందకుండ
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 5

జన్మసంతతిచే మున్ను - చాల విసిగి
నేఁడు భవదీయచరణస - న్నిధి వసించి
పరసుఖానందతత్త్వైక్య - పరుఁడ నైతి
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 6

విశ్వతోముఖ విశ్వాత్మ - విశ్వసాక్షి
విశ్వపూజిత విశ్వేశ - విశ్వరూప
విశ్వకారణ విశ్వరా - డ్విశ్వభరణ!
అస్మ దాచార్య రామచం - ద్రార్యవర్య! 7

ఎన్ని విధముల వివరించి - యెంచి చూడఁ
బరమపావన మైననీ - కరుణ లేక
యవ్యయానందపదసౌఖ్య - మరయఁ గలరె?
అస్మ దాచార్య రామచం - ద్రార్యవర్య! 8

అండపిండాండ బ్రహ్మాండ - భాండ మెల్ల
నిండి నిబిడీకృతంబై య - ఖండితముగ
మండితంబై వెలుఁగు ని - ర్మలచిదాత్మ!
అస్మ దాచార్య రామచం - ద్రార్యవర్య! 9

దీప్యమాన షడంబుజా - తీతమైన
సలలితసహస్రదళముల - సారసమునఁ
బూజ గావింతు నీపదాం - భోజములకు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 10

నిస్తరంగపయోరాశి - నెగడుభంగి
నలరునీయందు సకలచ - రాచరములు
వీచితతులగతిం దోఁచి - విశ్వ మయ్యె
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 11

నీవు నిర్మలమై యొప్పు - కేవలాత్మ
వైననీయందు జనియించె - జ్ఞానశక్తి;
యందుకతన జగద్రూప - మై వెలుంగు
దస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 12

సర్వభూతమయుండవై - సర్వరూప
ధరుఁడవై సర్వసంకల్ప - కరుఁడ వగుచు

విశ్వరూపంబుచే నొప్పు - శశ్వదాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 13

అఖిలవస్తువ్రజంబు నీ - యందుఁ దోఁచు
నఖిలవస్తువులందు నీ - వలరు దగుట
సగుణరూపుండ వనఁదగు - సర్వసాక్షి
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 14

సకల గుణములు సకలదృ - శ్యనివహములు
నీవు గావని భావించి - నిర్మలాత్మ
గాఁగఁ దలఁచినవారికే - కలదు సౌఖ్య
మస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 15

ప్రకృతిపురుషులకైవడి - వికృతవిశ్వ
దాకృతి వహించి బహువిధ - ప్రాకృతార్థ
ములకు మిగిలి యఖండమై - యలరుదేవ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 16

అలరు నీయం దధిష్ఠాన - మగునవిద్య;
యందు బింబితప్రణవమై - యది యకార
కన దుకార మకార సం - కలిత మయ్యె
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 17

విధి నకారంబునందు శ్రీ - విభు నుకార
మందు ధూర్జటిని మకార - మందుఁ బొడమఁ
జేసి మూర్తిత్రయాకృతిఁ - జెందియున్న
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 18

జలజగర్భుఁడు రాజసాం - శంభు, హరియు
సాత్వికాంశంబు, పార్వతీ - సఖుఁడు తామ
సాంశముం గాఁగ నియమించి - నట్టిదేవ
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 19

చెలఁగి సర్వప్రపంచసృ - ష్టిస్థితిలయ
కారకత్వాధిపత్యముల్ - గల్గి సర్వ
శక్తిమంతుండ వగుచు ని - శ్చలత నొప్పు
దస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 20

ఊర్ణనాభివిధంబున - నుజ్జ్వలముగ
నలరుచుండి సమస్తభూ - తాళి కెల్లఁ
దగ నుపాదానకారణం - బగుచిదాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 21

అఖిలపతి వగునీకు న - వ్యాకృతముగ
నమరునానందమయకోశ - మగు సమస్త
మైనభూతసమష్టి య - జ్ఞానవితతి
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 22

అరయ బ్రహ్మ పిపీలికా - ద్యంత మైన
జంతుతతు లవయవములౌ - జగదుదయల
యస్థితుల్ క్రియ లౌ నిగ - మార్థ మిదియ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 23

అలరు సత్వప్రధానమై - నట్టిమాయ
యం దధిష్ఠానశక్తిచే - నరయ నీవు
ప్రతిఫలింతువు ఘటజలా - భ్రంబుపగిది
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 24

జీవభావంబుగొని యవి - ద్యావివశత
స్థూలసూక్ష్మాంగవాస సం - కీలితమగు
విషయలోకాళి ప్రకటింప - వెలయునట్టి
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 25

మఱియుఁ బ్రాజ్ఞుఁడు నానంద - మయుఁ డనంగఁ
బారమార్థికుఁ డనఁగఁ జూ - పట్టి యెపుడుఁ

గారణశరీరవశసుప్తి - కరణి నొప్పు
దస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 26

బృహదవిద్యయుఁ దత్ర్పతి - బింబ మెలమి
నయ్యధిష్ఠానచైతన్య - మమరఁ గూడి
జీవుఁ డన నొప్పుఁ దత్పర - శివుఁడ వైన
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 27

మఱియు జీవున కానంద - మయసుసంజ్ఞ
క మగుతద్వ్యష్టి యజ్ఞాన - కారణాంగ
నటనము వహించి ప్రాజ్ఞుఁడ - నంగఁ బరఁగు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 28

అతిశయతమఃప్రధానమా - యాసమస్త
జంతుకోటి సమష్టి య - జ్ఞానసంవి
లసదవచ్ఛిన్న చైతన్య - లాంఛిత మగు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 29

మహదవచ్ఛిన్నచైతన్య - మహిమవలన
నారవగుణకనాకమై - యలరు దాన
మించి వెలుఁగువిరాణ్ణిర్ప్ప - పంచదేవ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 30

వియదవచ్ఛిన్న చైతన్య - విపులమహిమ
స్పర్శగుణకసమీరమై - సమత నొప్పు
దానికి విలక్షణంబౌ చి - దాత్మపూర్ణ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 31

మరుదవచ్ఛిన్యచైతన్య - మహిమవలన
రూపగుణకకృశాను వు - ద్దీపితముగ
నమరుఁ గాన విలక్షణం - బై వెలుంగు
దస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 32

వహ్న్యవచ్ఛిన్న చైతన్య - వశతఁజేసి
రసగుణకతోయమై సము - ల్లసిలు భూత
మున కతీతంబుగా వెల్గు - ఘనచిదాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 33

సలిలవచ్ఛిన్యచైతన్య - శక్తివలన
గంధగుణకధరిత్రి చొ - క్కముగఁ బొడమె
నరయఁ దన్మాత్రపంచభూ - తాంత మైన
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 34

అలరు సత్వగుణార్ధంబు - వలనఁ బొడమె
దిక్ప్రచేతోఽ నిలేనభూ - దేవతాళి
సంయుతజ్ఞానవిషయార్ధ - సాక్షియైన
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 35

శేషసత్వశకలసమ - ష్టిని జనించు
గ్లౌవిధీశ్వరక్షేత్రజ్ఞ - దేవతాన్వి
త చతురంతఃకరణ సమం - తరచిదాత్మ

అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 36
తన్నభోఽ ంతరజోగుణా - ర్ధప్రసక్తి
వలనఁ బొడముశిఖింద్రమా - భర్తృమృత్యు
ధాతృయుతకర్మవిషయాళిఁ - దగుల కలరు
దస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 37

శేషితరజోగుణసమిష్టి - చే విశిష్ట
విశ్వపతి విశ్వయోన్యజ - విజయదేవ
తాన్వితసమీరపంచకా - ద్యత్యతీత!
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 38

జ్ఞానకర్మాంతరింద్రియ - చయచతుర్ధ
శకమరుత్పంచకాన్విత - ప్రకటసూక్ష్మ

దేహ మగుదాని మిగిలి య - తీత మైన
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 39

సరవి నీవ్యష్టి సూక్ష్మాంగ - స్వప్నమునకుఁ
దైజసుం డభిమానియై - తనర సూక్ష్మ
దేహసుప్తి విశిష్టతఁ - దేజరిల్లు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 40

అట్టిపరమేశ్వరుఁడ వగు - నాత్మ వీవు
దలఁప హైరణ్యగర్భసూ - త్రాత్మకుఁ డన
జీవతతి కుపాస్యుండవై - చెలఁగునట్టి
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 41

సర్వభూతాత్మకుం డగు - సాక్షి వీవు
సర్వపరిపూర్ణుఁడవు నీవు - సచ్చిదాత్మ
నామరూపంబులును లేవు - నటన లేదు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 42

అఖిలగుణధర్మకర్మశూ - న్యాత్మ! లసద
ఖండఘనసచ్చిదానంద! - కల్పనాద్య
తీత! పూర్ణపరబ్రహ్మ! దేవదేవ!
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 43

సురుచిరసమష్టి కారణ - స్థూలసూక్ష్మ
తను వుపాధివిశిష్టత్వ - మునను నీవు
రమణ నవ్యాకృతుఁ డనఁ జొ - క్కముగ నొప్పు
దస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 44

మఱి హిరణ్యోదరుఁడు విరాట్పురుషుఁ డనఁగఁ
బ్రాణికోటి కుపాస్యుండ - వై చిదాత్మ
వై ప్రకాశించుపూర్ణద - యాంతరంగ!
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 45

చెలఁగి యజ్ఞానవశమున - జీవుఁ డనఁగ
నీశ్వరోపాసకుండై చ - లించునట్లు
దోపుదువు నీ వవిద్యాయు - తుండవౌయన
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 46

వెలయ జీవేశ్వరత్వ మ - విద్య విద్య
లందు శశవిషాణమును వం - ధ్యాతనూజు
గగనకుసుమంబునుం బోలి - కానుపించు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 47

రజ్జుసర్పభ్రమం బాసి - రజ్జు వెఱిఁగి
జీవభావంబు కడఁద్రోసి - కేవలాత్మ
గాఁ బరబ్రహ్మ నీయందుఁ - గలియునయ్య
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 48

కలశనీరదములను ద - ద్గతజలంబు
బయటఁ ద్రోసి నభఃప్రతి - ఫలము లేమి
జీవశివు లేక మగుఁబూర్ణ - భావమైన
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 49

మూఁడుత్రోవలనడుమను - ముఖ్య మైన
సరణి నేతెంచి ఘనసహ - స్రారశిఖర
మున విరాజిల నిను మోద - మునను గంటి
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 50

నీలతోయదమధ్యస్థ - నిర్మలప్ర
కాశ నిష్ఖండ పరనిర్వి - కార మగుచుఁ
దనరుపరమాత్మ నినుఁ బ్రమో - దమునఁ గంటి
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 51

ద్విదళచక్రంబునను మహో - ద్దీపితముగ
ననిలమానససంయుతం - బై వెలుంగు

పరమహంసతత్వం బనఁ - బరఁగు చుందు
వస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 52

పంచభూతములకు ముక్తి - పంచకమున
మించి తనరు త్రికూటమం - దంచితముగ
దీపిత ప్రత్యగాత్మస్వ - రూప మైన
యస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 53

అమలశశిమండలాగ్రమం - దమృతవృష్టి
గురియనచటఁ జతుష్పీఠ - గోపితాస
నమున విలసిల్లుచిత్కళా - ర్ణవపరాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 54

వరనదీత్రయసంగమాం - తరహిరణ్య
హర్మ్యమందున రత్న సిం - హాసనమున
సురుచిరంబుగ విలసిల్లు - పరచిదాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 55

నాదబిందుకళాగ్రపూ - ర్ణ ప్రకాశ
తను నిరంతర నిర్మలా - ద్వయనిరస్త
మగుచు వెలుఁగొందుఘనకేవ - లాత్మ వీవ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 56

అంతరత్రిపుటాత్మ సౌ - ధాంతరమున
సద్రుచిరహంసతూలికా - శయనమందు
నమృతకాంతావినోదోత్స! - వమున వెలుఁగు
దస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 57

పంచకోశవిలక్షణ - ప్రత్యగాత్మ
వై యవస్థాత్రితయసాక్షి - వై గురుండ
వై ప్రకాశించుసర్వదే - వాదిదేవ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 58

సర్వభూతాంతరాత్మక – సర్వరూప
సర్వతోముఖ సర్వాత్మ – సర్వసాక్షి
సర్వకారణ సర్వేశ – సర్వపాల
అస్మదాచార్య రామచం – ద్రార్యవర్య! 59

పంచవింశతితత్త్వప్ర – పంచమునకు
నంటి వెలుఁగొందు బ్రహ్మము – మింటిపగిదిఁ;
దలఁప నాబ్రహ్మ మీవయై – తనరుచుందు
వస్మదాచార్య రామచం – ద్రార్యవర్య! 60

అఖిలరూపంబు నగుచుఁ జ – రాచరాది
వస్తుతతికి వేఱగుచు స – మస్తలోక
ములను వ్యాపించి వెలుఁగొందు – ముక్తిదాత
నస్మదాచార్య రామచం – ద్రార్యవర్య! 61

నిఖిలగుణనామరూపక – నిర్ణయములు
సకలధర్మకర్మక్రియా – చరణములును
లేశ మైనను నీయందు – లేవు చూడ
నస్మదాచార్య రామచం – ద్రార్యవర్య! 62

సర్వదేశంబులందున – సర్వమైన
భూతములను జరాచర – వ్రాతమందు
నిత్యమై నిండి విలసిల్లు – సత్యమూర్తి
అస్మదాచార్య రామచం – ద్రార్యవర్య! 63

ఏకనాకము జగతి న – నేకవస్తు
సమితి సంగతి భిన్న రూ – పములఁ దోఁచు
న ట్లఖిలజీవగుణము లం – దలరుచుందు
వస్మదాచార్య రామచం – ద్రార్యవర్య! 64

ఘటజలప్రతిబింబయు – గ్మంబునకు వి
లక్షణత నొప్పు కలశాంత – రిక్ష మరయ

నది మహాకాశ మగు; నట్టు - లరయుచుందు
వస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 65

కడఁగి కారణస్థూలసూ - క్ష్మంబు లనఁగ
నతులితప్రత్యగాత్మను - హాత్మ లనఁగఁ
దనరునద్వయపరిపూర్ణ - తత్త్వ మీవె
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 66

అలరు వ్యష్టిసమష్టి దే - హములఁ బ్రకృతి
పురుషులను జీవశివుల సం - పూర్ణ దృష్టి
నరసి నంతట నేకమై - యలరుచుండు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 67

సద్వివేకత వీక్షించి - సమరసైక్య
పరత దీపింపఁ బరమాత్మ - ప్రత్యగాత్మ
భేదహర మైనయద్వయా - భిన్నపూర్ణ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 68

మకుటమండల కేయూర - మహితహార
నామరూపంబులం ద్రోచి - హేమ మొక్క
టని విలోకించినట్లు ని - న్న రయవలయు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 69

ఘటగృహంబులఁ ద్రోచి త - ద్గతనభంబు
నేక మని కాంచినట్లు జీ - వేశ భేద
మును నిషేధించి దృగ్బ్రహ్మ - మన వెలుంగు
దస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 70

బహుళతరకార్యకారణో - పాధియుగళ
మును దొలంగినజీవేశు - లును దొలఁగుదు
రంతఁ బరిపూర్ణచైతన్య - మగుదు వీవె
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 71

వ్యష్టికాయాద్యవస్థాత్ర - యమున విశ్వ
తైజసప్రాజ్ఞనామచై - తన్య మైన
త్వంపదమునకు వాచ్యార్థ - తత్వ మీవె
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 72

పరcగ ముమ్మేనులను మూc డ - వస్థలందుc
దనరుసాక్షికూటస్థచై - తన్యమైన
త్వంపదమునకు లక్ష్యార్థ - తత్వ మీవె
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 73

ఆసమష్టిశరీరత్ర - యంబునందుc
దగ నవిద్యాన్వితేశచై - తన్య మైన
తత్పదమునకు వాచ్యార్థ - తత్వ మీవె
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 74

అద్వయానంతసత్యస్వ - యంప్రకాశ
మహితదృగ్బ్రహ్మచైతన్య - మాత్రమైన
తత్పదమునకు లక్ష్యార్థ - తత్వ మీవె
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 75

ఒక్కగతి నొక్కచో నుండు - నొకని వేఱు
గతిని వేఱొక్కచో నుండc - గాంచినంత
నతc డితం డని యన్నట్టు - లైక్య మాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 76

ఇది జహదజహల్లక్షణం - బి ట్లవిద్య
యనెడుమిథ్యాంగభూతంబు - లైనయుభయ
వాచ్యరూపంబు గాక య - వాచ్య మగుదు
వస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 77

ద్వివిధలక్ష్యార్థయుక్తసం - దీప్యమాన
మైనచైతన్యముల కైక్య - మరసి చూడ

'నసి'పదార్థంబు నీ వౌదు - వాత్మరూప
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 78

తత్వమస్యప్రమేయస - త్యప్రకాశ
నిత్యనిర్మలనిర్వాణ - నిష్కళంక
పరమపరిపూర్ణనిర్గుణ - బ్రహ్మతత్వ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 79

గగనమందున నీలంబు - కరణి రజ్జు
వం దహిభ్రమరీతి నీ - యందు నిఖిల
జీవమయమై ప్రకాశించుఁ - జెలఁగి విశ్వ
మస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 80

అరయ మృగతృష్ణలో జల - మట్టు లజ్ఞ
వశత నీయందు సవికల్ప - వస్తువితతి
విశ్వరూపంబుచే నొప్పు - శశ్వదాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 81

అరయ జీవుఁ డజ్ఞానమా - యావివశతఁ
బుడమిఁ బుట్టి జీవభ్రాంతి - పోయినంత
స్వస్వరూపజ్ఞుఁడై వెల్గు - సర్వసాక్షి
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 82

రజ్జువందు సర్పభ్రాంతి - రహిత మైన
రజ్జు వైనట్లు జీవుఁ డ ౯ - భ్రాంతి దొలఁగ
నద్వయాఖండపరిపూర్ణుఁ - డై వెలుంగు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 83

తాను దేహేంద్రియప్రాణ - మానసాది
దృశ్యదృగ్భ్రమరహితుఁడై - దృగ్విలక్ష
ణావ్యయానందపరిపూర్ణుఁ - డై వెలుంగు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 84

సలలితంబుగఁ బంచకో - శంబు లాత్మ
యని గణింతురు గొంద ఱ - త్యజ్ఞవృత్తిఁ
బరమశుద్ధుండ వైనని - న్నెఱుఁగ లేక
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 85

పంచభూతంబులఁ విలో - కించి కొంద
ఱాత్మగాఁగ నెఱుంగుదు - రంచితముగ
మూఢులై కాంచనేర రీ - గూఢభావ
మస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 86

శ్రవణకరణంబుచే సర్వ - శబ్దములను
దిరముగా విభజించుచోఁ - దెలియఁబడిన
తెలివి యగు దీవు తెలివికిఁ - దెలవి యగుదు
వస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 87

విరివిగాఁ ద్వగ్విషయముచే - వివిధమైన
స్పర్శగుణముల నెల్ల వి - మర్శ నెఱుఁగు
నట్టియెఱుకకు నెఱుకయౌ - నవ్యయాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 88

అక్షికరణంబుచే సర్వ - మైనరూప
ముల విమర్శించు తెలివికిఁ - దెలివి యైన
తెలివి వడసిననిత్యని - ర్మలపరాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 89

మహిని జిహ్వేంద్రియముచే స - మస్తమైన
రసముల వివేకవృత్తి నే - ర్పరచి యెఱుఁగు
నెఱుకచే నెఱుకఁ దొలంగు - పరమపురుష
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 90

నాసికేంద్రియమునను నా - నాపరీమ
ళముల వేర్వేఱ గుర్తించి - క్రమ మెఱింగి

తెలియు తెలివియే సత్యకే - వలపరాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 91

ఉదయనాశస్థితులు లేక - యొక్కరీతి
సర్వసంభవ మైన సం - క్షయము లైన
నక్షయంబై వెలుంగున - వ్యయపరాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 92

ఏకమై నిర్వికారమై - ప్రాకటముగ
నిర్వికల్పనిరంజన - నిష్ప్రపంచ
నిరుపమాననిరాకార - పరత నొప్పు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 93

అవ్యయాఖండ కేవలా - ద్యంతరహిత
నిర్విశేష నిరాలంబ - నిర్విచార
నిర్మల నిరస్తనిస్తేజ - నిష్ప్రమేయ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 94

నిర్మలానందవారాశి - నిండిపరఁగు
మారుతతరంగములరీతి - మానసేంద్రి
యాదిసర్వప్రపంచమై - యలరుచుందు
వస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 95

భూషణము లెల్ల హేమమై - పొసఁగునట్లు
ప్రాణమానసకరణప్ర - పంచ మెల్ల
నీవయై యొప్పుచుందువు - నిక్క మింత
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 96

లేనివిశ్వం బవిద్యయు - లేనె లేవు
పూని యీనిశ్చయము గల - పురుషులకును
బ్రకృతియావరణము గాదు - పావనాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 97

ఘటము నావరణం బైన - ఘటనభం బ
నఖ మహన్నభ మన నొప్పి - న ట్లుపాధి
యావరణమున నాత్మ య - నాత్మ యయ్యె
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 98

మఱి ఘటము దొలంగిన నభో - మాత్రమైన
గతి నజాండావరణము ని - ర్గతము గాcగ
నట నిరావరణం బందు - నైక్య మగుదు
వస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 99

చూపులకుc గానరానిది - రూపులకును
దలcపులకు నందనిది యెట్లు - దలcపరాక
పరమమై పూర్ణ మైన దా - బ్రహ్మ మీవె
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 100

వినదు ముట్టదు సేయదు - కనదు చనదు
రాcకపోcకల వర్ణింప - రా ద భేద
మై యఖండమై యలరుబ్ర - హ్మంబ వీవె
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 101

నిరుపమాన నిరాకాశ - నిర్గుణాత్మ
నిర్విశేష నిరాధార - నిశ్శరీర
నిష్కళ బ్రహ్మ నిష్కోశ - నిర్నినాద
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 102

అనుపమానప్రభావ బా - హ్యాంతరాత్మ
నిర్మలానంద నిగమోప - నిషదతీత
నిర్గుణబ్రహ్మ నిస్సంగ - నిశ్చలాత్మ
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 103

అచలమై తనరారునీ - యందు నరయ
సచలితాంబుజగర్భాండ - సంఘ మెల్లc

బుట్టలేదు పిఱుందను - గిట్టలేదు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 104

రాకపోకలు లేక ని - రంతరంబు
నేకమై యుండు నీయం ద - నేక మగుచు
నేమి వచ్చెను గ్రమ్మఱ - నేమి పోయె?
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 105

అరయ మున్నీటిలోపల - నంబుచరము
లెన్ని పుట్టినఁ గిట్టిన - నెఱుఁగనట్టు
లెఱుఁగ దీవిశ్వమును బయ - లించుకైన
న స్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 106

ఎఱుక జాగ్రదవస్థయు - నెఱుక స్వప్న
మెఱుకె సుప్తియుఁ దుర్యంబు - నెఱుక సర్వ
మెఱుకఁ ద్రోచిన సుజనుల - కేమి లేదు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 107

వెలయు సచరాచర మగు నీ - విశ్వ మెల్ల
నెఱుక యం దుద్భవిలెఁ బోవు - నెఱుకయంద
బయలు కీజాడ యేమియుఁ - బట్టలేదు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 108

లేనిగుర్తు ప్రపంచంబు - లేనిబట్ట
బయలులో నున్నయట్లు దాఁ - బరఁగి తోఁచె
నెండమావులనీ రని - యెఱిఁగినట్టు
లస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 109

వసుధ వంధ్యాకుమారుని - పగిది; నభ్ర
సుమముకైవడి; రజ్జుస - ర్పము తెఱంగు
శశముకొమ్మట్లు బయలందు - నెసఁగుఁ దెల్వి
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 110

లేనివంధ్యాతనూజుఁడు - లేనిశశవి
షాణ మున్నటులం దోఁచి - లేనియట్లు
లేనియెఱుకయు లేక వి - లీన మయ్యె
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 111

ఒకటివలపల బిందువు - నుంచినపుడు
పెరుగు; దానినే దాపలఁ - బెట్ట లెక్క
మిథ్య యగు; నొక టుండియుఁ - దథ్య మింత
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 112

అప్పుదీఱినఁ బైదాని - యట్లు బట్ట
బయలు గని తాను గలిగియుఁ - బరఁగఁ దెల్వి
తనకుఁ దా నేమి లేదాయెఁ - దత్షణమున
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 113

తరణియందున లేనిదే - తమము వచ్చి
యినుని కాంతిఁ గనుంగొని - యేగినట్లు
బయలు పొడఁగాంచి - గుర్తెడఁ - బాసి పోవు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 114

కలయు మేల్కొనఁ గలలో వి - కల్ప మెఱుక
గలిగియుండినఁ బరికింపఁ - గానరాని
పగిది గుర్తుండి లేదాయె - బయలు గాంచి
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 115

ఇనుఁ డెఱుంగునె తిమిరంబు - నెంచిచూడఁ
బుట్టుగిట్టుల రాపాడు - నట్టిగుర్తు
నెఱుఁగకుండును బరిపూర్ణ - మేవిధమున
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 116

పొంద దేమిటి కందదు - డెందములను
నందు నిందున ననరాక - సందుసందు

నంది యందక నిండియు - న్నట్టిబయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 117

పుట్ట దెన్నఁడు గిట్టదు - చట్టురీతి
కొట్టుతిట్టు లెఱుంగదు - గుర్తు దెలియ
దట్టి దిట్టిది యనరాని - బట్టబయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 118

పట్టపస లేదు దేని చేఁ - బట్టువడదు
వట్టిమాయల కెన్నఁడు - వశము గాదు
వట్టి దిది గట్టి దిది చూడ - బట్టబయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 119

కా దవిద్యయు విద్యయుఁ - గాదు ప్రకృతి
పురుషులును గాదు సాక్షిత్వ - పూర్ణములును
గాదు కా దున్న దేమియుఁ - గానిబయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 120

కాదు సగుణంబు నగుణంబు - గాదు నిర్ద్వ
యద్వయంబును గాదు చ - లాచలములు
గాదు కా దన్న దెన్నఁడు - గానిబయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 121

జ్ఞానమజ్ఞానమును లే వ - ఖండఖండ
బంధమోక్షము జీవేశ - భావ మరయ
లేవు లేనివి తనలోన - లేనిబయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 122

రాని దేమియుఁ గానిది - పోని దేమి
లేని దానికిఁ బరికింప - రాని దదియు
తాను నే నన దే మన - రానిబయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 123

లేని యెఱుక ప్రపంచము - లేనినేర్పు
దెలిసినప్పుడె తానెయై - తేజరిల్లుఁ
బరఁగఁ జూపట్టు నీయుత్త - బట్టబయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 124

వాక్కు కందదు మనసుకుఁ - జిక్కఁబోదు
చేతలకుఁ బట్టువడదు వీ - క్షింపరాదు
విశ్వమంతయుఁ దానెయై - వెలుఁగుబయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 125

సర్వభూతంబులం దోచు - సర్వభూత
ములకు వేఱుగా నుండు ని - స్తులము బయలు
నిఖిలము నశించుఁగాక తా - నిలిచియుండు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 126

అఖిల విశ్వంబు దనరూప - మైనయదియుఁ
దలఁప నేమియుఁ గాకుండఁ - దనరునదియు
నైనబయ లిట్టిదని చెప్ప - నలవి యగునె
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 127

మొనసి మువ్మూర్తులకుఁ దాను - మూల మగుచు
విశ్వశకటంబు నడుపుచు - విశ్వమునకుఁ
దనకు సంబంధమే లేక - తనరు బయలు
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 128

సూనృతమహావచనసత్ప్ర - సూనవితతి
మాల్యముగఁ గూర్చి విభజించి - మఱి సమర్ప
ణంబు చేసితిఁ గైకొని - నన్నుఁ బ్రోవు
మస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 129

పులహరికులాబ్ధిచంద్రుఁడై - పొందు మీఱ
నస్మదాచార్య శతకంబు - ననువుపఱచి

పీరుదాసుండు రచియించెఁ - బ్రేమ వెలయ
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 130

శ్రీద భద్రధరాధర - శిఖరమందు
నలరురామపరబ్రహ్మ - మస్మదార్య
దేశికుండై పరాత్పరుఁ - దెలిపె నట్టి
అస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 131

ఈశతకముం బఠించిన - నెలమి విన్న
వ్రాసినను సిరి మోక్షంబు - వసుధఁ గలుగుఁ
గాన నాచంద్రరవితార - కముగ నెసఁగు
నస్మదాచార్య రామచం - ద్రార్యవర్య! 132

ఓం శాంతిః శాంతిః శాంతిః

-: సమాప్తం :-

తత్త్వసంగ్రహము

కృత్యాదికము

శ్రీరామప్రభుపాదపద్మ యుగళీ - సేవాభిలాషుండనై
యారాధింతు నిరంతరం బఖిలభూ - తాంతర్బహిర్వ్యాప్తవి
స్ఫారంబై యచలంబునై వెలుఁగుశ - శ్వచ్చిత్స్వయంజ్యోతియా
త్మా రామప్రభుఁ డైనభద్రగిరి రా - మస్వామి నన్ బ్రోవుతన్.

పాయక శౌరివక్షమున - భాసిలునట్టిరమాలలామయున్
గాయజవైరియర్ధతను - కాంతి వహించినశైలకన్యయున్
దోయభవాసనాననము - దూకొని రంజిలువాగ్వధూటియున్
శ్రీయుఁ జిరాయువున్ సకల - సిద్ధులఁ గూర్మి నొసంగిప్రోవుతన్.

తారకనామమంత్రజప - తత్పరుఁడై నిరతంబు భక్తి దై
వాఱఁగఁ దన్నుఁదా మఱచి - బాహ్య మెఱుంగక నిర్వికారుఁడై
వారక రామనామమధు - పానవిలోలతఁ జిక్కి సొక్కుసా
మీరి ననున్ గృపాపరత - మించి యభీష్టము లిచ్చి ప్రోవుతన్.

మోదకహస్తునిఁ బరమా
హ్లాదుని విఘ్నావనీధ - రౌఘశతారున్
వేదార్థోపనిషత్ర్పతి
పాదకు నీశ్వరు గణాధి - పతి నర్చింతున్.

వ్యాసనారదవాల్మీకి - వామదేవ
జనకసూతవిశ్వామిత్ర - సనకధౌమ్య
శుకవసిష్ఠాదిసంయమి - ప్రకరములను
నెమ్మి భజియింతుఁ దత్త్వమ - నీషఁ గోరి.

ఘనసంస్కృతాంధ్రకవులను
వినుతించియు భాగవతుల - వేడి యజస్రం
బనఘు లగునార్యులను మదిఁ
గొనియాడెద నిష్టసిద్ధి - కుశల మెలర్పన్.

పరిపూర్ణనిర్గుణ - బ్రహ్మచైతన్యప్ర
భాసితుఁ డుపనిష - ద్బ్రహ్మగురుఁడు
తత్కృపాపాంగసం - దర్శనలబ్ధుండు
రంగరాజార్యులు - రమణ దనరెఁ
దద్గురుపాదచిం - తాతత్పరుఁడు ధాత్రి
లలితచిట్టెంశెట్టి - లక్ష్మణార్యుఁ
డాగురుసుప్రసా - దాఖండఘనసచ్చి
దానందమయుఁడు శే - షార్యతిలకుఁ

డామహాత్మునికరుణాక - టాక్షమునను
రమ్యతరరాజయోగసా - రము గ్రహించి
స్వస్వరూపానుసంధాన - సరణి దెలిపి
ప్రకటముగఁ గూర్తుఁ దత్వసం - గ్రహము నేఁడు.

అని యి ట్లభీష్ట దేవతా ప్రార్థనంబును బరమభాగవత కీర్తనంబును సంస్కృతాంధ్రకవివందనంబును గావించి నాయొనర్పం బూనిన తత్వసంగ్రహంబునందుఁ దొలుదొల్త మద్గురువంశ చరితానుక్రమం బభివర్ణించెద-

నేతువు మొదలుగా - శీతశైలముదాఁక
వాసి కెక్కినధరా - భాగమునను
ధర్మప్రపూర్ణవి - దర్భ దేశమునందు
సంతతశ్రీవిలా - సమున మించి
వన్నె మీఱినసత్య - భామాపురంబులో
నెలకొని కీర్తికి - నిలయ మగుచు
భూసురాద్యన్వయ - పుంజంబులందున
సత్పుణ్యలక్ష్మీప్ర - సన్న దివ్య

వైభవంబులఁ జెన్నొందు - వైశ్యకులము
ప్రాభవంబున నూటయి - బ్బంద్రుగోత్ర
ములను నుతికెక్కి శ్రీమించి - ముఖ్య మగుచు
సూర్యకులగోత్ర మలరు వి - స్ఫూర్జితముగ.

రమణీయసూర్యకులగో
త్రమును బవిత్రం బొనర్చి – తనరె ధరః శ్రీ
జమిలిసదన్వయ మబ్ధిని
హిమథామునికరణి గురుకు – లేంద్రుం డొదవః.

జమిలిసదన్వయంబునను – జన్మము నొందిన వారిలోపలః
విమలచరిత్రుఁడుః ఘనవి – వేకధనుండు మహాగుణాఢ్యుఁడుః
గుముదవనాళికిః బ్రియస – ఖుం డగుచందురుఁ డుద్భవించునా
క్రమమునసంభవించిగురు – కాంతివహించెను గూనయాఖ్యుడుః.

ఆకూనయాఖ్యునకు నెం
తోకౌతుక మెసఁగ సద్వ – ధూమణి వరల
క్ష్మీకర యగునచ్చమ్మ కుఁ
బ్రాకటముగఁ – బోలిశెట్టి – బాళి జనించెః.

ధృతికిః భర్మనగేంద్రతుల్యుఁ డగుఁ గీ – ర్తిన్భద్రశుంభద్గుణో
న్నతికిః భోజుఁడనః జెలంగు మఱి దా – నఖ్యాతికిః గర్ణుఁడౌ
స్థితికిః మించుఁ గుబేరునిః ఘనతర – శ్రీవైభవోపేతసం
గతికిఃశ క్రుఁడనః వెలింగె రవిసం – కాశుండు పోలాఖ్యుఁడుః.

ఆపోలయ్యయుబుట్టెమాంబయనుభా – ర్యన్గూడి యింపొందహృ
ద్దీపప్రౌఢిని మున్ను తద్దశరథా – ధీశుండు గన్నట్లు ని
ష్పాపైకవ్రతు లార్యసేవకులు స – ద్భక్తిప్రపూర్ణుల్ మహా
నైపుణ్యుల్ నలమంద్రు పుత్రులను స – న్మార్గసితింగాంచెఁదాః.

అందు –

సుగుణస్తోముఁ డుదారశీలుఁడు యశ – శ్శోభాదిగంతుండు శాం
తగరిష్ఠుండు మహాగుణాఢ్యుఁడు మనో – ధైర్యప్రభూతుండు దా
భగవద్భక్తుఁడు సాహసాదికదయా – భావుండు మేధావి దే
వగురోర్వీసురపాదసేవకుఁడు దె – ల్పః బిచ్చయాఖ్యుం డిలః.

గురుసౌజన్యవదాన్యచిత్తుఁడు గత - క్రోధుండు కారుణ్యభా
స్వరసద్భద్రగుణాకరుండు బుధవి - శ్వాసుండు సన్మాన్యసుం
దరలావణ్యకళాధురంధరుఁడు నౌ - దార్యప్రశీలుండు హృ
త్పరిపూర్ణుండు ద్వితీయనందనుఁడు సు - బ్రహ్మణ్యనాముండొగిన్.

పరమజ్ఞానవివేకసద్వినయసౌ - భాగ్యప్రపూర్ణుఁడు భా
సురసత్కీ ర్తి దిశావృతుండు కనక - క్షోణీధరేంద్రాభ సు
స్థిరధీరుండు మహామనీషి సకల - శ్రేయస్కరుం డిందిరా
వరసేవాపరుఁ డాతృతీయజుఁడు చె - ప్పన్ లక్ష్మణాఖ్యుండొగిన్.

సకలాగమోపని - షత్సారసంగ్రహ
సదమలజ్ఞానల - సద్వివేకి
యనుదినస్వాభావి - కాఖండసచ్చిదా
నందాపరోక్షని - ర్నాదశుద్ధ
బుద్ధనిరాలంబ - పూర్ణపరబ్రహ్మ
తత్వతత్పరనిజాం - తర్మనీషి
సుశ్లోకచరితుండు - సుగుణవితానుండు
శాంతశ మదమాది - షట్కయుతుఁడు

సలలితాష్టాంగయోగాది - సాధకుండు
సదమలాత్మసమాధిని - ష్ఠాగరిష్ఠుఁ
డార్యనుతుఁడు చతుర్థని - జాత్మజుండు
శేషయార్యుం డనంగఁ బ్ర - సిద్ధి కెక్కె.

అశేషదేశికేంద్రున
కే శిష్యుఁడ నగుచు సేవ - లింపుదలిర్పన్
జేసి సతము తన్మహదుప
దేశంబున బ్రహ్మనిష్ఠ - ధీరతఁ గంటిన్.

తొల్లి బ్రహ్మ నారద - దునకు నాత్మజ్ఞాన
మెఱుఁగఁ బల్కినట్టు - లెఱుఁగ నాకుఁ

బరమగురుఁడు దెల్పు - పద్ధతి వినిపింతు
సంగ్రహించి తత్వ - సంగ్రహంబు.

ద్విపద

శ్రీరామతత్వవి - శేషంబు దెలియఁ
గోరినవాఁడు స - ద్గురుపాదసేవ
నమ్మికతోఁ జాల - నాళ్ళు గావింప
నెమ్మి ఁ గటాక్షించి - నెనరు దీపింపఁ
జెలఁగి పద్మాసనా - సీనునిం జేసి
తొలిజన్మ కర్మంబు - దొలఁగ నాతనికి
నౌదల దక్షిణ - హస్తంబుఁ జేర్చి
మోదంబుతో నిట్లు - బోధించు గురుఁడు
నీవు భూమియుఁ గావు - నీ రగ్ని గాడ్పు
గావు నభంబును - గా వింద్రియములు
గాయంబు ప్రాణముల్ - గావు మనంబు
మాయావికారముల్ - మఱియుఁ గా వరయ
నిన్నింటి నంటక - యేకమై వెలుఁగు
సన్ను తపరమాత్మ - సాక్షివి నీవు
నిన్ను నీ వెఱుఁగుటే - నిత్యమోక్షంబు
పన్ను గా భావించు - పద్ధతి నీకుఁ
గ్రమముగా నెఱిఁగింతు - ఘనతత్వబోధ
విమల మౌను మనంబు - వేడ్కతో వినుము;
సాధనసంపద్వి - చారఘనుండు
బోధకర్హుం డగుఁ - బుణ్యచారిత్ర!
బ్రహ్మంబు నిత్య మీ - ప్రాకృతం బైన
బ్రహ్మాండ మెల్ల న - శ్వర మంచు మదిని
మొనసి భావించుటే - మొదటి సాధనము
విను మైహికము లైన - విషయసౌఖ్యముల

నమరలోకమున రం - భాదిభోగముల
భ్రమలంచు వమనాశ - నము నిచ్చగింప
కుండినక్రియఁ గోర - కుండుటే మఱియు
రెండవ సాధన - రీతి పాటింపఁ
బొసఁగ బాహ్యేంద్రియం - బుల నిగ్రహింప
నెసఁగు దమం బన - నెలిమితో నంత
రింద్రియంబుల నిగ్ర - హించుటే శమము
సాంద్రత సర్వోప - శాంత్యుపరతియు
సుఖదుఃఖములకు నో - ర్చుటయుఁ దితిక్ష
ముఖలక్షణంబు లి - మ్మగఁ గల్గియుంట
వివరింప నిదియు మూఁ - డవసాధనంబు
దవిలి తాపత్రయ - దవవహ్నిఁ గ్రాగి
గ్రుచ్చు లార్గుఱు వెంట - మునుకొని తరుమ
విచ్చలవిడిఁ బాఱు - విధమునం దోచి
కాఱుటడవిని వ్యా - ఘ్రంబు పైకొనఁగ
మీఱినభయముతోఁ - బాఱుచందమున
నింతయుపద్రవం - బేక కాలమున
మంతనంబునఁ బొంది - మఱి యార్తితెంపు
నినుమడింపఁగ దేశి - కేంద్రుని పాద
వనజాతములఁ గొల్చు - వాంఛయుం గలుగఁ
గనుఁగొన నిదియు నా - ల్గవసాధనంబు
విను మీచతుష్టయం - బను వొప్పఁ గలిగి
తనమూల మెట్టిదో - తలపోయవలయుఁ
దనువు హృషీకసం - తానంబు మాయ
మరి శుక్లశోణిత - మయ మైన తనువు
పరికింప మలమూత్ర - పలలాస్థిరోమ
జాలకూపమ్ము న - సహ్యంపుఁగొంప
మూలమాలోకింప - ముట్టంటుబోఁకి

పుట్టిన దేహముల్ - గిట్టుటకొఱకె
గిట్టుట క్రమ్మఱc - బుట్టుటకొఱకె
కాని నిల్కడ యెందుc - గానంగలేము
పూని యీసంసార - భోగంబులందు
నెద్ది నిత్యం బని - యెన్నంగcదగును?
దద్దయు నేక్రియc - దలcచి చూచినను
నరుచియౌ విత్తమ - హంకృతి మనసు
మతి యాశ వపువు కో - మలబాల్యయౌవ
నము లతివలు వార్ధ - కమును గాలమును
దమి నిట్టివస్తుసం - తతిని భావింప
నేవి మేలని సంగ్ర - హింపంగcదగును?
వావిరి వివిధచిం - తావితానములc
బెనcగొన్న వట్టిదం - ధన మైనధనము
వినుము దుర్వృత్తికిc - బెట్టినపేరు
మద కారణము లోభ - మయ మవివేక
సదన మాపదల కా - శ్రయము దుర్వ్యధల
కుదు రగుదుస్సంగ - కుటిలవర్ధనము
తదుపరి కర్మ బం - ధన మిట్టిధనము
తాపత్రయాగ్ని కిం - ధన మైనధనము
కోపమూలంబుగాc - గొమరొప్పుధనము
పరనింద నొందని - బహుళ భాగ్యుండు
మరి తన్ను c బొగడని - మహితశూరుండు
జనులc జక్కగc బ్రోచు - జనపాలకుండు
గనుcగొన భువిలోనc - గన్పించు టరుదు
చిత్త మెన్నcగ మహా - చింతాభరంబు
రిత్తకోరికలతో... మత్తిల్లుచుండు
నాయు వస్థిరము మ - హా పేలవంబు
తోయజాగ్రస్థిత - తోయకణంబు

సరణి విద్యుల్లతా - చలనంబుభంగిఁ
బొరి నీటిపైఁ దోచు - బుడగలరీతి
బహుస్వల్పకాల మీ - బ్రదుకులు చూడ
మహి మురియుదు రల్ప - మతు లైననరులు;
విను మహంకారంబు విధ - మెట్టిదనిన
ఘనమోహమునఁ బుట్టి - కడిమిఁ బెంపగుచు
నేను నాయది యని - నేను మే మనుచు
బూని పైకొని మీఱి - పోవుచునుండు
నెనసి యహంకార - మెందాక వృద్ధిఁ
దనరు నందాక నె - క్కొను నాశ మీఱి
జలదబృందము మింట - సాంద్రమై తోప
సలలితకుటజమం - జరి విజృంభించు
తెఱగున దుర్దోష - దృష్ట మైనట్టి
నిరసనచిత్తంబు - నిజగురుసేవఁ
గోరక తిరుగును - గుటిలప్రవృత్తి
దూరదేశం బైన - పారంబు లేక
యూరక యిల్లిల్లు - నొగిఁ దిరుగాడుఁ
గాని సజ్జనులను - గలియంగఁ బోదు
హానికార్యము లైన - నత్యర్థ మనును,
వెనుకముం దరయక వెట్టిశ్వానంబు
ననువున నెట్టిచో - టైన లేశంబు
ఫల మొందలేదు గొ - ప్పగ నిధు లొంది
యలరుచుండిన హృద - యమ్మునఁ దృప్తి
పొందదు ధరనుండి - పొసఁగఁ బాతాళ
మొంది యచ్చటనుండి - యుర్వికి మఱలుఁ
గ్రూరరజ్జువిశిష్ట - కూపకాష్టంబు
తీరున మన మిట్లు - దిరుగుచునుండు
నామనంబునఁ దృష్ణ - యావిర్భవించుఁ

గామాంధకార మె - క్కస మౌచుఁ దోప
దానిలో దోషముల్ - దగఁ బుట్టుచుండు
నానావిధములు పుం - ఖానుపుంఖమ్ము
లరయ సంసారదో - షానేకతతులు
మఱి తృష్ణయే దీర్ఘ - మని పెద్ద లందు
రంతఃపురములోని - యధివున కైన
నెంతైన సంకట - మెనయంగఁ జేయుఁ
గానఁ గఱకుకత్తి - కంటెను నాయ
సానలంబునకంటె - నశనిహతికంటె
బహుదారుణంబౌచుఁ - బరఁగు నీతృష్ణ
మిహిరబింబము నాక్ర - మించిన రాహు
వన వసియించి పా - యకను వేధించుఁ
గనకాద్రితుల్యు నై - నను శూరునైన
విదిత మింతయుఁ దృష్ణ - విడువంగవలయు
నది దొఱంగినవాఁడె - యనఘాత్ముఁ డరయఁ
జీము నెత్తురు గ్రంధి - చిదుకుచునుండు
సామూలచర్మమాం - సస్నా యుమజ్జ
ములయందుఁ బెన్నర - ములచిక్కు లల్లి
మలమూత్రముల నిండి - మాగుచునుండు
మిగుల వికారధ - ర్మి యగుదేహంబు
తగఁ దాపరోగని - ధానంబు చూవె
యీచెడ్డవపువుల - కెందు సుఖంబు?
నీచపుబాముల - నిండారుడొక్క
ముదిమి కాలం బైన - ముదిమితో నొప్పుఁ
గదిసి పక్వం బైనఁ - గాలంబు నొందుఁ
బేదవానికి నైనఁ - బృధివిపతి కైన
నాదట సమము దే - హాదుల కిట్లు
సహజంబు లవి యింద్ర - జాలంబు వారి

వహపంక్తి విద్యుదా - వళియట్టు లస్థి
రములు విధ్వస్తగే - హములు గళేబ
రముల కాసింతురు - విమతులౌ జనులు
బాల్యంబునం దాస - పట్టుగాఁ దగిలి
లౌల్యభావము దుర్బ - లము దైన్యజాడ్య
మతియు నవాచ్యంబు - మఱి యజ్ఞవృత్తి
యతినిద్ర మూత్రమ - లాన్వితాంగుండు
దన్నుఁ దా నెఱుఁగక - తన్నుకొంటయును
గ్రన్న నఁ గదలిపోఁ - గాళ్ళును రాక
గురుజనశిక్షల - కుం జాలఁ గుంది
యెరియుచు నీరీతి - నెన్న ఁగారాని
యిడుమలఁ గుడుచుచు - నిటు బాల్యదశను
గడపు నిం దింతసు - ఖం బేమి గలదు?
పుడమిఁ బుట్టినదాది - పొలియునందాక
గుడుచుచుండును నిట్టి - యిడుమ లన్నింటి
నెప్పు డీతనువున - కెటులఁ జూచినను
దిప్పలు పొందుచుఁ - దిరుగంగవలసె
నెక్కడి తలిదండ్రు - లెక్కడి బిడ్డ
లెక్కడి సోదరు - లెక్కడి భార్య
లెక్కడి బాంధవు - లెక్కడి మిత్రు
లెక్కడి సంపద - లెక్కడి గృహము
లెక్కడి విభవంబు - లెక్కడి భోగ
మెక్కడి సంతోష - మెక్కడి సుఖము
తాను బోయెడివేళఁ - దనవెంటఁ దుదకు
మేలైన రాఁబోదు - మేదినియందు
ముప్పునఁ గఫవాత - ములును బైత్యంబు
గప్పినవేళను - గాబరాపడుచు
దిక్కుదోచక చాల - దీనత నొంది

చిక్కుచు నింద్రియ - స్మృతి దప్పువేళ
శమనుకింకరు లంకు - శంబుల నొంచి
శ్రమపెట్టి కాలపా - శంబులఁ గట్టి
కొనిపోవు వేళ ది - క్కులు పాఱఁజూచి
వెనుక ముంగలఁ దన - వెంట నెవ్వారు
రారైరి దిక్కెవ్వ - రా దేవ యంచు
బోరున విలపింపఁ - బొరికాలభటులు
గదలచే మోదుచుఁ - గరవాలములను
జదుపుచు నిలువునఁ - జంపివేయుచును
శూలంబులను గ్రుచ్చి - సురియల మొత్తి
నేలం బడంగూర్చి - కాలఁ దన్నుచును
నివిమొద లైనట్టి - యిడుమలం బెట్టి
తవిలి బాధింపంగఁ - దల్లడిల్లుచును
సుడివడి మతిదప్పి - సొమ్మసిల్లఁగను
గడువడిఁ గొంపోయి - కాలునానతిని
కారవం బనుమహా - నారకంబునను
వారక పడఁద్రోయఁ - బడరానిబాధ
లనుభవించెద రిదే - యైహికఫలము
తను వెత్తుటయె రోఁత - తలపోసిచూడ
సారహీనం బైన - సంసారసుఖము
గోరి మూఢాత్ములు - ధారుణిమీఁదఁ
బుట్టుచుఁ గిట్టుచుఁ - బొలు పేమిలేక
యిట్టిపెన్బాధల - నెరియుచుండెదరు ;
కలవాదమునఁ గూలు - కరణియుం బోలె
వలయందుఁ జిక్కిన - వనమృగం బట్లు
పెనుచిక్కమునఁ బడ్డ - పికముచందమున
మొనసి గాలము గ్రుచ్చు - కొనుమీన మట్లు
కుడితిలోఁ బడి తన్ను - కొనుమూషకంబు

వడుపునఁ జిచ్చులోఁ - బడి శలభంబు
మాడిపోయినరీతి - మనుజు లెవ్వలను
బోడిమి చెడి భవాం - బుధి నీదలేరు;
గావున సద్గురు - కారుణ్య మొంది
పావనులై మోక్ష - పదము నొందెదరు ॥

సీసార్థములు

గురుఁడు విరించియు - గురుఁడు విష్ణుండును
గురుఁడు మహేశుండు - గురుఁడు పరుఁడు
గురుఁ డనంతుండు స - ద్గురుఁడు బ్రహ్మంబును
గురుఁడు చరాచర - గురుఁడు తలఁప

గురుఁడే లోకాతిరిక్తుఁడు - సర్వదా పరమగురుఁడే నిర్వాణ యుక్తుఁడు - గురుఁడే సమస్తశ్రేయ - స్కరుఁడు బ్రహ్మాత్మ విద్యా - కరుఁడు తత్వార్థసంప - త్కరుఁడు శుద్ధుండు బుద్ధుఁ డు - గురుఁడే వేదాంతవేద్యుఁడు - సర్వేంద్రియప్ర - హరుఁ డకలంకుఁ డాద్యుఁడు ॥ 1

తలఁప గుకారంబు - తమసైకమాయయౌ
నరయ రుకార మ - య్యది హరించు
ఘనగురుశబ్దంబు - కలుషాపహరణంబు
దనరు భవార్ణవో - త్తారకంబు

గురుతత్వ మాలోకించుమీ - జన్మపావనము - గురువాక్య మాకర్ణించుమీ - గురుపాదోదకము గోదా - వరితోయ మని యెంచి - స్థిరభక్తి గ్రోలినట్టి - నరులు పవిత్రు లౌదురు - గురువరేణ్యు నుతించుమీ - గురుసుప్రసాద - మిరవొందఁగా భుజించుమీ ॥ 2

అనఁగ శిష్యుండు బ్ర - హ్మానందభరితుఁడై
గురుపాదములకు గ్ర - క్కున శిరంబు
మోపి తా సాష్టాంగ - ముగ వందనముఁజేసి
గురువర్య! యే నెట్టి - గుఱుతు గల్గి

యున్నాఁడనో తెల్పవే - యింతట మహి - మోన్నతిఁ గరుణింపవే - పన్ను గా నెందుకై యు - త్పన్న మైతినో తిరిగి - వన్నె మా రెందుఁ గలి యు - చున్నానొ యీ విశ్వము - త్పన్నమునకు మూలము - నెన్నఁగాఁ దెలియ - కున్నది యింతకాలము ॥ 3

స్థిరభక్తితో నిట్లు - శిష్యుండు ప్రార్థింపఁ
గరుణాకటాక్షసం - కలితుఁ డగుచు
దేశికుఁ డాశిష్య - తిలకంబునకు నిట్లు
దెలియ నాదేశించెఁ - దేఁటపడఁగ

వినరా యీసృష్టిమూలముఁ - జెప్పెదఁ దెలిసి - మనరా బ్రహ్మానుకూలము - మును నిర్వికల్పబ్రహ్మ - మున సంకల్ప రూపముగఁ - దనరారి యొకమహ - త్తత్వ ముత్పన్న మయ్యె - ఘనత నమ్మహాతత్వము - న న్మహదహం - కారము వొడమె సత్యము ॥ 4

ఆయహంకృతిఁ ద్రిగు - ణాత్మక మైనమా
యయు మాయచేఁ దన్ని - జాంశ మైన
యీశుండు దలఁప మా - యాశబలబ్రహ్మ
మనఁగఁ బ్రతిఫలించె - నతనియందు

నారవగుణకమునై - మి న్ను ద్భవించె - నందు స్పర్శగుణకము నై - వారక జనియించె స - మీరము; రూపగుణక - మై రంజిల్లెను వహ్ని - యారసగుణకమునై - వారి సంభవ మయ్యెను - నందున గంధ-పూరమునై పుడమి యయ్యెను ॥ 5

చంపకోత్పల వృత్తార్థములు

పుడమి జనించి యందుఁ బరి - పూర్ణత నోషధు లుద్భవించె నిం
పడరఁగ నందు నన్న ముద - యంబగు నందుఁ జరాచరాదులు౯
బొడమిన నింతయుం బలిసి - పొందుగ విశ్వము నయ్యె, నందుఁ దా
నెడపక యంతరిక్షము ప్ర - హిండితమై బహి॥ రంతరంబులను -

అనాదిమ - ధ్యాంత మిమ్ములను - సంతతము నొకరీతి నిరుపమ - శాంతనిర్గుణనిష్కళంకని - తాంతనిశ్చలనిర్వికారా - చింత్యమై రంజిలు పరాత్మ -

యెందుఁ జూచినను - నిబిడీకృతమై మై - పొంది పొందకయు॥ 6

ఆరయ మాతృకాన్వితస - దాత్మక మైనతదీయనిర్మలోం
కారమునం దకారము ను - కారమకారము లుద్భవించెఁ బెం
పార నకారమాతృకను - బద్మభవుండు రజోగుణాన్వితుం
డై రహి మించి పుట్టి భువ నావళిసంభవ॥ హేతుకర్తయునై -

చక్రియు సర్వో - పేతభర్తయునై - ఖ్యాతిమీర నుకారమున సం - జాతుఁడై
యల రఖిలభూత - వ్రాతపోషణకారణుండై - భూతనేతస్థవితపదకం - జాతయుగళు
ఁడై - నిజదాసప్ర - దాత మంగళుఁడై॥ 7

కలిత మకారబీజమునఁ - గామరిపుండు జనించి తామసో
జ్జ్వలకరుఁడై జగన్నిచయ - సంక్షయకారకుఁడై చెలంగె నిం
పలరఁ ద్రిమూర్తు లౌచుఁ ద్రిగు - ణాత్మకు లయ్యుఁ ద్రిశక్తియుక్తులై
తలఁపఁ ద్రివర్ణమాతృకగ - తప్రధితాకృతు॥ లై దనర్పఁగను -

సచ్చిన్మయ - మోద మొప్పఁగను - నాదబిందుకళాంతమై ని - ర్నాదనిర్మల
దివ్యపథమై - వాదభేదవివర్జనంబై - బోధ రూపకమయ్యుఁ బూర్ణ - భావరంజనమై
- త్రిమూర్త్యాది - దేవభావనమై॥ 8

మఱియుఁబంచీకరణలక్షణం బెట్లనిన-

మఱి గగనార్ధభాగము క్ర - మంబునఁ దెల్వియు నయ్యె నాసగం
బరయఁగ నాల్గుఖండములు - నై యనలానిలతోయభూములన్
సరగునఁ గూడి బుద్ధిమన - సామతిహంకృతు లయ్యె; మారుతం
బరతగ వ్యానమయ్యె నొక - యర్థము నాల్గువి॥ ధంబులై తగను -

అంబరపాన - కాంబుభూములును - సంబంధమున సమా - నంబుదానం
బపా - నంబు ప్రాణంబు ల - నం బరఁగి యేను - మారుతంబులును - మిగిలి
యల - రారూఢముగను॥ 9

కనదనలార్ధభాగమును - గన్గవయై మిగులర్ధభాగముఁ
దనర నభోనిలాంబువసు - ధాయుతమై నలుఖండముల్ దగఁ

గొనకొని కర్ణత్వక్ రసన - ఘోణము లయ్యె; జలార్థభాగముఀ
ఘనరస మయ్యెఁ దక్కినస - గంబు చతుశ్శక॥ లంబులై యొగిని

ఖశిఖిసమీ - రంబులుఀ ధరణి - సరవి గూడుక శబ్దరూప - స్పరిశగంధము
లైదు విషయము - లరయ నిన్నిటికతీతంబై - పరమతత్వము ప్రబలుచుండును -
పరిపూర్ణ మగుచు - దిక్కులు నిండి - నిరుపమం బగుచు॥ 10

ధరణియు నర్థభాగము ప - దంపడి పాయువు నయ్యెఁ బైసగం
బరయఁగ నాల్గుఖండములు - నై గగనానిల వహ్ని తోయముల్
వరుసగఁగూడి వాక్కుకర - పాదభగంబులునై చెలంగె నీ
యిరువదినాల్గుతత్వముల - కెన్నవిలక్షణ॥ మై వెలుంగుచును -

బ్రత్యగాత్మ - నీవై యొప్పుచును - గేవలముగఁ దెలియు మనాత్మా - త్మా
వివేకముఁ జేసి యంత - ర్భావమున బ్రహ్మాత్మతో సమ - భావమున్ స్వాభావికముగా
- నిరతానందమును - బొందుము సాక్షా - త్పరమమోక్షమును॥ 11

ఆపరిశుద్ధమై వెలుఁగు - నట్టిచిదాత్మయుఁ - గారణంబుగా
నోపినఁ గార్యహేతు వగు - చున్న మనంబును హృత్పయోజసం
దీపితవృత్తిఁ గల్పనలఁ - దేలుచునుండుశశాంకుఁడున్ విభుం
డై పరిపూర్ణతన్ దనర - నవ్వలబుద్ధియు॥ నాభివాసమునై -

యచ్చట సదా - నటదుల్లాసమునై - ప్రాభవంబుగ నిశ్చయము తేజోభరంబై
కమలగర్భుఁడు సాభిలాషత దాని కధి విభుఁ - డై భరించుఁ దదీయ భావా -
తీతుఁడై చెలఁగుఁ - బరాత్మ వి - ఖ్యాతుఁడై వెలుఁగు॥ 12

చెలువుగఁ గంఠసీమ నివ - సించి విచారవశంబునన్ సదా
యలరుచు భోగభాగ్యముల - నాదట నెంచుచు నెప్పుడున్ సము
జ్జ్వలముగఁ జిత్తముండు సహ - జంబుగ జీవుఁ డధీశుఁడై తగుఀ
దలఁపఁగ నాస్యగహ్వరప - దంబున హంకృతి॥ వాసమై మఱియు -

నభిమానవి - లాసానుసరియు - నై సమస్తమునఀ జరింపను-మాసతీశుఁ
డధీశుఁ డచ్చట - భాసిలంగఁ దదంతరింద్రియ - రాశి నంటక బేసియై పర -
మాత్మ చెన్నొందు - సంతతకేవ - లాత్మనే పొందు॥ 13

మత్తేభవృత్తార్థములు

అల నాభీవివరంబునన్ నిలిచి యు - ప్పారున్ సమానానిలం
బలరఁ డెబ్బది రెండువే ల్నరము ల - ల్లాడంగ భుక్తాన్న మం
జులసారంబును బంచిపెట్టి సమవి - స్ఫూర్తిన్ దగంబ్రోచు ని
మ్ముల నాథుండు జయుండుగాఁగ నెగడున్ ॥ మోదిం చుదానంబును -

గంధరసీమఁ - బాదుకొని నిత్యమును - సాదరంబుగ వైఖరీయుత -
వేదతుల్యము లైనపల్కుల - నూది పలుకంజేయ నజుఁ డా - హ్లాదముగ నధిదైవ
మచ్చట-నుండుట దెలియఁ గను-బరతత్వ మ-ఖండమై వెలయఁగను ॥ 14

అమరన్ వ్యానసమీరణం బెపుడు న - ర్వాంగంబులన్ వ్యాప్తమై
సమశీతోష్ణపుస్పర్శలం దెలియుచున్ - సంపూర్ణమై కీళ్ళు నా
ళము లాడింపఁగ విశ్వయోనివిభుఁడౌ - లావణ్య మింపార ని
త్యము నిష్కర్మము నిష్కళంకపరమా ॥ త్మారామతత్వంబును -

బ్రహ్మానంద - పూరకూపారంబును - ఘోరమాయారూప నామవి -
కారదుష్కర్మగుణధర్మవి - చారకరసంసారనీరధి - తారణం బని తెలిసి మోక్ష -
ద్వారముఁ దీసియును - పొందుము నిరా - కారము డాసియును ॥ 15

అరయఁ బ్రాణవాయు - వధ్యాత్మ మన నొప్పి
హృదయకమలమందు - విదితవృత్తి
నధివసించియుండు - నట విశిష్టుం డధి
దైవ మనఁగఁ దద్ద - దనరుచుండు 16

తగనపానవాయువు గుద - స్థానమందుఁ
జొక్కముగ నుండి మలమూత్ర - శుక్లములను
నిచ్చలు బహిర్గత మొనర్చు - నెగడు నచట
విదితముగ నధిదైవమై - విశ్వకర్త 17

పంచపాది శార్దూలవృత్తార్థములు

ఆకర్ణింపుము సన్మతీ! శ్రవణ మ - ధ్యాత్మంబు దెల్పన్ రవం
బాకర్ణించుటయే హృషీక మగు నిం - పారఁ దిశల్ కర్తగా

వీఁకన్ జర్మము స్పర్శలం దెలియు ఠీ - వి\overline{ఱ} వాతమున్ నాథు డౌ
నాకారంబును గాంచుకన్నులకుఁ గం - జాప్తుం డధీశుం డగున్
జోక\overline{ఱ} జిహ్వ రసంబులం దెలియ మిం॥ చు న్వారి రాజౌ పతి -

వాక్కుకు విషయ - ము న్వచనం బున్నతి - నన్వితంబుగ శిఖి యధీశ్వరుఁ - డు న్వెసం గరములకు దాన మొ - గి న్విభుం డింద్రుండు వెలయఁ ద్రి - తన్వులకు సువిలక్షణంబుగ - సాక్షి యై రంజిల్లఁగా - నీవైన ప్ర - త్యక్షాత్మవనఁ జెల్లఁగా॥ 18

మీఱన్ బాదగుణం బగు\overline{ఱ} గమనమున్ - మేలొంద వైకుంఠుఁ డా
ధారుం డౌను; గుదంబు కొప్పు మలమూ - త్రత్యాగనిశ్వాస లిం
పారన్ మృత్యువు గర్తయై యెసఁగు; గు - హ్యంబందు నానందసం
చారంబే విషయంబు తద్విభుఁడు భా - షానాథుఁడై యొప్పు; దు
ర్వారజ్ఞానసుకర్మ కేంద్రియములన్॥ రంజిల్లఁగాఁ జేయుచున్ -

బ్రకృతిగుణ - పుంజంబులను ద్రోయుచున్ - మంజులంబై వెలయునాఱు - కంజములపై వేయిరేకుల - కంజమున వెల్గొందునిత్యని - రంజనం బగుసచ్చిదాత్మా - రామతత్వముఁ గాంచుము - నిత్యముఁ బరం - ధాముని సేవించుము॥ 19

కీర్తన

ముదముతో నీవిశ్వమూలము వినరా - నెమ్మదిలో - స్థైర్యమున నిర్భల నంది మనరా॥

పంచభూతము లైదు ప్రత్యేకముగను - శ్రీ -
మించి సత్వగుణార్థ మెసఁగ నందునను॥ 1

ఆశానిలార్కాప్పృథ్వ్యశ్వినీసురులు - సం -
కాశింప శ్రోత్రాదికరణోద్భవములు॥ 2

సవిశేష మయినట్టిసత్వార్థమునను - నిం -
దువిరించిక్షేత్రజ్ఞరుద్రులతో ను॥ 3

అల మనోబుద్ధిహంకారచిత్తములు - ని -
మ్ముల సమిష్టిభావం బొందె లోకములు॥ 4

పరcగ నవ్వియదాదిపంచకమునను - మిం -
చి రజోగుణార్థంబుచేc దోరముగను॥ 5

అనలేంద్రవిధుమృత్యుజామర్త్యయుతమై - స -
య్యపాన్ముఖకర్మేంద్రియములున్ జనితమై॥ 6

అల శేషరజోగుణార్థసమష్టి - నా -
వలన విశిష్టాదిదై వసంసృష్టి॥ 7

ప్రాణాపానోదానవ్యానసమానా - ది -
నానాభూతోపాధిష్ఠాననిధానా॥ 8

భాసురభద్రాద్రివాసా శ్రీరామా - పీ -
ర్దాసపోషణ శేషగురుసార్వభౌమా॥ 9

కీర్తన - జంపెతాళము

ఇది సూక్ష్మకాయంబు నిది ప్రకృతిలింగంబు -
నిదియె స్వప్నం బనుచు - నెన్నుదురు బుధులు ॥ 1

మొదట పంచప్రాణముల్ జ్ఞానకర్మేంద్రి -
యదశకంబున బుద్ధి - యెద వెసం గూడి ॥ 2

చనువెనయ సప్తదశకలింగ మగుదేహ -
ముసు సమష్టిసమస్త - మును వ్యష్టి యొకటి॥ 3

మఱియు నీవ్యష్టిసమష్టిస్వప్నంబులును -
సరియవస్థ లగు సూక్ష్మాంగస్వప్నములున్॥ 4

అల ప్రాజ్ఞుc డభిమానియై ప్రతిభాసికుం -
డెలమి తైజసస్వప్న - కలిపితుం డనcగా॥ 5

వితతసమష్టిసూక్ష్మతనుస్వప్న విశిష్ట -
రతుc డైనయీశ్వరుc - డతుల తేజమునన్॥ 6

నిండి హైరణ్యగర్భుం డనఁగ సూత్రాత్మ -
కుం డన సకలజీ - వోపాసకుఁ డనన్॥ 7

శ్రీశేషగురుస్వప్ర - కాశ మొందియుఁ బీరు -
దాసునకు బోధించెఁ - దత్వసంగ్రహము॥ 8

కీర్తన - శుద్ధకాంభోదిరాగము

పాంచభౌతికప్రపంచక్రమంబు వర్ణించవేరా - యీప్ర - పంచసృష్టికిఁ బూర్వాపరములం దల రాత్మఁ - గాంచవేరా ॥పాంచ॥

నినదగుణక మైననింగియు రవశబ్దగుణకమైన - ప్రభం - జనము నినాదస్పర్శాకృతిగుణకాగ్నిసన్నిధాన ॥పాంచ॥

వరశబ్దస్పర్శరూపరసగుణక మయ్యెఁ - బరఁగునీరు - శబ్ద - స్పరిశ స్వరూపగం - ధరసగుణము లైదు ధరణితీరు ॥పాంచ॥

ఇవి పంచీకృతము ల - య్యెమహాస్థూలంబులై యివి యభివ్యక్తములై - నట్టి - యవిరళ మైనమహాభూతముల విశ్వ మయ్యె విధ్యుక్తములై ॥పాంచ॥

ఈరేడులోకము లేర్పడి విహరించుసచరాదులు - పొల్పు - మీఱఁ దత్ప్రాణాధారాన్నపానప్ర - పూరఘట పటాదులు ॥పాంచ॥

ప్రభవింపఁగా నింతపట్టున స్థూలప్ర - పంచ మయ్యెను వీనికి - విశ్వ - దభిముఖవ్యష్టిసమష్ట్యాత్మకజాగ రావస్థ యగు నునికి ॥పాంచ॥

అలరు నీవ్యష్టిస్థూలాంగజాగరణావ-స్థలయందు నిరవొందుచుఁ-దేజ-రిలు లింగదేహోపా - ధికుఁ డైనతైజసుఁ - డెలమి వ్యాప్తిని నొందుచు ॥పాంచ॥

అనయము చిదాభాసుఁడన వ్యావహారికుఁ - డన విశ్వుఁ డన నగ్రతన్ - భళి - యన హిరణ్యగర్భుఁడగువిభుఁడు విశిష్ట - తను విగ్రహాజాగ్రతన్॥పాంచ॥

దండిగా విశిష్టుం డైనవైరాజ - సుం డనఁగాఁ జెలఁగి సర్వా - త్మం - డన వైశ్వాన - రుండన విరాట్పురుషుం డనఁగా మెలఁగి ॥పాంచ॥

అనువొందునఖిలలోకారాధ్యుఁడై నిరం - జనుఁడై ప్రకాశించుచుఁ -

గనుం - గొన ఘృతాన్వితసుధ - యనువున నాత్మభా - వన చేసి సిరి మించఁగా ॥పాంచ॥

శ్రీశేషగురుఁ డాత్మ - శిష్యున కిటు లుపదేశము గావించెను - బీరుదాసుఁడై యాత్మవి - లాస మరసి నిజ - దాసుఁడై సేవించెను ॥పాంచ॥

కీర్తన - ఏకతాళము

వితతసర్వేశ్వరుఁ డైన శ్రీవిష్ణుమూర్తికి - నవ్యా -
కృతమైమహానందమయకోశం బగుపూర్తికి ॥వితత॥

అరయ సకలభూతసమష్ట్యజ్ఞానంబును - నిరం -
తరకారణకాయముం దమోమయంబును ॥వితత॥

అది మహాసుషు ప్త్యవస్థయు నబ్జభవాదిగా - శ్రేయః
ప్రదముగాఁ దృణపర్యంతము ప్రపంచము ప్రోదిగా ॥వితత॥

సకలభూతము లవయవంబులు జగదుత్పత్తియు - స్థితినా -
శకములు వ్యాపారములు శశ్వత్సంపత్తియు ॥వితత॥

నిగమశాస్త్రంబులును శ్వాసము లగు నింపుమీఱ - జొక్క -
ముగ సత్త్వప్రధానావిద్య తగ నందుఁ జేర ॥వితత॥

ప్రతిబింబించియును మేఘసంగతజలంబుల - మేఘ -
యుతనక్షత్రవియచ్ఛాయ యునికి యిమ్ముల ॥వితత॥

జీవుం డగు మఱి యాతం డవిద్యావశంబున - నావి -
ర్భావస్థూలతనువాసన సంభావసుఖంబున ॥వితత॥

అతఁడు ప్రాజ్ఞుఁడనఁగా నానందమయుఁ డనఁగా - మహో -
న్నతపారమార్థికుఁ డనంగ ధృతి రంజిల్లెనుగా ॥వితత॥

చారువ్యష్టి కారణశరీరవాసుఁడై - చిక్కి -
భూరిసుషుప్తి సుఖానుభూతి సరసుఁడై - ॥వితత॥

అతులావిద్యయు నవిద్యాప్రతిబింబంబును - దలం -
ప తదధీనచైతన్యసంయుత జీవంబును ॥వితత॥

మఱియు నాజీవున కానందమయసంజ్ఞ కంబు - నయ్యుఁ -
బరఁగ వ్యష్టిజ్ఞానంబు కారణశరీరంబు ॥వితత॥

అగణితసుషు ప్త్యవస్థ యగునారెంటికి - నభిమా -
నిగ వెల్గొం దతండు ప్రాజ్ఞుం డగు నిన్నింటికి ॥వితత॥

వాసిగ నతని కీజీవత్వము పర్యాప్తము - గామిం -
జేసి తవాదృష్టసహాయవిశేషపూర్వకము ॥వితత॥

మీఱి సూక్ష్మాంగసృష్టిప్రకార మెఱిఁగింతుఁ - దనివి -
దీర విను మని చెప్పిన సుధీరు సేవింతు ॥వితత॥

భాసురభద్రాచలాధివాసాత్మారామా - చిద్వి -
లాస శ్రీశేషగురుపీరుదాసాభిరామా ॥వితత॥

కీర్తన - ఏకతాళము

పరిపూర్ణ మైనదృగ్బ్రహ్మతత్వంబు - మే -
దురవిశ్వరూపమై తోచె సత్యంబు ॥పరి॥

దారువు పురుషుఁడై త్రా డురగంబై - యిం -
పార శుక్తియు వెండి యైన విధంబై ॥పరి॥

మరుమరీచికలు నిర్మల మైనజలము - నా -
తెఱఁగు మిన్నసితమై పరఁగు నగ్గలము ॥పరి॥

సరసాద్వయామలసచ్చిదానంద - త -
త్పరమాత్మతత్వభాసురమై చెన్నొంద ॥పరి॥

ఆ పరమాత్మ మాయావరముననను - దా -
దాపున సజ్జడదుఃఖాత్మకమును ॥పరి॥

జగములై చూపట్టు జనముల కెల్ల - గ -
ట్టిగ నద్వైతజ్ఞానదృష్టి శోభిల్ల ॥పరి॥

వరపండితులు పూర్ణనిరుపమానంత - సు -
స్థిర కేవలాత్మగాఁ బరికింతు రంత ॥పరి॥

వరుసతో నిది యభావం బైనమాయా - భా -
స్వరసంవిదఖండపరతత్వమాయ ॥పరి॥

కరుణతో శ్రీశేషగురుఁ డెఱిఁగింప - నీ -
ధరఁ బీరుదాసుఁ డీశ్వరుని సేవింప ॥పరి॥

ద్విపదార్థములు

ఇంద్రియంబుల నిగ్ర - హించి ప్రాణముల
సాంద్రత నురుమాన - సంబునఁ గూర్చి
హంస యనఁగ నొప్పు - నక్షరద్వయము
హంసతత్వంబును - నరయఁగా వలయు
ననిశంబుఁ బద్మాస - నాసీనుఁ డగుచుఁ
గనుచూపు నాసికా - గ్రంబున నిలిపి
యెనసి యింద్రియముల - నెటు వోవనీక
మనుసుచేఁ దిరముగా - మఱి లాగిపట్టి ॥
మునుకొని ప్రాణమాదిగా - దశవిధపవన - ముల వికృతు లొందనీయక -
యునిచియుఁ జొక్కముగను గామాదిగఁ - బెనుసంకల్పద-ళనముగ హృదయము-
గని నిశ్చలంబు గావించి - హృన్మారుతము - లను హంసమంత్రమునఁ గూర్చి॥

జపియింపు మీదట - స్వాంతనభంబు
నుపరి బిందువు తొల్గ - కుండఁ బొందించి
మఱి నాదకళల స - మ్మతిని వీక్షించి
పరిపూర్ణదృగ్బ్రహ్మ - పద మందవలయు
లలి నాదబిందుక - ళల కాది యగుచు
వెలయఁ దద్ద్రష్టయై - వివిధదృశ్యార్థ
సాక్షియై వెల్గొందు - సచ్చిత్స్వరూప
సాక్షాత్పరాత్మ యె - సఁగ హకారంబు
లక్షితతనురింద్రియ - ప్రాణహృదాది - లక్షణదృశ్యదృఙ్మయ - విక్షేపత్రిగుణాన్వితో-
పేక్షవికారియుఁ బ్ర - త్యక్షజడాత్మయు నా - ద్యక్షమనాదిప్రకృతి - యక్షరాక్షరా
కృతియు - సకార మగున - న్మోక్షవిముఖవతియు ॥

పొలుపుగా వినుము త - త్పురుషప్రకృతుల
కలితతాదాత్మ్యసం - గతమధ్యబిందు
వమరు హంస యనంగ - నలరు జీవుండు
సమరున్మనస్కుఁడై - సర్వదా వెలయు
నిటు నిర్వికారుం డ - యిన పూరుషునకుఁ
జటులజడాత్మయై - చమురుప్రకృతికిఁ
గదిసి ప్రత్యేకంబు - గాను గర్తృత్వ
ముదితభోక్తృత్వాది - యుక్తసంసార
పదము ఘటింప దారీతి - హకారస్వరూ - పకుఁ డైనయాత్మyఁ దున్నతి -
సదమలాత్మఘనశక్తి యైనను - ప్రద నకారసం - బంధపరస్పర - తాదాత్మ్యధ్యాన
రూపము - నన్ గూడి సచ్చి - న్మోద హంసస్వరూపము॥

తవిలి జీవుఁడు నవ - ద్వారపురమున
నివసించి యింద్రియా - నీకహృత్ప్రాణ
సహితుఁడై చారుపం - జరమధ్యమందు
రహి వెల్గుపుల్గు తె - అంగునఁ జిక్కి
వెడలునుపాయంబు - విదితంబు గాక
కడఁగి తా వివిధభో - గములందు మునిఁగి
క్రీడించుహంస క - గ్నిష్టోమము లొగి
నాడు పక్షంబులు - నలరునోంకార

మును మౌళిఁ ద్రినేత్రమును - వదనసరోజ - మును రుద్ర రుద్రాణులును -
ఘనచరణమై - యొనర సాహస్ర - దినకరనవ రం - జనమై వెలయుచు - నన
లంబు దారువులను - దైలంబు తిలలం - దున వ్యాప్త మైనలాగునను॥

అతులామృతము మధ్య - నాజ్య మున్నట్లు
వితతపుష్పసుగంధ - విధమున బ్రహ్మ
మాదిగా స్తంబ ప - ర్యంతంబు సర్వ
భేదభూతములందుఁ - బెంపొంది హృదయ

కమల మధిష్ఠించి - గరిమ రంజిల్లు
సమతఁ దత్ర్పాగ్దిశా - చ్ఛందంబునందుఁ

దగురీతి నాగ్నేయ - దళమున నిద్ర
మిగిలి యాలస్యాదు - లొగి యామ్యపత్ర

సుగతకార్యశేముషియు - నైరృతిదళమునం - దగిలి యకలుషబుద్ధియు - జిగి
పశ్చిమదళముఖమునఁ గ్రీడ యె - సఁగు వాయవ్యద - ళగమనబుద్ధియు-సొగసు
సౌమ్యదళంబున - సమరతిప్రీతి - యు గడించు సమ్మదంబున॥

లలిత మౌనీశాన్య - దళమున ద్రవ్య
కలితదానంబు పం - కజమధ్యమమున

వైరాగ్య మలరు న - వ్వలఁ గేసరమున
వారకజాగ్రద - వస్థయుఁ గర్ణి

కను గలగల్గులిం - గమున సుషుప్తి
యెనయుచు నుండు నె - య్యెడఁ బద్మదళన

మగు నప్పు డారవ - మగువిలీనంబు
నగుఁ దుర్యమానాద - మద్ది యాధార

మాదిగ బ్రహ్మరంధ్రము - పర్యంతము బ్రహ్మ - మోదమై శుద్ధస్ఫటికము - సూది
మోప నెడ - మాదట లేకను - పొదుగ నిండుక - మీఁద వెలుంగును - నదియే
పరమాత్మతత్వము - రహస్య మంద్రు - విదితయోగీంద్రహృద్యము॥

పరమదేశికసత్కృ - పావిశేషమున
సరసతత్వోపదే - శవివేకదృష్టి

వలన హంసైక్య సు - స్థలము సుషుమ్న
నిలయ మటంచు వ - ర్ణింతురు బుధులు

సకలభూతహృదంబు - జాతంబులందు
నకలంకపవనమ - నోన్వితం బగుచుఁ

బూని హంసార్థంబు - పొసఁగ ని ట్లతఁడె
యే ననుకీలు తా - నిది యెల్లఁ దెలిసి

లీన మైనంత కేవలాత్మై - క్యానుసం - ధానసంపూర్ణనిశ్చల - నానాదృశ్యవి - తానవర్జితని - ధాననిర్విక - ల్పానంతంబై - మానావమానదూరమై - యలరారు సత్య - జ్ఞానానంద మపారమై॥

పరతత్త్వమస్యాది - వాక్యతాత్పర్య
మరయుము ఘటతటా - కావరణముల

నిరసించి తద్గత - నీర మొక్కటిగఁ
బరికించువిధమునఁ - బరగు జీవేశ్వ

రోపాధియుగళంబు - నుచితవివేక
రూపదృష్టిని గడఁ - ద్రోచి త న్నెఱిఁగి

పరిపూర్ణనిర్గుణ - బ్రహ్మంబు గాఁగఁ
బరమమోక్షసుఖాను - భవసద్విభూతిఁ

బొరసి భవాంబురాశినిఁ - దరించి సతము - సిరిమీఱమనుము వాసినీ - గురుఁ డిట్లని సత్కరుణించినయీ - పరతత్వార్థము - సరణి దెలిసి - విరచించినాఁడ మెప్పుగా - బుధవరులు హర్షో - త్కరమున నెనరు గుప్పగా॥

ఫలశృతి

ఈతత్వసంగ్రహము ధర
ణీతలమున నెవ్వరయిన - నియతాత్మకులై
ప్రీతిన్ వినినఁ బఠించిన
నేతఱి సిరి సుఖము మోక్ష - మేర్పడఁ గలుగున్.

తనరన్ భద్రగిరీంద్రవాసుఁ డగునా - త్మా రామభద్రుండు స
య్యనఁ గారుణ్యకటాక్షవీక్షణముతో - నాచార్యరూపస్థితిన్
గనుపించెన్ గురుశేషయాహ్వయుఁ డపాం - గస్ఫూర్తిఁ దత్వార్థభా
వనుఁ జేసెన్ నను నిత్యమోక్షపదతా - త్పర్యంబు సిద్ధింపగన్

ఇది గద్యంబు మహాద్వితీయపరమో - క్షేశుం డఖండ ప్రభా
స్పదుఁ డారామకృపానులబ్ధకవితా - భావోన్నతిన్ దత్వసం
పద మీఱన్ బులహారివంశభవుఁ డొ - ప్పన్ బీరుదాసాఖ్యుఁ డ
భ్యుదయస్ఫూర్తి రచించెఁ దత్వవిదు లో - హోయంచుఁ గీర్తింపఁగన్

ఓంశాంతిః

-: సమాప్తం :-

ఓమ్

ప్రహ్లాద చరిత్ర

కీర్తన - సావేరిరాగము - అటతాళము

నరహరి ప్రహ్లాదవరదుఁ డైనకథ – నరవర! వినుమనెను – యోగీ–శ్వరుఁ డగుశుకుఁ డది పరమమోక్షము శ్రేయ – స్కరము చెప్పఁబూనెను॥ గరిమకంట కవనాం–తరమునఁ జందనతరు వుద్భవించిన – తెఱఁగున నుదయించి – హరి పదాంబుజ యుగము చేతస్సరసిజంబున నిల్పి యన్యము – మఱచి పరమ ధ్యాన నిష్ఠ న – సురగణంబునఁ బెరుగుచుండెను ॥నరహరి॥

పరఁగ నార్యులఁ గన్న భక్తునికై వడి – శరణని ప్రణుతించును – నిరం–తరము సమస్తభూతచయంబునం దొక్క – తెఱఁగున భావించును – దీనులఁ బ్రోవఁ – గరుణారసము నించును – దల్లులుగా ని – తరభామినులఁ గాంచును– సఖులందు సో – దర భావమున మించును – దైవములంచు – గురువుల సేవించును – సత్యంబు నే – మఱక ప్రవర్తించును – గులరూపసుం – దరముల వర్జించును – విద్యార్థాహం – కరముల నిరసించును – నింద్రియవిష– యరతి విసర్జించును – నురుతరభవ్యవ–యో బల ప్రాభవ–భరితుఁ డయ్యును గామా–ద్యరివంచితుండు గాఁడు – తరుణిముఖభోగంబు లెన్నియుఁ బొరయనుండి నసక్తి నొందఁడు – సరససద్గుణసంఘమును విస్ఫురితప్రహ్లాదుని వరించెను ॥నరహరి॥ 1

అరు లైననిర్జరులందుఁ బ్రహ్లాదుని – సరియైనగుణశాలుల – నెందుఁ – బరికింప లేమని ప్రస్తుతింతురు భవ్య – తరసౌజన్య లీలలఁ – గేశవధ్యాన – పర తంత్రుఁ డగుతన్నును – శ్రీపతి చేరి – చరియించిన ట్లున్నను – జెలికాండ్ర నె – వ్వరిఁ గూడ రాకుండును – దనమ్రోల నీ – శ్వరుఁ డాడిన ట్లున్నను – బాలురతోడ– మఱచు నాడఁగఁ దానును – దనతోడ శ్రీ – హరి పల్కినట్లున్నను – మాఱుపలుకఁ– బరభాషలకు మానును – జిత్తమునందు – సురవంద్యు తలఁపూనును – మఱచి సమస్తముఁ – బరికింప వెఱచును – సరసిజాక్షునిపాద – స్మరణామృతమ్మున – భరితుఁడై యైహికముఁ బూనఁడు – సురవిరోధిసుతుండు జడమతి – కరణి నుండును జడత లేకను – బరమ భాగవత స్థితిన్ ॥నరహరి॥ 2

మఱి వనములఁ గ్రోలుచున్ – దినుచు సంభాషింపు – చును హాసలీలాదు లన్ – నిద్రఁ – జనుచుఁ జరింపుచుఁ గనుచు సతము జనా – ర్దనపాదాబ్జాతంబు లన్ గని తత్సుధా – శనసంధానుఁడయ్యును – నేతద్విశ్వ – మునను విస్మృహుఁ డయ్యును – మాధవోపా – సనవినిశ్చితుఁ డయ్యెను – భగవద్భా – వన నిరూఢుఁ డయ్యెను – నొకచోటన్ బ్రే – మను గీర్తనసేయును – వేఱొండు లే – దని హరి మయ మయ్యెను – అని నవ్వు రం – జనసుస్వాంతుఁ డయ్యును – శ్రీధరుఁ డబ్బె – నని యుబ్బి నుతి సేయును – వనజాక్షు నొకచోటఁ – బలుకుఁ బ్రణయహర్ష– జనితబాష్పజీ – వనయుతపులకుఁ డ – య్యును నిమీలిత నేత్రుఁడై యొక – యనువునను దన్మయత నుండును – మనము నన్యాక్తంబు గానీ – కను ముకుందాక్తమతి యయ్యెను ॥నరహరి॥ 3

జలజలోచనపాద – జలజసేవైకని – శ్చలమోక్షభావంబున – సద–మలుఁ డప్రమత్తుఁ డి – మ్మల సంసరణదూరుఁ – డలఘుచరిత్రంబునఁ – గర్మబంధలతాల విత్రుండును – భాగవత – తిలకుఁ డశత్రుండును – దైతేయవం – శలసత్పవిత్రుం డును – బుధైకవ – ర్యులకు సన్మిత్రుండును – సద్గుణమం – జుల వనచైత్రుండును– దుర్గుణారణ్య – ముల కగ్నిహోత్రుండును – అజ్ఞానని – స్తులతమోభానుండును– వైష్ణవభక్తి – కలితచరిత్రుండును – లలితసౌజన్యవి – లాసుఁ డైనపుత్రు – నలఘు వివేకవిద్యాభ్యాస మొనరింప – వలయు వీఁ డజ్ఞతను జడునిం – బలెఁ జరించెడు వీని నీతికు – శలునిగాఁ జదివింపుఁడని గురు – వులగు చండామార్కులను గనె ॥నరహరి॥ 4

సురవైరి తనప్రియసూను నొప్పగించి – సరసతఁ జదువు మోయి–మన– గురువులకడఁ జదువుకొను మని ప్రహ్లాదుఁ – గఱపిన నతఁడు వోయి – యాదై నయ – సురసుతులను గొందఱన్ – ఆచార్యులు – సరసత్వమున నందఱన్ – బఠింపిం – చిరి ప్రహ్లాదు సాదరం–బుగఁ బాఠయో–గ్యరతిశాస్త్రములన్ – దురం– తంబుగ విని – మరలఁ జదువు ముందఱన్ – నిత్య రమా–పరభక్తి మన మెత్తెఱం– గునఁ జెప్పున – ట్లు రచించు బల్తొందఱన్ – వారలతో వే – మఱు వచింపఁడు శ్రీధరున్ – స్మరియించుతలఁపున – శాస్త్రముల్ మృషలని – పరికించుఁగాని తా– త్పర్యము నుంచఁడు – వరుసఁ గొన్నిదినంబు లరిగిన – తఱి సుతుఁ బరీక్షింపఁగోరి

య–సురవిభుఁడు రావించెఁ బుత్రుని–గురువులను విద్యావిశేషము ॥నరహరి॥5

చేరఁజీరి కుమారా! రమ్మని సుకు – మారు వాత్సల్యంబున – గురువు – లేరీతిఁ జదివించి రెన్ని శాస్త్రములు వి–ద్యారసికత్వంబున – నీ కెయ్యది – నేరుపు గల దింపుగాఁ – జెప్పుమన్నఁ గు – మారుఁ డిట్లనె సొంపుగా – భువి నెల్లశ – రీర ధారుల కిమ్ముగా – గృహ మనునంధ – కారకూపములోను గాఁ – ద్రెళ్లఁగ లేక – మీరు మే మని లెస్సగా – మనోభ్రమ – మీఱ భిన్నత నెన్నఁగా – వర్తిల్లక– వారిజాసనుఁ డాదిగాఁ – దృణపర్యంత – మారయ సత్యంబుగా – శ్రీహరి చిదా– కారమయమని బాగుగా – నారాయణునిపా – దారవిందములన్ మ – నోరథ ముంచి తా – రడవి నుండుట మేలు – ధీరులకు నని పలికినట్టి కు–మారువచనం బుల్ విరోధము – లైరహింప సురారి విని యె – వ్వార లిటు గఱపి రనుమనమున ॥నరహరి॥ 6

కనుఁగొనఁ జిత్రమయ్యెను – నా తండ్రి యీ – పెనుబుద్ధి నీలోనను – మఱి నీ – కును దోచెనో యన్యు – లును దుర్నీతులు బోధించినవారొ యేరైనను– ఈదనుజాళి – కిని జక్రి యేపట్లను – వైరి యాత – నిని వర్ణింపఁగ నీకును – దగునే యోరీ – తనయా! సురలనైనను – దిక్పాలుర – నని బాధించుట యైనను– విద్యాధర – మునిసిద్ధముఖ్యులను – వేధించుట – యును గంధర్వాదులను – స్రుక్కించు టొ – ప్పును హరి గిరి యంచును – జెడనేల మూ – ఢునిభంగి నజ్ఞ తను – అనుతండ్రి మాటల – కును బురోహితునిఁ గ–న్గొని ప్రహ్లాదుఁడు నిట్టు– లనియె మోహవిదార – మొనరఁజేసియు నేవిభునియం – దునను దత్పరులై యెఱుక గ – ల్గినపురుషు లన్యులును దారని – యను నవిద్యయుఁ గాని దాత్మని ॥నరహరి॥ 7

అనయమాయాకృత మైనయసద్గ్రాహ్య – మునుగాన – బడునట్టియా – పరమాత్మున కేను మ్రొక్కెద – విను కొందఱజ్ఞులు – ఘనమోహమునఁ బుట్టియుఁ– గులరూపయౌ – వనసౌభాగ్యములను – పరులు దా – రనుభ్రమ నొందియిలను– బ్రజ్ఞాల – భ్యుని నాత్మువాక్కులను – బల్కనేర – కను మూఢచిత్తులును – బ్రహ్మాది దే – వనికురుంబములను – దక్కనన్య–లును జూడ నిమ్ములను – నేర్తురె యెపు– డిను మయస్కాంతంబును – గదిసి పా – యనటు నామనంబును – వనజలోచను

సన్ని - ధిని దైవయోగము - నను విలీనమగుచు - న్నది భూసురోత్తమ - వనరుహాసవ మానుమధుపము - చనునె మాతులములకు నటు లీ - వనజనాభు కథామృతముఁ గ్రో - లినమనం బితరంబుఁ గ్రోలునె ॥నరహరి॥ 8

అన విని కోపము-నను జండామార్కుఁ డం-తను బ్రహ్లాదునిఁ గాంచియు- ధిక్క - రణమునఁ బంచశ - రద్వయస్కుఁడ వగునీ - వణుమాత్రమై - మించియు- బాలుఁడవై చె-ప్పిన శాస్త్రముల నెంచియుఁ-జెప్పవు తర్క-మున నిటు వాదించియు - దానవనాయ - కుని మ్రోల నెదిరించియు - మా కవమాన - మును దద్ద గావించియు-వర్తించితి-దనుజాన్వయ మడంచియుఁ-బొసంగిన వి-ష్ణునిఁ బూని కీర్తించియుఁ-గంటకము చం-దనముల నుదయించియు-నున్నట్లు పుట్టిన వీని శిక్షించియు-వినఁ జెప్పరాదు దం - డనమునఁగాని చ - క్కనసేయరాదు పాపనిఁ జదివించెద - మనుచు నృపుసన్నిధిని దొలంగి - చనుచుఁ బ్రహ్లాదునకు నేకత - మునను వివిధంబులుగఁ జదివిం-చినను నీతికుశలుం డగునని ॥నరహరి॥ 9

దాపుసామభేద - దానదండచతు - రోపాయములం దెలిపి - మఱి వి- ద్యాపూర్ణుఁ డయ్యె నీ - పాపఁ డంచు దయఁ - జూపి సంప్రీతిఁగొలిపి - వైరి చరిత్రా - లాపము పొడసూపకు - మామకశాస్త్రా - లాపములను మాపఁకు - దైత్యాన్వయ - దీపకుఁ గని విప్పకు - మన్నా! హరిక - థాపురాణమును దేపకు- నసురేంద్రున - కేపటూక్తులు సెప్పకు - మనుచు బుద్ధి - నోపి యధిపుప్రాపుకు- దోడుకరాఁగా - శ్రీపతి హృత్ స్థాపకు - నెడపని హరిచిం - తాపరత్వసుదీపకు- నా పద్మగర్భాదు - లరయ రానిచిత్స్వ - రూప విష్ణుభక్తి - రూఢ మైనవాని - వే పొడమినది మొదలుగాఁజి - త్తంబు గేశవుఁ జేర్చువానినిఁ - బాపదూరుని మ్రొక్కు మని కుల - దీపు జనకుని డాయఁద్రోసెను ॥నరహరి॥ 10

సురవైరి నీతనూ - జుని శిక్షించితి నే ని - తరపక్షములఁ బాపితి - నీతి- పరుఁ డయ్యె నితనిచా - తురివిద్యా బలమును - బరికింపు రక్షోధిప! - యని పలికిన - గురుసుతు వచనంబును - విని దానవే - శ్వరుఁ డతిమోదంబును - ముప్పిరి గొన - గురునమస్కారంబును - జేసి నిలువ - వరసుతు నంకంబును- జేర్చి ముద్దిడి - బరువయ్యె డెందంబును - బహుకాలంబు - జరిగె నేశాస్త్రంబును - బఠింపిం - చిరి యేయే యంశంబును గురుపుంగవులు విరచింపుపద్యంబును

– సార్థకముగ – నెఱపుప్రమోదంబును – మతి నిన్ను మెచ్చర – సుర బాలకులు నే – ర్తురు గ్రంథార్థంబులు – సరివారిలోపల– సురుచిరత నీతిమతి వౌదం – చున్నవాఁడ భవత్ప్రతాపము – గఱపు మనఁ దంద్రికిఁ గుమారుఁడు – హరి మదిం దలపోసి యిట్లనె ॥నరహరి॥ 11

గురువుల్ నను జదివిం – చిరి నేఁ జదివితి భా – సుర ధర్మార్థమాదిగా– శాస్త్ర – సరసార్థములు బహు – చదివితి నేఁ దండ్రి – సారమెల్లను బ్రోదిగా – వచియింతుఁ గళే–బరము లసత్యంబును – శ్రవణంబు నే – మఱనిదాసత్వంబును– వందనము శ్రీ – హరిపాదార్చనంబును – సేవయు నాత్మ – యెఱుక కీర్తనంబును– దొమ్మిది భక్తి – సరణులు ధ్యానయుతంబును – సర్వాత్మ్మ శ్రీ–ధరునమ్మి నిరతంబును– సద్వృత్తిచేఁ – జరియింప భద్రంబును – అనుచు దైత్యే – శ్వర! తలఁతు నిత్యంబును– దరుణిం గోరుషండు – కరణి నంధేందూదయంబు – సరణి విస్తారబ – ధిరశంఖా రావము – తెఱఁగు నీరిక్త సంసరణము – లరయఁగా హరిభక్తివిరహిత–కరణ ములు వ్యర్థములు శౌరికిఁ గాని తను వది దారు వనఁదగు ॥నరహరి॥ 12

వనజాక్షు నుడువుర – సన రసనయు జనా – ర్దనునిఁ గన్గొనుకన్నులు– గనులు – దనుజారికిని మ్రొక్కు – తల యౌదల మాధ – వుని నాలించువీనులు– వీనులు – సురా–వనుఁ జెందుచిత్తంబును – చిత్తము హరి వలఁ – గొను నంఘ్రి యుగంబును – నంఘ్రులు శ్రీ – ధరుని నుతించుదినంబును – దినము గేశ – వుని వర్ణించుపాఠంబును – బాఠము సతము – వనమాలి రూపఁబును – దెల్పెడి గురుం – డును గురుఁ డనయంబును – సరోజనా – భునిసన్నిధానంబును – జేరు మనెడు – జనకుండు జనకుండును – వనమాలిపూజసే – యనికరముల్ కరములె – ఘనమహీరుహశాఖ – ఖచితదర్వులుగాక – వనజనేత్రుని వినుతి సేయని – వదనమున్ వదనంబె ధమధమ – నినదయుత మగు ధక్క గాకని – జనకునకుఁ బ్రహ్లాదుఁ డనియెను ॥నరహరి॥ 13

హరికిఁ బ్రదక్షిణ – మమరఁ గావింపని – చరణముల్ విన ధారుణీ – జస్థా – వరమూలము లనఁగఁ – బరఁగువాసుదేవ – చరితంబునుం జేకొని – వినలేనిపా – మరులశ్రుతియు శ్రుతియే – గవాక్షను – షిర మగు తత్ప్రతియే –

నేత్రములు శ్రీ – ధరునినిజాకృతియే – కనలేనితి – మిరనేత్రసంస్థితియే – శిఖిపిం
చాక్షు – లరయ దుస్సంసృతియే–ముక్తి యటంచుఁ – జరియించుజనతతి యే–
లాగునఁ బొందు – మతి ముందు సద్గతి యే – రికైన శ్రీ – హరిచింతనోన్నతియే–
తరియించుటకును – శ్రీ – కరముఖ్యకారణ – మిరవొందుజీవన్మో – క్షర మాసం
భోగము – తరుణీసుతవిత్తాశ్వరథకుం – జరపశుక్షేత్రాది సంప – ద్భరితరాజ్యశ్రీ
దలఁప న – శ్వరము నమ్మకు స్వప్న సమ మనె ॥నరహరి॥ 14

భవసంకటాంబుధ–రవితతి విచ్చునె – సువిధుసేవా సమీరము – లేక–
వివిధదుష్కృతమహా – ర్ణవము లింకునె హరి – స్తవవహ్ని ప్రభాపూరము – లేక
విపద్ధ్వాం – తవిదూర మగునె జనా – ర్దనుచింతన – రవిరుచి లేక యనా – రత
నిష్కళం – క విమల మోక్షధనా – గత మౌనె కే – శవుభక్తి సిద్ధాంజనా – ధికత
లేక దా – నవనాథ! కంజాసనా–దుల కైనను – శివకర మని పల్క నా – పల్కులు
ముల్కు – లవి ధమునఁ జెవినాట నా – ర్చుచును గార్చి – చ్చువలెన్ మండుచు
వేగ నా – దివిజారి గురుతనూ – భవుని ధిక్కరించి – యవమతచరితంబు – లు
వినిపించితి విటు – సవరణన్ నీతిశాస్త్రార్థ – ప్రవిదుఁ జేసెదనంచుఁ గొని చని–
తవిలి యర్భకుఁ గుటిలతఁ గఱపి – తివి యహో బ్రాహ్మణాకృతి వనె ॥నరహరి॥

అన విని శుక్రనం–దనుఁ డిట్టు లనియె నో – దనుజ నాయక! యేమును–
విద్వి – షునికథ సెప్పము – విను నీ పాదములాన – తనర మిత్రుల మయ్యును–
శత్రులమా నీ – తనయుని నిటుసేయను – నావుడు గురు – తనయుని క్షమి
యించెను – నసురేంద్రుఁ డం – తను దనూజునితోడను – అనియె నొజ్జ – లును
జెప్పలే దైనను – బేర్కొనుము చె – ప్పినవారి నామ్రోలను నావిని తండ్రి – కినిఁ
బ్రహ్లాదుడు వల్కెను – మోహాంధంబు – నను జిక్కి కడ లేకను – దుర్విషయాస–
క్తిని గృహవ్రతు లయ్యును – జచ్చుచుఁ బుట్టు – చును జెడు జడులకును – వన
మాలిచింతనం – బును గల్గ నేర్చునె – కనఁగ నన్యులు – బోధిం – చినవైన
స్వేచ్ఛనై–నను వనంబుల కొప్పఁ జనినను – మొనసి యంధుని నంధుఁ దూతం–
గొని యభీష్టార్థంబుఁ గాంచని–యనువునం దలపోయ నజ్ఞులు ॥నరహరి॥ 16

పలుకర్మబద్ధులై – తలఁపరు శౌరినిఁ–దలఁతు రెందుఁ బూతమై – సము–
జ్జ్వల మైన శ్రీపాద – జలజరజోభిషి–క్తులు దుష్కర్మవిజైత్రమై – వేదశాస్త్ర–ములచే

నెఱుఁగఁబడెను - దనుజేంద్ర పె - క్కులు వల్క నెల్లెడను - నేల యీగా - ధలు బుద్ధి హరి కిడను - భక్తినావ - వలనఁగాక చెడను - దుర్బుద్ధి వ - ర్తిల దాటగాఁ గడను - సతీసుతమీ - నలసిత మేర్పడను - గామక్రోధ - ములతరగలనడను - సంసరణోగ్ర - జలధి గడువఁబడను - నిల నసాధ్యమని - పలికినసుతునకు - నలిగి తొడల మీఁద, నిలువనీయక త్రోసి - యులికి వేడిమిచూపులను మం - ట లెగయన్ మంత్రులనుగని యీ - ఖలుఁడు పినతండ్రిని వధించిన - చలము నుంచక విష్ణుఁ దలకొను ॥నరహరి॥ 17

అనుజునిఁ గిటియై చం - పినసాపరాధి శ్రీ - శునిఁదద్ద గొనియాడుచు- మాధ - వున కతిభక్తుఁడౌ-చును వెఱపింత లే-క నెదిర్చి మాటాడుచు - నున్నాఁ డిట్టి - జనక ద్రోహిని మీరు నా - సూనుం డంచు - ననుమానింపక వేగ నా - యానతిఁ బూని - కొనిపోయి వధియించి నా - మోముం గనుఁడు - తనయుఁడై వర్తించి నా - పక్షము నిందిం - చెను దండ్రినై యున్న నా - కహితు శౌరి - విను తించు వలదన్న నా-తనువున వ్యాధి - తనయాకృతిని బుట్టినాఁ డియ్యెడ వీనిఁ- దునిమి రండు పొండు నా - విని పెక్కండ్రు - దనుజ వీరు లంత నా - మున శూలహస్తు ల-య్యును వక్త్రము ల్దెఱచు - కొని బొబ్బలిడుచు ను - క్కున హుంక రించుచు - మొనసి శస్త్రాస్త్రముల శూలము-లను దదంగము గ్రుచ్చి నాటిం-చినను గ్రూరతఁ దండ్రిఁ గని వల - దనఁడు నెనరించుకయు లేకను ॥నరహరి॥ 18

పదుగురు రక్కసుల్ - గదిసి శూలములను - జదుప నర్భకునంగము - రక్త - మొదవ దొక్కించుక - యదరదు నులియదు - చెదర దస్థిసంఘము - కందదు మృదు - వదన వారిజంబును - దగ్గదు దృగా - స్పదరుచివిభవంబును- నెదలోఁ బొడ - మదు దీనభావంబును - దానవులు ద - న్నదలించి యుగ్రంబును- మించియుఁ గ్రుమ్మఁ - ద్రిదశారిసుతుఁ డంతను - మాటిమాటి - కి దనుజౌఘ భంజను - వినీలనీ - రద గాత్రు మునిరంజను - సద్భక్తవ - రదుఁ బిల్చు నని శంబును - మది నెంచుఁగాని యా - పద నూని కన్నుల - నుదకంబు నింపం- డుదితభీరుఁడు గాఁడు - కదలిపాఱఁడు చేతు లొడ్డఁడు - గదిసి బంధుజనాళి వేడఁడు - సదయతను ననుఁ గావరేయని - సఖులఁ జీరఁడు తండ్రి దూరఁడు ॥నరహరి॥ 19

అరయ సదాత్మక – మై యిట్టిదట్టిదం – చెటిఁగింపఁగా రాకను – భవ్య – తరపరబ్రహ్మంబు – దానై మనంబు శ్రీహరియం దైక్యత జోకను – నొనర్చి స – త్పరమానందముఁ జెందెను – దన్మయుఁడైన – మఱి ప్రహ్లాదుని నెందును – నిశాచరే – శ్వరుఁడు భటులచేతను – గావించుదు – ర్భరహింసా కర్మంబును – దుర్జనప్రయు – క్తరతిసత్కారంబును – గతివిఫలంబై – యరుగుట గని యంతను– శూలములఁ గ – ర్బురులు గాయము స్రుక్కను – జక్కాడ నె – త్తురు గ్రమ్మ దింతై నను – నొవ్వఁడు నాతో – హరిపక్ష మిఁక బూనను – బూనితి ననఁ డరుదయ్యె ననుశంకను – గరుణింతలేక ర – క్కసఱేఁడు కొమరునిఁ – గరియూథములచేఁ ద్రొక్కఁగఁజేయు నొకసారి – యురగములచేఁ గఱవఁజేయును – గెరలి మంటలఁ ద్రోయఁ బన్నును – గరళమొక్కెడ నిడఁగ నిచ్చును – శరధిలోఁ బడవైచి ముంచును ॥నరహరి॥ 20

ఒకవేళ దైత్యరా – జుకుమారు వివిధబా – ధకము లొందఁ జేయును– రక్షో – నికరంబుచే శైల – ప్రకరంబుపై సాను – నికరంబులం ద్రోయును – నెండల నుంచి – యొకవేళ నలయించును – వర్షమునం దిం – చుక కారుణ్యము లేకను – నిలువంగఁబె – ట్టి కరాళం బగుమాయను – బెగడించు శా – తకుఠా రములచేతను – నొప్పించు మా – నక యుర్విఁ బాతించును – నవరంధ్రంబు – లొకట బంధనసేయును – బెనువాతము–నకు నభిముఖుఁ గావించును – అకట! నీరన్న మి – డక నిగ్రహించును – నొకవేళఁ గశలచే – నొగిలింపఁ బంచును – అకలుషుం దగునందనుని పై – పక మహాక్రోధంబుచేతను – వికల మానసుఁడై యొనర్చెను – వివిధమారణకర్మముల నని ॥నరహరి॥ 21

సురవైరి కోపవి–స్ఫురణచే నర్భకుఁ – బరిమార్పఁగా లేకనుఁ – జింతా– పరుఁడై చిత్తములోనఁ – బరిపరివిధముల – శరధి ముంచితి వీఁకను – వీనిఁ గొండ – చఱులలో ద్రోయించితి – శస్త్రాస్త్రని – కరములఁ బొడిపించితిఁ – దను వున్ మదకరులచేఁ ద్రొక్కించితిఁ – గార్చిచ్చునం – దురవడిఁ ద్రోయించితిఁ – గ్రోధమున ని–ష్ఠురత ధిక్కరించితి – మిక్కిలిబాధ–పఱచి ధాటి శపించితి – నిష్క రుణఁ గ–సరి తద్ద నలయించితి – నిజమాయభీ–కరశక్తి వెఱపించితి–మఱి యేమి చిత్రమో – మడియకుండుటకు ని – ద్ధర జీవనౌషధ – మెఱుఁగఁ డెవ్వరు దిక్కు

– తరలఁ దేయిడుములకుఁ దేజము–దఱుగ కెప్పటి కంటె మిక్కిలి– మెఱయుచును దిగులొందఁ డే నె – త్తెఱఁ గునను వధియింతు ననుకొనె ॥నరహరి॥ 22

దనుజనాయకుఁడు డెం – దమున వీనిమహత్వ – మును దివ్య మది యెట్టిదో – రౌద్ర – మున నే నొనర్చు బాము – లను నొవ్వఁ డిటు వీని – మనస దెంతగట్టిదో – వీఁడట్లుగా–వునఁ దపస్సంపన్నుఁడు – వీఁ డిందు నే – యనువున భయమొందఁడు – వీనితో నా – కును వినాశమయ్యెడు – నని చింతించి – పెను భీతిచే ఖిన్నుఁడు – నై క్రిందుగ – న్గొనుచుఁ దత్ర్పసన్నుఁడు – గాకయున్నఁ – గని రాజుతో నప్పుడు – చండామార్కు – లనె నిట్లు మీ రెన్నఁడు – నెవ్వరిచే వం– చన నొందలే దిప్పుడు – మనమున దిగులేల – యనిమిషేంద్రాదుల – ననిగెల్చి సర్వభు – వనము లేలునీకుఁ – గనుఁగొనన్ వీఁ డెంత వీనివ – చనములకుఁ గలతపడ నేటికి – దనుజనాయక మరల బాలకుఁ – బనుపు సుమతి నొనర్తు మనఁగను ॥నరహరి॥ 23

దను జేంద్రుఁడు గురు – తనయునితోఁ బ్రహ్లా – దునకు గృహస్థులగు– నృపా – గ్రణులకుఁ జెప్పఁద – గినత్రివర్గముఁ జెప్పు – మను డటులం జెలఁగు– ప్రహ్లాదము–ఖ్యునకుఁ దెలిపినంతను – రాగద్వేష – గుణవికారముచేతను – విష యాసక్తి – నెనసి యట్లుగాకను – ధర్మాదులు – తన కగ్రాహ్య మటంచును – లౌక్యార్థరం – జనభేదమే గాకను – ఆత్మభేద – మును లే దనర్థమును – సర్వార్థక– ల్పనము సేయుటెల్లను – దిగ్భ్రమ మిది – యని నిశ్చయించియును – దన కాచార్యులు బోధిం – చిన శాస్త్రమును దధ్య–మనక నిజగురువుల్ గృ – హస్థకర్మా చరణ – మున కరుగునెడ నాటలకు ర – మ్మనుచు దానవసుతులు పిలువఁగ – దనుజరాజసుతుండు వారల – గని విశేషమనీష యొప్పఁగ ॥నరహరి॥ 24

చదివింప రొజ్జలు – చదువు మంచిది మీకుఁ – జదువు సెప్పెద వినుఁడు– తోర – మొదవునంచు నృపత – నూదయుఁ డసురత – నూదయాళి కపుడు – బాలకులార – యుదయలయ ములకును – నీతనువులు – తుదముట్టఁ జాలకను– వెతలొందు న – భ్యుదయ మేమిలేకను – గురుఁడు మోహా – స్పదుఁడై యర్థచయం బును – నెందు సుఖ – ప్రదమంచుఁ గల్పనను – జెప్పును గ్రాహ్య – మిది గాదు శ్రుతులందును – మే లెఱిఁగింతు – విదితంబుగా మీకును – సకలభూతస –

ముదయభవములందును - సదయధర్మార్థా - చరణకారణ మైన - పొదలు మానవభవం - బును దుర్లభంబందు - నధికపురుషత్వంబు దుర్గమ - మదియ శతవర్ష పరిమిత మగుఁ - దదనుజీవితకాలమును నియ - తంబునై యుండు నం దర్థము ॥నరహరి॥ 25

అరయంగఁ దిమిరబం - ధుర మైననిశాకృ - తి రహి సుషుప్త్యాదిగాఁ- జరా - చరముల రిత్తయై - యరుగుఁ బంచాశద్వ - త్సరములందుఁ బాదుగాఁ- గైశోరసుం - దరకౌమార ప్రాయమును - గడవఁగా వ - త్సరముల్ వింశతియును- గడమసంవ-త్సరముల్ త్రింశతియందును - నింద్రియత-త్పర దురవగాహంబును- నైనకామా - ద్యరిషడ్వర్గముచేతను - జిక్కి వానిఁ - బరిహరింపఁగలేకను - హృత్తీవ్యదు - స్తరమైనతృష్ణకును - లోనై భటత - స్కరవాణిజ్యంబులను - అరయఁ - బ్రాణహాని - యైనసమర్థింపు-చు రహస్యబోధచా - తురివిశేషంబులఁ- దరుణీసుతహితవిత్తగోతతి - ధరణిముఖసంసారసింధూ - త్తరణ మొందక తంతు చయమునఁ - బురుగు పోలికఁ జిక్కువడియెను ॥నరహరి॥ 26

వినుఁడు గృహస్థుఁ డ - ల్లన నిజకృతకర్మ - ఘనపాశ బద్ధుఁడయి - ప్రేమ మున శిశ్నోదరా - ద్యనృతసుఖమ్ములం - దున మదోన్మత్తుఁడయి - స్వ కుటుంబపో - షణపారవశ్యంబున - వైరాగ్యవ - ర్థనభక్తిమార్గంబునఁ - జనలేక యెం - దును స్వపర భేదంబున - నజ్ఞధ్వాంత - మున వసించుఁ గావునఁ - గౌమారవే - ళను ధీవిశేషంబున - భాగవతధ - ర్మనియత చిత్తంబున - సలుపం దగు - నవభీష్టముగఁ బొందిన - దుఃఖములరీ - తిని సుఖంబులు గాంచిన - నెనయుఁ గాలానుస - రణమునఁ; గావునఁ - జనదు వృథాయాస - మున నాయుర్వ్యయముసే - య నపవర్గముఁ జెందఁగ జనా - ర్దనభజనమున నంబుజోదరుఁ - డును సమస్తాత్మేశ్వరుఁడు పా - వనుఁడు నిర్వాణప్రదుం డగు ॥నరహరి॥ 27

కనరే గృహస్థులై - మనవారు వెఱ్ఱులై - మనిన విఫల తనము - సంస- రణపాశబద్ధులై - మును గలయోనులం - దునఁ జొచ్చి యనుదినము - గర్భావస్థ- లను బురుషుఁడు ధరను దేహియై పు - ట్టును దన్నెఱుంగకను - గర్మతంత్ర - మునఁ గడముట్టకను - జన్మశత - మునకై మఱి దీనను - శ్రేయస్కీర్తు - లును

లేవు; జగమునను – బుట్టిపుట్టి – యును గిట్టిగిట్టియును – బొరలనేల – మనము పుట్టుచావును – లేని మార్గ – మును నన్వేషింపఁగను – ఘన మైనబుద్ధియౌ – గర్వాంధుఁడై దేహ – మును బెంచి బాలాలో – కనబద్ధమానస – మునను వేలా నిస్సరణలవ – మును గనక సత్పండితుఁడు భా–మినులకుం గ్రీడామృగం బగు– వినరె హీనస్థితి విచిత్రము ॥నరహరి॥ 28

దనుజులు విషయవ – ర్తనులు పొత్తు వలదు – మనము మోక్షాసక్తిని – జనా – ర్దను సేవింతము సుధీ – జనులఁ గూడి బాల్య – మున సుజ్ఞానరక్తిని– నింద్రియవశు – లు నగుదానవులకును – వైకుంఠుభ – జన మశక్యం బగును– గావలయు మా – కని యంటిరేనియును – వినుండు భూ – తనిచయేశ్వరుండును– నిర్వాణచి – ద్ఘనపరబ్రహ్మంబును – కడపల నొ – ప్పినచరాచరములును – స్థూల సూక్ష్మ – తను జీవాళియందును – గుజలాగ్ని వా – యునభోభూతములందును– మొనసి భూతవికార – ము లగుఘటపటాదు – లను గుణసామ్యమ – యినప్రధా నంబునం – దున గుణవ్యతిరిక్తమహదా – దిని రజస్సత్వతమోగుణంబు – లను జగద్బాహ్యాంతరంగము – లను బరబ్రహ్మము వెలుంగును ॥నరహరి॥ 29

అమలానందరూ – ప మనాద్యంత మచిం – త్యము పరమేశ్వరుఁడు – త్రైగు – ణ్యమయమాయాంతర్హి – తైశ్వర్యుఁడై వ్యా – ప్తమును వ్యాపకరూపుఁడు– నై ద్రష్టదృ – శ్యమును భోక్తభోగ్యుఁడు – నై యనిర్దే – శ్యమున వికల్పితుఁడు – నగుఁ దత్కార – ణమున నహమున్ విడుఁడు – సమస్తభూ – తములందు మీ రిప్పుడు – కృపాసుస్వాం – తము సత్యముగ నిల్పుఁడు – నిల్పిన శ్రీ – రమణుండు ముదమందెడు – హరి పురుషో – త్తముఁ డనంతుఁ డాఢ్యుఁడు – మోదింప ని– త్యము మీకు మేలయ్యెడుఁ – గమలనేత్రునిపాద – కమలచింతనామృ –తముఁ గ్రోలి పారవ – శ్యము నొందితిమయేనిఁ – దమకు దైవవశమున నిరభీ – ష్టములుగా సిద్ధించు నిర్వా – ణమును నేల త్రివర్గమును ద్రిగు – ణములు మాయాకల్పితం బనె ॥నరహరి॥ 30

వినుఁడు నిస్త్రైగుణ్య – మునఁ బరమాత్మయై – తనరు హరికి సర్వము– సమ – ర్పణముసేయుట మేలు – పరతత్వజ్ఞోదయ – మున స్వపరభావము – లేక పురుషుం – డును యోగా భ్యాసంబున – నాత్మవికల్ప – మున భేదభావంబున–

స్వప్నము నందుఁ – గనువిశేషముచాడ్పున – విశ్వము మిథ్య – యని నమ్ముఁడు మనంబున – నని ప్రహ్లాదుఁ – డనె వెండి యీ తీరున – నరుండు దా – నను మిత్రభావంబున – మెలఁగుచు నార – దు నకు హరి యొప్పిదమున – మును వ్యాఖ్యాన – మును జేసె నామోదంబున – వనజాక్షభక్తచ – రణరజోనిర్మల – తనులు మహాకిం – చను లేకాంతులు సాధు – జనులెపో యీ జ్ఞానమును భా – వనముసేయఁగ నేర్తు రెద ము – న్న నఘుఁ డగు నారదునియనుకం – పను గ్రహించిన దీవిజ్ఞానము ॥నరహరి॥ 31

ఘన మైనపరమభా – గవతధర్మము వింటి – ననుడు రాక్షసబాలురు – వెఱ – పున దైత్యరాజనం – దనునితో శుక్రసూ – నునికడఁ బలుమాఱులు – ననేకశా – స్త్రనిచయమును విన్నను – లేఁడు గురుం – డును వేఱొకఁ డెందును– రాజశాల – కును శ్రీకంఠునకైనను – జొరఁగా వెలికిఁ – జనరాదు – మఱి నీకును – నెవ్వఁడు సెప్పె – ననఘా! చెప్పుము మాకును – సేవింతుము – నిను భక్తితో మేమును – నీకింత చ – క్కనిహృద్వికాసంబును – నేక్రియఁ గల్గె – విని పింపుమని వేడ్కను – అనవుడు సూరిరం –జనుఁ డైన ప్రహ్లాద – ఘనుఁడు నారదునివ–చనములు దలఁచి యిటు – లనియె మజ్జనకుండు సనితెం – పునఁ దపంబును మందరాగం – బున నొనర్చెడితఱిని సురలున్ – దనుజులతో నని కేగుదేరఁగ ॥నరహరి॥ 32

సురగణాటోపముఁ జూచి పోరలేక – వెఱపున స్వస్థేమలు – డించి – తరుణీపుత్రవి–త్తంబుల దిగనాడి – యరిగిరి దితిసుతులు – పైకొనుచు ని–ర్జరులు భండారంబును – జూఱంగొని – యరుదేర శక్రుండును – జొచ్చి యంతః – పుర మున మన్మాతను – బిట్టదలించి – చెఱఁగొని వేఁబోవను – బులుఁగురీతి – మొఱఁబెట్టి వాపోవను – నారదుం డ – త్తఱిఁ గని యిట్లాడెను – నాకాధీశ – సురలం దధికముగను – శోభిల్లి యీ – కరణి నసురకాంతను – బరఁగ నీగర్భిణిఁ బట్టనేల నా – తురత విడువుమన – సురమునితో నయ్య – మరవరుం డిట్లనియె దానవ – వరుని వీర్యముచేత నీమెయు – దరమున జనించిన శిశువుఁ బవి – ధారఁ ద్రుంపక విడుతునే యన ॥నరహరి॥ 33

అనిన నిర్జరేంద్రునితో మునీంద్రుఁ డి – ట్లనియె లీలావతికి – గర్భ –

జనితుఁడు లోకప్ర - శస్తభాగవతుఁ - డనిమిషమునితతికి - మిత్రుఁ డవైరి -
జనసాంతరంబునను - బొడమిన జనా - ర్దనభక్తియుక్తుండును - రణాటోప -
మున సాధనంబులను - జావఁడు భవ-ధ్ఘనదోర్బలమునకును - నిర్బాధ్యుఁ డౌ-
నని విని మన్నించెను - దాను రమాధీ - శునకు సద్భక్తుండును - గావున నార-
దునకు వలఁగొని యేగెను - బరమానంద - మున దివంబునకును - మునిపతి
పుత్రీభా - వనఁజేసి యూరడిం - చి నిజాశ్రమాంతర - మున నుంచి నీభర్త -
యును దపోమహిమచే రాఁగలఁ - డనియు నీ వందాక నిట నీ - మనసు నచ్చిన
రీతి నుండుమ - యనుచుఁ గూరిమి నిల్పె నప్పుడు ॥నరహరి॥ 34

మునివరునకుఁ బరిచ - ర్య నొనర్చుచుండె నా - ధుని రాకఁ గోరుచును-
నున్నం - తను గర్భస్థుఁడ నగు - ననుఁ గూర్చి మాతల్లి - కిని దయమీఱుచును-
ధర్మతత్వ - మును బ్రహ్మజ్ఞానంబును - నుపదేశింప - విని బహుకాలంబును-
గడచుకత - మున భామినియౌటను - గురిలేక త - ప్పెను మఱచి యదేనును-
నారదమహా - మునిదయ నాయందును - గల్గునిమిత్త - మున నది మొదలుగను-
హృదయమునందు - మునిమత మంతయును - మఱవలేనై - తిని నొకనాఁడైనను-
వినుఁడు నా పల్కులు - విశ్వసించితిరేని - వనితలకైన డిం - భకులకైన నెఱుం-
గనగు మేలు భవాబ్ధితారక - మును దపస్విమతం బనుచు సుర - మునిసదుక్తి
విధంబు బాలుర - కును దయన్ బ్రహ్లాదుఁ డిట్లనె ॥నరహరి॥ 35

అరయ నీశ్వరమూర్తి - యైనకాలముచేతఁ - దరువు గల్గుఫలము-నకుఁ
బరజన్మసంస్థాన - వర్ధనాపక్షీణ - పరిపాక నిర్మూలము - ప్రాపించిన - తెఱఁగునఁ
దనువులకును - గాని షడూర్మ - లిరవొందు నాత్మకును-లేవు గానఁ - బరమాత్మ
నిత్యుండును - క్షేత్రజ్ఞుండు - పరిశుద్ధుఁ డమృతుండును - గగనాదుల కా -
కరుఁడు నిష్క్రియుండును - నాద్యుఁడు చరా - చరసృష్టి హేతువును - వ్యాపకుండు-
పరిపూర్ణతేజుండును - నిస్సంగుఁడు - పరమానందమయుండును - బరతత్వ
మొక్కటి - ప్రజ్ఞాయుతము లగు - సరసత నాత్మల - క్షణములు పండ్రెండు -
నెఱుఁగుచును దేహాదులందునఁ - బరఁగి మోహాస్పదము లగువి - స్ఫురదహం
కారమమకారము - లురుమతిం దెగటార్పవలె నని ॥నరహరి॥ 36

ఎలమిఁ బసిండిగ - నులు గలతావున - లలి హేమలేశంబుల - సము

జ్జ్వలవహ్ని యోగము - వలనఁ బుటంబిడి - యిలఁ గరంగి శిలాదుల - హేమ కారుఁ - డలరుహిరణ్యంబును - గైకొనునటు-వలె నాత్మకృత్యంబును - గారణ కార్య - ముల నెఱింగెడినేర్పును - గలుగువాఁ డొడల నాత్మఁ గాంచఁగను - సదుపాయము - వలన జిద్బ్రహ్మంబును - బడయఁగఁజాలుఁ - దొలిమూలప్రకృతి యును - మహదహం - బులు పంచతన్మాత్ర లను - నష్టప్రకృ - తులు గుణత్రయం బును - మలయుసత్వరజస్త - మములు ప్రకృతివని - యలకర్మేంద్రియంబు - లైనవాక్కరపాద - ములు గుదోపస్థలును ద్వక్దృ - క్కులును గర్ణరసనఘ్రాణం - బు లనుజ్ఞానేంద్రియంబు - లైదును - భూతములతో మనసు గూడఁగ ॥నరహరి॥ 37

అమరు షోడశవికా-రము లని కపిలాది - యమిపుంగవులచేతను-నిర్ణీ-తము లయ్యె నటు సాక్షి - త్వమున నిరువదేడు - నమలాత్మనిత్యంబును - గూడి యుండుఁ - గ్రమమునఁ బెక్కింటను - గూటువ శరీ - రము లయ్యె నందునను-స్థావరజం - గమరూపము లయ్యెను - మూలప్రకృ - తిముఖ వర్గములకును - వేత్తై వజ్రౌ - ఘముల సొచ్చి యందును - సూత్రంబుచం - దమున నిన్నిటిలోనను-వసియించి భా-సము నైన యాత్మకును - జన్మస్థితినా - శము లన్ని గల వంచును-దమి గేరుమిథ్యాత - త్వరులు గాక వివే - కమనంబుతో శరీ - రమున నాత్మ నరయఁ - గొమరు నాత్మకు నవస్థలు గ - ల్గునటుదోచునవస్థలునులే - వు మఱి జాగ్రత్స్వప్న సుప్తుల - సమత నెఱిఁగినదే చిదాత్మని ॥నరహరి॥ 38

భ్రమసంసృతికర్మ - బద్ధ మజ్ఞ కార-ణము గుణబుద్ధికిని - సాధ-కము కలవంటిది - గాని నిక్కముగా ద - సమ విషయాళికిని - మనస్సంభ - వము లిట్టిస్వప్నమును - జాగరణము - సమము నిర్గుణంబును - నైనసద్బ్ర - హ్మము గుణాశ్రయమునను - నుత్పత్తినా-శములు గల్గినట్లును - దోచును విచా-రమున లేనివయ్యును - త్రైగుణ్యాత్మ-కము లగు కర్మములకును - జనకాజ్ఞాన - తిమిర సమూహమును - ఘనమైనజ్ఞా - న మనుభానునిచేతను - సమయించి కర్మనా-శము చేసి భగవత్పా - దములు గనుట మేలు - దైత్యనందనులార - ప్రమదమునను సమస్తలాభా - ర్పణ మొనర్చెడి సాధుజనసం - గమును గురుసేవయుఁ బరేశప్ర-తిమసమారాధనము శుభదము ॥నరహరి॥ 39

హరితత్త్వపరత్వము – నచ్యుతునందలి – సరసస త్ప్రేమయును – దామో – దరుగుణకర్మక – థానామకీర్తన – హరి పాదసేవయును – గమలాధీ – శ్వరుని పూజనంబును – మొదలైన యీ – పరమవిజ్ఞానంబును – వైరాగ్యో –పరతిసాధనం బును – నైనభక్త – పరధర్మంబులందును – రతియును జరా–చరభూతంబులందును– భగవంతుఁ డీ–శ్వరుఁ డాత్మ గలఁ డంచును – సన్మానము – నెఱుపుచుఁ గామం బును – గ్రోధమో హమ – త్సరలోభమదములను – బోరిఁగొల్చి యింద్రియం – బులను బంధించి శ్రీ – ధరుభక్తి సేయ మా – ధవుగతి సిద్ధించుఁ – బరఁగ హరి లీలావతార – ప్రకటశౌర్యకథాగుణంబుల – గరిమ విని పులకించి కేశవ – వరద నారాయణ యటంచును ॥నరహరి॥ 40

వనజాక్షునిమరులు – కొని యాడుఁ బాడును – గొనియాడు మదిలోనను– హరి – కనిపించినా డంచు – వినుతించు వాసుదే – వుని భక్తిసేయంగను – భవ బంధమో – చనుఁడై యజ్ఞానంబును – దూలించి వి–ష్ణునిసాయుజ్యము నొందును– గావున రాగా – దినియుక్తచిత్తుండును – నైనశరీరి – యును సంసృతిప్రహదంబును– నతిక్రమిం – చును హరిధ్యానముననను – బరబ్రహ్మ – మునఁ గైవల్యసుఖంబును– బొందింపనౌ – ననుచు సాధుజనులును – దెలియుదురు – వనమాలిభజనంబును– మనకు దుస్తరము గా–దని సర్వప్రాణహృ – ద్వనజాంతర్యామి య–య్యు నభము క్రియ నుండు – నెనయు విషయసుఖంబుచే న–య్యెడిది లే దస్థిరప్రాణుల–యిన మనుష్యుల కెందు వ్యర్థము లనదగున్ మమకారమదములు ॥నరహరి॥ 41

అతిచంచలం బైన–సుతదారహితబంధు – ప్రతతిరాజ్య కోశము – మంత్రి– స్తుతభృత్యమణిమంది – రతురంగమాతంగ – కుతలాదికైశ్వర్యము – నిష్ఫల మగున్– గ్రతుముఖపుణ్యంబును – జేసినఁ గల్గు – తతస్వర్గభోగంబును – బుణ్యక్షీణ – గతికిఁ గారణంబును – గాన నరుండు – క్షితి నే విద్వాంసుఁడను – ననునభిమాన– గతిని సుకర్మంబును – నొనర్చి సం – చితము లమోఘంబును – నానొప్పున – హితఫలము లొందును – గర్మము నిరీ – ప్సితుఁడై సేయఁదగును – మతిఁగోరి చేసిన – మతిదుఃఖములు గల్గు – ధృతి పురుషుండు సం – గతభోగార్థ మపే – క్షితుఁడగున్ దేహం బనిత్యము – మృతవపున్ శున కాదులుం దిను – నతులకర్మలఁ జేయుదేహియు – హితముగా గురుకర్మబద్ధత ॥నరహరి॥ 42

లతితకర్మానుకూ–లము లైనశరీర – ములు దాల్చి వెండియును – భ్రాంతి–వలన జీవుఁడు కర్మ – కలితకళేబర–ములను విస్తరించును – అజ్ఞానస – మ్మిళిత తంత్రములును – ధర్మార్థకామ – ములు త్రివర్గంబులును – బ్రజ్ఞానైక – సులభంబు మోక్షంబును – ముక్తిప్రదుఁ – డలరు ముకుందుండును – సర్వభూత – ములకు నాత్మేశుండును – బ్రియుండు దన – వలన నైనవిశ్వంబును – మహాభూత – ములతో జీవసంజ్ఞను – వెలయునిష్కా – ములయి హృద్గతుండును – జలజాక్షుని భక్తి – సంశ్రయింపఁగా – వలయుదైత్యదే – వభుజంగ గంధర్వ – కులధరాజను లందు శ్రీవై – కుంఠుపాదసరోజయుగమును – నలఘుభక్తి భజింప ధన్యత – వెలయు నెవ్వండైన నని మతి ॥నరహరి॥ 43

దనుజడింభకులతో – డను బ్రహ్లాదుఁడు వెండి – యను భగవంతుఁడును–దెల్పఁ – గను వ్రతయజ్ఞము – లను శౌచశీలము – లను దానతపములను – జిక్కఁడు సద్భ – క్తిని జిక్కినక్రియను – వాసుదేవుఁ డని సిద్ధముగఁ జెప్పెను – భూసురత్వ – మును నిర్జరత్వమును – జాలవు జనా – ర్దను కృప నొందఁగను – నధికశాంత – మును హరి మెప్పించను – సద్భక్తి చా – లినభంగి గుణరంజను–లార! యక్ష – దనుజ భుజగులైనను – మృగాభీరాం – గనశూద్రశబరులును – జెనఁటి జీవులైన – శ్రీహరిసర్వభు – వనరూపుఁ డంచుఁ బా – వన మోక్ష మొందుదు – రని మనకు లోఁబడెడుమార్గము – లను వచింపుదు రమృతపదసర – ణిని వచింపరు గురువు లజ్ఞత – మునిఁగి మన మిటు గుంద నేటికి ॥నరహరి॥ 44

మనకుఁ బఠింపిం – చినపుస్తకములు వీ – డ్కొని రండు తత్వమును – జెప్పె – దను బొండు విననొ – ల్లనివారు కర్మ బంధనముపాలై చెడను – గావున నాడ – మనము శ్రీజనార్దను – హరిశుభయశం – బును బఠింతము వేడ్కను – వీడుద మిఁక – దనుజులసంగంబును – గూడుదము – వి – ష్ణునిభక్తకోటులను–విత్తము సంస – రణ మహా పటలంబును – వ్రచ్చుదము వృ – జన కామ వర్గంబును – నిత్తము చిత్త – మును ముకుందునకును – బొందుదము – చి–ద్ఘననిర్వాణసుఖంబును – మనకు మేలగు నిటు – లని రహస్యంబున – దనుజేంద్ర తనయుఁ డా – దనుజ బాలురతోను – నెనసి యయ్యెయెడల మోక్షస – రణిని బోధించినను వారలు – మొనసి గురుశిక్షితము లగుచదవు – లను వదలి హరి భక్తులై రిటు ॥నరహరి॥ 45

హరిపాదభక్తిత - త్పరులై యుండుట మది - నెఱిఁగి మగుడి వచ్చియు-
రక్షో - గురునందనుఁడు వేగ - సురవైరి కనె నిట్ల - సురసూనులనుగూర్చియు-
లోలోన ద - బ్బర లంచు నా శిక్షను - మఱపించి యం - దఱ మోక్షాయత్తులను
జేసె మనకు - దొరకొనె మోసంబును - నీ దక్షత - మెఱయఁ జక్కన గాఁగను-
నిశాచరే - శ్వర! కావింపవలెను - నెప్పుడు రమా - వరుగాథలు మాకును -
జెప్పుమని యొ - ల్లర యివి చదువంగను - నుల్లంబు లుం - తురు దైత్యసూను
లును - నేక్షణమైన - సరసిజాక్షుని కథను - మఱువఁడు లేశము - గరిమ నేఁ
జెప్పిన - చరితలు నొడువఁడు - చెనటిపల్కు లని - ధర పవిత్రం బైనరజనీ-
చరకులంబున బుట్టెఁగద వె - క్కురు జనించిన రీతి దనుజే - శ్వర! మఱెక్కడి
సుతునిఁ గంటివి ॥నరహరి॥ 46

అనవుడు శుక్రనం - దనునిచేఁ బుత్రువ - లనివిరోధోక్తులను - వీను-ల
నసిధారలై సో - కిన మండి దెబ్బఁ ది - నినఫణీంద్రునివలెను - బవనప్రేరి - తని
తాంతాగ్ని క్రియను - రోషోగ్రభీ - షణయుతచిత్తుండును - నిజసూనుమా -
రణసంరంభకుండును - బటురక్తలో - చనుఁడై సుతు రావించెను - నిర్దయుఁడై
మ - న్ననసేయుటే మానెను - అశనితుల్య - ఘన కఠినోక్తులను - నదల్చుచుఁ-
దనయు సద్గుణసదను - నజ్ఞాన కా - ననవహ్నినుతసుజను - వనమాలి సత్పాద-
వనజాత యుగళోపా - సనసుధాపానచి - త్తునిఁ బ్రహ్లాదుని ధిక్క - రణ మొనర్చి
హిరణ్యకశ్యపుఁ - డును బలికె గగనమున మచ్ఛాసనముననుగాక రవి యధికము-
గను వెలుఁగ వెఱచురాయనె విను ॥నరహరి॥ 47

అనుకూలుఁడై గాక - యఖిలావసరములం - దును విరోధంబునను -
అనిలుఁ - డును వీవ వెఱచు మె - ల్లన మత్ప్రతాపాగ్ని - కిని స్వేచ్ఛావశమునను
వహ్నియు వెలుం - గను వెఱచున్ నాకును - మదాదేశ - ము నతిక్రమించియును-
దండధరుం - డును బ్రాణులను జంపను - వెఱచు నాప్రెమో - లను శిర మెత్తఁగను-
శక్రుఁడు వెఱ - చును సురయక్షులును - గిన్నరహయా - ననఖగోరగులును -
నాకున్ వెఱతు - రన వెఱవ వీ వెందును - నీ కేది దిక్కని లోకపాలురును -
మొనసి విద్వేషుల - య్యును మామకాజ్ఞోల్లం - ఘన సేయ నోడుదు - రనుపమ
రోషాగ్ని - కిని జగత్త్రితయమున్ వికంపం - బునను భీతిల్లఁగ మదుక్తిన్ - వినక

సాహంకారివై చెడి – చనఁగనుంటివి దుర్మతీ! యనె ।।నరహరి।। 48

ఘనముగఁ బద్మనా – భుని సన్నుతించెదవు – ముని సురేంద్రాదులను–నాల – మునఁ దెగటార్పఁగఁ – దను వీరుఁ డగునేని – నను నెదిరింపలేకను – దాగుట యేల – కనిపింపఁగా రాకను – నాచార్యోక్త – మును మాన్పి బాలురకును–గైవల్యాస – క్తినిఁ బుట్టించి నీవును – వాచాలత్వ – మును జూపి వైకుంఠును – వర్ణింతు వీ – దనుజాన్వయవిధంబును – జెఱచితివి నీ–చునిఁ గులద్రోహి నినుఁ–ద్రుంచి వంశ – మును నిర్దోషము సేతును – సర్వదిశ – లను జయించినాఁడను – మును నీకు దిక్కెవ్వ – రను నోరిశక్రాదు – లును దిగ్భూపతులెల్ల– నను దిక్కనుచుఁ గొల్తు – రనయమున్ – జగములను బలయుతుఁ – డనఁగ వీరుఁడనై మహాబలు – లను జయించితి నెవ్వరి బల – మ్మునను నాడెదొ ప్రతిరిపుఁ డవై ।।నరహరి।। 49

అను జనకునకు మె – ల్లన వినయంబుతో – డను సుతుఁ డిట్లనెను–దిక్కు – లును గాలంబు నే ది – క్కున లేకుండుఁ గల్గు – మును దిగాది యగుచును – నే దిక్కు లేని – జనుల కెది దిక్కయ్యెను – దిక్కదియె నా – కును దండ్రి యీయెడను – గాలాకృతు – లను గల్గి యన్నింటను – గుణాశ్రయుఁ డ – యిన విభుఁ డంతటను – బలేంద్రియ – ఘనప్రభావాత్ముఁ డును – నై వినోద – మున నెల్లజగములను – గల్పించుఁ బా – లనసేయుఁ బొలియించును – అచ్యుతుఁ డన్ని – టను నన్ని రూపులను – నెనసియుండఁగలఁడు – మనసు సమంబుగా–నొనరింపు త్రోవద – ప్పినమానసంబుకం–టెను విరోధులు లేరు నీమన – మును వశంబునుజేయు మయ్య – దనుజభావము వీడుమయ్య – విను మెవరు మేలాడ రయ్య ।।నరహరి।। 50

జనక! గడియలో – నను భువనము లన్ని – టిని జయించినవాఁడవు – హృషీ – కనికరమును మనం–బును గెల్వఁజాలవు – నినుఁ బీడించును బాయవు–బలవద్వేష – లును గల రార్వురును – భిన్నులఁ గావిం – చినజీవతతిలోనను–నీకు విరోధి – యును లేఁ డొక్కఁడైనను – నసురేంద్ర! పా – లనసేయు ధీరతను–ఖండింపుము – పెనుకర్మబంధంబును – వీడుము సంస – రణము నీషణంబులను–నిల్పుము జనా – ర్దను భక్తి మదిలోనను – నావుడుఁ బ్రహ్లా – దునకు దైత్యవిభుం

డును - దునిమిన మడిసెద - నని కంపింపక యోరి - చెనటి నిష్ఠురోక్తు - ల
ననుం గుంపింతు చా-వునకుఁ దెంపరివై పదరెదవు - విను జగన్నాథుండు నాకం-
టెను గలండే భూతకోటుల - కును విభుం డొక్కఁడును లేఁడనె ॥నరహరి॥ 51

మును మద్భ్రాతను వధిం-చిన నే వెదకితిఁ బల్మా - రును నా జనార్దను
నీ - విశ్వ - మున లేఁడు మఱి వాఁడెందున గలఁ డోరి యే - యనువున
నుండునునీ - వాఁడెట్టిజా - డను నిట కేతెంచును - నుక్కడంచె- దను నిన్ను నా
విష్ణును - బ్రేలెద వీలా - గున వానిబంటుగను - నావిని దైత్యేం- ద్రునకు
భాగవతుండును - ఆనందాశ్రు - కణసిక్త నేత్రుండును - గోప మింత- యును
లేక నిశ్శంకను - నెదన్ మధుసూ - దనునిఁ దలంచియును - నమస్కార-
మొనరించి యిటు లనెను - వనరాశిఁ గలఁడు గా - డ్పునఁ గలం డంబర -
మునుఁ గలఁ డవని వ-హ్నినిఁ గలఁ డంతట - నినశశిగ్రహతారకములం -
దున దిశల నిశలం బగళ్లం - దునఁ ద్రిమూర్తులఁ గలఁడు ప్రణవం - బునఁ
గలఁడు విశ్వమున హరి యనె ॥నరహరి॥ 52

కలఁడు త్రిలింగవ్య - క్తులయందు నన్నిటఁ - గలఁడీశ్వరుఁడు జనక -
వెదక - వలసినపనిలేదు - తిలకింప నీనాయె - డలను వెలుఁగును గనుక -
నిందుఁ గలఁ డం - దుల లేఁడని చెప్పను - సంశయింప - వలదు హరి విశ్వం
బును - బొంది యెందెం - దులను భావించినను - దనుజేంద్ర! యి - మ్ములఁ
గలఁ డేక్రియను - సర్వరూప - ముల హరి గలఁ డంచును - బ్రహ్లాదుండు -
పలుక మదోన్మత్తతను - హరి యెందెం-దులను లేఁడని నందను - నలిగి గర్జింప
ను - జ్ఞ్వలనృసింహాకృతి - నిలఁ జరాచరగర్భ - ముల నన్నిదిశలందు - వెలయు
నుద్దండ ప్రభావము - నలవడఁగ నయ్యవసరంబునఁ - బలికె రక్కస ఱేఁడు
డింభక - జలజనేత్రుఁడు సర్వమయుఁడని ॥నరహరి॥ 53

హరి సర్వాకృతులం ద - లరు నంచుఁ బలికెద-వుర యీ స్థంభమునను-
మఱిక - న్పఱుపఁగలవె నీ - హరిని గిరినిఁ గను - పఱుపకుండినయంతను -
మేదినిపై నీ - శిరముఁ ద్రుంచివైతును - నీకాయ మ - సురులు మెక్క నిత్తును-
అయ్యెడ దామో - దరుఁ డడ్డపడ నీకును - వచ్చునె యనఁ - బరమభాగవతుండును-
నైనట్టి శ్రీ-ధరునిజభక్తుండును - బ్రహ్లాదుండు - మరలఁ దా నిట్లనెను - విరించి

మొదలు మఱి తృణపర్యంతమును – విశ్వాత్ముఁడై – వరలుఁ బరేశుండును – బరికింప నీ స్తంభాం – తరమున నుండఁడె–గరిమ నీ స్తంభాంత – ర్గతుఁడై యుండుటకు – నరమ రేమియు లేదు కన్నుల – కఱవు దీరఁగఁ దోచు రూపో–త్కరముగా నన విని మహోగ్ర – స్ఫురణశౌర్యోద్ధతిని లేచెను ॥నరహరి॥ 54

కినుక గద్దియను డి – గ్గనుఱికి యొరఁబె–ట్టినఖడ్గంబుఁ గేలను–దాల్చి–యును ఝళిపించుచు – గుణనిధి యగు ప్రహ్లా – దుని ధిక్కరించుచును– డింభక మూఢ – వినరా నీవిష్ణుండును – జగద్రూపుఁ – డని భాషించెద వైనను– నిందుఁ గలఁడే – యని మదోద్రేకంబును – మించఁగా నా – దనుజేంద్రుఁ డఱ చేతను – వ్రేసెను విశ్వ – జనదృగ్భీషణదంభమును – నత్యుగ్రని – స్వనితప్రభాశుంభమును– స్తంభంబునను – ఘనరోషా వేశమునను – మహౌద్ధత్యమున విస్రంభమునను – బెను హుంకరించి బా – లుని ధిక్కరించి యిం – దునఁ జూపుమని కన – త్కనకకంకణని – స్వనములున్ నిండార దిగ్వా – రణ రదనభేదనబలిష్ఠం– బు నగుహస్తంబునను వ్రేసిన – ధ్వనికి దశదిశ లదరె నప్పుడు ॥నరహరి॥ 55

మఱి చిట్లిపడి మిఱుం – గురులు చిటచిటల దు – ర్భరమై పెటపెటపగిలి– మహ – త్తరవిపుల స్తంభాం–తరమునఁ బ్రళయావ – సరమునఁ బొడమి మిగిలి– మహాజంఝా – మరుదుపేతముగను – బలాహకౌ – ఘరహి నిర్గతముగను – పరిసాంద్ర ని – ష్ఠురదుస్సహంబుగను – నిర్ఘాతని – కరనిస్వానాభంబును – నగుచు భయంకర ఛటచ్ఛటలంచును – స్ఫుటస్ఫుటో – గ్రరత పుంజంబులును– దుర్వారబం – ధురముగ నెగయుచును – భూవ్యోమకు – హరాంతరాళంబును – నిరవకాశ మొనర్చి – నిండినఁగని చె – చ్చెర దోదూయమాన – చిత్తులై వెఱగంది– పరవశతను విరించివాసవ – వరుణవహ్ని పవనముఖచరా – చర జగద్బ్రహ్మాండ భాండము – నెఱిఁ బగిలి పరిస్ఫోటితంబుగ ॥నరహరి॥ 56

కలితపంకేజయు – గళనికాశసము – జ్జ్వలచక్రచాప హల – కులిశజలచర రేఖాంకి–తలసత్పాదతలుం – డలఘుది గిభప్రబల – శుండాదండ – లలితోరుస్తంభుండును – ఘణంఘణా – తులమణికింకిణులును – మొరయుకాంచీ – వలయవలయితంబును – బీతాంబరము – వెలయుకటితటుండును–నిమ్న గావ–ర్తులనాభీవివరుండును – ముష్టిపరిమి – తలసన్మధ్యుండును – గర్కశకులా–చల

సమవిశాలోరుండును – నిశాట ధై – ర్యలతాలవిత్రుండును – ఖలదనుజేంద్రోర–
స్థలవిభేదన మహో – జ్జ్వలలాంగూలుండు ని – శ్చలధైర్యధుర్యుఁడు – కులిశ
నిభము లరాతిగహన – జ్వలనకీలాభములు సుజనా – వలి దృగైకచకోరశశిరే –
ఖలన వెలిఁగెడునిశితనఖరుఁడు ॥నరహరి॥ 57

తనరుశంఖసుద – దర్శనగదాప్రముఖసా–ధనసమాకలితుండును–నుత్తుం–
గనగేంద్రకఠినశృం – గనిభవీరోగ్రరం – జనభుజార్గళుండును – నవమంజీర –
మణిపుంజరాజితుఁడు – కేయూరకం – కణహారకిరీటుఁడు – హారాదిభూ–షణ
సదలంకృతుఁడు – త్రివళీయుత – ఘనకంబుకంధరుఁడు – రోషావేశ – మునఁ
జలితాధరుఁడు – విద్యుల్లతౌ – ఘనిభదంష్ట్రాంకురుఁడు – కాలహుతా – శనకీలా
భరసంజ్ఞుడు – మేరుమంద – రనగగుహ సమాస్యుఁడు – ఘననాశికాభీలాం –
తనిబిడనిశ్వాసా – త్యనిలోష్ణతప్తమై–వని రాశిఘూర్ణిల్ల – నొనరఁబూర్వాద్రిసల్లలితా–
రుణసుమండలసదృశపృథులో – చనము లలర బలారిధనురుప – మనవభ్రూభ
యదముఖ మడరఁగ ॥నరహరి॥ 58

లలితగండశైల – తులితనిష్ఠురగండ – స్థలయుగళోన్నతుఁడు–మహో –
జ్జ్వలసంధ్యారుణధాతు – జలదమాలిక నిభా – మలసటాచ్ఛటయుతుఁడు –
శంఖాభని–శ్చలితోర్ధ్వ కర్ణుండును – సుధాంభోధి–చలితకల్లోలుండును – శీకరాకృ–
తిలసత్కేసరుండును – శశిమయూఖ – విలసద్గౌరకచుండును – గర్జానినద –
దళితదిగ్గజకర్ణుండును – దుర్లోకృధ – వళనగదేహుండును – ఘోరాసుర – కుల
గర్వాపహుండును – బ్రహ్లాదనుత – విలసచ్చరితుండును – బలుఁడు హేమకశ్య–
పవధార్థమై ని – స్తులవీరరసమహా – త్కలితప్రభావుఁడై – యలఘుతరనరసింహ
దేవుం – డావిర్భవించినన్ గన్గొని – యిలను నరమూర్తిగా దిది కే – వలము హరి
మూర్తిగా దిది యని ॥నరహరి॥ 59

నరరూపమును గే – సరిరూప మున్నది – హరిమాయా రచిత మిది –
యగును – వరభక్తుఁ డాడిన – కరణి సర్వగతత్వ – మిరవొందఁగాసొరిది–దలఁచి
యిందు – నరసింహరూపమును – దాల్చియును శ్రీ – ధరుఁడు శిక్షింపఁగను –
విచ్చేసె నీ – హరి చేత మృతి నాకును – సిద్ధంబైనఁ – బొరి మద్విక్రమంబును–
బెంపును సురలం – దఱు వీక్షింపఁ జరింతును – హరింతును – హరి నాజిని

జయింతును – నటంచు ని – ర్భరదృఢచిత్తంబునను – గద యెత్తి త – త్తరమున నార్చుచును – బరువడి భయదకే – సరిని డగ్గఱుమత్త – కరిచందమున నిశా–చర కుంజరుండును – వరలునరసింహదేవునకు నె – దురుగ నడచి తదీయ మగుది – వ్యరుచి సన్నిధి దావశిఖి డ – గ్గఱినఖద్యోతంబువడవున ॥నరహరి॥ 60

కనలుచుఁ గర్తవ్యా – కర్తవ్యమూఢుఁడు – గను నుండ నిర్గతమై – నదీ–ప్తిని యుగాంతకాల – మున మున్నజాండ భాం – దనిరోధకాత్మకమై – యున్నత మిస్ర – మును లోక త్రయంబును – గలిగించువే – ళను సాత్వికతేజమును–నిధిగా నొ – ప్పినవిష్ణునికడను – దీపించునె – విను తామసుల నేర్పును – జననాయక–దనుజేంద్రుఁ డంతటను – నుద్దండంబు–గను గదాదండంబును – ద్రిప్పుచు వ్రే–సిన నరసింహుండును – నహి డేగ ప – ట్టినగతి వానిం బట్టెను – దనుజేంద్రుఁ డంత నే – ర్పునఁ దప్పించుకొని – కినుక గాఢబలం – బునఁ గుప్పించి నాక–మున కెగసి పక్షికులరాజచ – రణగళితభుజగంబు తెఱఁగున – మొనసి వేగమ తలఁగియు న్నిజ – ఘనభుజాటోపం బెలర్పఁగ ॥నరహరి॥ 61

సురవైరియుగ్రత – నరసింహుఁ దాఁకిన – వెఱచెనంచుఁ దలంచఁగా–సురని – కరము లంబుదవి – సరముల డాఁగి నృ – హరి జయము భజించఁగా–నిరీక్షింపఁ – గను రణదక్షతను – అసివర్మంబు – లును దాల్చి చలమునను – భూ నభంబు–లను విచిత్రముగను – లంఘునని – పుణత లాఘవంబులను – గరాళవ–దనుఁడై యాకసమునను – సాళువమురీ – తిని సంచరింపఁగను – బంచాస్యసం–జనితాగ్నికీలలును – సందు లేకుండను భూనభం బెల్లను – బెనుగ్రమ్మఁగ దంష్ట్రా–భీలధగధగ దీ – ప్తి నసురేంద్రుకన్ను – లును నంధములు గాఁగ – ఘనతటిన్నిభ నఖరుచులు నె – క్కొన సటల్ ఝళిపించి గర్జన – మునఁ గనుల్ సారించి వడిఁ జెం – గునను దైత్యుని నొడిసి పెట్టెను ॥నరహరి॥ 62

సరకుసేయక యతి – త్వరగతిఁ బన్నగే – శ్వరుఁడు మూషకంబును – నొడయు – తెఱఁగున నరకే – సరి పట్టుకొన నిశా – చరుఁడు ప్రాణభయంబును–గదురఁగ లోన – ఖరతర జిహ్వునకుఁ – బాలితభక్త – వరనికరాంహునకు – నంతటఖగే–శ్వరుఁ దహిం జీల్చుటకుఁ – గైకొన్న ట్ల – సురుని నూరుల కడకుఁ–జేర్చి నఖవి – సరముల గ్రుచ్చి ఘనకు – లిశదృఢ తను – సురరాడగ్ని యమకు–

బేరాదిని - ర్జర సాధుజనకంటకు - హేమకశిపు - నురముఁ జించె ఘనకు - తారాభన - ఖరముల నంతంతకు - మఱి రుధిరము నిరం - తరముగ వర్షింప- ఖరతరనాసికో-దరముల వ్రచ్చెను - గురుతరాంత్రౌఘములు గొని కం - ధరమునను మాలలుగఁ జేసెను - దఱిగివై చెను మాంసఖండము - లురుగతుల దుష్టాత్ము నప్పుడు ॥నరహరి॥ 63

ఒనరంగ నరరూప - మును దగుమృగరూప - మును గాని నరసింహుఁడై- రాత్రి - యును దివంబును గాకుం - డిన సంధ్యాసమయము - నను మహోగ్ర రంహుఁడై - యంతరంగ - మును బాహ్యమును గాకను - సభాద్వార - మున భూనభంబులును - గానియూరు - లను బ్రాణసహితంబును - బ్రాణ రహిత - మునుగాని నఖములను - జగత్కంట-కుని బాధిత సుజను - వధించె ద - హన కీలాననుండును - గరాళభీ - షణ దీర్ఘ జిహ్వుండును - శోణితపంకా - రుణిత కేసరుండును - ఘన కుంభికుంభద - ళన మొనర్చి యేతెం - చినమృగేంద్రుఁ బోలి - దనుజేంద్రహృదయభే - దన మొనర్పఁగఁ దద్రుధిరమం - టిన నఖంబులు సాంధ్యరాగా - రుణిమ శశిరేఖలపొలుపుఁ గనె - ననిమిషావళిమనము లలరఁగ ॥నరహరి॥ 64

తనకట్టెదుర నాయు - ధంబులు గొని రణం - బునకుఁ దత్తరంబున - నెదు - ర్కొనురక్కసులఁ బెక్కం - డ్రను జక్రాదిసా - ధనముల నాసమయమున- నుక్కడగిం - చెను సాహస్రంబులను - రణసంరంభ - మును జాలించి యంతను- దృష్టి క్షేప-మును భీకరంబుగను - సభాసింహా-సనమునఁ గూర్చుండెను- మహో గ్రుండ - యిననరసింహుండును - గరాళవ - దనముతో నొప్పఁగను - వెఱచిరి సుర - గణములు వీక్షింపను - ఖగనాగచా - రణసిద్ధాదులందును - విను మొకరును సమీ - పింపరు భీతిసురాం - గనలు కుసుమవర్ష - మును గురియించిరి - నొనర మింటను సురవిమానము - లును హయాస్యులగాన మచ్చర - పణఁతు లాటలు దివ్యభేరీ - ధ్వనులు దిక్కులం బిక్కటిల్లెను ॥నరహరి॥ 65

హరివిధీంద్రపుర - స్సరు లగువిబుధకి - న్నరపన్నగ సిద్ధులు - విద్యా- ధరగంధర్వకిం - పురుషచారణయక్ష - గరుడసాధ్యముఖ్యులు - ప్రజాపతులు - నరహరిసుదర్శనము - నొనర్పఁగ - నరుదెంచి కరయుగము - ముకుళించి భ-

క్తిరతి నమస్కారముఁ – గావించి శ్రీ – నరసింహునిఁ బ్రియము – మోదమ్మొ గ–
దుర నుతించునవసరము – నం దజేంద్రా – మరముఖులు స్తవము – నొనర్పఁ
దొ – దరి సమస్తవిశ్వము – ఘనలీలాచా – తురిఁ గల్పించి రక్షణము – హర
మొనర్చు మహత్తరశక్తికిని నిత్య – పరిపూర్ణజ్యోతికిఁ – బావనమూర్తికి – నిరుప
మానందునకు నక్షర – పురుషున కనాదిమధ్యాంతున – కరుణకోటివిలాసయుతు
నకుఁ – బరమునకు సన్నుతు లొనర్చిరి ॥నరహరి॥ 66

నరసింహు నీక్రియ – హరవిధీంద్రముఖ–సురలు వేఱు వేఱను – బెక్కు–
తెఱఁగుల వినుతించి – తీవ్రరోషము మాన్పు – తెరు వేమియును లేకను –
నృసింహు డ – గ్గఱఁ జేర నిందిరను – బిలిచి నీవు – హరి కిల్లాల వౌటను –
హరి సేవాత – త్పరచిత్త వగు దీవును – హరిరోషాప హర మొనర్పు మన్నను –
రమయుఁ బ్రాణే – శ్వరుని డాయంగను – నరిగి ప్రళ – యరవిబింబ మగును–
గాని ముఖము – వరశశి బింబమును – గాదు చూడ్కి – స్ఫురదగ్నిసంఘమును–
బరికింప నగుఁగాని – పరమప్రసాదభా – సురము గాదువీరో – గ్రరుచి నొప్పునే
కాని – సరసకరుణాస్ఫూర్తిగాదు – స్ఫురణభీషణదంష్ట్రతీక్ష్ణరు – చిరము గప్పెడుఁ
గాని మంజుల – దరహసితవదనంబు గాదనె ॥నరహరి॥ 67

ఖరనఖనృసింహవి – గ్రహ మగుఁగాని సుం – దరవిగ్రహము గాదని –
స్త్రీలు – పరికింప రాదని – హరిచేత మున్ను వి–న్నది కన్నదియు లేదని–యిటుల
నృకే – సరిభీమరూపంబును – వీక్షింప నిం – దిరతోఁబల్కకున్నను – శంకించి
శాం–తరతుఁ డైనమీఁదను – బ్రసన్నత్వ – మురుఘటించు నంచును – నున్నంతను–
బరమేష్ఠి యయ్యెడను – దేవునిరోషో – త్కరము నివారింపను – శక్యము గా ది–
తరుల కంచును ద్వరను – బ్రహ్లాదు డ – గ్గఱకుఁ జీరి నీవును – నరహరికోపవి–
స్ఫురణ మాన్పు మనఁ – బరమభాగవతశే – ఖరుఁడైనబాలుఁడు – కరములన్
– ముకుళించి మెల్లన – నరిగి వినయవివేకముల శ్రీ – హరికి సాష్టాంగ
ప్రణామము– లాచరించిన భక్తవశుఁడగు ॥నరహరి॥ 68

పురుషోత్తముఁడు నిశా – చరరాజసుతుఁ గని – కరుణారసహృదయుఁడై–
చీరి – సరవి మంగళప్ర – శస్తహస్తము బాలు – శిరమున నుంప నిర్భయుఁడై –
యుండఁగను శ్రీ–హరి కరస్పర్శంబును – సేయ విజ్ఞా – నరతుఁడై మోదంబును–

డెందమ్ము ము - ప్పిరిగొన దేహంబును - హర్షపులకాం - కురితబాష్పజలుండును - నయవినయా - భరణభూషితుండును - ప్రియగద్గద - స్వరసుభాషితుండును- ఏకాగ్రభా - సుర దివ్యచిత్తుండును - హరిపాదపం - కరుహోత్తహృదయుండును- సరసభక్తిని గరాం-బురుహముల్ - ముకుళించి - సురలు సిద్ధులు మునీ- శ్వరులు బ్రహ్మాదులు - నిరఘహృదయములన్ నినుం బలు - తెఱఁగుల విచారింపుచు నిరం - తరముఁ బారము ముట్ట లేరట - యెఱుఁగ నిను నే నెంతవాఁడను ॥నరహరి॥ 69

దనుజతనూభవుఁ - డను గర్వమదయుతుఁ - డను బాలుఁడ జడుండను- నిను వ - ర్ణనసేయఁగలనె? నే - ర్పును వంశంబును దపం - బును దేజము శ్రుతంబును - సౌందర్యం - బును మహోద్యోగంబును - బ్రతాపం - బును బౌరుషబలంబును - జపహోమము - లును జాల వెన్నఁగను - భవత్తుష్టి - కిని గరిచయమువలెను - నిర్మలభక్తి - నొనరింపఁగా దగును - దానము ధర్మ-మును సత్యశాంతులను - దపమున యజ్ఞ - మున నసూయచేతను - దర్పించుకుం - భినిదేవునికంటెను - దనుమనోవాక్కర్మ - ధనముల సమత ని - న్ను నుతించు శ్వపచుఁడై - నను ముఖ్యుఁడౌ మతి - తనర నజ్ఞుఁడు సేయు నపరా - ధములఁ జేకొనఁ డీశ్వరుఁడు గా - వున సమస్తార్థముల నీశా - ర్పణముసేయుట ధర్మ మగు నని ॥నరహరి॥ 70

పరమదయాళుఁడు - హరి భక్తబాంధవుఁ - డరయ నల్పుఁడ స్తుతిని - సేతు - వెఱవు లేక నే-నెఱిఁగినంత నీ - స్మరణచే సద్గతినిఁ - బొందఁగలఁ డి- ద్ధరను బాలిశుఁడై నను - సకలవిశ్వం-భర! నీయాజ్ఞ శిరమునను-బూని సేయు- గరుడసిద్ధసాధ్యులును-బ్రహ్మాదిని - ర్జరులు భీతిచేతను - గాంచి నీభీ- కరరూప మును డాయను - వెఱగందుచుం-డిరి మాను రోషంబును - నీచారుసుం-దరవిగ్ర హంబు లును - మంగళశుభ - కరములు గా కెందును - బరికింపఁగా భీతి - కరములు గావు భీ - కరముగ ముల్లోక - కంటకుఁ డగునిశా- చరునిఁ ద్రుంచితి సాధుమతులకు - నరుస మొదవెను; దీఱె నీవవ- తరణమొందిన కార్య మిఁక స - త్కరుణ శాంతాకృతినిఁ బొందుము ॥నరహరి॥ 71

ఖరదంష్ట్రాభ్రుకుటిభీ - కరసటనఖయు ను-ద్ధురగర్జ నారావయు - దీర్ఘ-

తరాంత్రమాలికయు – నరుణాక్షియు నగునీ – యురునరసింహాకృతియు – వీక్షించి నే – వెఱవ దుర్వారంబును – సంసారాగ్ని – ఖరమునకున్ వెఱతును – భవదంఘ్రిభ- క్తునిఁగాఁ జేయవె నన్నును – మ్రొక్కెద శ్రీ – ధర! సర్వయోనులను – బుట్టుచు సుఖ – విరతిదుఃఖరతంబును – గలిగి కళే – బరమునఁ బ్రేమంబునను – బటుమోహా – తురతన్ భ్రమించుచును – నున్ననాకుఁ – బరదేవతవు నీవును – బరమాప్తుఁడవు చూడ – బ్రహ్మగీతములనఁ–గర మొప్పునీస – చ్చరితంబు లెల్లను– మఱి పఠింపుచు రాగసుఖములఁ – దఱిగి సంసృతి దొలఁగ యుష్మ – చ్చరణ దాసులఁ జేరి కొలిచెదఁ – బరమపురుష! మహానుభావా! ॥నరహరి॥ 72

అనఘాత్మ నీయంశ – మైనవానికి నీద–యను గాలంబు చేతను – బ్రేరే- పణచేఁ గర్మమయ – మును బ్రధానలింగ – మును నైనచిత్తంబును – మాయ సృజిం – చునవిద్యాన్వితంబును – నైనవికార – మున వేదకర్మంబును – సంసృతి మయ – మును నైనయామనంబును – నిను – సేవింప–క నియమించి తరింపను– భక్తుఁ డొక్కం – డును లేఁడు నీప్రజ్ఞను నిర్జిత బుద్ధి – గుణుఁడవు నీ వల్లను – వశకార్యసా – ధనశక్తి కాలంబును – మాయను గూడి – యును షోడశసంజ్ఞను – నొనరు వికారం బ – యినసంసారచక్ర– మును జేయుచుండుఁ గా – వున సంసరణతాపా – త్యనలసంతప్తమతి – నగున– న్నును దయన్ రక్షింపు సంపద – లను జిరాయువు సౌఖ్య మెల్లరు – జనులు గోరుదు రవి సతం బని ॥నరహరి॥ 73

పరఁగుత్రిలోకాధి – పత్యము మాతండ్రి – స్థిరమని దురహంకారుఁడై – నిమిషాం – తరమున మడిసె దే – వర వారిచే నేఁడు – ధరను నిరాధారుఁడై – కావున లోకో – త్తరవైభవంబులును – జీవితము ల – స్థిరమని యెఱుఁగఁదగును– గాలాకృతుఁడౌ – నురుక్రమునిచేతను – దళితములగుఁ – దిరము గా వెవ్వియును– వేయేల ని–తర మే నొల్ల నిఁకను – నేను నీకిం–కరుఁడనై సేవింతును – విరించి శం – కరశక్రాదులకైనను – హరి నీ మహోద్దామ – కరము చే నభయము – గరుణసేయవు నే న – సురడింభకుండను – మఱియుఁ దామసకులభవుండను– గురురజోగుణయుతుఁడ మామక – శిరముపై నీకరసరోజముఁ – గరుణఁజేర్చుట యెంతచిత్రము ॥నరహరి॥ 74

పరికింప సుజనులౌ – వనజభావాదులం–దురు దుర్మతులము మాయందు–సేవా – పరత స్వపక్షవి – పక్షముల్ లేక ని – ర్జరతరుగతిఁ జెన్నొందు – చున్ సత్ఫలో – త్కరము లొసంగుచును – నుందువు దుస్సం – సరణకూపములోనను–గూలెడిమూఢా – సురులం దే నొక్కండను – నారదమునీ – శ్వరుని కటాక్షమునను–నెఱింగి నీ – కరుణకుఁ బాత్రుండను – నైతి నన్నుఁ – బరిపాలించి ప్రేమను –మజ్జనకునిఁ – బొరిగొంట నాయందును – గరుణజూపు – నెఱిగాదు దుష్టులను – బరిమార్చి శిష్టులఁ – బరిపాలించుట నీకు – గరిమ నైజగుణంబు – గురువిశ్వమును నీవు – బొరిబొరిన్ సృజియించియుఁ దదం – తరనివాసుఁడ వగుచు హేతు – స్ఫురణభూత గుణాన్వితుఁడవై – హరణ పోషణములను జేతువు ॥నరహరి॥ 75

మును సదసత్కా – రణకార్యాత్మకం – బు నగువిశ్వమునకు – సత్కా – రణము నీవ నీ – మాయను నేను వాఁ – డనుబుద్ధి మూఢునకుఁ – దోచునీకం–టెను వేఱొం డెద్దియును – లేదు బీజ – మున వస్తుమాత్రంబును – భూతసౌక్ష్మ్యం–బును మహీజమునందును – నీలత్వాది – ఘనవర్ణములు గల్గును – నాచందంబు–నను విశ్వంబునకును – నీయందు జ – ననప్రభాస్థితులును – నాశంబుఁ గ – ల్గును; నీ ప్రపంచంబును – నీలో నిల్పు – కొని మున్ బ్రళయవేళను – వనరాశిఁ గుండలీం – ద్రునిపై శయనించి–యును నిష్క్రియుండవ – య్యు నిజ సుఖానుభూ–తిని సుషుప్తునిచంద మొప్పఁగ – నెనసి యోగ నిమీలితాక్షుల – మొనసి నిశ్చల నిర్మలనిరం – జనసుపూర్ణ సమాధి నుందువు ॥నరహరి॥ 76

మొనసి కొంతకాల – మునకు స్వశక్తిచే – తను బ్రేరితము లగునా–ప్రకృతి–గుణసత్త్వాదిత్రయ – మును వహించి సమా – ధిని జాలించిననీనా – భిని వటబీజ–మునఁ బుట్టిన వటంబును – వెలయునను – వున నొకసలినంబును – బొడమ నట్టి – వనజాంతరంబునను – బ్రహ్మయు జనిం – చెను నలు మొగములను – దిక్కులు వీక్షిం – చిన కమలంబునను – వేఱొకరూప – మును లేకుండుటయును–మదిఁ జింతించి – వనాంతరాళంబును – బ్రవేశించి – తను వనాంతరమ్మునను–నన్వేషించి – తనజన్మంబునకు ను – పాదానకా – రణ మైనహరి నిన్నును – గనుఁగొనశక్తుఁడు – గాక మగుడి కంజ – మునకు వచ్చి చోద్య – మునఁ గంజా

సనుండు – దనరఁ జిరకాలంబు నిర్భర – తపమొనర్చి మహిన్ సుగంధముఁ – గను తెఱంగున నంతరంగము–నను బ్రసన్నుఁడ వైననినుఁ గనె ॥నరహరి॥ 77

ఘనత నయ్యవసర – మున హయగ్రీవుఁడ – వనఁగ మధుకైటభులన్–ద్రుంచి – యును వేదసంఘము – లను బ్రహ్మ కిచ్చితి – వినకోటిసత్ప్రభలన్ – వెల్గొందుపా – వన మూర్తి వగు దీవును – యుగత్రయ – మునఁ బెక్కురూపులను–నవతరించి ఘనధర్మమార్గమును – నడుపుచుందు – వని – మిషార్చిత నిన్నును–సేవింపని – మనము గామాదులను – వీడఁగ రాదు – వనమాలినామంబును – బఠింపఁబో – దనయ – మిష్టాన్నంబును – మెక్కెడిజిహ్వ – యును దావకాకృతు లను – గన సైపకుండుఁ గా – మినుల రూపముఁ గనుం – గొను చూడ్కి యోజనా–ర్దన! నీసత్కథార – చనలు విన నొల్లవుదురుక్తులు – పనిగ వినువీనులును నాసిక – యును సుగంధంబులకుఁ బోవదు – తనువుతోనిటు వశము గాకయ ॥నరహరి॥ 78

కలత నిట్లింద్రియ – ములఁ జిక్కి స్వపరాంగ – ముల హితాహితబుద్ధులన్–గనుచు – సలుపుచు జన్మనా – శము లొందుసంసార – జలరాశిగర్భమునన్–జేరి విలీన – ము లగు లోకంబులను – బ్రోచుట యి – మ్ముల సృష్టిక్రమంబును – నడపు నీకు – నలఘుకర్తవ్యంబును – భవత్సేవ – కుల మైన మాబోంట్లను – నీ ప్రియభ – క్తులగునింద్రాదులను – బాలించుట – యెలమిఁ గర్తవ్యంబును – భవ త్పదా – ర్చనచింతన సుధను – గ్రోలెదునే నీ – మలినసంసరణం బను – నలఘు వైతరణిభి – న్నాత్ములై తావకా – మలగుణస్తుతివిము – ఖులునై యిహసుఖభావ–ములను మోక్షము నొందనేరని – ఖలుల దుష్పథరతుల మూఢా – త్ములను గని యెద వగతు వారల – చెలిమిఁ గోరను నిన్ను మఱువను ॥నరహరి॥ 79

మునులు స్వకామవి – ముఖులై విజనతలం – బునఁ దపంబొనరింతురు–కామ – మును సైపకుండు స – జ్జనులు నీకంటె శ – రణము లేదని నుతింతురు–కొందఱు లోక – మున రిత్తసౌఖ్యంబును – బశుపక్షిమై – ధునముఖసుఖములను–గాంక్షించుచుఁ – దనియక కడపటను – దుఃఖింతురు – ఘనమైననీకృపను – నిష్కాములై – నినుఁ గొల్తురు సుజనులును – మౌనవ్రత – మును జపతపములును–నిజధర్మకీ – ర్తనశ్రుత నుతములును – గైవల్యకా – రణము లింద్రియజయంబును–

విను లేనివారికి – విపులసుఖార్థములై – తనరువారికి జీ – వన సదుపాయమై–
కనఁగ డాంబికులకును వార్తా – కరములై సఫలములు కాగుం – డును భవద్భక్తి
విజ్ఞానం – బును ఘటింపదు లోకరక్షక ॥నరహరి॥ 80

అగుణుఁడ వరూపుఁడ – వగునీకు బీజాంకు – రగతిఁ గారణకార్యము–
లయ్యె – సగుణసదసద్రూప – యుగము వికాసము – లగుసాకారద్వయము–నందు
భక్తి – మిగుల యోగంబునను – ధీమంతు లిం – పుగ మథనంబునను – దారు
వునం ద – గ్నిఁ గనుంగొన్నట్లుగను – శ్రీహరినిన్ బొ – డఁ గనుంగొందురు
వేద్కను – భూతపంచ – కగుణతన్మాత్రలును – బ్రాణహృషీ – కగణమతిహంకృతు
లును – ధీచిత్తము – లగుదు వీ వనిశంబును – సగుణాభిమానులై – యొగి భవ
నాశంబు – లఁగనుచుఁ దుది మొద – లు గననివిబుధులు ని – న్నగణితో పాధి
రహితుఁ డని యె – ఱుఁగరు నీతత్వం బెఱుఁగుసా – ధు గణములు సర్వమును
విడి వి – శ్వగురుఁడని సేవింత్రు నిను హరి ॥నరహరి॥ 81

ఎలమి నీకు మ్రొక్కఁ – డేని నీదివ్యమం–గళనుతి సేయఁడేని – నీయం–
ఘ్రులను నిర్మలచిత్త – జలజుఁడై చింతించి – వలచి చిక్కఁడేని – నీయధీన–ములుగ
నెల్లపనులను – సేయఁడేని – నలఘుసంతోషమునను – వినఁడేని నీక – థలను
జెవులారను – నీకు సేవ – సలుపఁడేని నాత్మను – మోదముఁ జెందఁ – గలఁడే
యోగియైనను – మహాజ్ఞాన – కలితవేది యైనను – గాన నీదౌ – నలఘుతరదాస్యం
బును – లలి దయసేయు మి – ట్టుల నని ప్రణతుఁడై – యెలమిఁ బ్రహ్లాదుఁడు
పలుకుసద్వచనం – బులకు మెచ్చియు నిర్గుణుండై – యలుక మాని వచించె
నీచరి – తలకు నానందించితిని నీ కలఘు భద్రము లొదవుగావుత ॥నరహరి॥ 82

నీ మనోభీష్టము – లేమేమొ కోరుము – ప్రేమ నిచ్చెద నీకును – సకల–
కామప్రదుండ న – న్నీమహిఁ గనువారి – కే ముక్తి చేకూఱును – సమస్తసు –
ధీమునీశ్వరు లెల్లను – భక్తి యెలర్పఁ – గామార్థ మిమ్మంచును – గోరెద రిత్తు–
నేమైన మఱి నీకును – నంచుఁ బరం – ధాముఁ డసురనందను – మనోభీష్ట–
మేమొ తెలియుటకును–వచింప ని–ష్కాముఁ డగు భక్తుండును – గావున మదిఁ–
గామము భావింపను – భక్తికి విఘ్న–స్తోమమని తలంచుచును – దామఱి యిట్లనె–
స్వామి నే నుత్పత్తి – యై మన్నదాదిగాఁ – గామానుభవసక్తి – చే ముదముఁగను

నాకు వరములఁ – బ్రేమ నిచ్చెదనంచుఁ బలికితి – వేమి గోరుదుఁ దలఁప సంసృతి – యే మనోబంధకారణ మగు ॥నరహరి॥ 83

నెఱి కామాదులకు – వెఱచి మోక్షాసక్తి – పరుఁడనై మేలుకొలుకు–భక్తి–స్ఫురణత భవదీయ – కరుణ నొందితిఁ గళే – బరహృషీకంబులకు – ధృతి మతి ప్రాణ – పరమధర్మములును – లక్ష్మియు సత్య – స్ఫురణ తేజంబులును – హీనంబు లి – ద్ధర భటసంఘములును – నర్థకామా – తురత నరేంద్రులను – సేవించును – నరవరుల్ భటులకును – నర్థము లిచ్చె – దరునాకీవిధమునను – గామము లేదు – వరదుఁ డయ్యెదవైనను – నిష్కామత్వ – వర మిమ్ము దయతోడను–సరవినిష్కాముఁడు హరితుల్యవిభవుఁడు – నరసింహపరమాత్మ – పురుషోత్తమా యని – హరికిఁ గ్రమ్మఱనార్తి మ్రొక్కిన–హరియుఁ బ్రహ్లాదునకు నిట్లనెఁ – బరఁగు నీవంటివిజ్ఞానులు – వరము లెవ్వియుఁ గోర నొల్లరు ॥నరహరి॥ 84

విను ప్రహ్లాద నీవు – దనుజేంద్రభర్తవై – మను మన్వంతర మెల్లను – లోక – మున సమస్తభోగ – మును భోగింపుచు సాధు – జనసమ్మతముతోడను–సద్బుద్ధితో – విను మచ్చరితములను – భూతాళియం – దునఁ బూర్ణుఁడగునన్నును–నీశ్వరునాత్మ – నునిచి కర్మచయంబును – దునిమి యాశా–ర్పణముగఁ బూజలను–సల్పుము; భోగ – మున వినాశముఁ జెందును – బుణ్యము; పాప మును బోవు వ్రతములను – మఱి యాపిమ్మ – టను గాలరయమునను – గాయము విడిచి – యును లోకాతీతంబును – ఘనదశదిక్పూర్ణ – మును నైన కీర్తితో – దను ముక్త బంధుఁడవై – ననుఁ జేరవచ్చెద – వనుచు నాయవతారగీతము – వినినఁ జదివిన నరుఁడు భవనా – శనరహితుఁడై మోక్షమొందెడు – నవినఁ బ్రహ్లాదుఁ డిట్లనియెను ॥నరహరి॥ 85

హరి! కిటివై సో – దరు హిరణ్యాక్షునిఁ – బరిమార్చినఁ బగను – వైరి–తెలఁగున లోకేశుఁ – బరము ననంతు ని – న్నెఱుఁగక దాడిగను – నీదాసునకు–దురపకారముఁ జేసెను – నీచే నతఁడు – పరలోకమును జెందెను – సమస్తదో–షరహితుండుగాఁగను – గేశవ! యిదె – వర మిమ్ము వేడెదను – నావుడు వనజో–దరుఁ డిట్లానతి యిచ్చెను – నీవు నాస – త్కరుణ నొందుటచేతను – నీముయ్యేడు–తరములవా రెల్లను – గృతార్థు లౌ – దురు విజ్ఞానంబునను – నురుసూక్ష్మభూతని–

కరములో నిష్కామ - పరతంత్రు లగుచు నె-వ్వరు సేవింతురొ వారు - గరిమతో మద్భక్తు లగుదురు - పరమయోగ్యుఁడ వీవు తండ్రికిఁ - బరజగత్క్రియ లొనర్పుము మ - త్వరముగా సుగతి నతఁ డొందును ॥నరహరి॥ 86

నరసింహదేవుఁ డా - నతి యొసంగిన నామో - దరతిఁ బ్రహ్లాదుండును-దనుజే - శ్వరునకుఁ గ్రమముగఁ బరలోక క్రియలు శ్రీ - హరిసమర్పణముగను-జేసెను ధరా - మర సమ్మతంబుగను - నభిషిక్తుఁడై - యిరవొందె నయ్యెడను - విరించి ని - ర్జరయుతుఁడై వేడ్కను - వినుతింప శ్రీ - నరసింహదేవుండును - దైత్యులకు ని - త్తెఱఁగున వరములను - నీ వీయకు - మురగుల కమృతంబును-నిడినట్లనె - గరిమ బ్రహ్మాదులును - సేవింపఁగ - నరహరి యంతటను - మఱి తిరోహితుఁడైన - దిరముగఁ బ్రహ్లాదు-వరదైత్యసామ్రాజ్య - పతిగాఁ బట్టముఁగట్టి-వరుసగా నాశీర్వదించిన - హరునకును బ్రణమిల్లి బ్రహ్మకు - శరణుచేసి సురేంద్ర ముఖని - ర్జరుల కెల్లను నతు లొనర్చెను ॥నరహరి॥ 87

సరసీజాసనుని ముం - దఱ నిడుకొని తమమం - దిరముల కేగుదెంచి-రమరు - లరుదుగఁ బంకజో - దరుపార్శ్వచరు లిరు - వుర మునులు శపించి-నందున నాది - హరివి రోధు లగుచును - బుట్టినఁ గిటి - నరసింహమూర్తులను-వారలఁ జంపి - మఱి ద్వితీయభవమునను - రావణుఁ దద - వరజుని రామాఖ్యను - ద్రుంచెను, వెండి - ధర శిశుపాలుఁ గుజను - దంతవక్త్రు - నురుమాడెఁ గృష్ణాఖ్యను - నిమ్మాడ్కి ని - ద్ధర జన్మత్రయమునను - వైరము మీఱ - హరిచేఁ జచ్చి వారును - దురితవిముక్తులై - హరిఁ బొంది రని శుకుఁ-డరయఁ బరీక్షిన్మ-హారాజునకుఁ జెప్పెఁ - బరఁగ నీకథ వినినఁ జదివిన - నరులకును మే లొసఁగు భద్రకు - ధరనివాసుఁడు హరియు; శేషయ - గురుకృపన్ బీర్దాసు నుడివెను ॥నరహరి॥ 88

ఓం శాంతి శాంతి శాంతిః

సర్వే జనాః సుఖినోఽ భవంతు!

సర్వమూ సమాప్తము.

మఙ్గళమ్

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభ మస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవన్తు

కాలే వర్షతు పర్జన్యః
పృథివీసస్యశాలినీ
దేశోఽ యం క్షోభరహితో
బ్రాహ్మణా సన్తు నిర్భయాః.
అపుత్రాః పుత్త్రిణ స్సన్తు
పుత్త్రిణ స్సన్తు పౌత్త్రిణః
అధనా స్సధనా స్సన్తు
జీవన్తు శరదాం శతమ్
మఙ్గళం కోసలేన్ద్రాయ
మహనీయ గుణాత్మనే
చక్రవర్తి తనూజాయ
సార్వభౌమాయ మఙ్గళమ్
శ్రీ శ్రీ శ్రీ

మురళీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, శ్రీరాంపురం, నరసరావుపేట వారిచే ముద్రించబడెను.
సెల్ : 9849126744, 9849593844.